	366 (2) ..	Patta No. 9 to P. Ramaraju in 1908 by the proprietors of Kalagampudi, patta No. 2 to P. Bangaramma in 1904 by the proprietors of Kalagampudi, patta No. 67 to G.Butchiraju in 1907 by the proprietors of Kalagampudi, patta No. 12 to B. Ramabhadriraju in 1910 by the proprietors of Kalagampudi and typed copy of the High Court's judgment in S.A. Nos. 1695 to 1730 of 1925, etc.
	367 (1) ..	Public copy of the order, dated 24th April 1933, in the Court of the Collector, West Godavari, in appeals Nos. 1 to 14 of 1933.
	367 (2) ..	Resolution No. 4477, dated 28th November 1935, of the Board of Revenue.
	367 (3) ..	Public copy of the summary complaint filed by Alluri Sitaramaraju in O.S. No. 60 of 1888.
	367 (4) ..	Copy of judgment in O.S. No. 60 of 1888, dated 29th September 1888, in the Court of the Deputy Collector of East Godavari.
	367 (5) ..	Copy of judgment in suits S. Nos. 16 to 18, 20, 23 to 27, etc., dated 15th May 1933, in the Court of the Sub-Collector, Narsapur Division.
	367 (6) ..	Typed copy of the proceedings of the Sub-Collector, Narsapur, on application, dated 9th January 1936, made by the proprietors of Chinachinada Estate.
	367 (7) ..	Public copy of the proceedings of the Sub-Collector, Narsapur, on settlement of rents in Chinachinada village.
	367 (8) ..	Public copy of the judgment, dated 31st December 1935, in S.S. Nos. 30, 31, 33, 35, etc., in the Court of the Deputy Collector, Tadepalligudem Division.
	367 (9) ..	Public copy of the exhibit filed in S.S. Nos. 173, etc., of 1930, in the Court of the Sub-Collector, Narsapur, and printed copy of the Exhibits IX to XI in S.A. No. 1468 of 1911.
	368 ..	Ijara patta for fasli 1242 village (not clear).
	369 (1) ..	Public copy of the patta granted by B. Venkataramadas to B. Subbaraju for fasli 1297.
	369 (2) ..	Public copy of the order, dated 24th April 1933, of the Sub-Collector and the Revenue Officer, Narsapur, in R.O.C. No. 501, objection petition of 1933.
	369 (3) ..	Public copy of the order, dated 18th February 1934, of the Revenue Officer, Narsapur, in R.O.C. No. 6-Spl. of 1934.
	369 (4) ..	Extract from the consolidated record of rights and settlement of rents as published on 1st July 1934, on patta No. 32 of Neredumilli and extract from the consolidated record of rights and settlement of rents as published on 1st July 1934, on patta No. 30 granted by the Proprietors of Neredumilli Estate.
	369 (5) ..	Typed copy of the order on appeal No. 8 of 1934, dated 10th August 1934, of the Board of Revenue.
137 V. Sitamma, Vangalapudi ..	370 ..	Six receipts given by Vangalapudi Estate relating to Vangalapudi village, patta granted to M. G. Jagganna of Vangalapudi for faslis 1333 to 1335 by the Zamindar of Vangalapudi and patta granted to T. Mangamma of Vangalapudi.
138 Gangamma	..	....
139 Mirza Ali Nakshi, Vegayammapeta.	371 ..	Four kist receipts given by Vegayammapeta Estate relating to faslis 1345 and 1346, Memorandum, dated 19th September 1937, acknowledging the receipt of Rs. 100 as per S.A. No. 168 of 1845 in the Sub-Collector's Court, Rajahmundry.
	371 ..	Proceedings, dated 29th December 1937, of the Sub-Collector, Rajahmundry.
140 Ch. China Venkanna, Gopavaram Agraharam.	..	....
141 G. Ammanna, Yadavolu Estate.	372 ..	Petition (transferred to petition file).
	373 ..	Patta No. 177 to P. Narasamma of Devagarlu for fasli 1323 by the Collector of Kistna.
	374 ..	Petition (transferred to petition file).

Witness number and name.	Exhibit number.	Description of the document.
142 M. Srinivasachari, Podalada ..	375 (a)(1)	Public copy of hukum for fasli 1145 regarding Valluru, etc., villages granted to P. Ayyavarlan by Appa Rayanamgar.
	375 (a)(2)	True copy of sannad to K. Somanna by Raja Appa Rao in fasli 1178.
	375 (a)(3)	True copy of the sannad to Ayyavarlamgar by Appa Rayanamgar for fasli 1145.
	375 (a)(4)	True copy of the sannad of D. Khandika granted to S. Seshacharyulu by Raja Appa Rao regarding fasli 1202, copy of the register of inams in the Agraharam of Matsapuri and seventeen copies of the sale-deeds.
	375 (*b*) (1) to (4).	True copy of the sale-deeds, dated 6th March 1925, 12th April 1926, 28th May 1926 and 11th May 1930, relating to Muggulla Agraharam.
	375 (b) (5) to (7).	True copies of the sale-deeds, dated 8th February 1925, 6th January 1926 and 12th November 1929, regarding Gopavaram Agraharam.
	375 (b). (8) to (13).	True copies of the sale-deeds, dated 11th June 1922, 2nd November 1927, 23rd January 1928, 13th November 1929, 27th July 1931 and 29th January 1932, relating to Narasingarajupuram Agraharam.
	375 (b). (14) to (17).	True copies of the sale-deeds, dated 6th February 1928, 25th October 1926, 25th April 1936 and 29th June 1933, relating to Dumpagadapa Agraharam.
		List of the documents filed for the village of Matsyapuripalem, Narsapur taluk, West Godavari district.
	375 (*c*) (1).	True copy of the inam fair register for the village of Matsyapuripalem, dated 31st July 1924.
	375 (*c*) (2).	A gift of deed of Salivahana 1308 to Vempati Venkayya by Raja Kandregula Jagannadha Rao Bahadur.
	375 (*c*) (3)	Letter, dated 3rd January 1786, to P. Bupayya, by Raja Kandregula Jagannadha Rao Bahadur.
	375 (*c*) (4)	True copy of the check memorandum of Prabhava Asviyuja Sudha Dasimi.
	375 (*c*) (5)	True copy of the usufructuary mortgage, dated 24th May 1877.
	375 (*c*) (6)	True copy of the Kadapa of 1870 by kurella Peda Venkata Narsu, and P. Lakshmamma for three years.
	375 (*c*) (7)	True copy of the kadapa of 1873 by Gadam Ramanna to P. Lakshmamma for five years.
	375 (*c*) (8)	Copy of the registered kadapa, 1881 by Vella Ramaswami to P. Lakshmamma for five years.
	375 (*c*) (9)	Copy of unregistered kadapa of 1885 by Kaza Paddayya to P. Lakshmamma for three years.
	375 (*c*) (10)	Copy of the unregistered kadapa of 1890 by Kaza Ramudu to P. Lakshmamma for one year.
	375 (*c*) (11)	Copy of the unregistered kadapa of 1893 by Chennu Narasimhulu to P. Lakshmamma for one year.
143 Gudiri Ayyanna, Lakkavaram.	376 (1) ..	Receipt, dated 6th June 1936,to D. Simhadri of Guravayagudem, receipt to D. Ramakrishnamma by the Diwan of Lakkavaram and patta No. 125 to D. Seshadri regarding Ammupalem village for fasli 1346 by the Zamindar of Lakkavaram.
	376 (2) ..	Patta No. 50, dated 30th June 1899, to T. Chandrayya, by the Zamindar of Lakkavaram and the receipts relating to Ammupalem.
	376 (3) ..	Letter, dated 8th February 1929, from N. Satyanarayanamurthi to the pattadar of Lakkavaram.
	376 (4) ..	Public copy of the depositions of the accused No. 1, witness 1 and witness 2 for prosecution, in C.C. No. 159 of 1914 in the Sub-Magistrate's Court, Pentapadu.
	376 (5) ..	Public copy of the petition of P.W. 1 in C.C. No. 158 of 1914 before Station-House Officer, Lakkavaram Police Station, and public copy of the statements of 11 to 8 accused and P.W. 1, 2 and 6 in C.C. No. 158 of 1914 in the Pentapadu Sub-Magistrate's Court.
	376 (6) ..	Sale-deed,dated 26th August 1911,regarding Lakkavaram, receipt, dated 2nd September 1935, by Diwan to Subbarao, patta for fasli 1345 to B. Subbarao and others of Lakkavaram by the zamindar and receipt, dated 1st December 1937, to B. Subbarao, etc., of Lakkavaram.
144 K. Venkateswarlu, Krithivennu Estate.	377 ..	List of papers filed—Patta for 1879, 1895, 1896 and 1897 regarding Penuguduru of Pithapuram Estate and three receipts given by Pithapuram for faslis 1319, 1322 and 1323 relating to Penuguduru village.
145 B. Brahmaraju, Pithapuram Estate.	378 (1) ..	Patta No. 4 for fasli 1346 regarding to Nadakudumu village.
	378 (2) ..	Patta No. 26 for faslis 1321 and 1334 relating to Nadakudumu village and notice, dated 18th April 1935, from the Tannadar of Pithapuram to N. Kameswaram and others.
	378 (3) ..	Patta No. 38 and No. 5 for fasli 1330 regarding Nadakuduru.
	378 (4) ..	Patta No. 6 to T. Venkatasubbayya and others of Nadakuduru village for fasli 1346.
	379 ..	Amarkam account for fasli 1343 of Nadakuduru and copy of record of rights of 1913 of Nadakuduru.
	380 ..	Letter to the village officers of Nadakuduru village, dated 16th December 1862 and letter to the ryots of Nadakuduru village, dated nil.
	381 (1) ..	Copy of the chitta of Nadakuduru of 1873 and 1885, patta No. 58 for fasli 1332 to T. Satheyya of Penuguduru and patta No. 71 of 1334 regarding Penuguduru.

Witness number and name.	Exhibit number.	Description of the document.
145 B. Brahmaraju, Pithapuram Estate—*cont.*	382 (1)	Public copy of judgment in C.C. No. 46 of 1929 in the Court of the Second-Class Sub-Magistrate, Pithapuram.
	382 (2)	Public copy of the complaint petition in No. 46 of 1929 in the Court of the Second-Class Sub-Magistrate, Pithapuram.
	382 (3)	Public copy of the sale-deed, dated 2nd June 1874, regarding Annavaram, Sathenpeta, Kodur and Parupaka villages.
	382 (4)	Printed copy of the appeal ground in C.R.P. No. 29 of 1934, notice in C.R.P. No. 639 of 1934, dated 18th October 1934, and plaint in S.C, No. 487 of 1936 in the Sub-Court, Cocanada,and plaint in S.C. No. 487 of 1930 in District Munsif's Court, Peddapur.
	382 (5)	Plaint filed by the complainant in S. No. 288 of 1936 in Peddapuram District Munsif's Court, summons, dated 26th September 1936, to M. Peddayya from the Court of the Deputy Collector, Peddapuram, and true copy of the rajinama petition filed in the Deputy Collector's Court, Peddapur, dated nil.
	382 (6)	High Court's notice, dated 29th October 1934, in C.R.P. No. 695 of 1934 to Manyam Peddayya and printed copy of the grounds of appeal in C.R.P. Nos. 627 and 718 of 1934.
	383	Four notices from P. Somasundaram to Jogayya and others and letter, dated 17th May 1912, from Samuddar to M. Venkayya of Kodurupadupaka village.
	384 (1)	Kararnama, dated 9th January 1932, to fourteen ryots of Janardanapatnam given by A. Appayyamma of Namagiri, etc.
	384 (2)	Registered kararnama, dated 17th December 1932, to 28 ryots of Janardanapatnam and patta No. 12 for fasli 1342 to M. Mutyalu of Janardanapatnam given by the mokhasadars of Balaramapuram.
	385	Statement of the nature of lands in Dangeru, etc., villages in Pithapuram Estate.
	386	Typed copy of judgment in O.S. No. 579 of 1913, dated 16th December 1914, in the Court of the Principal District Munsif, Peddapuram, typed copy of the judgment in the temporary Sub-Court, Cocanada, typed copy of the judgment in S.A. No. 1306 of 1917 in the High Court of Judicature, Madras,and true copy of the grounds of appeal in A.S. No. 33 of 1932 in Sub-Court, Cocanada.
	387	Notice, dated 2nd August 1937, in E.P. No. 38 of 1937 from the Deputy Tahsildar, Pithapuram, notice, dated 29th June 1928, from Personal Assistant to Diwan to M. Appayya and others, plaint of complainant in S.S. No. 171 of 1935 in the Deputy Collector's Court, Peddapuram, and public copy of the mortgage regarding Veedhivarilanka, hamlet of Kapileswarapuram.
146 Veedhi Ramayya, Kapileswarapuram.	388	Public copy of the mortgage regarding Veedhivarilanka, hamlet of Kapileswarapuram.
147 Y. Atchayya, Pithapuram Estate.	389 (1)	Letter, dated 18th May 1920, from samuddar to Surayya and letter of village munsif and karnam, dated 25th February 1916, to the tannadar of Samalkot.
	389 (2)	Endorsement of K. Subbarao on petition of A. Ramakrishnayya, dated nil 1906 (true copy).
	389 (3)	Petition of K. Atchayya and two others to the Maharaja of Pithapuram, dated 28th November 1914, true copy of statement to the Revenue Inspector, Chitrada, dated 17th November 1914, by R. Acharyulu and others of Nemam village, patta No. 48 for fasli 1332 to P. Govindudu and R. Acharya of Nemam village, patta for fasli 1331 and patta for faslis 1320, 1316, 1317 and 1318 of Nemam village.
	389 (4)	Petition to tannadar of Samalkot, dated 11th May 1916, by the village munsif and the karnam of Nemam village, petition, dated 25th February 1916 and petitions, dated 18th March 1929 by the ryots of Nemam to the tannadar of Pithapuram.
	389 (5)	Circular, dated 7th September 1911, from the Tana Office, Samalkota, and letter, dated 8th March 1913, from the Tana office to R. Acharyulu.

ESTATES LAND ACT COMMITTEE

ORAL EVIDENCE—PART I

The Committee met at the Collector's office buildings, Vizagapatam, at 8-30 a.m. on 7th January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. M. Pallam Raju.
Mr. Mahaboob Ali Baig.
Mr. P. S. Kumaraswami Raja.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 1. Vizagapatam. 7th January 1938.

Oral evidence of Mr. Madina Papayya Nayudu, Mandapalli, Thalathampara mitta, Chikati estate, Sompet taluk.

The CHAIRMAN :

ప్రశ్న—ఏ ఊరు మీది?

జబాబు—మందపల్లి, తలతంపర ముఠా, చీకటి యెస్టేటు.

ప్ర—మీ తండ్రి పేరు?

జ—మాదిని వెంకటసామి.

ప్ర—మీ వయస్సు?

జ—55.

ప్ర—ఏమి చెప్పవలెనని వచ్చినారు? కాగితంమీద అర్జీ వ్రాసియిచ్చినారా?

జ—అర్జీ ముఠా మొత్తంమీద వ్రాసిపంపించినాము.

ప్ర—ఈ కమిటీ ఎందుకు వచ్చినారో తెలున్నా?

జ—Estate లలో జమీందార్లకు రైతులకు ఉండే సంబంధం విచారణచేస్తుందని తెలియును.

ప్ర—మీ ఎస్టేటు విషయంలో ఏమి చెప్పుకుంటారు?

జ—మాది ఒక ముఠాలో కొంతభాగము. చీకటి ఒరిస్సాకు వెళ్లిపోయింది. ఇది చీకటి జమీందారీకి చెందింది.

ప్ర—ఇది చీకటి జమీందారియేకదా? మీరు చెప్పుకోనేది చెప్పుకోండి.

జ—పూర్వము "ముస్తాజరీ"గా యిచ్చినారు.

ప్ర—ఎప్పుడు, ఎంతకాలము అయినది యిచ్చిన "time"లలోనా మీ తండ్రి కాలములోనా?

జ—నా "టైమ్"లోనే మొత్తం గ్రామమును ఇంతింత అని 12 వేల రూపాయలకు "ముస్తాజరీ" క్రింద యిచ్చినారు. గ్రామమును 10-12 మందిక్రింద ఇస్తూ 10-12 వేలకు యిచ్చినారు.

ప్ర—మీ ముఠా ఎంతక్రింద ఇచ్చినారు?

జ—గ్రామవారీగా ఇచ్చినారు.

ప్ర—ఎన్ని ఏండ్లక్రింద, ఇది నీవు చెప్పే సంగతి?

జ—23 సంవత్సరములకు ముందు.

ప్ర—నీవు చెప్పేది గ్రామ గ్రామముకు, ముఠా ముఠాకు "ముస్తాజరీగా" యిచ్చినారు, ఔనా?

జ—ఔను.

ప్ర—నీవు చెప్పిన 12 వేలు ఏమిటి?

జ—గ్రామ గ్రామవారీగా "యింత" అని ఇచ్చినారు.

ప్ర—ఇది రిజిస్టరులో నున్నదేనా?

జ—ఔను ఉన్నదే Survey చేసి 17 సంవత్సరములుఅయినా Rough పట్టాలే యిచ్చినారు. పూర్వం గాల్చి పట్టాలు యిచ్చినారు.

ప్ర—(Referring to a document) ఇంత డబ్బా?

జ—Schedule లో నమోదుఅయిన మొత్తం.

ప్ర—ఇంత మొత్తము ఎంతకు పట్టా యిచ్చినారు? మీ భూమి ఎంత దానిలో?

జ—దానిలో 4 ఎకరాలు 60 cent పల్లము. తతిమ్మా తోటలు మెట్ట అంతా కలిపి 5 ఎకరాలు.

ప్ర—మీ భూమికి శిస్తు ఎంత?

జ—6 రూపాయలు ఒకటి, 5 రూపాయలు ఒకటి. చెట్టు వక్కంటికి 0-1-6.

ప్ర—మొత్తం పట్టాకు ఎంత చెల్లించినావు?

జ—50 రూపాయలపై చిల్లర.

ప్ర—సంవత్సరమునకా?

జ—ఔను.

ప్ర—చెట్టు వక్కంటికి ఎంత?

జ—చెట్టు వక్కంటికి 0-1-6.

ప్ర—ఏ చెట్లు అంటావు?

జ—కొబ్బరిచెట్లు.

ప్ర—చెట్లు సంఖ్య, చెట్లుండేచోట భూమి శిస్తు లేదుకదా?

జ—చెట్లు ఎన్నో తెలియదు. చెట్లుండేచోట శిస్తులేదు.

ప్ర—చెట్లుండేచోట 0-1-6 కొబ్బరిచెట్టుకు లేనిచోట భూమి శిస్తు వేరే చెల్లించుచుండేవారా?

జ—ఔను.

ప్ర—నీకు యిచ్చిన పట్టాలోనున్న చెట్లు అంటే భూములుఅన్నీ కల్సిన భూములా?

జ—చెట్లువుండే భూములున్నవి. లేని భూములున్నవి. రెండు కల్సిన భూములున్నవి.

ప్ర—10 సంవత్సరములవరకు పట్టా యిచ్చినారా?

జ—ఔను.

ప్ర—పది సంవత్సరములు అయిన తర్వాత ఏమిచేసినారు?

జ—పది సంవత్సరములు అయినతర్వాత నామకా॥ Survey చేసి యీ Rough పట్టాలు యిచ్చినారు.

ప్ర—అవి అయిపోయిన ఎన్నిరోజులకు ఇచ్చినారు?

జ—అవి అయిపోయిన తరువాతనే ఇచ్చినారు.

ప్ర—దీనిక్రింద ఏమి మార్పు వచ్చినది?

జ—దీనిక్రింద కొంత భూమి 8 రూపాయలు కొంత 3-8-0 అయినది.

ప్ర—1328 వ ఫసలీ లగాయతు యిచ్చినారా?

జ—కొద్దిపాటి 1328 ఫసలీనుండి యిచ్చినారు.

ప్ర—పూర్వముండే రేట్లకంటె యెక్కువా?

జ—[1328 ఫసలీలో యిచ్చిన పట్టా Ex. B.]

ప్ర—రేట్లు పెంచి వేరే రేట్లు వేసియిచ్చినారా?

జ—ఔను.

ప్ర—ఎంత ఎక్కువ అయినది ఇప్పుడు?

జ—యకరమునకు రూ. 1, 2 ఎక్కువ అయినది.

ప్ర—సుమారు ఎంత ఎక్కువ అయినది అనుకుంటున్నావు?

జ—అదివరకు 50 యిచ్చేచోట ఇప్పుడు 60 రూపాయలు అయినది అనుకుంటున్నాను.

ప్ర—ఇదివరకు ఇచ్చిన పట్టాకు దీనికి తేడా ఏమిటి, Rent విషయములోకదా?

జ—వెనుక ఇచ్చినవి "ముస్తాజరీ" పట్టా. అది సర్ది, పద్ధతిమార్చి ఇచ్చినారు.

ప్ర—మొట్టమొదట అంతా Joint patta 12 వేలకు ఇచ్చినారు అని చెప్పినావు?

జ—25 గ్రామాలు కలిపి మొత్తంమీద Joint శిస్తు 12 వేల రూపాయలు అయినది.

ప్ర—నీవంతు 50 రూపాయలుపై చిలుకు వున్నది, అంతేనా?

జ—ఔను.

ప్ర—మీ గ్రామమునకు 12 వేలలో 700 అయినది అందులో మీకు యెంతఅయినది.

జ—మాకు సుమారు 50 రూపాయలు అయినది.

ప్ర—మొత్తం Joint గా అన్ని గ్రామాలకు కలిపి 20 ఏండ్లకుపైగా 12 వేలు చెల్లించినాము అని చెప్పినారు తరువాత ఏ పద్ధతి వున్నది?

జ—మళ్లీ Joint గా యివ్వలేదు. ఆసామివారీగా యిచ్చినారు.

ప్ర—వెనుకటికంటె యిప్పుడు యెక్కువ అయినదని చెప్పినావు.

జ—ఔను మొదట వేసినది Joint patta Register చేసినది. తరువాత విడి విడి పట్టాలు యిచ్చినారు. అవి Survey పట్టాలు అని యిచ్చినారు. Survey పట్టాలక్రింద యెక్కువ అయినది.

ప్ర—10 ఏండ్లకు 12 వేలు పట్టా యిచ్చినాడు. తరువాత విడి విడి పట్టాలు యిచ్చినాడు అని చెప్పినావు.

జ—Registered పట్టా యిచ్చినప్పటికి 12 వేలు యీ పట్టాలో 23 వేలు రమారమి అయినది. Survey అయిన తర్వాత (Ex. A అయిన తర్వాత) విడి విడి పట్టాలు యిచ్చినప్పుడు 23 వేలు పైన అయినది. అవి Survey పట్టాలు అన్నాడు.

ప్ర—12 వేలు 23 వేలు యెందుకు అయినది?

జ—చెట్ల సంఖ్య భూములలో మార్చినందుకు ఆ భూమికి ఆ శిస్తు నిర్ణయించినందుకు Survey చేసినప్పుడు జాస్తి భూమాలు కనపడినవని శిస్తు యెక్కువ అయినది.

ప్ర—యకరమునకు ఇంతఅని యెక్కువ అయినదా?

జ—యకరమునకు యింత అనికూడా యెక్కువ అయినది.

ప్ర—Survey యెక్కువ కాకుండా యకరమునకు యెంత యెక్కువ అయినది?

జ—యకరమునకు రూ 1-0-0, 1-8-0, 2-0-0 లు వరకుకూడా యెక్కువ అయినది.

ప్ర—ఎక్కువ చేసినాడు అంటున్నావు ఎన్ని పిండ్లవరకు ఎక్కువ అయినది?

జ—కొంతమంది చెల్లించినారు కొంతమంది చెల్లించలేదు.

ప్ర—ఎన్ని పిండ్లనుండి తగవులో నున్నది?

జ—సుమారు 17-18 సంవత్సరములుగా తగాదాలో నున్నది.

ప్ర—ఎక్కువ చేసిన తర్వాత అసలు కట్టకుండా ఉన్నవాళ్లు ఉన్నారా?

జ—తంటాలు పడుచున్నారు, తంటాలు కొంతమంది పడినారు కొంతమంది పడలేదు.

ప్ర—మీ గ్రామములకు Survey అయినదా?

జ—Survey అయినది.

ప్ర—గవర్నమెంటువారు చేసినారా, జమీందారు చేసినారా, యెవరు చేసినారు?

జ—Survey గవర్నమెంటు చేసినారో, జమీందార్లు చేసినారో తెలియదు. వెనుక తాడుతోటి దానితోటి కొల్చుకొనుచుండేవారము.

ప్ర—మీ గ్రామములో భూములు "మెరకా" "పల్లమా"?

జ—కొండలున్నవి. మెరక పొలములు వున్నవి యెప్పుడూ ఎండిపోవును. కొన్ని తంపరలు పట్టి "చవుడు" భూములు. బట్టలకు "ఎరువు" వేసికొనే "కారు" భూములు.

ప్ర—మీ ముఠాలో ఎన్ని చెరువులున్నవి?

జ—20 చెరువులువరకు ఉన్నవి.

ప్ర—ఎవరు త్రవ్వించినారు?

జ—ఎవరు త్రవ్వించినారో తెలియదు. నా చిన్నప్పటినుండి వున్నవి.

ప్ర—ఎవరు మరిమ్మతులు చేయుదురు?

జ—జమీందారే చేయువాడు.

ప్ర—"ముస్తాజరీ" గా యిచ్చినప్పటి కాలములో చెరువుల మరమ్మతు యెవరు చేయువారు?

జ—జమీందార్లే "ముస్తా జరీలు" జమీందార్లే చేయుదురు.

ప్ర—ఇప్పుడు మరమ్మతు చేయుచున్నారా?

జ—కొన్ని కొన్ని చేయుచున్నారు.

ప్ర—మీ గ్రామముమాట చెప్పండి?

జ—మా గ్రామములో చేయడము లేదు. కొన్ని దావాలుకూడా చేసియున్నాము.

ప్ర—ఏమిదావాలు చేసినారు?

జ—చెరువులు మరమ్మతు చేయమని. Magistrate కోర్టులకు వచ్చినవి.

ప్ర—చెరువుల దావాల కాగితాలు ఏమి అయినా వున్నవా?

జ—నాదగ్గర యిప్పుడు లేవు. కలెక్టరుదగ్గర వ్యాజ్యం వేసినాము.

ప్ర—ఎప్పుడు చెరువులనుగురించి Collector దగ్గర వ్యాజ్యం వేసినారు?

జ—రెండేండ్ల క్రిందట.

ప్ర—34 లోనా?

జ—అవును.

ప్ర—అది ఏమి అయినది?

జ—అది Magistrate దగ్గరకు విచారణకు వచ్చినది.

ప్ర—తీర్పు చెప్పినాడా లేదా?

జ—తీర్పు చెప్పలేదు.

ప్ర—వాటి సంబంధమైన కాగితాలు లేవా?

జ—చూచి చెప్పెదను.

ప్ర—మీకు జమీందార్లకు దావాలు వున్నవా?

జ—వారు స్వయముగా దావాలకు రారు. రైతుకు రైతుకు దావాలు పెట్టెదరు. (Here he presents a document and says) రైతును ప్రోత్సహించి దావా చేయించినారు మామీద.

ప్ర—నీ పేరు ఏమి, మాదిన పాపయ్యా? మాదిన లచ్చయ్య ఎవరు? గడ్డెయ్య అంటే ఎవరు?

జ—అతను ఇంకొకడు.

ప్ర—చెరువులను గురించి ఉన్నది ఇంతే.

జ—కోర్టువారే decree యిచ్చినారు.

ప్ర—కాగితములు ఎక్కడ ఉన్నవి?

జ—వకాల్తా ఇచ్చినాము. వాళ్లవద్ద నున్నవి.

ప్ర—శిస్తు హెచ్చుచేసినారని వ్యాజ్యాలు జరిగినవా ?

జ—నామీద వ్యాజ్యం వేస్తే వెళ్లలేదు. Ex-parte decree లు అయినవి.

ప్ర—శిస్తు ఎక్కువను గురించి దావాలు Pending లో ఉన్నవి అంటావు.

జ—ఔను.

ప్ర—మీ ఫిర్యాదు జమీందారుమీద ఏమిటి ?

జ—మరమ్మతులు చెరువులకు సరిగా చేయరు. పన్ను ఎక్కువచేయుట.

ప్ర—ఈనాములు ఉన్నవా నీకు ?

జ—దరిమిలా ఈనాములున్నవి. చుట్టు ప్రక్క భూములకంటె శిస్తు ఎక్కువ వేయుచున్నారు.

ప్ర—శిస్తు ఎంత ఎక్కువ వేసినారని చెప్పుచున్నావు.

జ—రూపాయికి రూపాయి ఎక్కువ అయినది.

ప్ర—ఇప్పుడు చెల్లించుచున్న శిస్తు ఎంత, నిన్ను జమీందారు చెల్లించమన్న శిస్తు ఎంత, నీవు ఎంత ఇస్తాను అంటున్నావు?

జ—నన్ను అడగరు.

ప్ర—ఎంతకు దావాచేసినాడు ?

జ—సుమారు 100 రూపాయిలకు వేసినాడు వ్యాజ్యము.

ప్ర—జమీందారు వ్యాజ్యం వేసినాడు-దానిలో ఎంత తగ్గవలెనని మీ వాదము.

జ—యకరమునకు రూ. 1, 2, 3 తగ్గవలెనని. ఒక్క సంవత్సరం పండును, ఒక్క సంవత్సరం పండదు. ఒక్క సంవత్సరం గాలి వల్లను, పురుగు బాధవలనను నష్టము కలుగును. తమాము సంవత్సరముల వారీ పోవడం కూడా కలదు.

ప్ర—జమీందార్లకు ఏమయినా ఇస్తాను అంటావా ?

జ—మాకు భోజనానికి కావలసినది ఇచ్చి తక్కినది తీసికోనియ్యి.

ప్ర—మీరు పండించే పంటలో ఎంత అయితే మీ భోజనమునకు సరిపోవును ?

జ—మేము పండించినది తినుచున్నాము. మిగిలినది వారికి ఇచ్చుచున్నాము. అంతా అమ్మితే తెల్సును. వస్తువు యివ్వగలముగాని డబ్బు ఎక్కడ ఇయ్యగలము ! పండిన వస్తువు ఇవ్వగలముగాని డబ్బు ఎక్కడ ఇవ్వగలము !

ప్ర—పండించిన వస్తువులలో ఎంతభాగం ఇవ్వగలవు ?

జ—ఇంత అని ఏలా నిర్ణయంచేసి చెప్పగలము !

ప్ర—సగభాగం ఇస్తావా ?

జ—ఖర్చులు పోను సగము భాగం పండినప్పుడు ఇస్తాను.

ప్ర—కాగితములలో ఎంత అని వ్రాసికొంటున్నారు. వీలు సరిగా ఉంటే నీవు పండించిన పంటలో ఎంత భాగం ఉండును. కోర్టులో వ్యాజ్యంకాదు. భయపడకుండా చెప్పు. న్యాయముగా చెప్పవలెను. ఉంటే ఇస్తాను లేకపోతే లేదు అని చెప్పుట ఒక పద్ధతి. పండిన దంతా మీ యింటి ఖర్చుకు సరిపోతుందంటె ఎట్లా? నీవు జమీందారుకు బాకీ ఉన్నావా ?

జ—ఖర్చు సంవత్సరం బాకీ యివ్వలేదు. తరువాత కొంచెము "Peshkash" కట్టి నాను.

ప్ర—'Peshkash' కట్టుట అంటే ఏమిటి ?

జ—సర్కారు వచ్చి "జప్తు" చేసినారు.

ప్ర—ఏ సంవత్సరం ?

జ—ఈ సంవత్సరంగాక ముందు సంవత్సరం.

ప్ర—నీవు ఎంత బాకీ పడినావు ?

జ—జమీందారుతో లెఖ్ఖ చూచుకొనలేదు.

ప్ర—పట్టాలు ఇచ్చినారన్నావు.

జ—15 సంవత్సరములు క్రింద పట్టాలు సరి.

ప్ర—మొట్ట మొదట 12 వేలకు Joint Patta ఇచ్చినారన్నావు. తరువాత విడి పట్టాలు ఇచ్చినారు అన్నావు.

జ—12 వేలకు Joint పట్టా ఇచ్చిన తరువాత విడిపట్టాలు యిచ్చినది 15 ఏండ్లకు ఇచ్చినారు. 15 ఏండ్లు అయిపోయి 3 ఏండ్లు అయినది.

ప్ర—భూమి మీ క్రిందే ఉన్నది.

జ—12 వేలకు Joint పట్టా ఇచ్చినారు. తరువాత విడి విడి పట్టాలు 15 ఏండ్లు అయినది. అవి అయిపోయి 2, 3 ఎండ్లు అయినది.

ప్ర—తరువాత ఏమీ పట్టాలు ఇయ్యలేదు. మీకు జమీందారుకు తగాదా ఏమిటి ?

జ—ఈ 'Peshkash' స్థిరము చేయుటకు, ఈ శిస్తులు స్థిరము చేయుటకు చూచుచున్నారు.

ప్ర—జప్తు 15 ఏండ్ల వెనుకటి బాకీకిగా ?

జ—పట్టా లేకుండా సాగుబడిచేసిన దానికి జప్తు చేసినారు. వెనుకటి దానికి కాదు.

ప్ర—జప్తు విడిచిన తర్వాత ఎన్ని ఏండ్లు అయినది ?

జ—జప్తు విడిచిన తర్వాత ఒక పంట అయినది.

ప్ర—నీవు ఏమాత్రం ఇయ్యవలెను ?

జ—మొత్తం మీద యిచ్చినాము.

ప్ర—నీవాటాకు ఎంత ఇయ్యవలెను ?
జ—రశీదు చూడకపోతే చెప్పలేను.
ప్ర—ఉన్నదా రశీదు ?
జ—సొమ్ము కట్టినా, రశీదు తీసికొనిరాలేదు.
ప్ర—ఏ Revenue Inspector వద్ద.
జ—Sompet లో కట్టినాము.
ప్ర—నీవు విచారణకు వచ్చినావు. ఇంకా చెప్పవలసినవి ఉంటే చెప్పుము.
జ—ఇంకా ఏమీ లేదు.
ప్ర—మండపల్లి గ్రామమునకు రూ 700 లు శిస్తు ఆయకట్టు ఎంత ?
జ—ఔను. ఆయకట్టు ఎంతో తెలియదు.
ప్ర—గ్రామము మొత్తం పంట ఎంత, గల్లా ఎంత ?
జ—పండడము ఏమి పండును బాబూ !
ప్ర—కొబ్బరికాయ ఎంత పండును ?
జ—20 పణాలు.
ప్ర—పణము అనగా ఎన్ని ?
జ—80 కాయలు.
ప్ర—గ్రామము మొత్తం మీద ఎన్ని చెట్లు ఉన్నవి ?
జ—సుమారు వెయ్యి చెట్లున్నవి.
ప్ర—వెయ్యి చెట్లు ఎంత కొబ్బరి కాయ అగును ?
జ—ఒకటి-రెండు తీస్తే తినివేయుదుము. ఎంత అని చెప్పగలము ! 4, 5 పణాలు అగును.
ప్ర—మీరు కట్టే 60 రూపాయలు ఎంతకు ?
జ—4 యకరాల పల్లము, 5 యకరాల మెట్ట, ధాన్యం 2 బండ్లు—1, 2 పణం కొబ్బరికాయ అగును.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—మీ ఊరిలో ఎన్ని చెర్వులు ? పల్లం భూమి ఎంత ?
జ—2 చెర్వులు - ఇంత పల్లం అని చెప్పలేను.
ప్ర—తూములు లేవా ?
జ—ఒక్క చెరువుకు ఉన్నది. ఒక్క చెరువుకు లేదు, పడిపోయినది మరమ్మతు చేయడు.
ప్ర—జమీందారు ఏమైనా మరమ్మతు చేయునా ? జమీందారుకు భూమి ఉన్నదా మీ ఊరిలో ? ఎవరుయినా నీరు పంచి పెట్టుట ?
జ—జమీందారు మరమ్మతు చేయడు. గ్రామము అంతా కలిసి నీరు తీసికొంటాము.

The CHAIRMAN :

ప్ర—ఏమైనా గడ్డలు - ఏరులు ఉన్నవా ?
జ—లేవు.
ప్ర—రశీదు యిస్తారా ?
జ—ఇచ్చినవాళ్లకు ఇస్తారు, ఇవ్వనివాళ్లకు ఇయ్యరు.
ప్ర—నీకు యిచ్చినారా ?
జ—నాకు యిచ్చినారు.
ప్ర—రశీదు యెవరు యిచ్చేవారు ? బాకీలకు యిస్తారా ?
జ—ఎవరు వుంటే వారు బాకీలకు యియ్యరు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీకు 4 యకరాలు 60 సెంట్లు పల్లం వున్నది అన్నారు. ఈ సంవత్సరం దానిలో యేమి వేశినారు పైరు ?
జ—దానిలో వరి వేసినాము.
ప్ర—చెరువులో నీళ్లు వున్నవా ?
జ—లేవు.
ప్ర—పంట ఏమి అయినది ?
జ—3 బండ్లు అయినది. 21 బస్తాలు.
ప్ర—దానికి యెంత శిస్తు యిస్తారు ?
జ—యకరమునకు రూ 7-8-0, 8-0-0 లు యిస్తాను.
ప్ర—మెట్టలో ఏమి పైరు వేయుదురు ?
జ—చోడి - కూరగాయలు.
ప్ర—ఈ సంవత్సరం మెరక పండినది అన్న మాటా ?
జ—ఈ సంవత్సరం వర్షం లేక పండలేదు.

ప్ర—ఎన్ని చెట్లున్నవి కొబ్బరి చెట్లు?
జ—5 యకరాలకు నూరు చెట్లున్నవి.
ప్ర—ఎన్ని కొబ్బరికాయలు అయినవి?
జ—ఎంత వచ్చినది చెప్పలేము. కావలసినప్పుడల్లా తినివేయుచుందుము.
ప్ర—ఆ గ్రామములో ఎంత భూమి వున్నది?
జ—నేను శిస్తు 60 రూపాయలు యిస్తూ వున్నాను.

The CHAIRMAN:

ప్ర—బాకీ ఎంత ఇవ్వాలి జమీందారుకు?

జ—నాకు తెలియదు. 3 సంవత్సరాలుగా "Peshkash" కట్టుచున్నాము. బాకీ వున్నదని చెప్పలేము. లేదు అని చెప్పలేము. 3 సంవత్సరములనుండి శిస్తు జమీందారు అడగలేదు.

ప్ర—మీకు యీనాం ఉన్నదా ఆ గ్రామంలో?

జ—యీనాం కొనుక్కున్నాము. లేదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఇతర గ్రామంలో యీనాం ఉన్నదా, దానికి ఎంత శిస్తు ఇస్తున్నారు?
జ—అవును యీనాం భూములకు యకరమునకు అ 4 లు ఇస్తున్నాము.
ప్ర—ఈనాంకు జమీందారుగారికి వేరుగా యిచ్చేదికదా? ఇది చూచుకొనకుండా కొనుక్కున్నారా?
జ—గవర్నమెంటుకు యిచ్చే పన్ను యెక్కువచేసినారు అంటున్నారు. అది యిమ్మని అడుగుచున్నారు. ఇయ్యకపోతే దావాలు చేయుచున్నారు.

ప్ర—జమీందారుగారు శిస్తు యెక్కువచేసినారు అనుచున్నారు. మీకు ఉన్న భూమి సాగు చేయుటకు ఎంత అగును? 1 యకరాకు సాగు యెంత అగును?

జ—ఎకరమునకు 20 రూపాయలు విత్తనాలు మందలు అన్ని కలిపి పొలమునకు ఖర్చు అగును. మెరకకు యింకా యెక్కువ ఖర్చు అగును. మెరకకు "దుక్కులు" యెక్కువ అగును.

ప్ర—నీకు పండిన వస్తువులో, పంటలలో జమీందారుగారికి యెంత యిస్తావు?
జ—పండిన సంవత్సరం వారు చూచి యెంత తీసికొంటే అంత యిస్తాము. వారు యెంత తీసికొంటే అంతా యిస్తాము.

The CHAIRMAN:

ప్ర—ఇప్పడు శిస్తు యెక్కువ చేసినారు అంటున్నావే, వానికి చెరువులకువాటికి మరమ్మతుచేసి, అడుగుచున్నారా?

జ—మరమ్మతులు చేస్తాము అనిచెప్పి యెక్కువ చేసినారు. మరమ్మతులు చేయలేదు.

ప్ర—మీ భూములకు ప్రక్కన గవర్నమెంటు భూములున్నవా?

జ—మాకు తగిలే గవర్నమెంటు భూములున్నవి.

ప్ర—గవర్నమెంటు భూములకు యిచ్చే శిస్తుకు మీరు యిచ్చే శిస్తులకు భేదము ఉన్నదా; గవర్నమెంటు రైతు యెంత యిస్తాడు? నీవు యెంత యిస్తున్నావు

జ—తేడా సగమునకు సగము సంగోరు తేడావున్నది. గవర్నమెంటు న్యాయంగా పరిపాలనచేసి తీసికొన్నారు. జమీందారుకు పరిపాలన తెలియదు. అందరు తలయొక్క చెడ్డ వేయుచున్నారు.

ప్ర—సగమునకు సగము తేడా ఉన్నదంటావా?
జ—అవును బాబూ.

Witness No. 2 **Vizagapatam.** **7th January 1938.**

Oral evidence of Mr. K. Ranganathaswami, Vakil, Sompeta.

Replying to the Chairman, he stated that he was a B.A., B.L., living at Sompeta. He was not a ryot himself. He had sent a written memorandum to the Committee two days ago. Formerly, he was Agent of the Vizianagram Estates at Benares. He was not now connected with any zamindari in any capacity.

Explaining his written memorandum, he stated that all estates must be compulsorily surveyed. For settlement of rent, thirty years' period must be taken and the lowest price during that period should be adopted as the price of conversion of paddy into money.

The cost of cultivation should not be fixed at any price, because it varied considerably from place to place. From the net produce one-fourth might be the share of the zamindar and the rest should go to the tenant. The tenant must have a living wage.

With regard to collection of rent, he suggested that the system of maintaining accounts must be standardized so that the tenant must be able to get in writing the amount he had to pay, on payment of a sum of half an anna or one anna. Village panchayats must be constituted for each village or group of villages and the work of collection should be entrusted to them. In order to encourage thrift on the part of the ryot, a village bank might be started and the tenant might be asked to keep in fixed deposit with the bank, sufficient money to cover the payment of cess.

At present, distraint was in the hands of the zamindar and there was much trouble. No holding should be brought for sale unless the demand of the zamindar was equivalent to the cost of the revenue field. At present, even when there was a demand for Rs. 4 only, the field was sold. The zamindar should not have recourse to proceedings under section 112 unless the demand of the tenant came up to the value of the field.

At present suits were being filed before the Divisional Officer. All rent suits must be transferred to the jurisdiction of the tahsildar. On account of long distances which the tenant had to travel and on account of poverty, the tenant was not able to contest the suit. Jurisdiction might be transferred to the local tahsildar up to Rs. 500. The rent should be fixed once for all.

He confirmed what he had stated in his written memorandum.

Replying to Mr. Mahboob Ali Baig whether receipts were not given to the tenant for payment of the amount due, the witness observed that the zamindar was crediting the money paid, as he pleased. He had no personal knowledge of the matter. Under the present system, the tenant did not know how much he had to pay. If there was statutory provision that the zamindar should give to the tenant the details of the whole demand, the tenant would be in a better position.

Answering the questions put by the Zamindar of Mirzapuram, the witness stated that he had served as an Estate Amin in the Vizianagram Estate and that he knew something of accounting. As a Supervising Officer he directed the Revenue Officer of the Estate to give receipts to the tenants. The question whether the rates were high did not arise then. The proportion paid by the tenant to the zamindar was considered to be half and half. Personally he did not know whether that rule was followed. The highest rates of Rs. 7 for wet land and Re. 1–2–0 for dry land were not high.

Witness No. 3. **Vizagapatam.** **7th January 1938.**

Oral evidence of Mr. Bade Venkatareddi Nayudu, son of Narayanadas Nayudu, aged 40, Ravivalasa village, Patha Tekkali estate.

ప్ర—మీది ఏ ఎస్టేటు లోనిది?

జ—పాత టెక్కలి ఎస్టేటు లోనిది?

ప్ర—మీకు ఏమైనా ఉద్యోగమా?

జ—లేదు రైతును.

ప్ర—మీరు వ్రాతమూలకముగా ఏమైనా ఇచ్చేరా?

జ—ఇదివరకే ఇచ్చినాము. శ్యామసుందర రావుగారిద్వారా ఇచ్చినాము. టెక్కలిలో రైతు సంఘం ఉంది.

ప్ర—దాని తరఫున వచ్చినారా?

జ—సంఘమునకు నేను ప్రెసిడెంటును.

ప్ర—టెక్కలి రీసెటిల్‌మెంటు ఎప్పుడు అయింది?

జ—రీసెటిల్‌మెంటు లేదు. మొదటి సెటిల్‌మెంటు అయింది. 1929 లో కొన్ని, 1932, 33 లో కొన్ని అయినవి.

ప్ర—అదే మొదటి సెటిల్‌మెంటా?

జ—అదే మొదటి సెటిల్‌మెంటు.

ప్ర—ఈ సెటిలుమెంటు కాక పూర్వము దేని ప్రకారము సిస్తులు యేర్పాటు అయినవి ?

జ—పూర్వము కొన్ని గ్రామములతో గుత్త ఉండేది. రైతువారి అంచనాగా ఉన్నవి. గుత్తగా ఉండేవి. అంతే డవులు అంచనాచేసి దానిపైన పోటీ తగిలించి దాని తరువాత రైతువారిగా ఇచ్చేవారు. కొంత భాగము సెటిలుమెంటులోను, కొంత భాగము అంచనాలోను ఉన్నది. గవర్నమెంటు సెటలుమెంటు లేకుండా ఉంది.

ప్ర—గుత్తకు ఉండడం అంటే కొంత explain చేసి చెప్పండి ?

జ—వాళ్ల పెద్ద మనుష్యులను తెచ్చి గ్రామ మొత్తముమీద ఎంత పండుతుందో చూడడము. ధరలు చేయడము తోలకరిపంట ఎంతోచూసి కొంతమందిని పిలిచి వేలముపెట్టి యెవరు ఎక్కువ ఇస్తే వాళ్లకు గుత్తకు ఇచ్చేవారు.

ప్ర—వేలము వేస్తే ఈ జమీందారుకు ఈ వేలము వేసినదానిమీద శిస్తు యెవరు ఇచ్చేవారు ?

జ—వేలములో కొన్నవారే ఈ మొత్తము ఇచ్చేవారు.

ప్ర—వాళ్లు ఏలాగు వసూలు చేసేవారు ?

జ—వాళ్లలోవాళ్లు అంచనా వేసుకునేవాళ్లు.

ప్ర—గుత్తకుచేసినారు అన్నారే. వేలములో కొనుకునేవారా జమీందారుకు డబ్బు ఇవ్వవలెనా ?

జ—అవును. కొన్నవారే రైతువారిగా అంచనా వేస్తారు.

ప్ర—ఆఖరున అయిన వేలము ఎంత కాలముక్రింద అయింది ?

జ—14 సంవత్సరాలక్రింద ఉండేది. ఈ 14 సంవత్సరముల క్రింద గుత్త లేదు.

ప్ర—వేలములో కొనుకునే వాళ్లు ఎట్లా ఏర్పాటు చేసికొనేవారు ?

జ—రైతులు అంతా మొత్తముమీద చెల్లించేవారు పట్టా ఒకరి పేర అన్నమాట.

MR. MAHABOOB ALI BAIG :

ప్ర—పైవాళ్లు ఎవరైనా పాడకూడదా ?

జ—అది పూర్వము ఉండేది.

ప్ర—(By the president) పూర్వము ఉన్న పద్ధతి ఏమిటి ? అదే పద్ధతి యెంత కాలమునుండి ఉంది.

జ.—సుమారు 10, 15 సంవత్సరములవరకు జరిగింది. ఇవుడు 14 సంవత్సరములక్రిందనుండి మారింది. రైతువారి అంచనా పుట్టింది. గుత్త system లో చాల నష్టములు కలుగుతవి.

ప్ర—అంచనా అంటే ?

జ—జమీందార్లు వాళ్ల మనుష్యులనుపంపి అంచనా వేసేవారు. దానికీ తగాదాలు.

ప్ర—ఈ అంచనా ప్రతి సంవత్సరమా ?

జ.—ప్రతి పంటకు ప్రతి సంవత్సరము ఈ అంచనా ఉండేది. ఇప్పటివరకుకూడా కొన్ని గ్రామములలో ఆ పద్ధతులే ఉన్నవి.

ప్ర—Estate Land Act గ్రామముతో లేదా ?

జ—Estate Land Act వ్యతిరేకంగా జరుగుచున్నవి. సాధారణముగా రైతులు అంచనా వేయలేరు. పట్టాలు మచ్చలకాలు లేవు. ఎస్టేటులో అమానిగా సంగోరు ఉన్నవి. అంచనా వేసి 1, 2 సంవత్సరములకు ఇచ్చేవారు.

ప్ర—పండిన తరువాత అంచనావేసి వంతులు వేసికొనడమేనా ?

జ—పండిన తరువాత భూమిమీదికి వచ్చి ఇంత అంచనా అని వేయడము. అది ఎంత అని అడిగితే చెప్పక పోవడము. డిసంబరులోను పంట కోతకు పూర్వము.

ప్ర—అంతకు పూర్వము ఏమైనా జరిగేదా ?

జ—వచ్చే సంవత్సరానికి ఈ మాదిరిగా ఉండవలెను అని వ్రాసుకొనడం లేదు.

ప్ర—మామూలు పద్ధతి ఏమిటి ?

జ—ఎస్టేట్లతో గరిసెకు 18 పుట్లు అని ఉంది. మొదటినుంచి ఎస్టేట్లు వున్న లగాయితు గరిసెకు 16 పుట్లు జమీందారుకు రైతుకు 14 పుట్లు అని పూర్వకాలపు ఏర్పాటు. ఆ ప్రకారము వారు తీసుకుంటారు. 1908 వ సంవత్సరము తరువాత ఎక్కడ ఎప్పుడు లేదు.

ప్ర—ఆ సిద్ధాంతము పెట్టుకుని ఎస్టేటు ఆఫీసరులు వచ్చి "మొత్తము ఎంత ఉన్నవి. అందులో 16 పుట్లు వంతు మాకురావలెను." అని అంటారు. అదే ఇప్పటివరకు ఉంది. అమాని ఎస్టేటుకు సగానికి ఉంది.

జ—ఈ బాధపడలేక ఇప్పుడు సర్వే పెట్టుకున్నాము. రైతువారి డబ్బుపెట్టి సెటిలుమెంటు చేయించుకున్నారు.

ప్ర—రైతులేనా ?

జ—రైతులు పూర్తిగ డబ్బుపెట్టి చేయించారు తరువాత జమీందారులు సగము ఇచ్చేరు.

ప్ర—తరువాత ఎట్లా జరిగింది ? సెటిలుమెంటు అయిన గ్రామములకు ?

జ—సెటిలు మెంటు అయిన తరువాత అంచనా సిస్టము (system) లేదు. పట్టా ఇంతా అని దొరగారు సెటిలు చేయించారు. ప్రతి రైతుకు పట్టా ఇచ్చారు. ఈ తరముకు ఇంతరేటు అన్నారు.

ప్ర—3 వ పద్ధతి ఏమిటి ?

జ—గవర్నమెంటు చేయలేదు. రైతు చేయలేదు. జమీందారే సెటలుమెంటు చేసేరు. అది అన్యాయము.

ప్ర—ఏమిటి అన్యాయం ?

జ—అంతకంటె ఎకరానికి 2, 3 రూపాయలు అధికము వేసినారు.

ప్ర—ఎందుకు వేసినారు, ఎందుకు ఒప్పుకున్నారు ?

జ—పంట తీయకుండా ఉంటే మరి ఏమి చేస్తారు. 1933, 34 లో అయింది.

ప్ర—మీకు ఉండేబాధ ఏమిటి ?

జ—రేట్లు చాల అధికమైనవి.

ప్ర—ఇప్పుడు విధములు అయిన పద్ధతులు ఉన్నదా ? ఒక్కొక్క పద్ధతి తీసుకుని పూర్వపు రేటు ఎంత, ఇప్పుడు ఎంత అధికమైనది చెప్పగలరా ?

జ—పూర్తి సెటులుమెంటు అయింది. రైతుకు సాధారణముగా మదుపు, కూలీలు సుమారు రూ 20 లు ఎకరానికి అగును. దానికి సుమారు 16 తూములు రేటు ఉంది. పండిన సంవత్సరము 10 పుట్లు పండడం కష్టం. రైతు ఇంత కట్టడం కష్టం.

ప్ర—ఐతే ఖర్చులు ఎక్కువ అన్నమాట, జమీందారు ఏమి చేస్తాడు ?

జ—అందులో ఈ ఋణములు అయినవి. జమీందారు సిస్తులు ఎక్కువ అవడంవల్లను.

ప్ర—అమాని దానిలో ?

జ—16 పుట్లు ఇవ్వడమువలన వానికి 14 ఉన్నవి మదుపు తీసివేస్తే జమీందారు భాగము చెల్లించితే వాని తిండికి లేదు.

ప్ర—కూడవచ్చాంటలో ?

జ—అంతకంటె అన్యాయం. మంగళసూత్రాలు అమ్ముకోవడము. ఇప్పుడు చెప్పినదంతా తాటాకు విషయము.

ప్ర—ప్రత్యేకము రావిశలస విషయం ?

జ—10 సంవత్సరముల మొత్తము రూ. 4,800 వచ్చింది. రైతులందరు కలసిప్లీడరును పెట్టేరు. వాదించేరు. ఇనాము, జిరాయితి జాయింటుగావున్నవి. 10 మంది మీద్ద మళ్లీ వేసినారు. అప్పుడు రాజీ పద్ధతికి దిగినారు. రూ. 4,750 రావలసిన గ్రామంలో రూ. 5,750 కు రాజీపడినారు. సుమారు 650 ఇందుకు అధికము అయింది. అన్ని గ్రామములకు 1, 2, 3 చెరువులు ఉండేవి. కాని ఆ గ్రామానికి చిన్న చిన్న బండలు 30 ఉన్నవి. మరామ్మతు అన్నది లేదు. అందులో ఈ కరవు 1935 వ సంవత్సరముతో (Commissioner) గారు వచ్చి అల్లరి చేస్తే 20 వేలు ఇస్తాము అని 15 వేలవరకు లెక్కచెప్పి రోడ్డుసైడు గ్రామములలో మరమ్మత్తుచేసినారు. రూ. 1,200 లెక్క చూపించి 300 రూపాయలు పని చేయించారు. అదే Wood దొరగారికి చూపెట్టినది. బోర్డువారు వేయించిన రోడ్డుకూడా చూపించేరు. చెట్టూరు సబు కలెక్టరువారు వచ్చారు.

ప్ర—మీ టెక్కలి ఎస్టేటులో ఏ మాత్రము చెరువులు ఉన్నవి ?

జ—సుమారు 6,700 ఉంటవి. కాని పూర్తిగ చెప్పలేను.

ప్ర—వానికి రిపేరు (Repair) అన్నారు, ఎప్పటినుంచి లేవు ?

జ—నా ఎరుకను లేవు. అంటే 40 సంవత్సరములు. నేను ఎరిగి మరమ్మతులేదు.

ప్ర—ఇది ఎవరి డ్యూటి ఏమి ?

జ—జమీందార్లదే, డబ్బు వారు మాకు ఇవ్వరు కదా.

ప్ర—రైతు నిలకడలేకపోతే ? మీకు వారికి సంబంధం ఏర్పడలేదు కదా ?

జ—రైతులు డబ్బు రాజాగారికి చెల్లిస్తున్నారు.

ప్ర—Private Settlement ఏమిటి ?

జ—దానిపైన అధికము శిస్తులు ఉన్నవి.

ప్ర—ఎట్లా ?

జ—రైతులచేత వ్రాయించుకున్నారు. బడగాము శివరాంపురం గురించి ఉన్నవి.

ప్ర—శిస్తు బకాయిలు ఏమిటి ?

జ—అంచనా గ్రామములలో ఉండేవారికి అంబారం చెల్లిస్తే రసీదులు ఇవ్వరు.

ప్ర—ఎంతకాలంనుంచి ఇట్లా ?

జ—ఎప్పుడు లేదు. దావాలు పెట్టడము అమలు పెట్టించడము. దగవు వస్తే బాకీ ఉన్నది అని దావాలు పెట్టడము. రసీదులు ఇచ్చినాకూడా డిక్రీలు చేయించుచున్నారు. రైతు సరిఅయిన కాలంలో దాఖలు చేయక పోవడంవల్ల.

ప్ర—మీరు రైతు సంఘంనకు ప్రెసిడెంటా ? కాదా ?

జ—పాత టెక్కలి ఎస్టేటు అంతగురించి చెప్పినాను. అందులో వ్రాసిన సంగతులే ఇప్పుడు చెప్పినాను.

ప్ర—ఇంకా ఏమైనా ఉన్నవా ?

జ—ఏమిలేదు. చెరువులబాధ ఎక్కువగ వున్నది.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—సెటలుమెంటులో రేటు ఎంత ?

జ—రూ 14, 12, 10 లు.

ప్ర—రైతువారి భూములు ఉన్నవా ? గవర్నమెంటా ?

జ—మాకు దగ్గెర గవర్నమెంటు భూములు ఉన్నవి. రూ 2 లునుండి రూ 4 లు వరకు ఉన్నవి

ప్ర—మాగాణీకి ఖర్చులుపోను ఎంత మిగులును ?

జ—10 పుట్లు పండితే రూ 20 లు ఖర్చు మరి మిగలదు. స్వంతంగా చేస్తే కూలే మిగులుతుంది.

ప్ర—రసీదు అడిగితే ఇవ్వరా ?

జ—సాధారణముగా 100 కి 90 మందికి ఇవ్వరు రాజాగారితో తగవుపెట్టుకునే రైతు ఎవరు.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—చెరువుల విషయమై ఏమైనా పెటిషనులు పెట్టినారా? ఎప్పుడైనా జమీందారుగారు ఏమైనా చేసినారా?

జ—అలాటి పిటిషనులు పెట్టినా మరమ్మతు లేదు.

ప్ర—మేముకూడా ఏమైనా ఇస్తాము అంటే మీరుకూడా ఏమైనా offer చేసే వారా?

జ—No Answer.

ప్ర—ఇప్పుడు కావలసిన సౌకర్యములు ఏమిటి ?

జ—పశువులు మేతకు వెళ్లకుండా చేసినారు. లైసెన్సు ఇస్తారు, కొందరకు ఓటు ఇవ్వకపోతే లైసెన్సు ఉన్నా వెళ్లనియ్యరు.

ప్ర—మీ ఎస్టేటులో ఫారెస్టు ఉందా ?

జ—రావివలస దగ్గర ఉన్నది.

ప్ర—అక్కడ ఏమైనా కలుగుతుందా ?

జ—కలుగుతుంది.

ప్ర—అడవులలో కర్రలు తెచ్చుకొనుటకు ఏమైనా అధికారం ఉందా ? ఐతే ఏలాగు తెచ్చుకొంటారు.

జ—ఎండు పుల్లలకు లైసెన్సు ఇస్తారు. రూ. 11, 12 పుచ్చుకొంటారు. నాగళ్లకు లైసెన్సు ఇవ్వరు. పచ్చికర్రలకు ఎక్కువ. వస్తువకొద్ది.

ప్ర—వ్యాపారానికి అని, వ్యవసాయానికి అని ఉన్నదా ?

జ—అది మొదట ఉండేది పూర్వము లైసెన్సు లేదు. సుమారు 20 సంవత్సరముల్కింద లైసెన్సులో కూడా విడుదల చేసేవారు. పట్టానుబట్టి వంటచెరకు తెచ్చుకొనుటకు అధికారము ఉన్నది.

The CHAIRMAN:

ప్ర—దానికి ఏమైనా కాగితములు ఉన్నవా ?

జ—కాగితములు ఏమి లేవు.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—లైసెన్సు పుచ్చుకున్నట్లు మీవద్ద నిదర్శనము ఉందా ?

జ—ఉన్నది.

ప్ర—మీ టెక్కలిలో ఎక్కడైనా పర్వతములున్నవా ? కొండలలోనుంచి రాయితెచ్చుకొనుటకు ఏమైనా చార్జి ఉందా ?

జ—ఉన్నది. బండికి పెద్ద రాయికి అ 12 లు, చిన్న రాయికి అ 4 లు.

ప్ర—పూర్వం ఇలాగ ఉందా ?

జ—పై గ్రామములవారికి ఉండేది.

ప్ర—పర్వతములహక్కు ఎవరిది, అడవుల హక్కు ?

జ—రైతుల ఉపయోగము అయినవన్ని రైతులకే ఉండవలెను.

ప్ర—పూర్వము అని చెప్పేరు, ప్రస్తుతమో ?

జ—No answer.

ప్ర—సవరలు ఉన్నారా ?

జ—ఉన్నారు.

ప్ర—మీకు దగ్గరగా ఉన్నారా ? వాళ్ల బాధలగురించి ఏమైనా చెప్పగలరా ?

జ—పోళ్లు కొట్టుకొనుటకు ఆదివరకు అధికారం ఉండేది. అది చేసికొనకుండా ఇప్పుడు ఆటంకపరచుచున్నారు వాళ్లను.

ప్ర—గుత్త ఇచ్చినపుడు పర్వతములు చేర్చా, చేర్చకా ?

జ—చేర్చరు. రావివలసకు ఇంతా ఈ సాలుకు అని వ్రాస్తారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకు ఎంత భూమి ఉంది.

జ—30 ఎకరాలు ఉంది. 10, 16 ఎకరాల పల్లం 14 ఎకరాల మెట్టు. టెక్కలి తాలూకాకు కాలువలు లేవు. 30 చెరువుల్కింద ఉంది.

ప్ర—మీరు స్వయముగా సాగుచేయించుతారా ?

జ—స్వయంగానే ఇజారాకు ఇవ్వలేదు.

ప్ర—శిస్తు ఎంత, మెట్టు ఎంత, జిరాయితి ఎంత, ఎకరానికి ఎంత ?

జ—మా గ్రామములో 300 ఎకరాల భూమికి 160 రూపాయల శిస్తు కట్టినారు. 30 ఎకరాలకు సముద్రానికి దగ్గర కొంత భూమి ఉంది. 300 ఎకరాలు ముంపుడు అగును. అక్కడ మాత్రము 3 సంవత్సరాలకు ఒకసారి పండును. దానికి 3½ రూపాయలు ఇస్తారు. దానిలోను బాధ జాస్తిగా ఉంది. ఉప్పు నీరు వస్తే చెడిపోతుంది. తక్కినదానికి 14, 16 ఉంది.

ప్ర—భూములు ఎవరైనా కొంటారా, ఎట్లా ?

జ—కొంటారు, 14, 16 రేటుకలదు రూ 1-0-0, 1-4-0 లు ఎకరానికి కలదు. 100, 125, 150 కూడాను.

ప్ర—ఐతే శిస్తు ఎందుకు ఎక్కువ ?

జ—స్వంతంగా చేసుకుంటే లాభము, కూలి పెడితే ఏమీలేదు. నేను స్వంతంగా చేయించుతాను. ఇప్పుడు నాకు 3,000 రుణము అయింది.

ప్ర—మీ స్వాధీనములు ఉండి ఎన్ని సంవత్సరములు అయింది, 40, 60 సంవత్సరములనుండి అన్నమాట, శిస్తుక్రింద ఏమి భూమి అమ్మలేదు ?

జ—మాకు ఇనాము ఉంది కాబట్టి ఈ భూమి అమ్మలేదు. 10, 15 ఎకరాలు ఉంది. దానికి Service Inam కు రూ. 2, 3. Personal Inam కు ఎకరాకు రూ. 1.

ప్ర—అడవుల విషయంలో కష్టం అన్నాడు. గవర్నమెంటు పద్ధతి మీకు తెలుసునా ?

జ—నాకు తెలియదు.

ప్ర—ఈ అడవి పద్ధతి ఏలాగు ఉండాలి ?

జ—అన్నికూడా గవర్నమెంటు మాదిరిగా ఉంటే మాకు చాలును.

ప్ర—మీ దగ్గిర సెటల్‌మెంటు రిపోర్టు ఉందా ? File చేస్తారా ?

జ—The witness filed documents.

ప్ర—సెటిల్‌మెంటుకు పూర్వం ధాన్యం ఉండేది, ఇప్పుడుకూడా ఇష్టమేనా ?

జ—ధాన్యం పుచ్చుకుంటే లాభం. 16, 14 పుట్లు అయితే లాభం లేదు. సెటిల్‌మెంటుకన్న కొంత వుపయోగం.

ప్ర—జమీందారు ఏదో సెటిల్‌మెంటు చేసేరు అన్నారు, దాని విషయములో కలెక్టరుకు అప్లికేషను చేసినారా ?

జ—లేదు. జమీందారులతో సాలవేత మా గ్రామములలో ఏమి చేయలేదు. పిటిషనులు పెడితే జాయింటు పట్టాల బాధవున్నది. ఆ బాధ బ్రహ్మాండమగు బాధ.

The CHAIRMAN :

ప్ర—ఏమి బాధ.

జ—దావాలు వేస్తారు.

ప్ర—ఎవరి భూమి వారికి ఇస్తే బాధలేదు ?

జ—పట్టాలు విడదీయవలెను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—శిస్తులు కలెక్టరు ఆఫీసులో డిపాజిటు చేస్తే మీకు మంచిదా ?

జ—మాకు సమ్మతమే. గవర్నమెంటుద్వారానే కట్టేస్తాము.

ప్ర—రైతులు లోపాయికారిగా సాగుబడికి ఇవ్వడం వుందా ? గల్లా ఇస్తారా. శిస్తు ఎవరు కడతారు.

జ—కొన్నిచోట్ల ఉంది, శక్తిలేనివాళ్ళు, భూములు ఎక్కువ వున్నవాళ్లు చేస్తారు. పండినదానిలో సగము ఇస్తారు. భూమి కలవాడే ఇస్తాడు శిస్తు. కాని అది లాభము లేదు. భూమి చేస్తేనే లాభం.

ప్ర—జాయింటు పట్టాలు Subdivide చేయవలెను అని మీరు ఎప్పుడైనా పెటిషను పెట్టినారా ?

జ—పెట్టినాము.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—గవర్నమెంటు భూమి ధర ఉంది దాని క్రయం ఎంత ?

జ—పల్లంకు సుమారు 500, 600 వుండును, మా భూములవలెనే.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—వాళ్ల ఆదా ఎంత ?

జ—గవర్నమెంటువారు వాళ్లకు నీటి సదుపాయం చేస్తారు. ఖర్చు అంతవరకు ఒకటే.

The CHAIRMAN :

ప్ర—నీటి వసతులు వున్నవా ?

జ—చెరువులు వున్నవిగాని పాడు అయినవి. రైతులే చేసికుంటారు. రిపేరులు జరుగలేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీరే Repair చేయలేదా ?

జ—Deposit లు కట్టమన్నారు. అందుకు చెయ్యలేదు.

The CHAIRMAN :

ప్ర—చెరువులు రెండు ఎస్టేట్లకు ఏలాగ వచ్చాయి ?

జ—పెద్ద Estate కనుక.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—పద్మనాభ సాగరం Repair చెయ్యమని మీరు అడిగినారా ?

జ—అడిగినాము, Court of Wards వారు చేయమని అన్నారు.

ప్ర—రూ. 20 తక్కువ అయితే రైతు ఎక్కువ అయితే జమీందారు చేయవలెను అని మామూలు ఉందా ?

జ—కొట్టిన గట్లుపోతే మరామతు చేయరు, గ్రామ మొత్తం చెయ్యడం కలదు.

ప్ర—మరామత్తులు ఎవరు చేయవలసినది ?

జ—గట్లు కొట్టేస్తే మేము. మరమ్మతులు జమీందారు చేయవలయును.

The CHAIRMAN :

ప్ర—బడగాంలో ఇప్పుడు ఎంత ?

జ—ఇప్పుడు శిస్తు 15 వుంది. పూర్వం అంచనాలో వుండేది. రాజు స్వయంగా చేయించిన సెటిల్‌మెంటు చెరువులు వున్నవి. మరామతు వాటికి లేదు.

ప్ర—ఎంత భూమి వుంది ఆ బడగాం అంత ?

జ—పూర్తిగా చెప్పలేను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—చెరువులు సరిగా వుంటే శిస్తులు ఇవ్వగలరా ?

జ—చెరువులు అయిన సరియయిన కండిషనులో ఉన్నదా ? ఈ శిస్తులు భరించలేము.

The CHAIRMAN :

ప్ర—మీ ఇనాంలకు ఏమి చెల్లిస్తారు.

జ—Service Inam లకు qurt-rent రూ. 3, Personal Inam లకు రూ. 1 వుంది.

Witness No. 4. **Vizagapatam.** **7th January 1938.**

Oral evidence of Mr. Polaki Ramakrishnamma, son of Polaki Appayya, aged 60, Temburu village, Patha Tekkali estate.

ప్ర—మీకు ఏమైనా ఉద్యోగమా ?

జ—లేదు. రైతులము.

ప్ర—మీ ఎస్టేటును గురించి ఏమైనా చెప్పగలరా? లేకపోతే మీ సంగతేనా? సంఘంతరపున ఏమైనా సంబంధం వుందా ? మీ ఊరిలో రైతు సంగంలు వున్నవా ?

జ—నేను కాంగ్రెసు మెంబరును రైతు సంఘంలో మెంబరును.

ప్ర—మీ ఎస్టేటులో బకాయిలు ఎంత ?

జ—మా గ్రామానికి 8,000 బాకీ వుంది.

ప్ర—జమీందారుకు సంవత్సరానికి ఎంత చెల్లించేది ?

జ—సుమారు రూ. 7,000 సెటిల్‌మెంటు అయింది.

ప్ర—ఐతే ఈ బాకీ ఎంత కాలంది. 10 ఏళ్లగా సొమ్ము ఇవ్వలేదు అన్నమాట ?

జ—ఇస్తున్నాముగాని రశీదు ఇవ్వరు. అదివరకు బాకీ వుంటే దానిక్రింద జమ కట్టుకుంటారు. (The witness showed a receipt given to Polaki Peddappa.) బాకీ పూజ్యం అని భూమిలోకి అమలు పెట్టినారు. ఆ రైతు ఇక్కడకు రాలేదు. వాళ్లతరఫున వచ్చినాను నేను. 1935 వ సం॥ జనవరి 22 వ తేదిన ఇచ్చినారు. జమీందారుల తరఫున Agent బాకీ పూజ్యం అని చెప్పి ఈ మొత్తము కలిపి ఈ వ్యాజ్యం వేసేడు అన్నమాట. ఇది డిక్రీ అమలు పిటిషను.

ప్ర—దావా వేసినారు అన్నారు అది ఏది ?

జ—12 ఏండ్ల నాటికథ, బాకీ వసూలు చేసికొని మళ్లి అమలు పెట్టినారు. 1926 వ సంవత్సరం తగాదా. మళ్లీ 1935 లో Execution petition పెట్టినారు.

ప్ర—ఆ Petition ఏమి అయింది?

జ—ఇప్పుడు అమలులో ఉంది. ఆక్షేపణవుంటే తెలియచేసుకోవలెను అన్నారు.

ప్ర—ఏ తారీకుకు రమ్మన్నారు అక్టోబరులోనా ?

జ—ఆ రసీదులు కొన్ని దాఖలుచేస్తే సకాలంలో చేయలేదు అని కాలదోషం అని రసీదులు కొట్టివేసినారు. నూటు కలెక్టరు కోర్టువారు ఇవికాక మరికొన్ని ఇలాంటివి ఉన్నాయి. Questioned by Mr. Mahaboob Ali Baig he said మొత్తం బాకీ ఇదేను. ఆఖరు జప్తు 3 సంవత్సరములు అయింది. కాలదోషం అన్నారు రసీదులకు.

The witness presented another receipt. 34, 35 వ ఫసలీలు అని వ్రాసి పాతదాన్నికింద రసీదు ఇచ్చేరు. నాపడా పోతయ్య వగైరా చెల్లించిన 65 సర్వేకు డబ్బు పుచ్చుకొని చేయలేదు.

Produced two receipts one for Rs. 65, dated 6th October 1934 and another for Rs. 40, dated 7th January 1936.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—కాలదోషము పట్టినదానికా ?

జ—రూ. 4,000 మొత్తానికి ఒక దస్తావేజు వ్రాయించుకున్నారు.

ప్ర—ఎందుకు వ్రాసినావు ?

జ—భయపడి జప్తు చేయిస్తాము అంటే వ్రాసినాను. బలవంతపెట్టి వ్రాయించుకున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఇది వ్రాసి ఎంతకాలం అయింది ?

జ—భయపడి వ్రాసేను.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—ఎందుకు బకాయిపడినావు ?

జ—మా గ్రామం సర్వే సెటిల్‌మెంటుకు పెట్టినాము. నా వ్యవసాయమునకు చాలక, కుటుంబ ఖర్చులకు చాలక, శిస్తులు బకాయిచేతను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఇప్పుడు ఎంత బాకీ ఉంది ?

జ—రూ 4,000 ల చిల్లరకు వ్రాయించుకున్నారు. రెండు సంవత్సరాలపైగా తణగా దస్తావేజు వ్రాసినాను. డిక్రీ మొత్తం కాలదోషం ఫసలీ కలిపి వ్యవసాయ మదింపులకు చాలక.

ప్ర—నీకు భూమి ఎంతవుంది ? స్వంతంగా చేస్తారా ?

జ—సుమారు 30, 50 పల్లము, 30 ఎకరాలు మెరక, 5, 6 ఎకరాలు పల్లానికి 14, 13, 12½, 10 కూడా ఉంది. నేను కూలీలుపెట్టి స్వంతంగా చేయించుతాను. లోపాయికారిగా ఉన్నవి లేవు.

ప్ర—లోపాయికారి రైతులు ఏమి ఇస్తారు ?

జ—అంచనాలు వేసి పంటలో కొంత ఇస్తాడు. 10 బస్తాలకు 2 కట్టుకుంటాడు. 8 లో సగము 4 బస్తాలు ఇస్తాడు. మాకు ఎకరానికి లావు అగును. విత్తనములమీద ఉడుపు, గాబు దాదాపు రూ 20 లు అగును. లోపాయికారికి 2 బస్తాలు అగును.

ప్ర—రూ 8,000 లలో డిక్రి ఎంత ? నిలచిఉన్న బాకీ ఎంత ?

జ—Decree లు 60, 70 వేలు అన్నారు. తక్కినదంతా కలిపి 80 వేలు అన్నారు. డిక్రీలు 160, 175 ధరలు చేసినారు. 10, 12 ఏళ్ల క్రిందట.

ప్ర—ఈ భూమి మీరు సంపాదించిందా ? మీ పూర్వులు సంపాదించిందా ?

జ—నేను ఏమి సంపాదించలేదు. అప్పుడు ఈ అన్యాయం లేదు.

ప్ర—అప్పుడు పంటలో ఎంత ఇచ్చేవారు ?

జ—పూర్వపు రాజులకు వ్యవసాయ మదింపులకు పోను ఇచ్చేవారు. గాని అది నాకు తెలియదు.

ప్ర—రూ 4,000 లు దస్తావేజు వ్రాసేము అన్నారు. మీరు Collector కు, Congress committee కి రిపోర్టు చేయలేదు ?

జ—మేము రిపోర్టుచేసి బతుకగలమా ? భయపడే.

Mr. M. PALLAM RAJU :

ప్ర—ఎప్పుడు పండుతుందా ?

జ—పంట ఎప్పుడు లేదు. చెరువుల మరామతు లేదు. అనేకమైన బాధలు దూరాభారములు పెట్టేరు.

ప్ర—10 సంవత్సరములలో పండని సంవత్సరములు ఎన్ని ? పండినవి ఎన్ని ?

జ—3 ఏండ్లు.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—పక్కనవున్న గవర్నమెంటు భూములకు ఎంత ?

జ—2½ నుండి 4 వరకు ఉంది. ఆ భూములు మంచివి. నీటి వసతులు ఉన్నవి.

Mr. M. PALLAM RAJU:

ప్ర—బాకీల కోసరము ఎవరినైనా దావా వేసి జైలుకు పంపేరా?

జ—వారంటులు పెట్టడం, దివాణానికి తెప్పించి దస్తావేజులు వ్రాయించడం. బనవాడలో పోలాకి కర్ణన్న అలాగ పిలిపించి జైలుకు పంపినారు.

Witness No. 5. Vizagapatam. 7th January 1938.

Oral evidence of Mr. Egalla Appa Rao, son of Egalla Ramakrishna, aged 34, Penturu village, Patha Tekkali estate.

ప్ర—మీరు రైతా? ఎంతభూమి ఉంది?

జ—నేను రైతును 15 acres భూమి ఉంది.

ప్ర—శిస్తు చెల్లించే పద్ధతి ఏమిటి?

జ—Settlement అమాని ఉంది కొన్ని గ్రామాలలో సెటిల్‌మెంటు అయింది. మొత్తం 100, 120 గ్రామాలు ఉన్నవి. మూడవ (1/3) భాగము సెటిలుమెంటు అయింది. 2 అమానిగా ఉన్నవి.

ప్ర—ఎన్ని ఏళ్లక్రిందట?

జ—సుమారు 7 సంIIలు అయినది.

ప్ర—అమానిగా అంటే శిస్తులు ఎట్లా?

జ—గుత్తకుఇస్తారు. అంచనాలు జమీందారులు స్వంతమనుష్యులచేత చేయించుతారు. వారికి డబ్బురావలసి వస్తే ఇమ్మంటారు.

ప్ర—ఇప్పుడు మీకున్న భూమి సెటిలుమెంటుఅయిన గ్రామంలోనిదా?

జ—అవును. మాగ్రామానికి ఎకరానికి 19 వేసినారు. విజయనగరంవారికికూడా కొన్ని గ్రామాలు ఉన్నవి. సెటిలుమెంటు అయినపుడు కొండపుట్టలు ఉన్నవి అని తాలూకాలోలేని శిస్తులు విధించారు. తదుపరి విజయనగరంవారికి, వారికి తగాయిదాలువచ్చాయి. మరామత్తులు లేవు. చెరువులు ఉన్నవి అని శిస్తులు ఎక్కువవేసినారు. రైతులు తగ్గించమని చెప్పినారు. అక్కడ సంవత్సరానికి ఒక Manager వస్తారు. వారి యిష్టమువచ్చినట్లు చేస్తారు. గాని ఏమిచెయ్యరు. కలెక్టరువారికి చెప్పేము. దావాలుచేసికొనమని చెప్పినారు. తరువాత ఎస్టేటులో డబ్బులేదన్నారు. అప్పుడు Court of Wards ఉండేది. 4000 ఉండేది ఇపుడు సుమారు 10,000 శిస్తులువేసినారు. 20 సంIIలు అయినది Revise చేయవలెను అంటే అలాగ చేయలేదు. రైతులను ఋణగ్రస్తులను చేసినారు. కుటుంబపోషణకుకూడా లేదు. సీతసాగరం దగ్గర కొండ ఆధారములు పోయినవి. అమాని గ్రామాలలో అంచనాలు సకాలంలో జరుగవు. హెచ్చు వేస్తారు. Decree లు ఇవ్వడం జప్తుచెయ్యడం. కొందరు భూములువిడచి పైకు వెళ్లుతున్నారు.

ప్ర—రైతులు దరఖాస్తు పెట్టలేదు?

జ—బుట్టదాఖలాగాని మరిఏమిలేదు. కయిజోల గ్రామంలో పద్మనాభసాగరం 10 సంIIలు మరమత్తుజరుగాలి అని పెట్టినాము. శిస్తుభారము తగ్గించవలెను అన్నాము. దానికి ఏమీలేదు. ఉన్న ఎక్కువ శిస్తులు వసూలుచెయ్యడమే జరుగుతుంది. అక్కడ కరువులసమయంలో కలెక్టరుగారు చూసినారు. రెండు ఎస్టేట్లకు కలసివుంది ఆ సాగరం. అక్కడ పెద్దమమాను వున్నది. గట్లులేవు. 15,000 అగును అని Engineer లు చెప్పేరు. జమీందారుకు Notice ఇస్తే ఇది జాయింటు ఎస్టేట్లది ఏమిచెయ్యలేము అన్నారు.

ప్ర—ఇపుడు మరమత్తుచేయిస్తే యెంతఅగును?

జ—50,000/- అగును. దానిక్రింద 4, 5 గ్రామాలున్నవి. మొత్తము 15,000 శిస్తు చెల్లుబడిఅగును. ఇకను పెదతామరకు చెరువులులేవు. దానికి 14 నగది శిస్తు. అది ఎక్కించి కొన్ని గరిసెలు ధాన్యం ఇవ్వవలెను అని ఏర్పాటుచేసేరు. Private Settlement లుకూడా ఉన్నవి. ఎస్టేటు తాబేదార్లు సెటిలు మెంటుచేసేరు. బలవంతంగా పట్టాల ఇచ్చేము అన్నారుగాని ఎవరు పుచ్చుకొనలేదు. మెట్టుగ్రామాలకు ఎకరానికి B 14, 15 వేసినారు. బరాయి 2,000 లేక 3,000 ఉంది.

ప్ర—మీ ఎస్టేటుకు అడవులు వున్నవా?

జ—అడవులు వున్నాయి. నాగలికి పశువులకు ఏమిఇవ్వరు. కోర్టు అఫ్ వార్డ్సు ఉన్నపుడు ఇచ్చేరు. తరువాత ఇవ్వలేదు. రుసుములు విధించేరు. విజయనగరంవారు కర్రకు, పశువులను రానివ్వరు. వ్యవసాయమునకుకూడా లేదు. పూర్వం లైసెన్సులేకుండా ఉంది. నాచిన్నతనములో ఇచ్చేవారు. ఇప్పుడు లేదు.

ప్ర—విజయనగరంగురించి చెప్పేరు ఏమిటి?

జ—నందిగాం ఎస్టేటులోనుంచి తీసుకొన్నారు. వారివారికి తగాదాలున్నవి. అవిపెట్టుకొని రైతులను బాధలు పెట్టుచున్నారు. ఇక సవరలసంగతి చాలా కష్టంగాఉంది. పోళ్లు ఎక్కువ Vetti system ఉంది.

ప్ర—విజయనగరంలో ఎలాగుంది ? నందిగాంలో ఎలాగుంది?

జ—సుమారు 30 సం॥లు అయినది. విజయనగరంవారుకూడా సెటిలుమెంటుచేసేరు. అక్కడ ఎక్కువ శిస్తు ఉండేది. కాని వాళ్లకి కొంత సవుకర్యంచేసేరు. కరువుసం॥లో రూపాయికి అ 8 లు మిరాయితు చేసినారు.

ప్ర—మీ ఎస్టేటులో Inam లు ఉన్నాయా?

జ—Quit-rent Inam లలో 2 పంటలు ఉన్నాయి జాస్తి Quit-rent వేసేరు. అది జలంతర అమీను క్రింద ఉంది. నందిగాం జమీందారుగారు టెక్కలిలో ఉంటారు. టెక్కలి జమీందారుకూడా అక్కడే వున్నారు. ఈ సం॥రం కూడా పంట తక్కువ. మదింపులు ఎక్కువ. మేము పిటిషనులు పెట్టుకున్నాము. కాని జప్తులుచేస్తున్నారు. పేషకషు జమీందారు కట్టవలెను అని మాభూములు జప్తుచేసినారు. మొత్తము కిస్తికి 5,000 ఇవ్వాలి అని అంటున్నారు. మాగ్రామానికి ఇస్తాము అంటేకూడా ఒప్పుకొనలేదు. మేజస్ట్రేటుగారుకూడా ఒప్పుకోలేదు.

ప్ర—ఎన్నిరోజులక్రిందట ?

జ—15 రోజులు అయింది. ఈ వాయిదాలు పొడిగించకపోతే చాలా కష్టం.

ప్ర—మీరు ఏమి ఇస్తాము అన్నారు ?

జ—మా నందిగాం గ్రామానికి 2,000 ఉన్నది. ఈ సం॥ అ 4 లు కంటె ఎక్కువ పండలేదు అన్నాము. నందిగాం 2,000 ఇస్తాము అన్నాము. అంటే సొమ్ముఅంతా ఈ నందిగాంవాళ్లే చెల్లించాలి అన్నారు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—వాయిదాలు పొడిగించమని అడిగేరు. ప్రారంభం ఎప్పుడుపెట్టవలెను ?

జ—ప్రారంభం February నుంచి పెట్టవలెను. 4 మాసములు పెట్టాలి. ఎస్టేటువారు డిక్రీలు కొట్టవలెను.

The CHAIRMAN :

ప్ర—ఇంకా ఏమైనా చెప్పవలెనా ?

జ—జలాధారములగురించి టెక్కలి తాలూకాలో ప్రతి సం॥రం కరవుఅగుచున్నది. కనుక ఏమైనా ప్రత్యేక. ఏర్పాటుచేయవలయును. మెళియాపుట్టినుంచి నీరువస్తే మా తాలూకాకు కరవు తక్కువఅగును.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—శిస్తు ఎట్లాఉంటే మీకు బాగుండును ?

జ—వ్యవసాయానికి అనుకూలంగాఉండాలి. 30, 50 ఎకరాలు ఉంది అన్నమాటేగాని ఏమీ కుటుంబ పోషణము జరుగలేదు. నిఖరాదాయములో 6 వ వంతు జమీందారుకు వెళ్లేటట్లుచేస్తే బాగుండును.

ప్ర—గవర్నమెంటు భూములకు ఉన్నట్లుంటే మీకు సమ్మతేనా ?

జ—సమ్మతమే. ఎకరానికి 2, 3, 4 ఉన్నవి.

The CHAIRMAN :

ప్ర—మీకు ఎంత అగుచున్నవి?

జ—ఎకరానికి 18, 19 అవును. రైతుకు వ్యవసాయంచెయ్యడానికి అవకాశం ఉండాలి. ఇప్పుడు 100 కి 40 మందే వ్యవసాయంచేసుకునేవాళ్లు. పూర్వము 75 మంది ఉండేవారు. దానికి కారణం శిస్తులభారము, ఋణములు బాగా పెరిగినవి.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఎక్కడికిపోయినాయి భూములు ?

జ—జమీందార్లకు సావుకార్లకు పోతున్నాయి. మేనేజరుదయఉంటే తక్కువ చేస్తారు. ముందు నిష్టల సోమయాజులుగారు ఇప్పుడు భగవానులుగారు. సోమయాజులుగారు రెమిషన్సు ఇచ్చేవారు. వారు 2 సం॥లు ఉన్నారు. ఇప్పటికి 3 మారులు అయింది. భగవానుపంతులుగారు 3 మాట్లు అయింది.

ప్ర—కలెక్టరుకు ఎప్పుడైనా పెటిషనుపెట్టేరా ?

జ—పెట్టినాము కాని కొట్టివేసేరు. కోర్టులు మాకు దూరము.

ప్ర—సాగరముగురించి కలెక్టరుకు దరఖాస్తుచేసేరా ?

జ—Joint Estate ఏమిచేయలేము అన్నారు. ఆర్డరు మావద్దఉంది ఫైలుచేస్తాము.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—పట్టాలు ఉన్నవా? రసీదులు ఇస్తారా?

జ—పట్టాలు లేవు రసీదులకు ఒకపద్ధతిలేదు. Revenue Inspecto ఒకొక్కతరగతిగా ఇస్తారు. బాకీలు 2,000 ఉన్నవి. మేజస్ట్రేటుగారు అంతా కట్టాలి అన్నారు. పూర్వపు బాకీలు 2,000 ఆలు పూర్తిగ మొత్తము 9,000 ఉంది. డిక్రీల మొత్తం 2,000 ఉంది. బకాయిలు 2,000 ఉండును. మా ఎస్టేటు కొన్నాళ్లు Court of Wards లో ఉండేది. అప్పుడు రైతులను పిలిపించి బలవంత పెట్టి వసూలుచేసేవారు. రైతులు బయపడి పట్టాలు పుచ్చుకొనలేదు.

ప్ర—Court of Wards అన్యాయంచేసేరా?

జ—వారికాలంలోకూడా ఇట్లానేఉంది.

The Committee adjourned its sittings for the day.

The Committee resumed its sittings at the Collector's office buildings at Vizagapatam, at 8-30 a.m. on 8th January 1938.

The following Members were present:—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. M. Pallam Raju.
Mr. Mahaboob Ali Baig.
Mr. P. S. Kumaraswami Raja.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 6. Vizagapatam. 8th January 1938.

Oral evidence of Mr. Manipathruni Suryanarayana Patnaick, son of Sundaranarayana Patnaick, aged 45, ryot, Ryot Sangha President, residing at Padmapuram village, Budar Singh estate, Sompet taluk.

The CHAIRMAN:

ప్ర—ఏఊరు మీది?

జ—పద్మపురం, బుడార్‌శింగు యస్టేటు.

ప్ర—ఎక్కడ ఉన్నదది?

జ—సోంపేటకు 10 మైళ్లు.

ప్ర—మీరు రైతా?

జ—ఔను. రైతును, రైతు సంఘ ప్రెసిడెంటును.

ప్ర—మీరు యేదైన వ్రాతమూలకముగా యిచ్చినారా?

జ—ఇదివరకు వ్రాతమూలకంగా తెలుగులో పంపినాను.

ప్ర—మీరు చెప్పేవి అందులో వ్రాసిన సంగతులేనా?

జ—అందులో వ్రాసినవి చెప్పెదను. క్రొత్త సంగతులు చెప్పెదను.

ప్ర—ఏమిటి కొత్త సంగతులు?

జ—జమీందార్లుచేయుచున్న పరిపాలనా విధానము, రైతుల దుస్థితి.

ప్ర—ఇవిఅన్ని ఆ Questionnaire జవాబులో రాలేదా?

జ—సవర ప్రజలవద్ద అక్రమములు చేయుచున్నారు. అవికూడా చెప్పెదను.

ప్ర—అవి మీరుపంపిన వ్రాతమూలకములో ఎందుకు చెప్పలేదు?

జ—కొన్ని క్రొత్త సంగతులు వ్రాతమూలకం పంపినతరువాత తెల్సినవి.

ప్ర—అవివేమో చెప్పండి?

జ—సవర ప్రజలదగ్గిరనుండి కొండజాతులవద్దనుండి యే Schedule ప్రకారం వసూలుచేసికొంటారో అది 'ఓబ్రడము'లో ఉన్నది.

ప్ర—వారెవరూ రాలేదా?

జ—వారుచెప్పలేక రాలేదు.

ప్ర—మీసంఘం వాళ్లతరపున కూడా పనిచేయుచున్నదా ?
జ—ఔను.

ప్ర—సంగతులు తెల్సిఉంటే చెప్పండి.
జ—'కొండపోడు' అని వసూలుచేయుచున్నారు. చింతపండు, గుమ్మిడికాయలు, మేకపోతు ఖర్చు, తేనె, అల్లం, నెయ్యి వసూలుచేయుచున్నారు. గంటెలకు, కందులకు వేరే 'permit' ఇచ్చి పన్ను వసూలు చేయుచున్నారు. గంటెలు రాజమార్గములోనుండి తీసికొనివచ్చుచుంటే అదనపు పన్నులువేసి వసూలు చేసిన పన్నులు ఉన్నవి.

ప్ర—సవరవాళ్లదగ్గిరనుండి ఏమీ వసూలుచేయకూడదంటారా ?
జ—ఇవిగాక ఇంకా కొంత వసూలుచేయుచున్నారు. వెదురుచాపలు, అకులు, బద్దలతో దాగర్లు మున్నగునవి వాళ్లు చేయుచున్నారు అవి జమీందారే కొనవలయును గాని ఇతరులు కొనకూడదట! జమీందార్లు ఒక్కఅణాకు కొని అయిదణాలకు అమ్ముదురు.

ప్ర—జమీందారు అమ్మేది ఎక్కడ?
జ—Private వర్తకులకు అమ్మివేయును.

ప్ర—ఎంతకాలమునుండి జరుగుచున్నది ఇది?
జ—ఇరవైఏండ్లనుండి నాకు తెల్సినప్పటినుండి జరుగుచున్నది. Estate లో 'రాజభాగం' ఎక్కువచేసి పనిచేయు చున్నారు.

ప్ర—శిస్తు వసూలు మీ Estate లో ఏ పద్ధతిమీద ? 'అమానీ' పద్ధతా ?
జ—అంచనాపద్ధతి. అమానీపద్ధతి. 6-7 రేట్లు వేసినారు. 5 గ్రామాదులవాళ్లు—ఒక్క గ్రామంవాళ్లు 925, ఒక్క గ్రామంవాళ్లు 100, ఒక్క గ్రామం 130, ఒక్క గ్రామం 150, ఒక్క గ్రామం 180 చెల్లించుచుండేవారు. కలెక్టరు కోర్టులో 'Suit'లు వేసి వాళ్ల తాలూకు భూములు అమ్మించివేసి, ముగ్గురు గ్రామస్తులకు సాగుకు భూమిలేకుండాచేసి, వారికి ఇష్టంవచ్చినవాళ్లకు ఆమరకం చేసినారు. సుమారు నూరు కుటుంబములు అన్నములేక అల్లాడుచున్నారు.

ప్ర—చాలామట్టుకు అమానీ System అన్నారు. తరువాత వేసిన వ్యాజ్యములలో రాజీపడ్డారు అన్నారు. 'అమానీ' System ఉన్న భూములకు కోతకుపూర్వం 'అంచనా' వేయడమేనా ?
జ—అంచనావేయడమే. రైతులను 15 రోజులుపూర్వం 'Estate'కు తిప్పడం, రాత్రులలో అడవి జంతువులబాధ, కాచుకొనిఉండుట కష్టం, అంచనావేసి 15 రోజులు 'Estate' office కు పిలిపిస్తూ కష్టపెట్టుచుండుట. ఆ 15 రోజులు తిరుగుటలో కోతులబాధ ఎక్కువగా నున్నది. రాత్రులలో అడవిజంతువులబాధ ఉన్నది. ఈబాధలు పడలేక యేదో ఒప్పుకుని వచ్చెదరు. దున్నుకొనుటకు పశువులేదు. కట్టుకొనుటకు గుడ్డలేదు

ప్ర—అదా "అమీనా" "System" మీద జరిగేపని ?
జ—ఔను.

ప్ర—మీరు వేలము వేయించినారు అన్నారు. 'అమీనా' పద్ధతిక్రిందా?
జ—పూర్వంనుండి నగదు శిస్తులుండేవి. 5 గ్రామములకు ఆ 5 గ్రామములకు నగదు శిస్తు Estate పుట్టినప్పటినుండి ఉండేది. నాకు 45 సంవత్సరముల వయస్సు. నేను ఎరిగినప్పటినుండి ఉన్నది. నేను ఎరిగినప్పటినుండి నగదు శిస్తుక్రింద యీ 5 గ్రామములు ఉండేవి. అది 1920 లో 'గల్లా' భాగం క్రింద మార్చినారు. అప్పుడు ధాన్యాలకు ఎక్కువ ధర ఉన్నది. 'గల్లాభాగం' లాభము అని అట్లు మార్చినారు.

ప్ర—అప్పటినుండి "గల్లా భాగం" తీసికొను చున్నారు?
జ—ఔను.

ప్ర—ఎన్నిరోజులనుండి అట్లున్నది?
జ—ఆ గ్రామాలు కొనుక్కున్నారు.

ప్ర—ఆ గ్రామాలు ఏవి.
జ—కురుణాగోరీ - పెద్ద పోస్టా - చిన్న పోస్టా.

ప్ర—ఎవరు కొనుక్కున్నారు ?
జ—ఈ మూడు గ్రామాల భూములు జమీందారుగారు కొనుక్కున్నారు.

ప్ర—తక్కిన గ్రామాల సంగతి ఏమిటి ?
జ—తక్కిన గ్రామాలవాళ్లు Rangoon వెళ్లి డబ్బు సంపాదించి నిలుపుకొన్నారు.

ప్ర—అవి నిలుపుకొన్నారే ఎట్లు ఉన్నవి ?
జ—ఈ సంవత్సరం రూపాయకి రూ 0-1-9 అదనపు పన్ను పుచ్చుకొన్నారు.

ప్ర—20 వ సంవత్సరమునకు ఇప్పటికి మధ్య నగదీగా ఉండేవానిని భాగాల క్రిందికి మార్చినారంటున్నారు. దానివలన ఏమి లాభం?
జ—మూడు గరిశెలు యిచ్చేవారికి 6 గరిశెలు, 6 గరిశెలు యిచ్చేవారికి 10 కట్టినారు.

ప్ర—ఏమి లాభం అది?

జ—రూపాయకి అ 2 లు ఎక్కువ కట్టినారు.

ప్ర—మీరు దీనిక్ అంతా మూజువానీగా చెప్పుచున్నారు. 'అమానీ' System క్రింద ఉండడము - 'నగదు క్రిందికిరావడం తరువాత అమానీకి మార్చడమునకు నిదర్శనముగా మీకు ఏమైన కాగితములున్నవా?

జ—వెనుక 7 వేల రూపాయల రాబడి ఉండేది, ఇప్పుడు 20 వేల రూపాయల రాబడి అయినది.

[Files a document and files receipts for levies from the hill-tribes.]

ప్ర—ఇప్పుడు మొత్తంమీద ఎన్ని గ్రామాలున్నవి మీ Estate లో?

జ—25 గ్రామాలున్నవి.

ప్ర—ఇప్పుడు ఎన్ని అమానీ క్రిందనున్నవి?

జ—అన్నీ అమానీ క్రిందనే ఉన్నవి.

ప్ర—ఎవరూ వ్యాజ్యాలు వేయలేదా?

జ—ముగ్గురు రైతులుమాత్ర వ్యాజ్యములు వేసినారు. 31—37 వరకు వ్యాజ్యాలుపడి చివరకు వారు చెప్పినట్లే రైతులు రాజీనామా పడినారు.

ప్ర—వ్యాజ్యాలు వేసినారు. శిస్తులు ఏర్పాటు చేసికొన్నారా?

జ—10 ఏండ్లకు తిరిగి అన్నీ రాజీనామా పడినారు.

ప్ర—జమీందారుకి భయపడి రాజీనామా అయినారు అని చెప్పుచున్నారు. కోర్టులో వ్యాజ్యంవేసిన తర్వాత 10 ఏండ్లకు రాజీనామా పడినారు? జమీందారుగారికి భయపడి రాజీనామా పడినారు అంటారు.

జ—నిజమే. 10 ఏండ్లు పోరాడినాము.

ప్ర—మీ కష్టములు ఏమిటి?

జ—నీటి వసతులు సరిగాలేవు. బందలుమాత్రం ఉన్నవి. సరిగా నీటి వసతులు లేవు. మేము కలెక్టరుకు Petition పెట్టుకుంటే మరమ్మతుచేసినాము అని Report చేసినారు. Car, busలు లేక Road లేక officerలు అక్కడికిరారు. మరమ్మతులు చేసినాము అని జమీందారు రిపోర్టు సినారు గడ్డలకు రాళ్లు సున్నముతో కట్టినగడ్డ ఒక్కటికూడా లేదు.

ప్ర—ఎన్నిగడ్డలు ఉన్నాయి మీ Estate లో?

జ—వాగులున్నవి. ఒక్క గడ్డ ఉన్నది.

ప్ర—ఎప్పుడయినా మరమ్మతు చేయునా?

జ—మరమ్మతులు ఎప్పుడు నేను ఎరిగిన తరువాత లేవు. అప్పుడప్పుడు కొంచెం చేయుచుండేవారు. 15 ఏండ్ల నుండి మరమ్మతులు అసలేలేవు.

ప్ర—మరమ్మతులు చేయమని అడిగినారా?

జ—అడిగినాము. కలెక్టరుదాకా పోయినది. కలెక్టరుగారు చేయమని అన్నారు. రాయి యిసుక బస్తాలు వేసినారు. అవి వర్షమువచ్చి కొట్టుకొనిపోయినవి.

ప్ర—గడ్డలు ఎన్ని ఉన్నవి. ఒకటే ఉన్నదా?

జ—ఔను.

ప్ర—25—26 గ్రామములకు?

జ—కొన్ని గ్రామములకు వర్షాధారమే. గడ్డలు ఏమీ లేవు. ఇది సుమారు 10-15 గ్రామాదులకు 'గడ్డ' నిల్చును. 10-15 గ్రామాలు యీ పంటకాల్వవల్ల పంట అగుటకు అవకాశం ఉన్నది. మరమ్మతుంటే అన్ని గ్రామాలకు supply అగును.

ప్ర—మరమ్మతుల సంగతి చెప్పినారు. ఇంక ఏమి ఉన్నది? 21 సంవత్సరములో వ్యాజ్యం వేసినారు?

జ—జమీందార్లు వ్యాజ్యం వేసినారు.

ప్ర—అంచనాలు సరికాదని వాదించినారా యీ కేసులో?

జ—చిత్తం.

["Plaintiff contends that he is entitled to half the crops raised," the Chairman read from documents filed; judgment copy filed.]

ప్ర—ఈ 'Estate' 3 వ్యాజ్యాలు వేసినవారికి పరిష్కారముకోరినవారికి 'అమానీ' system యేనా?

జ—ఈ వ్యాజ్యం వేసినవాళ్లకు భూములు పోయినవి.

ప్ర—అందులో ప్రతివాదులుగా ఉన్నవాళ్లకి భూములు లేదా ఇప్పుడు?

జ—ఆ భూములే ఇప్పుడు కౌలుతీసికొని దున్నుచున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఎవరి క్రింద ఉన్నదా భూములిప్పుడు?

జ—'Estate' వారిక్రింద నున్నవి.

The CHAIRMAN :

ప్ర—పూర్వం రైతులక్రింద నున్నవి ఇప్పుడు 'Estate' వారి క్రింద ఎన్ని వున్నవి ?

జ—రెండు గ్రామాదులువాళ్లు 'బకాయి 'న్ని శిస్తున్ను చెల్లించికొన్నందువలన భూములున్నవి. తక్కిన 3 గ్రామాదులవాళ్లకు భూములు లేవు.

ప్ర—మీరు యే శిస్తునుగురించి ఆక్షేపించుచున్నారు ?

జ—రాజభాగమునుగురించి 'ఎక్కువ అని' ఆక్షేపించుచున్నాము. 'నగదు' శిస్తు ఎక్కువ అని ఆక్షేపించుచున్నాము.

ప్ర—ఎందుచేత ?

జ—యకరమునకు 'పాళు' ధాన్యం పండును. 'నగదు' వాళ్లకు పండినా, ఎండినాకూడా పుచ్చుకుంటారు. గనుక ఎక్కువయేను.

ప్ర—'నగదు' శిస్తుమీద 5 రూపాయలు సంవత్సరమునకు ఉంటే అదే భూమికి తరువాత ఎక్కువచేస్తే ఎన్నాళ్లుండును ?

జ—10 యేండ్లు అట్లుండును.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—మునుపు గ్రామాలు ఏమి ఇచ్చుచున్నవి ?

జ—వెనుక 100 ఇచ్చిన గ్రామాలు ఇప్పుడు 300, 400 న్ను.

ప్ర—మొత్తం 5 గ్రామాలపైన ఎంత వసూలు అయినది ?

జ—ఒకటి 150, ఒకటి 180, ఒకటి 190.

ప్ర—అప్పుడు 1,600 వసూలు అయినది. ఇప్పుడు ఎంత వసూలు అగుచున్నది ?

జ—నూరు రూపాయల గ్రామము 400 కు యిచ్చినారు. 135 ది 400, 180 ది 500.

ప్ర—ఏ సంవత్సరములో 180, ఏ సంవత్సరంలో 500 అయినది.

జ—1918 సంవత్సరములో 180 ఉండేది. దానితరువాత ఎక్కువ అయినది.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఈ రేట్లు 1918 లోనా ?

జ—ఔను.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—పోయిన సంవత్సరం ఎంత ఉండేది అంటారు ? శిస్తు హెచ్చుకావడమునకు కారణం ఏమిటి ?

జ—రైతులకు గతిలేక.

ప్ర—ధాన్యపు కిమ్మతు ఇప్పుడు ఎక్కువ వున్నదా ? 1918 లో ఎక్కువా ?

జ—1918 లోనే ఎక్కువ.

ప్ర—1918 లో గ్రామాలకు ఏ శిస్తు వచ్చేది అంటారు ? ఏమైన 'Sanad' ఉన్నదా ఇప్పుడు మీ దగ్గిర ?

జ—కోర్టులో పుస్తకాలున్నవి. దాఖలుచేయమంటే చేయుదును.

The CHAIRMAN :

ప్ర—ఇప్పుడు మీ దగ్గిర ఏమి కాగితాలున్నవి ?

జ—'High Court 'లో దాఖలుచేసిన print అయిన కాగితములు వున్నవి.

ప్ర—'High Court 'లో తీర్పు అయినదా ?

జ—ఔను. జమీందారుగారు గెల్చినారు High Court లో.

ప్ర—జమీందారు అడిగినంత ఇవ్వనక్కరలేదని మీరు వాదించినారా ?

జ—'ఇవ్వక తీరదు' అని తీర్పు అయినది.

ప్ర—High Courtలో యిచ్చిన తీర్పు జమీందారుకు అడిగినంత ఇవ్వమని తీర్పుచేసినారా ? మీరు చెప్పినారు 100 కి 400, 180 కి 500 అయినది అని దీనిసంగతి ఏమైనా దానిలో వచ్చినదా ?

జ—ఆ దరమిలాను ఇది అంతా అయినది. 'High Court' తీర్పు అయినతర్వాత ఇవి అన్ని రేట్లు ఎక్కువ అయినవి.

ప్ర—High Court record మీ యింటివద్ద నున్నదా ?

జ—ఔను.

ప్ర—తరువాత తెప్పించి ఇయ్యండి ?

జ—చిత్తం.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఎప్పుడన్నారది?
జ—1927 లో.

ప్ర—దాని తరువాతనే రేట్లు ఎక్కువ చేసినారు. జమీందారుగారు అన్నారు?
జ—ఔను.

ప్ర—19 లోనా ఎక్కువ అయింది అన్నారు. మీరు Judgment అయిన తరువాత ఎక్కువ చేసినారు అని చెప్పితే తప్పు అన్నమాట?
జ—1919 లో దావాలు చేసినారు రైతులమీద.

ప్ర—1919 లో ఎక్కువ చేసినారా? అందుచేత ఎక్కువ చేసినారు అన్నారా?
జ—1919 లో దావాలు చేసినారు. అవి 1927 వరకు 'Pending' లో నున్నవి.

ప్ర—1919 లోనే ఎక్కువ అయినవి అన్నమాటకు అర్థం ఏమిటి?
జ—1919 కే ఎక్కువ కోరినాడు గనుక 'అప్పటినుండి అని' మా అర్థం.

The CHAIRMAN:
ప్ర—100 కి 400 అయినది. 1919 లో వేసిన వ్యాజ్యములనే ఇవి అన్నీ ఎక్కువ కావలెనని తెచ్చినారు?
జ—గ్రామమునకు రెండు చొప్పున Test suits వేసినారు.

ప్ర—నూరు రూపాయలుండేచోట 400 అయినది అన్నారు?
జ—మాకు అంచనా ప్రకారం ఇయ్యవలెనని జాబితాలు తయారుచేసినారు. మా appeal కొట్టివేసినారు. జమీందారుగారు గెల్చినారు.

ప్ర—High Court decree తరువాత యెక్కువచేసినారన్నారు. 100 కి 400 అన్నారు. దానికి దావాచేసినారా?
జ—మొత్తం 5 గ్రామాలకు చేసినారు.

ప్ర—900 దానికి, 1,300 అయిన దానికి చేయలేదన్నారు?
జ—దానికి చేయలేదు.

ప్ర—5 గ్రామాలకు దావాలు చేయలేదన్నమాట?
జ—లేదు.

ప్ర—Test suits అన్నీ యెన్ని వేసినారు?
జ—రెండు చొప్పున వేసినారు. 8 దావాలు వేసినారు.

Mr. MAHABOOB ALI BAIG:
ప్ర—Sharfng System ప్రకారం ఇయ్యవలెనని వ్యాజ్యం వేసినారా?
జ—ఔను.

The CHAIRMAN:

ప్ర—Plaint నకలు ఉన్నదా?
[Here the witness produced papers,]
ప్ర—అవి అన్నీ Plaint నకళ్లు.
జ—Plaint నకళ్లు suit notices Appraisement petition.

ప్ర—దీనివలన యీ వ్యాజ్యంవలన ఏమి కనబడును?
జ—రాజభాగం ఇవ్వవలెనని పెట్టినారు.

ప్ర—దానికి రైతులు వాదించినారా?
జ—High Court లో pending గా నున్నది. Stay కావలెనని petition పెట్టినాము.

ప్ర—High Court లో ఫైసలు అయినది. ఇప్పుడు మీకెందుకు?
జ—అక్కరలేదు.

Mr V. V. JOGIAH PANTULU:

ప్ర—రాజుకు భాగం ఎంత రైతుకు ఎంత? అది మీకు ఇష్టమేనా?
జ—బండెడు పండిన దానికి 1¼ బండి అంచనా వేయుదురు. అంచనా తీర్పుకు 15 రోజులు తిప్పెదరు. మాది అడవి భాగం కోతులు తినును.
ప్ర—సమభాగం యిస్తే, రైతుకు కిట్టునా, కిట్టదా? ఎంత యిస్తే కిట్టును? మీకు ఎంతభాగం యిస్తే మీకు సౌకర్యం?
జ—యకరమునకు 12 కుంచములు విత్తనాలు వెయ్యాలి.

The CHAIRMAN:

ప్ర—మీకు ఎంత పండిన పంటలో యిస్తే మీకు అనుకూలము అని వారు అడిగినారు
జ—నికరంలో 6 వ వంతు యిస్తే మాకు గిట్టును.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—గవర్నమెంటు భూములలో యెట్లు యిచ్చుచున్నారు ?

జ—మాకు దగ్గరగా గవర్నమెంటు భూములు లేవు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—యకరమునకు యెన్ని పుట్లు పండును ? పుట్టి అంటే 200 కుంచాలా ?

జ—7 పుట్లు, 10 కుంచాలు పండును. 10, 12 రూపాయలు ఖర్చు అగును. మిగులునది 3 రూపాయలు. దానిలో 8 అణాలు జమీందారుకు యిస్తాము అంటున్నారు.

ప్ర—మీరు చెప్పే పొలాలు మెట్టకాదా ?

జ—ఔను.

ప్ర—మెరక సంగతి యేమి అంటారు ?

జ—8 అణాలు, 12 అణాలు శిస్తు యిస్తే మాకు గిట్టును. ఇప్పుడు 14 అణాలునుండి రూ 3-8-0 ల వరకు వున్నది.

Mr V. V. JOGIAH PANTULU :

ప్ర—'Rent' యిచ్చుచున్నారే దానిలో కేవలం యెప్పటికి ఒక్కటే rate ఏర్పాటుచేస్తే లాభమా, మార్పు జరుగుచు వుండవలెనని అంటారా ? మార్పు వుండవలెనంటారా ?

జ—Permanent గా ఒక్కటే శిస్తు వుంటే బాగుండును.

ప్ర—ఎప్పటికి ఒక్కటే rent చేయవలెనంటారా ?

జ—పంటపోతే remission ఇయ్యాలి.

ప్రశ్న—ఎప్పుడు remission ఈయాలి ?

జ—ఏమీ పండకపోతే remission ఇయ్యమని కోరుచున్నాము.

ప్ర—మీ గ్రామం survey అయినదా ?

జ—Unsurveyed ఏ.

ప్ర—Survey కి కొంత భాగం అయినా పెట్టుకుంటారా ?

జ—జమీందార్లు ప్రభువులు పెట్టుకోవాలిగాని మేము పేదవాళ్లము పెట్టుకోలేము.

ప్ర—జమీందార్లు మీవద్దనుండి 'శిస్తు'గాని 'భాగం'గాని తీసికొనుటలో బాధలున్నవా ?

జ—బాధలున్నవి. ఫసలీ వేయకుండా వసూలుచేయుట. ఫసలీ వేయకుండా రశీదులు యిచ్చుచున్నారు. [Here the witness files receipts]. ఇయ్యకపోతే జబర్దస్తీ చేయుచున్నారు. దానికి నిదర్శనంలేదు. కంచం ముంత బైటవేయుట. ఇచ్చేవరకు ఇంట్లో నుండి బైటికి రానీయకుండుట.

The CHAIRMAN :

ప్ర—ఇవ్వకపోతే వాళ్లకు వసూలు అయ్యేమార్గం వుండవలెనా లేదా ?

జ—న్యాయమైన శిస్తులు ఇస్తారు.

Mr V. V. JOGIAH PANTULU :

ప్ర—'జబర్దస్తీ' చేయకూడదంటారా ? దావాలు చేయకూడదంటారా ?

జ—ఏలా చేయకూడదు అంటారు !

ప్ర—జమీందార్లకు ఒక్కటి ముచ్చిలకా, అయితే జప్తుచేయడమునకు అధికారం వున్నది. అది న్యాయమంటారా, అన్యాయమంటారా ? Decree కానిది జప్తుచేయుట అన్యాయమంటారా ?

జ—వారు జప్తు చేయుట అన్యాయం.

ప్ర—'ముస్తాజరీ' system ఉండకూడదనా మీ అభిప్రాయం ?

జ—జమీందారుకు రయితుకు సరాసరి సంబంధం ఉండవలెనుగాని మధ్యవాళ్లను పెట్టుటవలన నష్టం అగుచున్నది.

ప్ర—Decree అయిన తర్వాత భూములు అమ్మించుచున్నారా ? 'బకాయి' కి అమ్ముచున్నారా లేకపోతే 4 రూపాయలు శిస్తుకు సరిపోయిన భూమి అమ్మవలెను అంటారా ?

[Here the Chairman remarked "should he tell us that ?"]

జ—Estate లో 4 యకరాల భూమి 142 రూపాయలకు అమ్మినారు.

ప్ర—ఒక్క భూమిపై 'బకాయి' ఉండును. Decree ఉండదు. అయితే భూమి అమ్మించెదరు ?

[The Chairman disallowed this as a hypothetical question.]

ప్ర—ఎన్ని వాయిదాలలో వసూలు చేయవలెను శిస్తు అంటారు ?

జ—February తరువాత 4 నెలలలో వసూలు చేయవలెనంటారు.

ప్ర—నీటి వసతుల విషయమై జమీందారుగారు చేయలేదు అని చెప్పినారు చేయవలసిన పూచీ వారిదా?

జ—ఇదివరకు జమీందారుదై వున్నది.

ప్ర—మీరు కొంత చేయవలెనా లేదా?

జ—కుడిమరమ్మతు మేము చేయవలెను, తక్కినది వారు చేయవలెను.

ప్ర—మీ జమీందారీలో ఎన్ని రూపాయలయితే మీరు చేయవలెను, ఎంతఅయితే జమీందారు చేయాలి?

జ—మామూలుగా 'కుడి మరమ్మతు' మేమే చేసికొంటున్నాము. ఒక్క రైతుకు 3 యకరాల భూమి వున్నది 84 రూపాయలు వసూలు చేయుచున్నారు.

ప్ర—అవి బాగా బండే భూములు కాబోలు! ఎప్పటినుండి అట్లు యిచ్చు చున్నారు?

జ—33 వ ఫసలీనుండి ఇచ్చుచున్నాము.

ప్ర—అంతకు పూర్వం యెంత వుండేది?

జ—అంతకుపూర్వం 10 రూపాయలు వుండేది.

ప్ర—పట్టాలు రశీదులు ఉన్నవా?

జ—రైతుకు యిల్లు కాలిపోయినది.

Mr. MAHABOOB ALI BAIG:

ప్ర—భూములు ఏమిపండును?

జ—వరి పండును.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—సాముదాయకపు భూములా, అడవులున్నవా, వానిలో హక్కు జమీందారుదా, రైతుదా?

జ—రైతులదే వుండవలెను.

ప్ర—కొండలపై రైతు పోవుటకు హక్కులు లేవు అంటారా?

జ—ఇండ్లకు రాళ్లు కలప తెచ్చుకొనుటకు హక్కు రైతులకు ఉన్నది.

ప్ర—ఇదివరకు హక్కులున్నవా?

జ—ఉన్నవి.

The CHAIRMAN:

ప్ర—ఎంత కాలంవరకు హక్కులుండేవి?

జ—అంతమంది కూడా డబ్బు యివ్వకుండా తెచ్చుకొనుట వున్నది. కొంతమంది దగ్గరమాత్రం డబ్బు తీసుకొనుచున్నారు. కొన్ని గ్రామముల వాళ్లవద్దనుండి డబ్బు తీసుకొనుటలేదు. కొన్ని గ్రామములనుండి తీసుకొనుట లేదు.

Mr. R. S. KUMARASWAMI RAJA, M.L.A.

ప్ర—ఒకే గ్రామంలో బేదాలు వున్నవా?

జ—లేవు.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—ఎవరు అయిన చిన్న రైతులను పట్టి పని చేయించుకొనుచున్నారా?

జ—అంత పెద్ద రైతులు మా 'Estate' లోనే లేరు.

ప్ర—నగదులో ఉన్నప్పుడెంత?

జ—అప్పుడు 7 వేలు.

ప్ర—'జమాబందీ' గవర్నమెంటులో వున్నది. అది మీకు జరూరు అంటారా?

జ—అది జరూరు ఇప్పుడు లేదు.

ప్ర—'పట్టాలు' 'ముచ్చిలికాలు' exchange అయినవా?

జ—ముచ్చిలికాలు వ్రాయించుకుంటారుగాని మాకు మాత్రం కాగితములు యియ్యరు.

ప్ర—మీ కెంత దూరములో గవర్నమెంటు భూమివున్నది? దానికి యకరాకు యెంత వసూలు అగుచున్నది?

జ—10 మైళ్ల దూరములో నున్నది. మాకు 8 అణాలు 12 అణాలు రూపాయివరకు వున్నది. మా Estate లో చాలా తేడా ఉన్నది. 10 రేట్లు యెక్కువ అయినది. మా భూములు అడవి భూములు. భూముల తేడాకూడా వున్నది. ప్రదేశం అడవి ప్రదేశం అగుటచేత తేడావున్నది.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకు ఏమైనా భూమి వున్నదా?

జ—నాకు 'మెట్టు' 'పల్లం' 50 యకరాలున్నది.

ప్ర—వీ యూరు?

జ—పద్మపురం.

ప్ర—ఎంత శిస్తు యిస్తున్నారు?

జ—260 రూపాయలు యిస్తున్నాను.

ప్ర—అంతకు పూర్వం యెంత యిచ్చేవారు.

జ—అంతట పూర్వం భాగమే.

ప్ర—మీరు యెప్పుడైన 'బుద్ధారశింగు' Estate లో ఉద్యోగం చేసినారా?

జ—1919 లో రెండు మాసాలు చేసినాను. తరువాత మానివేసినాను. Revenue Inspector చేసినాను. బుద్ధారసింగు Estate లోనే చేసినాను. ఫలానిపూరు అంటూ లేదు. చిన్న Estate.

ప్ర—High Court లో paper లు దాఖలు చేసినామన్నారు. Judgment copy ఉన్నదా? అవి కూడా file చేయుదురా?

జ—అవును.

ప్ర—5 గ్రామముల భూమి జమీందారుగారు కొన్నారన్నారు?

జ—మూడు గ్రామములలోనే.

ప్ర—ఆ భూమి ఏమి చేసినారు?

జ—శిస్తు 'బకాయి' క్రింద కొని ఆ రైతుకే యిచ్చినారు.

ప్ర—రైతులకు యిచ్చినారు అన్న మాట?

జ—Temporary గా యిచ్చినారు.

ప్ర—'Estate Land Act' అనేది మీకు లేదా?

జ—రైతుకు బలము లేదు. అందుచేత హక్కు లేదు.

ప్ర—మీ estate లో ఎన్ని చెరువులున్నవి?

జ—10-12 బందలున్నవి. చెరువులు లేవు.

ప్ర—ఎంత ఖర్చుచేస్తే అవి బాగుపడును?

జ—రెండు మూడు వేలుకు మరిమ్మతుచేస్తే చాలును. ప్రస్తుతం masonry work వాగులికి వాటికి చేయించవలెను. 4-5 వేలు ఖర్చు పెట్టి.

[Produces Jallantra estate plan and shows that five estates can be benefited by repairing a big tank.]

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకువారికి ఎందుకు తగాదా వచ్చినది?

జ—అబద్ధం సాక్ష్యం ఇమ్మంటే ఇయ్యలేదు.

The CHAIRMAN:

ప్ర—వయస్సు.

జ—45.

Mr. M. PALLAM RAJU:

ప్ర—వ్యవసాయపు పనిముట్లకు కలప లేకపోతే నష్టమా?

జ—తప్పకుండా నష్టము.

ప్ర—Remission పద్ధతివుంటే నగదు వుండుట మీకు ఇష్టమేనా?

జ—నగదు రూపకముగా ఉండవలెను. Remission System వుండవలెను.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—'పోడు' చేసికొందుకు కొండలమీద పన్ను పుచ్చుకొంటారా? అవి క్రిందికి తీసికొన్తే పన్ను పుచ్చుకుంటారా ఏమి పండును.

జ—జొను? ధాన్యం పండును. జొన్నలు వగైరా పండును.

ప్ర—వెట్టి పనులు చేయించుకుంటారా?

జ—వెట్టి పనులు చేయుదురు. జమీందారిగారి కమతంలో నవర వాళ్లే పనిచేయడము. వెళ్లకపోతే తన్నడమే. సామ్మేమిటి.

Witness No. 7. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. D. Lakshminarayana, son of Garudachalam, aged 43, cultivation, Baruvapeta jirayati village, residing at Baruva, Baruvapeta estate, Sompeta taluk.

The CHAIRMAN :

ప్ర—ఎంతకాలం క్రిందట వచ్చినది యిది?

జ—సుమారు నూరు సంవత్సరముల క్రిందట. అది అప్పుడప్పుడు గవర్నమెంటు కొంతకాలం చూస్తూ 'ముస్తా జరీలు' పెట్టినారు. తాత్కాలికంగా గుత్తదార్లను పెట్టినారు. సొమ్ము చెల్లించకపోతే గవర్నమెంటు కొంతకాలం చూస్తూ ఉండేవారు. 1840 ఆ ప్రాంతములో 'జరడా' వారికి గుత్తకు యిచ్చినారు.

ప్ర—మీకు యేమైనా ఉద్యోగమా ?

జ—నేను వ్యవసాయదారుడను. ఇది గవర్నమెంటు క్రింద ఉన్నట్లు తెలియజేయుటకు 'కాంభోగట్టా' (Files documents) అంటారు. యావత్తు సాముదాయకపు భూములు, గ్రామపు భూములు ఉన్నవి దానిలో.

ప్ర—ఎందుకొరకు దాఖలు చేయుచున్నారు యివి?

జ—గవర్నమెంటు జిరాయితీ గ్రామాలు అని తెలియజేయుటకు గవర్నమెంటువారి చాకిరీదార్లకు యినాములు యిచ్చినారు. మంగలి, చాకలి మొదలగువారికి 'దండాసీ'కి భూములు యిచ్చినారు?

ప్ర—ఇది వ్రాసి గుత్తకు తీసికొన్న అతను ఇతరులకు యిచ్చినాడా?

జ—ఇది public copy. Collector Office నుండే తీసికొన్నాము పూర్వము.

ప్ర—ఇది పునాటి తరువాత దీనిచరిత్ర ఏమిటి?

జ—గవర్నమెంటువారివలన గ్రామ చాకిరీలకు యిచ్చిన యినాం సంగతి.

ప్ర—'మంజుందారు' అంటే ఎవరు?

జ—గుత్తదారుడు. 4-3 సంవత్సరాలకు గుత్త తీసికొన్నవాడు

ప్ర—'మంజుందారు' అంటే గుత్తదారు అని ఎవరు చెప్పినారు?

జ—అది వాడుకపదము బాబూ.

ప్ర—మీరు 'బారువ' Estate తరపున వచ్చినారు కదా? 'బారువ' Estate ఎప్పుడు జమీందార్లకు వచ్చినది?

జ—1848 ప్రాంతములో 99 సంవత్సరములకు 'జరడా'వారికి గవర్నమెంటు grant చేసినారు.

ప్ర—ఎంతకాలమైనది 'బారువా' Estate "కౌలు"కు యిచ్చి?

జ—95, 96 సంవత్సరములు అయినది.

ప్ర—99 సంవత్సరముల కౌలు ఎవరికి యిచ్చినారు? జరుగుచున్న పని ఏమిటి?

జ—వారే 'Proprietor'లుగా అనుభవించుచున్నారు.

ప్ర—ఇప్పుడుండే 'బారువ' Estate 99 సంవత్సరముల 'కౌలు' అంటారు?

జ—99 సంవత్సరముల తరువాత గవర్నమెంటు తీసుకోవాలి అంటాము. మేము association, బారువ Ryot's association తరపున పంపినాము. గవర్నమెంటు జిరాయితీ గ్రామముగా తీసికొనవలెనని.

ప్ర—మీరు ఏమి చెప్పకొంటారు?

జ—2 వంతులు జమీందారు 1 వంతు రైతు పండనీ, ఎండనీ వసూలు చేయుచున్నారు. సాముదాయక భూములు అంతా కూడా సాగుచేయుచున్నారు, పశువు మేయుటకు వీలులేదు. కొండలలో రాళ్ళు తీయించితే అప్పుడు ఏమీకూడా యిచ్చుటలేదు. రాళ్ళు తీసినందుకు civil, criminal case లు పెట్టుచున్నారు. 2, 3 యేండ్లనుండి అల్లరిపెట్టుచున్నారు.

ప్ర—సాముదాయకపు భూములంటే ఏమి?

జ—Communal lands.

ప్ర—Communal lands లో రాళ్ళు ఎందుకు తీస్తారు?

జ—కొండ వున్నది. భూములు సాగుఅయినవి.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—ఎందుకు మీకు రాళ్ళు?

జ—మాకు ఉపయోగమునకు ఇండ్లు కట్టుకొనుటకు.

The CHAIRMAN :

ప్ర—కొండ అంతా సాగుఅయినదా!

జ—ఔను బాబూ.

ప్ర—వ్యాజ్యాలు వేసికొన్నామన్నారు, తీర్పులు ఎట్లా వున్నవి?

జ—జమీందార్లకు ఇచ్చుకోమని.

ప్ర—త్రిభాగి అంటే ఏమి?
జ—రెండు భాగాలు జమీందారుకి, ఒక్క భాగం రైతుకు.

ప్ర—రైతు యిచ్చేదా ముచ్చిలికా జమీందారు యిచ్చేదా? [Here the witness files papers regarding త్రిభాగి సగభాగం, గుత్త].

ప్ర—సగభాగం ముచ్చిలికాలు ఎంతకాలం అయినది?
జ—సుమారు 50 ఏండ్లు అయినది.
ప్ర—త్రిభాగం అయినది ఎప్పుడు?
జ—సుమారు 40 లోపుగా అయియుండును.
ప్ర—తరువాత గుత్తలా? అవి ఆరంభమై యెంతకాలం అయినది?
జ—30 ఏండ్లయినది. ఇప్పటివరకు గుత్తలలోనే వున్నది.
ప్ర—ఈ Estate కు రాబడి ఎంత?
జ—సుమారు 25 వేలు వున్నది. దానికి జలాధారం "మహేంద్రతనయ".
ప్ర—ద్విభాగం తీసికొనుచున్నప్పుడు ఎంత భూమి సాగుబడి క్రింద వుండేది? ఇప్పుడు ఎంత వున్నది?
జ—చారువ Estate survey కాలేదు.
ప్ర—మీకు ఇప్పుడు Estate లో వుండే పన్ను రేటుమీద ఫిర్యాదు ఏమిటి
జ—Commutation లో 30 వరకు వున్నది.

ప్ర—ఎన్ని గ్రామాలు వున్నవి? నగదు శిస్తు యెన్ని గ్రామాదులలో నున్నది?
జ—Commutation ద్వారా 100 యకరములుండును. గుత్త సుమారు 150 యకరాలు. తక్కినది త్రిభాగి ప్రాప్తి.

ప్ర—మీ ఫిర్యాదు ఏమిటి?
జ—కరువు ధరలలో Commutation అయినది. అందుచేత విపరీతంగా పడినది. అది తగ్గిపోవలెను. గుత్తలు వెనుక మంచిపంటలప్పుడు 'త్రిభాగి' ప్రాప్తికి తీసికొనేవారు. ఖండనీ, ఎండనీ అంతే ఇయ్యవలెనంటారు. వెనుకటివలె ఖంటలు పండవు. పంటలేకుండా ఇయ్యడం చాలాకష్టముగానున్నది.

ప్ర—గుత్తలో ఉండేదానికి ఎట్లా ఇస్తే మీకు ఇష్టము?
జ—వానికి 'శిస్తు' ఏర్పాటుచేసి ఇస్తే మాకు ఇష్టము?
ప్ర—యకరాకు యేమి ఇస్తామంటారు?
జ—ఇప్పుడుండే ధరనుబట్టి యకరాకు రూ. 1-0-0, 1-8-0 వుండవలెను.
ప్ర—మీకు సరిహద్దు గవర్నమెంటు భూమి వున్నదా?
జ—ఉన్నది.
ప్ర—దానిలో ఎట్లా రేటు వున్నది?
జ—8 అణాలు, 12 అణాలు వున్నది.
ప్ర—గవర్నమెంటు భూములకంటె తక్కువ వుండవలెననా మీ అభిప్రాయం?
జ—గవర్నమెంటు వేయడంలోనే అక్రమముగా వేసినారు. అవికూడా ఎక్కువ అగును.
ప్ర—'అమానీ' క్రిందనున్నవాటికికూడా 'నగదు'గా చేయమనా?
జ—ఔను.

ప్ర—ఇంక యేమైనా చెప్పుకొంటారా?
జ—"మహేంద్రతనయ" కొట్టుకుపోయినది. Collector గారు 'కట్ట' వేయమని order చేసినారు. తలుపులు "ఘాయ" కావలెనని కోరినాము. నీటి అధారం పోయినది. 13, 14 ఏండ్లు అయిపోయినది.

ప్ర—సాముదాయకపు భూమి ఎందుకు పనికివచ్చును ఇప్పుడు మీకు?
జ—దానిలో మన్ను తెచ్చుకుని బలపరచుకొనుటకు వుండేది. తామరతూండ్లు వగైరాలుతెచ్చి అమ్ముకొనుటకు బీదవార్లకు బాగా వుండును. దానిలో 4, 5 ఏండ్లయి యెక్కువ సాగుచేయుచున్నారు. మేము గవర్నమెంటుకు వ్రాసినామని తెలియగా వున్నది అంతా సాగుచేయించినారు. మేము 34 లో గవర్నమెంటుకు వ్రాసినాము.

ప్ర—గవర్నమెంటునుండి endorsement వచ్చినదా?
జ—వచ్చిచూచెదమన్నారు. Enquiry తెలియడముతోనే అందరికీ ఇచ్చివేసినారు. రూ 18-14-0 యలు పుచ్చుకొనే భూమికి ఇప్పుడు double అయినది.

ప్ర—ఆ భూమి ఎవరిది?
జ—బొడ్డ వెంకయ్యది.

ప్ర—ఏ సంవత్సరంలో 18 and odd వుండేది?
జ—1893 వ సంవత్సరంవరకు రూ 18-13-0 లు చిలుకు వుండేది. 1816, 1815 వ సంవత్సరములలో 1 ఖండి 1 భరణంగా change చేసినట్లు కనబడును. వెనుకటిదానికి రెండు రెట్లు అయినట్లు కనబడును.

ప్ర—గుత్తలు వుండేకాలములో మీమీద దావాలు చేసినారంటారు? దావాలు ఎట్లు వచ్చినవి?

జ—భూములు మొదటినుండి అంచనా పద్ధతిని వుండేవి. రేట్లు ఏర్పాటు అన్నారు. వాళ్ల పేర్లు పట్టాదార్లు అని వుండదు. గుత్త పద్ధతి రాకపూర్వము సగపాలు జమీందారుకు యిచ్చేవారు. దానితరువాత "త్రిభాగ" ఏర్పాటుచేసినారు. రైతుకు 1/3 తరువాత గుత్తలు అని పెట్టినారు. పండనీ, ఎండనీ ఇన్ని బండ్లు, భరణాలు ఇయ్యాలి అని. ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరము ముచ్చిలికాలు పుట్టినవి. ఏమీ వాదన జరుగలేదు. దాని ప్రకారం decree లు అయినవి. Decree ల మీద warrant లు, జప్తులు అయినవి.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—సాముదాయక భూమి ఎవరు అచురంచేయకముందు ఉపయోగించుచున్నారు?

జ—అందరు ఉపయోగించుకొనవలసియున్నది.

ప్ర—పశువులు సాముదాయకంగా భూమిలో మేయుచుండేవా?

జ—అవును.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—బేరీజు 'Beriju' లెఖ్కప్రకారం 20 వేలు రాబడి వుండేది, ఇప్పుడు 40 వేలు అయినదా?

జ—అవును బాబూ.

ప్ర—యకరాకు రైతుకు రాబడి యెంత?

[This question was disallowed by the Chairman.]

ప్ర—శిస్తు పుచ్చుకొన్నప్పుడు బాధలు ఉన్నవా?

[This question was disallowed by the Chairman.]

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీ Estate Survey అయినదా?

జ—నాకు 'బారువ'లోగాని 'పేట'లోగాని భూమి లేదు. మా మామగారి ఆస్తి ఉన్నది 'బారువ'లోనూ, పేటలోనూకూడా ఉన్నది. అది నేను management చేయుచుంటిని.

ప్ర—బారువ estate లో suits లు file అయినవా?

జ—కేసులు అట్లే ఉన్నవి. కేసులు pleader లేక decree లు అయినవి.

ప్ర—దానిమీద appeal చేసినారా?

జ—డబ్బులేక appeal చేయలేదు.

ప్ర—కొంత భూమికి ధాన్యంరేటు నగదు రేటుక్రింద మార్చినారు కాదా? అది చెల్లించుచున్నారు కదా?

జ—చెల్లించుచున్నాము. చెల్లించక వీలులేదు. వదలరు.

ప్ర—Rate ఎట్లు ఉన్నది?

జ—10 రూపాయలనుండి 32 వరకు ఉన్నది. పల్లం.

ప్ర—కాలువ సరిగాలేదు అని petition పెట్టినారా?

జ—District Collector గారు 'గట్టు' వేయవలెనన్నారు. ఇప్పటిపరిస్థితులలో మీరు కోరేపనులు చేయుటకు వీలులేదన్నారు. బలమైన గట్టువేయుచున్నాను అన్నారు. అలాగే order వేశినారు. అదీ అయిపోయినది.

ప్ర—మళ్లీ petition వేసినారా, Tahasildar వచ్చి తణిఖీచేసినారా, నీరు supply బాగా ఉన్నదని వ్రాసినారా?

జ—వారువచ్చేసరికి బాగాఉన్నదని వ్రాసినారు. అధికారులు వచ్చేసరికి కొంచెము బాగా పెట్టుదురు.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—రైతులక్రింద రైతులు ఉన్నారా? Under tenants ఉన్నారా?

జ—ఉన్నారు. రంగూనుపోయి Under tenants కు యిచ్చెదరు.

ప్ర—వాళ్లకు భాగం యేమైనా ఇవ్వాలా?

జ—పండేపంట అంతా జమీందారుకే సరిపోవును. పట్టాదారుకు యిచ్చేది ఏమీ లేదు.

ప్ర—ఇవ్వడంలేదు లెండి. ఇవ్వవలసివస్తే రైతుకు ఎంతఉండాలి. రైతుక్రిందివానికి ఎంతఉండాలి?

జ—పట్టాదారుకి సగము రైతుక్రిందివానికి సగముఖర్చులుపోను ఉండాలి.

ప్ర—జమీందారుకు ఎంతఇవ్వాలి అని మీ అభిప్రాయం?

జ—పంటలఖర్చులు, మదింపులుపోగా మిగిలినదానిలో 1/6 వంతు.

The CHAIRMAN :

ప్ర—రైతు under ryot సమముగా పుచ్చుకుంటారా?

జ—ఔను.

ప్ర—'బారువ'కు ఎంతదూరములో నున్నది యిది?

జ—3 మైళ్ల దూరములో నున్నది.

ప్ర—మీ క్రిందలోపాయికారీగా సాగుబడిచేయువారు ఎవరైనా ఉన్నారా?
జ—లేదు. మేమే సాగుచేయుదుము.

Mr. A. Rangaswami Ayyangar:

ప్ర—మీరే దున్నతారా? దున్నిస్తారా?
జ—మేమూ దున్నుదుము. దున్నించెదము.

The Zamindar of Mirzapuram:

ప్ర—పల్లంభూమి గవర్నమెంటు గ్రామాదులలో ఉన్నట్లే ఉన్నది అది లోపాయికారీగా రైతుక్రిందను ఉన్నది ఎంత ఇచ్చుచున్నాడు.
జ—ఔను. నేను చేయలేదు. కొంతనగదు కొంత గల్లావచ్చినది. యకరాకు సుమారు యీ ధరలలో రూ. 8, 10 లు అగును.

Witness No. 8. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Teppala Punnayya, son of Venkataswami, aged 44, cultivation, and President, Baruva Ryot Sangha, Baruva, Baruva zamin, Sompet taluk.

The Chairman:

ప్ర—మీరు యిచ్చిన కాగితములు బారువ estate ను గురించి ఏమి చెప్పను.

(This witness produced some papers)

జ—త్రిభాగిసంబంధమైన కాగితములు 2/3 వంతు జమీందారుకు 1/3 రైతుకు ఆ భూములు ఒక్కపంటే వుండును అని గవర్నమెంటు తీర్మానం చేసినారు. 'త్రిభాగి' బాధ భరింపలేక న్యాయమైన 'రేట్లు' ఇస్తామని మేము settlement కు దరఖాస్తు పెట్టినాము. సర్వే అయినది. Settlement అయినది మొదలు రూ. 15,369-12-0 లు చెప్పినారు.

ప్ర—త్రిభాగం కంటె ఎక్కువా తక్కువా?

జ—ఎక్కువ అయినది. 5 వేలు అప్పటికి ఎక్కువ అయినది ఆదివరకు వుండే దానికంటె 5 వేలు ఎక్కువ అయినది.

ప్ర—రూ. 15,369 లు పై చిల్లుమీద మీరు Settlement Officer వద్దను appeal చేసికొన్నారా?
జ—అతను రూ. 17,840-2-10 లు చెప్పినాడు.

ప్ర—1308 వ ఫసలీలో వుండేదానికి రూపాయికి రూపాయి హెచ్చించినారా?
జ—నగదు శిస్తు 1332 వ ఫసలీకి రూ 17,000 లు అయినది. సగమునకు సగము ఎక్కువ అయినది.

ప్ర—17 వేలు వేస్తే దానిమీద Revenue Board లో appeal చేసినారా?
జ—మొదలు Settlement Officer వారు చెప్పిన 15 వేలకు రాజీనామా అయినాము గట్టుపెట్టు (పెట్ట) Revenue Board వారు త్రిభాగి వున్నదా అని విచారించి పంపించమన్నారు. మేము 15 వేలకు రాజీఅయినప్పటికి యకరాకు 28 రూపాయలు ఏర్పడినది.

ప్ర—ఆదివరకు ఎంత వుండేది?
జ—అప్పుడు గల్లా వుండేది భాగం.

Mr. M. Pallam Raju:

ప్ర—బకాయిలకు దావాలు జమీందారుగారు పడవేసినారా?
జ—15 వేలది, 17 వేలు Settlement Officer చేసినారు. "మాలిక్‌దారు" బకాయి బాకీకి వ్యాజ్యం వేశినారు. Settlement లో 17 వేలు దానిమీద appeal Revenue Board కు చేసినాము. బకాయి బాకీ లారకు వేరే వ్యాజ్యం తెచ్చినారు. మేము 15 వేలకు ఒప్పుకున్నాము.

Witness No. 9. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Choudari Krishnamurti, son of Choudari Kangali Nayudu, aged 55, cultivation, Vice-President, Mandasa Estate Zamin Ryot Sangha, Ambugam-Mandasa estate, Sompet taluk.

The CHAIRMAN:

ప్ర—"మందసా" estate 'Court of wards' క్రింద ఉన్నది కాదా'?

జ—అవును.

ప్ర—మీరు మార్పు చేయుచున్నారా?

జ—Court of Wards office మార్పు చేయుచున్నారు. మందసాలో ఉంటున్నారు.

ప్ర—ఇక్కడికి వచ్చినారా?

జ—నాకు తెలియదు.

ప్ర—మీరెమైనా భోగట్టా వ్రాసి పంపినారా?

జ—పంపలేదు.

ప్ర—ఈ estate లో ఎంత భూమి వున్నది మీకు.

జ—మెట్టు పల్లం 50 యకరాలు 400 రూపాయలు పైచిలుకు చెల్లించెదను.

ప్ర—మీ ఫిర్యాదు ఏమిటి?

జ—శిస్తు హెచ్చు అయినది. High rate 25 వున్నది. తక్కువ 15 రూపాయలు వున్నది. 15—25 పల్లం భూమికి రేటు ఉన్నది.

ప్ర—నీటి వసతి ఏమియున్నది?

జ—చిన్న చిన్న చెరువులు. వాటికి మరమ్మతులు లేవు. ఏమి 'మహేంద్ర తనయ' వున్నది. ఆన కట్టలేదు.

ప్ర—సాగు అయ్యే భూమికి ఎంతదూరం వున్నది?

జ—ఆనకట్టకట్టితే 2, 3 వేల యకరములకు supply అగును.

ప్ర—Estate ఎంత భూమి.

జ—28 చదురపు మైళ్ళువున్నది.

ప్ర—మీరేమి చెప్పుటకు వచ్చినారు? ఇప్పుడు 75 మొదలు 25 వరకు వున్నవి. పల్లమునకు అన్నారు. మెరకకు రూ. 1, 4-8-0 లు వున్నది అన్నారు ఎంత కాలమునుండి యీ రేట్లు వున్నవి?

జ—1906 మొదలు యీ రేట్లు.

ప్ర—31 సంవత్సరములనుండి యీ రేట్లేనా? ఈ రేట్లు హెచ్చు కాలేదా?

జ—ఇవి హెచ్చుకాలేదు. హెచ్చు కావడం 1910 నుండి 22 వరకు హెచ్చు అయినవి. అటు తరువాత శిస్తే ఇంతవరకు వున్నది. 'Court of Wards' లో ఇప్పుడు remission లు ఇచ్చుచున్నారు.

ప్ర—ఆ మధ్యకాలములో కొంత హెచ్చుఅయినదన్నారు. ఎందుకు హెచ్చు అయినది?

జ—అయ్యా బాధలు పెట్టి హెచ్చు చేసినారు. అంతకు పూర్వం నగదు శిస్తులు వుండేవి. భాగాలు పెట్టాలి అన్నారు. భాగాల కొరకు అంచనా వేయించినారు. మొదట వెయ్యివుండే గ్రామమునకు 3, 4 వేలువరకు పెరిగినది.

ప్ర—1922 లో settlement అయినది.

జ—1906 నుండె పెంచినారు.

ప్ర—మందసాలో Estate Settlement కు ముందు ఎట్లు వుండెను.

జ—నగదు శిస్తు క్రింద వుండేది. ఒక్క గ్రామంచూచి 400, 500 గుత్తకు యిచ్చేవారు?

ప్ర—భూములు రైతులక్రిందనే వుండేవా?

జ—నగదు శిస్తులు చెల్లించుచుండేవారు.

ప్ర—దీని అర్థ మేమిటి?

జ—యకరమునకు రేటులేదు. గుత్త Estate నుండి తెచ్చేటప్పుడు మొత్తంగా తెచ్చుకొనేవారు. అందరు రైతులక్రింద వుండే భూములకు రైతులు అందరు కలిసి మేము 'ఇంత మొత్తం' ఇస్తాము అని చెప్పేవారు. సాధారణంగా గ్రామస్తులమీదనే పెట్టుకొని 'ఇంత డబ్బు' అని అందరు పంపుకొనేవారు 4 గురు, 5 గురులు పెద్ద మనుష్యులు కలిసి 'ఇంత మొత్తం' ఇస్తాము అని వ్రాసి యిచ్చేవారు.

ప్ర—'నగదు పద్ధతి' తీసి 'గుత్త పద్ధతి' పుట్టినప్పుడు ఏమైనా పెరిగినదా? 1906 కు పూర్వం 'నగదు' యిచ్చుచుండేవారము అన్నారు.

జ—'నగదు పద్ధతి' అన్నా 'గుత్త' అన్నా ఒకటే అర్థం. 1906 లో వెనుక పద్ధతి మార్చి 'అంచనా' system లో 'గల్లా' ఇమ్మని కోరినారు. 'అంచనా' వేయించినారు. ముచ్చిలికాలు అయినవి. అప్పటినుండి తగాదాలు తెచ్చి cases దిగినారు. 'అంచనా' పద్ధతిక్రిందికి మారినది. 'అంచనా' అన్నా 'అమానీ' అన్నా ఒకటే యీ estateలోకూడా.

ప్ర—జమీందారుకు చెల్లించుచున్నారా?

జ—Court లో decree లు అయితే చెల్లించుచున్నాము. కొందరు ఇచ్చుచున్నారు లేనివాళ్ల లేదు.

ప్ర—1906 నుండి తగాదేనా?

జ—1911 లో survey settlement చేయమని దరఖాస్తు పెట్టినాము. 8 సంవత్సరాలు ఊరకొన్నారు. 1917 లో Survey చేస్తాము అన్నారు 1920 లో settlement ఆరంభించినారు. అప్పటికి ధరలు హెచ్చినవి. Settlement rate హెచ్చు ధరలమీద ఏర్పాటు చేసినారు.

ప్ర—రాబడి అంటే ఏమిటి ?

జ—అంచనాలు వేయడం.

1906 వ సం॥కు పూర్వం మందసా ఎస్టేటులో నగదు సిస్తులు వుండేవి. సుమారు ఎకరానికి పల్లానికి రూ 5, 6, లు, మెట్టకు రూ 1, 2 లు వుండేవి. Estates Land Act వస్తుందని 1906 వ సం॥లో గల్లా కోరినారు. 4 సంవత్సరముల వరకు ఎవరు ఒప్పుకోలేదు. తగాదాలు పడ్డారు. కోర్టుకు వెళ్ళారు. 20, 30 మంది మాత్రం చెల్లించేరు. రైతులు భయపడి సర్వేను సెటిలుమెంటు కావాలని కోరినారు. ఎక్కువ అంచనాలు, యుద్ధసమయం ధరలుపైన ఎకరానికి రూ 25 లు పైన విధించారు. మెట్టుకు రూ 2 లు మొదలు రూ 4-8-0 లు వరకున్న.

ప్ర—Court of Wards charge తీసుకుని ఎన్ని సంవత్సరములు అయింది ?

జ—ఇప్పటికి 2 సంవత్సరములు అయింది. దానికి రామక్రిష్ణదేవుగారు వున్నప్పుడు మాకు ఏమి సౌకర్యాలు కలగలేదు. 1937 వ ఫసలీకి 1 లక్ష 50 వేలురూపాయలు మాపుచేసేరు. 41, 45 వ ఫసలీలకు 1,40 వేలు మాపుచేసేరు. 3, 4 లక్షలు ఇంకా బాకీ డిక్రీలు వున్నాయి దావాలు చేసినప్పుడు రైతులకు ఏమి తెలియకుండా చేయించేరు. రైతు నిషాని పెట్టి పంపడమేగాని ఏమిలేదు. అన్ని ex parte వి. ఇక వుద్దానం గ్రామాలలో ఎకరానికి రూ. 1 నుండి రూ. 1-1-0 వేస్తున్నారు ఎక్కువ. పూర్వము 1906 కుముందు ఈసిస్తు వుండేది.

The witness showed a receipt for రూ 1,500 లు and said, దానికి ఇపుడు రూ 3,000 లు చిల్లరగావుంది. కర్తలపాలెంలో రూ 10,000 లు అయినది. లోవారి బంద రూ 1,000 లు ఇపుడు రూ 3,300 లు వుంది. ప్రతి గ్రామంలో 20, 30, 40 ఎకరాలు వాళ్ళవాళ్ళను పెట్టుకున్నారు. స్వంత సేరీచేస్తే ఎకరానికి రూ 2 లు కూడా రాలేదు.

ప్ర—మీకు ఎట్లా తెలుసును ?

జ—ధాన్యానికి 8 బళ్ళు తీసుకొని వెళ్ళేవారు తిరిగి తీసుకురావడం 10 బళ్ళు మాత్రం. ఈ బాధలుపడలేక సర్వేకు పెట్టుకున్నాము. ఏమీకాలేదు. మరామత్తులు సెటిలుమెంటు అయిన నుండి ఏమీలేదు. చెరువులులేవు. వర్షము ఎక్కువైనా తక్కువైనా నష్టమే. అందువల్ల ఎస్టేటుకు ఎక్కువ బాకీ.

ప్ర—మీకు 50 ఎకరాల పల్లము దానిమీద ఇప్పుడు ఎంత ఎక్కువ అయింది ?

జ—పూర్వము రూ 120 లు కడుతూవుండేవారము దానికి ఇపుడు రూ 360 లు అయింది.

ప్ర—ఎందుకు అయింది ?

జ—అంచనాలవల్లను ధరలవల్లను ఎక్కువ అయింది.

ప్ర—మీ భూమి మెట్టా పల్లమా ?

జ—మెట్ట పల్లం కలసివుండేది. పూర్వం రూ 1-8-0 లు వున్నది. ఇప్పుడు రూ 1, 2, 3 లు చాలా ఎక్కువ అయింది. గుత్తకు ఇచ్చి ఎక్కువచేసినారు.

ప్ర—మీరు ఒప్పుకున్నారా ?

జ—తగాయిదాలుపడ్డాం కోర్టుకు పిటిషనులు పెట్టినాము. సుమారు 20 సం॥ల క్రితం ఇది జరిగింది.

ప్ర—ఇంకా ఏమి వసూళ్ళు వున్నాయి ?

జ—పారెస్టు వసూళ్ళు. పూర్వం వంటచెరకు వుచితముగా ఇచ్చేవారు. 1906 కు పూర్వం. తదుపరి అ 2, 4 లు విధించి బండికి రాను రాను రూ 1-4-0, 1-8-0 లు అయింది. పూర్వం పశువులమేతకు శేటులేదు. ఇపుడు చార్జి పుచ్చుకుంటున్నారు.

ప్ర—నీటివసతులగురించి చెప్పండి ?

జ—మాపూరిలో గేదెల నాయుడు చెరువు ఇంకా 5 చెరువులున్నాయి. 10 గ్రామాలకు వెళ్ళను. ఇపుడు ఒకతడుపుకైడా నీరు చాలదు. జాయింటు పట్టాలవల్ల చాలా నష్టం కలుగుతుంది.

ప్ర—ఇప్పుడు ఏరేటు ఇస్తారు Court of Wards వుంటే మీకు ఏమైనా చేసిందా ?

జ—కొంత రెమిషను ఇచ్చేరుగాని ఏమీ లాభంలేదు. గవర్నమెంటు జిరాయితి శిస్తు వున్నట్లయినావుంటే సదుపాయం. మా భూములకు 2, 3 మైళ్లలో గవర్నమెంటు భూములు వున్నాయి. వారువద్దగ్గర రూ 2 లు, రూ 2-8-0 లు వుంది పల్లానికి. మా తాలూకాకు 2 అగ్రహారాలు వున్నాయి. గల్లా మెట్టుకు ఎకరానికి రూ 10, 15 లు వుంది. మాకు ఏమీలేదు.

Mr. V. V. Jogiah Pantulu :

ప్ర—1906 వ సం॥లో నగదువుండేది అంతకుముందు గల్లావుండేదా ? రైతుకు ఎంత రాజుకు ఎంత అది తృప్తికరమేనా ?

జ—నాకు తెలియదు. సగభాగము వుండేది. అది చాలా కష్టము. ఎకరానికి సుమారు 8, 9 పుట్లు అగును. 9 రూపాయలు అగును, రూ 20 అగును. పండడము 25 పుట్లు రూ 25 లు అంతాకలిపి అగుతుంది.

ప్ర—మీరు ఇపుడు ఎంతభాగము కష్టంలేకుండా ఇవ్వగలరు ?

జ—ఖర్చులుపోను 6 వ భాగము ఇవ్వగలము.

ప్ర—మీ estate కు ఏమైనా జలాధారము వుందా ? మహేంద్ర గడ్డవుంది అవి ఏ స్థితిలోవుంది ?

జ—అది పూడిపోయివుంది. బాగుచేయించమని పిటిషనులు పెట్టేము బాగుచెయ్యలేదు. దానివల్ల పంటలు పోయినాయి. 5 గ్రామాలకు ఆనీరు పారుతుంది. ఇపుడు అదికూడాలేదు. మాలో రైతుల అమరకం లేదు. షాహుకార్ల భూమి, రంగూన్ పోయినవాళ్ల భూములేకాని దానిలో సగభాగము. అదికూడా శిస్తులకు చాలదు. నగదుకు ఎవరురారు. పంట అంతా శిస్తులకు చాలదు. మా గ్రామం అంతా survey అయినది. జమాబంది కట్టడము న్యాయము అవసరము. గవర్నమెంటు పద్ధతివుంటే బాగుండును. జమీందార్లు లెక్కలు ఇవ్వరు. ఆ విధముగావుంటే మాకు సౌకర్యం. జమీందార్లు ఆక్రమించుకున్న భూములు వున్నవి. వారి సెలవు పైన దున్నుకొనవచ్చును.

మాకు ఫారెస్టు కొండలు వున్నవి. అక్కడ రాళ్లు కర్రలు తెచ్చుకుందికి పన్ను వుంది. ఇంటి వాసాలకు తెచ్చుకున్నా పన్నువేస్తారు. ఈపన్ను పూర్వంలేదు. అన్యాయం అయిన పన్ను. ఒకేరేటు స్థిరపరచితే మాకు లాభం. మరామత్తులు లేనపుడు remission లు వుండాలి. మరామత్తులు ఎస్టేటువారు చేయవలయును. మాకు డబ్బులేదు. రూ 5 లు తక్కువ మరామత్తు రైతు చేయవలయును అనివుంది. అది మాకు ఇష్టమే. జమీందారు Forest కు Guard లు Rangers లు వున్నారు.

Questioned by Mr. B. NARAYANASWAMI NAYUDU, the witness said :

చీటి పద్ధతి 1906 వ సం॥ నుండి ప్రారంభం అయింది. పూర్వం వంటచెరకు తెచ్చుకునేవారు.

Questioned by the RAJA SAHIB OF MIRZAPUR, the witness said as follows :

పూర్వం 1906 ముందు free గా తెచ్చుకున్నాడు. స్వయంగా తెలియదు. భోగట్టాగా తెలుసును. మాకు అడవి దూరం. 10 మైళ్లు అడివికి కాపలావుంది. వారికి జీతాలు వున్నాయి.

మహేంద్రి క్రింద మాగ్రామానికి 2,000 ఎకరాలు అగును. ఇపుడు అంతా పోయింది. అదేకాక చెరువులు కూడా వున్నాయి. అవి మరామతులేదు. Repairs కు రూ 20,000 లు చాలును. ఇపుడు estimate లు చేస్తున్నారు. Court of Wards వారు చేస్తారు అని చెప్పినారు.

అడవి మా గ్రామందికాదు. మందసా estate ది. మాగ్రామానికీ అదే. ఆయకట్టులో లేదు. Court of Wards వచ్చినతరువాతకూడా మేము తగ్గించలేము అన్నారు. అప్లికేషనుపెట్టి అడిగినాము. అర్జీ ప్రత్యేకంగా పెట్టుకొనడం నాకు తెలియదు. మేము పెట్టుకొనలేము. జమాబంది అగుతూంది. Court of Wards వారు మేము కోరిన లెక్కలు ఇస్తున్నారు గాని అవసరం లేకపోయింది.

మాగ్రామానికి 500 చెరువులు వున్నాయి. 300 ఎకరాల భూమి వుంది. 3 చెరువులు దిబ్బ కలసినాయి. రెండు (2) మాత్రం 1, 2 తడువులకు వల్ల అగుచున్నది. తంటాలుపడక repair చేయలేదు. రామక్రిష్ణదేవు టైములో ఏమి చేయలేదు. Court of Wards 3, 4 సం॥ల నుండి వుంది. అర్జీలు పెట్టినాము. ఏమీ దఖలు పుచ్చుకోలేదు. కలెక్టరుగారికి చెప్పుకున్నాము. రహిమాను సాహెబు వున్నపుడు విచారణ చేయిస్తాము అన్నారు. ఇప్పుడు పల్లమునకు రూ 15, 20 లు వరకు వుంది.

Questioned by Mr. V. V. JOGIAH PANTULU, he said :

అడవి 10 మైళ్లు వున్నా మాకు హక్కు వుంది.

Questioned by the RAJA SAHEB, he said:

శాగితము లేదు. అందురుకువున్నట్లే మాకువుంది.

Witness No. 10. Vizagapatam. 8th January 1938.

Oral evidence of Mr. Marupu Chandrayya, son of Marupu Ramayya, aged 45, Binnala or Madanapuram, Mandasa estate.

నేను Estate రైతును. పూర్వం మా తాలూకు నగదు గుత్తక్రింద ఉండేది. ఆ పైన 1906 నుండి గల్లాకు మార్చడానికి అవస్థలుపడి అంచనాలు కట్టి భాగములు వేసినానా అల్లరి పెట్టరు. [The witness presented the Demand for his village for Rs. 1,300]. ముందుగా తక్కువ ఉండేది. సెటిల్‌మెంటు చేసి 1922 లో రూ 13-8-0 లు చేసి పట్టాలు ఇచ్చేరు. మొత్తం నేను చెప్పలేను. 4, 5 మాసాలకు మళ్ల పట్టా మార్చి రూ 21, 22 లకు మార్చి ఇచ్చేరు. ఇప్పుడు అది రూ 25 లు అయింది. అది మారుపు చిన్నయ్యది. Presented another Patta of ఉగిరిపల్లి మధుసూధన.

Questioned by Mr. MAHABOOB ALI BAIG, the witness said :

1899 నాలుగు (4) ఎకరాలకు రూ 4-8-0 రేటు దానికే రూ 21-8-0 లు చేసినారు. ఎంతఖర్చు అయిందో నాకు తెలియదు. భగవంతునకే తెలుసును.

Questioned by the CHAIRMAN, he said :

మేము petition పెట్టినాముగాని పేదవాళ్లము. రూ. 0-1-6, 0-2-0 తగ్గించినారు. ఈ మాదిరి పట్టాలు రైతువారిగా ఇచ్చేరు

Questioned by the ZAMINDAR OF MIRZAPURAM, he said:

శేటు ఎక్కువ చేసింది సెటిలుమెంటు ఆఫీసరులు. సర్వే చేసింది. ఎందుకు చేసేరో తెలియదు. Settlement Report నా దగ్గరలేదు. ఇప్పుడు రూ 3,325 లు వస్తుంది దానికి 1899 లో రూ 1,300 లు ఉంది.

Questioned by the CHAIRMAN, he said:

Forest పూర్వం పన్నులు లేకుండా ఇచ్చేవారు. నెంబరుపన్ను వేసి బాధలుపెడుతున్నారు. శ్రీనివాస రావు మహారాజు time లో రూ 1-4-0 లు కర్రలకు. రోడ్డుకు ఒక పన్ను విధించేరు. ఇంకా చాలాకష్టాలు పెట్టినారు. మేక, గొర్రె, అడవికి వెళ్లితే పూర్వం పన్నులు లేవు. ఇపుడు రూ. 0-1-6, 0-2-0 పుచ్చు కొంటున్నారు. పూర్వము వ్యవసాయ పనిముట్లకు పన్నులు లేవు. ఇప్పుడు పన్నులు పుచ్చుకుంటున్నారు.

Questioned by the ZAMINDAR OF MIRZAPURAM:

మేము ఈ పన్నులు భరించలేము. కాగితములు లేవు. పూర్వము జరిగినవి చెబుతున్నాను. ఫారెస్టు మా గ్రామానికి చెందినదికాదు. సుమారు 4, 5 మైళ్లు ఉంటుంది.

ఎస్టేటు గేటులు పెట్టారు. కాపలాఉంది. నేను కుర్రవాడుగా ఉన్నప్పటినుండి సుమారు 30, 40 సంవత్సరములనుంచి నీటి వసతులు లేవు.

Witness No. 11. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Macha Nukanna, aged 55, Monangi Agency Muttah of Salur estate.

మాకు పొలము లేదు. కొండ పర్వతములలో ఉండేవాళ్లము. మాకు బాధలు ఉన్నవి. ఫారెస్టు బాధలు పోడుకొట్టుకుంటే రూపాయి అంటారు. తరువాత 2 ఇవ్వవలెను. కలప కొట్టినాము అని కేసులు వేస్తున్నారు. రూ 15, 16, 20, 30 లు ఇవ్వమని అడుగుతారు ఫారెస్టు Range Guards. మేము కొండకొట్టుకొని జీవించే వాళ్లము. నా చిన్నతనములోలేదు. ఇపుడు బాధ. అప్పుడు Foresters లేరు. రోడుపని చేయించి మారు 14 గ్రామముల రైతులను పిలిపించినారు. అందులో 0-0-3; 0-0-6 ఇచ్చారు, మేము రోడ్లు వేస్తు న్నాము. మేము డోలీ మక్కువకు, సాలూరుకు రేంజరును తీసుకు వెళ్లవలెను. ఎక్కడకు పోవలెను అంటే అక్క డకు మంచాలు కడతాము. మేము ఆసీలు కట్టుకుంటున్నాము. 0-2-0 ఇరుసు కర్రకు ఎమురుకు 0-1-0 కిడు తుంది. భూమిలేదు. ఊదలు, సామలు, చోళ్లు పండుతుంది. మా యజమాని మొఖాసాకు వెళ్లినాడు. మా గ్రామంలో 20 మంది ఉన్నారు. పూర్వం పోడుకు రూ 12. ఇప్పుడు, రూ 20, 30, 40, 60 లు అయింది. మా Diwan గారు చేసినారు. ఇదికాక కేసులు పెడుతున్నారు. అడవి పన్ను ఇప్పుడు ఇస్తున్నాము. పోడు కాలిన తరువాత రూ 16, 30 లు కోడుకులిన తరువాత పుచ్చుకుంటున్నారు. చీటు కట్టేదాకా ఇవ్వరు. ఈ బాధలు పడలేక 2 ఊళ్లవారు పారిపోయినారు. Compounding అని సంవత్సరంకి రూ 30 లు పుచ్చుకుంటారు. చింత చెట్లకు రూ 33 లు కట్టినాము. 4 మణుగుల చింతపండుకు 0-4-0 ఆసీలు చెట్టుకొడితే రూ 1-8-0 లు పన్నులతో ఎంత కాలం మేము పనులు చేస్తాం. మేము అంబలి (kanji) చేస్తే మొదటపన్ను కట్టమంటారు. ఇంటికి కలపకు రూ 60 లు చింత చెట్టు పన్ను మేరు. రసీదులు ఇవ్వరు. చింతలపన్నుకు రసీదు ఉంది.

Questioned by the ZAMINDAR OF MIRZAPURAM, he said:

పన్నులు అప్పుచేసి ఇస్తున్నాము. పంటలో నిది ఇస్తున్నాను. జీలుగపింది, తేగదుంపతిని జీవించుచున్నాను. పసుపుకు అడ్డ ఆకులకు అన్నింటికి ఆసీలు. పొద్దున్న నుంచి సాయంత్రంవరకు కష్టపడుతాము. మా ఊరు అంతా కలిపి రూ 60 లు ఇస్తాం 16 కుటుంబాలున్నాయి. అరటిచెట్లు. పసుపు వేస్తాము. దానికే ఆసీలు ఆముదాలు వేస్తాము. దానికి ఆసీలు దగ్గర సంతకుపోయి అమ్ముతాను. ఎకరాల లెక్క తెలియదు. జాస్తిలేదు. నాకు ఏరు లేదు.

In reply to the questions of Mr. V. V. JOGIAH PANTULU, he said:

గుమ్మడి కాయలు, చారకండ, బేటు ఇస్తాము. 16 కుటుంబములు ఉన్నాము ఇంటికి 2, 3 ఉన్నారు. మా కొండమీద తెల్ల దొరలను పెట్టేరు. సగము వారికి సగము మనకి. మా భూమి మాకు ఉంది. సాగుకులేని భూమి వారికి ఇచ్చేరు. ఒక ఇల్లులేదు. ముల్లేదొర నా భూమిలో భాగము ఇవ్వండి అంటాడు. మా భూమిలో ఇల్లు చేసుకున్నాడు. మాకు సగం అన్నాడు. ఆ భూమి అతనురాక పూర్వం మాది దివాణంలో చెప్పినాము. మేము గ్రామాలు లేచిపోతు ఉంటాము.

Witness No. 12. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Bhaskarabhatla Venkatesam, son of Bhaskarabhatla Padmanabham, aged 37, Ramabhadrapuram, Salur estate.

నేను రైతును. నాకు 20 ఎకరములు ఉండును. పల్లం మెరక కలిపి. 4, 5 మెరక, 16 ఎకరాలు పల్లం. పూర్వం గింజల భాగముగా కనబడుతుంది; 1907 కదపానుబట్టి చూస్తే. కిర్లభూమన్న పేర ఉందికదపా. నేను ఇనాము రైతును, అలాంటి వ్యవసాయానికి రూ 1, 2 లు పల్లానికి అని ఉంది. ఈ కదపాలలోసిస్తులు అలాగేమార్చేరు అంచనాలువేసి. గుత్తదారులను సంతకములు చేయమనిఅన్నారు. 1927 లో సర్వే చేసేరు ఇదివరకు ఉన్నదానికంటే రూపాయికి 3 రూపాయి పడ్డది. ఇది జమీందారు స్వంత సర్వే. గుత్త కదపాలు కట్టించుకున్నారు. గోగ్రాసాలు తిరిగి కొలిపించి కదపాలు కట్టించుకున్నారు. దావాలు పడ్డాము. రాజీ పడ్డాము.

(The witness showed two receipts.)

37-10-1 ది 43-3-8 అయింది survey 27, 28 లో అయింది. అది జాఫా. ఆ కొత్తనె 88 ఎ అన్నారు. 1339 వ ఫసలీ నె 88 ఎ రు 25-3-1; నె 88 రు 43-3-8 వేసేరు అదే ఫసలీకివేసి భూమి ఆక్రమించుకున్నారు. అని బలవంతంగా కదపాలు కట్టించుకున్నారు. గో భూములు కలిపారు అని encroachment చేసేరు. ఆ మోస్తరుగానే 59 పట్టా. రసీదులులేవు. 14-1-1 కి 51 పడ్డది ఈ సర్వేలో. వాదించలేదు. Exparte అయింది అమలు చేసేరు. సొమ్ముకట్టినాము. దాని ప్రక్కన ఒక బంజరు ఉండాది. అదివర కట్టినందున మా వ్యవసాయం పోయింది. పూర్వము 300 ఎకరాలు గ్రామ సమిష్టిగా ఉండేవి. ఈ పట్టాలు ఇచ్చి 20 సంవత్సరములు అయింది. కొండవాగులు పోయినాయి. కొండ రకము భూములకు 0-8-0 రేటు ఇవ్వవలెను. ఇతర గ్రామస్తులకు ఇచ్చినారు. ప్రస్తుతము ఆ కొండ మా అధీనంలోలేదు. రైతు స్వంత వాడుక నిమిత్తం తెచ్చుకుంటే బండికి రూ 3 లు ఎస్టేటు ఒకే విధమైన అడవికాదు లిమిటుకాదు. 1,2,5 వరకు చెల్లించాలి. వంకాయలకు తాటి ఆకుకు ఆసీలు. కొనుక్కొని తెచ్చుకున్న కర్రలకు ఆసీలు (showed some receipts) గుమ్మిడికాయలకు, వంకాయిలకు చెల్లించాలి. నా ఎరుకను 10, 15 సంవత్సరములనుండి జరుగుచున్నది. రైతువారి పంటకుకూడా ఆసీలు కట్టవలెను. చెరువులు మరామత్తులేదు. మా ఊరికి 6 చెరువులు ఉన్నాయి. 25, 30 సంవత్సరముల నుంచిలేదు. ఖర్చులు కనబరచడమేగాని పని ఏమి జరుగలేదు. పుస్తకాలలో ఉన్నవి. ఎప్పుడు జరుగలేదు. రెమిషనులు ఎప్పుడులేవు.

In answer to Mr. V. V. Jogiah Pantulu, he said :

రామభద్రాపురంకు ఎంత సిస్తు 1927 లో ఉండేది నేను చెప్పలేను. నేను file చేసినాను కాగితము. ఒక్కొక్క పట్టాలో 30, 40 మంది కలసిఉన్నారు. జాయింటు పట్టాలు. ఒకడు బాకీ ఉంటే 30 మందిమీద దావా అవుతుంది. జాయింటు ఉండకుండా ఉండాలి అని నేను కోరుచున్నాను.

July 15 నుండి December 15 వరకు 4 వాయిదాలు ఉంటే బాగుండును.

Answering the Chairman, he said :

నాగలి పన్ను నాకరీ పన్ను లేదు. సొమ్ము ఇవ్వకపోతే జప్తుచేస్తున్నారు. ఖర్చులు రైతే పెట్టుకొనవలెను. పంట అదా చేయకుండా జప్తువల్ల పంటకు నష్టంవస్తుంది. పట్టాలులేవు. రసీదులు లేవు. . ఉన్నది దాఖలు చేసేను. ఖర్చులకు రసీదులు లేవు. సరిగా చెప్పలేను.

Questioned by the Zamindar of Mirzapuram, he said :

మాది రామభద్రాపురం అక్కడ మాకు ఏమి భూమిలేదు కొంచెం ఇనాం ఉండి 20 ఎకరాలు మెట్టు ఉంది. పట్టా నెంబరు లేదు. క్రయంకు కొన్నాను గోకవరపు వద్ద. వాళ్లకు పట్టా ఉన్నదో లేదో నాకో తెలియదు. దానిమీద పన్ను కట్టుచున్నాను. మొత్తాన్ని నా పేరలేదు. రిజిష్టరుడు దస్తావేజు ఉంది. అది జాయింటు subdivision. మేము కోరలేదు.

Witness No. 13. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Penta Sriram Bhagavan Das, son of Penta Parava Nayudu, aged 60, Kaviripalli, Salur estate.

నేను రైతును. రూ 130 లు కడుతున్నాను. సింగందవలస రూ 30 లు Petlavalasa రూ 36 లు గిసలు రూ 156 లు ఇది అంతా కడుతున్నాను. ఇనాం వేరేయుంది. కుటుంబ మొత్తంమీద 12 ఎకరాల భూమియుంది. పన్నులబాధలు, ఫారెస్టుబాధలు చెప్పడానికి నోరు ఆడదు. కవిరిపల్లిలో రూ 130 లు మా తాత తండ్రి టైములో రూ 25 లు యుండేది. మా తండ్రి టైములో పెరిగింది. మొట్టమొదట E.L.A. కు ముందు రైతు రైతుకు పోటీయుండేది. దానిమీద పెరిగింది. తరువాత పెద్దరాజు హయాములో కొంత కదపాలు కట్టుకున్నారు. మళ్లీ ఇప్పుడు యుండే రాజు టైములో కొంత. బంజరులు డొంగ్రాసాలు యుండేవి. పూర్వపు కదపాలు పైపుకొట్టించి పంపేవారు. సంతకాలు పెట్టించారు. రూ 115 లు యుండేది. మా తండ్రి టైములో రూ 100 లు పెరిగింది. ప్రతి సంవత్సరము పెంచేరు. E.L.A. వచ్చిన తరువాత రూ 15 లు పడ్డది. పెద్దరాజు టైములో పరతులు అన్ని వేసితోలేసేవారు ఫారెస్టు అక్టుపుట్టిన తరువాత తెలిసింది. రేంజర్లువచ్చిన తరువాత. అప్పుడు కవులు చూసుకోవన్నారు. పశువులకు మేతలేదు. ఎకరాలు నాకు తెలియదు. ఆ భూమి అంతా నేను సాగుబడిచేస్తున్నాను. రసీదులు యిస్తుయుండేవారు. పూర్వపు రికార్డు కాలిపోయింది. 4, 5 సంవత్సరముల రసీదులు యున్నాయి. పన్నులమీద తగ్గాలి.

ప్ర—ఎట్లు తగ్గించమని మీ అభిప్రాయం.

జ—గవర్నమెంటు భూములలో ఎలాగు వుందో అట్లుచేస్తే మాకు సరిపోతుంది.

Questioned by the Zamindar of Mirzapuram, he said:

అవును ఎంతఅయినా సరే సర్కారు భూములకు ఏమిటి అయితే అంతే. వారి శాసనమునకు మద్దులము మాకు కొలచిన, ఇచ్చిన భూమి. మేము చదువుకొనలేదు. ఎకరాలు నాకు తెలియదు అజ్ఞాపింపున యిచ్చేరు. నాపేర పట్టాయుంది కాలిపొయింది మాకు మరి ఏమి యివ్వలేదు. కవులు 10 ఏళ్లనుండి యివ్వలేదు ఏ రైతుకు యివ్వ లేదు. పూర్వం యిచ్చింది కాలిపోయింది మామక్కువ కుటాకులేదు పూర్వం మా తాత తండ్రి, పినతండ్రిపేర యుండేది రశీదులు యున్నవి తేలేదు. దాఖలుచేస్తాను కుటుంబస్థులము వార పేర నా పేర యిన్నాయి ప్రతి సంవత్సరము యిస్తు వున్నాను భూమిలోని పంటకాదు చెరువులులేవు వర్షము పడితేపంట, పన్నులు వచ్చినట్లు యివ్వడు యితర వ్యాపారంలేదు. జీవించడం పన్నులు కట్టడం.

ప్ర—అప్పులులేకుండా యుంటివా.

జ—మాగతి ఇకను యేమిటి పీడించుకుతిన్న వాళ్లు యీ జమీందార్లు మా ప్రభువులు సర్కారు మా గ్రామానికి రైతు సంఘంయుంది మేమందరము రైతులము జమీందారుకు బాకీలేదు.

Answering Mr. V. V. Jogiah Pantulu, he said:

కొండ అడవి విషయమై బాధలుయున్నాయి అన్నారు యేమిటి దానికి పన్నులు యున్నాయా? పూర్వం పన్నులులేవు, జిరాయితిలోను అడవిలోను తెచ్చుకునేవాళ్లము. గ్రామానికి రూ 10 లు నిర్ణయించేరు. అదే 55 చేసేరు. గడికర్రలు తెచ్చినాబాధలేదు. ఇప్పుడు ఏమి తేకూడదు. ఫారెస్టు కేసులు జరుపుచున్నారు మా గ్రామానికి యీ సంవత్సరము 4, 5 కేసులు అయినాయి Forest Act క్రింద 'G' Notice ఇచ్చేరు 4 గ్రామాలకు కలిపి ఇప్పుడు ఒకే గ్రామానికి రూ 55 లు కదపాయుండి దాఖలు అయియుంది.

Answering the Zamindar of Mirzapuram:

గ్రామ కదపా దాఖలుచేసినాను. ఫారెస్టు పట్టాకాదు. జిరాయితి పట్టావుంది కాలిపోయింది ఒక గ్రామంలో వుంది. గ్రామ రైతులు యింతే గ్రామ రైతులకు కలసిన పట్టా 55 అని పట్టాలో యుంది. అది దాఖలు చేసినాను. అడవి 2½ మైళ్లుయుంది. నౌకర్లు లెక్కలేనంతమంది యున్నారు. మమ్ములను తినడానికి వాళ్లకు జీతములు యిస్తున్నారో లేదో నాకు తెలియదు. మామీద ఆధార పెడుతున్నారో నాకు తెలియదు. రశీదు తేలేదు. ఎప్పుడు తెమ్మంటే అప్పుడు తెస్తాను.

Witness No. 14. **Vizagapatam.** **8th January 1938.**

Oral evidence of Mr. Pentakota Sriramulu, son of Pentakota Suryanarayana, aged 40, Munagapaka, Anakapalli taluk, Chemudu estate.

నేను చెముడు జమీందారీ రైతును. ప్రత్యేకం మెమోరాండం పంపినాము. Conferenceలో Tyagaraya Sastri గారు ప్రెసిడెంటుగా ఉండి పంపేము. రిజల్యూషనులు ఎస్టేటు అంతకు వ్రాసినాము. అనకాపల్లి, మంగవరం, నక్కపల్లి మూడు తానాలలో గుత్తలో ఉన్నాయి. మా ఎస్టేటులో తండ్రిపేర కవులు కొడుకుకు మారినపుడు చదువు వేసూనచ్చారు. పట్టా మారనపుడు ఏమిలేదు.

పెదరామభద్రపురం తండ్రి పేర రూ 263-14-7 లు ఉండి తరువాత రూ 276-15-0 లు 50 ఏళ్లలో అయింది. ఇప్పుడూ అదే రేటు.

Patta 33 (Pedaramabhadrapuram). 1292 Fasli లో రూ 202-8-8 లు, 1335 లో రూ 219 లు అయింది.

1284 Fasli రూ 226 లు, 1295 లో రూ 249-0-1 లు.

Paltheru 25 Patta. 1295 లో రూ 72-5-6 లు, 1300 కు రూ 86-6-11 లు ఇవి అన్ని భూమి తండ్రినుంచి కొడుకుకు వచ్చినపుడు పట్టా మారినపుడు.

Paltheru Patta 16. 1300 కు రూ 65-2-8 లు, 1311 కు రూ 69-8-0 లు ఈ నాటికి దానికి రూ 73-7-9 లు పేరు మారినచేత దరిమిళావారి టయిములోనే మార్పు లేకుండా.

Paltheru Patta 18. 1292 కు రూ 53-1-4 లు, 1320 లో రూ 62-13-6 లు ఒకే పట్టా. ఇది తండ్రినుండి కొడుకుకు వచ్చింది.

Godicherla 39 Patta. 1296 కు రూ 157-8-5 లు, 1317 కు రూ 170-9-9 లు ఇప్పటికే అంతే. తండ్రినుండి కొడుకుకు మార్పు.

Guntupalli 29 Patta. 1296 లో రూ 199-8-3 లు, 1337 కు రూ 214-8-3 లు, ఈ మొస్తరుగానే భూమిని తొలగించి మరి ఒకరికి ఇచ్చినపుడు చెడావు. 1295 లో రూ 132-4-9 లు, 1337 కు రూ 159-5-3 లు.

Mamidivada. 1296 లో రూ 39-0-1 రు, 1318 లో రూ 51 లు.

The witness presented two other pattas.

తరువాత జిరాయితి ఉండి రైతు కొనుక్కొన్నది. పట్టా మార్చడములో ఎక్కువ చేసినారు. క్రయ చీటు. Patta నమోనాక్రింద ఇస్తున్నాను. ఎవరినుండి మారినా ఎచ్చు చేస్తూన్నారు. అది చెబుతాను ఒక్కొక్క వ్యవహారంగురించి ఇస్తున్నాను.

1314 లో క్రయంకు కొన్నాము. రూ 1,000 లు. దానికి రూ 198 లు శిస్తు ఉండేది. పట్టా భూములు 3 భాగములు పంచుకున్నాము. దానిపైన రూపాయికి అణావేసి రూ 96 లు చేసినారు. కవుల్లే మార్పు ఒక మనిషికే చెడావుపడ్డది. నీటి వసతి కలుగచేసినాము అని చెడావు వసూలుచేసి ఇవ్వకపోతే దావాచేసేరు. కలెక్టరు గారు తీర్పు చేసేరు. మా ఎస్టేటులో చాలావున్నవి. కాలువలు, గెడ్డలు, చెరువులు సరిగా రిపేరు లేదు. అమరకం ఇచ్చేరు. కాలువల మరామతు estateవారు చేయించుచున్నారు. గెడ్డలు శారదా కాలువలు ఆయకట్టు ఉంది. అవ అమరకం 6 గ్రామాలలో ఉంది. సరిఅయిన నీటి వసతులు లేవు. నీటి వసతులను సాగుబడికి ఇచ్చేరు. క్రింద భూములు చెడ్డాయి. అది చెరువుగా లేదు. కొన్ని అలాగే ఉన్నాయి. పాడుఅయి వున్నాయి. చెప్పడానికి వీలులేదు. అర్జిలు ఇచ్చేరు. రైతులందరిమీద వ్యాజ్యం వేసేరు. జాస్తి కొట్టేసి రైతుల పక్షము తీర్పు ఇచ్చేరు. సన్యాసి రాజు పంతులుగారి టయిములో Withdraw చేయించేరు. ఇదివరలో బకాయిలు మాత్రం నేటివరకు జరుగలేదు. 1925 నుండి ఇప్పటివరకు ఏమి జరుగలేదు. ఒక చెరువుగండి కొట్టిపడిపోయింది. దానికి Permission అడిగినారు. కవులు ప్రకారము నష్టమునకు దావా తెచ్చుకోమని చెప్పినారు. నీటి సప్లయి చేయనందుకు దావాచేయమని అన్నారు. నష్టం దావా పెండింగులోవుంది. ఈ భూమి ఒక ఆయకట్టుక్రింద వుంది. ఇంకొకరికి ఇచ్చేరు. పిటిషను పెట్టేము. పెత్తనముదారుకు ఇచ్చినది. తీసుకున్నారు. రేట్లు మా ఎస్టేటులో రూ 8 లునుంచి రూ 30 లువరకు వుంది. భూమి అంతా ఒకటేరకము. ఆసామిని అనుసరించి. ఒకే రకము భూమికి మా ప్రక్కన Government గ్రామాలలో రూ 2 లునుంచి రూ 10 లువరకు వుంది. జాయింటు పట్టాలు ఉండడముచేత బాధ ఏమిటంటే : ఒకరిమీద ఉంది ఇంకొకరిమీదపెట్టి దావా చేస్తున్నారు. మెట్టులో అనకాపల్లి చుట్టుప్రక్కల కూరకాయలు పండించుతారు. చెరుకు వేస్తాము. దానికి రూ 30 లు వుంది. వేరువేరుపంప ప్రకారంలేదు.

Irrigation ఏమి జరగ లేదు. చెరువులకు గట్లులేవు. తోకలవలసలో 90 ఏర్లు వృద్ధవుట్టున లగాయతులేదు. అన్నాడు క్రిందట District Board Electionsలో ఒక చెరువు మరమ్మతు చేస్తాము అన్నారు. అంచకండి లేదు. గ్రామాల ఏటుకాలువ rate ఎక్కువ చేసారు. కాని మరమ్మతు ఏమి జరుగలేదు. సుమారు 15 సం॥ల క్రిందటి కొన్ని చెరువులకు మదుములు కళింగలలేవు. ఆ భూములు అమరకం చెయ్యడంవల్ల పేట వసుంది. మెరకవేసిన చెరువులు చూశేను వాటికి మరమ్మతు లేదు చెరువులో సాగుబడి చేస్తున్నారు. రేట్లు తగ్గించాల. గవర్నమెంటు భూములతోపాటు చేయవలయును.

Questioned by the Chairman, he said :

ఎకరానికి మెట్టు	4
చెరువు పల్లం	3 to 6
ఏటికాలువ	6 to 8_12

అడవులు కొద్దిగా ఉన్నాయి. గ్రామంలో జనాభా పెరుగుతుంది. ఇళ్లకు జాగా లేదు. అమరకం కాని భూమి లేదు. పొలాలలో కట్టనివ్వరు. Joint patta లు విడదీయాలి. Settlement కావాలి.

Irrigation sources. Nandirada Project వుంది. రాజాగారు Chief Minister గా ఉన్నపుడు కంచరం గ్రామంవద్ద గుట్ట కట్టిస్తాము అన్నారు. ఏమి జరుగలేదు. గెడ్డలువున్నాయి వాటికి ఏమీ చెయ్యరు. మానూతుల్లు తవ్వకుంటే మాలలో రుద్రభూములు, పశువులు బీళ్లు లేవు.

Questioned by Mr. V. V. Jogiah Pantulu Garu, regarding collection, he said :

గవర్నమెంటు భూముల పద్ధతి లాగగాని Village Panchayat System గాని కావాలి. Revenue పెత్తనదారులు సీటుపంపకం చేస్తారు అది బాగాలేదు. పంచాయితీలు చెయ్యవలయును. రైతులు ఆక్రమించు కొన్న cases లేవు.

Answering the Zamindar of Mirzapuram, he said :

నా వయస్సు 30. 1930లో చదువు మానివేసినాను. వ్యవసాయంవల్ల జీవించుచున్నాను. కొండపేటలో 8 ఎకరాలు ఇనాం. నా భార్యపేర జిరాయితీ 3 ఎకరాలు. నాపేర పట్టా లేదు. క్రయ దస్తావేజులో రసీదు వుంది. Inam మీద పండితే 2 గరిశెలు పండుతుంది. 25, 20, 17 పుట్ల ధాన్యం సగము ఇస్తాడు. మా తండ్రి టైములో 60 వచ్చేది. శేట్లు ఎక్కువగా ఉండడం స్వయంగా తెలుసు. గ్రామాదులు తిరిగిచూసేను. Taluk Congress Committee మెంబరుని ప్రచారంకోసము గ్రామాలు తిరిగి చూసేను.

Estate వారికి నుచ్చెలకాలు వ్రాసేము. బుద్ధిపూర్వకంగా కాదు. అంతా నిశానిదారులు అన్యాయంగా వ్రాసేము చెప్పుకోలేదు. దైరంలేదు. 3 years నుంచి నేను congress member ను. South Vizagapatam District Ryot Association Memberను. నేను రెండు నెలలనుంచి కాగితాలు committee appointment అయింది అని తెలిసినతరువాత సంపాదించారు. Survey కాలేదు కాబట్టి రేటు చెప్పలేను. మెట్టకు 3 నుండి 21 వరకు officeలో quarter rate వేసేరోలేదు నాకు తెలియదు. ఉత్తరపల్లి, తెర్నాంలో inams వున్నాయి. Since అవునో కాదో నాకు తెలియదు. వెలంవారి inam estateవారు తీసుకొని సిస్తు వేసారు. తక్కినవాటి లాగే గరిసెకు 7, 15 రైతు స్వాధీనం భూమికి ఆక్రమంలేకుండా అంతే రేటు. తోట భూములు separate చేసారు. దానికినజరానాపైరు దానివల్ల సిస్తు ఎక్కువ అయింది. పూర్వం అన్ని గ్రామాలు ముస్తాజారయే.

Answering Mr. B. Narayanaswami Nayudu, he said :

రుద్ర భూములు లెక్క నాకు తెలియదు. ఇల్లు కట్టుదానికి సమదాయక భూమి వుంది.

Questioned by Raja Saheb.

రుద్ర భూములు, కోమెర, గుతావల్లి, రేజేరు, పాల్తీరాకు కాలువ నీరు రాలేదు. నాకు స్వయంగా తెలియదు.

Answering Mr. M. Pallam Raju :

కొత్త survey చేయనిది పట్టా ఇస్తే లాభం లేదు.

Questioned by Mr. Mahaboob Ali Baig.

మాగాణికి 457 కాలువ క్రింద Government భూములు 12 వుంది. నీటి వసతులు అలాగ వున్నవాటుకి. గవర్నమెంటు భూములకు 3 కంటలకుకూడా అంతే.

Replying Mr. Venkatachelam Pillai, he said :

ఇప్పుడు remission లు లేవు. 12 ఇచ్చేఎని దానికి దావా తెచ్చేరు.

Witness No. 24. Vizagapatam. 10th January 1938.

Oral evidence of Mr. Chintada Disambara Nayudu, care of Surapu Nayudu, aged 41, Guthavalli, Bobbili estate.

నేను రూ 1,000 లు కట్టి రైతుని. నాకు కడుపుకు అన్నంలేదు. భూములు Survey లేదు. ముత్తాత, తండ్రులనుంచి శిస్తులు హెచ్చు. నా భూమికి Ganjam District, Palakonda Taluk, Vizianagaram Estate boundary సుమారు 2 acres. గరిసె భూమి. బాగా పండితే 15 గరిశలు. Service Inam 10 acres వుంది. ఈ సంవత్సరం స్వంతము గా చేసుకొంటూయున్నాను. రూ 45, 50 లు ఇచ్చేను. రూపాయికి అణాలు వేసి ఇస్తున్నారు. Control సం॥రం 1921 లో గరిసె రూ 80 నుండి 100 లుకు పెరిగింది. ఆ ధరలు ఇప్పుడు లేవు. తాతలు నాటికాలంలో గనుక అని అనుకోవడం. 10 ఎకరాల ఇనాంలో 3 గరిసెలు అంబారం వస్తుంది. రూ 40 లు కట్టుబడి కడతాను. దరి భూములకు రూ 5-8-0, 6 లు గంజాం జిల్లాలో నాకంటే వాళ్లకు నీరు ముందు వస్తుంది. వాళ్ల రేటు ఇస్తాను గాని అది మోపిక. ఒక సం॥రం కొర్న వుంచేను. మండలు విరగగొట్టి వసూలు చేసారు. విజయనగరం Estate లో రూ 7 లు కప్పం. లోపు. మా తండ్రి టైములో Commutation దావా చేసాము. కలక్టరుగారువచ్చి అందరిని పిలిపించి కట్టుకొన్నారు. రూ 60 లు చిల్లరకు తీర్పు అయింది. అని కట్టు తున్నాను. Raja గార్కి రూ 40 లు ఇస్తుంటే ఇవ్వలేదు. ఏటా మండలు విరగగొట్టి పుచ్చుకొంటూయున్నారు. బాకీ ఏమిలేదు. ఇనుం గింజలుగూడా తీసుకొంటున్నారు. తక్కువయిన సరే వాయుల్లకు advance రూ 100, 125 లు ఇస్తారు. నేను నగదు కట్టుతాను.

Questioned by Mr. Mahaboob Ali Baig:

30 ఎకరాలు వుండేది. ఆయన గరిసెకు (Pointing out a gentleman from the Landholders side) రూ 80 లు కడతాడు. వెనుక రాణాబారుగా వుండేవారు. ఒక పట్టా కాదు. నీటి వసతులు లేవు. వారి Time లోనే కాల్వ పెట్టేను. నాగవల్లి బట్టువుంది. Water change మా దగ్గరేగాని ఎక్కువవాళ్ల దగ్గరలేదు. ముందర నాయుళ్ల రూ 1 కి 4 అణాలు పనికూడా చేయించారు. నిక పంట. చెరుకుకోసము అవసరపు నూతులు తీస్తాము. ఇప్పుడు ధర రూ 3 లు. పూర్వం రూ 10 లు. మూడు పట్టాలు నా పేరు తక్కినవి Joint Patta లు ఆళ్లు కట్టకపోతే నువ్వు ఆటంక పరుచుకో అంటారు.

మరామత్తులు గ్రామ పంచాయితీమీద పెట్టితే బాగుండదు. దరి భూమి రేటు Survey వసూలు ఏర్పాటు అయితే మాకు సుఖము.

Answering the Zamindar of Mirzapuram:

మా భూమిలో చెపకులేదు. ఇపుడు ధరలు పడిపోయినాయి. సిరుడు, ఈ సంవత్సరం లేదు. నేను కొంచెము 25½ ఎకరం వేసాను. గల్లా యిస్తావా? ఇంకా ఆ దరిద్రం ఎందుకు. ఇప్పుడే దరిద్రం అనుభవించు చున్నాను. Remission of అ 2 లు ఇచేను. ధర రూ 60 లు అయినపుడు రూ 50 లు అయినపుడు అడిగితే లేదు అన్నారు. రూ 60 లు కట్టినవాడికి Remission రూ 30, 40 లు కట్టినవాళ్లకు లేదు. పూర్వులు సంపాదించిన Inam లు ఇప్పుడు అమ్ముచున్నాను.

Witness No. 25. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Simhadri Suryanarayana, son of Veeranna, aged 50, Adavaram, Bobbili estate.

నాకు ఇప్పటికి Survey (Government) ప్రకారం 7 ఎకరాలువుంది. పల్లం, మెరక లేవు. 1st టరముకు రూ 30, 20, 25 లు, రూ 14-1-0 లు, 4 తరాలు ఉన్నాయి The witness presented Settlement record. శిస్తులు హెచ్చు, ఏరియా తక్కువ సాముదాయిక భూమి ఒక inch లేదు. ఇదివరలో రూ 210 లు ఉండేవి. ఇపుడు రూ 100 లుకు వచ్చింది. ఇది 1936 వ సం॥ లో అమలకు వచ్చింది. అపుడు బలాత్కారంగా పుచ్చుకొనేవారు. గ్రామ మొత్తం రూ 9,000 లు నాదూలు తప్పినప్పటికి అది జాస్తి. He showed a plan and said పశు భూమిలేదు. 210 ఎకరాలకు ఒకటేరేటు. కట్టేరు నాగావళి River channel అని రికార్డు చేసేరు అది మురుగు కాలువ తరము ఎక్కువ చేసారు (exhibited paddy, cornse).

1	Survey No 55	మంచి పంట 1 t rm	2 పుట్లు	30
2	,, 25	,,	12 పుట్లు	30
3	,, 59	పంట లేదు	4,5 పుట్లు	25

కవిటు ఒట్టు ఎకరానికి పశువుల బీడుకు 50

ఖండ్యాం గ్రామం 8-57 cents 42-6-7

అవుట. ఏటిలంక 332-88 cents, 2,032-5-10.

పల్లం 1,062-2 2,300 చిల్లర.

The CHAIRMAN:

కనీసం Government rate కావాలి?

భూమి ఒక మా భూమి లాటి భూమి ఉంది. జమీందారి బూములు వున్నవి. వానికి రూ 14-4-0 లు double crop 1st variety రూ 9-8-0 1st term crop ఇంకా తక్కువ విజయనగరం జమీందారి భూములు చీడవలసగడ్డ ఆధారం భూములకు రూ 6 లు చెరువుక్రింద రూ 7 లు గ్రామ పంచాయితీ పెట్టితే మేము చేయగలము. నీటి ఆధారాలు కూడ గ్రామ పంచాయితీలకు ఇవ్వవలెను. Repair sanction గాని పని ఏమి జరుగదు. 100 కి రూ 25 లు రెవిన్యూ పెత్తనదారులు తింటారు. Officers భాగస్వాములువారున్నారు. Joint pattas విడతీయవలయును. ఈ సంవత్సరం Remission ఇప్పించాలి. Government ఏర్పాటు చేయవలయును.

Answering the Zamindar of Mirzapuram, he said:

గడ సంవత్సరం Remission ఇచ్చేరు. శిస్తు పూర్తిగా చెల్లిస్తే 2 అన్నారు. దావా సంగతి నాకు తెలియదు. అంతా చెల్లిస్తే మొత్తం మీద 2 ఇచ్చేరు 7 ఎకరాలు పల్లం ఏరి, చెరుకు, చిట్టెడ 2nd crop నల్లధాన్యం, పెసలు వేస్తాను. పండలేదు. నా భూమి కౌలుకి ఇచ్చేను Register చేసినాను. నావద్దలేదు అతనివద్దనుంచి పుచ్చుకోవాలి. సంస్థానంవారికి చెల్లేది ఇవ్వాలి అని condition రూ 300 లు. ద్రుక బదులు ఇచ్చేరు. అంతా ఇచ్చేను వడ్డీ నాస్తి బదులు వాడిష్టం వచ్చింది వేయవచ్చును. గ్రామంలో భూమి అమ్మకం లేదు. ధర నాకు తెలియదు. భూమికి 4 తరాలు వేసారు. ఇవి Settlement తరువాత Rates. Revenue Board కిఅపీలు చేసారు. ఎక్కువ చేసేరు. ఎక్కడకి వెళ్లినా అధర్మమే. నేను రైతు సంఘం మెంబరు. Vizagapatam District రైతు సంఘం రైతు సంఘం organizer నేను. ఇప్పుడు ప్రసిడెంటు.

Questioned by Mr. B. Narayanaswami Nayudu, he said:

డొంకలు, రాధారులు Plan లో వున్నాయి.

Witness No. 26. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Kasireddi Papayya, son of Venkatesam, aged 35, cultivation, Reddipalli Agraharam, Vizianagram estate.

The CHAIRMAN:

ప్ర—అగ్రహారం అంటే ఏమిటి? మీకు ఎంత భూమి వున్నది?

జ—40 ఎకరాలు.

ప్ర—పల్లం ఎంత? మెఱక ఎంత?

జ—14 ఎకరాలు పల్లం. మిగిలినది మెరక. జిరాయితిగా 50 ఎకరాలు యీనాం ఉన్నది.

ప్ర—మీ భూములమీద శిస్తు పల్లపుశిస్తు ఎట్లావున్నది?

జ—14-16-18 ఉన్నది.

ప్ర—మెరకకు ఎట్లున్నది?

జ—8 వరకు వున్నది.

ప్ర—మీరు యిచ్చేది పల్లంమీద అంతా ఒక్కటే రేటా?

జ—రెండు మూడు రేట్లున్నవి. 14 రేటు వున్నది. 16 రేటు వున్నది. రెండే రేట్లు.

ప్ర—మీకు నీటి supply ఎట్లా?

జ—మామూలు వర్షాధారం చెరువులున్నవి. కాని చెరువుల మెట్టవేసినవి.

ప్ర—చెరువులలో నీళ్లు ఎంత కాలమునుండి నిలవడంలేదు?

జ—ఇప్పటివరకు మరమ్మతు కాలేదు.

ప్ర—ఎన్ని చెరువులున్నవి మీయూరికి?

జ—9 చెర్వులున్నవి.

ప్ర—ఎన్ని మరమ్మతు చేసినారు?

జ—క్రిందటి సంవత్సరం మరమ్మతు చేసినవి రెండు చెరువులు. అవికూడా పూర్తిమరమ్మతులు కావు. ఇంకా చేయవలసిన పనులున్నవి.

ప్ర—మిగిలిన వాటికి కాలేదా?

జ—కాలేదు. మరమ్మతు చేసినా పనికిరావు.

ప్ర—మరమ్మతు చేసినా ఎందుకు పనికిరావు?

జ—మెట్టవేసినవి. మేట తీస్తే ఎక్కడ పోయడం అని.

ప్ర—చెరువులో మట్టి మేట వేసిందే. మరి గట్టున పోయుటకు వీలుండదా?

జ—అక్కడ తీసినమట్టి గట్టుచుట్టున పోయుటకు వీలులేదు. Reservoir కట్టించమని petition పెట్టినారు. చెరువులో మేట పడిపోయింది గనుక వేరే reservoir కట్టమని అన్నాము.

ప్ర—ఈ చెరువుకు మరమ్మతులు చేయవలెను కాదా?

జ—అవును. వారు ఈ చెరువు మరమ్మతు చేయుటకు లాభంలేదన్నారు, Supervisor గారు యీ చెరువు మరమ్మతు లాభంలేదన్నారు.

ప్ర—మీకు ఇంకా చెప్పుకొనేది ఏమిటి?

జ—రేట్లు హెచ్చు. 18-16-14 ఉన్నవి. 18 నుంచి 20 వరకుకూడా వున్నవి చుట్టుపట్ల.

ప్ర—మీరు రేటు ఎంత చేయమంటారు?

జ—వర్షంవలన పండే భూమి గనక ఒక్కటే పంటపండును గనుక 5 రూపాయిలు మామూలు రేటు చేయమంటాము. మిగత గ్రామాలలో ఎస్టేటులోనే 3 రూపాయల రేటుకూడా వున్నది. పల్లంభూమికి 3 నుంచి 8 వరకు వున్నది. మాకు వుండేవి ఎక్కువ రేటు గనుక అది తీసివేసి వాటితో టిపాటు అయినా వేయించవలెను.

ప్ర—7 నుంచి 8 వరకు వుండేవాటికి నీటి ఆధారం వున్నది గనుక మీకు తక్కువ చేయవలెనంటారా?

జ—ఔను.

ప్ర—హెచ్చు రేట్లున్నవారు ఇంకా ఎంతమంది ఉన్నారు?

జ—3, 4—చాలాచోట్లున్నవి.

ప్ర—చెరువుల మరమ్మతు చేయక పోవుటవలన ఎంత నష్టం? పంటనష్టం అగుచున్నది?

జ—అసలే పంటలు పండలేదు. ఈ సంవత్సరం పంటలు పోయినవి. Remission ఇయ్యవలెనని కూడా మేము కోరివున్నాము.

ప్ర—Remission ఎప్పుడైన ఇదివరకు మీ గ్రామమునకు యిచ్చినారా?

జ—అడిగినా remission ఇయ్యలేదు.

ప్ర—ఎందుకని?

జ—ఎస్టేటువారి యిష్టం.

ప్ర—ఎవరయినా వచ్చి చూచినారా?

జ—చూచినారు కాని మాకు remission యియ్యలేదు.

ప్ర—ఇంక మీకేమి కావలెను?

జ—గ్రామకంఠంలో యిండ్లు కట్టుకుంటె Rate 30 రూపాయలు తెమ్మని అడుగుచున్నారు.

ప్ర—ఇంతవరకు ఎట్లుండేది?

జ—ఇదివరకు రూపాయి రేటు ఇచ్చినారు. 2, 3 ఏండ్లు remission యిచ్చినారు 10 సంవత్సరముల క్రిందట. ఇప్పుడు హెచ్చు రేటు తెమ్మని అడుగుచున్నారు. మొట్టమొదట 50 రూపాయలు తెమ్మన్నారు. తరువాత 30 రూపాయలకు యిస్తామన్నారు.

ప్ర—30 రూపాయల శిస్తా ? ఎందుకు ?

జ—ఇండ్లు కట్టుకొనుటకు—కట్టుకున్న area ననుసరించి 30 రూపాయల చొప్పున ఇస్తారు.

ప్ర—ప్రతి సంవత్సరం ఇవ్వవలెనా అది?

జ—ఔను.

ప్ర—ఇదివరకు ఎంతకాలం అయినది. ఇది మీవూరిలోనేనా ?

జ—7, 8 మాసములైనది ఇది జరిగి. మాయూరిలోనే మా పెదతండ్రి కుమారుడే అడిగినాడు. Amin 60 రూపాయలు కట్టుకొమ్మని అన్నారు. కట్టిన Rate ప్రకారం ఇప్పించమని అడిగినారు. చివరకు 30 రూపాయలు యివ్వమని లేకపోతే తీసివేయమని notice యిచ్చినారు.

ప్ర—మేడకట్టినాడా ?

జ—మిల్లు గొడాములు కట్టినాడు. నివేశనస్థలములలో వాళ్ల భావమరది ఇల్లుకట్టినాడు.

The Zamindar of Mirzapuram :

ప్ర—మీవూళ్లో అట్టిభూమి ఎంత ఉన్నది?

జ—600 ఎకరాలు వున్నది. 300 ఎకరాలు "గోభూమి" బంజరుగా మార్చినారు.

ప్ర—Settlement అప్పుడా ?

జ—1904 to 1908 Settlement అప్పుడు బంజరుగా మార్చినారు. అంతకుముందు గోభూములుగా వుండేవి. పచ్చగడ్డిరేటుకూడా వసూలుచేసినారు. కొన్నిభూములు అమరకం చేసినారు. ఇంకా మూడువందల ఎకరాలున్నవి.

ప్ర—స్వంతసాగు చేయుచున్నారా మీరు ?

జ—నేను స్వంతంగా సాగుచేయుదును.

ప్ర—ఈనాంభూములు ఎన్నివున్నవి మీకు ?

జ—ఈనాం భూములవలన 300 రూపాయిలు శిస్తువచ్చును. 40-50 ఎకరాలు యీనాంభూమివున్నది. Quit-rent land-cess చెల్లించెదము—5 to 18 రూపాయలు.

ప్ర—దరఖాస్తుక్రింద భూములు ఆక్రమించుకొంటిరా మీరు ?

జ—పచ్చగడ్డి మేపుకొనుటకు రైతులు ఆక్రమించెదరు.

ప్ర—అట్లు ఆక్రమించుకొన్న భూములా? గోభూములుగానున్న ఆ భూములు రైతులు ఆక్రమించుకొని సాగుబడిచేయుచున్నారా? కొంత జమీందారుగారు పట్టాలు యిచ్చుచున్నారా ?

జ—ఔను.

ప్ర—అసామీ స్తరుగా యెంతభూమి వున్నది మీవూళ్లో ?

జ—200 యకరములున్నవి.

ప్ర—ఆభూమి ఆక్రమించిన భూమి గోభూమిగా వున్నది దున్నినారా ?

జ—కొంత దున్నినారు.

Mr. B. Narayanaswami Nayudu :

ప్ర—గ్రామకంఠం ఎంతవున్నది?

జ—గ్రామకంఠం లేనేలేదు.

ప్ర—ఇండ్లు కట్టుకోవాలిఅంటె పొలములోనే కట్టుకొంటారా ?

జ—ఔను. పట్టాభూమిలోనే ఇండ్లు కట్టుకొనుచున్నారు.

ప్ర—కాగితములు ఏమైనావున్నవా ?

జ—14 రూపాయల రేటు వున్నప్పుడు రేటు సవరణచేయించమని కోర్టులో మావాళ్లు దావాచేసినారు. వ్యాజ్యం గొట్టివేసినారు. నీటితీరువలు అన్న వృద్ధిచేస్తారు అని Estate వారు వాదిస్తే మావ్యాజ్యం కొట్టివేసినారు.

ప్ర—దానిమీద Appeal చేసినారా ?

జ—అప్పీలులో వారే గెల్చినారు.

(Produced judgment copy.)

(Here Mr. R. Mandeswara Sarma wanted that some men who, he said, are ready may be examined and the Chairman said "You were not present and your men were not present; Vizianagram people had not the records with them. They want to collect the records.")

The examination of the witness continued—

ప్ర—గోపాలపురమునుగురించి ఏమి చెప్పెదరు ?

జ—అది సర్వేకాలేదు.

ప్ర—శిస్తు ఎట్లు ఇచ్చుచున్నారు ?

జ—1890 లో 552 రూపాయిలు. చెరువు మొత్తం, మెట్టం, పల్లం, తోటలు ఒక మటాకళలు యిప్పించినారు. మొత్తం శిస్తు, రూ 552 లు వుండేది. 5, 6 సంవత్సరములక్రిందట 6 వందలు నైచిలుకు వున్నది. తరువాత మెరక భూములు కవులులోనుండి తప్పించి ఇతరులకు యిప్పించినారు. ఇప్పుడు రూ 1,250 లకు ఇచ్చినారు. దానిలో తగ్గించిన మెరక భూమికి రూ 600 లు శిస్తు వసూలు చేసుకొంటున్నారు. "రైతులకు హక్కులేదు. మా యిష్టానుసారము చేయుదుము" అని చేసినారు.

ప్ర—అది యీనాం భూమా ?
జ—నాది ఒకబాటా.

ప్ర—గోపాలపురం Estate తాలూకు ఇంకా యేమైన వున్నదా మీరు చెప్పేది ?
జ—లేదు.

Questioned by Mr. V. V. Jogiah Pantulu :

8 వంతులలో రెండు వంతులు మాది. 164 రూపాయలు దానికి చెల్లించెడం. Survey కాలేదు. సుమారు 5 ఎకరాలుండును. దానికి 160 రూపాయలు చెల్లించుచున్నాము.

ప్ర—ఎకరాకు గోపాలపురం భూమికి ఎంత ఖర్చగును ?
జ—38 రూపాయలు ఖర్చు అగును. 33 రూపాయలు వెల్లించుకొందురు.

ప్ర—ఖర్చులకంటె శిస్తుకూడా కలుపుకొని చెప్పుచున్నారా ?
జ—శిస్తు కలుపుటలేదు. విత్తనాలు-మడుపులు-కూలి.

ప్ర—విజయనగరం Estate లో ఎంత భూమి వున్నది మీకు ?
జ—40 యెకరాలున్నవి. దానికి 280 రూపాయలు చెల్లించుచున్నాము. ఇది మెట్ట పల్లం కలిపి. పల్లమునకు 14 to 16 చెల్లించుచున్నాము.

ప్ర—విజయనగరం భూమికి మీకు ఏమి ఖర్చులు అగును ?
జ—దానికి అంత ఖర్చులు 38 రూపాయలు అగును. రాబడిలేదు. నష్టమే వచ్చును. యకరమునకు 3 to 5 రూపాయలు చేతులోనుండి తగులును. అది estate వారికి వ్రాసికొన్నాము. (Here he produced an అర్జీ.)

ప్ర—అనథకారముగా దున్నుచున్నారు అన్నారు. Estate వారు కొంత ఇచ్చివేసినారన్నారు. కొంత Estate వారు రైతులకిచ్చినారన్నారు.
జ—వాటికి 5 రూపాయిలు రేటు కట్టియిచ్చినారు.

ప్ర—రైతుల దగ్గర ఎట్లు పుచ్చుకొనుచున్నారు ?
జ—5 రూపాయల రేటు ఇమ్మంటున్నారు. తగాదాలో నున్నది.

ప్ర—ఇవి శాశ్వత యీనాములా ? యిస్టేవారు జిరాయితినుంచి యిచ్చిన యీనాములా ?
జ—దరిమిలా ఇనాములు కొన్ని వున్నది. నాకు బాగా ఙ్ఞాపకములేదు.

The Zamindar of Mirzapuram :

ప్ర—మీకు యీనాములున్నవా ? అవి దరిమిలా యీనాములా తెలియునా ?
జ—తెలియదు. పూర్వ యిచ్చినవో దరిమిలా యిచ్చినవో చెప్పలేను. నేను సరిగా చెప్పలేను.

ప్ర—దరిమిలా యీనాములు నౌకరీ యీనాములా ? మీకే యిచ్చినారని ఇతరులవద్ద కొన్నారా ? మీరు కొన్న తరువాత నా జమీందారుగారు సిస్తు కట్టినది ?
జ—జాను.

ప్ర—ఇది పల్లంకాదా ? ఎకరమునకు ఏమివచ్చును. మీరు స్వయంగా సాగుచేయుదురా ?
జ—నష్టం వచ్చును. సరిగా వర్షముఖుంటే పంటలుపండితే 33 to 35 రూపాయలు వచ్చును. ఖర్చు 38 రూపాయలు.

ప్ర—33 రూపాయలు వస్తే 38 రూపాయలు ఖర్చుపెట్టుచున్నారా ?
జ—జాను.

ప్ర—రెడ్డిపల్లికి Remission ఇవ్వలేదని చెప్పినారు ?
జ—ఇయ్యలేదు. Estate కలెక్టరుగారికి petition పెట్టుకున్నాము. Estate Collector గారు ఏమి చేయలేదు. భూమి అమినాగారు వచ్చిచూచినారు. పోయిన సంవత్సరం పంటలు సరిగా లేవు. ఈ సంవత్సరము మాత్రమే Remission అడిగినాము.

ప్ర—మీ గ్రామంలో స్థలములులేవు. ఇండ్లు కట్టుకొనుటకు అందుచేత భూములలో ఇండ్లు కట్టుకొంటున్నాము అని చెప్పినారు. మీరు కలెక్టరుకు petition పెట్టినారా అందునుగురించి ?
జ—నేను పెట్టలేదు కాని petition పంచములు పెట్టినారు. తక్కినవారి సంగతి నాకు తెలియదు.

ప్ర—యకరమునకు 30 రూపాయిలు చార్జి చేయుదురా శిస్తు ప్రతి సంవత్సరము యిచ్చుకొనవలసినదేనా శిస్తు ?
జ—జాను. 'ఇది Court of Wards' వచ్చిన తర్వాత Notice ఇచ్చినారు.

ప్ర—మీరు Rate చాలా జాస్తీ అంటున్నారు. ఇదివరకు Gilman గారే Settlement చేసి రేట్లు ఖాయపరచినారా ?
జ—నాకు తెలియదు. నాకు స్వయముగా తెలియదు. రేట్లు హెచ్చని మాత్రం నాకు స్వయముగా తెలియును. 3—4 దావాలు రేట్లనుగురించి అయినవి. Appeal వరకు వెళ్ళుట అయినది. రైతులు శక్తిచాలక చాలించుకొన్నారు. పసలీ 46 ది 200 నేనే వెయ్యబట్టి 200 రూపాయలు బకాయి వున్నది.

ప్ర—మీ భూములలో పాయికారి రైతులకు సాగు యిచ్చేదరా ?

జ—రైతులు పట్టా భూములకు ఏమీ ఇయ్యరు. యీనాం భూములకు ఏమి ఇయ్యరు. యీనాం భూములకు రైతుల అక్కరలేదు. ఇంకొకరు ఇచ్చుటకు.

ప్ర—మీ గ్రామ విస్తీర్ణమెంత ? 300 యకరములు సాముదాయక భూము యున్నదా ?

జ—తెలియదు. జాను.

ప్ర—అంతకుముందు 300 కంటె ఎక్కువ వున్నదని మీరు ఏమైనా ఆధారము చూపగలరా ?

జ—లేదు.

ప్ర—300 యకరాలు పశువులు మేయుటకు జమీందారుగారు ఏమి వసూలుచేయుదురు.

జ—ఇప్పుడు బంజర్ల క్రింద వాడుకచేయుచున్నారు. పచ్చ గడ్డికి యకరమునకు 0-8-0, 1-0-0 వసూలు చేయుచున్నారు.

ప్ర—పశువులు పోయి తిరుగుతుంటే దానికి జమీందారుగారు ఏమి అయినా తీసుకొనుచున్నారా ?

జ—దూరము. అంత ఉపయోగంలేదు. జమిందారుగారికి మేము ఏమి చెల్లించము. కొందరు రైతులు రూ. 0-8-0—1-0-0 చొప్పున యకరానికి చెల్లించెదరు. ఇప్పుడు చెల్లించుచున్నారో లేదో తెలియదు.

Witness No. 27. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Kilari Ramamurti, son of Buchcnanna, cultivation, Potnur, Vizianagram estate.

The CHAIRMAN :

ప్ర—నీ కెంత భూమి వున్నది ?

జ—నూట యాభై రూపాయల శిస్తు చెల్లించెదను. పల్లం 10 ఎకరాలు. మిగిలినది మెరక. పల్లపు భూమికి రేట్లు రూ. 10 to 18 వున్నది. మెరకకు రూ. 1 to 7 వున్నది. నా భూములుకూడా ఆరేటులోనే వున్నవి.

ప్ర—రేట్లను గురించి ఏమి చెప్పుకుంటారు ?

జ—మాకు కాలువ త్రవ్వించమని సంతకాలు పెట్టించినారు. నష్టం వచ్చినదని చెప్పుకుంటే Glass దొరగారు వచ్చి సభచేసి 2 రూపాయలు తగ్గించమని చెప్పినారు. చాలదు అన్నాము. మాకు యేటు కాలువ ఏదీలేదు. సర్కారువారు ఫారం కట్టించి ఆనీరు పట్టించుకొనుచున్నారు. రెండు రూపాయలు తగ్గించనేలేదు. ఎక్కువ తగ్గించమని కోరినాము. అని కోపంవచ్చింది. మేము వకీలునుపెట్టి వాదన చేసుకొన్నాము. మీకుని చూస్తామని Glass దొరగారు అన్న ట్లే చేసినారు. మొన్న settlement లో రూ. 0-2..0 ఎక్కువ చేసినారు. మేము కట్టము అని కలెక్టరుతో చెప్పుకొన్నాము. Collector గారువచ్చి చూచినారు. రూ. 0-2-0 కొట్టివేసినారు. Estate వారు appeal చేసినారు. మమ్ములను కరణాలువారూ, అందరూ Estateతో పోరుకూడదు అని చెప్పి మీకేముందు నీరు ఇచ్చేదరని చెప్పి రాజీనామా చేసినారు. మాకు పంటలు లేవు. పెద్ద చెరువు 7 గ్రామాల్లో ఒక్క కాని (Cawni) అయినా పూడ్చలేదు. 23వ సంవత్సరం కట్టివేసినది ఆల్లే వున్నది. మాకు వేరే ఆధారం లేదు. ఏమీ మాకు చేయించలేదు. విడుదల ఇచ్చివేయమంటారు.

ప్ర—అప్పుడు Court of Wards వారితో చెప్పుకొన్నారా ?

జ—చెప్పుకున్నాము బాబు. ఎవరికికూడా అన్నంలేదు. విడుదల యివ్వమని చెప్పినారు. ఏటేట అర్జీలు పెట్టుకున్నాము. [Produces documents.]

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఏ రేటు వున్నది పల్లమునకు ?

జ—రూ. 10 to 18 వున్నది.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—ఏవూరు మీది ?

జ—పాటూర్నారు.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—మీ వూరు ప్రక్కను గవర్నమెంటు భూములు లేవా ?

జ—ఉన్నవి బాబు. 10 చెరువులు దిబ్బలు వేసివున్నాయి.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—మీరు శిస్తులు యిచ్చుచున్నారా? మీరే దున్నుచున్నారా? ఎవరినయినా పెట్టుకుని దున్నించుచున్నారా? మీకు ఎంత అగుచున్నది?

జ—మేము దున్నుచున్నాము. మాకు తినుటకు చాలామంది వున్నవాళ్లకు, కొంచెం ఖర్చు అగును. లేని వాళ్లకు కూలి లావగును. మా భూమికి రూ. 25 ఖర్చు అగును. ఈ సంవత్సరం 40 రూపాయలయినది.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీకు పల్లం ఎంత వున్నది? మెరకెంత?

జ—10 ఎకరాలు పల్లం—10 ఎకరాలు మెరక.

ప్రశ్న—మీ గ్రామంలో భూములు అమ్మకం అయినవా?

జ—ఇప్పుడు అమ్మటలేదు. అన్నీ తాకట్టుల క్రింద ఉన్నది. ఇదివరకు రూ 200 లు ఉండేది పల్లం, మెరక ఎవరు కొనరు. భూములు ఖరీదు పెట్టదు.

ప్రశ్న—10 ఎకరాలు పల్లం ఉన్నదే—దానికి రేటు ఎంత?

జ—1 యకరాకు—$1\frac{1}{4}$ ఎకరాకు = 10 రూపాయిలు తక్కినదానికి 18, 16 ఉన్నది.

ప్రశ్న—మీ భూములు తణఖా పెట్టి అప్పు తెచ్చెదరు కదా?

జ—ఇప్పుడు ఎవరుకూడా అప్పు ఇయ్యరు.

ప్రశ్న—మీ భూములు తణఖా లేవా?

జ—మా భూములు అన్నికూడా తణఖాలోనే ఉన్నవి. 100 కు ఒక్కసారి 100 కు ఒక్కసారి తణఖా పెట్టినాను.

Witness No. 28. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Reddipalli Sithayya, son of Pothies, aged 35, cultivation, Hatada, Vizianagram estate.

The CHAIRMAN :

ప్రశ్న—నీవు రైతా? ఎంతభూమి ఉన్నది? రేటు ఎంత?

జ—రైతునే—7 యకరాలున్నది. 1 యకరా మెట్ట—6 ఎకరాలు పల్లం వున్నది. పల్లమునకు రూ. 7 to 8 రేటు మేలుకు రూ 1-8-0 లు వరకు ఉన్నది.

ప్రశ్న—నీవు ఏమైన చెప్పుకుంటావా?

జ—పశువులు మేపుకొనే కాలువ తీసుకొన్నారు. అక్కడ మహారాజావారు form పెట్టినారు. మా మీద మహారాజావారు కేసుపెట్టినారు. నీళ్లు బాగుగా రానిచ్చుట మానివేసినారు. యకరాకి 5 బస్తాలు పండును. నీరులేను. వర్షాధారంవల్ల నేపండును.

ప్ర—ఎకరానికివ్వయమైన రేటెంత?

జ—నేను చెప్పగలనా బాబూ. లోకం అంతకు ఎట్లావుంటె నాకు అట్లాగే చేయించవలెనని కోరుచున్నాను. బంజరు భూములకు 10 రూపాయిలు శిస్తు వేసినారు. గ్రామం మొత్తముమీద బంజరు భూములో పశువులు మేపుటకు వెళ్లుచుండేవారు. 75 రూపాయలు ఒక్క యకరాకు పుచ్చుకున్నారు. అమరకంవేసి భూములు-తరువాత 10 రూపాయిలు శిస్తు విధించారు. "బంజరు భూమి అంటే పోరంబోకు ఏ రైతు భూమికి అందుబాటులో అంటే వానికి అమరకంచేశేవారు. బంజరు భూమి గ్రామస్తులందరికి ఉపయోగం నిమిత్తం ఉండేది. దానిని "బంజరు పోరంబోకు" అనేవారము. ఎవరికి దగ్గిరది వారికిఇచ్చి పన్ను వేసినారు.

ప్ర—దానిని గురించి ఫిర్యాదుచేసుకొన లేదా?

జ—మా కాగితాలుచూస్తే 0-2-0 తగ్గును అనిచెప్పనారు.

ప్ర—మీకు జమీందారుగారికి రాజీనామా అయినది కదా నీటితగవు?

జ—Form చెరువు తీసుకొన్నారు. 60—70 గరిశెలు ధ్యానం పండించుచున్నారు. నీరు వారికి సమృద్ధి అయితే విడిచి పెట్టెదరు, లేకపోతేలేదు. నీరు supply చేయమని ప్రభుత్వమువారిని కోరినాము. 1/3 మాకు యిస్తామని 2/3 వారు పుచ్చుకుంటామని రాజీనామా వ్రాయించినారు. మా కాగితములు వారే తీసుకొన్నారు. 10 ఏండ్లయినది రాజీనామా అయి. దాని తరువాత రాజీనామా ప్రకారం జరగలేదు. Form చెరువుకు ఎక్కువయితె మాకు నీరు వదలిపెట్టెదరు. రాజీనామాలో వ్రాసినది ఒక మాదిరి. ఇప్పుడు అమలు జరిగేది ఇంకొకటి.

ప్ర—మీ యూరిలో చెరువులు ఎన్ని ఉన్నవి?

జ—రెండుబందలు భూమట్టంగా ఉన్నవి. నేను ఎరిగినతరువాత మరమ్మతులేదు.

ప్ర—మీ రెండుకు మరమ్మతు చేసుకొనలేదు ?
జ—మేము పేదవారము. ఎట్లు మరమ్మతు చేసుకొనగలము ?

ప్ర—జమీందారుగారు చేయించలేదు మీకు పంటఅయితే మీది కాదా ?
జ—ఔను.

ప్ర—అంతేనా! ఇంక ఏమైనాయున్నదా ?
జ—అడవులులేవు రెండు గాళ్లతిప్పలున్నవి. కొండ ఎక్కేవాళ్లు 7, 8 ఏండ్లనుండియే నా చిన్నతనములో నీటిలేకుండా మేపుకొనేవారం.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీ ఊళ్లో బంజరు భూములో మేపితే పుల్లరి శిస్తు పుచ్చుకొనేవారా ?
జ—పుచ్చుకొంటూన్నారు బాబు ఉన్నప్పుడు గడ్డికి సొమ్ము కట్టితే వెళ్లనిచ్చెదరు.

ప్ర—ఆ భూములు రైతులకిచ్చినారా ?
జ—ఊరి రైతులకే యిచ్చినారు.

ప్ర—మీ గ్రామములో పల్లపుభూమి ఎకరా ఖరీదెంత ? మెరక ఎంత ?
జ—మెరక రూ. 25-0-0, 30-0-0 పల్లం 50—60.

ప్ర—పండించుటకు ఖర్చుఏమి అగును—ఎంతపంట అగును?
జ—10 to 12 రూపాయలు ఖర్చుఅగును. 20 రూపాయలు పంట అగును.

Witness No. 29. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Gopisetti Sanyasi, son of Atchanna, aged 50, cultivation, Noutheyapalem, Vizianagram estate.

The CHAIRMAN :

ప్ర—ఎంత భూమియున్నవి మీకు ? శిస్తు ఎంతయున్నది ?
జ—మెరక 40 ఎకరాలు పల్లం 15 ఎకరాలు శిస్తు పల్లం 7 రూపాయలు మెరక 2 to 4 ఉన్నది. మా ఊరికి ఏమీ ఆధారములేదు. గ్రామమునకు ఒక బంజరు ఉన్నది. ఆది అతుకుబడికి యిచ్చినారు. పశువులు, గొర్రెలు దానిలో నిలుపుకొనుచున్నాము. చాలాకష్టముగా నున్నది. 575 రూపాయలకు యిచ్చినారు. యీ సంవత్సరం యిచ్చినారు. నవంబరునెలలోనో అక్టోబరు నెలలోనో యిచ్చినారు. ఈ సంవత్సరం యిచ్చినారు. పశువులు, గొర్రెలు మేతకుభూమిలేదు. రాళ్లభూమి యున్నది. గెడ్డలు గోతులువున్నవి. పశువులకు ఆధారములేదు. గ్రామస్థు లందరికి కష్టంగావుంది.

MR. MAHABOOB ALI BAIG :

ప్ర—పూర్వము మీపశువులు మేయునపుడు fees యిచ్చినారా ?
జ—ఒక వత్సరముమాత్రము fees వసువులు చేసినారు, తరువాత ఎప్పుడూకూడా మావద్ద వసూలుచేయలేదు. 75 రూపాయలు యావత్తు గ్రామానికి వసూలుచేసినారు.

The CHAIRMAN :

ప్ర—చెరువు లున్నవా ?
జ—వున్నవి. నీటి ఆధరువులులేవు. 1923 లో కొట్టుకొనిపోయినవి. పోయినవి యింకాకట్టలేదు. ఏటికాలువలు లేవు. వర్షాధారము Estate Collector గారికి Revenue officer గారికి Dt. Collector గారికి అర్జీయిచ్చినాము. దానికి ఆలనా, పాలనాలేదు. బంజరునుగురించి అర్జీ యిచ్చుకొన్నాము. ధరఖాస్తు పెట్టినారని కొంట్రాక్టు తెల్పి అర్జీ యిచ్చినాము.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఎవరికి యిచ్చినారు ?
జ—కంట్రాక్టరుకు ఇచ్చినాము.
ప్ర—డబ్బుతీసుకొని యిచ్చినారా ?
జ—575 రూపాయలు మజరాణాయున్న 2 రూపాయలు ఎకరానికిన్ని వేసియిచ్చినా...
ప్ర—మీకు ఏమండి యియ్యలేదు ?
జ—పెద్దావాళ్లే Get out అన్నారు.

Questioned by Mr. Mahaboob Ali Baig, The witness said :

మా వూళ్లో పశువులు, ఆవులు, గేదెలు వెయ్యిన్ని 180 జతల ఎడ్లును గలవు.

Witness No. 30. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Korada Suri Nayudu, son of Ramu Nayudu, aged 60, cultivation, Korada, Vizianagram estate.

The CHAIRMAN:

ప్ర—నీకు ఎంతభూమి యున్నది?

జ—భూమి విస్తీర్ణము నాకు తెలియదు. నాకు 200 రూపాయలు పట్టాయున్నది. జమీందారీ చెరువులు, నీటి ఆధారము లేదు. 12—13 పల్లమునకు రేటు వున్నది. మెరకకు 6 రూపాయలు వరకూ వున్నది.

ప్ర—పల్లమునకు ఎంతవరకూ చెల్లించుకోగలవు?

జ—5 రూపాయలు చొప్పున వేస్తే సరిపోవును. మా గ్రామమునకు 3 నుంచి 5 వరకు రేట్లున్నవి.

ప్ర—నీ భూమి మంచిదేమో?

జ—మాభూములు పంటనష్టము. ఎకరాకు బండెడులోపు. తక్కిన భూములలో పంట నాకుతెలియదు. అవ్వు ఆలాగే పండును.

ప్ర—నీభూమికి ఆభూమికి ఎంతదూరంవుంది?

జ—4, 5 ఫర్లాంగులదూరం వున్నది.

ప్ర—నీపంటకు వారిపంటకు తేడాయుండునా? 4, 5 చెల్లించే భూములకు 10, 12 చెల్లించే భూములకు ఒక్కచెరువుక్రింద నీళ్లనా?

జ—అవును. Court of Wards వారు వచ్చినతరువాత చెప్పుకొన్నాము. ఖాతరులేదు. అర్జీలు పెట్టుకొన్నాము. చెరువు నిరుడు మరమ్మత్తుచేసినారు. కొరిదాపని ఈవిడు పూర్తిచేయుచున్నామనిరి. 10, 12 రూపాయల రేటులోవున్న భూమికి కాలవలేదు. మేము చివర యున్నాము. చివరకు నీరు రానీయరు. రూపాయికి రెండు అణాలు అదనంగావేసినారు. ఎందుకువేసినారో నాకు తెలియదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—రూ 200 లు శిస్తు యిచ్చుచున్నావు యెకరాకి 10—12 ఇచ్చుచున్నావా?

జ—చిత్తం విస్తీర్ణం తెలియదు.

ప్ర—చెరువుక్రింద ఇంక 10—12 శిస్తు యిచ్చే భూమిలేదా?

జ—ఇంక 10, 12 యిచ్చే భూములు ఇతరరైతులవి వున్నవి.

Witness No. 31. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Matta Narayanaswami, son of Gurayya, cultivation, Pullin Purichchi, Bobbili taluk.

ప్ర—మీరు ఏమైనా Petition పెట్టినారా Revenue Board కు?

జ—మేము 14 యిస్తామని Survey చేయించమని పెట్టినాము. Survey చేయించమని పిటిషన్ (petition) పెట్టినాము. మాకు సర్వే కావలెను.

ప్ర—మీ భూమికి రేటు ఎంత?

జ—గరిశె రూ 61-11-4 లు, మొత్తం రూ 66-4-0 లు పుచ్చుకొనుచున్నారు. శిస్తులు జాస్తి, Survey చేయించవలెనని Remission చెప్పించవలెను మాకు Government భూములతో పాటుచేయవలెను. పాలకొండ తాలూకా 8 to 14 రేటు వున్నది. యకరాకు మాగరిసె బూమి 1½ ఎకరా వుండును. మాకు యితర జమీందారీలు estate లు దగ్గరలేవు. "నీడవలసలో" 7 to 10 పుచ్చుకొనుచున్నారు. మాకు చెరువులు లేనే లేవు. "శాయనబట్టి" అను ఏటి కాలువయున్నది. Repair అవసరము లేదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీ గ్రామములో ఎంత భూమియున్నది?

జ—14 ఎకరాలు పొలమున్నది. నేక స్వయంగా చేసుకొనుచున్నాము.

ప్ర—భూముల ధరలు ఎట్లుండును?

జ—ఇప్పుడు ఎవరు కొనుటలేదు బొబ్బిలివారు శిస్తుకే అమర్చుచున్నారు. హెచ్చు శిస్తు వేశారు. ఎవరు కొనరు.

ప్ర—గవర్నమెంటు గ్రామాదులలో 8 to 14 ఉండునన్నారు. అక్కడ ఒక్కడే పంటవున్నారు కదా?

జ—రెండు పంటలుండేదానికి 14 రూపాయలు మా గ్రామములో రెండు పంటలు వేయుదును నీరుకి గొప్ప లోటు ఉండును. వర్షాధారము ఉంటె బాగుండును.

Witness No. 32. Vizagapatam. 10th January 1938.

Oral evidence of Mr. Boyina Appalaswami, son of Muthyalu, cultivation and merchant, aged 35, Saravakota, Parlakimedi estate.

Questioned by the Chairman on to what he had to say the witness stated as follows:—పర్లాకిమిడి సంస్థానములో 1802-3 లో రైతులు పండించే పంటలో భాగము యిచ్చేవారు తర్వాత ముస్తాజరీల కిచ్చారు. తర్వాత "రయితి గుత్తకిచ్చారు. Russel దొరగారు Settlement చేయించేడమనుకొన్నారు. Block survey చేయించి తరము రేట్లు విధించినారు. భూమి నెంబరు, చెరువు ఆధారము, తరం రేట్లు Block వారి నెంబరు, విస్తీర్ణం తెలియ జేయడం patta లు గ్రామ వారిగా యిచ్చినారు. శిస్తు నిర్ణయిస్తూ 0-4-6 లు వాయిదాలు వేసినారు. గుత్త మైకము చెల్లించుటకు ఒప్పుకిచ్చారు గనుక అన్ని పంటలు పండించుకోనవలెను అన్నారు. నిర్ణయమైన వాయిదాల ప్రకారము శిస్తు చెల్లించమని చెరువుల 20 రూపాయలలోపు మరామ్మతు చేయించను. post-patta యిచ్చినారు. రైతుల పేరు నాయుడు పేరు ఉన్నది. పట్టాదాఖలు చేయుచున్నాను. రెండో పంటనుగురించి విషయము లేవు. 1868 మొదలుకొని యిచ్చినారు. 1307 ఫసలీ వరకు యిచ్చినారు. (Mac ?) Mas దొరగారు మొదలగువారు నా Vote కు వచ్చినప్పుడు ఆసామి వారీగా Survey కు ప్రయత్నం చేసినారు. ఆసామి వారి పట్టాలు ఇస్తామని పట్టాలు ఇచ్చారు. మీ భూమి Survey కాలేదు గనుక Survey చేయించమని ఎక్కువ భూమి ఉండే పట్టా యిస్తామని చెప్పినారు Rate లు దానిలో ఉదహరింప లేదు. అవి 1307 ఫసలీలో యిచ్చినారు. శర్మగారు Deevan Survey చేయించి పట్టాలు యిచ్చినారు. Estate Land Act వచ్చినది. రెండవ పంట నీరు తీసుకొంటే గవర్నమెంటు Rate ప్రకారము యియ్యవలెనని మా శలవు లేకుండా నీరు తీసుకొన కూడదని చెప్పినారు. చెరువుల మరమ్మతు చేయించరు "గొడ్డలి తీయించి screw gearing Shutters పెట్టించారు" మీకు అవసరం అయినప్పుడు తాలాలు తీ యిస్తాము అని చెప్పి వెడలినారు. మా controle లో ఉంటే బాగుండును అన్నారు. మేము ఒప్పుకొన్నాము గవర్నమెంటు రేటులకు మించకుండా అని షరతులు Water Rate గవర్నమెంటు రేటు మించకుండా అధి షరతు. రాజుగారు పరిపాలనకు వచ్చిన తరువాత దివానుగారు గోరాశింగు పట్నాయకుగారు మీ యిష్టంవచ్చినట్లు చేస్తామని పట్టా యిచ్చినారు. తరువాత Sarama గారువచ్చినారు. వారు యిది కిష్టంగాయున్నదని గవర్నమెంటు రేటు ప్రకారము పట్టాలు యిచ్చేదనని మమ్ములను పిలిపించి కొంచెము ఎక్కువ Rate వేసినారు. మేము ఒప్పుకొనలేదు. దాని తరువాత వారు దరఖాస్తు ఫారంలో గోరాశింగు పట్నాయకుగారు యిచ్చిన ప్రకారము యిచ్చినారు. 1926 సంవత్సరములో మేను నీరుతీసినాము బోడిపంటకు Criminal case దాఖలుచేసినారు. వానికి Magistrate గారు దావా సివిలు స్వభావంఅన్నారు. దావా కొట్టివేసినారు. High కోర్టులో యిప్పుడు దావాయున్నది. నా పైని Civil Court లో Injunction కు దావా వేసినారు మాది బట్టిలోనుంచి నీరుతీసుకొన్న Criminal case ఆ కేసుపోయినది. Civil Court దావాలో Injunction ఇచ్చినారు కాదు రైతునీరు తీసుకొనవచ్చును అన్నారు అది ఇవ్వబడదన్నారు. ఎవరి ఖర్చులు వారిదే అన్నారు. జడ్జీగారు అన్నిఅంశములు ఆలోచిస్తూ సర్వాధికారిలేదు అన్నారు ఎన్ని దరఖాస్తులుపెట్టినా నీరు విడిచిపెట్టలేదు. మునసబుగారు తీర్పు యిచ్చినతరువాత నీరు మాకు యివ్వడములేదు. Sub-Collector వద్ద petition పెట్టినాము. Compromise arrange చేయించారు. రాజుగారిని Summon చేయించవలెనని నా ప్రార్థన Judgment దాఖలు చేయుచున్నాను. I accept the above conditions అని రాజుగారి సంతకముఉన్నది. ఆ agreement అయిన తరువాత Tahsildar గారు copy పంపించారు. Agreement షరతులకు అనుసరించి వ్రాసినారు. Copy ఉన్నది. Deposit సొమ్ము చెల్లించితే, సగంసొమ్ము చెల్లించితే నీరు Supply చేసినారు. అది దాఖలుచేయుచున్నారు. Agreement షరతుల ననుసరించి Superintendent గారు Collector కు మార్చినారు. అది ఒక సంవత్సరమునకు 38 సంవత్సరమునకు అమలు.

The CHAIRMAN:

ప్ర—ఇప్పుడు నీటిరేట్లు ఎట్లున్నవి?

జ—1st rate జలాధారాలు, 2nd rate జలాధారాలు ఉన్నవి, బోడి, నువ్వు, 1-0-0 11 త్రికమునకు రాజుగారు వసూలు చేసుకొనక పోయినందువలన వారి హక్కు పోదన్నారు High Court వారు Judge Court వారి తీర్పు ఖాయపరచినాడు. Judgment దాఖలు చేయుదురు. అది 1 వ తరం జలాధారం క్రింద తీర్పులు తక్కువరేట్లు చేయమని 1916 వ సంవత్సరంనుండియు తగాదాగాయున్నది. Water rate నుగురించి 1927 వ సంవత్సరం మొదలు 1937 వ సంవత్సరం వరకు జరిగినది. వారు ఒక్క రేటు తీర్పుచెప్పినారు. రాజుగారు అపీలుచేసినారు. Collector గారు rate ఖాయంచేసినారు. Typed copy దాఖలు చేయుచున్నాను.

ప్ర—ఈ నీటి విషయములో మీరు కావలెనన్నది ఏమిటి?

జ—Revenue Board వారి యిష్టప్రకారం Rate లు యిస్తాము మాకు కావలసినప్పుడు నీరు యియ్యవలెను.

Money Order తీసుకొన్నారు. Endorsement ఇచ్చినారు. ఇప్పటి Dewan గారుకూడా అట్లే Endorsement ఇచ్చినారు. మాప్రార్థనమేమంటే 1898 లగాయతు రాజుగారు నీరు ఇవ్వడంలేదు రయితులే నీరు Supply చేసుకొనేవారు panchayathi మూలకముగా 1896 లో రయితులలో రయితులు నీరునుగురించి పంచాయితీ వ్రాసుకొన్నారు. రయితులు 1905 లో panchayathi తీర్మానం వ్రాసుకొన్నారు. 1937 సితిగతులు యిట్లున్నవని నువ్వుపంటకు నీరుయిమ్మని Telegram యిచ్చినాము Produces copy of Telegram receits. స్వయంగా Petition కూడా Collector గారికి దాఖలు చేసినాము Special 1st class magistrate గారు దానిని enquary చేయించినారు. Collector గారు తనిఖీచేసినారు. నీరు యివ్వవచ్చు కావలసినంత నీరు చెరువులో వున్నదని అన్నారు. Revenue Board లోకూడా petition పెట్టినాము. Revenue Board వారు 56

Section క్రింద దావా తీసుకొన్నాము అన్నారు. రయతు పంచాయతులు నియమించి వారే నీరు Supply చేసుకొనేటట్టు చూడవలెనన్నారు High Court లో తీర్పు అయినప్పటినుండి నామీద Security case ప్రారంభం Collector గారికి petition పెట్టినాము Westlake గారు సమ్మతించలేదు Westlake గారు compromise వ్రాసినారు దానికిరాజాగారు ఒప్పుకొనలేదు Superintendent గారికికూడా petition పెట్టినాము 34 సంవత్సరం charge sheet పెట్టినారు. అప్పుడు ఆంధ్ర ఉత్కళ సమస్యకు నేను చందాయిచ్చినది ఒక తప్పు. మాగ్రామంలో మీటింగుచేసి Viceroy కి Tellegram పంపించినాము. అది తప్పు గిడుగు రామమూర్తి పంతులుగారు విషయమై సభచేసినాము. అదితప్పు. Darbar రుకు పోమన్నారు అదితప్పు. ఈసందర్భంలో మా గ్రామస్తులమీద యెన్నియో forest cases లు పెట్టనేపెట్టినారు. C. C. 921/34 ఇంకా చాలా కేసులు పెట్టినారు. రెడ్డి అప్పలసామి అని యున్నాడు forest guard ని కొట్టితే శిక్ష అయింది. వానినే తిరిగి forest గార్డుగా పెట్టినారు. తరువాత శీతాపతిగారువచ్చినప్పుడు పెదుల్లు చెచ్చినట్లు నా మనుష్యులమీద case చెరువులలోగాని కాలువులలోగాని "బట్టెలు" estate వారు నియమించలేదు. 30 సంవత్సరములనుండి కూడా Repair చేయించలేదు. చెరువు గర్భాలు పట్టాక్రింద యిచ్చివేసినారు. దావాలు వగైరాలు అయినవి. యిప్పుడు Settlement కు దరఖాస్తు చేసినాము. భూములు అమ్మకొనిపోయినారు. 70 సంవత్సరములనుండి చెల్లించుకొనివచ్చుచున్న శిస్తు రాజుగారికి స్వయంగా చెప్పుకుంటామంటే time యివ్వలేదు. 70 సంవత్సరములనుండి శిస్తు యిచ్చుచున్నాము. మళ్ల Settlement చేయించుట అధర్మం. గవర్నమెంటు రేటు వేసినాము. ధరలులేవు. తాలూకాలో పెంకుటిల్లులేదు అని వ్రాసినారు Settlement Section అర్థం అనేకవిధముగా నున్నది. Fair equitable rate అర్థంలేదు 1924 లో స్వయంగా రాజుగారికి దరఖాస్తు Register చేసి పంపినాము. అన్ని సంగతులు చెప్పుకున్నాము ఆ Rate లు ఒప్పుకొనలేదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకు ఎంతభూమి యున్నది?

జ—నాకు 32 ఎకరాలు ఉన్నది. 22 ఎకరాలు పల్లం అందులో.

ప్ర—స్వయంగా సాగుచేయుదురా?

జ—కొంత స్వయంసాగు తగ్గినది 15 ఎకరాలు మెట్ట. పల్లం రైతుకి యిచ్చినాము. రైతు పొలమునకు యింతయిచ్చునని నిర్ధారణలేదు. మేము 100 రూపాయలు కట్టెదము. ఒకడు 50 యిచ్చును. ఒకడు 25 యిచ్చును. జమీందార్లు యిచ్చే Peshkash కు వారు రైతులనుండి వసూలుచేయడానికి వుండే తేడా రైతుకు Under-tenant కు వుండదు.

ప్ర—ఈసంవత్సరం రైతు మీకు ఎంతయిచ్చినాడు?

జ—Average మీద పల్లమునకు 4 పుట్లు పండు ఖరీదు రూ 9 లు యింకా వసూలుకాలేదు. మేము ఆ acre కు జమీందారుకు రూ 3 లు ఇస్తాము.

ప్ర—మీరు యెస్టేటులో పుద్యోగంచేస్తున్నారా?

జ—లేదు.

ప్ర—మీవూళ్లో పల్లంభూమి ధర యెట్లుండును acre కి?

జ—A 3 to 4 hundred ఉన్నది పల్లం.

ప్ర—10 సంవత్సరములలోపుగా భూములేమైనా మీరు కొన్నారా?

జ—కొన్నాను. యీనాంభూములున్నవి. మధ్య వానిభూమియున్నది. 33 సెంట్లు రూ 500 లకు కొన్నాను.

ప్ర—ఇంకా ఏమైనా కొన్నారా?

జ—కొనలేదు.

ప్ర—పెద్దపెద్దయిండ్లు కట్టినారా?

జ—అన్ని యిండ్లమీద అప్పులుఅవుచున్నవి.

ప్ర— Acre కి full board 9-10 వేసినారు. అది అధర్మమేనా?

జ—అది అధర్మమే దరినున్న గవర్నమెంటు భూమికి రూ 6-8-0 లు జాస్తీలేదు. గవర్నమెంటు వూళ్లలో నీటి కాల్వవుంటే 2 పంటలు పండును.

ప్ర—మీగ్రామములో 2 పంటలు పండునా?

జ—నీటి Supply చేస్తే పండును. అన్ని భూములు పండును. ఈ రూ 9-10-0 లు వుంటే పంటలేక శిస్తు రాదు. మాకు చాహమునకు ఇబ్బంది నీరులేదు. ఆచెరువు చేపలకు అమ్మివేయుచున్నారు. ధర్మకోనేరులో నీరు వుండగా చేపలకు అమ్మివేయుదురు. త్రాగుటకు నీరులేదు. ఉన్ననీరు వదిలివేయవలెను. తరువాత నీరుకొరకు ఆలోచిస్తామని Diwan గారు endorsement యిచ్చినారు. మిర్చి పొలములలోవేసి గడ్డలనుయిచ్చే షరతువుండిన prosecute చేయుదుమన్నారు. మా ప్రార్థన ఏమంటే 135 సంవత్సరములు అయినది Permanent Settlement అయి Revenue పంచాయితీ మూలంగా పరిష్కారం కావలెనని నాకోరిక.

Witness No. 33. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Dasupuram Jaggadu, son of Perumal, cultivation, Koduru, Parlakimedi estate.

Questioned by the chairman as to what he had to say, he stated :—కొండ అంతా Reserve అయినది. కులవృత్తి లేదు. ఇది వరకు Reserve లేదు. మా యిష్టం వచ్చినట్లు పనిచేసుకొనే వారం. ఇప్పుడు దానిలోనికి, వెళ్లనీయరు. మాకు కులవృత్తి లేదు. కొండ మీద వ్యవసాయము చేయు దుము. యిప్పుడు చేసుకొననీయరు. "కొండ పెద్దలవద్ద 1 యెకరా ఉన్నది. కంది గింజ, గాదిరి గింజ పండించె దరు. 6 గురు నాయింట్లో ఉన్నారు. నాకు ముగ్గురు పిల్లలు. చిన్న వాళ్లు అడవికి వెళ్లితే కర్రల కావడి తెస్తె రేపు పట్టుకొని వెళ్లి అ 3 లు అమ్మి అ 1¼ లు చీటి కట్టెదను. మాకు ఏమి యుండునో ప్రభువారె ఆలోచించవలెను. తినుటకు లేదు, త్రాగుటకు గంజి లేదు, 3 రోజులై బయలుదేరినాము నడచి వచ్చుచున్నాము. పాతపట్నం దగ్గర ఉన్నది. దూరం తెలియదు. కొండవార నేయున్నాము ప్రభువారు మాకు అన్నపెట్ట వలెను.

ప్ర—అన్నం పెట్టడ మండే ?

జ—మాకుల వృత్తి చేసుకొందుము. వ్యవసాయము చేసుకొని బ్రతికెదము.

ప్ర—అ 3 ల కర్రిలకు అ .½ లు పన్ను ఎట్లున్నది ? అది లేకపోతే నీకు సరిపోవునా ?

జ—అది కాలము పెట్టీలకు వెళ్లకపోతే కొండకు వెళ్లనీయదు, చొప్పకట్టడం, ఆకు తీయడం, వేట అన్నిటికీ మహారాజులుంగారుకి వెట్టి. ఆకు తీతకి 2 పైసలు తవ్వెడు బియ్యం, కోతకి రెండు పైసలు తవ్వెడు బియ్యం అంతెగాని ఏమీ లేదు.

Mr. V. V. Jogiah Pantulu

ప్ర—రోడ్డు పనులు చేయించెదరా ఏమి యిచ్చెదరు ?

జ—వెట్టి పని ఏను, ఏమీ యియ్యరు forest వాళ్లు వేయించెదరు. ఆకు తీతకు, చేను కోతకు వెడితేనే యివ్వక డ్రయికొట్టుకి, దొండలు కొట్టుటకు Road పనికీ యివ్వరు.

ప్ర—పొడు వ్యవసాయ చేస్తావా ?

జ—చేయుదుము. మేము సంతకు వెడితే కావడికి గుత్తదారుకు అ 4 లు యిచ్చుకోవాలి, చింత కాయలు మామిడి కాయలు, గుత్తదార్లకు యిచ్చుచున్నారు. పశువుకు డబ్బుయిస్తేనేగాని మేపుకొనుటకు వీలులేదు.

ప్ర—పోడు చేయు పంటే ?

జ—కంది గింజ, గాదరి గింజ వేసు కొంటాము.

ప్ర—పోడు ఎంత అవుతుంది ?

జ—సామలు, గండెలు, కండులు అన్నీ దానిలోనే.

ప్ర—పోడు చేసుకొనుటకు యిబ్బంది ఏమిటి ?

జ—Reserve చేసి పోడు చేసుకోనీయరు. "కొకు" మొక్క వేసుకొన్నామంటే అ 1. శిస్తు.

The Chairman :

ప్ర—మీ వూళ్లో ఎంత మంది సవరలున్నారు ?

జ—200 మంది వున్నారు.

ప్ర—వాళ్లందరికీ పోడున్నదా ?

జ—ఎవరికి లేదు.

Mr. V. V. Jogiah Pantulu

ప్ర—Reserve లో మీ పోడు వూళ్లు ఎన్ని వున్నవి ?

జ—గోపాలపురం, అంధవరం, రోంపి, పాగపెల్లి సూదరాడ, భగంత్రా 16 మొత్తం ఉన్నవి.

The Zamindar of Mirzapuram :

ప్ర—15 సంవత్సరముల నుంచి పోడు చేయుట లేదా ?

జ—లేదు బాబు.

ప్ర—ఏలా జీవనములకు ?

జ—కూలీ నాలీ చేసుకొని బ్రతుకుతున్నాము.

ప్ర—పోడు Reserve లో చేసుకోన నీయరా ?

జ—Reserve లేనప్పుడు ఆటంకము లేదు.

ప్ర—Unreserved forest లేదా ?

జ—మాకు unreserved forest లేదు. Unreserved బొత్తిగాలేదు.

Witness No. 34. **Vizagapatam.** **10th January 1938.**

Oral evidence of Mr. Lanka Sanjeeva Rao, son of Ramayya, aged 40, landlord, Kasimkota, Kasimkota zamin.

Questioned by the chairman as what he has to say, he stated :

కశింకోట estate survey అయినా settlement కాలేదు. అందుచేత రేట్లు చాలా యెక్కువగానున్నవి. పల్లం రేట్లు రూ 75 లు వున్నది. జలాధారములు మరమ్మత్తులు లేవు. చెరువులు మేటలువేసిపోయినవి. ఏటి ప్రాంతములు మేటలు వేసి పూడియున్నవి. మరమ్మతులు లేవు. ఏటికి Bunds లేవు. ఇది చిరకాలమునుండి అశ్రద్ధ చేయుటవలన 1923 వ సంవత్సరమునుండి భూములు పాడైపోయినవి. ఇదివరకు సంవత్సరం వేయలేదు. మరమ్మతు. 34 గ్రామాల ఆ estate లో సంగోరు పంట అయినది. శిస్తులు కట్టలేదు. చెరువులు విషయంలో గట్లు తెగిపోవుచున్నవి మిగతా వాటికి మరామ్మతులు లేవు. ఏటిగట్లు (కట్టలు) కాల్వలు మరామ్మత్తు చేయించకపోవుట వల్ల చాలా నష్టంగానున్నది.

ప్ర—మీ estate ప్రక్క యితర estate లు వున్నవా?

జ—వేరుండు వున్నది. దానికంటే రేట్లు చాలా హెచ్చుగానున్నవి. నాకు సరిగా తెలియదు. అంతకన్నా జాస్తిగానున్నాయని విన్నాను.

ప్ర—మీ యింటికి ప్రక్కన గవర్నమెంటు భూములున్నవా? వాటి రేట్లు యెట్లున్నవి?

జ—పల్లం రూ 4 to 5 లు వున్నది. మెరక రూ. 1 వున్నది.

ప్ర—మీతో సమానమైన భూములా అవి?

జ—వాను Survey అయిన తర్వాతచూస్తే కొంత హెచ్చు కనబడింది. అందుచేత Settlement చేయుట మానినారు. దొంగతనముగా మేకలు మేపుకొనేవారు యిప్పుడు Estate rate వారి చేతులలోనున్నది. కలప వగైరాకు యిండ్లు కట్టుకొనుటకు వుత్తరువు పొందవలెను. Estate rate భూములకు గవర్నమెంటు భూముల మాదిరిగానే చెట్ల హక్కులు సంక్రమించవలెను. Estate Land Act pass అయిన తర్వాతకూడా వారు ఆక్రమించియున్నారు. చెట్లు కొట్టినవారిమీద case లు పెట్టినారు. చెరువులు విషయంలో మరమ్మతులు చేయవలెను. కాంగ్రెసుయొక్క మంత్రిత్వములో యిట్టి పనులు జరుగవలెను. చెరువుల విషయములో మరమ్మతు చేయవలెనని act వున్నది. Rivers bunds repair చేయవలెను. చుట్టుపట్ల లేండు (lands) పాడై పోకుండా!

The Committee adjourned its sittings for the day.

The Committee resumed its sittings at 8-30 a.m. at the Collector's office buildings at Vizagapatam on the 11th day of January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. M. Pallam Raju.
Mr. Mahaboob Ali Baig.
Mr. P. S. Kumaraswami Raja.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 34—cont.

ప్రస్తుతం రేటుకు, పైమాషి రేటుకు తేడా వుంది. Survey Settlement చేదాము అనుకున్నారు. కాని చేయలేదు. పూర్వపు రేటు నె 1862 రులో నె 55 రు పట్టా రూ 23 లు, యిప్పుడు రూ 33 లు.

నె 30 రు పట్టా 1909 వ సంవత్సరం రూ 407-13-7 లు, 28 ఎకరాల మెట్టు ఎకరాకి రూ 14 లు. పల్లం ఎకరానికి రూ 28 లు, య 3.72 లు 1909 వ సంవత్సరంకె యెక్కువ. అంతకు పూర్వం సంగతి మాకు తెలియదు. Record మాకు లేదు.

బయ్యవరంలో చెరువుల మరామత్తుకు రూ 1,600 లు డిక్రి అయింది. రూపాయకు రూ. 0-10-8 లు తగ్గించేరు. కసింకోట రైతులగురించి నేను విచారణచేసినాను. గోవిందప్ప చెరువు, కంచల చెరువు మెరక అయినాయి. తగ్గింపు హెచ్చు రేట్లకు. రేటు యెంతో నాకు తెలియదు. స్వంత శేరీ 30 ఎకరాలు వుంది. 1903 వ సంవత్సరమునకు పూర్వం రైతుల క్రింద వుండేది. జిరాయితి క్రింద వుండేది. Estates Lands Act కు పూర్వం. ఎస్టేటు దావాలకు special court లు యేర్పాటు చేయవలయును.

Joint Patta లలో యితరుల విషయంలో దావాలు అక్రమము. విడతీయవలయును. 12 సంవత్సరముల క్రింద నె 54 రు జిరాయితీ పట్టా గురించి అర్జీ పెట్టెను. ఏమికాలేదు. Separate Patta యివ్వలేదు. జాయింటు పట్టాలో చేర్చలేదు. ప్రవేటుగా యివ్వవలయును. రాళ్లు పాతినపుడు estate వాళ్లు తీసుకోకుండా చేయాలి. పట్టా Transfer విషయంలో మామూళ్లు రూ 18 లు Damages దావాలకు stamp duty వుండకూడదు. Summary Courts వుండవలెను.

Answering Mr. V. V. Jogiah Pantulu, the witness said :

Government భూముల రేటు వుంటే చాలును.

Questioned by the Zamindar of Mirzapuram, he said :

నాకు పల్లం యేమీలేదు. ఈ ఎస్టేటులో మెరక 12 ఎకరాలు వుంది. వ్యవసాయం చేయలేదు. రైతుల గురించి నేను కనుక్కొని పాటుపడుచున్నాను. Ryot Association President ను. ఏ చెరువులకు మరామత్తు కావాలి లిస్టు వుంది. Devidi Estate Head Clerk గా వుండేవాడిని. 10 ఎకరాల మామిడితోట చెరువు

గర్భంలో వుంది. కొనుక్కొండం ఆచారము మాకు వుంది. పల్లం ధర రూ. 300 లు, రూ 400 లు అంతకంటె యెక్కువ వుందో లేదో నాకు తెలియదు. వరి గంటెలు యేవో వేస్తారు. ఒకటే పంట. లోపాయికారి అమరకం వుంది. ఎకరానికి పల్లం రూ 20 లు, రూ 25 లు. ధాన్యం వరతు లేదు. ఖర్చులు పోను చెరిసగం. శిస్తులు కేటాయింపుచేసి రైతే భరించాలి. పూర్వపు కవుల్లు నాదగ్గరలేవు. Estate Land Act వచ్చిన తరువాత శిస్తులు ఎక్కువ అయినాయి. 1902 వ సంవత్సరములో రూ 4-6-3 లు, ఇప్పుడు రూ 5-3-10 లు.

రూ 23 లుది ఇప్పుడు రూ 33 లు అయింది. అటువంటి పట్టాలు నా దగ్గర లేవు.

55 కశింకోట 1862 లో రూ 23 లు, ఇప్పుడు 33-4-0 లు.

నెం 7 రు పట్టా రూ 81 లది రూ 110 లు అయింది.

Witness No. 35. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Malla Jagannatham, son of Appalaswami, aged 40, Somalingapalem village, Kasimkota estate.

నాకు సోమలింగపాలెంలో ఉంది. అంతా పల్లం. 4 గ్రామాలలో ఉంది. ఎకరానికి 10, 11 ఉంది. మా శిరి గవర్నమెంటు గ్రామాలకన్న ఎక్కువ ఉంది. అక్కడ 5, 6 ఇస్తున్నారు. తరంవారిబట్టిచూస్తే రూ 4 లు ఎక్కువ. Soil ఒకటే. మాకు నీటిసదుపాయాలు లేక పంట తక్కువ. అందరి భూముల సంగతి నాకు తెలుసును. ఎక్కువ రేటు 30 వరకు ఉంది. మెరక పల్లం రేటు 30, 35 వరకు ఉంది.

No. 3 patta, 48 cents పల్లం వరి పంటకు 33/.

కసింకోట 1·90, 46-0-9.

కసింకోట 13 పట్టా, 13.33, 29-0-4.

4, 9 patta లు 0·61 } 0·22 } 28-8-3.

Bayyavaram పట్టా I, 1·52, 40 పూర్వం.

74·80 అయింది.

సర్వే నెం 261 రు, 1·5, సర్వేచేయిస్తే 77 cents.

477 patta, 1·57

Bayyavaram 3 yatta పైమాయిషీ 32 ఎకరాలు.

Survey 8·34, శిస్తు 110-10-0.

13-8-0 rate. 22 ఎకరాలు తగ్గింది.

The witness presented a memorandum :

E.L.A. రాకముందు రైతులకు పోటీపెట్టి పటాలు ఇచ్చేరు. E.L.A. pass అయినప్పటికి అన్ని రేటు యిప్పటికి ఉంది.

Melupaka :

		రూ.	అ.	పై.
	1271 ఫసలి	415	2	5
	1309	575	11	0
	1315	668	12	0
39 పట్టా	1269	5	8	0
	1291	7	12	0
69 పట్టా	1209	4/- చిల్లర.		
		14/- చిల్లర.		
19	1284	77	11	0
	1308	114	11	4

Gobburu :

1 పట్టా	1269	136	8	0
	1342	259	10	0

చెరువు గర్భాల ఆక్రమణ statement filed. నరసింగసాగరం చెరువు 24 ఎకరాలు. సుమారు 20 సంవత్సరముల క్రింద శిస్తు రూ 51-6-9 లు ఆ మెరపు పెద్ద జోగులు వగైరాలకు 1·65 వేదుల అప్పారవు. 4-15-0 అది సుమారు 20 సంవత్సరముల క్రింద.

Bayyavaram పెద్ద చెరువు 3·21 పూసల రామచంద్రుడు 12-12-9 పట్టా.

పోతిరాపి చెరువు 3 ఎకరాలు చిదిరెడ్డి ఆదినారాయణకు ఇంకొకరికు ఇచ్చేరు. పూర్తిగా ఆ చెరువుల క్రింద భూములు సాగుఅగుచున్నవి. Village plans చూస్తే తెలుస్తుంది. సాముదాయిక భూముల ఆక్రమణం కూడుతుంది. Bayyavaram 135 ఎకరాల గో భూమి. ఇప్పుడు ఏమి లేదు.

Zamindar of Mirzapuram, పూర్వం లెక్కలలోగా భూమి గో ఉంది. మా నేజరుగారిని అడిగితే తెలుస్తుంది. "A" రిజిస్టరులో ఉంది.

Answering Mr. B. Narayanaswami Nayudu :

నా భూమి చిన్న చెరువు క్రింద ఆయకట్టు.

Question:d by the Zamindar of Mirzapuram, he said :—6 ఎకరాల క్రిందది పల్లం ఆయకట్టు. పెద్ద చెరువు ఆయకట్టునుంచి వస్తుంది. గో భూమి 130 ఎకరాలు ఒకటే జాగాలో ఉంది. Accounts చూస్తే తెలుస్తుంది నాకు తెలియదు. నాది ఆ గ్రామం కాదు. Government గ్రామాలలో గో భూమి ఉంది.

Answering Mr. V. V. Jogiah Pantulu.—వరికి ఖర్చు పల్లానికి 20/- 30/- రాబడి 40-పండితే లాభము 10/ శిస్తు 15/- 11/ ఉంది. మిగలదు. సరిఅయిన మరామ్మతులు చేస్తే నష్టము ఉండదు. సాధారణముగా ఒక పంట. నూతులు తవ్వించి నీరు తోట చెరుకు వేస్తాము. నాభూమిలో లేదు. భూమిలో వరి గాని 1 ఎకరం చెరుకుగాని వేస్తారు. మరో పైరు లేదు. వరి పంటకువిత్తనాలు రాలేదు. E.L.A. తరువాత ఎక్కువ చేయలేదు. ధరలు ఇప్పుడు తక్కువ. అంతకు పూర్వం ధరలు నాకు తెలియదు. Narasapur Dam నుంచి నీరు వస్తుంది. 8 సంవత్సరములు అయింది మరామ్మతు లేదు. పాడిరాయి పేర్పు ప్రతి సంవత్సరం పోతుంది. మదుం చిన్నది.

Answering Mr. Narayanaswami Nayudu.—నీరు పంపకం రైతులే. తగాదావస్తే Estate వారు వస్తారు. ప్రభువుల సంబంధం వారే. ఏటిగట్టు సరిగాలేదు. Court of Wards లో 1899 or 1900 మరామ్మతు అయింది. 1928 వరకు తిరిగి లేదు. Collector గారికి పిటిషను పెట్టినాము. Estate వారు చిన్నచిన్న మరామ్మత్తులు చేయిస్తున్నారు. Survey Settlement చేయించవలయును. Inam లు resume చేసికొని పట్టాలు ఇచ్చేరు. Remission లేవు. Estate లో 4 వ వంతు ఇసకయేటుక్రింద ఉంది. గట్లు మరామ్మతు చేయించవలయును. దావాలు చేసినవారికి 100/ నుంచి 120/ కు తగ్గించేరు. Kasimkote Melupaka రైతుల దావా appeal లో ఉంది. (Barupuri Appalaswami, D.) Jirayati patta లు తీసివేయవలయును. మాకు ఖర్చులు ఎక్కువ. లెక్కలు లేవు. రైతులు చందా చేసుకొని చేస్తున్నాము. మదుములు, కట్లు తీరువా అంచనాగాచేస్తారు. దావా మాకు అనుకూలంగా అయింది.

సాముదాయక భూముల హక్కు రైతుకు ఉండవలయును. ఎస్టేటులో అడవులు ఉన్నాయి. పశువుల గడ్డికి కఱ్ఱ కంపకు హక్కు ఉండాలి. ఇపుడు ఆవుకు 18, మేక 21, బండి కంపకు 18/ రైతుకు అనుకూలంగా ఉండవలయును. చెట్ల హక్కు రైతుకు ఉండవలయును. వసూళ్లు August నుండి ఉన్నాయి. ఆదాయం రాకముందు February గాని March నుండిగాని అయితే బాగుండును. Government వారు P.W.D. ద్వారా మరామ్మతు చేయించవలయును. [The witness presented a petition showing that the ryot should share wi.h the rajah the costs of repairs]

Answering the Zamindar of Mirzapuram.—ఇసుక యేట భూములు సాగుచేస్తున్నాము. పట్టాలో ఇసుకభూమి, మంచిది కలసి ఉండును. Remission acre కు 2/- 13/- ఇస్తున్నారు. 10/, 12/, 15 శిస్తులు. మరామ్మతుకు Estate కు రైతులము. అంతా కలసి డబ్బు ఇస్తున్నాము. ఇది Rule కాదు. ఏటి కాలువలు పూర్తి మరామత్తు లేదు. కొన్ని కాలువలు చేస్తున్నారుకాని లాభం లేదు.

Filed a list.

Witness No. 36. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Pangi Appanna, son of Ammanna, aged 30, residing at Elagada mutta, Dharlapalli village, Madgole estate.

ఇపుడు జయపురం Estate లో ఉంది. వెట్టి వగైరాల ఇబ్బంది. ముఠాదారుడు చేయిస్తాడు. శిస్తులు జాస్తి. దున్నకం, ఉండవడం, గాజులీయడం, నూర్చడం, కోయడం కూలిలేదు. మాకు కొట్టుతారు. వెట్టికావళ్లు మోయిస్తారు. అఖరులో కొంత యిస్తారు. అన్నం లేదు. జీతంకూడా లేదు. కొంత ఉంది. Forest కు వచ్చి పోడుచేస్తే పట్టుకుంటాడు. సరిసానులు, ఒలిసెలు, కొండకందులు, చోళ్లు, సామలు పండిస్తాము. బెట్టు చూసి Forester 10/- 5/- పుచ్చుకుంటారు. శిస్తు పూర్వం 10/, 5/ ఇప్పుడు 25, 30, 40 అయింది. ఇది మా ముఠాదారుకు Forest లుకు ఆసీలు. నేను చూసి 10/, 25/ అదిరాంక పోదు. కఱ్ఱలు అమ్ముకోలేదు. నాగలికి ఇంత అని లేదు. 2 years నుంచి Forest పెట్టేరు. మామీద case లు ఉన్నాయి. ఏరుకు 12/ మాకు 5-10-0 ఒక కుఱ్ఱవాడికి చింతపల్లిలో కేసు ఉంది, నేనె చూడలేదు. మాలీలు ఉల్లి పండిస్తారు.

Witness No. 37. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mandi Guruvulu, son of Lachumudu, Darelu village. Madgole estate.

నేను కొండదగ్గిర వ్యవసాయం చేస్తాను. అడవి కొట్టలేదు. వెట్టి పనులు శిస్తు ముఠాదారునకు ఇస్తున్నాను. భూమి దున్నించడం అంతా చేయాలి. అతని స్వంత భూమిలో అతనిది ముందు తరువాత నాది. శిస్తు ఏరుకు 5/- 10/- నాకు ఒక ఏరు ఉంది. రెండు ఎడ్లు అన్నమాట ఉల్లిలేదు. ధాన్యంకు ఒక మడి ముఠాదారు ఇచ్చేడు. 2 మళ్లు మెట్టు. ఎడ్లు నాస్వంతం. అతను పంచి యిస్తాడు. రైతులందరుకూడ పనిచేయవలయును. 150, 200 గ్రామాలు మా ముఠాలో ఉన్నాయి. మాలికోట మా గ్రామం దగ్గర 2/- శిస్తు కడతారు. మాకు అంతే.

Answering the Zamindar of Mirzapuram, he said:

బంట్రోతుకు భత్యం ఇవ్వాలి. ఇంటివాడు భత్యం తెచ్చుకొని పనిచేయవలయును. ముఠాదారువద్ద 2 బంట్రోతులు ఉన్నారు. వాళ్లువస్తే 1 కోడి 2/- ఇవ్వాలి లేకపోతే కొడతారు.

Witness No. 38. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Somareddi Lachumudu, son of Buttedu, aged 40, Seeku-Chinta mutta, Ingadapalli, Chinnadapalli.

మా గ్రామంలో 5 ఇళ్ళు. 60 సిస్తు. 5 ఏరులు ఉన్నాయి. తక్కినది 2, 10, 12, పుచ్చుకుంటారు. మీ అబ్బగారి భూమిరా అని మా ముఠాదారు బిట్టెపడాలు అంటాడు. వెట్టిపని చేసినా కనబడము మొన్న ఘాటు దగ్గరి అబ్బదగ్గరకు వెళ్లుతున్నావా అని బుర్ర ఊపినాడు. ఏలినవారికి బాగా తెలుసును. ఉల్లిలేదు. ధాన్యం ఒలిసెలు పండిస్తాము. పండక పోతే ఎద్దుగోడ అమ్మి సిస్తుకడుతున్నాము.

Witness No. 39. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Onthalapuri Srithi, son of Buddanna, Maliputti village, Madgole estate.

తెల్లఉల్లి, మెంతులు పండిస్తాము. మాలిజాతి, సగం మాది సగం ముఠారుది (చిట్టెయిపడాలు) వారి పొలములో పనిచెయ్యాలి. నా తండ్రి భూమికి 60 (3 ఇళ్ళ) మా గ్రామానికి 34. ఇదికాక నా భూమికి 60. కాగితాలు ఇస్తారు. (Receipts) రూపాయిలు అన్ని అమ్మి ఇస్తాను.

Witness No. 40. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Sidagam Gaddi Nayudu, son of Sanyasi, Dibbadapalem village, Bimlipatam taluk, Vizianagram estate.

మాకు ఆయకట్టు ఉండాది. ఇప్పుడు కట్టించలేదు. మెట్టుసిస్తు చెల్లించమన్నారు. ఎకరానికి 9, పల్లానికి 12. 20 సం॥లు సుమారు అయింది. గెడ్డకట్టు కావాలి. మెట్టుసిస్తు జాస్తి. వర్షాలు జాస్తి అయి ఊరి పంటలు పోతాయి. ఊరిలోకి బండిరాదారి లేదు. తాగడానికి బావిలేదు. చెరువు లేదు. 4, 5 ఫర్లాంగులు 1 మైలు వుంది. Decree లు పొందేరు. 3 కవుళ్ళు 500. కి, 600 కి, నేను సం॥ నకు 50 ఇస్తాను. బాకీఎంతో నాకు తెలియదు. గడ్డ కట్టుపోయిన దగ్గిర నుంచి బాకీఉంది పల్లానికి.

Witness No. 41. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. B. Jeevaratnam, son of Jogi Nayudu, aged 40, Komanapalli village, Pathapatnam taluk.

సిస్తుల జాస్తిగా ఉండడంవల్ల చాలా కష్టంగాఉంది. ఇక్కడ సిస్తులు తక్కువలేదు. ఇతర జమీందారుల కన్న తక్కువ. గవర్నమెంటు రేట్లకన్న తక్కువలేదు. మొదట రేటు జాస్తి గవర్నమెంటు తాలూకాలోవున్న జలాశయములు మాకులేవు. రేట్లుగురించి నేను చెప్పను. ఈ సిస్తులు వసూళ్ల చేయడంలోను జాయింటు పట్టాలలోను మాకు ఇబ్బందిగాఉంది. వాళ్లకు అనుకూలంగా వుండేవారికి వుండది. సర్వే సుమారు 9, 10 సంవత్సరం అయింది. పూర్తికాలేదు. గవర్నమెంటు నాయుళ్లను విడచిపెట్టి Revenue నాయుళ్లను పెట్టారు. 2nd crop లెక్కలు తప్పుడు లెక్కలు తయారు చేయించుచున్నారు. జాయింటు పట్టా దారులు అని చెప్పి కోర్టుకు ఈడుస్తున్నారు. గవర్నమెంటువారే సిస్తులు వసూలు చేస్తే బాగుండును. Village panchayat చేసినా బాగుండును. Estate గుమస్తాలను పెట్టకుండా వుండేటట్లు చేయవలయును. Forest department 20, 25 సంవత్సరముల క్రిందట వచ్చింది. అంతకుముందు అడవులోనుంచి కర్ర, కంప, పళ్లు, వ్యవసాయానికి పనిముట్లు, ఆకులుఅన్ని తెచ్చుకునేవాళ్లము. Forest rules ఏర్పాటు చేసినారు Notice ఇచ్చుట సుమారు 20 సంవత్సరముల క్రిందట. (Presented copy of rules). Reserve కాని Forest లో తెచ్చుకొనవచ్చును అని వుంది. అందులో వ్రాసిన 23 జాతులు వుండవు. గ్రామదరిని Reserve దూరంలో unreserve. ఈ Reservation estate వారే Estate వారి Rangers foresters వున్నారు. ఇది 1914 చేసేరు. Tokens ఇచ్చేరు. వెట్టిగడ్డి ఇవ్వలేదు అని Tokens ఇవ్వలేదు. లేకపోతే బండికి 1 8-0 ఇవ్వవలెను అన్నారు. Forest అధికారులు చాలా కష్టాలు పెడుతున్నారు. 2nd crop ఇవ్వకపోతే Forest officer లే అధికారం చెలాయించుచున్నారు. Votes ఇవ్వకపోయినావారే. ఇది అక్రమంగావుంది. గ్రామపంచాయతిక్ ఇచ్చినా సగ లేకపోతే గవర్నమెంటుకు ఇవ్వవలయును. జలాశయములు మరామతులేదు. 2 ఏరులు వున్నాయి. వంశధారవల్లమాకు వుపయోగము లేదు. మాప్రక్కన వున్న గవర్నమెంటు గ్రామాలకు వుంది. వారికి అనుకూలం అయిన వారికి చేయుస్తారు Taluk Board, Assembly Elections లో సహాయము చేయకపోతే చెయ్యరు. పశ్చిమ భాగం గ్రామాలకు ఇదే రేటు. ఒక సాగరం చేసేరు. సగంలో వుండి. 10/- ఏడించేరు. సంపూర్ణముగా గవర్నమెంటు వారే తీసుకొనవలయును. రేట్లు జాస్తీ చేయకుండ.

1325 ఫసలీలో **2** వ పంట రేటు పెట్టేరు. అంతకుముందు ఒకటే సిస్తు. **November-December** లో వర్షం వుంటే పంట. ఆసామి వారి పట్టా అనుకొన్నాము గాని 2 వ పంట సంగతి మాకు తెలియదు. నేను సంతకము చేసేనో లేదో నాకు తెలియదు. యుక్తిగా చేసేరు. 1930 వరకు ఊరుకున్నారు. 2 వ పంట వసూలారంభించేరు. గవర్నమెంటు రేటుపోయి దివాను రేటు అయింది. కొన్నిచోట్ల 4/- 5/- అయినది. తరువాత జాస్తి చేసినారు. కోర్టుకు వెళ్లితే మానేస్తారు. 2nd crop cancel చేయించాలి. మొదటి పంట కంటే ఎక్కువగా వుంది. 4, 5 విధించుచున్నారు. తెండతో తోడిలేకూడదా 1/-. 0-4-0 remission. పెసలు, నూలు 1-8-0, చోడికి 3/, కోర్టులో Government rate కంటే ఎక్కువ తీసుకొనకూడదు. అన్న ఎక్కువ వసూలు చేస్తున్నారు. 1340 వ సంవత్సరమునుంచి.

Answering the Zamindar of Mirzapuram, he said : నాకు 50 ఎకరముల పల్లం, 10 మెట్టు Komanapalle లో వుంది. పల్లం నేను పనివాళ్లను పెట్టి సాగుచేస్తున్నాను. ఎస్టేటులో వుద్యోగం లేదు. ఎస్టేటు తరపున వసూలు చేసేవాడను. మరామ్మత్తుమాట తెలియపరచేను. 1932 వరకు చేసేను. ఎస్టేటువారే నన్ను తొలగించేరు. Reserve Forest లకు Government Sanction వుండలేదో నాకు తెలియదు. 1325 లో 2nd crop పట్టాలు ఇచ్చేరు. ముచ్చిలికాలు యిచ్చినట్లు నాకు జ్ఞాపకము లేదు. డిక్రీలు వున్నప్పటికి జమీందారు సిస్తులు జాస్తి వసూలు చేస్తూన్నారు. దానివిషయమై Boyina Appalaswami దాఖలుచేసేరు. మా గ్రామంలో భూమి ధర 150 నుంచి 300 వరకు వుంది. నేను భూమి ఎప్పుడు కొనలేదు. అప్పులు చేస్తున్నాను నేను 46, 47 ఫసలీల సిస్తు బాకీ వున్నాను. 2nd crop బాకీ వుంది. ఎంతో నేను చెప్పలేను. చెరుకు ఏటి వడ్డున మెట్లలో వేస్తాము. నారు అప్పుడప్పుడు 10 మాసాలు కావలయును. 2nd crop దావాలు High Court లోను District కోర్టులోను వున్నాయి. రాజాగారు చేసేరు.

Questioned by Mr. V. V. Jogiah Pantulu, he said : నేను రైతు సంఘం ప్రెసిడెంటును. B. Appalaswami, Secretary. Taluk Board Elections లో నన్ను తీసివేసినారు.

Answering Mr. B. Narayanaswami Naidu : జలాశయముల పంపకం రైతులది. ఏదైనా తగాదా వస్తే జమీందారు వస్తాడు. తడుపులకు ఎస్టేటు నౌకర్లు వుండరు.

Replying Mr. V. V. Jogiah Pantulu : Reserve forest మాభూములకు దగ్గరగా వుండడం వల్ల పంటకు నష్టం. దూరంగావుండాలి. మాకు దగ్గరగా Reserve దూరంగా unreserve. He replied to questions put by the Zamindar of Mirzapuram--రైతు సంఘానికి సుమారు 2 సం॥ నుంచి ప్రెసిడెంటును. ఇప్పుడు 3, 4 సం॥ అయింది. 1933-35. 1933 లోనే నన్ను వుద్యోగంలోనుంచి తీసివేసేరు. 1932 లో Taluk Board Elections (President Elections) లో తీసేసారు.

Witness No. 42. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Paidi Kurmadas Nayudu, son of Narasu Nayudu, aged 45, Kintali village, Chipurupalli taluk, Siripuram estate.

నేను రైతును. కుటుంబ మొత్తానికి 400 పట్టుతుంది. పల్లం మెరక కలిపి. పల్లం రేటు గరిసెకు (3 ఎకరుల 66 సెంట్లు) + land cess—educated cess 5. 2 ఎకరాల కంటె ఎక్కువ ఉండదు. Commutation దావా తీర్పు 39 Collector గారు ఇచ్చేరు. సర్వే చేయించుకోమన్నారు. 3 ఎకరాలకు ఒప్పుకున్నాము. District Court వారు 66 అన్నారు. High Court కు వెళ్లినాము. అందు సిస్తులు ఎక్కువ అని ఉంది. 19 Para లో భూమి వచ్చిన రీతి ఉంది.

20-27 Paras. గ్రామ స్థితిగతులు.

34. సిస్తుల పెరుగుదల.

37-38 జమీందారులకు ఏ షరతులమీద భూములు ఇవ్వబడ్డాయి.

43-44 Paishkash.

46. జమీందారులకు రైతులకు తేడాలు.

60. జమీందారి భూములకు దరి ఉన్న ఇతర జమీందారి భూముల రేట్లు.

45. రెల్లు గడం ప్రమాదం.

సిస్తులు జాస్తి విస్తీర్ణం తక్కువ. చెరువుల మరమ్మతు లేదు. తాయన్న బట్టి నీరు బొబ్బిలివారిది. వారు ఇవ్వరు. వందరాల మొగనకు ఏమిచెయ్యరు.

చెరువు గర్భం ఆతుకుబడి చేసేరు. సోమన్న చెరువు దక్షిణ కొమ్ము కదసా అనాదీనం బంజరు అని అన్నారు. సాగుబడిలో ఉంది. బానిక్రింద సాగుబడి ఉంది.

నీరు స్వల్పం. మెట్టు కాగాపంటలు. సత్యవ్రతాం ఆక్రమణం గురించి చెపితే ఏమి చెయ్యలేదు. గోలకొండకు పోయిన భూములకు సిస్తులు కట్టచున్నాము. సూర అయ్యన్న, పెద్ద రామన్న, సూర నరసింహ అప్పడు కట్టుతున్నారు. మాకు తగ్గించలేదు. కెల్లగడ్డ ప్రవాహంవల్ల బొడ్డేపల్లి, మొదలువలస భూములు దిబ్బ పడ్డాయి. రైతుకు బాగుచేయించుకున్నారు. రెమిషను ఇవ్వలేదు. రైతుల సాముదాయిక భూములకు కదపాలు ఇస్తున్నారు. పశువుల భూమి 10 ఎకరాలు ఉండేది ఇప్పుడు ఏమీ లేదు.

Answering the Rajah Sahib, he said :

ఎన్ని ఎకరాలు చెప్పలేనుగాని కొంత మెరక అయింది. కొంత చెరువు, కొంత నాగావళి కాలువ. అవి చెరువుకురాదు. సాముదాయిక భూమికి 5, 6 సంవత్సరాల క్రింద పట్టా ఇచ్చేరు. వేరే వేరే కదంపాలు ఉన్నాయి. ఆక్షేపించినా ఒప్పుకోలేదు. కలెక్టరుకు అర్జీ పెట్టలేదు. మా గ్రామంలో ధర నాకు తెలియదు. ఒకాయి 200, 300 ఉంటుంది. నేను కొనలేదు. నా భూమి నేను సాగుచేస్తున్నాను. అతుకుబడి నాకు తెలియదు. ధాన్యం మార్చి డబ్బులోకి తెచ్చేరు. మా గ్రామం survey కాలేదు. ఎన్ని ఎకరాలు నాకు తెలియదు. కంటకములు జరిగి ఎకరాలు వచ్చింది. గరిసె అంబారానికి అని.

Witness No. 43, Vizagapatam, 11th January 1938.

Oral evidence of Mr. Gollapalli Pottiah, son of Appiah, aged 60, cultivator, Waltair, Siripuram estate.

The CHAIRMAN :

ప్ర—ఏమి చెబుతారు మీరు?

జ—మా ఎస్టేటు పూర్వం బొబ్బిలి వారిది.

ప్ర—ఎంతకాలం క్రిందట?

జ—పూర్వంనుంచి. బొబ్బిలివారిదగ్గరనుంచి సీతయ్యమ్మగారు కొన్నారు. సీతయ్యమ్మగారు వారి ఆడపిల్లలకు యిచ్చారు.

ప్ర—ఎ తకాలం అయింది సీతయ్యమ్మగారి కిచ్చి?

జ—80 ఏళ్లయింది.

అప్పుడు రెండు కాల్వల నీరు ప్రవహిస్తూండేది. వారి కిచ్చిన తర్వాత ఆ నీరు యిచ్చుట మానివేశారు. ఇప్పుడు వంకలాంబట్టీ నీరు సప్లయికాక పంట నష్టం వస్తోంది. తిరిగి రెండు కాల్వల నీరు వుండే పంట నష్టంరాదు. రెండు కాల్వల నీరు పారేడప్పుడు రెండు పంటలు పండేవి. చోడి, వరికూడా పండేవి. ఇప్పుడు పండడం మానివేసినాయి. నీరు చాలక శిస్తులు వసూలు జాస్తై మొదలు ప్రారంభిస్తున్నారు.

ప్ర—శిస్తులో తేడా వుందా?

జ—నీరు వచ్చిన తర్వాత గల్లా వేశారు. మొదలు నగదుగా వుండేది.

ప్ర—ఎన్ని యేళ్ల క్రిందట?

జ—నాకు తెలియక పూర్వంనుంచి.

ప్ర—తరువాత?

జ—బొబ్బిలివారికి వచ్చిన తరువాత గల్లా వేశారు. అప్పటికున్న నగదులు తగ్గించలేదు.

ప్ర—బొబ్బిలివారు శీతయ్యమ్మగారికి యిచ్చారన్నారు. బొబ్బిలివారు శీతయ్యమ్మగారికి యిచ్చేటప్పటికి గల్లా పద్ధతి వుండేదా?

జ—బొబ్బిలివారు గల్లావేసి సీతయ్యమ్మగారికి యిచ్చారు. నగదూ గల్లాకూడా వున్నాయి. 40 ఏళ్లక్రిందట 45 గరిసెల ధాన్యం వేశారు. మా గ్రామం మొత్తం అంతటూ పూర్వం 44 గరిసెలు వుండేది. 40 ఏళ్ల క్రిందట 45 గరిసెలైంది. తరువాత గల్లా మార్చమని మేము దావా తీసుకువచ్చాము. 1918 లో కలెక్టరువారు మాకు రూ 36 లు తీర్పు యిచ్చారు.

ప్ర—అంతవఱకు రికార్డుమీద వుంది. అది అక్కరలేదు. మీకు ఏమి కావాలె?

జ—మాకు శిస్తులు జూలైలో ఆరంభిస్తూ వున్నారు. అప్పుడు కోతలు పెట్టుకుంటాము.

ప్ర—ఎక్కడనుంచి ప్రారంభించమంటారు?

జ—ఫిబ్రవరి, మార్చిలో ఐతే బాగా వుంటుంది.

ప్ర—అప్పటికి మళ్లా వ్యవసాయం ప్రారంభించరా?

జ—అప్పుడు ప్రారంభిస్తే రైతుకు నష్టం వుండదు. జూలైలో ఐతే పంటల రోజులు నష్టంపడుతున్నారు. ఆ వసూలు చేయడంలో పంచాయితీద్వారా చేస్తే మాకు నష్టం వుండదు.

ప్ర—పంచాయితీ పని చేయడానికి మీ గ్రామంలో మనుష్యులు సరిగా వున్నారా? పార్టీలు లేవా?

జ—ఏమీ లేవు. మా గ్రామంలో సర్వీసు యీనాములున్నాయి. జిరాయితీకి మా యీనాముకు ఒక్కటే గట్టు. మా ప్రక్కన గవర్నమెంటు, జిరాయితీ వుంది. గవర్నమెంటు, జిరాయితీ ఎకరానికి రూ 5 లు, రూ 6 లు కూడా వుంది. మాకు ఎకరానికి రూ 35 లుండి గవర్నమెంటులో రూ 11 లకు మించకుండా వుంటే మాకు రూ 35 వుంది.

ప్ర—గవర్నమెంటు రేట్లు యెలా వున్నాయి?

జ—గవర్నమెంటులో రూ 5 లు మొదలు రూ 11 లు వరకూ వున్నాయి. తరువాత దొంతులు మార్చిలో నుంచి యిచ్చే యేర్పాటుచేయమని.

ప్ర—వారిదివరకే చెప్పారు గదా?

జ—చెరువు లెప్పుడు మరమ్మత్తు లేవు. ఉల్లి వగైరాబట్టీ దగ్గరున్న ముఠాకి నీరుతో భూమిలో చేస్తే దానికి వేరే పన్ను వేస్తున్నారు.

ప్ర—బట్టీ అంటే?

జ—కాలవలు బట్టీ లంటే.

ప్ర—కాలవలు యెవరు తీస్తున్నారు?

జ—Zamindar గారే తీస్తూవున్నారు. మాకు శిస్తులు నష్టాలల్లా వున్నాయి గనుక మనవిచేశాము. భూములు విరియా తక్కువగా వున్నాయి.

ప్ర—సర్వే కాలేదా?

జ—3 ఎకరాలని యేర్పాటుచేశారు. కాని 2 ఎకరాలు, $2\frac{1}{8}$ ఎకరాలకన్న యెక్కువ వుండదు. ఒకటి, రెండు పట్టాలు $2\frac{1}{8}$ ఎకరాలుంటాయికాని తక్కినవి వుండవు.

The Zamindar of Mirzapuram:

ప్ర—మీ కెంత భూముంది?

జ—మాకు బాగా తెలియదు. 3 ఎకరాలని పట్టాలో వ్రాసివుంది. కాని నాకు బాగా తెలీదు.

ప్ర—పల్లం యెంతుంది?

జ—కొంత మెరక. పల్లము చెరువుక్రింద.

ప్ర—మెరక, పల్లం అంటే?

జ—చెరువుక్రింద చేసుకొనేది.

ప్ర—మీ భూమి రైతు కిస్తారా?

జ—మాకే చాల్దు. మేమే దున్నుకుంటాము.

ప్ర—మీ గ్రామంలో భూముల ధర లెట్లా వున్నాయి?

జ—శిస్తులు లావు మూలాన్న యెవరూ కొనరు.

ప్ర—ఎవరూ అమ్మలే?

జ—గ్రామంలో యెవరేనా అమ్మినారో లేదో నాకు తెల్దు.

ప్ర—మీరు భూమి అమ్మినారా? లేక క్రొత్త భూమి ఏమన్నా కొన్నారా?

జ—లేదు బాబూ, మాకు తిండికేగడడంలేదు.

ప్ర—ఇప్పుడు మీరు డబ్బు గుత్త యిచ్చేది శిస్తు క్రిందా?

జ—నగదు యిస్తున్నాము కల్లాక్రింద.

Witness No. 44. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Madupati Rama Chenlu Nayudu, son of Peda Appala Nayudu, aged 68, Kondapalem Agraharam, Vizianagram estate mokhasa.

The Chairman:

ప్ర—ఎంత భూమి ఉంది నీకు?

జ—నాకు మెట్ట 10 ఎకరాలు, పల్లం 30 ఎకరాలు ఉన్నాది.

ప్ర—మీ అగ్రహారందారు ఎవరు?

జ—వేదులవారు, చేన్నగారు. మహారాజుగారి ఎస్టేటులోది. దరిమిలా యీనాం లోగడ మొత్తం భూమికి 1908 వ సం॥లో అయితే రూ 1,979 లుండేది. ఇప్పుడు 6,000 రూపాయి లుండేది.

ప్ర—1926 లోనేనా?

జ—1926 వ సం॥రం నాటికి హెచ్చించిన శిస్తు మొత్తం రూ 6,918-2-0 లు ఇది దౌలు మొత్తం. శిస్తు మోపయింది. ఎకరానికి 20 ఉంది మెట్టకి.

ప్ర—ఇప్పు డెంతో లెక్కలేదా నీకు?

జ—11 ఏండ్లయిందికాదూ. Land Act కి ముందు. Land Act తరువాత హెచ్చించినారు. ఆ రేటు మీదే ఇప్పటికి ఉంది. ఎకరం ఒకటికి మెట్టకి 10 అయింది. పల్లానికి 30 అయింది. మరమ్మతులు లేవు. పంటలు లేవు.

ప్ర—ప్రక్కనున్న జిరాయితీకి ఎంత పన్నుంది?

జ—ప్రక్కనుండే మహారాజుగారి జిరాయితీకి మెట్టకి రూ 3 నుంచి 4 లు క్రింద ఉన్నది. పల్లానికి రూ 10 నుంచి 12 లు వరకూ ఉంది.

ప్ర—మరమ్మతులకు అర్జి ఇచ్చుకున్నావా ?
జ—ఇచ్చుకున్నాను.
ప్ర—ఏమయింది ?
జ—కలక్టరుగారు ఆర్డరు వేశారు. (He handed over the written order) ఆర్డరు ఇచ్చినా చేయించారు కారు.
ప్ర—కలక్టరుగారు ఆర్డరిచ్చినా చేయలేదంటావా ?
జ—ఆహా! చేయలేదు.
ప్ర—మీమీద దావాలున్నాయా ?
జ—ఉన్నాయి.
ప్ర—ఎవరు వేశారు ?
జ—చేన్లగారు, 4 దావాలు వేశారు.
ప్ర—కలక్టరుగారికి అర్జి యిచ్చామని 112 దావా తీసుకువచ్చి వేలము వేశారు. వప్పగింతచేయకుండా కష్టాలు పెడుతున్నారు.
ప్ర—శిస్తు విషయంలో ఏమంటావు ?
జ—సర్కారువారి రేటుప్రకారం మాకుకూడా శిస్తు తగ్గించమని.
ప్ర—ఇంకా ఏమిచెబుతావు ?
జ—పండకపోతే 60 సంవత్సరాలక్రితంనుంచి రెమిషనులు లేవు. 60 సంవత్సరాలనుంచి పండకపోయినా పుచ్చుకుంటూన్నారు.
ప్ర—రెమిషన్ యిప్పించమంటావా ?
జ—పంచాయితీలద్వారా రెమిషన్ యిప్పించమని.

MR. V. V. JOGIAH PANTULU :

ప్ర—పల్లం భూమిలో ఎక్కువరాబడా ? మెట్టలో ఎక్కువ రాబడా ?
జ—ఇదీ చవుడే ? అదీ చవుడే కాని ఇందులో ఎంతో లాభంలేదు.
ప్ర—ఎకరానికి ఏమి రాబడి వస్తుంది ?
జ—మెట్టకి ఎకరానికి 5 పుట్లు వస్తుంది.
ప్ర—పుట్టి ధర ఎంతవస్తుంది ?
జ—పల్లానికి 12 పుట్లు 13 పుట్లకి హెచ్చు రాదు.
ప్ర—మెట్టలో ఏమి పండిస్తారు ?
జ—అంతా చోడే.
ప్ర—పల్లంలో ?
జ—వరి పండిస్తాము.

MR. B. NARAYANASWAMY NAYUDU :

ప్ర—పూర్వం మెట్టకు ఎంత ఇచ్చేవారు ?
జ—6, 7 రూపాయ లిచ్చేవారం.
ప్ర—లావుఅయినప్పుడు ముచ్చెలకా వ్రాసినావా ?
జ—ముచ్చెలకా వ్రాసినాను. మరమ్మతుకు ఏమయిందో పెట్టేవారు.

MR. V. V. JOGIAH PANTULU :

ప్ర—నువ్వులు పండుతాయా ?
జ—కొంచెం చల్లుతాము.
ప్ర—ఎకరానికి ఏపాటొస్తుంది average మీద ?
జ—మహావస్తే 2 పుట్లు.
ప్ర—పుట్టి అంటే ఎన్నిబస్తాలు.
జ—20 బస్తాలు.
ప్ర—ఇప్పుడు కుంచం ఎంతధరఉంది ?
జ—విశాఖపట్నం సేలు కుంచం రూ 3 లు.
ప్ర—అగ్రహారందార్లు ఎంతమంది ఉన్నారు ?
జ—ఇప్పుడు 10 వంతులక్రింద సిర్పాటుచేసుకున్నారు.
ప్ర—మీరు 60 సం॥లనుంచి రెమిషన్ లేదన్నారు. మీరెప్పుడైనా కోరినారా ?
జ—గతసంవత్సరం కోరినాము ఇచ్చారుకాదు. అప్పటినుంచి కుంపకం అయిపోయారు. నూతులనుగురించి చాలా ఇబ్బందిపడుతున్నాము.

The CHAIRMAN :

ప్ర—ఎంతమంది జనండున్నారు ?
జ—ఒక గ్రామంలో 6 వేలమంది జనమున్నాము. ఒక గ్రామంలో 8 వేలు చిల్లర. ఒక నుయ్యికూడా లేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—అగ్రహారందారు వ్యవసాయం చేస్తారా?

జ—వారు ఎవరూ చేయరుకాని మామిడి తోటలు వేస్తూవున్నారు. బంజరు బీళ్లలో మామిడితోటలు వేస్తూయున్నారు.

The CHAIRMAN :

ప్ర—ఎవరిది ఆ భూమి?

జ—రైతుదే.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—నీ కెన్ని ఎకరా లున్నాయి?

జ—నాకు 5 ఎకరా లున్నాయి.

ప్ర—నువ్వులు పండుతాయా?

జ—వర్షంకురుస్తే పండుతాయి.

ప్ర—చెరుకు వేస్తారా?

జ—అసలు గంగే లేదు.

MR. MAHABOOB ALI BAIG :

ప్ర—మీ అగ్రహారంలో ఒక రైతును తొలగించి ఇతరుల కిచ్చినారా?

జ—ఇచ్చారు. అల్లా ఇస్తేనే రూ 20 లు అయింది.

MR. M. PALLAM RAJU :

ప్ర—మీగ్రామంలో చెరువులున్నాయా? మరమ్మత్తు చేయిస్తారా?

జ—చేయించలేదు. మేటవేసుకు పోయినాయి.

ప్ర—మేటవేసుకుపోతే repair ఉండవద్దా?

జ—మాకు డబ్బులేదు. Repair ఎట్లా చేసుకోము.

MR. MAHABOOB ALI BAIG :

ప్ర—20 రూపాయ లెంతకాలంనుంచి యిస్తున్నారు?

జ—1928 వ సం॥నుంచి.

MR. M. PALLAM RAJU :

ప్ర—ఇంకా బంజర్లున్నవా గ్రామంలో?

జ—ఉన్నాయి.

ప్ర—వాటిలోకి పశువులను రానిస్తారా?

జ—వాటిలోనే తోటలు వేస్తూయున్నారు?

ప్ర—పంట సరిపోదుకదా. రెమిషన్ ఏమిస్తున్నారు?

జ.—ఏమీ యివ్వడంలేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీ గ్రామంలో పల్లం ఎలా అమ్ముతారు?

జ—300 ఉంటుంది పల్లం.

MR. V. V. JOGIAH PANTULU :

ప్ర—పల్లం పండించుటకు ఎకరానికి ఎంత ఖర్చుపెడతారు?

జ—ఎకరానికి రూ 25 లు.

ప్ర—మీకువచ్చే రాబడి ఎంత పల్లం ఎకరానికి?

జ—ఎకరానికి రూ 40 లు.

ప్ర—మెట్టలో?

జ—మెట్టలో రాబడి రాదు దానిది దానికే సరిపోతుంది. శిస్తుకే మోసమయింది. సర్కారు సొమ్ముకే సరిపోవడంలేదు. గొడ్డును అమ్ముకొనో గోదనమ్ముకొనో సర్కారు సొమ్ము చెల్లిస్తున్నాం.

ప్ర—20 రూపాయిలన్నారు. ఖర్చు లేమవుతాయి?

జ—విత్తనాలు, కూలిపని, మందమసాకత్తులు.

ప్ర—మీకు లెక్కవుందా? సుమారుగా చెప్పండి.

జ—నాకు జ్ఞాపకంలేదు. మాగ్రామానికి రహదారిలేదు. చేసులుగారిని అడిగినా దారిచేయించాడుకాదు.

The CHAIRMAN :

Witness No. 45. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Chukka Madam Nayudu, son of Simudu Nayudu, aged 29, cultivation, residing at Gangada, Bobbili estate.

The CHAIRMAN:

ప్ర—సంగతులు చెప్పండి?

జ—అగ్రహారంలో బొబ్బిలి రాజాగారికి సగం వాటాయున్నది. మిగిలినది పాలకొండ తాలూకు అల్లాడ వారిది. కొంత పార్వతీపురం వారిది.

ప్ర—మీరు చెప్పేదేమిటి?

జ—సగం వాటా యిచ్చారు.

ప్ర—మీరు రైతుగావున్నది బొబ్బిలివారి తాలూకా, పాలకొండవారి తాలూకా?

జ—మేము బొబ్బిలివారి తాలూకు.

ప్ర—ఆ సగాని కెంత పోయింది?

జ—361-9-0 పోయింది 1860 వ సం॥లో ఇప్పుడు 581-2-1 తరంవారీగా పెంచినారు. 586 కొంతవఱకు, 388 కొంతవరకు పెంచినారు.

ప్ర—ఎందువల్ల పెంచినారు?

జ—ఇంకొకరువచ్చి ఎక్కువ యిస్తున్నామంటూన్నారని భయపెట్టి పెంచినారు. ఆవతల వారుకూడా పెంచినారు. అదికూడా 600 చిల్లర వున్నది.

ప్ర—ఏమంటారిప్పుడు?

జ—తగ్గించమని చెబుతున్నాము.

ప్ర—పల్లం ఎకరానికి ఎంతరేటు వస్తుంది?

జ—మొత్తం గ్రామంలో 720 వున్నది. ఇప్పుడు 1,200 చిల్లరవుండి. పూర్వం వుండే రేటు చేస్తే సరిపోతుంది. కొద్దిగా బాగా ఉండేవారికి వేసినారు.

ప్ర—ఎప్పుడు వేశారు?

జ—1133, 34 చిల్లర.

ప్ర—ఎంత వుండే రేటు?

జ—43 లో 11-0-0, 44 లో 1-5-4 హెచ్చు.

ప్ర—ఇంకా ఏమైనా వుందా?

జ—మాది బొబ్బిలి తాలూకా గంగాడ మొదలు 5,091-4-10, 1283 ఫసలీలో, ఇప్పుడు 5,311-13-5, 1300 ఫసలీలో 5,381-10-8, 1322 లో 5,390-4-4, 45 లో 7,687-10-0.

ప్ర—రికార్డు ఎందుకు యివ్వలే?

జ—కరణము యివ్వలేదు. దరిమిలా యినాం అని 34 ఎకరాలుంచినారు. కట్టుబడి యకరం 3, 4 రూపాయలుండేది. 46 లో మాకు యినాములు ఇవ్వబడ్డవి. నౌకరీనుంచి తగ్గించినామని చెప్పి మొత్తం 8 వేల చిల్లర చేసినారు. మా నాయుడికి ఇచ్చారు. 33 పట్టాలుండేవి. దానికి 3, 4 ఇస్తే వారు కట్టుబడి కట్టించుకొనేవారు. ఇటీవల అవికూడా తీసుకున్నారు. 31 పట్టాలు తీసుకున్నారు. మహారాజావారు తీసుకొని వారి ఆసామీక్ కట్టుబడి యిచ్చారు. వ్రాస్తారా! లేకపోతే ఎక్కువ చార్జిచేసి మమ్మిలను జేకా పెట్టమంటారా అన్నారు. కట్టుబడివేసి, జిరాయితీ పట్టాక్రింద మార్చారు. Extra గా 850-0-0 ఏడువేల దవులుమీద 850 హెచ్చువేసి జిరాయితీ పట్టా యిచ్చారు. 46 పూర్తిగా చెల్లిపోయింది. 47 యింకా చెల్లించవలసి యున్నాము.

ప్ర—మీకు ఎంత వుంది?

జ—ముందు 0-4-0 వుండేది. దరిమిలా యీనాముక్రింద వున్నప్పుడు యిప్పుడు జిరాయితి క్రింద తీసుకొన్నప్పుడు ఎకరానికి 6-0-0.

ప్ర—ఎక్కడవున్నది ఆ భూమి?

జ—గంగాడ గ్రామంలోనే E.L.A. పట్టాలు వేరు. అంతకు పూర్వంవున్న పట్టాలు వేరు.

ప్ర—కొన్ని పట్టాలు ఇయ్యి?

A—Gives some pattas.

పట్టా 12 ఎకరాలు 5 సెంట్లు 1 గరిసె 22 పుట్లు 5 తుంబాలు రూ 17-6-8. పల్లం ఎకరానికి.

ప్ర—తరువాత రేటు?

జ—He points out a patta to the Chairman 65 లో మరి రెండు భూములు.

ఆ పట్టాలే 1901 లో 26-14-0, 1907 లో 28-0-0 ఇంకో పట్టా 1601 లో 45-0-0, 1904 లో 48-0-0, 1907 లో 48-0-0. ఈ పట్టాలో నా స్వంతంమీద అనగా నా మేనత్త వున్నది. 54-0-0 చిల్లర కట్టుచున్నాము. 1901 February లో 54-0-0, 1907 లో 116-12-0.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—దానిలో భూమి ఎంతుంది, దానిలో ఎంతుంది?

జ—27 యకరాల చిల్లర రెంటిలో. తరువాత సుమారు 8, 9 కొండలున్నాయి. గవర్నమెంటు కొన్నిటికి పట్టా లిస్తున్నారు. మిగతా వాటికి సంస్థానంవారు ఉపేక్షగా ఊరుకుంటున్నారు. ఓట్ల విషయములో కొంత నిర్బంధం చేస్తున్నారు. సముద్దారు మామూలు యివ్వకపోతే దివానుగారుకూడా పూరుకుంటూన్నారు. రెండు పట్టాలకు దావాలేశారు. యినాం భూములు మాకు చిరకాలం క్రిందట ఇచ్చారని వాదం పెట్టాము. వారి తాలూకు స్వంత భూమిలో ప్రవేశించామని వాదం పెట్టారు. మా తాలూకు భూములు కొనివారి భూమి కాదని చెప్పాము ఈ దావా మాకు విచారణ అక్కరలేదని యేమో దాఖలు చేశారు. Plaint withdraw చేశారు. కొండలు మాకు ఆ విధంగా చేరాయి. కొండలు ఆ దావాలో కలిసినవే. Plaint copy సంస్థానంవారి దగ్గరుంది.

ప్ర—మీ దగ్గర ఎందుకు లేదు?

జ—మా పెద్దలు తీసుకోలేదు. దానిలోకూడా ఆ కొండలు చేరినట్లు ప్రభుత్వంవారికి తెలుపుకున్నాము. 'ఊరకొండ' అనే పేరుతోయున్న కొండకు దక్షిణ భాగాన్ని హద్దుంచి ఆ భూమిలో పూర్వం దస్తు చేయలేక విడిచిపెడుతూ యుంటే నష్టము దరా అని వారు తెచ్చేవారు. సంస్థానందారు మాకు కొంత ముజరా యిచ్చారు. 16 వ నెంబరు ప్రకారం ముజరా ఇస్తే వారి చేతులోయున్న తర్వాత 16-0-0 చిల్లర యివ్వవలనని దావా తెచ్చారు. అప్పుడు వాదం పెట్టుకున్నాము వారి వాదం పోయింది. అపీలు చేశారు. భూములు కొలిపించి శిస్తు నిర్ణయించమని ఆర్డరు వేశారు. కొలిచిన తరువాత అసలు వారిచ్చిన పట్టాకంటె భూమి తక్కువ వచ్చింది. దావాకు భంగం వస్తుందని 9-0-0 చిల్లర ఉంచమని చెప్పారు. తక్కిన చిల్లర కట్టుకుంటున్నాం. ఈ దివానుగారు వచ్చి అది మాకు యివ్వబడదని Regitered Notice ఇప్పించారు. 45 వ ఫసలీనుంచి యివ్వబడదని Notice ఇచ్చి 43 వ ఫసలీనుంచి దావా చేశారో! వాదంలో withdraw చేసుకొన్నారు. కాబట్టి వాదం తేలలేదు. 66 వ నెంబరు పట్టా withdraw చేసుకున్నారు.

ప్ర—Petition ఉన్నదా?

జ—ఎందుకో ఇంకా నకలు రాలేదు. లోగడ రాజీనామా నఖలు తీయించినారు. దావా withdraw చేయమని ఆర్డరు వేశారు.

ప్ర—ఇంకా ఏమి?

జ—చెరువులు మరమ్మతు తక్కువ. పాలకొండ తాలూకా సరి సమానంగా ఉందికాని ఆ రేట్లప్రకారం మాకు శిస్తు నిర్ణయించమని మా కోర్కె. చెరువులు మరమ్మతు లేవు. ఒక బట్టే విషయం దివానుగారు తనిఖీ చేయించారు. కాని దానికి మరమ్మతు లేదు. పూర్వాచారాన్నిబట్టి పేరుకట్టుకి పట్టా లేదు. ఏమంటే దాఖలు పుచ్చుకోరు. దివానుగారు స్వయంగా తనిఖచేశాడు. నేటికి యేమి ఆర్డర్సు లేవు. ఓవర్సీరుగారి కర్రలు మోసినాకాని యేమి యింత వరకు పైసలు కాలేదు. July మొదలు మాకు శిస్తులు వసూలు చేస్తూయున్నారు కనుక Government వాయిదా ప్రకారం మాకు శిస్తులు వసూలు చేయమని కోరుచున్నాము. శిస్తు వసూలుచేయుట వారి మూలంగా తప్పించి గ్రామ పంచాయతీకి యివ్వమని మా అభిప్రాయం. వారిమూలంగా మాకు యిబ్బందులేమంటే మావాళ్లుయిచ్చుకోలేక బాధపడుచున్నాము. జమీందారీ రెవిన్యూ ఇనస్పెక్టరు రూపాయికి ఒక కానీ చొప్పున ఇవ్వనప్పుడు వడ్డీ కడతామనినిర్బంధం చేస్తున్నారు. Joint పట్టాలు బాధగా వున్నాయి. అవి విడుదల చేయించమని సాముదాయక భూములు గ్రామానికి లేనేలేవు. ఒక చెరువు ఆతుకుబడి చేసినారు.

ప్ర—ఎప్పుడు?

జ—ఈ సంవత్సరం దానిని దివానుగారు తనిఖీ చేసినారు. ఆ భూమిలోనుండి రైతును సొమ్మనికాని విడిచిపెట్టమనిగాని చెప్పరాదు.

ప్ర—ఆతుకుబడి అంటే ఎవరిచ్చినారన్నమాట?

జ—ఒక ఆసామికి యిచ్చినారు. క్రియ చెడగొట్టుకున్నాడు. ఆ సంగతి అధికారికి తెలియపరచినాము. కాని వద్దని చెప్పలేదు. అతడు పూరుకుండుటవల్ల ప్రక్కనకూడా ఆతుకుబడి చేయుట మొదలుపెట్టినారు.

ప్ర—ఆతుకుబడిఅంటే వారు యిచ్చినారని కాదు. వారు ఆక్రమణ చేసుకున్నారు?

జ—మొదట ఒకమనిషికి పట్టా యిచ్చినారు. ఆ మనిషిని మేము సాగుచేయకుండా చేశాము. అతనివద్దనుండి క్రియం తీసుకొని ఒక బలవంతుడు వ్యవసాయం చేస్తూయున్నాడు.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—భూమి ఏ నౌకరీచేయుటకిచ్చారు?

జ—ఫలానా నౌకరీ అనిలేదు; దరిమిలా యినాము.

ప్ర—నౌకరీచేయుటకు యిచ్చినారు అన్నావు, నౌకరిచేసేది యెవరు?

జ—మేము నౌకరీ చేయలేదు. మెరకలుకూడా ఆతుకుబడి చేశారు. ఇప్పుడు వాటికి క్రొత్త పట్టా యిస్తామన్నారు.

ప్ర—ఇంతవరకు యెప్పుడైనా వుండేదా?

జ—1902 వ సంవత్సరానికి పూర్వం వుండేది.

ప్ర—ఎంత భూమి వుండేది ?

జ—సుమారు 1,500 మూడు మొదలు 21 వఱకు ఆతుకుబడి చేశారు. మేము అప్పుడు ఈ కదపాలు వ్రాసినాము. మేము గో భూమికొంత వుంచుకున్నాము. వాటికి పట్టాలు వ్రాయమన్నారు. ఒక పోర్షను వ్రాసినారు. మీకు హక్కులంటే స్థిరపరచుకోవాలి కాబట్టి జమీందార్లను అల్లరి పెట్టకూడదన్నారు. 1922 లగాయతు 26 వరకు వ్రాశాము. 2 రూపాయల రేటును పచ్చ గడ్డికి యిచ్చారు. 46 లో నేను వ్రాసినాను. 8 ఎకరముల చిల్లర 613-0-0 ఉండేది. ఇప్పుడు దానికి 22-0-0 చిల్లర చెల్లించుచున్నాను. నాపైన ఒక అర్జి వచ్చినది. ఇవ్వమంటావా, వ్రాస్తావా అన్నారు. అందువల్ల వ్రాశాను. 45 కు నజరానా ఇస్తున్నాను.

Mr. V. V. Jogiah Pantulu :

ప్ర—దరిమిలా యీనాము అంటున్నావు. ఎందుకిచ్చారు ?

జ—Heading లో దరిమిలా యీనాముక్రింద ఇచ్చినాము.

ప్ర—ఎందుకు యిచ్చారు ?

జ—వారు వచ్చినప్పుడు కుమ్మక్కు కావాలని ఇచ్చినారు.

ప్ర—ఎన్ని ఎకరములో తెలుసునా ?

జ—సర్వే కాలేదు.

ప్ర—ఎకరానికి యెంతసొమ్ము పండుతుంది ?

జ—8 రూపాయల లగాయతు 12-0-0 వరకువున్నది. పల్లము, మెట్ట 3 లగాయతు 4 వరకూయున్నది. గరిశలు లెఖ యిచ్చినా భూమికి అంత వుండదు.

ప్ర—ఎకరాకు యెంత ఖర్చుపెడతారు ?

జ—పల్లానికి రూ 20 లు అవుతుంది. రాబడి 12 పుట్లు వస్తుంది. రూ 32 లు వస్తుంది.

ప్ర—లెఖ వున్నదా ?

జ—మాదెగ్గర లెక్క వుండదు.

The Zamindar of Mirzapuram :

ప్ర—మీకు భూమి యెంతుంది ?

జ—20 ఎకరాలుంది.

ప్ర—పట్టాలో మీ క్రిందనే వున్నదా ?

జ—నా స్వంత 3 పట్టాలు 4 పట్టాలున్నవి. కాని క్రయం కొనుక్కున్నాము. నా స్వంతం 22. 66-0-0 శిస్తు. 8 ఎకరాల 60 సెంట్లు కొన్నాము. 1900 క్రయం పుచ్చుకొని యిచ్చారు.

ప్ర—గ్రామ మొత్తంమీద భూమి యెక్కువయిందికాదు ?

జ—భూమి ఎందుకు ఎక్కువవుతుంది ఎక్కువభూమి ఎప్పుడూ కాలేదు. వారు సర్వే చేయలేదు. వున్న భూమి వుంది. ఎక్కువలేదు. వేరే బంజరులు విడదీసినారు. బంజరులు కలపగా 800 చిల్లర.

ప్ర—ఏడువేల 600 చెప్పినారు. 1783 వ ఫసలీలో, అందులో బంజరు భూమి కలిసివుందా ?

జ—అందులో బంజరు భూమి కలసివుంది.

ప్ర—సర్వీసు ఇనాము సంస్థానంవారు తీసుకున్నారు కాదూ ? భయపెట్టి తీసుకున్నారుకాదూ ?

జ—46 వ ఫసలీలో కలిసింది. అది యింకా రాలేదు. ఎనిమిదివేలు దగ్గర.

ప్ర—యీనాం సర్వే అయిందా ?

జ—సర్వేకాలేదు. వారి లిస్టె సంస్థానంవారి సర్వేకాలేదు.

ప్ర—దానికి రేటు యెట్లా వేశారు ?

జ—పల్లానికి 12-8-0.

ప్ర—మీ గ్రామంలో ఆ రేటున్నదికాదూ ?

జ—ఇంతకుపూర్వం ఎకరం లెఖలో ఎట్లావేసింది మాకు తెలియదు. కొల్చియిచ్చినారు కారు.

ప్ర—ఎకరానికి 0-2-0 కోర్టు ద్వారా హెచ్చుచేసినారు గదా సంస్థానంవారు ?

జ—0-2-0 అంతకు పూర్వంనుంచి వేస్తూవచ్చారు. రెండణాలు జాస్తీతీసుకుంటాన్నారు. 1925 కి పూర్వం Enhancement.

ప్ర—కొండలమీదనుంచి సంస్థానంవారికి కొంతడబ్బు వస్తుంది కాదూ ?

జ—డబ్బు ఏమీలేదు. ఉద్యోగస్థుల భయపెట్టుటతప్ప వారేమీ పుచ్చుకోలేదు.

ప్ర—Forest కేసులు వేశారా ?

జ—నాయకుడు వారు ఒకటే. ఎవరిమీద కేసులువేస్తారు.

ప్ర—ఎవరికి వారేనా ? లేక శిస్తు వారికి హక్కుంటూందా ?

జ—మావూరిలో పార్టీవున్నది.

ప్ర—చెరువులో కొంత రైతుకు ఇచ్చారన్నారు. ఎంతకాలంనుంచి యిచ్చారు ?

జ—పట్టా యిచ్చినారు. యిప్పుడు షరాబుకు యిచ్చినారు. సాగు చేయడం లేదు. వెంటనే నాదాపురికి యిచ్చినది.

ప్ర—రైతు ఆక్రమించలేదా ?

జ—రైతు ఆక్రమించలేదు. వారు పట్టాయిచ్చారు.

Mr. M. PALLAM RAJU:

ప్ర—రైతుకు పట్టా యిచ్చారా?

జ—ఇచ్చినారు. అప్పుడే ఆక్రమణ చేసినాము.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—Evidence తీసుకున్నారా?

జ—తీసుకోలేదు. వున్నవారికి పట్టా యివ్వలేదు.

ప్ర—శిస్తులో వీరికి లేదా?

జ—లేదు.

ప్ర—పది సంవత్సరములనుంచి వారు యీయలేదా? శిస్తు వసూలు లేదా?

జ—లేదు.

ప్ర—మీ గ్రామంలో పల్లపు భూమి ధర యెట్లా వుంటుంది?

జ—250, 300 లోపు మెరక. నేను 9 ఎకరాల భూమి కొన్నాను. పల్లం మెట్ట 1,950-0-0 లకు కొన్నాము. పది సెంట్లు తక్కువ. రొక్కంయిచ్చి కొన్నాను. మహారాజావారిదగ్గర కొన్నాను.

ప్ర—మీకు వేరే వర్తకం వుందా?

జ—ఏమీలేదు.

ప్ర—ఎనిమిది ఎకరాలు కొన్నామన్నారు? శిస్తు ఎట్లా వుంది?

జ—ఎనిమిది ఎకరాల ఎంబై సెంట్లు మొత్తం రూ 72 లు శిస్తు.

ప్ర—సర్వే చేసారా కాదా?

జ—పూర్వం సర్వే. యిప్పటి సర్వేకాదు. క్వీటురెంటు చెల్లిస్తున్నాము.

నారినాయుడువలస శ్రీరంగరాజపురం లెఖలలో ఒకదానిలో కలిసివున్నాయి. వాటికికూడా ఉండేశిస్తు అందులోనే కనుపించును. వారు కొంచము భయపెట్టుతున్నారు. సర్వే చేయించుటకు 2 సంవత్సరములు పట్టు తుందని ప్రభుత్వంవారు న్యాయమైన పన్ను వేస్తే చెల్లించుకుంటాము. తమరు కొంత తగ్గించితే సెటిల్మెంటుచేసి చెల్లించమంటే చెల్లించుకుంటాము.

Witness No. 46. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Gorrela Ramaswami, son of Jathiah, aged 40, cultivation, Kadamama Agraharam.

The CHAIRMAN:

ప్ర—ఏమి చెబుతావు?

జ—పల్లం భూములకు గడ్డకట్టు వుండేది. అది కట్టించుట లేదు. పల్లపు శిస్తుమూలంగా వసూలు చేస్తున్నారు.

ప్ర—ఎంత పల్లపు శిస్తు ఎకరానికి?

జ—ఎకరం అనిలేదు. రైతు ఒకటికి గడ్డలు గడ్డలుగా యిచ్చారు. విభాయేసి కదపాలుకట్టుకొని యిచ్చారు.

ప్ర—నీకు ఎంత భూమియున్నది?

జ—రూ 53 లు శిస్తు చెల్లించే భూమి ఉన్నది.

ప్ర—ఎంత పల్లం అందులో?

జ—కొంత పల్లం. కొంత మెట్ట. బండెడు ధాన్యం పండేవి పల్లం.

ప్ర—దానిమీద శిస్తు ఎంతిస్తున్నావు?

జ—సర్వే చేయలేదు. రెంటికి కలిపి రూ 53 లు శిస్తు. పల్లపు భూమికి గడ్డకట్టుకొట్టి వేసింది. 23 సంవత్సరంలో గాలివానవచ్చినప్పుడు కొట్టేసింది.

ప్ర—అప్పటినుంచి repair కాలేదు?

జ—మొదట బుద్ధిరాజువారి క్రిందవుండేది. ఎకరానికి వసూలుచేసేవారు. కొచ్చర్లకోటవారు 10 వేలకు కొన్నారు. గడ్డకట్టుకట్టిస్తానని మమ్మల్నినమ్మించి కదపాలుకట్టుకొన్నారు. ఈ సంవత్సరందరకూ గడ్డకట్టు కట్టించలేదు. పూరాగా శిస్తు నిరుడు వసూలు చేశారు. ఈ సంవత్సరం పల్లం పంటలు లేవు. మాకు నీటి తీరువా నిర్ణయించితేగాని మేము నిలవలేమని చెప్పితే, దావాచేస్తామని నోటీసు యిచ్చినారు. దానిమీద మేముకూడా జలాధారం యిప్పించమని నోటీసు యిచ్చాము. మమ్మల్ని జాస్తి కట్టమని నిర్బంధం చేస్తున్నారు. కొంత భూమివారి స్వంత position లో వుంచుకుంటాము. అదివదిలేయమని మమ్మల్ని కట్టుకట్టారు. అందులో మమ్మల్ని 6, 7 గురు రైతుల్ని పెట్టి Magistrate కేసు పెట్టారు. ఆనాటి తీరువ విషయమై ఏలినవారితో మనవి చేసుకుంటూన్నాము.

ప్ర—మొత్తం రూ 53 లు యిస్తూవున్నది. ఎంత వేస్తే సరిపోతుందంటావు ?

జ—మాకు నీటితీరువ కట్టించమని కోరుతున్నాము.

ప్ర—శిస్తు సరిపోతుందంటావా ? తగ్గించాలంటావా ?

జ—తగ్గించాలంటున్నాను.

ప్ర—ఎంత తగ్గించమంటావు ?

జ—తీరువ రూ 10 లు వుండేది. రూ 13 లు జాస్తీ చేశారు. అది తగ్గించి జలాధారం యివ్వమని కోరుతున్నాము.

ప్ర—మరేమైనా వున్నదా చెప్పేది ?

జ—ఒక రైతు బలిమిగా వున్నవాడిని లోకువ చేసుకొని, మా భూములు అతనికి ఇద్దామని మామీద కేసులు పెట్టి తంటాలు పెడుతున్నారు. మరింక ఏమీలేదు. భూములు సర్వేచేయించి తగిన రేటు వేయించమని కోరుతున్నాము.

ప్ర—మీ ఊరిలో అడవి ఉందా ?

జ—అడవి లేదు. దివాణంకొండ వుంది. దానిమీద పిల్లగొడ్డు తిరుగుతోంది. మాకు చార్జీ ఏమి చేయలేదు.

MR. MAHABOOB ALI BAIG :

ప్ర—ఎంతకాలంనుంచి యీ భూమిలో ఉన్నావు ?

జ—మాతాత ముత్తాత కాలంనుంచి యున్నాము.

ప్ర—రైతులను తొలగించి ఎవరైనా యిచ్చారా ?

జ—ఉన్న రైతులంతా చిరకాలంనుంచి ఉన్నారు. భూములు మార్చడంలేదు.

MR. V. V. JOGIAH PANTULU :

ప్ర—మీకు ఎన్ని ఎకరాలున్నాయి ?

జ—ఎకరాల లెఖ చెప్పలేము.

ప్ర—ఎకరానికి ఎంతపంట వస్తుంది ?

జ—ఒకబండెడు గింజలు పండుతాయి.

ప్ర—ఖర్చు ఎంత అవుతుంది ?

జ—ఇరవై రూపాయీ రైతేకాని మంచి వసూకత్తులు కావు.

ప్ర—అగ్రహారందార్లు ఎంతమందున్నారు ?

జ—ఒక్కరే.

ప్ర—దానిలో ఎకరానికి ఎంతచెల్లిస్తున్నారు ? గవర్నమెంటు జిరాయితి ఉందా ?

జ—నాకు తెలియదు. గవర్నమెంటు జిరాయితి ఉంది, సర్వేకాలేదు.

ప్ర—అగ్రహారందారు మరమ్మతు చేస్తాడా ?

జ—ఇదివరకు చేసేనాడు.

ప్ర—ఎంతకాలంనుంచిలేదు ? రైతు సహాయం చేస్తాడా ? అంతా భూకామందే చేస్తాడా ?

జ—అప్పుడు దివాణంచేయించేవారు. వెనుకట్లుపోతే వేసుకోవడంకాని పెద్ద మరమ్మతులు భూకామందే చేసేవాడు. చిన్నపని మేము చేయడంకాని ఏమి షరతులేదు.

ప్ర—మీకు శిస్తులు హెచ్చుగా ఉన్నాయని చెబుతున్నారు, శిస్తు కడుతున్నారా ? బకాయి పెడుతున్నారా ?

జ—ఇంతవరకు బకాయి లేదు. కట్టినాము. నిరుటి సంవత్సరం కట్టలేదు.

ప్ర—వాటిని గురించి దావాలున్నాయా ?

జ—దావాలు లేవు.

ప్ర—Remission లు యిస్తున్నారా ? పంటలు పోయినప్పుడు శిస్తు తగ్గిస్తున్నారా ?

జ—తగ్గించడం లేదు.

ప్ర—మీరు కోరారా అప్పుడు ?

జ—నిదుడు కోరినాము. అర్జీపెట్టుకున్నాము. కానివారు తగ్గించలేదు.

ప్ర—నూపులు చేస్తూయుంటారా ?

జ—లేదు

Witness No. 47. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Boddipu Kamiah, son of Chinniah, aged 50, cultivator, Arava Survepalli, Jalantra taluk.

The CHAIRMAN :

ప్ర—నీవు రైతా ?

జ—నాది జలంత్రా ఎస్టేటు ఊరు. నాకు పల్లం 16 ఎకరాలుంది.

ప్ర—నీవు శిస్తు ఎవరికిస్తావు ?

జ—నేను శిస్తు పూర్వం జలంత్రాజుగార్కి కట్టుతూ ఉండేదిని. తరువాత ఈ ఊరు చెంగల్రాయ నాయుడుగార్కి ఇనాం ఉండేవారము. తరువాత మా మటం సర్వేపల్లి మహంతు కొనుక్కున్నాడు. మొఖాసా గ్రామం చెంగల్రాయ నాయుడుగారి దగ్గర కొన్నాడు. పెద్దచెరువులు పోయినస్తాను సగదు పూర్వకంగ భాగం ఇవ్వమంటే ఒప్పుకొన్నాము. అంచనా ఎక్కువ చేశారు. కష్టపడుతున్నాము. ఆమహంతు చచ్చిపోయినాడు ? ఇప్పుడు Manager అంచనా ఎక్కువ కడుతున్నాడు.

ప్ర—4 ఎకరాలమీద ధాన్యం ఎంత ఇస్తున్నావు? ఖరీదెంత ?

జ—8 కట్టలిస్తున్నాను. రూ 40 లు అవుతుంది పూర్వం శిస్తు రూ 12 లు కట్టేవాడిని ఇప్పుడు రూ 40 లు అవుతుంది.

ప్ర—ఎన్ని రోజులక్రింద కట్టేవాడివి ?

జ—30 సంవత్సరాల క్రింద చెంగల్రాయ నాయుడుగారికి.

ప్ర—ఇంకా ఉందా చెప్పేది ?

జ—శిస్తు తగ్గించలేదు. మొదట ఎట్లా శిస్తు ఉందో అట్లా కట్టాలని.

ప్ర—చెరువులున్నాయా ?

జ—చిన్న చిన్న చెరువులున్నాయిగాని మరమ్మతులు లేవు.

ప్ర—నీకుండే పల్లం చెరువు క్రిందనేనా ?

జ—చెరువు క్రిందేకాని చిన్న చెరువులు గట్లు పోయినాయి. దానికి మరమ్మతులు లేవు సంవత్సరానికి నైతు ఒకటికి 3 కుంచాలు వడ్డీ తీస్తున్నారు. నైతు అంటే 5 కుంచాలు. 5 కుంచాలకి 3 కుంచాలు వడ్డీ బాకీ ఉండేదానికి.

ప్ర—నీవు ఎంతబాకీ ఉన్నావు ?

జ—నేను ఎంతో బాకీలేదు. 12 నైతులు బాకీయున్నాను.

ప్ర—ఇంక ఏదైనా ఉన్నదా ?

జ—అధికం ఇవ్వలేమని జలాధారం కావాలని.

Witness No. 48. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Pyli Appala Nayudu, son of Kapineedu, aged 40, cultivator, Dwarapoodi Gunkalam village, Vizianagram estate.

The CHAIRMAN :

ప్ర—రూపాయికి 2 రూపాయిలు హెచ్చుచేసి ఎంతకాలం అయింది?

జ—నేను దరఖాస్తు పెట్టినాను సొమ్ము తీసే యాలని పుత్ర పవుత్రపారంపర్యా దున్నుతున్నాము. నకటి కాలం పోయింది. నీటి తీరువా లేదు. ఇన్ని రోజులు వేరుసెనగ పండేది. అదిపండడం లేదు. వర్షాధారం లేదు. నాలుగు దివాణాలున్నాయి. జొన్నలవలస రాజుగారు, పూసపాటి అప్పలనరసింహ రాజుగారు. B L N రాజు ఒక ఆయన వారిభూములు మేము దున్నుతున్నాం. నీటితీరువ తగ్గించాలని చెరువులు మరమ్మతు కావాలని కోరుతున్నాం. నాలుగు సంవత్సరాలనుంచి శిస్తులు కట్టలేక నేలబడ్డాము. ఈ సంవత్సరం పంట పోయింది. దమ్మిడీ కట్టలేదు. మాము గొర్రెల్లా వేలాబడి పోయాము. బకాయిలు చెల్లించకుండా ఉండేటట్టు ఏర్పాటు చేయవని కోరుతున్నాము. సర్వే కొలతలులేవు మొత్తంమీద వేశారు. చెరువులు బాగుచేయించాలి.

Presents Mahazar

Witness No. 49. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. G. Satyanarayanamurti, representative of the Vizagapatam District Inamdars' Association, Vizagapatam district.

[At this stage, the Chairman pointed out to the representatives of the Zamin Ryots' Association that there was only one witness out of the list given by him, that had to be heard and he had not come. There was no use of suggesting other names now. They had other representatives to be examined.]

He began by saying that he was of the opinion that the Madras Legislature committed two great himalayan blunders with regard to the Madras Estates Land Amendment Act of that year. The first blunder was that the Inams Act started on the untenable presumption that inamdars were zamindars and that both could come under the definition 'landholders.' The second was the framing of a new definition of an estate so as to comprise whole inam villages also which were left out of the purview of the Madras Estates Land Act of 1908. There was lot of difference between the zamindar and the inamdar. The zamindars were Rajas and they were collectors of revenue. The inamdars were never collectors of revenue. Zamindaris were impartible, and it was not so in the case of inams. The zamindar had large extents of lands, whereas the inamdar had minute patches of inam holdings. He gathered that there were about 859 zamindaris in the province holding among them about 19 million acres.

The amount of peshkash paid by the zamindars was a very big one. There was no correspondence at all between the jodi which the inamdar paid to the Government and the peshkash which the zamindars paid. There was much difference with regard to the position of the zamindar and the inamdar and he would point out only important points of difference. The zamindar had a large retinue of establishment to collect revenue, whereas the inamdar had little or no establishment. His zamindar friends told him that he had become a zamindar himself; he held only a petty inam of 5 acres and odd in the Devapuram, a whole inam village in the Tekkali taluk. That was a most anomalous position.

He wanted to point out to the Committee that the definition of 'landholder' included petty people like the inamdars. The second himalayan blunder committed by the Act of 1936 was that whole inam villages were included in the definition of an estate.

The witness furnished the following statistics with regard to the inam lands in some villages :—

Extent of land	Number of inamdar.	Number of inamdars holding below 10 acres.
623	153	143
1,605	134	106
1,268	80	55
1,016	700	675

It was stated in the Statement of Objects and Reasons of the Madras Estates Land Act XVIII of 1936 that the inamdars were granted only the melvaram rights, when inams were originally granted to them; there was a distinct set of people who had kudivaram or occupancy right; the descendents of those kudivaramdars should be given occupancy right, etc.

The witness wanted to point out to the Committee that the present inamdars were in no way connected with the original sanadtars, owing to lapse of time and countless transactions.

The new definition of an estate as given in the Act of 1936 was very revolutionary. It deprived the inamdar of his longstanding valuable property rights, the kudivaram rights.

The Chairman wanted the witness to confine himself to the main points he had to state instead of going into the general history of the Madras Estates Land Act in its various stages. He enquired whether the point of the witness was that the inamdar had the kudivaram right also. If the inamdar had actually cultivated the land himself, he could understand that point. But if the inamdar had allowed others to cultivate the land, he wanted to know what was the point he was making out.

The witness replied that the presumption that the inamdar was granted only the melvaram rights, was not based on facts. The undermentioned classes of lands were included when inam lands were granted originally to the inamdars :—

(1) Grant of land by the sovereign before the permanent settlement of 1802.

(2) Inams which relate to grants made by the sovereign or zamindar to persons who were at the time of the grant cultivating tenants of the land.

(3) Waste lands given to the inamdars, who brought them under cultivation later on.

(4) Zamindars purchased lands and granted them for charitable purposes.

(5) Lands in respect of which the inamdars purchased the kudivaram right from the cultivating tenants.

Continuing, the witness observed that compensation should be paid when there was confiscation of valuable rights. At one stage of the Amended Bill of 1936, His Excellency the Viceroy ordered that compensation should be paid.

When the provisions of the Madras Estates Land Act of 1908 were made applicable to the inamdar, the hardships and difficulties felt by the inamdar were incalculable.

The Chairman observed that, as he was an expert witness, he might give important suggestions to amend the Act. General arguments with regard to probabilities and possibilities would not help the witness's case. It would help the Committee if he could say anything about fixing the responsibility for keeping irrigation sources in order.

The witness replied that the inamdar had been keeping the irrigation sources in order, all these years.

Continuing, he said that the inamdar would welcome any restrictions that might be placed by the Legislature on the inamdar with regard to safeguarding the rights of the inam tenants.

Replying to the Chairman, he observed that the inamdar was the proprietor of the soil and that the tenant might be protected from any harrassment or oppression. He was not speaking of inamdars holding whole villages, but only of petty inamdars. If the old definition of the landholder and the estate was restored, all their difficulties would be solved. They welcomed any changes required for safeguarding the interest of the inam tenants. The property rights of the inamdars should not be adversely affected.

Answering Mr. Mahboob Ali Baig, he informed the Committee that he would welcome any measure by which the inam tenant would be allowed to continue as long as he cultivated the land and paid the rent regularly. He might be given fixity of tenure as long as he paid rent regularly and he did not transfer the property.

In reply to Mr. Rangaswami Ayyangar, he stated that the right of inheritance should not be given to the tenant as it would lead to fragmentation of the holding. The tenant might be allowed inheritance according to the Law of Primogeniture.

Replying to Mr. Mahboob Ali Baig, the witness pointed out that the rent that had been paid for a long time past should continue to be paid. The rate prevailing then was half and half of the gross produce. He was not satisfied that the rate fixed, namely, that prevailing in November 1933, was fair.

To the question of Mr. Rangaswami Ayyangar whether he would be willing to give the occupancy right to a tenant who had been cultivating the land for twelve years or a definite period, he replied that if he was a longstanding ryot, he would not ask him to get away.

Answering Mr. Narayanaswami Nayudu, he said that the rate of rent prevailing in the year 1933 was not fair, as it was regulated with reference to contract and as it was not like the rent taken in Government areas. The rates of rent the tenants were paying in the year 1933 had not been given in his written memorandum.

The witness informed Mr. Pallam Raju and the other members of the Committee that there would be very exceptional cases of tenants having sold away some of the plots they were enjoying after the passing of the Act of 1936, the witness then withdrew.

Witness No. 50. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Vedula Suryanarayana Gupta, son of Jagannatham Gupta, aged 44, inamdar, Harischandrapuram Agraharam village.

The CHAIRMAN:

ప్ర—Written memorandum పంపించినారా? దస్కతు చేశారా?

జ—పంపాను. దస్కతు చేశాను.

ప్ర—దానిలో సంగతులే చెబుతారా?

జ—అవే చెబుతున్నాను. వ్రాసిన ప్రకారం జరగవలసిన విషయాలు జరిపించాలని కోరుతున్నాను.

ప్ర—మీకు యీనాం ఎంత ఉన్నది?

జ—నాకు 4, 5 గ్రామాలలో యీనాంభూమి ఉన్నది.

ప్ర—మొత్తం ఎంత ఉన్నది?

జ—80 ఎకరాలున్నది. అందులో కొంతభూమి స్వంత సేద్యం చేస్తున్నాము. కొంత రైతులకిస్తున్నాను.

ప్ర—ఈ విచారణలో చెప్పేది ఏమిటి?

జ—ఈ యీనాం గ్రామాలు తక్కిన ఎస్టేటు గ్రామాలతో పోల్చడంచేత కష్టంగా ఉంటుందని చెబుతున్నాను. యీనాం భూములు ఎస్టేటుక్రింద చేర్చుటవల్ల, యీనాందార్లకు చాలానష్టమని, చేర్చడము సరియైనదికాదని చెప్పుటకు వచ్చాను. ఇదివరకు Act pass చేసినారు. అది సరి ఐనదికాదు.

ప్ర—యీనాం గ్రామాలలో భూమికి హక్కుదార్లు ఎవరిని?

జ—మేమే అని.

ప్ర—మీక్రింద ఉండే రైతులు ఎట్లా సాగుచేశేవారు ?

జ—మాక్రింద Sub-tenants గా వుండి చేసేవారు.

ప్ర—కౌలు కదపాలున్నాయా ?

జ—వున్నాయి. పండిన పంటలో సంగోరు భాగం ఇచ్చునట్లు ఒప్పుకొని దున్నుతున్నారు. ఈ ఈనాములు Parlakimedi లో చేరినవి. ఈ భూములకు మరమ్మతులు మేమే చేయించుకుంటున్నాము. చెరువులు వగైరాలు కూడా మేమే మరమ్మతు చేస్తున్నాము. ఒక్కొక్క సంవత్సరం పంటపోతే విత్తనం, మదుపుకూడా మేమే యిస్తున్నాము. స్వంతసాగు మేము చేస్తున్నాంకాబట్టి, రైతుకుండే కష్ట నిష్ఠూరాలు కనిపెట్టి రైతుకు నష్టంరాకుండా social గా లావాదేవీ లేకుంటా మెలగుతున్నాము.

ప్ర—ఈ కమిటీలో మీరు చెప్పే విషయం యేమిటి? యాక్టు చెల్లకూడదంటూన్నారా ?

జ—జమీందార్లంటే పెద్ద భూమికలవారు, అధికమైన సొమ్ము ఖర్చుపెట్టి కలక్టరువద్దకువెళ్లి వారి సంగతులు చెప్పుకోగలరు.

ప్ర—భూమి హక్కు మీది అని చూపించుటకు మీదగ్గర కాగితాలున్నాయా ?

జ—యీనాం register లు ఉన్నాయి.

ప్ర—ఏమి ఉన్నాయో చెప్పండి?

A.—[Files some inam registers.]

ప్ర—రైతుకు హక్కులేదని తొలగించాలని మీరు దావా తెచ్చారు. రెండు కోర్టులలో మీపక్షం అయింది. రైతుకు హక్కులేదని వ్రాసినారా ఆ తీర్పులలో ?

జ—వ్రాశారు. Harischandrapuram లోనే ఒక రైతుమీద దావా తెచ్చారు అందులో మునసబు కోర్టులో మా తరఫుతీర్పు ఇచ్చారు. High Court కు అపీలుచేస్తే తక్కువ కోర్టుకు remand అయింది. దాని తీర్పు మాకు దొరకలేదు. అది High కోర్టులోనే యున్నది. [Filed a judgment regarding Thotada Agraharam.] మా మేనల్లుడిది ఈ భూమి.

[Filed Harischandrapuram Inam register.]

ప్ర—ఇంకా ఏమైనా document లు ఉన్నాయా ?

జ—లేవు. శ్రీపాద కామన్నగారికి ఇచ్చిన అడవి కొన్న భూమి పట్టా Parlakimedi రాజాగారు ఇచ్చినవి (Filed) అటువంటి భూములు బాగుచేసుకొని అనుభవిస్తున్నారు. కాబట్టి ఆ హక్కులు మాకు చెడకుండా కాపుచేయించమని కోరుతున్నాము.

ప్ర—భూమి సాగుచేసే రైతులు ఇచ్చే శిస్తు ఎంత ? కట్టుబడి ఎంత ?

జ—పండిన పంటలో సంగోరు భాగం, పల్లపు భూములో, మెట్ట భూమిలో పూర్వం వేరుసెనగ కట్టేవారు, అట్లే కట్టుకుంటామని ఎంతో కొంతసొమ్ము నిర్ణయించుకొని సాగుచేయుట. ఒక బుడ్డి అమర్చి దానికి రూ 25 లు ఇచ్చుట.

ప్ర—సగానికి సగంయిస్తే వాడికి ఏమిగిడుతుంది ?

జ—భాగం గిడుతుంది. చొప్పవగైరా గిడుతుంది. దానిలో మాకు సగం ఇవ్వడు.

ప్ర—విత్తనాల ఖరీదు రైతుదేనా ?

జ—రైతుదే.

ప్ర—ఖర్చులన్నీ పెట్టుకొని అన్నీ చేస్తే వాడికి ఏమి మిగులుతుంది ? ఖర్చులన్నీపోను నికరం దానిలోనుంచి ఖర్చులన్నీపోను మిగతా సగానికి సగమా ?

జ—ఖర్చులుపోను సగానికి సగము?

ప్ర—అందులో మీరు పెట్టుకొనే ఖర్చులున్నాయా ?

జ—మందమపాకత్తుల ఖర్చులు సగము ఇస్తూయున్నాము. మేకలు వగైరాలతో పొలంలో మందకట్టిస్తాడు. మన్నువేసిన ఖర్చు సగంభాగం యిస్తున్నాము. భూమికి మరామత్తులు మేము చేస్తున్నాను. చెరువులు మరామత్తులు మేము చేస్తూన్నాము. నా గ్రామంలో 32 ఎకరాలు నేను సేద్యం చేస్తున్నాము. ఖర్చులుపోను నాకు గిడుతూయున్న భాగం చూస్తే రైతునకు సంగోరుపైన హెచ్చుభాగం గిడుతుందని చెప్పగలను.

ప్ర—వారు వచ్చి ఖర్చులు హెచ్చవుతున్నాయని చెబుతున్నారు? అవి మీకు తెలుసునా ?

జ—ఎకరానికి వరి విత్తనాలు అవుతాయి. ఒక దుక్కి ఉభాకి 6, 7 రూపాయిలకన్న అవసరం లేదు. ఎకరానికి 10, 12 రూపాయిలకన్న హెచ్చు అవసరం లేదు. వరిచేను విషయమై ఉభాకి 10, 12 రూపాయిలు కన్న హెచ్చు అవసరం లేదు. గడ్డిచొప్పలో సంగోరుభాగంకన్న హెచ్చు వెళ్లిపోయి వస్తుంది. మన తాలూకు హక్కుగల భూమిలో కష్టపడుతూంటే సంగోరుభాగం యిస్తున్నారు.

ప్ర—కూలి డబ్బులకన్న హెచ్చు ఏమి గిడుతుంది ?

జ—నేను కూలి డబ్బులు కిట్టి వ్యవసాయం చేస్తున్నాను. భూమి భాగం నాకు వచ్చి, నాకు రావలసిన భాగం కూడా నాకువస్తోంది.

ప్ర—మీ భూములకు నారెక్కడనుంచి వస్తోంది ?

జ—వర్షాధారం చెరువులనుండికూడా వస్తోంది.

ప్ర—చెరువులు మరామ్మతులో ఉంచుతారా?
జ—రైతుకు ఏమీ అవసరంలేదు. మేమే repairs చేయించుతాము.
ప్ర—ఇంకా ఏమైనా ఉందా మీరు చెప్పేది?
జ—ఈ ఎస్టేటు రేంటు ఏక్టులోనుంచి మమ్మల్ని తప్పించమని.
ప్ర—యీనాం గ్రామంలో మీకు భూమి ఉన్నదంటారు. అసలు యీనాందార్లు ఎవరు?
జ—వారు అసలు గతించిపోయినారు. యీనాందార్ల వద్దనుంచి, యీనాందార్ల భాగం కొన్నాము.

Mr. Mahaboob Ali Baig:

ప్ర—జమీందార్ల స్వంత కమతము ఉన్నదా? ఆ ప్రైవేటు land మీకు ఇచ్చినట్లు ఇచ్చారు?
జ—జమీందార్లు అడవిగా ఉన్నది ఇచ్చినారు.
ప్ర—ఈ 5, 6 గ్రామాలలో మీకు భూమి ఇచ్చినప్పుడు అన్నీ అడవులేనా?
జ—అప్పుడు ఇచ్చినప్పుడు ఏలా వుందా నాకు తెలియదు.
ప్ర—ఇప్పుడు రైతులున్నారే మీ యీనాం భూమిలో వారుకనుక మీకు యివ్వవలసిన మక్తా యిస్తూ౦టే వారిని తొలగించకుండా వుండడానికి మీకు యిష్టమా?
జ—మాకు యిష్టమే.
ప్ర—రైతులు ఎంతకాలంనుంచి వుంటూన్నారు?
జ—చిరకాలంనుంచి వుంటూన్నారు.
ప్ర—సగభాగం అని చెబుతూయున్నది. ఎంతకాలంనుంచి యిస్తున్నారు?
జ—20, 25 సంవత్సరాలనుంచి నేను ఎరుగుదును, యిస్తూయున్నారు.
ప్ర—మీ భూములు సారవంతమైనవా? దరిదాపుల వున్న జమీందార్ల భూములు సారవంతమైనవా?
జ—మేము భూములు బలపరుచుకుంటూన్నాము. కాబట్టి హెచ్చు పండుతోంది.
ప్ర—గవర్నమెంటు భూములున్నాయా మీకున్న భూమిలో? అవి ఎట్లా పండుతాయి?
జ—కొన్ని రెండు పంటలు, కొన్ని మూడు పంటలు పండుతాయి.
ప్ర—గవర్నమెంటు రైతు గవర్నమెంటుకిస్తున్నారు. జమీందారే రైతు జమీందారికిస్తూ౦టే వాటికన్న ఎక్కువ గిడతాయా మీరు ఇచ్చే రేట్లు?
జ—గిడతాయి. Harischandrapuram లో 140 మంది అమర్చుకుంటూన్నారు.
ప్ర—1933 వ సంవత్సరంలోవున్న రేటు మీకు సమ్మతా? లేక సగభాగం కావాలా?
జ—మాకు ఇంతవరకూ ఉన్న రేటు కావాలి కాని ఇది అక్కరలేదు.

Mr. B. Narayanaswami Nayudu:

ప్ర—మీ ఊరిలో యీనాందార్లు ఎంతమంది? రైతులెంతమంది?
జ—200 మంది యినాందార్లుంటారు.
ప్ర—మీదగ్గఱలో గడ కదపాలున్నాయా?
జ—ఉన్నాయి.
ప్ర—యీనాం Commission దగ్గర స్టేటుమెంటు ఇచ్చినప్పుడున్నాయా?
జ—ఇంటిదగ్గరున్నాయి.
ప్ర—మీ స్వంత ఖర్చుల ఖాతా వున్నదా?
జ—వుంది. అంతా కలిసిచేసే వ్యవసాయం కనుక వేరు వేరుగా లేదు.

The Chairman:

ప్ర—అవసరం అయితే పుస్తకం తీసుకువస్తారా?
జ—తీసుకువస్తాను.

The Zamindar of Mirzapuram:

ప్ర—రైతు సగభాగం యిస్తాడు కాదూ?
జ—పండిన పంటలో సగభాగం యిస్తాడు.
ప్ర—ఖర్చులు రైతు పెట్టుకుంటాడా? మీకు సంబంధము లేదా?
జ—అవన్నీ పెట్టుకుంటాడు.
ప్ర—గడ్డి అమ్మితే ఖర్చు అతనికి వస్తుందా? మీకు సగం మిగులుతుందా?
జ—అదనం మిగులుతుంది.
ప్ర—ఎకరం ఒకటికి ఎంత వస్తుంది?
జ—10 పుట్లు వస్తుంది. 10 పుట్లు 20 రూపాయల ధర వుంటుంది.
ప్ర—ప్రక్క జమీందారీ గ్రామాలున్నాయా?
జ—లేవు. మా ప్రక్కని లేవు.
ప్ర—మీ గ్రామంలో ధరలు ఎట్లా వుంటాయి?
జ—ఎకరం 500, 600 వుంటుంది. వేరు సెనగ వ్యగాకు వేస్తారు. గంటె, చోడె, వులవ వేస్తారు.

ప్ర—పుగాకు పండితే ఎక్కువ ఇస్తాడా ?

జ—పుగాకు పండితే ఎకరానికి 10, 15 ఇస్తారు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—ఈ ఖర్చులో ఒక కాడి కాడి దూడలుంటే పశువుమేత ఎంతవుతుందో మీకు తెలుసునా ?

జ—పశువు మేతకు లెక్కవేస్తే జాస్తే అవుతుంది.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—మీ గ్రామానికి సాముదాయక భూములున్నాయా?

జ—వున్నాయి. అది సాముదాయకంగా వాడుకుంటూన్నాము.

ప్ర—హరిశ్చంద్రపురంలో చెరువు మరమ్మతులో యున్నదా ?

జ—పెద్ద మరమ్మతు 8 సంవత్సరాలయింది. చిన్న చిన్న మరమ్మతులు అప్పుడప్పుడు చేస్తున్నాం.

Witness No. 51. Vizagapatam. 11th January 1938.

Oral evidence of Mr. Marri Kamayya, Garudapalli village, Sunkara mutta, Madugole estate.

The CHAIRMAN :

ప్ర—మీరు ఎంతమంది వచ్చారు ?

జ—200 మంది వచ్చాము.

ప్ర—ఎందుకు వచ్చారు ?

జ—మేము రోడ్లు వేస్తే ధర్మంగా వేయాల. వెట్టిపనులు చేయించుకుంటారు. కోసి కుప్పవేయడం యావనంతా మేమే చేస్తాము. విత్తనంవేసింది మొదలు పంటవాడింటికి వప్పచెప్పేవఱకు పనులు మేముచేస్తాము. మాకు అన్నంకూడా పెట్టరు.

ప్ర—మరిమీరు ఏమితింటారు ?

జ—అటుకులని, దుంపలని ఇంట్లో ఆడవాళ్లు తీసుకవచ్చి యిస్తారు. అవితిని పనిచేస్తూ ఉంటాము.

ప్ర—మీకు పోడు లేదా ?

జ—పోడుకొట్టుకుంటే forest వారువచ్చి 30, 40 రూపాయిలు పట్టుకుంటారు. ముందు ఎడ్లను గొడ్లను అమ్మి యిచ్చుకుంటున్నారు. కొంతమంది లేనివారిని బాధిస్తున్నారు. నాకు కొంచం కొంచం భూమివుంది ఒక విరు భూమి ఉంది. 2, 3 పుట్లు పండుతుంది వర్షంవుంటే.

ప్ర—ఇదికాక ఇంకా భూమి ఉందా ?

జ—గ్రరులేదు. తరువాత కొండ. ముఠాదార్లే తీసుకుంటారు. భూమి తీసుకొని మాచేత వెట్టిపనులు చేయించుకుంటారు.

ప్ర—ముఠాదారు మీకులస్తులేనా ?

జ—ముఠాదార్లంటే పెద్ద పెద్ద జమీందార్లు.

ప్ర—వాళ్లు ఎక్కడవాళ్లు కొండమీదపుట్టి, కొండమీద పెరిగిన వాళ్లేనా ?

జ—అక్కడవారే వాని భక్తాలు బాబూ. మాఅందరి తరువున పనిచేస్తారు.

ప్ర—మీ Agency లో పోడు కొట్టుకొనే హక్కుయిస్తే తృప్తిపడతారా ?

జ—ప్రభువువారి దయ ఏదో హక్కులేకపోతే చచ్చిపోతాము.

ప్ర—నీకుటుంబంలో ఎంతమందున్నారు. ఎంతపోడుకావాలి ?

జ—4, 5 గురున్నారు. 5, 6 పుట్లు గింజలుంటేకాని సరిపోవు. మేము 200 మంది Agency నుంచి ఈసంగతులు చెప్పడానికి వచ్చాము.

Mr. B. NARAYANASWAMI NAYUDUH :

ప్ర—మీచేత దోవలోకొట్టికూడా మోయిస్తారా ?

జ—ఏ officer వచ్చినా మోయిస్తారు.

Witness No. 52. **Vizagapatam.** **11th January 1938.**

Oral evidence of Mr. Garthu Kistam Padayi, son of Bhimanna Padayi, Ginnela kota mutta, Madugole estate.

He presents a mahazar:

దసరా పండుగవచ్చినప్పుడు గేదెపోతుకోసం యింటికి 0-2-0 చొప్పున పుచ్చుకుంటాడు. 5 కుంచాల బియ్యము, కోడిపుంజు మేము సల్లయి చేయాలి ముఠాదారుకి. మేము తినం. మాలలు తింటారు. కోడుబాడ, బోడేవాడ ముఠాలో 30 రూపాయిలు పుచ్చుకొని, 20 రూపాయలకు రశీదుయిచ్చాడు.

ప్ర—మీరున్న కొండలలో కొన్నిపోల్లయిస్తే మీకు యిష్టమేనా?

జ—మాకు కావలసినది అదే.

ప్ర—మిగతా forest ఉంటేమాత్రం మీకు ఏమి?

జ—మిగతా భాగం ఉన్నా మాకు ఇబ్బంది లేదు. మాకు ఒక భాగం దయచేయాల.

ప్ర—మీ ఊరిలో ఎంతఇస్తే సరిపోతుంది?

జ—మాకు లెక్కలు తెలియవు బాబూ.

ప్ర—మీరు ఎప్పుడు బయలు దేరినారు?

జ—మేము శనివారం బయలుదేరినాము.

ప్ర—ఎప్పుడు వచ్చినారు?

జ—ఈవేళ 10 గంటలకు వచ్చాము.

ప్ర—మీదగ్గఱ డబ్బుందా?

జ—మాదగ్గఱ డబ్బుఏమీలేదు బాబూ. అందువల్లే కారు ఎక్కిరాలేక పోయినాము.

ప్ర—యింతమంది ఎందుకు వచ్చారు?

జ—మాకష్టసుఖాలు చెప్పుకోడానికి వచ్చాము. మేము చాలామందివస్తే మీకు కనికరంపుడుతుందని వచ్చినాము.

The Committee adjourned its sittings for the day.

The Committee resumes its sittings at the Collector's office buildings, Vizagapatam, on 12th January at 8-30 a.m.

The following Members were present:—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. Mahaboob Ali Baig.
Mr. P. S. Kumaraswami Raja.
Mr. M. Pallam Raju.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 53. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Gopala Bhoopathi Deva Varma, son of Jagannadha Bhoopathi Deva Varma, aged 35, mokhasadar, Inamdar and President of the Ryots' Association, Madgole, Madgole estate.

To questions put by the Chairman, the witness stated as follows:—

నేను మాడుగుల యెస్టేటులో చేరినవాడను. ప్రస్తుతము మాడుగుల యెస్టేటు జయపురం యెస్టేటులో కలసిపోయి 5-6 సంవత్సరములు అయినది. నాకు జిరాయతి భూమి వున్నది. నాకు యీనాం భూములుకూడా వున్నవి. నేను మొఖాసాదారును కూడాను. నేను ఏ హెూదాలోను మాట్లాడడం అనగా రైతు అసోసియేషన్ ప్రెసిడెంటుగా నుంటున్నాను గనుక జిరాయితి రైతుల తరపున మాట్లాడుచున్నాను. ప్రస్తుతము మాడుగుల సర్వే చేయుచున్నారు. సెటిల్మెంటులో నున్నది. యెస్టేటువారు చేయించుచున్నారు. గవర్నమెంటువారిచేత యెస్టేటువారు చేయించుచున్నారు. పన్నులను హెచ్చుచేసే ప్రయత్నములు జరుగుచూ వున్నవి. ఏటి కాలువలుగాని జీవనదులుగాని మాడుగులలో లేవు. కాలవలు వర్షముమీదనే ఆధారపడివున్నవి. అయినను శిస్తులను హెచ్చుచేయ ప్రయత్నములు జరుగుచున్నవి. యిప్పుడు వుండే శిస్తులే పంటలకు హెచ్చుగానే వున్నవి. మా గ్రామంలో శిస్తులు రూ 7-8-0 లు మొదలు రూ 12 లు మొదలు రూ 20 లు వరకు వున్నది. ఒక్క యెకరానికి, పల్లపు భూములను వర్షాధారము చెరువులుకూడా బందలువున్నది. యీ చెరువులకు మరామత్తు లేవు. యెస్టేటు భూములంతా ఆ గ్రామంలో రైతుల క్రిందనే వున్నవి. మెరక భూమికి రూ 2 లు మొదలు రూ 4 లు వరకు వున్నవి. ప్రస్తుతపు రేట్లు హెచ్చుగా వున్నవి. తగ్గించవలయునని మనవి చేయుచున్నాను. పంటలు బాగుగా వుండినను రేట్లు

హెచ్చుగానే వున్నవి. ముందు చెప్పినట్లు రూ 20 లు వరకు శిస్తు వున్నది. రేటు తగ్గవలెను. క్రమేణ హెచ్చు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. రేట్లు సగానికి సగము తగ్గితేగాని రైతు బాగుపడడానికి వీలులేదు. పల్లపు భూములకు 4 లేక రూ 5 లు వుంటే చాలును. ఎందువల్లననగా సరియైన నీటి ఆధారములేదు. పంటలు సరిగాలేవు గనుక ఒక్కసారి హెచ్చించలేదుగాని వేలములు పోటీలవల్ల క్రమేణ రూ 20 లకు హెచ్చినది చాలా కాలమునుంచి అలాగు వున్నది. మెరక భూములకు అ 8 లు లేక రూ 1 వరకు చేస్తే బాగుగా వుంటుంది.

యిదిగాక Forest విషయంలో యింతవరకుకూడా గ్రామం ఒకటికి ముస్తదారిగా రూ 10 లు లేక రూ 12 లు యిచ్చి ఆగ్రామానికి కావలసిన వ్యవసాయపు కఱ్ఱలను తీసుకొని వచ్చేవారు యిప్పుడు బండికి రూ 1-4-0 లు మొదలు వుద్యోగస్థులకు యివ్వడంతో రూ 1-12-0 లు వరకు విధించివున్నారు. యీ పద్ధతి 1925-30 వ సంవత్సరములకు ముందువుండినది. యిప్పుడువుండే రేట్లు చాలా ఎక్కువగా వున్నవి. పెద్ద కలపలను యిప్పుడు బండికి రూ 15 లు లేక రూ 20 లు కూడా వుద్యోగస్థులు తీసుకొంటూ వున్నారు. వ్యవసాయపు పనులకున్ను అమ్మకానికిన్నికూడా యీ రేట్లు విధించుచున్నారు. వర్తకులు వేఱుగా వుండేవారు. సొంతానికి వుపయోగించుకొనే వారికికూడా వేరుగానుండేది.

చింతపండు తీసుకొనివస్తే ముందు 0-0-1 యిచ్చేవారు. యిప్పుడు బరువు అనగా మణుగునకు అ. 1 చెల్లించవలెను. నాకు తెలిసి Free గా తీసుకొని రావడములేదు.

యింతకుముందు పశువులు అడవులలో మేపుకోవడం Free గా వుండేది. యిప్పుడు పుల్లరి పన్ను వసూలు చేయుచున్నారు. పశువులకు అ 4 లు మొదలు అ 2 లు, గొర్రెలకు రూ 0-1-6 లు విధించుచున్నారు. యిది చాలా ఎక్కువ.

At this stage he presented a written memorandum to the Chairman.

మాడుగులలో ఒక L.M.P. hospital వున్నది. ఆ ఆసుపత్రికి యింతవరకు యెస్టేటువారు 6 వందల రూపాయలు ప్రతి సంవత్సరము యిచ్చేవారు. దానిని యివ్వడము మానివేశారు. అలాగు చేయడంవల్ల మందులు లేవు. యింతవరకు యిచ్చేవారు. యిప్పుడు యివ్వడములేదు. ఆసుపత్రి District Board వారిది. యెస్టేటు వారు యిచ్చే subscription ను యిచ్చేటట్లు చేయవలెను.

అడవులలో అడ్డాకులు, కరక్కాయలు యింతవరకు వూరికే తీసుకొని వచ్చేవారు. ఇప్పుడు కంట్రాక్టరులకు యిచ్చుచున్నారు. యింతవరకున్ను చెడిపోయిన కుటుంబముల వారు వెళ్లి ఆకులు తీసుకొనివచ్చి కుట్టి అమ్మి బ్రతికేవారు. యిప్పుడు కంట్రాక్టరులు వారికి ఆకులు కుట్టియిస్తేగాని ఆకులను తీసుకొని పోనివ్వడములేదు. అందువల్ల కుట్టిన ఆకులను తక్కువ ధరలకు కొని చెన్నపట్నమునకుపంపి ఎక్కువ ధరలకు అమ్ముచున్నారు. బీద జనులకు చాలా కష్టముగానున్నది. అడవిలో ఆకులను Monopoly క్రింద యిచ్చివేసినారు. వాళ్లకు అమ్మితేనేగాని ఆకులను తీసుకొని వెళ్లనివ్వరు.

మా గ్రామములోను మా యెస్టేటులోను రెమిషన్ యివ్వడమేలేదు. పన్నులు చెల్లించకపోతే రెమిషన్ యిస్తారుగాని సాధారణముగా రెమిషన్ యివ్వడములేదు.

Agency నుండి మాడుగులకు రోడ్డును యెస్టేటువారు బాగుగా చేయడములేదు గనుక చాలా చెడ్డ స్థితిలో నున్నవి. ప్రజలకు చాలాకష్టముగా వుంటున్నది. యెస్టేటువారు సహాయముచేసి రోడ్డును బాగుపరచవలెను.

మా గ్రామంలో దగ్గరగావుండే అడవులలో తక్కువ జాతివారు పోడు వ్యవసాయము చేయుచున్నారు. అడవి జాతివారు కాక గ్రామాదులలోనుండే తక్కువ జాతులవారు అనగా గదపాలు కోయలుకూడా అలాటి వ్యవసాయము చేస్తారు. అడవులను కొట్టి వేయడము, దున్నకుండా చేతులతో యినుపకారులతో పల్లములుచేసి గింజలు చల్లి వర్షాధారముచే పంటలు అనగా జొన్న కంబు మొదలైన వాటిని పండించుకోవడం చాలకాలమునుండి కూడా జరుగుచున్నది. త్రవ్వ కోలతో భూమిని పగులకొట్టి గింజలు వేస్తారు. జొన్న, గంటి, కొఱ్ఱలు సాధారణముగా వేస్తారు. దానినే పోడు వ్యవసాయము అంటారు. మాడుగుల యెస్టేటువారు యిప్పుడు దానికికూడా పన్నులు వేయను ప్రారంభించినారు. యిదివరకు పన్నులు వేసేపద్ధతిలేదు. అలా వ్యవసాయము చేసేవారు అడివి జాతుల వారు కాక మామూలు మనుష్యులు Lowest class వారుకూడా చేస్తారు.

Even the Court of Wards did not repair the tanks. They carried out petty repairs, but they were not enough. Tank-beds were given on patta long long ago and not during the time of Court of Wards. There was increase of assessment in many cases on account of enhancement of As. 2 in the rupee or under section 42.

Witness No. 62. Vizagapatam. 12th January 1938.

Oral evidence of Mr. M. V. Ramamurti, son of Appalanarasiah, aged 40, Advocate, Parvatipuram.

The witness began by saying that a written memorandum was sent to the Committee by the Parvatipuram Taluk Congress Committee. He was the President of the Committee. The memorandum was based upon certain facts gathered from the villages in the zamindari. The taluk consisted of ten big and small zamindaris, Kurupam, portions of Vizianagram, Bobbili, Sangam, Parvatipur, Belgam, Salur, etc. One statement showed the acreage under cultivation, the rate of rent payable to the zamindar, the condition of water sources. Statements had been received from Kurupam, Jeypore, Comerica, Naviri, Lakshminarayanapuram, etc.

The Congress Committee had made attempts to collect certain data with regard to agricultural expenses incurred by the ryots in the different zamindaris, with regard to the yield, the percentage of rent payable and the difficulties experienced on account of payment of high rents.

Answering the questions put by the Chairman, the witness stated that the views expressed by him were not his. On the basis of the questionnaire sent out by the Government, they sent a questionnaire in Telugu to the various villagers and collected the information. A petition, dated 2nd November 1937 was sent to the Prime Minister with regard to the rates of rent prevailing in the zamindari villages in Parvatipuram taluk. He filed several documents to show how the rents were increased highly from time to time.

To questions put by the Zamindar of Mirzapuram, the witness replied. He was filing the statements received from the villagers and from the Village Congress Committees. For the last six months he had been the President of that Congress Committee. He did not hold any land on patta; the land he had were sold away many years ago. In his capacity as President of the Taluk Congress Committee, he submitted the memorandum. He was a lawyer practising at the bar of Parvatipuram.

He had no records to show that some 37 acres of banjir land which had been used as grazing land by the villagers, were taken away from them. He referred to a petition filed in connexion with that matter. He did not know whether a petition was put in to the Court of Wards with regard to a tank which was dry. He did not know whether the village of Peddakondapalli was surveyed or not and whether there was any excess area or not. He was not aware whether there was any increase in the rate of assessment.

The witness pointed out that he could not say anything about those facts beyond the information he got from the people. He should refer to the records and then say whether the Zamindar of Kurupam enhanced the kist to the extent of As. 4 in the rupee.

Replying to Mr. Jogiah Pantulu, he stated that the members of the Congress Committee, who had sent the statement, were also ryots.

The witness informed the Zamindar of Mirzapuram and the other members of the Committee that he had not in his records just then, the questionnaire in Telugu they had sent to the villagers. The statements were signed by members of the Congress Committee and by the ryots.

The witness then withdrew.

The Chairman informed Mr. Mundeswara Sarma, representative of the Zamin Ryots' Association, that if he had a large number of witnesses, the Committee would sit in the night also.

Mr. Sarma replied that there were only seven or eight witnesses and they wanted to file certain documents only; they had come from long distances and the filing of statements would be over in 10 or 15 minutes.

Witness No. 63. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Pilla Krishnaswami, son of Bangaru, aged 60, Maduravada, Vizianagram estate.

ఈ మెమోరాండం ఇచ్చినాను. ఈ దస్తావేజు దానికి సంబంధించినదే.

Witness No. 64. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Virusa Pothanna, son of Sanyasi, Bakkannapalem, Maduravada.

ఈ కాగితం వ్రాసియిస్తిని. ఈ రెండుదానికి సంబంధించినదే

Witness No. 65. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Gulimi Lakshanna, son of Lingayya, Duppalapadu Agraharam.

వ్రాతమూలకం ఇచ్చినాను దానికి సంబంధించిన కాగితాలు యిచ్చినాను.

Witness No. 66. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Killada Papi Nayudu, son of Ramakrishna Nayudu, Lakshminarasayapalem, Sithamachapuram Agraharam.

కాగితాలు అన్ని దాఖలు చేసినాను. నేనుచెప్పే సంగతులివే.

Witness No. 67. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Nathati Venkatanarayana, son of Lakshminarasayya, aged 35, inamdar, Appikonda Agraharm, Ankithmvari estate, Anakapalli taluk.

Witness No. 68. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Doddi Venkanna, son of Erikayya, aged 45, Nagulapalli, Jaggayyapeta Agraharam, Chemudu estate.

నేనుచెప్పేసంగతులు కాగితంలో వ్రాసినాను. దానికి సంబంధించిన రశీదులు యిచ్చినాను.

Witness No. 69. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Vemrapu Rama Rao, son of Subbarayudu, Ravada estate, Anakapalle taluk.

అనకాపల్లితాలూకా చెప్పేసంగతులు అన్నీ దాఖలుచేసిన కాగితంలో ఉన్నవి. కాగితం దాఖలు చేసినాను.

Witness No. 70. **Vizagapatam.** **12th January 1938.**

Oral evidence of Mr. Mantri Dalam Nayudu, son of Papi Nayudu, aged 36, cultivation, Thilaru, Thilaru estate.

సంగతులు కాగితంలో వ్రాసినాను నెం 74 రు పట్టాకాగితం శిస్తు హెచ్చుఅయినది. నెం 74 పట్టా 1905 సంవత్సరంకంటె శిస్తు హెచ్చుఅయినది. 1321 ఫసలీ ఇదిగో నేనుఇచ్చే Memorandum కాగితాలు దానికి సంబంధించినవి. రేట్లు హెచ్చుఅయినవి.

The Committee adjourned its sittings for the day.

The Committee met again at the Collector's office buildings at Vizagapatam, at 8-30 a.m. on 13th January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. M. Pallam Raju.
Mr. Mahaboob Ali Baig.
Mr. P. S. Kumaraswami Raja.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 71. **Vizagapatam.** **13th January 1938.**

Oral evidence of Mr. Daniyanraju Narisain, son of Nagaraju, aged 45, Estate Overseer, Payakaraopeta village, Chemudu estate.

The CHAIRMAN:

ప్ర—మీరు ఎంతకాలమునుంచి overseer గా నున్నారు?

జ—1802 దగ్గరనుంచి ఉన్నాను.

ప్ర—Overseer అంటే ఏమిపని ఏమిటి?

జ—Irrigation works, water distribution.

ప్ర—మీరు మాట్లాడేది irrigation ను గురించేనా?

జ—నేను ఎరిగినదిమటుకు చెబుతాను.

ప్ర—Manager ఎవరు?

జ—పత్రి శేషగిరి రావుగారు మూడుసంవత్సరములనుంచి దివానుగా నున్నారు.

ప్ర—Revenue Department పనిచేసేది ఎవరు? దివానుగారా?

జ—Supervisor గారు.

ప్ర—Revenue Department పనిచేసెవాడిని Supervisor అంటారా? Revenue officer అంటారా?

జ—Supervisor అంటారు. D. Satyanarayana Pantulu గారు Supervisor గా నున్నారు.

ప్ర—ఎస్టేటులో యుండే పల్లంరేటు మెరకరేటు ఎంత?

జ—అనకాపల్లి తప్పించి తక్కినది పల్లం ఎకరం 1 కింటికి రూ 10-6-0 లు మెరక high rate రూ. 3, down rate అ 8 లు నుంచి అ 6 లు వరకు ఉంది.

ప్ర—ఎంతకాలమునుంచి ఈరేట్లు ఉన్నాయి?

జ—Land Act పూర్వమునుంచి యున్నాయి.

ప్ర—Land Act పుట్టినప్పటినుంచి ఎక్కువచేయలేదా?

జ—Entrancement మొత్తంగా ఎప్పుడూ చేయలేదు. కొనుకున్నవాటికి 0-3-0, 0-6-0 వేరురు, కాని ఎక్కువచేయలేదు.

ప్ర—అనకాపల్లి రేటు ఏమి?

జ—అనకాపల్లి నాలుగుఖండాలుగా నున్నాయి, నాలుగుఖండాలకి నాలుగురేట్లు ఉన్నాయి. చెరువులోపల నై 1 రు ఖండానికి హెచ్చురేటు ఉంది. సుమారు రూ 20 వరకు ఉన్నది. మెరక రేటు 8, 9 వరకు ఉన్నది. నై 2 రు ఖండము దానికంటె తగ్గుతుంది. 15 వరకు ఉంది. నై 2 రు ఖండములో మెరకలేదు. నై 3 రు ఖండము పల్లంరేటు తక్కువ. ఆఖండము 6, 5 ఉంటుంది. నేను ఆఖండములో పనిచేసి యున్నాను. కనుక మనవి చేస్తూన్నాను.

ప్ర—1808 మొదలు యిప్పటివరకు హెచ్చుకాలేదు.

జ—కాలేదు పట్టా transfer అప్పుడు 0-3-0, 0-6-0 వేశారు కాని హెచ్చుకాలేదు. Estate Land Act పూర్వమునుంచి 10 సంవత్సరాలు క్రితమునుంచి ఈ రేటు ఉంది. నేను వచ్చినదగ్గరనుంచి Entrancement చేయలేదు. నేను రాకపూర్వము ఏమి జరిగినదియు నాకు తెలియదు.

ప్ర—చెముడు ఎస్టేటుప్రక్కను ఇతర ఎస్టేటులు ఉన్నాయా?

జ—విజయనగరం సంస్థానమున్నది.

ప్ర—అనకాపల్లివద్దకూడా అది యున్నదా?

జ—అనకాపల్లి boundary లో తుమ్మపాలెం, విజయరామరాజుపేటప్రక్కన యున్నది.

ప్ర—ఈ గ్రామములో Vizianagram ఎస్టేటులో ఉండే పల్లంరేటు ఎంత?

జ—ఆరేటుతో సమానముగా ఉంటుంది. చెరువులోపల ఖండముతో సమానముగా ఉంటుంది. తుమ్మపాలెము మెరక రేటు అదేవిధముగా ఉంటుంది.

ప్ర—రెండవ గ్రామములోకూడా అంతేనా?

జ—రెండుకూడా హెచ్చురేట్లు ఉన్నాయి. Anakapalle తో సమానముగా ఉన్నది.

ప్ర—చెముడు ఎస్టేటుప్రక్క యింకా ఏమైనా యున్నాయా?

జ—ఏమీలేవు.

ప్ర—మిగిలినచోట్ల చెముడు ప్రక్కన విజయనగరము ఎస్టేటు ఉందా లేదా?

జ—లేదు.

ప్ర—ఎక్కడ ఉన్నవి గ్రామాలు?

జ—సర్వసిద్ధి, అనకాపల్లి, పార్వతీపురము తాలూకాలలో ఉన్నవి చెముడు ఎస్టేటు గ్రామాలు.

ప్ర—విజయనగర సంస్థానములోఉండే సరియైన భూములకు పల్లానికిఉండే రేటికి చెముడు ఎస్టేటురేటుకు ఎంత తేడాయున్నది?

జ—సమానముగానే యుంటాయి.

ప్ర—ఎస్టేటులో నీటిసుగమ్మత్తులు చేసి ఎంతకాలము అయింది?

జ—ప్రతిసంవత్సరము చేస్తోనే యుంటాము. 1816 లో irrigation improvements చేశాము. 16, 17 శెక్షన్ ప్రకారము గవర్నమెంటులో register కూడా వేశారు. (He filed Collector's orders) ప్రతి channel కు ఆదేమో స్తరు ఆర్డర్లు ఆజ్ఞెక్షను ఉన్నాయి. District Collectors గారు ఆ సంవత్సరము తనికీ చేసేరు బాగాఉన్నవని proceedings చేసేరు.

ప్ర—1916 లోనా irrigation works చేయిస్తా?

జ—చిత్తం.

ప్ర—1923 లో గాలివానకి అది చెడిపోయినదా?

జ—1923 లో ఎస్టేటులో damages తక్కువ 1928 October flood కు చాలా ఎక్కువ damages జరిగినాయి.

ప్ర—1923 మొదలు మీరు చేయించిన repairs ఏవో చూపించేకాగితాలు ఉన్నాయా?

జ—23 మొదలు 28 వరకు, 28 మొదలు యిప్పటివరకూ repairs చూపించేకాగితాలు ఉన్నాయి. ఎస్టిమేట్లు sanction లు ఉన్నాయి.

ప్ర—చెముడు ఎస్టేటులో అడవిఉందా?

జ—స్వల్పంగా ఉన్నది.

ప్ర—ఆ అడవిలో రైతులకు మామూలుగా పనిచేయుటకు హక్కులు ఉన్నాయా?

జ—మాకు ఎప్పుడూ అభ్యంతరము లేదు. కలపకావలిస్తే కలపకు grazing కు కాని ఎప్పుడూ మేము అడ్డు పెట్టలేదు. పెద్ద forest కాదు. ఉన్నదానిలో మామూలు పసులకు మాకు ఆక్షేపణలు మాకు ఏమీ లేవు. కల్ప తెచ్చుకొనుటకు స్వల్పచార్జి ఉంది. Permit నెత్తిబరువుకు 0-0-3, బండికి 0-8-0.

ప్ర—Reserve గా పెట్టి ఎంతకాలము అయింది?

జ—Registry రాలేదు. estate తరపున establishment పెట్టి reserve watch చేస్తూ యుంటారు. ?

ప్ర—మీ ఎస్టేటుతో బకాయిలు ఉన్నాయా?

జ—బకాయలు write off చేశారు మహారాణిగారు టైములో.

ప్ర—ఇప్పటికి బకాయీలు ఎన్ని?

జ—హెచ్చులో సంవత్సరానికి కొంచెము యుంటుంది. సరిగా వసువులు లవుతుంది గ్రామాలు మంచివి facilities ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల వసువులవుతుంది.

ప్ర—మీ గ్రామములో సాముదాయపు భూములు పోరంబోకులున్నాయా?

జ—Communal పోరంబోకులున్నాయి.

ప్ర—మీ ఎస్టేటులో సాముదాయకపు lands దీనితోకలిపి పట్టాలిచ్చుట లేదా?

జ—మొదటినుంచీ లేదు encroachment చేసినా తొలగించడముకాని ఇంకా ఏమీ చేయుటలేదు.

ప్ర—మీ ఎస్టేటులో రేటుకు Anakapalle వదలిపెట్టి గవర్నమెంటు భూములకు ఉండేతేడా ఎంత?

జ—Facility ఉన్న గ్రామాలకు కొంచెము హెచ్చు ఉంటుంది. కొంచెము తక్కువకూడా ఉంటుంది. అట్టే తేడా ఉండదు. Sarvasiddhi తాలూకా యున్నది (Shows a plan సుంగవరం, నక్కపల్లి రాణాలుగా విభజన అయింది. చెముడు ఎస్టేటు గవర్నమెంటు రేటుకూ మారేటుకూ యించుమించు తేడాగాని జాస్తి తేడాలేదు. కప్పాక నరసింహంరాజుగారు ఎస్టేటుప్రక్కన ఉంది. మాకంటె కొప్పాకరేట్లు హెచ్చుంటాయి. పెద్దగుమ్మలూరు ఎస్టేటురేట్లకు మారేట్లకు సరిపోతుంది. మీకు ఈ ప్లాను ఇస్తాను. గవర్నమెంటు గ్రామాలుకూడా యిందులో ఉన్నాయి. 87 గ్రామాలు ఉన్నాయి. సర్వసిద్ధి తాలుకాలో జూచి వ్రాసి ఇస్తాను.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—పదిమొదలు ఇరవైవరకు శిస్తుఉన్నవి, ఎన్ని ఎకరాలుంటుంది?

జ—తక్కువఖండముకాని హెచ్చుఖండముకాదు. గవర్నమెంటు రేటు మారేటు సమానముగా ఉన్నాయి.

ప్ర—గవర్నమెంటురేట్లు మీ ఎస్టేటులో introduce చేస్తే మీకు నష్టంరాదా?

జ—Service inams enfranchise శాస్తారు. దామాషారేట్లచూచి వేశారు.

ప్ర—తరంవారీగా వేస్తే మీకు గవర్నమెంటు రేటుకూ ఏమీ తేడాఉండదుకాదూ?

జ—కొంచెము ఉండవచ్చును. ఈభూములు మూడుపంటలుకూడా పండుతాయి.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—గవర్నమెంటుభూములకన్న మీభూములు హెచ్చు పండుతాయా?

జ—పండుతాయి అందువల్లే హెచ్చురేట్లు.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—ఒక portion కు overseer మీరు?

జ—నేను 3 రాణాలలోఉన్న work చేసేవాడను.

ప్ర—జలాశ్రయాలెన్ని యున్నాయి. Repairs లెక్కఉందా?

జ—అవి దాఖలుచేస్తూ యున్నాను.

ప్ర—చెరువులగట్లుకొట్టి silt up అయినాయినవా?
జ—Floods లో అయినది. Restore చేసినాము.

ప్ర—దానికి లెక్కయున్నదా?
జ—Annual repairs అన్నిటికి లెక్కయున్నది.

ప్ర—దగ్గర గవర్నమెంటు గ్రామాలరేట్లకు మీరేట్లకు తేడాలేదన్నారు. గవర్నమెంటు రేట్లు ఏ ప్రకారముగా నున్నాయి?
జ—Sarvasiddhi తాలూకా రేట్లు మనవిచేస్తాను. ఒక్క గ్రామానికి ఒక్కొక్క మాదిరీగా నున్నాయి రేట్లు.

ప్ర—Average మీద చెప్పండి, గవర్నమెంటు జిరాయితీభూములకు ఎల్లా ఉంటాయి?
జ—పల్లం 10 రూపాయలువరకు ఉంటుంది.

Mr. MAHABOOB ALI BAIG:

ప్ర—పల్ల ఎకరానికి ఖర్చుఎంత?
జ—40-0-0 దగ్గరనుంచి 50-0-0 వరకు produce వస్తుంది. సుమారు విత్తనాలకు 5-0-0 ఉభాకి 5-0-0, కోతకు 5-0-0 దున్నుటకు 5-0-0 మొత్తము 20-0-0 ఖర్చు అవుతాయి. ధాన్యానికి చెరుకుకు ఇంకా ఎక్కువవస్తుంది. 10 రూపాయలలోపు మేము పన్ను పుచ్చుకుంటాము.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—మీఎస్టేటులోగల్లా యిచ్చే గ్రామాలున్నాయా? వీరఘంటులో?
జ—కొన్ని గ్రామాలున్నాయి. నేను major తాణాలలో work చేశాను. ఆ parts లో నేను work చేయలేదు. ఆ బోగట్టామాత్రము చెప్పగలను.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీరు ఎస్టేటు తరపున వ్యవసాయము చేయించినారా?
జ—నేను water యివ్వడమే తప్ప వ్యవసాయము చేయించలేదు. కాని నాకు సంగతులు తెలుసును.

ప్ర—అనకాపల్లిలో నె 108 రు పట్టా 18 ఎకరాలు ఉన్నదిగదా?
జ—నాకు కంటో పాఠముగా రాదు.

ప్ర—మీ ఎస్టేటులో లోపాయికారిగా రైతులు అమరకము సేస్తారా?
జ—చేస్తారు. లెక్కలు చూచి మనవి చేస్తాను. ఈ లోపాయికారీ అమరకము చేసే భూముల స్టేటుమెంట్లు తయారు చేశాము. అనకాపల్లి నె 108 రు పట్టా పీలా వెంకటరెడ్డి నాయుడు పల్లం 8 ఎకరాల పరిమితి. రూ 108 లు వస్తుంది. చెల్లించే శిస్తులో లోపాయికా అనువఅకు చేస్తే రూ 560 లు వస్తూన్నవి. దానికి decree లు ఉన్నవి. File చేస్తాను. Record ను బట్టి statement తయారు చేసాను. అది file చేస్తాను. తోటా గ్రామ పల్లం 8 ఎకరాలు రూ 157-8-4 లు దివాణానికి చెల్లించే శిస్తు. లోపాయికారీని రూ 600 లు అమరకం చేస్తూన్నారు. అరట్లుకోట నె 16 రు మద్దుల అచార్లు ఎకరాకు బెర్లి శిస్తు రూ 236-2-9 లు లోపాయికారీ అమరకం రూ 900 లు గాడిచెర్ల మురా ఉన్నది. 30 ఎకరాల ప్రతి. దాసరి బ్రహ్మయ్యకూ లక్ష్మీపురం పల్లం 36 ఎకరాలు. ఎస్టేటు పల్లం రూ 487-8-4 లు లోపాయికారీ 12 రూపాయలుకు అమరకము చేస్తూన్నాడు. Registered దీపముంది ఎస్టేటు సర్వే కాలేదు. Approximate గా తీసుకుంది. పాయకరావుపేట నె 2 రు జాడె సోమన్న పల్లం 16 ఎకరావు. ఎస్టేటు శిస్తు రూ 156-10-6 లు లోపాయికారీగా రూ 400 లు అమరకము చేసుకుంటున్నాడు.

The CHAIRMAN:

ప్ర—సమానమైన భూములకు, ఎస్టేటుకు క్రొత్తగా శిస్తు యిచ్చే భూములకు ఎంత ఎక్కువ యుంటుంది?
జ—సగానికి సగం హెచ్చు ఉంటుంది. మాకు 100 ఇస్తే రైతులకు 200 పైగా వస్తుంది. ఇంతకన్నా తక్కువ శిస్తులు వచ్చేటివి లేనే లేవు.

ప్ర—50 రూపాయలు లోపల శిస్తు ఇచ్చేవారు లేనే లేరా?
జ—ఉన్నారు కాని, 10, 15, 8 శిస్తు ఇచ్చేవారుకూడా యున్నారు. కాని వారు అమరకం చేస్తే 3 వంతులలో రెండు వంతులుకూడా వస్తూయుంటుంది.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఆ విస్తీర్ణానికే కాదా మీరు చెప్పేది?
జ—అవును, ఎకరాకు సర్వే కాక పోవడముచేత సరిగా తెలియదు కాని శిస్తు కరక్టే.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—మీ ఎస్టేటులో Revenue Department, Public Works చేయించే department వేరుగా నున్నాయా?
జ—విర్వాటుగానే యున్నాయి.

ప్ర—మీరు revenue భోగట్టా యిస్తూన్నారు. ఆ department లో వేరుగా లేరా, ఆ భోగట్టా యిచ్చేవారు
జ—ఉన్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—కౌలుదారుకు లాభముంటుందా ?

జ—ఉంటుంది. మిగులుతుంది.

Mr. M. PALLAM RAJU :

ప్ర—సూతులు తీస్తే నీరు పైన పడుతుందా ?

జ—పడుతుంది. ఊరుకు దగ్గరగా నున్నవి. చాలా ఫలవంతమైన భూమి. మొత్తము మీద దామాషాగా అట్లా ఉండదు. హెచ్చు రేటుగా ఉన్నది. తక్కువ ఉన్నది. ఇంకా ఉంటాయి. చెఱుకు పండేవి కొన్ని పండనివి కొన్ని. నాకాడ భూమి చెఱుకు పండుతుంది. అరట్లుకోట చెఱుకు పండదు. వరి వేస్తారు. మద్దుల ఆచార్లుగారిది.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—లోపాయికారీ రైతులకు ఇస్తే శిస్తుకు ఎంత యిస్తారు ?

జ—శిస్తు కాక రెట్టింపు యిస్తారు.

ప్ర—మా గ్రామానికి దగ్గరగానున్న భూములు స్టేటుమెంటులో వేసినారా ?

జ—అన్ని గ్రామల దగ్గర భూములు కావు. కొన్ని దూరంగా ఉన్నాయి.

ప్ర—మీ గ్రామంలో భూముల ధరలు ఎల్లా ఉంటాయి ?

జ—అనకాపల్లిలో భూములు హెచ్చు రేట్లు ఉంటాయి. అనకాపల్లిలో నె 389 రు పట్టా బి. సీతారామయ్య ఎకరానికి శిస్తు రూ 5 లు, 1 ఎకరం 50 సెంట్లు రూ 750 లకు క్రియానికి కొన్నాడు. 30 సంవత్సరములో కొన్నాడు. నె 170 రు పట్టా అనకాపల్లి కర్రి వెంకన్న ఒక ఎకరం 20 సెంట్లు ఎకరం శిస్తు రూ 7 లు, 1935 వ సంవత్సరములో రూ 1,000 లకు పుచ్చుకొన్నాడు. నక్కపల్లి తాణాలో ఉన్నాయి. 9 ఎకరాలు రూ 22-10-1 లు శిస్తు నున్న మంగాలు 1937 వ సంవత్సరములో రూ 2,200 లకు కొన్నాడు. భీమవరం రూ 18-10-0 లు శిస్తు Appala Ayyanna 1937 వ సంవత్సరములో రూ 1,000 లకు కొన్నాడు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—రొఖం ఇచ్చుకొన్నారా ? బాకీ క్రింద కట్టుకొన్నారా ?

జ—లెక్కలు చూస్తే తెలుస్తుంది. మేకల రామమూర్తి 9 ఎకరాల మెరక భూమి అ 8 లు శిస్తు రూ 2,000 లకు కొన్నాడు. 1937 వ సంవత్సరములో.

The CHAIRMAN :

ప్ర—భూములకు పట్టాలకు ధరలు తక్కువగా యున్నవా ? హెచ్చుగా నున్నవా ?

జ—33 కంటె హెచ్చుగా ఉన్నాయి. 1906 మొదలు 29 వరకు ధరలు చాలా high rate గా ఉన్నాయి. 29 మొదలు 3 సంవత్సరాలు ధరలు తగ్గినవి. ఇప్పుడు క్రమంగా హెచ్చుతున్నాయి.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—మీ ఎస్టేటులో రైతులకు జమీందారులకు ఏమి తగువులూ లేవూ ?

జ—లేవు. కోర్టు వ్యాజ్యాలు కొద్దిగా యుంటాయి. నేను చిన్న రావుపల్లి ఎరగను. శిస్తు బాకీగాని, కోర్టు వ్యాజ్యాలు, కొద్దిగా యుంటాయి.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—అనకాపల్లి తాలూకా ఏటి అవతల ఖండములో ఎన్ని పంటలు వేస్తారు రైతులు ?

జ—ప్రతి సంవత్సరము 3 పంటలు వేస్తారు. నీరు బాగా యుంటుంది. నా ఎఱికిలో పంటలు పోలేదు. పునాస చోడి. ఉల్లి వేస్తారు wet lands లో వేసంకాలములో చోడి. తరువాత వరి. డిసంబరుతో ఆఖరు అవుతుంది. జనవరి నెలలో మంచి నువ్వు చేను చల్లుతారు. పైరు నువ్వు చెఱుకుతోట వేస్తే మాత్రం ఏక ఫసలీ పంట.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—చెఱుకుతోట వేసే గవర్నమెంటు భూములకు శిస్తు ఎట్లా ఉంటుంది ?

జ—చెఱుకుతోట వేసేదానికి రూ 18 లు ఉంటుంది. Combined rates ఉన్నాయి.

Mr. M. PALLAM RAJU :

ప్ర—మీరు రెండో పంట చార్జి చేస్తారా ?

జ—వారిచ్చే శిస్తు పుచ్చుకోవడం హెచ్చుచేయడం లేదు.

ప్ర—గుజరాతిపేటలో శిస్తు ఎక్కించినట్లు ఉంది మీకు తెలుసునా ?

జ—నాకు తెలియదు అది అగ్రహారం.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—చెరువులోపల ఖండములో మూడు పంటలు వేస్తారంటె నీటి యిబ్బంది ఉండదా ?

జ—ఉండదు.

ప్ర—రైతులు ఎప్పుడైనా రేట్లు ఎక్కువగా నున్నాయి తగ్గించాలని చెప్పారా ?

జ—లేదు. దివానుగారికి చెబుతారు కాని నాకు తెలియదు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—ఏరు పొంగి ఇసుక మేటవేసే భూములు ఉన్నాయా ?

జ—లేవు. మేటవేస్తే శిస్తు తగ్గింస్తున్నారు. అ భాగానికి, అది దివానుగారు చేస్తారు.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—నీరు ఎక్కడనుండి వస్తుంది. మూడు పంటల భూములకు ?

జ—ఏటి కాలవనుంచి, జూలైనుంచి జనవరి వరకు వస్తూంది. రెండు పంటలకు మాత్రము ఏటి నీరు. ఒక పంటకు మాత్రము వాటు త్రవ్వకున్న నూతులలో నుండి పెట్టుకుంటారు. ఏటి నీటివల్ల కాదు. ముఱికి నీటి వల్ల సాగు అవుతాయి.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—పైరు నువ్వులకు నీరు అవసరము లేకుండా గడుస్తుంది అన్నమాట ?

జ—అవును. ఆ పంటకు నీరు హెచ్చు అవసరము లేదు. రెండు తుడుపులతో పూర్తిపంట పండుతుంది. పూనేటప్పుడు ఒక తడి. తరువాత ఒక తడి చాలు.

ప్ర—ప్రతి రైతుకి నుయ్యి ఉంటుందా ?

జ—ఉంటుంది. నీరు పారేచోటునుంచి land లో.

The CHAIRMAN :

ప్ర—కంటెపూడి అనే గ్రామము ఉందా ?

జ—ఉన్నది.

ప్ర—శిస్తు ఎల్లా వసులు చేశావారు ఆ గ్రామానికి ? 1887 లో ?

జ—నాకు ఆ భోగట్టా తెలియదు.

ప్ర—మీ ఎస్టేటులో వెనుకటి లెక్కలు ఉన్నయా ? 1908 వ సంవత్సరానికి పూర్వం permanent settlement దగ్గరనుంచి ?

జ—అతుకుబడి వగైరాలున్నవి. B.C.B. లున్నాయి.

ప్ర—1847 లో గ్రామ మొత్తంమీద రూ 1,544 లు శిస్తు తక్కువగా ఉంటే ఇప్పుడు చాలా ఎక్కువని రూ 1,800 లు ఉన్నాయని చెప్పినారు. ఆ శిస్తు కాదని చెప్పటకు మీకు ఆధారములున్నాయా ?

జ—లెక్కలు ఉన్నవి. దాఖలు చేస్తాము ఎస్టేటు Land Act కు పూర్వంనుంచి ఎక్కువగా లేదని చెప్పుటకు record ఉన్నాయి.

ప్ర—మీ ఎస్టేటులో పారే నదులేమిటి ?

జ—అనకాపల్లిలో శారదా ఏరున్నది. మునగపాకలో వరహానది ఉన్నది. సర్వసిద్ధి తాలూకాలోనుంచి కూడా వెడుతుంది. తాండవానది గాడిచెర్లమీదనుంచి వెడుతుంది.

ప్ర—ఏటి కాలువకు రైతులు మరమ్మతు చేయించలేదంటారు. ఈ కాల్వలు పూర్ణమైన repairs లో ఉన్నాయా ?

జ—ఏ విధమైన నీటిలోపం లేకుండా ఈ కాల్వలన్ని ఉన్నవి.

ప్ర—ఎంత ఖర్చు అవుతుంది repairs కు ?

జ—25 మొదలు 30 వేల వరకు అవుతాయి.

ప్ర—Estate Land Act రాకపూర్వము భూమి హక్కు ఎవరిది ?

జ—రైతుకు ఎప్పుడును హక్కులేదు. జమిందారుదే. ఈ రైతుకు తప్పించి మరో రైతుకు ఇచ్చుట ఉండదు.

ప్ర—జమిందారుగారికి ఎప్పుడు వచ్చింది ?

జ—1928 వ సం॥ జనవరిలో వారసత్వేన వచ్చింది. ఇంతకు పూర్వమున దివాను రాణిగారున్నారు. ఇంతకు పూర్వము లేడి గజపతిరావు రాణీగారుండేవారు.

ప్ర—ఈ ఎస్టేటు ఎప్పుడు పుట్టినదో మీకు తెలియదా ?

జ—వినికివల్ల చెప్పుటకాని నేను ఎఱగను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మేడపాటి శ్రీరాములు నాయుడుగారు ఇల్లు కట్టుకొనుటకు స్థలం యిచ్చేరు అని చెప్పినారు. దాని విషయమై మీరునా చెప్పగలరా ?

జ—ఇల్లు కట్టుటమాని ఎత్తైన్మెంటు మొదలు పెట్టినారు. ఇందరులకు అమ్మడం ప్రారంభించారు. Estate వారువారిమీద action తీసుకొన్నారు.

Witness No. 72. Vizagapatam. 13th January 1938.

Oral evidence of Mr. Vallabhajyosula Venkatanarayana, son of Narayanappa, aged 50, cultivator, Koorada village, Koorada Kondayyavalasa.

The CHAIRMAN :

ప్ర—ఎన్ని గ్రామాలు.

జ—రెండు గ్రామాలు కూరాల కొండయ్యవలస పూర్వీకులవల్ల ఆమెకు దఖలుపడినది. నాకు తెలిసిన దగ్గరనుంచి ఆ పేరుతోయున్నాయి. రూ 1,800 లు రాబడివస్తూంది ఆ గ్రామాల మీద.

ప్ర—ఎంత మంది రైతులున్నారు ?

జ—కూరాడకు మెరకకు పల్లానికి 60 మంది రైతులున్నారు.

ప్ర—ఎన్ని ఎకరాల భూమి?

జ—సుమారు 350 ఎకరాలు ఉంటుంది కూరాడలో కొండయ్యవలస 400 ఎకరాల భూమి. 80 మంది రైతులుండవచ్చును. నేను కూరాడ గ్రామములో రైతుని.

ప్ర—ఏమి చెప్పడానికి వచ్చారు?

జ—మాకు చెరువులు మరమ్మతులు లేవు. కొండయ్యవలసలో చిన్న చెరువులున్నాయి. వాటికికూడా మరమ్మతులు లేవు. మనిషికి ఎకరానికి ఆ 2 లు చొప్పున repair వేశారు. కాని మరామత్తు లేవు దానికి వచ్చే కొండ గడ్డ ఉంది. దానికి కట్టుకట్టలేదు. కలెక్టరుగారికి అర్జీ యిచ్చేము. ఆయన తనికీచేయించారు. మరామ్మత్తుచేయించమన్నారు. కానిచేయించలేదు. 37 లో మరల కో Petition ఇచ్చాము. అది pending లో ఉంది. ఒక పెద్ద పొరంబోకు ఒకసాహుకారికి అతుకుబడిచేసి ఈ చెరువులోయుండే కాలవకూడా అతనికి యిచ్చాడు. అసలు మాకు నీరేయుండదు. అయినప్పటికి ఆతనికి యిచ్చారు. పల్లం రేటు రూ 10 లు మెరకకు కూడా రూ 10 లు నాకు సుమారు 5, 6 ఎకరముల భూమి ఉంది. అంతా పల్లం మెట్టులేదు. నేను శిస్తు క్రింద బాకీ యున్నాను. మరమ్మత్తు చేయించకపోవడంచేత మేము రైతులందరము కలసి మరమ్మతుచేయించుకొన్నాము ఆ డబ్బు యివ్వలేదు గనుక శిస్తుబిగ బట్టాము. సుమారు 4, 5 సంవత్సరాలనుంచి శిస్తు నేను యివ్వలేదు. మా జమీందారికి విశాఖపట్టణములో ఉంది.

ప్ర—ఇతర తగాదాలున్నాయా?

జ—ఏమీ లేవు. మరమ్మతు తక్కువ. వేరే తగాదాలు లేవు.

ప్ర—గవర్నమెంటు భూములకు మీ భూములకు ఎల్లా ఉంటుంది రేటు? మీ ప్రక్కల ఏమి భూములున్నాయి.

జ—మా ప్రక్కన విజయనగరం సంస్థాన భూములున్నాయి, విజయనగరం సంస్థానం భూములకంటె మా భూముల రేటు ఎక్కువ.

Witness No. 73. **Vizagapatam.** **13th January 1938.**

Oral evidence of Mr. Kavu Narasinga Rao, son of Yarakayya, aged 40, goldsmith, Nallapalli village, Srungavarapukota taluk.

The CHAIRMAN:

ప్ర—ఏమిటి సంగతి?

జ—50 ఏండ్ల క్రితము ముకుందపురము దగ్గర ఒక గట్టు కట్టించినారు. 25 వేలు జనసంఖ్యగల గ్రామాలు 20 వేల సుమారు మెట్ట పల్లం భూములు. మహారాజాగారికి చెల్లే శిస్తు 40 యేల సుమారు. శారదా విటిక్రింద కాలువ 50 సంవత్సరాలక్రితముండేది. ఆ కాల్వ గట్టువేసినది. తరువాత repairs చేయలేదు. 50 సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరము మహాజర్లు వేలకొలది వెళ్లడమే కాని repairs చేయలేదు. Estate Collector గారికి అర్జీ యిచ్చుకొన్నాము. (Presents copies) నాకు 150 ఎకరాల భూమియున్నది. మెరక 1-0-0, 5-0-0 వరకు 4-0-0, 6-0-0 వరకు, 8-0-0, 20-0-0 వరకు పల్లానికి వున్నవి. శారదా నది క్రింద ముంకుందపురం, రైనాడ వైగరా గ్రామాలు, దేవరపల్లి, చెంద్రమ్మపేట, కాశీపురము Seethammapata నాగయ్యపేట, పెద్దనందిపల్లి గ్రామాలన్ని యీ విటికట్టక్రింద ఆధారమైన గ్రామాలు ఇటికట్టు కట్టకపోవుటచేత 50 ఏండ్లనుండి Rangoon కి, Natal కి మధ్య వయస్సువారంతా వెళ్లిపోయి అక్కడ కూలిచేసుకొని యిక్కడ కుటుంబాలకు కొంత పంపుతున్నారు. 4, 3 వేలమంది వెళ్లిపోయినారు. 20 గ్రామాలలోనుంచి అక్కడనుండి మహారాజావారి శిస్తు పంపుతున్నారు. ఈ విటిగట్టు కడితే మతి 25 వేలమందిని provide చేస్తాయి. ఈ గ్రామాలు 1902 లో మహారాజాగారు గవర్నమెంటు సర్వే చేయించారు. పలుకుబడి కలిగిన రైతుకి 1 మొదలు 5 వరకు మెట్ట రేటు ఉన్నది. చెరువుక్రింద భూములకు 8 నుంచి 14 రూపాయలున్నా పలుకుబడి లేనివారికి ఎక్కువ రేటు పడినది. సవరణచేయమని అడుగుటకు తగిన education లేదు. అడుగుచున్నారు. ఈ లోపుగా ప్రజాహి ప్రభుత్వం వచ్చింది గనుక మనవిచేసుకుంటూన్నా. క్వీటురెంటు జాయింటు పట్టాలవల్ల చాలా యిబ్బందులుగా వున్నాయి గనుక రిసర్వే చేయించి ఎవరి భూమివారికి విడదీయాలని కోరుతున్నాము. మామీద మహారాజావారు దావా చేయించారు. సక్రమంగా సొమ్ము చెల్లించేవారిమీదకూడా దావా చేసారు. ఒక రైతుమీద ఆ శిస్తు వసూలు చేయించడం జరుగుతోంది. పన్ను ఎవరిదో వారివద్ద వసూలు చేయించడం చాలా అవసరం.

Agricultural purposes కోసం కలప తెచ్చుకొనుటకు బండికి 1-4-0 వసూలు చేస్తూన్నారు. అట్లా పుచ్చుకోకుండా వ్యవసాయానికి సంబంధించిన పనులకొరకు free గా యిస్తే సౌకర్యముగా ఉంటుంది.

గ్రామానికి 200, 300 అవుతాయి వంటచెరకుకి సక్రమంగా పుచ్చుకోవచ్చును. దానికి రైతు లేమీ చెప్పరు. వ్యవసాయము పనిముట్లకు సరిపోయే కలప అడవిలో దొరుకుతుంది. అది free గా యిప్పించాలని కోరుతున్నాము.

202372
R
2211, 211

Witness No. 74 **Vizagapatam.** **13th January 1938.**

Orl evidence of Mr. Kilaparti Suryanarayana, son of Ramu Nayudu, aged 45, cultivation, Pothanapalli, Srungavarapukota taluk, Vizianagram estate.

The CHAIRMAN :

ప్ర—మీకు ఎంత భూమియున్నది?

జ—360-0-0 ల పట్టా ఉంది. పల్లం 26 ఎకరాలుల చిల్లర మెట్ట 22 ఎకరాలు ఈ భూములకు నీటిప్రవాహము లేదగట్టు కట్ట కొట్టివేయుటవల్ల భూముల పంటలు పోయినవి. కలెక్టరుగారు తనిఖిచేశారు. గట్టు కట్ట 23 లో కొట్టేసింది. జిల్లా కలెక్టరు ముచ్చ వక form లో పంపతున్నారు. పండినాము 1928 లో రిమిషన్ మెంటు వచ్చింది. Sambayya కలెక్టరు క్రింద తనిఖిశానేరు.

32 లో మరల అర్జీ పెట్టినాము. కలెక్టరుగారు స్వయంగా తనిఖిచేసినారు. 33 సంవత్సరాలలో ఒక అర్డరు పంపాలు కట్టించవలసినదే అని అర్డరు వున్నది. కట్టించినపుడు మీకు సదుపాయముచేసి శిస్తులు తగ్గించమని చెప్పారు. M. Narisham Pantulu గారు కలెక్టరుగా నున్నప్పుడు అర్జి పెట్టినాము. కాని ఏమీయు ప్రకారము జరుగలేదు. సర్కారుకు బాకీపడి గ్రామం అంతా షావుకార్ల అధీనంలో పడిపోయింది. మాకు డబ్బులేదు. నా పట్టా ఈ మధ్య ఒక భూమి పోయింది. వేలంపెట్టి షావుకార్లు కట్టుకున్నారు. 13 ఎకరాల 50 సెంట్లు 400-0-0 పోయింది. 10 గరిశల పంటవచ్చేది. ఎకరము 500, 600 వరకు అమ్ముచున్నది. 4 వేలు కొలున్నది. మా గ్రామానికి డిక్రీ అయింది. (Files a copy) 10 గ్రామాలకు పాడుతుంది. ఈ గట్టుకట్టునీరు. ఈ మధ్య లక్కవరపు కోటలో A, B జమాబందీ జరిగినది. చిలకలగట్టుని Irwin దొర కట్టించారు. అది కొట్టుకు పోయింది.

ప్ర—మరల ఒక చార్జి యిచ్చి చూడండి ఏమి చేస్తారో?

జ—మా మంత్రిగారికి అనగా Viswanadhan పంతులుగారికికూడా అర్జీ యిచ్చుకున్నాము. మాకు ఏమీ ఉపకారము జరుగలేదు. ప్రత్తి చేను వెలుగులు పెట్టుటకు రిజర్వులోనుంచి ఒక బండికండ తీసుకొనటకు ఇచ్చేవారు. గడ్డి మేటిమీద వేసుకోడానికి సర్వే అయినతర్వాత 1302 దగ్గరనుంచి వేస్తున్నారు. Forest అంతా రిజర్వు చేసేరు. మా పుణ్యగిరి మొదలు అనంతగిరివరకు యున్నది. సంవత్సరంలో ఒక నెల మమ్మల్ని తెచ్చుకోనిచ్చేవారు. ఇప్పుడు క్రొత్త అమావాస్యకు దున్నుకొనుటకు వెదురుముక్కకూడా తెచ్చుకోడానికి వీల్లేదు. నాలుగుబళ్ల కంప నాలుగు బళ్ల కొయ్య నాగలి మేడికి అనుగ్రహిస్తే బ్రతుకుతాము.

Witness No. 75. **Vizagapatam.** **13th January 1938.**

Oral evidence of Mr. Pydi Varahalu, son of Papayya, cultivation, Fareedpeta, Perdavari estate.

The CHAIRMAN :

ప్ర—మీరు చెప్పే సంగతులు యిందులో వ్రాశారా?

జ—వ్రాసినాము. (files a petition).

ప్ర—కాగితాలకు సంబంధించిన విషయాలు చెప్ప మిగిలింది చూచుకుందాము?

జ—4, 5 పట్టాలకు సంబంధించిన రశీదులు 4 నెంబరు ఫరీదుపేటది. రూ 90 లు శిస్తు ఉండేది. రూ 238-12-6 లు అయినది. సర్వే అయిన తర్వాత నె 5 రు. రూ 38 లు శిస్తు వుండేది. దీనిలో ఇద్దరన్నదమ్ములు అందువల్ల రెండు భాగాలైంది. సర్వే అయిన తర్వాత (filed కౌలు వసూలు Book) మెట్టకు రూ 11 లు ఉంది. పల్లానికి రూ 16 లు ఉంది. ఈ పట్టాలో నె 17 రు పట్టా నుద్దాడి 26 గురు ఉన్నారు. ఈ పట్టాలో దీనికి 4 గురు కట్టేవారు రూ 28 లకు వ్రాయించుకొన్నారు.

ఒకడిచేత ఒక్కొక్కడికి ఇప్పుడు కౌలు 26 గా హద్దులు తగిలినటుల పెట్టియిచ్చారు. 200 ఎకరములు భూమి బంజరులుగా యుంచుకొన్నారు. ఇవి 1300 దొరకలేదని వేలం వేయించారు. అందులో ఈ 26 గురిలో ఒక్కొక్క Village దగ్గర ఒక రవుతుకు 4 కుమారులు. ఆ నలుగురిలో ఒకడిచేత రూ 20 లు క్రోతగాక దఫా వ్రాయించుకొన్నారు. ఆ ప్రకార వున్నదని వ్రాయమని తంటాలుపెట్టుతున్నారు. అంతా 10 మంది వ్రాశారు. 10 గురు వున్నారు. Ponnada Sher Muhammad Puram బుడుమూరు. అచ్చమ్మ దగ్గరనుంచి జగ్గారావుగారికి వచ్చింది. కుమారుడికి విల్లు తీశారు. తిరిగి భాకోజీ రావుగారికి యిచ్చినారు. Visvanadam పంతులుగారు Manager అను పెట్టి నడిపించుచున్నారు. జగ్గారాయణంగారు బుడమూరుకు ఒకటి Sher Muhammad పురంనకు ఒకటిగడ్డ కట్టించుతామని ఏర్పాటు చేసినారు. సర్వేకాలంలో ఒక దొరను తెచ్చినారు. Estimate అవుతుంది కొలుస్తున్నారని చెప్పినారు. సుమారు 200 ఎకరముల భూమి. పొన్నాడ, బొంతలకోడూరులో భూమి ఏవిలో కలిసిపోయింది. దమ్మిడీ తగ్గించలేదు, శిస్తులో కట్టమంటారు. వారు కట్టలేదు. అమీనుగారు వారిని తన్ని తీసుకువెళ్ళినారు. కేసు పెట్టనారు. 18 వాయిదా ఏమి చేస్తారో తెలియదు. 23 వ సంవత్సరములో పెద్ద వానగాలి వచ్చినది. చెరువుగట్టులోపలకు తాకుంది. నేటివరకు మరమ్మతు లేదు. గట్లు ఉండేగదా పంటలు పండేది. Eastate land Act Bill పాసవుతుందని 30 ఏండ్ల క్రితం 5 సంవత్సరములు చిలకా వ్రాయించుకొన్నారు. జాస్తీ కట్టినారు.

ప్ర—నీకు కావలసినది ఏమి?

జ—అందులో వ్రాశాను. గండికోట వెంకమ్మగారిని పొన్నాడలో ఒక పొలం యిప్పించినారు. చెఱువులో నీరు యివ్వలేదు. 2, 3 అర్జీలు యిచ్చుకున్నాము. శిస్తు కట్టలేదు. పల్లం రేటు క్రింద శిస్తు వ్రాశారు. ఇవ్వక పోతే దావా చేస్తానన్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—నీకు పొలం ఎంతుంది?

జ—10 ఎకరము లుంది.

ప్ర—మీరు రైతుకు ఇస్తారుకాదూ?

జ—నాకు స్వంత వ్యవసాయము.

ప్ర—మీ గ్రామములో ఎవ్వడైనా భూములమ్ముతారా?

జ—లేనివాడు అమ్ముకోక ఏమిచేస్తాడూ.

ప్ర—పల్లం రేటు ఎట్లా ఉంటుంది?

జ—వేరుసెనగ బాగా ధర ఉన్నపుడు 80, 90 వున్నప్పుడు రయితుకు డబ్బు వుండేది. అప్పుడు ఎకరం కూ 200 లకు పల్లం కొనేవారు. ఇప్పుడు 150, 125 లోపలేకాని ఎక్కువ లేదు. వేరుశనగ వేసే మెట్ట భూమి ఆలాగే కొంటారు.

Mr. M. PALLAM RAJU:

ప్ర—ఎస్టేటులో కాలువలు మరమ్మతు చేయించుటలేదు?

జ—ఎస్టేటుకు కాలువలు లేవు చెఱువులు మరమ్మతు లేమిలేవు. వర్షంపడితే అన్ని దిక్కులనుండి నీరు వస్తుంది.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—పొగతోట వేస్తాడు కాదూ?

జ—ఆ పొగాకు కాలము. పదలం పొగాకులే వీశదు అగ్గికావాలి.

ప్ర—మిరప తోట వేసే భూములు ఏలా అమ్ముతారు?

జ—ఎకరం రూ 200 లు.

ప్ర—శిస్తు ఎట్లా?

జ—ఎకరానికి రూ 18 లు.

Witness No. 76. **Vizagapatam.** **13th January 1938.**

Oral evidence of Mr. V. V. Subbarayudu, son of V. Subbarayudu, Inamdar, Taruva Agraharam, Veeravilli taluk.

When questioned by the Chairman, Mr. Subbarayadu said that it was a great injustice to the inamdars to be included in the Madras Estates Land Act of 1908. The Madras Inams Bill hit the inamdars very hard. He appealed for the repeal of the Inams Bill and also to see that they were not classified along with proprietors within the meaning of the Madras Estates Land Act. Even in the matter of revenue collection, the inamdars were in a difficult position. If the kudivaram rights had been with them still, they could collect their dues without any difficulty.

Replying to the questions of Mr. A. Rangaswami Ayyangar, the witness replied that when the kudivaram rights vested in the hands of the inamdars, there was no need to go to a Court of Law. They could eject a tenant at any moment.

The CHAIRMAN:

ప్ర—ఏ ఎస్టేటు మీది?

జ—జయపురం ఎస్టేటు మాది. మేము కట్టుబడి జోడీ కడతాము.

ప్ర—ఏమి చెబుతారు మీరు?

జ—మేము Inam Legislation వస్తుందని అను కోలేదు. I am the senior proprietor and major Agraharamdar. మునిస్వామి నాయుడుగారు ఏదో amendment తీసుకువస్తున్నారు. అవి తీసి కొత్త (c), (d) అని పెట్టినారు. రహస్యంగా చేసారు. మేము వినలేదు. Select Committee లో ఆసమస్యలేదని Planters Association వారు Object చేసారు. Whole యినాం Villages కు తీసుకువస్తారని భయపడి మా శ్రమాలన్ని చెప్పుకొన్నాము.

Lord Stanley గారివద్దకు Deputation వెళ్లినాము. (He spoke in English for some time—Afterwards again speaking in Telugu) political గా మాకు ఏమి పేచీలేదు. Legal గా చూచుకుంటే కూడా ఏమి హక్కు లేదు. ప్రివీ కౌన్సిలు తీర్పునుబట్టి ఎస్టేటు land Act యినాములకు వర్తించదు. గనుక ఒకవీసము రూ 2,500 లు కొన్నాను. చాలా ధరలుపెట్టి కొనుకున్నాము. నాకు సర్వే experience లేదు. వీసం అంటే ఇక్కడ ఎకరాల లెక్క లేదు. వీసం అనే land కూడా ఒకచోట వుండదు. (He continued in English afterwards).

Witness No. 77. **Vizagapatam.** **13th January 1938.**

Oral evidence of Mr. Dadi Nookineedu, son of Nookayya, aged 35, cultivation, Rayaparajupeta, Veeravilli taluk, Vizianagram estate.

The CHAIRMAN :

ప్ర—నీకు ఎంత భూమి ఉంది?

జ—నాలుగు ఎకరాలు వుంది. ఎకరానికి రూ 22-8-0 లు కట్టుచున్నాము.

ప్ర—ఎక్కువ అంటావా?

జ—చెరువుకు మరమ్మత్తు లేదు. ఏటికాల్వకి చెరువు క్రింద భూమిలేకుండా మరమ్మత్తు లేదు. చాలా ఎక్కువ రేటు బాబూ.

ప్ర—ఎంత పండుతుంది నీకు?

జ—రెండు పుట్లు పండుతుంది. ఈ సంవత్సరం చెరువు క్రింద ఊడవలేదు. కాల్వక్రింద ఊడిస్తే మరిపోయింది కాల్వలో నీరులేక గవర్నమెంటు రేటు ప్రకారము యేర్పరిస్తే సరిపోతుంది. మరమ్మతులు జేయించమని కోరుతున్నాము. గ్రామంలో మంచి బావి లేదు. త్రాగుటకు నీరులేదు. అంతకాలంనుంచి గ్రామానికి 3 మైళ్ల దూరంలో వున్న గడ్డలో చలమదీసి ఆ నీరు త్రాగుచున్నాము. నుయ్యిత్రవ్వితే ఏడు నిలువులలో పడుతుంది.

The Committee adjourned to meet again at 11 a.m. on 16th January 1938 at Rajahmundry.

The Committee met at the Museum Hall at Rajahmundry at 8-30 a.m. on the 16th day of January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. Mahaboob Ali Baig.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. P. S. Kumaraswami Raja.
The Zamindar of Mirzapuram.

Witness No. 78. **Rajahmundry.** **16th January 1938.**

Oral evidence of Mr. Dokka Râmabhadrudu, son of Dokka Subbarayudu, aged 35, cultivation, Lankala Gannavaram village, Pulivala tana, Pittapur estate.

నేను మెమోరాండం దాఖలు చేయలేదు. మా భూములు లంకలగన్నవరంలో ఉన్నవి. పల్లం భూమి 10 ఎకరములున్ను మెరకభూమి 6 ఎకరములున్ను ఉన్నవి లంకలగన్నవరం గ్రామంలో No. (1) పట్టాలో 8/1 నెం. 1 యెకరం 6 సెంట్లు యింకొక నెంబరులో 6 యెకరాలు 6 సెంట్లు. 24 నెంబరులో 21 ఎకరాలు 31 సెంట్లు యివి అంతా 1916 లో నదీపాతం అయిపోయినవి. 1926 వ సం॥ నాటికి పూర్తిగా విరిగిపోయినది. 1933 వ సం॥ వరకుకూడా పన్నులు యిచ్చుకుంటూ ఉండినాను. 1930 తరువాత ధర పడిపోవటంవల్లను, సరిగా పండకపోవటంవల్లను, యెస్టేటువారిని రెమిషన్ యివ్వవలెనని అర్జీలు పెట్టుకున్నాను. విడుదలకు అర్జీ పెట్టుకొనవలయునని యెస్టేటువారు అనేక అర్జీలు పెట్టిన తరువాత జవాబు వ్రాసినారు. తరువాత బలవంతముగా నాదగ్గిర చిన్న కాగితముమీద సంతకము తీసుకొని Relinquishment deed వ్రాసుకున్నారు. పన్ను యివ్వకపోయిన తరువాత ఆభూమి యావత్తుకూడా వంద, రెండువందల ఎకరములకు పెరిగిపోయినది. విరిగిపోయిన భూమి అంతయును తిరిగి మంచి భూమి అయినది. నాకు ఆభూములను తిరిగి యిప్పించవలెనని ప్రార్థించుచున్నాను. నేను ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఎస్టేటువారు జవాబు ఏమిన్ని యివ్వలేదు. 12 పిటిషన్లు పంపుకున్నాను. నాది లంకభూమి. ఏటిమధ్య లేదు. దీనికి ఒడ్డు భూమి అంటారు. ఒడ్డున వుండినా భూమి పూర్తిగా పడిపోయినది. 20 యెకరముల భూమి అంతపోయి తిరిగి వరదలువచ్చి వంద ఎకరాలకుపైగా పెరిగిపోయినది. 1924 వ సం॥ నాటికి విరిగిపోయినది. నదీపాతము పూర్తిగా అయిపోయినది. అప్పటికిన్ని 1933 వ సం॥ వరకున్ను పన్నులు మామూలుగా కట్టుతువచ్చినాను. ఎప్పుడైనా తిరిగి నదిలో వరదలువచ్చి తిరిగి మెరక వేస్తుందేమోయని పన్నులు యిచ్చుకుంటూ వచ్చినాను. భూమి సాగుబడిలో లేకపోయినా యిస్తూ వచ్చినాను. ఎవరున్నూ అడుగలేదు. నేనుకూడా ఆక్షేపించలేదు. రెమిషన్ యివ్వండి అని 1937లో అడిగినాను. నాదగ్గిర అర్జీల నకలు లేదు విడుదల దరఖాస్తు వ్రాసియిచ్చినాను గనుక నాకాభూమిని తిరిగివ్వలేదు. 1933వ సం॥లో Government వారు 2 లక్షల రూ॥లు ఖర్చుపెట్టి ఏటికి Revetment Baking చేశారు. 1933వ సం॥లో దైవాకమువలన భూమి తిరిగి మెరక వేసినది. 200 ఎకరాలకు పెరిగినది. Government వారు యిలాటి కేసులలో Sympathy చూపించి అలాటి భూములకు తిరిగి ముందుపొందినవారికే యిస్తారు.

To questions put by Mr. Mahaboob Ali Baig, the witness said : " Relinquish."

చేసిన తరువాతకూడా శిస్తులు కట్టినాను. Government లో శిస్తులు తీసుకోరు. దరఖాస్తులు రెమిషన్‌కు పెట్టుకున్నారు. నాకు ఆభూమిని యివ్వకపోయినతరువాత దరఖాస్తు పెట్టుకున్నాను. రెమిషన్ యివ్వలేదు. భూములనుకూడా యివ్వలేదు Sympathy చూపించే యివ్వవలెను. నాకు ఏలాటిహక్కు లేదు. నాదగ్గర రసీదులు లేవు నేనుతీసుకొనిరాలేదు. వెతికి చూస్తాను. దొరికినయెడల దాఖలు చేసుకుంటాను.

The witness filed a copy of his petition విడుదల దరఖాస్తు సృష్టింపబడినదేకాని నేను మనఃపూర్వకముగా యివ్వలేదు. నేను వ్రాసుకున్న Relinquishment ను accept చేసినామని యెస్టేటువారు నాకు తెలియపరచినారు. పన్ను పుచ్చుకుంటూ నాకా భూమిని యివ్వలేదు Deputy Collector Court లో దావా చేసినాము. యిప్పుడు సివిలు వ్యాజ్యములోనున్నది. యెస్టేటువారు నామీద దావా చేసినారు. Collector వారు Relinquishment దరఖాస్తు చెల్లతగినది కాదని తీరుచేసినారు. Judgment copy ని దానాపట్టాను దాఖలు చేస్తున్నాను. విరిగిపోయిన భూములు తిరిగి మెరకవేస్తే తిరిగి యిచ్చేమామూలు వున్నది. గవర్నమెంటువారు యిస్తూవున్నారు. యెస్టేటువారు కూడా యిస్తారని వినికిడిఉన్నది. నాకు బాగుగా తెలియదు. మాకు హక్కులేదుగాని యివ్వడము మామూలు. 1930 వ సం॥ లో విరిగిపోయినా 1933 వరకు కూడా శిస్తులు యిస్తూవచ్చినాను. తిరిగి మెరకవేస్తే నాకే యిస్తారని యిస్తూవచ్చినాను, నాకివ్వకపోయినతరువాత రెమిషన్ యిస్తారని పిటిషను పెట్టుకున్నాను. రశీదులు నాదగ్గరలేవు. ఎస్టేటువారి Account లే సాక్ష్యము. మామూలుగా రశీదులను మునసబులు యిస్తారు. ఆ రశీదులు నాదగ్గరలేవు. చూచి దొరికినయడల దాఖలు చేస్తాను.

లంకల గన్నవరంలో ఎకరానికి రు 20 శిస్తు వున్నది. ఇసుక భూమిగనుకపన్నుకు పంటరావడంలేదు. నా భూమిలో పంట పండకపోయినప్పుడు మామిడితోట వేశినాను. 200 మామిడిచెట్లు ఉన్నవి. మెరక భూమికి 7-0-0 అయివున్నవి. పన్నులు తగ్గిస్తేగాని సరిపోదు. చాలాదండు గలువస్తున్నవి. ప్రాతగన్నవరం గ్రామంలో శిస్తులు ఎక్కువగానున్నవి. అది Aqueduct దగ్గరనే నున్నది.

నేను మామిడితోటవేసి 5 సం॥లు ఐనవి. యీ సంవత్సరం పూలు కావడానికి ప్రారంభించినది. He filed a document in support of his.

నాభూమి గోదావరి ఒడ్డు మెరకభూమి. పన్నులను తగ్గించవలెనని గవర్నమెంటువారిని ప్రార్థించుచున్నాను.

ఇంతవరకున్ను యెకరానికి రూ. 20-0-0 ర్పులు యిస్తూన్నాను. పండకపోతే రెమిషన్ యివ్వవలెనని అర్జీలు పెట్టుకున్నాను. రెమిషన్ యివ్వలేదు. భూములను శిస్తులు యివ్వకపోతే అనేకసార్లు జప్తులు చేసినాము.

యీ భూములు మాతండ్రుల కాలంలోనుంచి మా స్వాధీనములో వున్నది. భూమిలో అమరకం రాలేదు. కాబట్టి శిస్తులు చెల్లించనప్పుడు జప్తుచేసేవారు. యితరా భూములలో వచ్చేపంటను అమ్మి శిస్తును చెల్లించుచు వచ్చినాము. మా గ్రామంలో తరచుగా జప్తులు జరుగుతూవుంటవి.

సంవత్సరానికి 5-6 దిబ్బలు వేస్తూ వుండును. పన్నులు బకాయిలు అవుతాయి. తరచు జప్తులు జరుగును.

మామిడిచెట్లు వేసినతరువాత సరిగా శిస్తులను చెల్లించుచున్నాను. బకాయిలేదు. "మామిడితోట" వేయడానికి పూర్వము ఆ భూమిలో పంట జప్తులయినట్లు నాకు జ్ఞాపకము లేదు.

మామూలుగా ఆ భూములలో ఉలవలు చల్లుతారు. పచ్చగడ్డి మొలుస్తుంది. పచ్చగడ్డిని కోసుకొనుటకు యిస్తాము. మామిడిచెట్లు వేసినతరువాత యీ 6 ఎకరములకు యెకరానికి 20/- చొప్పున రూ. 120/- చెల్లిస్తూ వున్నాను. ఎంతపండినా యీ సం॥ రం యింకా బకాయివున్నది. అయితే యింకా జప్తు చేయలేదు. బకాయి వుంటే యితర ఆస్తులను జప్తుచేస్తున్నారు. యితరవి వేజును జప్తుచేస్తారు.

చుట్టుప్రక్కన భూములకు గవర్నమెంటువారు 5-6 రూ. లు సిస్తు వసూలు చేస్తున్నారు. మా గ్రామం దగ్గరగా పిఠాపురం ఎస్టేటువారుతప్ప యింకొక ఎస్టేటు ఏమియునులేదు. నాభూమికి 1½—2 మైళ్ల దూరంలో గవర్నమెంటు భూములున్నవి, Government భూములకు 5-6 రూపాయలు శిస్తులు విధిస్తూవున్నారు.

మా యెస్టేటువారు భూములకు సరిగా పట్టాలు యివ్వడంలేదు. Joint పట్టాలు చాలావున్నవి. ఎంతమంది దరఖాస్తుపెట్టినా జాయింటు పట్టాలను విడదీయడంలేదు. మా భూమికి ముగురు జాయింటు పట్టాదారులు వున్నాము. ఎన్ని దరఖాస్తులు పెట్టుకొన్నా విడదీయలేదు. చివరకు Lawyer Notice కూడా యిచ్చినారు. దానికి జవాబు 6 మాసములు తరువాత యిచ్చినారు. నేను Notice యిచ్చిన తారీకు 24-2-37. Notice was exhibited. జవాబులో పట్టా మొత్తంమీద భూమి ఎంతవున్నదో దానికి ప్రతి ఒక్క యెకరానికి 1-0-0 యిస్తే విడవేస్తామని ప్లీడరుగారికి జవాబు యిచ్చినారని ప్లీడరుగారు చెప్పినారు. ఒక్క ఎకరానికి 1-0-0 విడదీయడానికి అయ్యేఖర్చు. మొత్తము 20 ఎకరాలమీద రూ. 20-0-0 లు యిచ్చుకోవలసినదే. రూపాయలు కట్టిన తరువాత ఆలోచిస్తామన్నారు. ఈ జవాబు యివ్వడానికి 6 మాసము ఐనది. మా వక్కీలు కానూరు సోమేశ్వరరావుగారు. 4-5 మాసములక్రింద చెన్నపట్నమునకు వెళ్లిపోయినారు. నెల రోజులకుముందే జవాబు వచ్చినది. వారి గుమాస్తాగారు యీ సంగతిని నాతో చెప్పినారు.

నాకు పట్టాభూమి వున్నది. 9 ఎకరాలు వున్నది. దీనికి రూ. 70 పన్ను చెల్లిస్తూవున్నాను. వ్యవసాయం చేయుడంలేదు. 900 చిల్లర బకాయిలో పడినది. అది Joint పట్టాలో వున్నది. ఎస్టేటువారు వేలంవేసినారు. ఎవ్వరూ యివ్వకపోతే మాకుటుంబములో వసూలు చేసినారు. Sale లో ఎస్టేటువారే వేలంపాడి ఆభూములను తీసుకున్నారు. ఆభూమి మాపట్టాలోనుండి నా మేమెప్పుడును అనుభవించలేదు. మాభూములను వేలంపాడి వసూలుచేసినారు. (8) వందల చిల్లర వసూలుచేశారు. జాయంటు పట్టాలవల్ల కల యిబ్బందులివి. మీకు తెలియపరచుకొంటున్నాము. మా స్వాధీనంలో లేకపోయినా మా అనుభవంలో లేకపోయినా మాపేర యెస్టేటువారు లెఖ్కలు వ్రాసుకొని జాయింటు పట్టాలో వున్నది గనుక వసూలుచేశారు. కొందరు పూరి కేవున్నారు. ఏమీ చేయలేక మేము 3 మాట్లు Rajahmundry Deputy Collector కోర్టులో వేశినాము.

కరణంగారు సాక్ష్యం యిచ్చినారు. Deputy Collectorగారు జాయింటు పట్టాలమీద Liability వున్నదన్నారు. ఆ ప్రకారం వసూలు చేశారు. యీదావాకు సంభంధించిన కాగితములుగాని Judgment గాని నావద్ద లేవు. మా ప్లీడరుగారివద్ద వున్నవి.

లంకలగన్నవరంలో 24/2 నెం. పట్టాభూమి Conservancy Department వారి స్వాధీనంలో వున్నది. యిక్కడ 5 ఎకరములు 14 సెంట్లు నదీపాతం అయిపోయినది. 1916 సం॥ రానికి పూర్వం, మళ్లీ 1933 సం॥లో భూమి పెరిగిపోయినది. పన్ను యిచ్చుకుంటూనే వున్నాము. Government యినాములలో పన్ను పడిపోయినదిగాని మేము మొదలంటా యిచ్చుకుంటూవున్నాము. విశేషము పన్ను లేదు. ఎకరానికి 5 అణాలు మాత్రమే. నేను రశీదులు తీసుకోనిరాలేదు. ఎస్టేటు కర్ణంగారు రశీదు యివ్వవలెను. వసూలుచేసేవారు వారే. పన్నుమాత్రం వసూలు చేసారుగాని రశీదులు యివ్వడంలేదు. లంకభూమిలో దుబ్బపట్టి కసువు మొలుచును. కసువు కోయడానికి ఆటంకం పరచినారు. భూమి మా స్వాధీనంలో లేదు. యెస్టేటువారి స్వాధీనంలో వున్నది. 34 సం॥లనుండి స్వాధీనం కాలేదు. పశువులకు దానిలో మేపనియ్యకుండా చేశారు. ఆటకాయించినారు.

Government కు Quit rent యిస్తూవున్నాము. ఎకరానికి (5) అణాలు యిస్తాము. యినాం భూమిలోనుండి వసూలు చేయబోతే, Quit rent లను కర్ణంగారు ఎవరికి యిస్తారో తెలియదు.

Questioned by the Rajah Sahib of Mirzapuram, the witness stated:

"ప్రాతగన్నవరం గ్రామంలో గవర్నమెంటు తీరువ యిచ్చుకుంటున్నాము. యీమధ్య తీరువా ఎక్కువ చేయలేదు. 1887 సం॥నుండికూడా ఎక్కువ చేసినట్లు నాకు తెలియదు. ఇప్పటికి 35 సం॥లపైనుండి కూడా శిస్తు ఎక్కువ చేయలేదు. నాకు జ్ఞాపకము వచ్చిన తరువాతనుండి ఎక్కువ చేయలేదు. యీ భూములకు పట్టా ఎప్పుడు యిచ్చినారో తెలియదు. ఎస్టేటు వారామధ్య 0—2—0 ఎక్కువ శిస్తు వేసిన సంగతి నాకు తెలియదుగాని కొందరు దావా చేశారు గనుక విన్నసంగతిని చెప్పుచున్నాను. నేను యెస్టేటు గ్రామం రైతులతరుపున సాక్ష్యము యిస్తున్నాను. నా మామిడితోట ఫలసాయమునకు వచ్చినది. 6 ఎకరముల భూమి, ముందు ఎంత శిస్తు యిచ్చినది యిప్పుడెంత యిస్తున్నానూ నాకు తెలియదు. అయితే మారలేదు అనే సంగతిమాత్రం తెలుసును. బకాయిపడడం వున్నది. శిస్తులు యీ సంవత్సరం బకాయిపడింది. అంతవరకు బకాయిలేదు.

లంకలగన్నవరం గ్రామం భూముల విషయములో కలక్టరుగారికి పెటిషనులు పెట్టుకున్నాము. శిస్తు తగ్గించవలెనని ఎస్టేటువారికికూడా పెట్టుకున్నాము. పిటిషనులు స్వయముగా పెట్టుకున్నాము. యిక్కడ నఖలు లేవు.

నేను యితర శిస్తులు Rs. 150 చెల్లించుచున్నాను. 200 ఎకరాలు వేలంపాటలోనున్నది. యిప్పుడు నాకు మాత్రం ప్రాతభూమిని యివ్వలేదు. రైతుభూమికి కొన్నిచోట్ల Rs. 150 యెకరానికి శిస్తువున్నవి. నేకా భూమికి లంకభూమికి ఎంత శిస్తు విధించినారో నాకు తెలియదు.

Mr. KUMARASWAMI RAJA, the witness said:

నాకు తండ్రి లేదు. నా అన్నగారు చూచుకుంటూ వుండినారు. నా అన్నగారుకూడా చనిపోయి యిప్పుడు సంవత్సరంపైగా అయినది. అప్పటినుంచికూడా నేను చూచుకుంటూవున్నాను.

Questioned by Mr. B. Narayanaswami Nayudu, the witness said:

మా ప్రాంతములలో నదీ ప్రాతంఅయిన భూముల విషయములో ఆచారం ఏమోనాకు తెలియదు. మీరు విడుదల దస్తావేజు వ్రాసియిచ్చినారు గనుక తరువాత పెరిగిన భూమి మాయిష్టం అన్నారు యెస్టేటువారు. 80 ఎకరము లున్నవి. ఎవరైనా రైతులు కోరితే దుబ్బగడ్డి కోసుకోవడానికి వుత్తరవు యిస్తారు. వులవలు దుబ్బగడ్డి తప్ప మిగతా ఫలసాయము ఏమీలేదు. యెస్టేటువారు యిప్పుడు పెరిగిన భూమిని యేమిచేశారో నాకు తెలియదు.

Questioned by the Raja Saheb of Mirzapuram the witness said:

నేను L. F. Overseer గారివద్ద గుమాస్తాగా పని చేస్తూన్నాను. రాజోలులో పని చేస్తూన్నాను. యిప్పుడు సుమారు 7-8 సం॥ ల నుండి పని చేస్తూవున్నాము.

The Committee members except Messrs. Rangaswami Ayyangar and Venkatachalam Pillai were present to-day.

Witness No. 79. **Rajahmundry.** **16th January 1938.**

Oral evidence of Mr. Dulla Venkata Bhaskara Ramadoss, son of Papa Rao, aged 30, cultivation, Indukurpet, Rampa Chodavaram limits under Ravulanka mokhasa.

మా గ్రామం కొండమోదుల రామిరెడ్డిగారి మొఖాసాలో నున్నది. వారు గుల్లంపూడిలో వుంటూన్నారు.

నాకు 100 యెకరాల భూమివున్నది. మెరక, పల్లం కలిపి. పల్లం 20 ఎకరాలున్న మెరక 78 యెకరాలు అంతా ఒక్క ఊరిలోనే ఉన్నది. ఆవూరికి గుంటవున్నది. చుట్టు గోడలున్నవి. మునుపటికన్న పన్ను హెచ్చువసూలు చేస్తూన్నారు. పల్లానికి 8-10 రూపాయలువున్నవి. గవర్నమెంటువారు 1801 సం॥లో రంప పితూరీ జరిగినతరువాత మొఖాసా యిచ్చినారు. (Copy of the Mokhasa grant was filed) అప్పుడు

రూ. 650 రూ. 668 వరకు వసూలు చేసేవారు. ఇప్పుడు రూ. 930 వరకు వసూలు చేస్తూవున్నారు. అప్పుడు యిచ్చినట్టి 211 యెకరముల భూమి యిప్పుడుకూడా అంతేవున్నది. చిట్టా చూస్తే కనబడుతుంది. అప్పుడు 668-10-0 వసూలు చేశేవారు. యిప్పుడు రూ. 938 వసూలు చేస్తూన్నారు. భూమిమాత్రం హెచ్చుఅయినట్లు కనబడదు. (A copy of the chitta was filed.) 1915 వ సం॥లో రూ. 980 వరకు వసూలుచేసినారు. పల్లానికి రూ. 8 మొదలు 10-8-0 వరకు పన్నూ వేస్తూన్నారు. మెరక భూమికి రూ. 0-12-0 మొదలుకొని రూ. 3 రూ. 4 వరకు కూడావున్నది. మా భూములమీద రేటు ఎక్కువ. గవర్నమెంటు భూమికి మాగ్రామానికి చుట్టుపట్ల రూ. 4-0-0 లేక రూ. 4-8-0 వున్నది. పల్లానికి, మెరకకు రూ. 0-8-0 మొదలు రూ 2 వరకువున్నది. ఎక్కువపంట పండేభూములు కావు, అన్నబకాయిలే, వేలంతరచు జరుగుతూవుంటుంది. మా గ్రామంచుట్టు 3 చెరువులున్నవి. కొండకాలువ యీ చెరువులకు ఆధారముగా వున్నది. చెరువును ఎప్పుడున్నూ మరమత్తు చేయరు. గర్భాల అన్నికూడా out చేశారు. చెరువుకు గండి వేశింది. నీరు వుండడంలేదు. సాగులేక పోతున్నది. (He produced a photo of the tank with its breach and explained the photo.) గండిపడి 6 సంవత్సరములు అయినది. యీ చెరువుక్రింద 40 యెకరాలు వున్నవి. నాకు ఆ గ్రామంలో గవర్నమెంటు యినాంభూములు కూడా వున్నవి. quit rent యిస్తున్నాను. ఎన్నిసారులు మరామత్తు చేయమని అర్జీలు పెట్టుకొన్నా యింతవరకు రిపేరు చేయలేదు. వ్రాసిన అర్జీలకు జవాబు లేదు. ఒక్కసారిమాత్రం ఆయకట్టు రేట్లలో పావువంతు యిస్తే చేస్తామని జవాబు యిచ్చినారు. 1934 సం॥లో యిచ్చినాము. నేను పన్నులను సరిగా చెల్లిస్తూ వున్నాను. కొద్దిగా బకాయిలువుంటూనే వున్నది. గండికట్టనారుగాని పోయిన సంవత్సరం వరదలువచ్చినప్పుడు మా గ్రామంలో కొంతభాగము కొట్టుకొని పోయినది. కాలువలు సరిగా మరామత్తు చేయడంలేదు. యీ చెరువుల విషయంలో Revenue Inspector గారు వ్రాసినరిపోర్టును దాఖలు చేస్తూన్నాను. చెరువులు రిపేరులో లేనప్పుడు Court of Wards వారు 1907 సం॥ నుండి 1910 లోగా రిపేరు చేయించినారు. 1926 సం॥ లో గండిపోయినది. ఇంకను ఆలాగే వున్నది. పట్టాలకు శిస్తు వున్నది.

దగ్గరవుండే అడవిలో మామిడి, చింత వగైరా చెట్లువున్నవి. చెట్ల పలములను గ్రామస్థులు పూరికే అనుబవించేవారు. పూర్వమునుండి అనుబవించుచూ వచ్చినారు. 1930 సం॥నుండి పట్టా యివ్వడంలో క్రొత్త షరతులను విధించి యిస్తున్నారు. Courtలో Appeal చేసివున్నాము. యింక అప్పీలులోనున్నది. High Courtలో అప్పీలులో వున్నది. హైకోర్టులో గ్రామస్థులు అప్పీలు చేశారు. క్రింది కోర్టులో మొఖాసాదారుకు అనుకూలంగా చేశారు. మాకేసులంతాకూడా కలక్టరుగారే విచారించుతారు, క్రిమినల్ కేసుకూడ జరిగింది. Fine వేశినారు ఇదికూడా Appealలో వున్నది. Court of Wards అధికారంలోనుండినప్పుడు ఆచెట్లలో హక్కువుండేది. 1317 ఫసలీలో.

Collectorగారు E.L.A. దీనికి apply కాదని తీర్పు యిచ్చినారు. కలెక్టరుగారి వుత్తరువును దాఖలు చేస్తూన్నాను.

మా గ్రామంలో చాలామంది భూములను వదలివేసి వెల్లిపోవలెనని వున్నారు. మా గ్రామంలో కోయవాలు, కాపులు, కొండవాళ్లు వున్నారు. కోయవాళ్ల భూములను కొనకూడదు, అమ్మకూడదని Law వున్నది. కలెక్టరుగారి permissionతో కొనవలెను. Agency కి E.L.A. apply కాదని తీర్పుచేసినాడు. మొఖాసాదారుడు యిష్టం వచ్చినవారికే పట్టా యిస్తారు. అందరికి యివ్వడంలేదు. వారి యిష్టము. గోదావరి Agencyలో పట్టాలు transfer చేస్తున్నారు. మా గ్రామం చోడవరంనుండి 12 మైళ్ల దూరములో వున్నది. గోకవరంలో నుండి 8 మైళ్ల దూరం. Estate Land Act ప్రకారం జప్తులుమాత్రం జరుగుతూవున్నవి. Original suit ల క్రింద దాఖలు చేస్తూన్నారు. భూమిలో అమరకం లేనేలేదు. సరిగా సాగుబడి కావడంలేదు.

మా గ్రామాలకు E.L.A. apply కావలెనండి. 1928 సం॥లోనుండి వివాదపడుతున్నాను. కాగితాలు కోర్టులోనున్నవి.

Questioned by Mr. Mahaboob Ali Baig, the witness said:

యిచ్చిన పన్నుకు రశీదు యివ్వడంలేదు. ఒక పసలీకి యిస్తే ఏపసలీకో జమకట్టుకొంటారు. తరువాత వేలం వేస్తారు. వ్యవసాయానికి పనికివచ్చే పశువులను జప్తుచేస్తారు. చెరువు మరామత్తు లేదు. గండిపడి భూమి అంతా యిసుకపడినది.

మొఖాసా యిచ్చినప్పుడు Government వారిచ్చిన సన్నదు (sannad) దాఖలు చేస్తున్నాను.

చెట్ల విషయంలో క్రిమినల్ కేసుచేసినారు. దెబ్బలాడుకున్నారు.

మా చెరువులు మరామత్తు కావలెను. మాకు E.L.A. apply కావలెను. చెరువు మరామత్తులు Governmentవారి క్రింద వుండవలెను. పూర్వము Court of Wardsలో నుండేటప్పుడు మాత్రం మరామత్తు జరిగినది. మా గ్రామంలో రెమిషన్ యివ్వడంలేదు. అర్జీలు పెట్టుకొన్నా యివ్వడంలేదు.

మా agencyలో సివిల్, క్రిమినల్ కేసులు అంతా Magistrateలే విచారణ చేస్తారు. న్యాయం కలుగడంలేదు. పెద్ద పులిని చూచినట్లుంది. (Laughter)

ఉద్యోగస్థులు వస్తే నవుఖరి చేయవలెను. వెట్టి చాకిరీ చేయించుకుంటారు. మూటలు మోయడం వగైరా పనులు చేయించుతారు. కూలీలు సరిగా యివ్వరు. రాత్రివుంటే యిస్తురు, లేకపోతే లేదు. Forestలో రోడ్డు వేయించడానికి సం॥లో 7-8 రోజులు Forest గార్డుల క్రింద అందరు పని చేయవలెను. దీనికి ఏమి యివ్వడంలేదు. 10 మందికి తక్కువకాకుండా వెళ్లుతూవుంటారు. అడవి మా గ్రామానికి 3 మైళ్ల దూరంలోనున్నది.

మా Estate ప్రక్కన పిఠాపురం ఎస్టేటు గ్రామం వున్నది. దానిలో పల్లానికి 6-8 రూపాయులు శిస్తునున్నా మెరకకు 3-4 రూపాయులు వరకుకూడా వున్నది. మావూరిలో ఎక్కువగా ఉన్నది. పూర్బయలుకూడా వున్నది. 1932 సం॥లో పొలంలోనుండి లేచిపొమ్మన్నారు. ఓకరికొకరు తన్నుకొని కొట్టుకొన్నారు. కేసు జరిగినది. 150 రూపాయలు జరిమానా వేసినారు.

To questions put by Raja Sahib of Mirzapuram, the witness said:

మా గ్రామంలో భూమికిధర, పల్లానికి రూ. 150 లేక 130 న్నా మెరకకు 50 లేక 60 రూపాయలు వున్నవి.

యీ వెట్టిచాకిరి చాలారోజులనుండి జరుగుతున్నది. Government officer ఎవరువచ్చినా వెట్టి చాకిరీ చేయవలసినదే.

To questions put by the Chairman, the witness said:

మా గ్రామంలో కొండమనుష్యులు కోయవాళ్లు, కమ్మర్లువున్నారు. ఊదురు కమ్మర్లుఅంటారు. వీరే వ్యవసానికి కావలసిన పని ముట్లను చేస్తారు. అందరు ఒక్కచోటున వుంటారు.

వెట్టిచాకిరి మొఖాసాదారునకు కూడా చేస్తూవుంటారు. కూరకాయలు యివ్వడం సామానులను మోయడం చేసారు.

చీటికి మాటికి అడవులలో తగాదాలు పెట్టుతారు. చీట్లు తీయవలెనని బలవంత పెట్టుతారు. రూ. 0-2-0 మొదలు 0-6-0 వరకు చీటి తీసుకొనవలెను. కలపకు తగినంతచీటీ తీసుకొనవలెను. నాకు పిఠాపురం ఎస్టేటులో కూడా 18 ఎకరముల భూమివున్నది. గవర్నమెంటు అడవులలోను పిఠాపురం అడవులలోను వ్యవసాయ సామానులు తీసుకొనివస్తే చీటి తీసుకోవలసిన అవసరం లేదు.

All the members of the Committee except Messrs. A. Rangaswami Ayyangar and Venkatachalam Pillai were present.

Witness No. 80. Rajahmundry. 16th January 1938.

Oral evidence of Mr. Mogali Ramamoorthi, son of Reddayya, aged 45, cultivation, Gollaprolu.

మాది గొల్లప్రోలు ఎస్టేటు. పిఠాపూరు రాజాగారి మరదలుగారు పెంచుకొన్నారు. మాయెస్టేటులో శిస్తులు ఎక్కువగా వున్నవి. మా ఎస్టేటులో 3 గ్రామాలు వున్నవి. గొల్లప్రోలు, భోగాపురం, ఇసుకపల్లె గ్రామాలు.

1899 వ సం॥నికి పూర్వం మా యెస్టేటులోనుండి శిస్తు రాబడి—రూ 3,246-2-9 లు యిందులో గొల్లప్రోలునుండి 7 వేలు, భోగాపురం 17 వేలు, యిసుకపల్లి 10 వేలు.

1937 వ సం॥ నవంబరు 24 వ తేదిన వసూలు రూ 58,120 లు శిస్తులు పెరిగిపోయినవి. ఇప్పుడు 68 సం॥లలో యింత పెరిగిపోయినది. భూమి అంతా తరిగిపోయినది. రైల్వేలకు L.F. వారు రోడ్డులకుగాను సుమారు 150 ఎకరములు తీసుకొన్నారు. దానికి యిచ్చిన రీఫండు సొమ్ముకూడా యెస్టేటువారే తీసుకొన్నారు. రైలు వేసినది నాకు జ్ఞాపకంలేదుగాని సుమారు 40 సంగలు అయినది. భూమి పెరగలేదు. అప్పటికి యిప్పుడు 150 ఎకరాలు తరిగిపోయినది. గొల్లప్రోలులో మాగాణి 16 వేల ఎకరములున్నా, మెరక 10 వేల యెకరములున్న వున్నవి. మిగతా గ్రామాలలోకూడా అదేవంతు వున్నది. ఇసుకపల్లెలో చెరువు ఒకటి వున్నది.

E.L.A. రాకపూర్వము 4 సం॥లకు ఒకసారి జాయింటుగా వంతులు, వారము వేసుకొని కుదురుచేసేవారు. 2, 3 వేల రూపాయలు ఖర్చుచేసెవారు. 1908 వ సం. పూర్వము పట్టా ముచ్చిలికాలు యివ్వడంలేదు. E.L.A. వచ్చిన తరువాతకూడ ముచ్చిలికాలు సరిగా యివ్వడంలేదు. శాశ్వత పట్టాలు ముందువుండేవి. ఇప్పుడు యివ్వడం లేదు. మూడు సం॥లకు ఒకసారిగా, కదురు యివ్వడంవున్నది. 5 సం॥ లకు ఒక్కసారిగా కూడా యిస్తారు. ముందు వంతవారాల పద్ధతి వుండేది. ఊరిలో పెత్తనదార్లును నియమించి సంవత్సరానికి 100 లేక రూ. 150 యిచ్చి వారు గ్రామాల మొత్తముమీద వసూలుచేసెవారు. గ్రామానికి రెండువేలు మూడువేలు అని ఏర్పాటుచేసెవారు. పెత్తనదార్లకు ముదరా యిస్తూవుండినారు. ఈ పెత్తనదార్లు వీళ్లు వ్రాసి ఆ వసూలు కావలసిన డబ్బును పంపకంచేయడం ఈ పెత్తనదారులే. మా భూములమీద ఎంత యిచ్చుకొనవలెనో నిర్ణయించి, మనుష్యులవారుగా, పట్టాలు వ్రాసియిచ్చేవారు. వారే వసూలు చేసుకొనెవారు. 5—6 సంవత్సరములకు ముచ్చిలికాలు వ్రాసియిచ్చేవారు. తిరిగి వ్రాయించుకుంటూ వుండినారు.

గుత్తకు యిచ్చేపద్ధతి వుండేదికాదు.

భోగాపురం గ్రామంలో నె 34 రు పట్టా భూమికి 1882 వ సంవత్సరంలో రూ 200 లు యిచ్చేవారు. 1911 వ సం॥ నాటికి 318 రూపాయలు వసూలుచేసెవారు.

He filed a comparative statement giving details of enhancement of tax.

భూమియొక్క విస్తీర్ణము ఎక్కువ కాలేదు. ఆ స్టేటుమెంటులో చూస్తే తెలుస్తుంది.

The Raja Sahib of Mirzapuram wanted the comparative statement for perusal.

సిస్తులు ఎక్కువగ ఉన్నవి. గొల్లప్రోలు కొంచెము Survey జరిగింది. డబ్బు మేము యిచ్చినాము.

Bhogapuram Adapa Kamaraju తాలూకు జిరాయితీ Raja వారి వేలములో కొనుక్కొని 5 దండుగ వచ్చింది. పన్నులు భారముగా ఉంది అని చెబుతున్నాను.

Answering the Raja Saheb.—నజరానాలేదు. రైతులకు లోపాయికారి ఆమరకం 10 దండుగకు 100 ది 90 కు ఎప్పటికైనా దొరుకుతుందేమో అని వ్యవసాయం చేస్తూన్నాము. షావుకారులకు చాల భూములు పోయినవి. 10 సంవత్సరములలోపల 1,000 శిస్తు వుండేది 500 అయి వేమకొండ తిరుపతయ్య దివాలు ఎత్తేడు. అరిశెట్టి Veeraswami 100 ఎకరాల భూమి. గోనెల రామమూర్తి 500 ఉండేది. షావుకారుకు అయింది. పెరుమాళ్ల నాయుడిది 600 ఎకరాలుకూడా పోయింది. శిస్తుల ఎక్కువచేత, ధరలు తగ్గడంచేత. In reply to questions by Mr. Mahaboob Ali Beig.—18, 20 శిస్తులు ఇస్తూన్నాము. గవర్నమెంటు భూములకు 2, 3, 4. పిఠాపురంవారి సీతానగరం మాకు పండేపంట ఎకరానికి ౩, 4, 5 ఉండి మేము 25, 26, 30 కట్టుకున్నాము. మా గ్రామ రైతులే చేస్తారు. సీతానగరం భూమి పేరు. Showed survey plan. Bhogapuram survey కాలేదు.

చెరువులులేవు. కాలువ మరామత్తుగురించి పిటీషను పెట్టినాము. సకాలంలో చేయకపోవడంచేత దిబ్బలు పడుతున్నాయి. అవసరంలేనప్పుడు గ్రామం గంగాప్రవేశం అగుతున్నది. నిరుడుకూడా వరదవచ్చినది. 10 సంవత్సరములకు 3 సారులు పండింది. ఇసుక దిబ్బలకు అర్జీలు Diwan కు Collector కు పెట్టినాము. ఒక ఆసామి దావాకూడా తెచ్చెను. ఇవ్వడమే కాని మరమ్మత్తులులేవు. పల్లములో సేద్యానికి రాలేదు. గొర్రిఖండం గురించి దావా High Court వరకు వెళ్లింది. సుమారు 40 ఎకరాలు ఉండును. అర్జీ ఇస్తే స్వల్పమరామత్తు చేయించెరు. కాని ఏమి లాభంలేదు.

జాయింటు పట్టాలు విడతీయాలి. Bhogapuram అల్లిపల్ల చంద్రయ్య బకాయి క్రింద Joint Pattaదారుల మీద దావా తెచ్చేరు. ఎస్టేటుతో శిస్తులు ఎక్కువ తగ్గించవలెను. మెరకపల్లం పంటలు 10 సం॥లనుండి పంటలు లేవు. ఉండని సంవత్సరం రెమిషను ఇప్పించాలి. చెరువులకు వంతులు లేవు.

పాయిఖానా భూమిగురించి Estate వారు Charge పెట్టేరు. Appeal కొట్టేశారు. వారి స్వంతం అన్నారు. మా తాతలకాలంనుండి గ్రామం క్రింద ఉండి ఈ తగవు 4, 5 మాసాలక్రింద వచ్చింది.

Local fund road ప్రక్కన ఉన్న భూమి Estate వారు అద్దెలకు ఇస్తున్నారు. District Board వారు మాది అంటున్నారు. పాయిఖానా లేఖలు ఉన్నాయి. 4, 5 ఎకరాల రుద్రభూమి మాది అన్నారు.

Answering Mr. Kumaraswami Rajah.—సర్వే మేము చేయించుకున్నాము. గవర్నమెంటువారు చేసెరు. మేము డబ్బు ఇచ్చేము.

పంటలు రాకముందు పన్నులు వసూలుచేయడం చాలా కష్టంగా ఉన్నది. ఇప్పుడు September, October, November, December లో వసూలు చేస్తున్నారు. డిసెంబరు ఆఖరునుంచి ఇవ్వగలము.

నాటి పెత్తనం, అసాములకు ఇవ్వడం Government వారి కుండవలెను. ఇప్పుడు ఆ పెత్తనం జమీందారు చెలాయించుతున్నాడు.

నాటి హక్కు మాది అంటూరు. చెరువులక్రింద స్వంతభూములు జమీందారులకు లేవు.

Replying to the Zamindar of Miryapuram—Survey తరువాత సిస్తు ఎక్కువకాలేదు. తగ్గలేదు. పల్లము భూమి ఎవరు కొనలేదు. సుమారు 100, 150, 175 వుండును. ఎక్కువ సిస్తు 30. అది ఎవరు కొంటారు, పనికిరాదు. తక్కువ 8, 10, 12. పర్రభూమికి ఎచ్చరెట్లు.

Answering Mr. Narayaswami Naidu.—చేరోలుకు, మాకు మండడిని 5, 6 వుంది మెరక పల్లనికి భేదంలేదు. జమీందారుకు నేను పుట్టినకాడినుంచి ఇస్తున్నాను. Act పూర్వం నాకు తెలియదు. 40 ఎకరాలున్నాయి, నా తండ్రి 400 ఇచ్చేవాడు. నేను 500 ఇస్తున్నాను 25 acres—remission ఇవ్వలేదు. పంట దాచుకోలేదు. సిస్తులు కట్టుతున్నాం.

వంతువారి పద్ధతి అంతే—గ్రామం మొత్తం 1,000 దానిమీద 5,000 వేసి 100 పట్టాదారుకు 150 వేసి ఇవ్వడం ఇది E.L.A. కు ముందు నాముకులకు 100 ఇస్తారు. వాళ్లు వచ్చి ఒప్పుకోమంటారు. ఎక్కువ అంటే భూములు మార్చుకోమంటారు. పంపకంతో నష్టంకూడా వుండేది. భూమి మార్చుకూడా వుండి Act వచ్చేవరకు అంతకుపూర్వం నాకు తెలియదు. నా మెరుకలో మారింది. బాలచంద్రాపురం పొలం మెరకచేను అనే దాని మీదికి వచ్చేము. 25 సంవత్సరములు అగును. మా తండ్రి, అన్నగారు వున్నారు. తక్కిన రెండు గ్రామాలు Survey లేదు. పుట్టెలు లెక్క.

Witness No. 81. **Rajahmundry.** **16th January 1938.**

Oral evidence of Mr. Chintalapati Seshagiri Rao, son of Venkata Surya Prakasam, aged 38, Chintalapadu ontu or Muktyala estate, Nandigama taluk, Kistna district.

నేను రైతును. 35 ఎకరాల భూమి వుంది. ఎస్టేటు అంత పొరక. 5 చెరువుల క్రింద భూమి వుంది. నందిగాంలో కాలువ వుంది. అందులో 1 వంతు ఎస్టేటుది. 2 వంతులు Government ది. చెరువుల క్రింద మాగాణీవుంది. రేట్లు హెచ్చువ. 1860 లో గవర్నమెంటువారివల్ల సర్వే అయింది. అంతకు పూర్వం గవర్నమెంటు స్వాధీనములోవుంది. 1866 లో వీరికి handover చేసినారు. అన్ని 20 గ్రామాలు 4 వైపుల గవర్నమెంటు గ్రామాలు. రేట్లు రూ 2-6-0 లు హెచ్చు. రూ 1-2-0 లు తక్కువ. వారికి రూ 6-12-0 లనుంచి 3 మొదలు 6 వరకు వుంది. ఆ 12 లు శిస్తుది. వ్యవసాయానికి పనికిరాదు. సాగు భూములు రూ 6 లు క్రింద వున్నాయి.

(1) పెండ్యాల, పెద మియాసా, యుదిం బడామియా సాయి.

ఫసలీ.	శిస్తు.			పరిమితి.		
	రూ.	అ.	పై.	కత్తు.	వీసం.	పిరులు.
1288—1292	61	12	9	1	1	6
1308—1312	80	10	10	1	1	3
1316—1345	113	2	0	1	3	3

భూమి పరిమితి అంతా ఒకటే. అదే భూమి. 1 కత్తు అంటే 12 ఎకరాల 80 సెంట్లు.

Vellanki Obala Reddi's Patta.

ఫసలీ.	శిస్తు.			పరిమితి.		
	రూ.	అ.	పై.	కత్తు.	వీసం.	ఫిరలు.
1298—1302	158	2	4	6	5	15
1303—1307	173	13	11	6	12	9¼
1308—1312	177	3	2	6	12	8¼
1313—1317	230	3	8	79 acres 15 cents as per Survey.		

Chintalapadu :		Chintodu.			Paramayya.		
		రూ.	అ.	పై.	రూ.	అ.	పై.
1294 కత్తు		1	1	4	18	2	6
1316 నుండి		...			30	15	6 ఆదే పరిమితి.
గ్రామ మొత్తాన్ని	1297	...			4,979	8	3
	1345	...			9,392	2	4
Muppada	1311	...			5,551	2	10
	1312	...			6,703	13	3
Peddavaram :	1316	...			5,100	3	8
	1332	...			6,564	4	2
Chintalapadu :	1276	...			4,758	12	6
	1277	...			4,958	2	7
	1278	...			5,157	8	8

21 గ్రామాలలోకూడా ఈవిధంగా డౌలు పెరిగింది. 1860 లో Government survey అయినపుడు ప్రతి గ్రామానికి village gitas, public paths, గ్రామకంఠం పొలిమేరలు, మడుగులు, రుద్రభూములు ఉండేవి. ఇప్పుడేమీ కనపడవు. వాళ్లు ఆక్రమించుకొన్నారేమో నాకు తెలియదు. The witness filed ఝుడ్తా కరణాలు వ్రాసిన కాపే. అసలు జమీందారుకు వెళుతుంది. 1297 వ ఫసలీది. దానిమీద జమీందారు సంతకంలేదు. కరణం సంతకం లేదు. మా గ్రామానికి రైతు సంఘం లేదు, కాంగ్రెసు సంఘం మాత్రం వుంది. నేను అన్ని గ్రామాల విచారణ కోసం చూనేను. ఎక్కడా సాముదాయక భూములు లేవు.

ఇళ్ల స్థలములు.—గ్రామ ప్రక్కన భూములు రైతునకు కొన్ని, జమీందారుకు కొన్ని ఉన్నాయి. Extension కు permission కావాలి. రైతు ఇళ్లు కట్టుకొన్న నజరానా కడతారు. Permission లేకుండా కడితే High Court వరకు పోయి పడగొట్టించేరు. ఎకరానికి రూ 400 లు పుచ్చుకొన్నారు. 9 ఎ, 75 సెంట్లలో 2 సెంట్లకు permission ఇచ్చేరు. శిస్తు మాఫీకాలేదు. దస్తావేజు వ్రాసియిచ్చేరు (Read a registered document filed it). Muppada 32 survey భూమి permission లేకుండా ఇల్లు కట్టినందుకు డబ్బు ముట్టిన రశీదు (filed it). Filed Sub-Collector's orders for ఆక్రమణం, dated 25th October 1913.

Answering Mr. Mahaboob Ali Baig.—

1860 Survey plan లో ఉన్న Communal lands ఇపుడు ఏవి కనబడవు. ఇప్పటి లెక్కలలో ఏమీ లేదు. అవి జమీందారువద్ద ఉన్నవి. కరణం అనంతయ్యవద్ద వున్నవి. జమీందారుకు వ్రాస్తే తెస్తాడు.

Filed the following documents :—

(1) Collector's orders on the petition of a karnam for a fine levied on him for encroachments.

(2) A receipt for a rupee collected from poor people.

(3) Some receipts without signatures.

(4) Receipts without patta number or fasli number.

(5) Reply of the zamindar's pleader regarding receipts issued without signatures.

(6) Printed receipts with no signatures.

(7) White paper receipts even after notice.

మా ఎస్టేటులో దొరసానిపేర స్వంత కమతంతో రూ 30,000 లు శిస్తువచ్చే భూమివుంది. పెండ్యాలలో 700 ఎకరాలు వున్నవి. అదివరకు వారికిలేదు. అలాగ వుండకూడదు. పేదవాళ్లకు ఇప్పించవలయును. ఇది అంతా నజరానా కట్టిన బాపతు. పెద్దవరంలో 3,000 ఎకరాలు అడవి వేముకట్టెలకు అక్కడకు పోవలయును. 1860 వ సంవత్సరములో మొత్తంమీద వుండేది. ఇప్పుడు రూ 8, 19, 2 లు దానికి కట్టవలెను. వారి కిష్టమున్నవారికిస్తారు. Forest Panchayat కు ఇవ్వవలయును. 1800 waste land అని వుంది. సాముదాయికంగా ఉండేది. ఎస్టేటు గుమాస్తాల పేరుపెట్టి 30 సంవత్సరములక్రింద కవుల్సు ఇచ్చేరు. లంకల అన్ని దొరసాని వారిపేర వున్నవి. 20 సంవత్సరములక్రింద వారికి స్వంత కమతంలేదు. He filed the village plan and receipts.

Estate లో 5 చెరువులు మాగాణీ వుంది. నీరు రైతులకు యివ్వక స్వంతంకు తీసుకుంటారు. మేము భయపడి దరఖాస్తు యివ్వలేదు. పెండ్యాల కరణం తెగించి దావా చేసాడు. P.W.D. వారు మరమ్మత్తులు చేయించవలయును. Repairs ఎప్పుడు లేవు. 2, 3 మంచి చెరువులు వున్నవి. Tank-beds మంచి స్థితిలో లేవు. మెట్ట కవుల్లు యిచ్చేరు. ఈ సంవత్సరం దొర పొగాకుకు ఈ సంవత్సరం ఇచ్చేరు.

Peddavaram లో Bellankonda Jaggayya తాలూకు రేవడిచేను జమీందారువారు తీసుకున్నారు.

నందిగాం మునేటి అంద canal తవ్వించేరు. అందులో 1/3 జమీందారు 2/3 Government హక్కువున్న వరంనుంచి తెచ్చేరు. భూములు Government వి. నీరు వారిది. శిస్తు రూ 20 లు Government భూమి రూ 6 లు నుంచి రూ 10 లు వరకు పుచ్చుకుంటూన్నారు. వారి ఇష్టమువస్తే వారు యిస్తారు. ఈ కాలువ గురించి Reference Boards P.W.C. No. 7888, dated 31st October 1866, Kistna Collector's report of 3rd October 1929 Kistna Collector's letter R.O.C. A/2 No. 2984, dated 4th December 1929, etc. చూడవచ్చును. అంబాలపేట అగ్రహారంవారు ఒప్పుకోలేదు. Management P.W.D. కి యివ్వవలయును. Mirzapur రాజాగారు ఎసంబ్లీలో చాలా questions వేసేరు. మా ప్రక్కన వున్న గవర్నమెంటు భూములకు శిస్తు తక్కువ.

(1) ఖర్చులు పోను 6 వ వంతు యివ్వగలశు శిస్తులు.

(2) శిస్తుల వసూళ్ల అధికారముకూడా గవర్నమెంటువారు చేయవలయును.

(3) Joint patta లు విడదీయవలయును. Sub-Registrar కు దరఖాస్తుపెట్టినా నోటీసు యివ్వడమేకాని యేమీ జరుగలేదు.

Filed a notice.

Replying to Mr. Mahaboob Ali Baig, he said :

30,000 ఆదాయమువచ్చే భూమి వారిక్రింద వుంది. అది పూర్వము వారిక్రింద లేదు. జమీందారుకు ఆవసరం లేదు. ఫారెస్టులో grazing rights సంగతి నాకు తెలియదు. నేను విన్నాను. ఇంత తక్కువ రేట్లు లేవు. జమీందారీ గ్రామాలలో Fosest Panchayats లేవు. కాలువలలో ⅓ జమీందారుది ⅔ Government ది. వీరు రాజుది భూమి. Government ఇప్పుడు రూ 20 లు తీసుకుంటూన్నారు. మెరక రూ 2-12-0 లు ఎచ్చు రేటు.

Answering Mr. Narayanaswami Nayudu :

High rate కు Statement తయారు చేయలేదు. Estate వారిని Summon చేస్తే వస్తాయి. డొలు పెంచడం బంజర్లు కలపడం వల్లకాదు. కొత్త పట్టాలు లేవు. కొత్త అమరకం Statement లేదు. ఇళ్లగురించి శిస్తు తీసుకోకూడదు. Village కు అవసరం వున్నప్పుడు ఊరికివ్వవలయును. జమీందారుకు యేమీ హక్కు వుండకూడదు. 1860 survey అమలు పెట్టలేదు వారు యేమిచేసిరో తెలియదు. Settlement కూడా అయింది. సాముదాయిక భూముల Statement తయారుచేయలేను. అడవులు జమీందారుకు వుండకూడదు. పంచాయితీ వల్ల వచ్చే డబ్బు జమీందారుకు చెల్లకూడదు. గ్రామ అవసరాలకు యివ్వవలయును. గవర్నమెంటువారుకూడా ప్రజలకు యిస్తే మంచిది. 3,000 ఎకరాలు waste క్రింద వుంది. చెరువులో భూములు ప్రతి సంవత్సరం యిస్తున్నారు. మేము అర్జీలు పెట్టలేదు.

Answering Mr. V. V. Jogiah Pantulu Garu :

Patta transfer దరఖాస్తుపైన బహిరంగ లెఖ్ఖ యేమి వుండదు. నజరానా యిస్తేనేగాని బయటకు తెలియదు. సబ్-రిజిస్ట్రారునుంచి జమీందారుకు వెడతాయిగాని మాకు రానేరావు. కరణాలకు transfer లకు మామూళ్లు లేవు.

Answering the Zamindar of Mirzapuram :

రైతులు జమీందారుకు యేమి యివ్వ అక్కరలేదు. ఎందుకు తొక్కిపెడతారో తెలియదు. వారిష్టం ప్రకారం పోతే యిస్తారు. కరణాల పేచీ వుండదు. గవర్నమెంటు రూల్సే మాకూ వుంటాయి. గవర్నమెంటు Control ఉంది కాబట్టి జమీందార్లు ప్రజలకు కనబడరా? నాకు ఉద్యోగంలేదు. స్వంత వ్యవసాయం చేయిస్తాను. జమీందారుగారి భూమి మీద రైతుల కిమ్మన్నాను. నా భూమి యివ్వడానికి తమరు personal గా తీసుకుంటే యేమి చెపుతాను. నా భూమి నాకే చాలదు. Socialist Party వాడినికాను. 1927 వ సం॥ నుంచి రైతు సంఘాలు వున్నవి. మా తండ్రిగారు ముక్త్యాల రాజావద్ద Revenue officer 70 సంవత్సరములు వున్నాయి. ఇప్పుడు యిచ్చిన రశీదులు ముప్పావలి. మా తండ్రి 80 సంవత్సరములు కళ్లు కనపడక చాలించుకున్నారు. 2 ఎకరాలు. ఎకరానికి రూ 400 లు అమ్ముకున్నాము. District Board వారికి తమ time లో నేమో అంతా రూ 1,600 లు private negotiations వల్ల జరిగింది. 2,000 yds. or ½ acre.

ప్ర—పట్టా భూములలో ఇళ్లు కట్టుకొన్నా జమీందారు యేమీ అనకూడదని మీరంటారు?

జ—ఇళ్ల స్థలాలకు Collector acquire చేసే rule నాకు తెలియదు. మేము ఇతరులకు అమ్మినా జమీందారుకు హక్కు వుండకూడదు.

1860 Pedda varam, 3,000 acres forest waste వుండేను. Plan లో లేదు. భూమి రాణీగారి పేర వుంది. సాగేమీ లేదు. పుల్లలు తెచ్చుకుంటూన్నాము.

ఎస్టేటులో 5 చెరువులు. కమతం వున్నప్పటికీ repairs చేయలేదు. వారికి నీళ్లు సరిపోతాయి.

శిస్తుల యెక్కువను గురించి 1297 లో సాగుబడి 1345 సాగుబడి చెప్పలేను. నాకు తెలియదు. 1860 Government survey అయిన తరువాత యీ సర్వే binding కాదు అన్న ఆర్డరు నాకు తెలియదు. 1890 లో Estate Survey చేసేరు. అములులో వున్నది. నాకు తెలియదు. 1890 survey ఒప్పుకొని కాగితాలు దాఖలు చేయలేదు. మా గ్రామంలో భూములు ఆమరకం బహు తక్కువ. అమరకం వ్యవసాయానికి వీలులేవో, పెద్ద లాభంకోసమో చెప్పలేము. Poramboke, Zamindar ఆక్రమించేను అని Statement దాఖలు చేయలేదు. Particular case చూపించేను. E.L.A. కు పూర్వం దరిమిలాను శిస్తులు యెక్కువచేసినారు. 30 సంవత్సరములకు పట్టా E.L.A. కు ముందు యిచ్చేరు. E.L.A. వస్తుందని తెలిసి యిచ్చేరు. అదే 1345 వరకు వుంది. Occupancy Right Act వల్ల వచ్చింది. మా గ్రామ భూములు ధర మెరక రూ 150 లు, రూ 100 లు పల్లం లేదు. ఇతర గ్రామాలకు రూ 400 లు, రూ 500 లు, రూ 700 లు కాలువ పల్లం వుండును. రూ 20 లు శిస్తు రూ 10 లు, రూ 6 లు కూడా వుండును.

The Committee adjourned its sittings for the day.

The Committee resumed its sittings at 8-30 a.m. in the Museum hall, Rajahmundry, on 17th January 1938.

PRESENT :

1. The Hon'ble Mr. T. Prakasam—*Chairman.*
2. Mr. B. Narayanaswami Nayudu.
3. Mr. V. V. Jogiah Pantulu.
4. Mr. A. Rangaswami Ayyangar.
5. Mr. P. Kumaraswami Raja.
6. The Zamindar of Mirzapuram.
7. Mr. M. Pallam Raju.
8. Mr. Mahaboob Ali Baig.

Witness No. 82. Rajahmundry. 17th January 1938.

Oral evidence of Mr. Muhammad Meera, son of Badamia, business, President, Village Ryots' Association, Pendyala village, Muktyala estate.

The CHAIRMAN :

ప్ర—మీరు రైతా?

జ—ఇదివరకు భూమియున్నది కాని ప్రస్తుతం లేదు. 7, 8 సంవత్సరాలక్రితంకూడా వుండేది. ఇప్పుడు లేదు. కాని మా గ్రామ సంగానికి నన్ను ప్రెసిడేంటుచేసినారు కనుక నన్ను పంపితే వచ్చినాను.

ప్ర—వ్రాతమూలంగా తెచ్చినారా?

జ—లేదు. ఇదివరకు పంపినాను, గ్రామమొత్తం తరపున కలెక్టరుగారికి మహజరుపెట్టి ఒక కాపీ తమకు రిపోర్టుచేసి పంపినాము.

ప్ర—ఇప్పుడు ఏమి చెప్పటకు వచ్చారు?

జ—మా ఎస్టేటులో సర్వే లేకపోవుటవల్ల బీద రైతులకు ఇబ్బందియున్నదని చెప్పటకు. 4 ఎకరాలుకొంటే జమీందారుగారు 6 ఎకరాల శిస్తు వసూలుచేస్తున్నారు. వారి ఉద్యోగస్థులకు చెబితే సర్వే ఐనంతవరకు మేము ఏమీ చెప్పలేము, కనుక 6 ఎకరాల శిస్తు వసూలుచేస్తున్నారు. గవర్నమెంటువారు సర్వేచేయించి వారి పట్టా వారికి ఇప్పించగలందులకు కోరుచున్నాము. 1860 వ సం॥రం ప్రకారం 420 ఎకరాల పోరంబోకున్నది. ఆ ప్లాను ప్రకారం పంచాయితీద్వారా ఇప్పించగలందులకు కోరుతున్నాం.

ప్ర—ఇప్పుడు పోరంబోకు లేదా?

జ—దారులున్నవి కాని పోరంబోకు లేదు. ఏటియిసుకకూడా రానిచ్చుటలేదు. ఏటి నీటికికూడా పన్ను పెట్టిస్తానని బెదరిస్తున్నారు. రంగావాగిచెరువు గ్రామమధ్యమునయున్నది. అటువంటి చెరువును నాశనంచేసి 5 సంవత్సరములు కౌలుకు ఇచ్చి వసూలుకాకపోయినా వారి భార్య పేరయున్న ఇల్లు తాళంవేయించారు. అటువంటి పోరంబోకులు యావత్తు ప్లాను ప్రకారం పంచాయితీద్వారా గ్రామస్థులకు ఇప్పించకోరుచున్నాము. సైదాపురం అని మా గ్రామ పొలిమేర ప్రక్కన భూమియున్నది. అది మహమ్మదీయ సెయ్యద్ భాషాబుల్‌వారివల్ల యీనాంగా యివ్వబడినది. ఒక లంక వుంది. అది పెండ్యాల కాపురస్థులు అనుభవించుచున్నారు. శిస్తులేకుండా అనుభవిస్తున్నారు. ఆ పోరంబోకుకూడా విడదీయించి అదికూడా పంచాయితీద్వారా వుంచగలందులకు కోరుచున్నాము. జాయంటు పట్టాలు విడదీయించకపోతే చాలా కష్టాలు కల్గుచున్నవి. విడదీయకపోవడంవల్ల ఒకరి శిస్తు రెండోవారిమీద వసూలుచేస్తున్నారు. సర్వే గవర్నమెంటువారే చేయాలగాని వారికి చేసే హక్కు వుండకూడదు. ఆ హక్కు వారికుంటే ఇప్పుడెన్ని అన్యాయాలు జరుగుచున్నవో అన్నీ జరుగుతాయి శిస్తు వసూలుకూడా గవర్నమెంటువారేచేస్తే మంచిది. లేకపోతే జబరదస్తే జరుగుతూనేయుంటుంది. చెంబుతప్పేల బైటవేసి పరువుతీస్తారు. మా గ్రామంలో చింతలపూడి పుల్లయ్య అని లక్షాధికారివారు 4, 5 వందలు శిస్తు కట్టుతూంటే, అన్యాయంగా వాగి పాడిగొడ్లు జప్తిచేసి తోలుకుపోయారు. పోలీసువారికి, తహశీల్దారువారికి సహాయంచేయమని తమరు వ్రాయాల. 1915 సంవత్సరంలో ఎంత గ్రామకంఠం ఇచ్చారో అంతే కాని ఒక సెంటుకూడా ఎక్కువ ఇవ్వలేదు. 4 వేల జనం ఎక్కువ ఐనప్పటికీ ఒక్కొక్క యింట్లో 10, 12 మంది ఉండి చస్తున్నారు. జాగాలేదు. ఈ సంవత్సరం రెండుసార్లు కలరావచ్చి 150 మంది సచ్చిపోయారు. అప్పుడు Health Officer గారువచ్చి విచారించి మీ గ్రామంలో మనుష్యులు చాలాఅయినారు, భూమి తక్కువయింది, స్థలం ఎక్కువకావాలని order ఇచ్చినారు. పంచాయతీ ఆఫీసరుగారు భూమి ఎంత కావలెనని అడిగినారు. మేము రేయింబవళ్లు కష్టపడి లెఖ తయారుచేశాము. నెం 980 లో 20 మంది వున్నారు. మహమ్మదీయులకు సగం పార్టు, హిందువులకు సగం పార్టు వున్నది. ఆది-ఆంధ్రులుకూడా వున్నారు. వారికి పండుకోడానికికూడా స్థలంలేదు. ఎన్నిమాట్లు జమీందారుగారి ఉద్యోగస్థులకు చెప్పినా చేస్తాము అని కాలం గడుపుచున్నారు. చుట్టు ప్రక్కల భూమిఅంతా జమీందారుది. వారివ్వరు. 3,500 మంది మహమ్మదీయులున్నారు. 400 యిండ్లు 800 ఎకరాల భూమి వున్నది. మొత్తంమీద వ్యాజ్యంవేసి భూమి తీసుకోడానికి శక్తిలేదు.

ప్ర—జనసంఖ్య ఎంత?

జ—4,500 మంది. 500 మంది హిందువులు, 70, 80 ఇండ్లు హిందువులవి. హిందువులు తక్కువగుటకు కారణం వారి భూమి జమీందారుగారు తీసుకున్నారు. జీవనం జరగక మధిర వగైరా నైజాము గ్రామాలకువెళ్లిపోయారు. మహమ్మదీయులవి 400 ఇండ్లు. మాకు చచ్చిపోతే పాతిపెట్టడానికి జాగాలేకుండాయుంది ఇంతవరకూ యున్న స్థలం నిండిపోయింది. 5 సంవత్సరాలక్రితం సంఘం ఏర్పరచి రూ. 0-1-0, 0-2-0 వసూలుచేసి 800 రూపాయలుపోగుచేసి పట్టా దాఖలా 5, 6 ఎకరాలువున్న ఒక భూమి కొన్నాము. వార కుమారుడి సాల్‌గిరా అయినది. అప్పుడు మేము వెళ్లి మా కష్టాలుచెప్పకొని మేము కొన్న భూమికి తహశీలు మాఫీచేయమని కోరినాము. ఇంతవరకూ ఏమీ చేయలేదు. అది చేయించమని కోరుచున్నాము.

ప్ర—ఎన్నిరోజులయినది ఆ భూమి కొని?

జ—మూడు సంవత్సరాలైనది. హిందువులకు స్మశాన భూమి చాలా తక్కువ. స్మశానం నిమిత్తం వారికి భూమి అవసరం. కంచెల గ్రామంలో స్మశానభూమి జమీందారువారు మామిడితోటలో కలుపుకొన్నారు. వారి స్వంత కమతం యుండుటవల్ల రైతుకు నష్టం కలుగుతోంది కాని వారికి ఆదాయం ఏమి రాదు. 20 సంవత్సరాల క్రితం మా గ్రామంలోగాని సైదాపురంలోగాని వారికి ఒక ఎకరం భూమికూడా లేదు. ఇప్పుడు వారు వడ్డీకి రూపాయలిచ్చి 3 సంవత్సరాలలోపుగా దావాలుచేసి 650 ఎకరాల భూమి మహమ్మదీయులది రైతులకు తెలియకుండా వేలంవేయించుకొన్నారు. వాదిగారి తరపున వ్యవసాయంచేయించుకుంటున్నారు. అందువల్ల సర్కారువారు తనిఖీచేయించి రైతుల భూములు రైతులకు యిప్పించమని కోరుచున్నారు. చేలల్లో రాయికాని, మట్టికాని ఇండ్లకు ఉపయోగానికి తెచ్చుటకు వీలులేదు. మా కష్టాలు K. V. Narayana Rao, M.L.A. గారి ద్వారా విచారించి తగిన సహాయంచేయాలని కోరుతున్నాము.

ప్ర—మీకు ఇదివరకు ఎంత భూమి ఉండేది, అది ఏమయింది?

జ—35, 40 ఎకరాలు వుండేది. తహశీలు చెల్లించలేక అప్పులయితే క్రియం చేశాము.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—బండి తెచ్చుకొనుటకు ఛార్జి ఎంత ?

జ—0-2-0 వుండేది. 30 సంవత్సరముల లగాయితు వసూలుచేస్తున్నారు. అదివరకు లేదు. రాయి మట్టిపొలంలో తీసుకుంటే ఆటంకంచేస్తున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీకు గవర్నమెంటులోకూడా భూమి వుండేదా ?

జ—వుండేది. అది అప్పులై అమ్మివేసినాము 8, 9 సంవత్సరాలక్రింద.

ప్ర—1890 సంవత్సరంలో సర్వే అయింది కాదా ?

జ—సర్వే అయిందని మా పెద్దలెవరూ చెప్పలేదు.

ప్ర—ఇప్పుడు మీ వ్యాపారం ఏమిటి ?

జ—అన్ని వ్యాపారాలు చేస్తాము. ఏది దొరికితే అది.

ప్ర—మీ గ్రామంలో ఎస్టేటు భూమి ఏమైనా వుందా ?

జ—గ్రామంలో వారి స్థలాలు చాలా ఉన్నాయి. స్మశానానికి ప్రక్కనకూడా ఉన్నాయి. మేము కొన్న భూమి మాత్రం వారిది కాదు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—రైతుకు జమీందారుకు తగాదావస్తే మేము కోర్టులకువెళ్ళలేమని చెప్పినారు. ఎట్లా పరిష్కారం కావా లంటారు ?

జ—శిస్తులు గవర్నమెంటుద్వారాగా వసూలుకావాల. Court of Ward కాకపోయినా తహశీలుమట్టుకు వారు తీసుకోవాలి కాని రైతుకు వారికి ఏలాటి సంబంధం వుండకూడదు.

Mr. A. RANGASWAMI AYYANGAR :

ప్ర—In English.

జ—ఏటియిసకే దిక్కు.

The CHAIRMAN :

ప్ర—జమీందార్లకు, మీకు వున్న సంస్థితులు చెప్పారు వారు అడిగినారు. జమీందారుగారు ఎస్టేటు అముకు పోతాము అంటున్నారు. మీరు కొనుక్కుంటారా అని అడుగుతున్నారు. మాదగ్గర శక్తిలేదని చెప్పారు. అసలు మీ జమీందార్లు ప్రజలు ఎట్లాయున్నారు, వారు ఐకమత్యంగా యున్నారా ! ఒకరుంటే ఇంకొకరు లేచిపోతామంటున్నారా ?

జ—ఈ జమీందారుగారివల్లనే అనేక పోట్లాటలు వస్తూవున్నాయి. జమీందారుగారు ఎగస్పార్టీలు పెడితే తప్ప అందరూ ఏకంగా వుండడానికి సమ్మతమే.

ప్ర—మీలో మీరే గ్రామ పంచాయితీలుగా ఏర్పడి వారికి వసూలుచేసి యిచ్చుటకు ఒప్పుకుంటారా ?

జ—కొంచం power వుండాలి. అప్పుడు వసూలుచేసి ఇచ్చుటకు అభ్యంతరంలేదు. డిక్రీలుచేయుటకు జప్తి చేయుటకు హక్కుండాలి.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—పంచాయతీలో తప్పుడు డిక్రీలు ఇస్తారా ?

జ—అట్లా జరగదు. ఒక సంవత్సరంచేస్తే వారిని తీసివేసి తరవాత సంవత్సరం ఇంకొకరిని పెడతారు.

Mr. B. Narayanaswami Nayudu.

Witness No. 83. Rajahmundry. 17th January 1938.

Oral evidence of Mr. Tumu Kondiah, son of Ramaswami, aged 40, cultivation, Chintaluru mokhasa village, Thotapalle estate, Peddapur taluk.

The CHAIRMAN :

ప్ర—మీకు ఎంత భూమి వున్నది ?

జ—ఎకరాల పరిమితిలేదు. పట్టా సుమారు రూ 100 లు చెల్లించే భూమి వున్నది. హద్దులున్నాయి. 1915 లో డబ్బుకు డబ్బువేసి registered ముచ్చిలకా వ్రాయించుకున్నారు. అసలు సొమ్ము పుచ్చుకొని తతిమ్మా బకాయి పెడుతున్నారు. మాకు పట్టాలులేవు. 1915 కు పూర్వం 150-0-0 రూపాయలు చిల్లరవుండేది తరువాత జాస్తీచేసి డిక్రీలుచేశారు. ఎక్కువచేయడమేగాని పూర్వం రేటే వసూలుచేస్తూయున్నారు. జాస్తీ చేసింది బకాయిక్రింద చూపిస్తున్నారు. ఆ ప్రకారం వ్యాజ్యాలువేసి డిక్రీలు పొందినారు. ఇప్పుడు అమలులో పెట్టినారు. జమీందార్లు ఇద్దఅన్నదమ్ములు 1915 లో ఒకరు చనిపోయారు. తరువాత ఒక receiver గారిని వేశారు. Nandivada Venkatarao గారు రిశీవరు.

ప్ర—ఎన్నిరోజులయింది రిసీవరుగా ఏర్పాటయి!

జ—మూడు సంవత్సరాలయింది. 1315 ఫసలీలో గ్రామం మొత్తం అంతా ఇజారాగా ఇచ్చారు. మొఖాసాక్రింద రైతులలో ఒకరికి ఇచ్చారు. 300-0-0 రూపాయలకు ఇప్పుడు 10 వేల రూపాయలకు సుమారు చెల్లుతోంది. ఇప్పుడు ఇజారామీద వసూలు చేయడం లేదు. Degree లు చేసి వసూలు చేస్తున్నారు. Peddapuram Deputy Collector వారివద్ద నామకహా వ్రాయించుకున్నాము గాని అసలు లేదన్నారు. దాని నకళ్లు ఇంకా రాలేదు. వచ్చిన తరువాత యిస్తాను మమ్మల్ని మధ్యపెట్టి రాజీపెట్టినారు.

ప్ర—పన్ను తగ్గించాలనికోరతారా మీరు?

జ—అవును. మాకు ప్రక్కన గవర్నమెంటు భూములున్నాయి. 6, 8 మైళ్ల దూరంలో ఉన్నాయి. ఇప్పుడు పల్లం ఎకరానికి 3-0-0. వర్షాధారం భూమి చెఱువులు పెద్దవిలేవు. చిన్నచిన్న చెరువులకు మరామత్తు లేదు. ఎనుముల లచ్చందొర మొఖాసాదారు భూములు సర్వేకాలేదు. ఈ మొఖాసా ఎట్లు పుట్టిందో నాకు తెలియదు. రస్తాలు లేవు. receiver గారు సాక్ష్యం ఇచ్చినారు కలక్టరువద్ద. మైనర్ల తరపున రిసీవరుగారు 1315 లో 150-0-0 అయితే 300 చిల్లరఅయింది. దావా వేరువేరుగా చేశారు.

ప్ర—మొఖాసాదారిచ్చిన సాక్ష్యానికి నకళ్లులేవా?

జ—ఉన్నది (presents a copy.).

ప్ర—మీరు కోరేది ఏమిటి?

జ—ఆ ప్రకారము అందరకు తగ్గించవలసిందని ఆబకాయీలకు మావద్ద క్రియ దస్తావేజులు, తనఖాలుకూడా వ్రాయించుకున్నారు. వ్రాయించమన్నది వారి స్వంత నేరిక్రింద తీసుకున్నారు. రిజస్టరయిన తరవాత సమ్మేరీ దావా చేశారు. అప్పుడు భయపడి రాజీపడినారు. మేము నిగాదుపడలేక రాజీపడినాము.

The Zamindar of Mirzapuram raised a point of order, namely, whether R. Mandeswara Sarma can prompt the witnesses from behind.

The CHAIRMAN:

సాక్ష్యం ఇచ్చుచున్నప్పుడు ఎవరూ prompt చేయకూడదు. వారి ఇష్టప్రకారం వాడు ఇస్తాడు. తరువాతది కాగితంమీద పంపవచ్చును.

Witness again.—ఆ భూమిలో కుంకుడుచెట్లు, మామిడిచెట్లు వున్నవి. రాజీనామాకు వ్యతిరేకంగా వాటిమీద వచ్చే పంట ఆటకాయించినారు. ఈ 23 సంవత్సరాలనుంచి అటువంటి ఆటకాయింపు జరుగుచున్నది. గ్రామకంఠంలేకపోవుటవల్ల ఇబ్బందిగాయున్నది.

ప్ర—మీ గ్రామానికి సరిపోయే గ్రామకంఠం ఉండేదా?

జ—ఉండేది. జమీందారుగారు స్వంతంగా ఆదులో పొగాకు సాగుచేయిస్తున్నారు. గవర్నమెంటు నుయ్యి తీయించినారు. దానికి మార్గంలేదు. పుంత ఇదివరకు కలుపుకొన్నారు.

ప్ర—మార్గంలేనప్పుడు గవర్నమెంటు ఎందుకు కల్పించారు?

జ—వారి స్వంత కమతంక్రింద అమలు జరిగే భూమిలో త్రవ్వినారు గవర్నమెంటువారు. పుంత వెనక వుండేది. ఇప్పుడు మనిషి వెళ్లుటకు వీలులేకుండా సన్నగా అయిపోయింది. మాకురెమిషన్లు వగైరా యెప్పుడూ ఇవ్వలేదు.

Mr. B. NARAYANASWAMI NAYUDU:

ప్ర—మొఖాసాదారుది మీ పేరేనా?

జ—అవును. రైతులు 10, 15 మందున్నారు. సగము మొఖాసాదారుది. మిగతా రైతుది.

ప్ర—150 రూపాయిలు చెల్లించే భూమి ఎంతుంటుంది?

జ—పల్లం 12, 13 ఎకరాలుంది. 15 ఎకరాలు మెరక వుంటుంది. దానికి 367-0-0 చెల్లిస్తున్నాం అదేప్రకారం దావా డిక్రీలయినాయి.

ప్ర—కలక్టరువద్ద petition పెట్టుకున్నారా శిస్తులు తగ్గించమని?

జ—మేమున్నంతసేపు మీకు భయంలేదని మమ్మల్ని కలక్టరువద్దకు వెళ్లనిచ్చారు కాదు. అందువల్ల Ex parte డిక్రీలయినాయి.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీ గ్రామంలో భూముల ధర లెట్లా ఉన్నాయి?

జ—ఎకరం 20-0-0 శిస్తు.

P. Mandeswarasarma told the Chairman as follows.—ఇక్కడకువచ్చే witnesses representative witnesses. వారికి నేను ఏదో సంగతులు చెప్పవలసియుంటుంది. నేను documents వ్రాసుకొని analysis పెట్టుకున్నాను. దాన్నిప్రకారం చెప్పుచున్నాను. Vizianagram Estate రెవిన్యూ ఇన్స్పెక్టరు సాక్ష్య ఇచ్చుచున్నప్పుడు వారు ప్రక్కన prompt చేశారు. అప్పుడు ఎవరూ అభ్యంతరంపెట్టలేదు. ఇప్పుడు నేను చెప్పవచ్చునా లేదా అని అడుగుచున్నాను.

Ruling by the CHAIRMAN:

Interested parties జమీందార్ల తరపున కొంతమంది చెప్పుచున్నారు. ప్రజల తరపున మీరు చెబుతున్నారు. controversy కి చోటులేదు. రెండవ మనిషిని నీవు చెప్పినంతమట్టుకు చెప్పమని చెప్పమన్నాము. ఎవరికీ కష్టం కలగవలసిన అవకాశంలేదు. మీరు ఇచ్చే information memorandum గా తయారుచేసియివ్వమని చెప్పినాము. మీరు prompting కు definition అడిగితే ఇంతసేపు చెప్పవలసివచ్చింది.

Witness No. 84. **Rajahmundry.** **17th January 1938.**

Oral evidence of Mr. Sukhasani Venkatapathi, son of Brahmiah, cultivation, Sarabhavaram, Thotapalli Estate.

To question put by the Chairman witness answered.—ముఖాసాదారు సింహాద్రి వెంకన్న దొరగారు. నాకు శరభవరం తాలూకా జిరాయితీ పల్లం 11 ఎకరాలుంది. మెరక 7 ఎకరాలుంది. కేతువారీ సర్వేకాని ఎకరాల సర్వేలేదు. గండ్రపంపు పిల్లావారిరేవడి అని వున్నది. కాని హద్దులు వేయలేదు. మేము అనుకోవడమే. ఇప్పటివరకు సర్వేకాలేదు. ఆ వ్రాసిన వ్రాత తప్ప మా భూమి ఎంత వుందో కనిపెట్టేమార్గంలేదు. భగవంతుడు సాక్ష్యం. మేము సాక్ష్యం. కాని కాగితాలులేవు. 20 సంవత్సరాలకు పూర్వం ఇచ్చిన పట్టాలే గాని యిచ్చే డబ్బుకు రశీదులిస్తున్నారు. మా భూమి ఇద్దరన్నదమ్ములది. మా పెత్తండ్రి, మా తండ్రి మేము ఇచ్చేది 110-0-0. మా పై తండ్రిగారిచ్చేది 110-0-0. 20 ఏండ్లనుండి ఇస్తున్నాము ఈ మొత్తం. 1909 లగాయతు కాగితాలు తమకు ఇచ్చాను.

ప్ర—1909 లో వుండే శిస్తులు ఇప్పుడు మీరు చెప్పే శిస్తులేనా లేకపోతే ఇంతకన్న తక్కువా?

జ—అందులో తమరుచూస్తే తెలుస్తుంది. 1903 లో 218-0-0, 1909 లో 257-0-0, 1937 లోకూడా 273-0-0. ఇది ఇంకొకరి భూమిది. నా పట్టాలు నాదగ్గరలేవు. నామాల సత్యం. నామాల చెల్లారాయుడు, ధనియాల జగ్గారాయుడు భూమి అది. వాటికిపూర్వం రశీదులుకూడావున్నది. తమరు చూస్తే (presents them) చెరువులు మరమ్మతులేక పాడైపోయినవి. జిల్లా కలెక్టరుగారికి petition 1934 లో పెట్టినాము. Deputy Collector గారికి పంపారు. పంటలుపాడయినాయి అని వారిని పిలిపించిచెప్పితే 3 మాసాలలో చేస్తామని ఒప్పుకున్నారు. 1935 లో ఆయన పట్టుమీద కొంతచేయించారు. 1936 లో బాకీలకు దావాచేసి డిక్రీలుపొందినారు. నేను 43 ఫసలీకి శిస్తు ఇస్తే 36 ఫసలీకి జమకట్టించారు. 26-0-0 లు జాయంటు పట్టావల్ల చాలా నష్టం వస్తోంది.

By a question from Mr. V. V. Jogiah Pantulu witness stated—

మా ముఖాసాలో రెండు చెరువులున్నాయి. పెద్ద చెరువు మరమ్మతుచేయించినారు. రెండో చెరువుకు మరమ్మతు ఏమీ జరగలేదు. చేయించి 40 సంవత్సరములకుపైగా అయింది. చెరువుక్రింద ఆయకట్టు ఎంతో నాకు తెలియదు. భూమి 6 వంతులు రైతుక్రింద, 7 వంతులు ముఖాసాదారుక్రింద యుంటుంది. ముఖాసాదార్లు ఇష్టంవచ్చినప్పుడు నీరిస్తున్నారు లేనప్పుడులేదు. కలెక్టరుగారికి petition పెట్టుకున్నాము. (presents it) 45 ఫసలీలో. దానికి జవాబు ఏమీ ఇవ్వలేదు. చెరులోపల 10, 12 ఎకరాల భూమి కొన్నారు మా ముఖాసాదారుగారు. దాని ఉపయోగానికి చెరువుకు అడ్డముకట్టించి డాముకట్టించినారు. దాని ఉపయోగం నిమిత్తం వారు నీరు బంధువులుఅగుటచేత వుపేక్ష చేసి వూరుకున్నారు. నష్టంవచ్చునని petition పెట్టుకొన్నా కలక్టరుగారివద్దనుంచి ఏమి ఆర్డర్లు రాలేదు. డెప్యుటీ కలక్టరుగారు వచ్చిచూచినారు గాని ఏమి జరగలేదు. ఆ డాము అక్కడే వుంది. అది కట్టి 15 సంవత్సరములు సుమారైనది. సున్నముతోకట్టినారు. వారు కొన్న భూమి మామూలు పల్లంకాదు. మెరకగాయున్న భూమి కొన్నారు. రైతుదగ్గరనుంచి కొని మెరక పల్లంక్రింద మార్చినారు. దానికి నీరుకొరకు ఈ డాము కట్టినారు. పంటలు పండనపుడు మాకు రెమిషన్ యిప్పించమని కోరుచున్నాము.

The Zamindar of Mirzapuram :

ప్ర—రెమిషన్ కావాలని కోరినారా?

జ—కోరినాము. కలక్టరుకుగాని, ముఖాసాదారుకుకాని పెటిషన్ పెట్టలేదు.

ప్ర—మీ గ్రామంలో డబ్బు ఎవరు వసూలుచేస్తారు?

జ—వారొక గుమాస్తాను వీరొక గుమస్తాను పెట్టినారు. గ్రామమునసబు వసూలుచేయడు. నీటిసప్లయి పెత్తనం వారిదగ్గర యుంచకూడదు. అందువల్ల రైతులకు నష్టంకలుగుతోంది. వారిచేతుల్లోనేవుండుటవల్ల ఇష్టమైనవారికిచ్చుటలేనివారికి మానుట జరుగుతోంది.

ప్ర—మీ భూమికి separate పట్టాయున్నదా?

జ—మా తండ్రిపేర, మా పెత్తండ్రిగారిపేర వున్నది జాయింటు పట్టా.

ప్ర—మీ తండ్రిగారున్నారా?

జ—వున్నారు. జబ్బుస్థితిలోయున్నారు. మా గ్రామం ఇక్కడకు 40 మైళ్లు సుమారు వున్నది.

ప్ర—మీరు సాక్ష్యం ఇచ్చుటకు వచ్చారా? మీ గ్రామంలో రైతుసంఘాలున్నాయా?

జ—రైతుసంఘాలులేవు కాని చెరువులు బాగుచేయకపోతే కలెక్టరుగారికి petition యిస్తే రైతులను బాధించుదామని మామీద డిక్రీలకొరకు దావాలుచేశారు. అంతకన్న మాకు వాటికి విరోధాలులేవు.

ప్ర—మిమ్ములను మండేశ్వరవర్మగారు తీసుకువచ్చారా?

జ—లేదు. మాఅంతట మేమే వచ్చాము. మా భూములు సర్వేచేయించి గవర్నమెంటు రేట్ల ప్రకారం నిర్ధారించమని కోరుతున్నాము.

MR. V. V. JOGIAH PANTULU :

ప్ర—సర్వేచేయుటకు ఖర్చులు ఎవరిస్తారు. రైతులా జమీందార్లా?

జ—మేము బీదస్థితిలోయున్నాము. రైతుభరించుకోలేడు. జమీందారుగారు యివ్వవలసినదే.

Witness No. 85. **Rajahmundry.** **17th January 1938.**

Oral evidence of Mr. Amaradi Ramiah, son of Sooranna, aged 35, Sarabhavaram now in Pittapuram estate.

The CHAIRMAN :

ప్ర—మీది మొఖాసా?

జ—మేము ఎస్టేటు రైతులము. శరభవరంలో కాపురంవున్నాము. కొత్తపల్లి ఎస్టేటు, కొండుమడుగులవారి కొత్తపల్లి.

ప్ర—ఎంతసొమ్ము చెల్లిస్తావు?

జ—ఒక పట్టాకు 26-11-0, ఒక పట్టాకు 68-10-0 చిల్లర. కొండమడుగులవారికొత్తపల్లి. పల్లమెరక కాశీ అయిపోయినది.

ప్ర—పనివేస్తుంటింది. పైన వర్షంకురిస్తే ధారవల్ల వస్తున్నాయి. కొండధార క్రొత్తఆసామాస్వదాకా వస్తూంటుంది. వేసంగివస్తే ఇంకించిపోతుంది. 1918 లో 144-7-4 శిస్తు కొండి కామరాజు, కొబడి కన్నయ్య, కొండి మంగయ్యమ్మ, విష్ణుమూర్తి, అమరాది చిన రామయ్య మేమంతా జాయంటుదార్లం. పన్ను ఎక్కువయింది వస్తుంది ఈ పట్టాలోయున్నది. క్రమేణ ఎక్కించినారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—నీకు ఎన్ని ఎకరాల భూమివున్నది?

జ—నాకు 50 ఎకరాలుంది.

ప్ర—ఒకటో నెంబరు పట్టాలో మీకు 14 ఎకరాల పొలముంది కాదా?

జ—7½ ఎకరాలు మెరక పల్లం.

ప్ర—ఎకరానికి ఎంత శిస్తు?

జ—ఎకరాల లెఖ నాకు తెలియదు. 26-11-0 కాబోలు 7½ ఎకరాలకు.

ప్ర—అది జాస్తీ అనా నీ వుద్దేశ్యం?

జ—అవును. జాస్తీగాయుంది.

ప్ర—నీవు ఎస్టేటులో నౌకరిచేశావుకాదా?

జ—పెత్తందారు చేశాను. తరువాత తగ్గించారు.

ప్ర—పెత్తందారుగా తగ్గించిన తరువాత తెలిసిందన్నమాట శిస్తులు ఎక్కువగాయున్నాయని?

జ—తక్కువగా ఎప్పుడూలేవు. నా పెత్తందారీ ఇంకో రాజుగారికి ఇచ్చారు.

ప్ర—ఇదివరకుకన్న ఎక్కువ ఇచ్చారా ఇప్పుడు?

జ—ఇప్పుడు ఎక్కువ ఇవ్వడంలేదు. 20 ఏండ్ల మట్టి రైతుగానే వస్తోంది.

ప్ర—రాజా మీ అందరిమీద Civil Court లో దావా చేశారుకాదా?

జ—చేశారు. డిక్రీ ఇచ్చినతరువాతే జమీందారుగారు నీరు ఇస్తున్నారు.

The CHAIRMAN :

ప్ర—1317 ఫసలీ మొదలు ఎక్కువ 47 వరకు 118-7-4 సెన్సులగాక, 1899 లో 86-14-5 అన్నావు. ఇచ్చిన కాగితాలలో కనబడుతోంది. అంతేనా?

జ—చిత్తం. వ్యాజ్యం కాగితాలు మహారాజావారు తీసుకున్నారు. మేము petition పెడితే ఆ రికార్డు కోర్టులోకి తెప్పించుకున్నారు.

Witness No. 86. **Rajahmundry.** **17th January 1938.**

Oral evidence of Mr. Jeevaratnam, son of Basavayya, aged 35, tailor, Keesara village, Muktyala estate.

The CHAIRMAN:

ప్ర—నీవు రైతా ?
జ—నా భూమి జమీందారుగారు తీసుకున్నారు సుమారు 10 సం॥ లకావచ్చినది.

ప్ర—ఎందుకు తీసుకున్నారు ?
జ—మా తాతలకాలం నుంచి భూమి భుక్తం చేసుకుంటున్నాం. జమీందారు గారికీ, గవర్నమెంటుకు చాకిరీచేస్తూ. గవర్నమెంటు వారు సర్వే చేసి పట్టా లిచ్చారు. తరువాత జమీందారుగారి భూములుకాని మీదికాదని తీసుకున్నారు. మేము బీదవాళ్ల మవడంచేత మెదలకుండా ఊరుకున్నాం. 10 ఎకరాల భూమి ఉండేది. వెట్టిపనిచేసే వాళ్లం.

ప్ర—ఇప్పుడెవరు చేస్తూన్నారు?
జ—వారు ఇప్పుడు వేరే మనిషిని జీతానికి పెట్టుకొని చేయించు కుంటున్నారు.

ప్ర—వాడికి యీనాములిచ్చారా ?
జ—ఆ భూములు వారి స్వంత కమతం క్రింద చేసుకుంటున్నారు.

ప్ర—వాడికి ఎంత ఇస్తారు ?
జ—నెలకు రూ. 6

ప్ర—నీవు వ్యాజ్యం వేయలేదా ?
జ—మేము బీదవాళ్లమి. మా గ్రామకరణంగారు ఏమి చెప్పేరంటే మీరు ఎవరితోనూ చెప్పద్దు. అరెస్టు చేయిస్తాడు జమీందారు. మా భూములు కూడా తీసుకొన్నారు. మా భూములు వస్తే మీ భూములు వస్తాయిని చెప్పినారు.

ప్ర—పల్లం భూమా, మెరకభూమా ? ఏమి పండుతుంది ?
జ—మెరకభూమి, జొన్న సజ్జ, పండుతుంది. ఎకరానికి సుమారు పందుం పండుతుంది.

ప్ర—మీ కుటుంబానికి సరిపోతుందా ?
జ—సరిపోతుంది.

ప్ర—ఇప్పుడెట్లా జీవిస్తున్నావు ?
జ—దూరంగా పోయి జీవిస్తున్నాం. మమ్మల్ని ఆడవాళ్లను, మొగవాళ్లను కొట్టితీసుకువెళ్లి ఖైదువేయించి రాజమండ్రి జైలులో పెట్టినారు. కేసర గ్రామంలో రెండు సంవత్సరాలు కాపురం చేశాము. రెండో సంవత్సరం జమీందారుగారి తమ్ముడు వచ్చి వెళ్లగొట్టినారు. అక్కడ ఆగలేక కొంతమంది పోయి రాగాపురంలో కట్టుకున్నాము.

ప్ర—ఇది జరిగి ఎంతకాల మయింది ?
జ—మూడు సంవత్సరాలై నాలుగో సంవత్సరం జారబడుతోంది. కొంతమంది రాగాపురం కొంతమంది దగ్గరనున్న గండేపల్లిలో జీవిస్తున్నారు. చిందా బందా అయిపోతున్నాం. మేము చాకిరి చేసుకొని బ్రతుకుతాము అంటే దమ్మిడి జీతం యివ్వరు. మాకు ఇచ్చినపట్టాలుకూడా ఉన్నాయి. (Presents them.)

ప్ర—పట్టా యినాం భూమి ఎవరి స్వాదీనంలో యుంది ?
జ—జమీందారుగారి స్వాదీనంలో యుంది. స్వంత కమతం క్రింద చేస్తున్నారు.

ప్ర—కరణంగారు భూములు కూడా అట్లేతీసుకున్నారా ?
జ—తీసుకోలేదు. వ్యాజ్యంలో ప్రీవీ కౌన్సిలులో కూడా కరణంగారే గెల్చారు. కరణం భూములు కరణానికి నిలిచిపోయినవి. నిలిచిపోయినాయి గనుక మా భూమికూడా మాకు యివ్వండని జమీందారుగారికి చెప్పినాము. గవర్నమెంటుకు కూడా పిటిషన్ యిచ్చినాము. కోర్టునుంచి నోటీసురాలేదు.

ప్ర—ఇంకా ఏమైనా యిబ్బందులున్నదా ?
జ—క్రిమినల్ కేసులు పెట్టారు. శిక్షలు వేశారు, ఆడవాళ్ల, పిల్లలనుకూడా ఖైదుచేశారు. కొట్టి దౌర్జన్యం చేసినారు. శిక్షపడినవారు నాఅన్నదమ్ములు.

ప్ర—వేరే వేరే పట్టాలు ఇచ్చినారా ?
జ—బాసాల కోటిరెడ్డి, అయిల పోగుల లచ్చాయి వ్రాయి వీరికిచ్చారు. నాకరీపట్టాలు.

ప్ర—ముగ్గురిది జమీందారుగారి స్వాదీనంలో ఉన్నదా ?
జ—ఈ ముగ్గురిదికాక 25 ఊళ్లవారిని సర్వీసు ఈనాములు తీసుకున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఏమిపైరు వేసేదరు ఎంతభూమిల ?
జ—5 లో (X జొన్నసజ్జ, ఉలవ సజ్జవేస్తే రెండుపంటలు, జొన్న పత్తి ఒక టేపంట.

ప్ర—ఎంతధర ఉండేది ఆ భూమి ?
జ—రూ. 300 లో అమ్ముతుంది.

Witness No. 87. **Rajahmundry.** **17th January 1938.**

Oral evidence of Mr. Parvataneni Venkatasubbiah, son of Lakshmiah, aged 34, agriculture, Taluk Ryot Sangha Secretary, Mukkollupadu, Telaprolu estate, Nuzvid taluk.

The CHAIRMAN :

ప్ర—Telaprole Estateలో రైతా మీరు ?

జ—ఔను. ముక్కొల్లుపాడు.

ప్ర—Telaprole Estate Nuzvidలో చేరినదా ?

జ—ఔను.

ప్ర—మీ estate లో యెన్ని గ్రామాలున్నవి ?

జ—సుమారు 30 గ్రామాలున్నవి.

ప్ర—మీ కెంత భూమి ఉన్నది ?

జ—5 యకరాలు మెరక ఉన్నది. పల్లం లేదు పోయినది అంతా. భూమిపోయినదిగాని పట్టా మాత్రం transfer కాలేదు.

ప్ర—ఇప్పటివరకు ఉన్నదా ?

జ—భూమిపోయినను పట్టాలు మాత్రం నా పేరనే ఉన్నవి.

ప్ర—ఎంత భూమి పల్లపు భూమి ఉండేది మీకు ?

జ—5 యకరాలు పట్టాలో ఉండేది.

ప్ర—ఇప్పుడు మీ భుక్తములో లేదా ?

జ—బాకీలకు విక్రయించినాము.

ప్ర—పల్లపు భూమికి ఎంత రేటు ఇచ్చేదరు ?

జ—రూ 5 లు దగ్గరనుంచి రూ 11 లవరకు.

ప్ర—మెరకకు ?

జ—ఆ 8 లు లగాయతు రూ 4 లు వరకు.

ప్ర—పల్లమునకు నీటి పారుదల ఎట్లు ?

జ—చెరువులనుండి. మా యూరిలో రెండు చెరువులున్నవి ; (1) జరీబు చెరువు, (2) పల్లపు చెరువు.

ప్ర—రేటు విషయమై ఏమైన చెప్పుదురా ?

జ—రేటు విషయమై తగ్గవలెను.

ప్ర—ఎంత తగ్గవలెనంటారు మీకు ఉండే దానికంటే ?

జ—గవర్నమెంటు భూముల రేట్లవలె ఉండవలెను.

ప్ర—మీ భూమిదగ్గర ఉన్నవా ఆ భూములు ?

జ—ధర్మాజీగూడెం వగైరాలున్నవి. రూ. 2-8-0 మొదలు 3 మాగాణికి, మెరకకు నాల్గణాలు మొదలు రూపాయివరకు ఉన్నది గవర్నమెంటు భూములకు.

ప్ర—ఆ భూములకంటె మీ భూములు మంచివై ఉండవచ్చును కదా ?

జ—ఇవి అవి ఒకటేమాదిరిగా నున్నవి.

ప్ర—మీ భూములకంటెకూడా గవర్నమెంటు భూములు మంచివా ?

జ—ఔను.

ప్ర—ఇతర estate లు ఏమైనా ఉన్నవా మీ భూముల ప్రక్కన ?

జ—విజయనగరం Estate ఉన్నది. అక్కడ రేట్లు పల్లమునకు రూ 13—14 లు ఉన్నవి.

ప్ర—కనీసం ఎంత ఉన్నది ?

జ—రూ 3 లు లగాయతు రూ 14 లు వరకు ఉన్నది పల్లం.

ప్ర—మెరక ఎట్లున్నది ?

జ—మెరక రెండు రూపాయలవరకు ఉన్నది. కనీసమే ఆ 4 లు హెచ్చు రెండు రూపాయలు.

ప్ర—మీ భూమికంటె మంచి భూములా ?

జ—మా సరిహద్దు భూములే.

ప్ర—మీ భూములు విజయనగరం estate భూములకంటె ఖరీదు కొద్దా ?

జ—ఎక్కువగా నున్నవి.

ప్ర—పల్లపు రేటు మీ estate విజయనగరంకంటె తక్కువ కాదా ?

జ—ఔను. ఆ భూములు విజయనగరం Estate భూములు మా భూములకంటె సారవంతమగు భూములు. జరీబు విషయములో రూ 10 లు లగాయతు రూ 27 లవరకు ఉన్నది. జరీబు అనగా పొగాకు పండేవి. విజయనగరం Estate లో చెరువులక్రింద జరీబు లేదు. ఊళ్లో చెరువులక్రింద జరీబున్నది. నూతులక్రింద పండించేవి వుయ్యూరు estate లో రూ 1-4-0 లు స్వంత బావులక్రింద పండించుచున్నారు గనుక రూ 1-4-0 లు మాత్రమే ఉన్నది. అదే ఎక్కువ రేటు అక్కడ జరీబు చెరువులక్రింద 84 యకరాలు సాగు ఉండేది. దానిక్రింద 150 యకరాలు పల్లపు సాగుచేయుచున్నారు.

ప్ర—జరీబు సాగు ఇప్పుడున్నదా లేదా?

జ—84 యకరాలు ఉన్నది. ఎల్లప్పుడుకూడా జరీబు 84 యకరాలే. జరీబుకాకుండా 150 యకరాలు మెరక, పల్లం జరీబు క్రింద సాగుచేయుచున్నారు. ఈ 84 గాక ఇంకా 150 యకరాలు సాగుచేయుచున్నారు. మాగాణి ఫలించేటప్పటికి జరీబుకు నీరు ఉండదు. చెరువులు ఖాళీగా నుండును. జరీబు పంట చెడిపోవును. అది మాకు తీరని నష్టం.

ప్ర—150 యకరాలు చెరువు క్రింద నీరు పోవుట ఎన్ని రోజులనుండి?

జ—సుమారు 30 సంవత్సరాలనాడు ప్రారంభించి ఇప్పటికి 150 యకరాలు ఉన్నది. ఒకప్పుడు Registered Notice కూడా ఇచ్చియున్నాము. రాజాగారికి Registered Notice స్వంతంగా ఇచ్చినాము. మాకు జరీబు పండుటలేదు, చాలానష్టం వచ్చుచున్నది అని Notice ఇచ్చినాము. జవాబు యివ్వలేదు. జరీబు చెరువు క్రింద సాగుచేసికొందుము. పల్లపు సాగుచేసికొందుము అని ధరఖాస్తుపెట్టితే యీ చెరువు జరీబు సాగుకు పుట్టినది పల్లపు సాగుకు ఇచ్చుటకు వీలులేదు అని 1925 వ సంవత్సరములో endorsement ఇచ్చినారు. వరిసాగు చేయుటకు ధరఖాస్తు మంజూరుచేయబడదు అని endorsement యిచ్చినారు. 1925 వ సంవత్సరము నాటికి చాలవరకు సాగై ఉన్నది. దరమిలా తక్కినది సాగు అయినది. జరీబు చెరువు క్రింద పల్లపు సాగులేకుండా చేయమని మా ప్రార్థన. నివేశనములకు 2—12½ శిస్తులున్నవి ఒక యకరాకు అది తీసివేయవలెనని ప్రార్థన.

ప్ర—నివేశనములు అనగా ఏమిటి?

జ—ఇండ్లు కట్టుకొనే స్థలమునకు యకరాకు 2—12½ వరకు రేట్లు వేసినారు. మామూలుగా పట్టా భూములలో రైతులు ఇండ్లు కట్టుకొన్న మామూలు రేట్లే యిచ్చుకొనుచున్నారు. నివేశనమునకు శిస్తు 2—12-8-0 వరకు తీసికొనుచున్నారు. ఇల్లు కట్టుకొన్నది "గ్రామకంఠం" గనుక శిస్తు ఉండకూడదని మేము చెప్పేది. శిస్తులు వసూలుచేయు విషయంలో నైరుబు ఆపు చేయించి శిస్తులు కట్టేదాకా కోయుటకు వీలులేదు అని ఆపివేయుచున్నారు. అప్పుడు రైతులువెళ్లి ఉద్యోగస్థులను ఆశ్రయిస్తే Forest Watcher లకు చీటీ వ్రాసియిచ్చెదరు. ఉద్యోగస్థులు ఉద్యోగస్థుల చుట్టు తిరగవలసివచ్చుచున్నది. ఆవిధంగా రశీదుకూడా ఉన్నది. వారు ఇచ్చిన చీటి కూడా ఉన్నది. (Files the chit రశీదు.) 1342 వ ఫసలీనుండి పంటలులేవు. అప్పటినుండి రాజాగారితో చెప్పుకొనుటకు వెళ్లినాము. దర్శనము కాలేదు. Remission లేదు పండకపోయినను వాటినిగురించి Remission లేక పోయినా పంటలు లేక పోయినా రైతుకు సహాయం లేకపోగా శిస్తు బాకీ క్రింద భూమిని రూ 200 లు ఖరీదుగల దానిని యెకరం రూ 10 లకు వేలము వేయించుకొని అమరక పరచుచున్నారు. 42 వ ఫసలీ నుండి అటువంటి భూములు చాలా ఉన్నవి. 42 వ ఫసలీ 43—44 వరకు జప్తులు జరిగి వేలాలై వారు రైతులకు సగం అంబారం ప్రకారం అమర్చినారు. మొన్న October లో దాఖలుచేసిన List దాఖలా పొలాలు వేలం అయినవి. పంటలు లేక అల్లాడిపోవుచుంటె చెప్పుకొనుటకు దర్శనం లేకపోగా పొలాలు అన్నీకూడ 500 రూపాయలు కిమ్మతుగల భూములు రూ 25 లకు వేలములో కొట్టివేయించుకుని అంబారం పాలుకు అమరకం చేయించుకున్నారు. ఈ Listలో భూములు పల్లాలున్నవి. మా గ్రామంలో Co-operative Society ఉన్నది. 10 వేలువరకు అప్పులు తీసికొన్నాము. జమీందారివేలం అయిపోయినవని Loans Society వారికికూడా తెలియపరచినాము. మాకు భూములు ఎంత ఉన్నది జమీందారుకు ఎన్ని వేలం అయినది. 45 వ ఫసలీలో దాఖలుచేసిన కాగితములలో కనపడును. రూ 10 లు బాకీవున్న రూ 500 లు ఖరీదుగల భూమి వేలం అయినాకూడా రైతు ఏమియు చేయలేక ఉన్నాడు. ఈ సంవత్సరం రాజాగారి కొరకు 11 దఫాలు వెళ్లినాము. దర్శనంకాలేదు. ప్రజల పరిపాలన లేదు. చాలా యిబ్బంది పడుచున్నాము. తినుటకు అన్నములేదు. 45 వ ఫసలీలో భూములు October లో వేలము అయినవి. తరువాత దస్తావేజుకూడ అయినది. ఇన్నివందల ఖరీదుగల భూమి ఇన్ని రూపాయలకు వేలం అయినది అని ఉన్నది. 1937 వ సంవత్సరములో యకరా 300 చొప్పున 5 యకరాలు 1,500 కొన్నారు. రూ 900 లు కిమ్మతుగల భూమి ఖరీదు రూ 40 లకు వేలం వేయించుకున్నారు. ఆ భూమి చెలసాని వెంకటసుబ్బమ్మది. శిస్తు కట్టని కారణంచేత శిస్తు రూ 40 ల శిస్తు దానికే వేలం అయినది. ఆ భూమి estate పేర ఉన్నది. రూ 40 లు యిచ్చుకొంటాము అని చెప్పినా ఇయ్యలేదు. Estate వారు స్వాధీనంచేసికొన్నారు. మేము ఇవ్వవలసిన సొమ్ము Money Order చేయలేదు. మా భూమి మాకు ఇప్పించమని కోరితే ఇవ్వలేదు. ఈ రోజువరకు వారి స్వాధీనంలోనే ఉన్నది. రైతులకు అంబారం సగమునకు అమర్చినారు. రాజుగారు ప్రత్యేకించి ఒక ఊరుకట్టించినారు.

ప్ర—ఏవిధంగా ఇన్ని భూములు వేలం అయినవి?

జ—42 వ ఫసలీలో 21 వేలాలు. 41 యకరాల 29 సెంట్లు భూమి రూ 1,041-8-0 లకు వేలం అయినవి; దాని ఖరీదు రూ 6,650 లు. 43 వ ఫసలీలో 39 వేలాలు అయినవి. య 95.41 లు భూమి రూ 2,145 లు వేలం అయినది; దాని ఖరీదు రూ 15,700 లు. 44 వ ఫసలీలలో 31 వేలాలు అయినవి. 98 యకరాలు 3 సెంట్లు భూమి; రూ 2,170-8-0 లకు వేలం అయినది; దాని ఖరీదు రూ 1,27,000 లు. 45 వ ఫసలీలో 71 వేలాలు అయినవి. 231 యకరాల 61 సెంట్లు భూమి రూ 3,577-11-5 లకు వేలం అయినది; దాని ఖరీదు రూ 35,525 లు మొత్తం 162 వేలాలు అయినవి. 469.34 యకరములు భూమి రూ 70,575 లు ఖరీదుగల భూమి రూ 8,934 11-5 లు వేలం అయినది. దానిని సేద్యం చేయుటకు అరణ్యంలో ఒక ఊరుకట్టించినారు. కొల్లకొండ గ్రామం అరణ్యం ఊరు కట్టించినారు. Nizam నుండి Labour తీసికొనివచ్చి వారిచేత సాగు చేయించుచున్నారు. Hyderabad నుంచి తీసికొనివచ్చినారు. గత సంవత్సరంలో

వచ్చినారు. ఒక సంవత్సరం స్వంతకమతం పెట్టినారు. అంతకుముందు సంవత్సరం మా యారివాళ్లకే యిచ్చినారు. తరువాత గ్రామంలో పంటలులేని కారణంచేత Societyలో 10 వేలు బాకీ ఉంటే ప్రజలమీద 6 వేలవరకు decreeలు పొంది ఉన్నారు. Bank వారు execute చేయుటకు సిద్ధముగానున్నారు. మా భూములు estate భూములైపోవుచున్నవి. మేము ఆగము అని చెప్పుచున్నారు. ప్రభువులతో చెప్పుకుందామంటే దర్శనం లేదు. క్లిష్ట పరిస్థితులలో నున్నాము. గ్రామం మొత్తం 4,500 యకరాలు దానిలో 2 వేలు మాత్రం శేద్యం అగుచున్నది. మిగతాది అరణ్యం. దానిలో 1,600 యకరాలు మెరక ఉన్నది. 320 యకరాలు మాగాణి 84 యకరాలు జరీబు మొత్తం రెండు వేల యకరాలు. 1346-47 వ ఫసలీలోకూడా బాకీ ఆ విధంగా ఉన్నది. ఇదికూడా జప్తు పెట్టవలెనని పనిచేయుచున్నారు. Remission ఇప్పించమని Petition పెట్టుకుంటే ఇవ్వబడదని ఆర్డరు యిచ్చినారు. రాజాగారు (1926-27 వ సంవత్సరములో). రంగనగూడెం అడిగూడా Telaprolu Estate వి సాయిదాయకపు భూములు. ఒకచోట డొంక 2 cents ; 7 cents దేవాలయ భూమి. ఇంకొకచోట 20 cents పట్టా యిచ్చినారు. చెరువులోతట్టిన కొన్ని భూములు పట్టాగా యిచ్చినారు రైతులకు. ఆ పొలాలు చెరువు నీరు పెట్టినప్పుడు ముంపుతీసికొనును. ఆ రైతులు దొంగతనముగా గండి కొట్టెదరు. ఒక చెరువుకు కళింగలేదు. ఆ చెరువునిండునప్పటికి ప్రమాదమైన వర్షము కురిసినప్పుడు రైతులు నీళ్లు తెగగొట్టి వర్షము తగ్గగానే కట్టెదరు. రైతులలో సరియైన ఐకమత్యం లేనప్పుడు నీరు నష్టమగును. కళింగలులేని కారణమున చెరువులు సరియైన మరమ్మతులలో ఉండవలెను.

ప్ర—చెరువు మరమ్మతుకు ఎంత అగును ?
జ—నాలుగు వేల రూపాయలు ఖర్చు అగును. రెండు చెరువులకు.

ప్ర—నాలుగు వేలు మరమ్మతుకు ఖర్చయితే పంట బాగా పండునా ?
జ—సరిగా చెప్పలేను.

ప్ర—మీరు కాగితం వ్రాసియిచ్చినారా ? వ్రాసియిచ్చిన దానినిగురించి చాలా చెప్పకండి. మళ్ల వ్రాసియిచ్చినది చెప్పితే ఆలస్యం అగుటలేదా ?

జ—1342 వ ఫసలీకి పూర్వం Remissionల గురించి అర్జీలు పెట్టుకుంటే 1, 2 సంవత్సరములు కొద్ది Remission ఇచ్చినారు. దానిలోకూడా estate ఉద్యోగులకు దానిలో సగమువంతో నాల్గవవంతో ఏర్పాటు చేసికొని ఖాయపరిచెదరు. దీనికి public document ఉండదు. ఆ మూడు సంవత్సరములు జరిగిపోయినదాకా దుడుకుగనే ఉండును రైతుకు. అటువంటి Remission గురించికూడా ఉద్యోగస్థులకు యీ విధముగా యిచ్చుకుంటేనేగాని ఆ Remission ఇచ్చుట జరగదు. మా గ్రామంలో అరణ్యమునుండి కట్టె కంపతెచ్చుకొనుటకు రైతులకు సర్వ హక్కులు ఉండేవి. అవి ఇప్పుడు వారి Permission ఉంటేనేగాని తెచ్చుకొనుటకు వీలులేదు. ఇప్పుడు చీట్లు యిచ్చి నడుపుచున్నారు. రైతు 4, 5 దఫాలు తిరుగుట, ఆశ్రయించి రశీదు ఇమ్మని కోరుట జరుగుచున్నది. ఏ election గురించో వోట్లు యివ్వవలసివస్తే వారి యిష్ట ప్రకారం చేయకపోతే మేము Congress వారికి వోట్లు ఇచ్చినామని పశువులను దొడ్లోపెట్టి ఇబ్బందిపెట్టినారు. పోయిన electionలో కూడా నేను Congressను support చేసినానని నా పట్టాలో ఏమీ బాకీ లేక పోయినాకూడా పట్టా మొత్తమునకు నామీద decree పొంది నా పశువులను జప్తు చేయించినారు. గాన వేలం రద్దు అయినది ఇట్లు ప్రజలను ఇబ్బందిపెట్టుచున్నారు. మా గ్రామ అరణ్యం శేద్యం నిమిత్తం యిచ్చివేయుచున్నారు. కొర్లకొంట గ్రామము నైజాంవాళ్లను తీసికొనివచ్చి అరణ్యం శేద్యంకు యిచ్చివేసి ఉన్నారు. Congress వారు వచ్చిన తరువాత కొర్లకుంట, ముక్కొల్లుపాడు యిచ్చివేయుచున్నారు. శోభనాపురంలో మామిడితోటలు వేయించుచున్నారు; ఆ భూములు ఆ విధంగా శేద్యమునకు యిచ్చివేయుచున్నందువలన నష్టం కలుగుచున్నది. అడివి నరికి 100 యకరాలు మామిడితోట రాజాగారు వేయించుచున్నారు. అరణ్యం హరించిపోవుచున్నది. Upland villages లో అరణ్యం లేకపోతే రైతు తిరుగుటకు వీలుండదు. గ్రామ భూములు నీరసం అయినవి. ప్రతి రైతు పశువులను ఎక్కువగా పెంచకపోతే సేద్యమునకు వీలుండదు. మెట్ట అరణ్యం అంతా సాగులోనికి వచ్చినది. రెండు వందల యకరాలు మాగ్రామంలో, కొర్లకుంటలో 400 యకరాలు, శోభనాపురంలో 200 యకరాలు శేద్యంలోనికి వచ్చినది. కొర్లకుంటలో రూ 33-12-0 లు పల్లమునకు rate ఉన్నది. అది భరించేభూమి "నాలాయక్ "అయినది. రూ 33-12-0 లు జరీబుకు రేటు. మాగాణి చేసికొన్న జరీబు రేటు తగ్గలేదు. తరువాత మాకు కావలసిన విషయములు (1) శిస్తు రేటు 1/6 నికరాదాయం ఉండాలి. (2) నీటి వసతులు D.P.W. వారిద్వారా మరమ్మతులు జరుగుచుండవలెను. .P.W. వారు నీటి పెత్తనంచేయుచుండవలెను. (3) శిస్తు వసూలుచేయు అధికారం గవర్నమెంటువారికే ఉండవలెను. (4) అడవులలో ఉచితముగా హక్కు ఉండవలెను. రైతుకు మాకు 10 సంవత్సరములకు పూర్వం ఉచితహక్కు ఉండేది. మాకు కావలసిన కట్టె కంప వగైరాలు తెచ్చుకొనుచుండేవారము. ఇది జమీందారుగారే కొత్తగా తెచ్చిపెట్టినారు. ఇప్పుడు కూడా రేట్లు లేవు. డబ్బు వసూలుచేయుటలేదు. వారి శలవుపొంది తెచ్చుకొనవలెను. Upland villagesలో కంపవేయకపోతే పండదు. పూర్తిగా అరణ్యం హక్కు రైతుకే ఉండవలెను. అడవిలో పందులు వగైరాలు చంపుటకు రైతుకు అవకాశంలేదు. మా గ్రామంలో ఒకరు తుపాకితో పందులను కొట్టితే Licence cancel చేయించినారు. నాల్గు సంవత్సరముల్రకిందట, జమాబంది విధిగా ఉండవలెను ప్రతి సంవత్సరము ఇదివరకు అప్పుడప్పుడు జరుగుచూ ఉండేది.

ప్ర—ఎన్ని ఏండ్లక్రింద జరిగినవి జమాబంది ?

జ—అవి సరిగా చెప్పలేను. ఇప్పుడు అది సరిగా జరుగుటలేదు. రైతు సంఘములు Recognise కావలెను. అరణ్యం పంచాయతీ స్వాధీనంలో ఉండవలెను.

Mr. V. V. JOGIAH PANTULU :

ప్ర—మీ గ్రామంలో పశువుల భూమి ఎంత ఉన్నది?

జ—2,500 యకరాల అరణ్యం ఉన్నది. పశువులు తిరుగుటకు జరీబు ఉన్నవానికి పన్ను లేదు. జరీబు లేనివాళ్లకు పన్ను తీసికొంటారు. అవుకు గేదెకు పావలా అడివిలోనికి వెళ్లితే.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఇంటి స్థలమునకు 2—12 వరకు శిస్తు వసూలు చేయుచున్నారు అని చెప్పినారు. ఎప్పటినుండి ?

జ—చాలా కాలంనుండి ఉన్నది. నేను ఎరిగిన దగ్గరనుండి ఉన్నది. నాకు 44 సంవత్సరములు వయస్సు. నాకు అమోస్తరు భూమిలేదు.

ప్ర—అమోస్తరు శిస్తులో ఎన్ని ఎకరములున్నవి?

జ—40 cents ఉన్నది.

ప్ర—దాని విషయంలో జమీందారుకు అర్జీ పెట్టుకున్నారా ? వారు ఏమన్నారు ?

జ—నివేశనస్థలం యకరం రూ 2 ల రేటుకలది 10—12 ఉన్నది. గొల్లగూడెం అనే ఊరు ఉన్నది. రైతుకు 25 cents ఇచ్చినారు. దానికి అ 8 లు చొప్పున శిస్తు వేసినారు. కొంతలో ఇల్లు కట్టుకున్నాను అందులో ఉంటాను.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—అరణ్యంలో భూమి ఇచ్చినారా ?

జ—నజరానాలేదు. శిస్తు తీసికొనుచున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీది ముక్కొల్లుపాడు కాదా? కొల్లకుంట, శోభనాపురంగురించి చెప్పినారు. మీరా గ్రామాలు చూసినారా ?

జ—నేను తాలూకా సంఘ Secretaryని ఆ గ్రామ పద్ధతులు తెల్సికొనుటకు వెళ్లినాను.

ప్ర—'జరీబు' పంట చెరువుక్రింద సరిగా పండలేదు అని చెప్పినారు. మీకు 'జరీబు' ఏమైనా ఉన్నదా స్వంతంగా ?

జ—నాకు స్వంతంగా లేదు. ఇతరులకున్నది.

ప్ర—150 యకరాలు పల్లంచేసినారు అన్నారు. Estate Land Act తరువాతనా ! Court of Wards చేసినది కదా ?

జ—Court of Wards time లో కూడా కొంత చేసి ఉంటారు. తరువాత మా రాజాగారుచేసినారు.

ప్ర—పుయ్యూరు estate లో రేటు 3—14, 15 ఉన్నదని చెప్పినారు. వాటి ధరలు తెలియునా ?

జ—పోతిరెడ్డిపల్లి మాపూరు దగ్గరే.

ప్ర—జరీబు పొలం నీరు చాలదు అని అర్జీ పెట్టినారా?

జ—రాజాగారికి ఆగ్రహం కలుగును అని ఇటువంటి అర్జీ పెట్టబడలేదు. నామీద suit దాఖలుచేస్తే ఆ వూళ్లో ఉండుటకు అస్కారంలేదని జడిసి అందరు మాట్లాడకుండా ఉన్నారు.

ప్ర—మీ Taluk Ryot Sangham ఎప్పుడు పుట్టినది ?

జ—1927 వ సంవత్సరములో పుట్టినది. నేను Secretary. ఈ సంవత్సరం మూడు మాసములు అయినది నేను వచ్చి.

ప్ర—మీ చెరువులకు కాలవ త్రవ్వినారు కదా ?

జ—కాలువ పూడిపోయినది. పాగతోటలు పోరుచున్నవి. అది నిరర్థంగా ఉన్నది.

ప్ర—రేట్లు జాస్తీ ఉన్నవని చెప్పినారు. state Land Act అయిన తరువాతనా అది?

జ—మా గ్రామం హెచ్చు రేట్లు పూర్వంనుంచి ఉన్నవి.

ప్ర—Estate Land Act పూర్వపు రేట్లే ఉన్నవి. Estate Land Act వచ్చిన తరువాత హెచ్చు చేయలేదు?

జ—వెనుకనున్న రేట్లే హెచ్చుగానున్నవి. అవి తగ్గించవలెనని కోరుచున్నాను.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—ఇప్పుడున్న రేట్లు హెచ్చు అగునా ?

జ—ఔను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—పంటలుపోయి నష్టపడుచున్నారని అర్జీ పెట్టినారా ? కలెక్టరుగారికి అర్జీ పెట్టియున్నారా ?

జ—లేదు. రాజాగారికి అర్జి పెట్టుకున్నాము. రాజాగారికికూడ అర్జి పెట్టుకొనుటకు వీలులేదు. మా గ్రామంలో పల్లం 300 మెరక రూ 50 లవరకు ఖరీదు ఉన్నది.

Witness No. 88. **Rajahmundry.** **17th January 1938.**

Oral evidence of Mr. Alakki Venkataramayya, Pleader, Pithapur.

Mr. Venkataramayya informed the Chairman that he had already submitted a memorandum (written) to the Committee. He said that he was practising as a pleader for more than thirty years. On account of old age, he retired from the profession some fifteen years ago. He owned lands both in the Pithapur zamindari and also in the neighbouring Government villages. In the zamindari area, he owned nearly 80 acres dry and wet inclusive.

The witness continuing further said that the ryot was the proprietor of the soil, for the simple reason that the person who brought the land under cultivation before the permanent settlement was considered to be the real owner of the soil. He said that he was not quite certain about the date, when the Pithapur zamindari was established. It was commonly believed to have been granted as a gift to the ancestors of the present Maharaja, by the Nawabs of Hyderabad.

Mr. Venkataramayya stated that he was paying about Rs. 500 as rent to the Maharaja of Pithapur up to 1932. In 1932, the zamindar filed suits for enhancing the rent by As. 2 in a rupee. Many suits were decreed ex-parte and the witness contested the claim for enhancement and the matter went up to the High Court and it was decided that an enhancement of one anna six pies per rupee could be made. To his knowledge, the rates on the wet lands before 1932 ranged from Rs. 3 to Rs. 20 per acre. Since 1908, the only enhancement was in 1932. In the adjoining Government villages, wet lands fed by the Yealuru river, the rate per acre was only Rs. 12, whereas in the zamindari area, he had to pay Rs. 22 per acre. In the Government villages on account of the depression they were getting some remissions also for the last three or four years. He pleaded for remission in the zamindari areas also. There was much difference between the lands in the Government villages he was talking about and the lands in the zamindari area. The Government lands were decidedly better in quality and yield.

To further questions from the Chairman, the witness added that he was in possession of his zamindari lands for the last thirteen years. During the time of the late Raja, there used to be increases in the rates of land rents. There used to be Vonthuvardhi system. Once in two or three years, there used to be a jamabandi. The Guthum system was also in vogue. The Mujra was given to leading ryots in villages and they increased the zapitha in each village. Each tenant then had varadi over lands. That system was dropped during the time of the Court of Wards, somewhere between 1890 to 1899, during which period also the witness was a pleader for the Court of Wards. The fair and equitable rent according to him would be a rent obtained by deducting the increase of 1932 and then remitting 2 to 3 annas per rupee in the remainder, i.e., after cancelling the enhancement of 1932, in the remaining sum, a remission of 2 to 3 annas must be given and the rent fixed. That would be a fair and equitable rent. When asked to explain how he arrived at that figure, the witness stated that he had leased out 16·60 acres of wet lands of his for Rs. 960 before 1930. On account of the fall in prices, he had to give a remission of Rs. 200 in 1930. In 1931, the lands were leased for four garisais of paddy. In 1934, a bag of paddy was sold for Rs. 2–8–0, then he got only Rs. 250. From his own experience, he said that what he had suggested was equitable and fair. Then the witness proceeded to explain how he had to spend enormous sums of money to obtain better yields and how he had to incur a recurring annual expense. The witness wanted that the dry-rate in the zamindari areas, should be the same as that in ryotwari villages.

Continuing Mr. Venkataramayya added that about thirty years ago, there used to be the waram system. For every village there used to be panchayatdars who assessed the annual crop in all the lands and they fixed the zamindars' share of the produce as they liked. In assessing the produce also, they always over-estimated and thus caused great harm to the actual tiller of the soil. That system did do any good to the tenant. Somehow it was subsequently changed into cash system. Under cash system there would not be much difficulty for the tenants. Under the sharing of the produce system the ryot suffered, because, he was always at a great disadvantage when compared to the zamindar, who could dictate his terms as he liked irrespective of the seasonal vicissitudes. He also urged that under the cash system, remission was necessary in deserving cases.

మాది పోలవరం జమీందారు గ్రామం. యిప్పుడు పిఠాపురంలో చేరింది. ప్రస్తుతము శిస్తులు ఎక్కువ. తక్కువ శిస్తులు వుండేవి. సుబ్బయ్యగారు వుండేటప్పుడు శిస్తులు తక్కువగా వుండేవి. పాపయ్యగారు, సుబ్బయ్యగారు వారి మేనేజుమెంటులో చెరువులు బాగుగా మరామత్తు చేయించేవారు. నా తండ్రి యిజారాదారుగా వుండేవాడు. 2 చెరువులను క్రొత్తగా త్రవ్వించినారు. అప్పుడు ఎకరానికి 4, 5 రూపాయలు వుండేవి. మెరకకు 0-6-0, 0-8-0 వుండేది. నా చిన్న తనములో ఆలావుండేది. నాకు 4 ఎకరాలు వున్నవి. ఇప్పుడు చెరువులకు మరామత్తు లేదు. గాళ్లు సున్నము అంతా కొట్టుకొని పోయినది. గట్లు బాగుగా నున్నవి గాని కొమ్ములు తెగిపోయినవి. Engineer గారు వచ్చి చూచినారు. తరువాత సంవత్సరానికి 4 గురు మనుష్యులు వచ్చి మరామత్తు చేయవలెను అని వచ్చినారు. మా గ్రామానికి వచ్చి ఒక గొర్రెను కొట్టవలెనని చెప్పితీసుకున్నారు. ఒక వంద బుట్టలమన్ను వేశి వెళ్లి పోయినారు. కంట్రాక్టరు తరపున పనిచేశాము అని చెప్పినారు. రాత్రి వర్షం కురిశినది. ఉన్నది లేనిది కూడా కొట్టుకొని పోయినది. పిఠాపురం వారి స్వాధీనంలో వచ్చిన తరువాతనే Engineer గారు వచ్చినారు. శిస్తులు బాగువున్నవి. మెరక భూమిలో వులవలు, ఆముదాము వేస్తాము. నాకు మొత్తం మీద 30 ఎకరాల భూమివున్నది. పల్లం రెండు ఎకరాలు వున్నవి. పల్లానికి ఎకరానికి రూ. 4 వేస్తారు. మెరకకు రూ 12-0-0 లు యిస్తున్నాను. కొండ భూమి 7 ఎకరాలు కూడా వున్నవి. సర్వే చేసి పల్లానికి 2 రూపాయలు మెరకకు 1 రూపాయ యిచ్చేటట్టు చేస్తే బాగా వుండును. అంతకంటె ఎక్కువ చేస్తే కష్టముగానుండును. ఇవ్వలేము. రెండు చెరువులు వున్నవి. కలింగులు కొట్టుకొని పోయినది. కొమ్ములు తెగి తెగిపోయినవి. జమీందారుగారు మరామత్తు చేసేటట్లు చేయవలెను. ఒప్పుకొని శిస్తులు ఎక్కించినారు. చెరువులను మరమత్తుచేసి శిస్తులు ఎక్కించినారు అన్నారు. మరమత్తు మాత్రము చేయలేదు. పాపయ్యగారు చెరువులను త్రవ్వించి నాశిస్తులు ఎక్కించ లేదు. మీరు స్వయముగా వచ్చి చూస్తే మీకే తెలియగలదు.

ఫల వృక్షముల విషయములో మాకు హక్కు భుక్తములు వుండినవి. తాటి, మామిడి, పండ్లు కాయలు అంతా ఏమీ యివ్వకుండా అనుభవించే వాళ్లము. లాండు ఆక్టు రావడానికి పూర్వము మేము తింటూ వుండే వాళ్లము. యిప్పుడు ఆ హక్కులు లేవు.

To questions put by Mr. V. V. Jogiah Pantulu, the witness said : కొండపోళ్లు మా గ్రామములో వున్నవి. వాటికి కూడా పన్నులు వసూలు చేస్తున్నారు. ముందుపోడు వ్యవసాయం చేస్తే జమీందార్లు 3 సంవత్సరముల వరకు ఏమీ తీసుకునేవారు కారు. 3 సంవత్సరములు అయిన తరువాత ఒక్క రూపాయ, రూపాయన్నర పన్ను వసూలు చేశేవారు.

చెట్లను నరికితే కేసులు పెట్టి బాధిస్తారు.

పశువులను పుల్లలేకుండానే అడవులలో మేపు కొనే వారము. చాలా కాలమునుండి కూడా నాగళ్ల కోసము, యింటికి కావలసిన కర్రలు, కసువు వగైరాలు కోయ నీలకు ఏమి చెల్లించకుండనే తీసుకొని పొయ్యేవాళ్లము. కలెక్టరువారి వుత్తరువు అలాగువున్నది. మా గ్రామం మన్యంతో కలసివుంటుంది.

పోలవరంలో కలసివుండేవరకు పట్టాలు యిచ్చివున్నారు. పిఠాపురంలోనికివచ్చిన తరువాత పట్టాలు యింకను యివ్వలేదు. అంత తెలివి తేటలు మాకు లేవు.

చెల్లించిన సొమ్ముకు రశీదులు యిస్తుంటారు. ఒక్కొక్కసారి యివ్వడం లేదు.

మాకు Agency వదలిపెట్టి అవతలికి రావలెనని వున్నది. మాకు మంచి చెడ్డలు ఏమీ తెలియడంలేదు. బయటకు రావలెనని ఉన్నది.

మాది అడవి ప్రదేశము. కాగితాలు లేవు. వుత్తరాలు వ్రాస్తే చింపి వేస్తారు. మేము ఎందుకు అక్కడ చావవలెనుండే.

నావద్ద కాగితాలు పోలవరంలో నున్నది. కొన్ని యిక్కడ వున్నవి. వానిని దాఖలు చేసుకుంటానండి.

Witness No. 94. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Mr. Jasti Chendranna, Rajapalayam village, Gangole estate.

మా గ్రామాలలో రేటు అనేది చెప్పడానికి వీలులేదు. యకరాల లెఖలేదు. సర్వేలేదు. కొలతలేదు. మా గ్రామాలలో "కత్తులు" "మంచెలు" లెఖలే అమలులో నుంటుంది. మంచెలు అంటే ఒక మంచెవేసి దానిపైన ఎక్కివడి కాలువేస్తే ఆ రాయి ఎంతవరకు పోతుందో అంత భూమి అన్నమాట. కత్తి అంటే ఎంత నరకగలమో అంత అడవి ప్రదేశమన్నమాట. అడవులంతా మెట్ట వేస్తాము. 60 సం॥లకు పూర్వము కత్తికి రూ. 1 న్ను మంచెకు రూ. 4 యిచ్చే వారము పన్ను, తరువాత గుత్త క్రింద చేశేవాళ్లము. మాకు పోళ్లుకూడా వుంటూన్నవి. వానికి చెలకలు అంటారు. వీనికి అంతా కూడా పెచ్చుకట్టారు. మళ్లకు రూ. 4 నుండి 7 లకు పెచ్చుచేశారు.

మా గ్రామ భూములను 10-12 సం॥రాల క్రింద సర్వే చేశారు. రూ. 4 నుండి 10 చేశారు. కొండ భూములంతా పట్టి భూమి. యిసుక భూములు నీటికి రూ 4 లకు తక్కువ రేటు లేనేలేదు. పండడములేదు. ముందు రోజులలో మంచెకు జోడా కుంచెడు పుచ్చుకొనేవారు. యిది జమీన్దారుకు, గుర్రము వాడికి కుంచెడు, లోకలు తిత్తులు, యివికూడా యిచే వారము. పుట్టికి బస్తా మినహాయించు కొనేవారు. బంట్రోతు కుంచెడి, ధర్మానికి కుంచెడు యిచ్చే వాళ్లము. ఊడ్చేటప్పుడు బంట్రోతులు వుండేవారు. వారికి 2 కుంచెలు యివ్వవలెను. ప్రతి రోజులు యివ్వవలెను. 10 రోజులకూ యివ్వవలెను. పుట్టికి 200 కుంచాలు బస్తాకు 20-25-కుంచలు పట్టును. చెరీ సగము పోతుంది.

మాకు కొండవాగులున్నవి. దీని క్రింద సాగుబడి చేస్తే రూ. 10 ల రేటు యిప్పుడు కొన్ని సంవత్సరాలకు ముందు సర్వేచేశి స్వంత శేరీలు వేయించుకొన్నారు. నాలుగు ఎకరాలపల్లం భూమి స్వంత శేరీలు వున్నవి. ఆక్టు వచ్చిన తరువాత 12 శేరీలు వున్నవి. గంగులగోపవరంలో శేరీ, రాజుపాళయం శేరీ, బుచ్చిపాళయం శేరీలు వున్నవి. ఎక్కడ చూచినా శేరీలే, వ్రేలిముద్రలు వేయించడం. తీసుకొనివెళ్లి పోవడం. పట్టా యివ్వడంలేదు. ముచ్చిలికాలులేవు.

మాకు గ్రామకంఠం లేదు. ఎంత కొట్టితే అంత అడవులలో ఆక్రమించుకోవడం ఖాళీస్థలాలన్ని అమ్ముకుంటూ వున్నారు. బంగాళాలు కట్టుకుంటూన్నారు. రైతు డిదగ్గర భూములను ఊడ పెరుకొంటూ వున్నారు. మూరు మూని రామానాయని భూములంతా లాగుకొన్నారు. గవర్నమెంటువారు యిచ్చిన పట్టా భూములను కూడా లాగుకొంటూవున్నారు. రైతు జిరాయతీ భూములలో నాలుగు వేల యెకరాలు వుండినవి. యీ భూమిలో మామిడి, జీడి మామిడి, కొబ్బరి చెట్లువున్నవి. దానినంతా ఆక్రమించు కొన్నారు. జమీందార్లమీద ఏమైనా చెప్పిన యెడల యిల్లులాగి పారవేస్తారు. ఉండడానికి చోటు లేకుండా చేస్తారు. ఆ గ్రామంలోనుంచి లేచి పోవలసినదే. కోయ దొరలు కాంగ్రెసులో రానియ్యకుండా చెదరగొట్టినారు. కురపాకులో యిల్లు పీకి పారవేశారు. యింటికి కాల్చి వేశినారు.

జమీన్దార్లకు బంగాళాలు గింజలకు యిండ్లు కట్టించు కొనేవారు వీటికంతా వెట్టి చాకిరీ చేయవలసినది. బండ్లుతోలితే కూలి ఏమి యివ్వడంలేదు. కోయవాళ్లకు అంతా కష్టాలే. బంజరులు లేనేలేవు.

రాయపూడి, దొండపూడి మధ్య చెరువుండేది. దానిని తొమ్మి సంవత్సరములనుండి శేరీక్రింద మార్చి వేశినారు. మామిడి తోటలకు కొబ్బరి తోటలకు వేలం వేశారు ఎకరానికి 10 రూలు శిస్తు వేస్తున్నారు. చెరువులు పోయినవి. ఆరువేల ఎకరములు యీ చెరువు క్రింద సాగులో నున్నది. చెరువులో గండివున్నది. యిప్పుడు చూడవచ్చును. ఇప్పుడు బొటనవ్రేలు మధ్యవున్నది. చెరువుక్రింద సాగు అయ్యే భూమి వున్నది. నీరు నిలువవుండడం లేదు.

పన్నులను తగ్గించవలెనండి శిస్తుల వసూలుకు కూడా ధాన్యం తీసుకొని పోతారు. ఒక్క బస్తాకు రూ 2, 3 లు ధర వేస్తారు.

అడవులలోనుండి ఏమి లేదు నీయడం లేదు. మా గ్రామంలో పుంతలు కూడా ఆక్రమించు కొన్నారు. పశువులను దొడ్లకు తోలుతారు. రైతులు జడిసి వున్నారు. తిండిలేక బాధపడి పోతున్నారు.

డబ్బై ఎకరాలు మామిడి తోటకుగాను తీసుకున్నారు. మూరునేని రామస్వామికి చెందిన గవర్నమెంటు యినాం ఒక యెకరానున్న పోరంబోకు నాలుగు ఎకరాలు తీసుకున్నారండి.

మాకు తిరిగి ఊళ్లోకి వెళ్లడానికి భయ మౌతుందండి.

Witness No. 95. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Mr. Kamoori Lakshmi Kanthamma (woman), Rajampalem.

నాకు 14 ఎకరాల పొలము వుండినది. పన్నుబకాయి ఏమీలేదు. శిస్తు రూ 30 లు చెల్లించుచున్నాను. జాయింటు పట్టాక్రింద ఉండేది. భూములంతా వేలంవేసి పుచ్చుకొన్నారు. ఒక్క ఎకరా మాత్రంయిచ్చారు. నాకు ఒక చెల్లెలు వున్నది. నాతల్లి ఉన్నది. వారుకూడా విధవలైపోయి ఉన్నారు. నాదగ్గరనే వుంటూవున్నారు. నాకు ఒక్క చిన్నబిడ్డ వున్నది. మేము కోమట్లము. నాకు మొగవాళ్లు ఎవ్వరూలేరు. నేను చెల్లించిన శిస్తుకు యిచ్చిన రశీదులు వున్నవి. దాఖలు చేసుకుంటూన్నాను.

To questions put by Mr. V. V. Jogiah Pantulu, the witness said:

నాకు 14 ఎకరాలు వుండేవి 7 ఎకరాలు పల్ల 7 ఎకరాలు మెరకం యిప్పుడు ఒక్క ఎకరంమాత్రం వున్నది. అన్నిటికి కలిపి రూ. 30 చెల్లించుతు వచ్చినాను.

రెండు సం॥లకు పూర్వము వేలంవేయించి భూములను అంతా తీసుకున్నారు. నావ్రేలిముద్ర తీసుకొని విడుదల కాగితం వ్రాయించు కొన్నారు. నఖలు నా దగ్గర లేవు.

To questions put by the Rajah Sahib of Mirzapuram, the witnesssaid:

యిప్పుడు ఒక్క యెకరం మాత్రం వున్నదండి. కాగితములు యేమిలేవు. భూమిఅంతా యిసుకభూమి. భూమికంతా అమరకము 130 చేసేవారు. 30 రూపాయలు శిస్తు చెల్లించే వారము.

Witness No. 96. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Meka Sathemma, Gonada, Katravalapalli estate.

మా భూమికి పన్ను యివ్వలేదని 5 నెలలకు పూర్వం నా భూమిని వేలం వేసి రూ 197 లు తీసుకొని వెళ్లినారు. జాయింటు పట్టాభూమి, మా ముగ్గురిపేర ఉన్నది. నా కుమారుడు మైనరు. నా బావమరదలు జాయింటు పట్టాదారులు.

శిస్తుబకాయి లేదు. రశీదులున్నవి (Produed receipts and filed them) యింకా రూ 40 లకు రశీదులు గంగరాజుగారి దగ్గరవున్నవి. వారుయివ్వరు.

అంతాపన్ను యిచ్చివేసినాను. చిన్నదివాణం గోపాల రావుగారు వున్నారు.

నా మరది అప్పలస్వామి. మేకా సూరయ్య కుమారుడు. వీనిమీద రూ 149-8-3 లు బకాయి వున్నదని వేలం వేసి తీసుకొన్నారు. నావరకు నేను శిస్తులు అంతా చెల్లించినాను. బకాయి లేదు.

కలెక్టరుగారికి కొండా సూర్యనారాయణ రావుగారు వక్కీలు ద్వారా వ్రాసుకున్నాను. రూ 30 లు ఖర్చుచేసినాను, కలెక్టరుగారికి పిటిషను వ్రాయించినాను. జమీందారుగారు ఎక్కువ పైకం యిచ్చి మాప్లీడరు గారిని లోబరుచు కొన్నారు. దానికి ఏమి జవాబువచ్చిందో నాకు తెలియపరచలేదు. యీ రోజువరకుకూడా ఏమి అయినదో నాకు తెలియదు. గోపాలరావుగారు దివాణంగారికి చెప్పుకున్నాను. ధర్మముకాదని చెప్పినాను. నాభూమిని నీలంకాపులు వెంకట్రామన్నగారు కొన్నారు. 4 వాటాలు కొన్నాను. నామరది అమ్మినాడని చెప్పినారు. దానివల్ల వేలంవేయించినారు అని చెప్పినారు. వారుస్వాదీన పరచుకున్నారు. Peddada **Krishna Rao** గారు, పెద్ద దివాణంగారు. అప్రతిష్టవస్తుందేమోనని నేను చెప్పలేదు.

To questions put by the Zamindar of Mirzapuram, the witness said:

ఇల్లు రూ. 250 లకున్ను భూములు రూ. 600ల కున్ను వేలంవేయించినారు. నామరదలు ఒప్పుకొనిన దానివల్ల వేలంవేయించినారు.

మాకుచాలా భయంగానున్నది. మా యిల్లు యీసరికే పీకిపారవేయించి వుంటారేమోయని భయంగా వున్నది. మాకు పోలవరం 8 మైళ్లలో నున్నది.

Witness No. 97. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Mr. Vamur Ramanna, son of Narasayya, Gangole

రామనాయక్ నాపినోడు. చనిపోయినాడు నా కూతురు ఒకపిల్ల వానిని పెంచుకొన్నది. దాని పుట్టింటి యినాం భూములు 4 ఎకరములు 18 సెంట్లున్ను 1 యెకరం 18 సెంట్లున్ను 5 కుంచాలు వుండినవి. వానిని శేరీలో కలుపుకొన్నారు. యిప్పుడే కలుపుకొన్నారు. ఆరు మాసములు అయినవి. మాకు కానీ డబ్బు యివ్వలేదు. రోడ్డువేయవలెనని మన్ను తీసుకోవలెనని తీసుకున్నారు. నాదగ్గర కరణం, మునసబ్ వేలిముద్ర కాగితంమీద తీసుకొన్నాడు. అబద్ధం వ్రాసుకొన్నాడు. రెండు పిటిషన్లు పంపుకొన్నాను ఎవరూ సాక్ష్యం చెప్పరు. అందరికి భయము. మాది గంగోలు గ్రామం.

Witness No. 98. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Mr. Namala Appalaswami, care of Venkataswami, Masalayyapuram, Krishnapuram Zamin.

మాభూములకు కౌవులు లేవు. అంతా అడవి ప్రదేశం. పంట ఏమీలేదు. ఈలాగే బ్రతుకుతున్నాము. అడవులలో పడి బ్రతికేవారం, 7 8 సం॥ క్రింద జీడి మామిడి పాతిక పెట్టినాము. నాకు భూమిలేదు కూరగాయలు, అడవిపండ్లు తిని బ్రతుకుతున్నాము. పూర్వమునుండికూడా అట్లే బ్రతుకుతున్నాము. 5, 6 సంవత్సరముల క్రింద ఆ తోటకు పాట పెట్టేరు. రూ. 1,255 లకు పాట పెట్టేరు. ఇప్పుడు కాపు తగ్గిపోయినది. మేము పాట పెట్టి తీసుకొన్నాము. మొత్తం కట్టి మేము తీసుకొన్నాము. అక్కడ పాకలు, దొడ్లు కట్టుకొన్నారు. దారిలేదు. ఒక రేవుదారి పెట్టినారు. 2 ప్రక్కల 30 యిండ్లు వున్నది. కంచెలు కట్టి వక రేవుదారి వదలి పెట్టినారు. ఆడవాళ్లకి, మగవాళ్లకి ఒక రేవుచోట దొడ్డిని ఏర్పాటు చేసినారు. మేము బ్రతకలేమండి. ఆ జీడిమామిడి పిక్కలు పండ్లుతిని బ్రతికేవారము. పిఠాపురం వారు వచ్చిన తరువాత పాట పెట్టినారు. మాకు చాలా కష్టంగానున్నది. మేము బ్రతకలేమండి. నాలుగు నెలలనుండి యీలాగే కష్టపడుచున్నామండి. యితరులు తోటలను వేలములో తీసుకొంటే మాకందరికి కష్టంగా వుంటున్నదనీ మేము గ్రామములలో నుండేవారందరు కలసి వేలములో పాడినాము. రశీదులు లేవు. కాగితములు ఏవన్నీ లేవు. వాయిదా ప్రకారం డబ్బు చెల్లించుచున్నాము. దోవలు అంతా కట్టివేసినారు. మమ్మలను వంగతీయడానికి ప్రయత్నించుచున్నారు. మేము పెద్దలనాటినుండి ఈ తోటను ఏమి శిస్తు యియ్యకుండా అనుభవించుచున్నాము. మాకు జిరాయితి భూములున్నవి. పంపుల ప్రకారము సాగుబడి చేస్తున్నాము. 10 ఎకరాలు ఒకొక్కరికి పంచివేస్తున్నాము. యిప్పుడుకూడ మాక్రిందనే వున్నది. పాలానికి 10 రూపాయలు 15 రూపాయలు వుండేది. అదే భూమిని 55 రూపాయలు కట్టుకున్నారు. నాలుగు నెలలనుండి రోడ్డులో దోవలో రానివ్వడంలేదు పశువులు మేసి తిరిగి రావడానికి దారిలేదు. వుండేభూమినంతా తీసుకొన్నారు. మందలుంచితే 1-8-0 పుచ్చుకుంటున్నారు. 50 చెలను కంచివేసినారు. చింత, కుంకుడు, తాడిచెట్లు ఎండినవి. మేము అనుభవించుచూ వుండేవారము ఇప్పుడు జమీందారులు పట్టుకొనిపోతున్నారు. మా ప్రాణం తీసుకుంటున్నారు. మేము చెట్లువేసినాము చిన్నప్పుడేనె చెట్లు ఆచెట్లు నీడనే వేసినాము. దుబ్బవబ్బంది యింటికి 5 గానుగలు ఆడేవి. 60 యిండ్లవారికిని గానుగలు ఆడేవి. యిప్పుడు మా అనుభవంలో లేదు. 2,000 రూపాయలకు పైగా యిస్తున్నాము. డబ్బు యితర భూమిలో నుండుటవల్ల అది అంతాకూడ కట్టివేస్తున్నాము. అన్నివిధాల వడిదుడుకులు పడుతున్నామండి. అడవులలోనికి పశువులు వెళ్లినవని కర్ణము మునసబుగార్లు పశువులను pound లో దొడ్లో తోలిస్తానని మమ్ములను బాధించుచున్నారు. మేకలకు పుల్లరి వసూలు చేస్తున్నారు.

తొమ్మిది సంవత్సరములు ముందు వేలంవేయించడం ప్రారంభించినారు. అడవుల కౌవుళ్లు ప్రారంభించినారు. అది పసులు భూమి. అడవి పాయిగునాకూడా కౌవళ్లకు యివ్వడం ప్రారంభించినారు. ఆ భూమినికూడా పాట పెట్టినారు. మాకు బ్రతుకు తెరవు లేదు.

మా గ్రామములో మేకలు గొర్రెలు 200 వందల జోళ్లు వున్నవి. ఒక్కవంద రూపాయలు విలువయుండును. బండ్లు లోతులు లేవు. కొంచెము కూడా పుల్లరి వేశారు. దొడ్డిలో అనవసరంగా తోలి మమ్మలను బాదించుచున్నారు. దూడలంచెలా నోరుపెట్టితే దూడను కట్టివేస్తారు. అవుకూడా అక్కడికి వచ్చును. అప్పుడు పాలను వారే వాడుకోవడానికి అలా చేసారండి. రశీదులు యివ్వడంలేదు. మా గ్రామానికి 4 మైళ్లలో రోడ్డు మూసేరు. గ్రామం పటంలు యివ్వడానికి గ్రామ కర్ణాలకు మునసబులకు డబ్బుయిస్తేగాని చేయరు. మమ్మలను అన్నివిధాలా జంపించి వేస్తున్నారు.

Penalty ఎక్కువ వేస్తున్నారు. మేకకు రూ. 0-4-0 వేస్తూన్నారు పశువులన్నిటి మీద పెనాలటీలు ఒక్కువగా వెస్తూన్నారు.

నాకు 60 ఎకరాలు వున్నవి. 5 పట్టాల క్రింద వున్నవి. అన్నిటిని కలిపి రూపాయలు 300 యిస్తూన్నాము.

Witness No. 99. **Rajahmundry.** **18th January 1938.**

Oral evidence of Mr. G. V. Krishna Rao Pantulu, Kakarapalli, Tuni taluk.

Mr. Krishna Rao replying to the questions of the chairman said that the zamindari system should be abolished as the zamindars were in no way useful to the public. He said that he had already submitted a written memorandum. The zamindars ought to be given some maintenance by the Government when their estates were taken over by the Government. Then only the conditions of the tenants would be bettered. The reason why he was suggesting such a course was that the Congress Ministry was suffering for want of funds to carry out its programme. By assuming the estates, a lot of money could be available to the Ministry for carrying out its programme. The control of the irrigation sources had to be taken up by the Government. An overseer with one or two clerks and two peons should be appointed. To meet the pay and allowance of these people, the zamindars should be asked to deposit a sum of Rs. 25,000 in a local treasury. He was suggesting this course only as an interim measure. Remissions had to be given by the zamindars to the tenants. All forest rates should be abolished and the villagers should have privileges in the estate forests. The present rates were 1½ annas for a head-load, Rs. 1–6–0 for a bandy-load. There should be jamabandi in all the estates every year. Jamabandi was the means to settle the demand and it would only then that a tenant would be able to understand, what exactly he had to pay. A commissioner had to be appointed in each village to enquire about the communal lands and there ought to be ryot associations in every village.

Continuing further the witness added that he was Diwan of the Tuni estate for nearly ten years. The Tuni estate had not been surveyed and settled as yet. He was the Diwan from 1907 to 1916. Under the Estates Land Act, the zamindar was empowered to enjoy all the trees existing in the patta lands. The zamindars were collecting some kind of cash from the tenants for the same. That was a source of trouble to the tenants. He either wanted that the zamindars should give away those trees to the tenants themselves or cut them. He wanted them to be so dealt, though under the Act, there was no such provision. The Tuni estate had been rack-rented and the rents were very high.

Proceeding, he added that he was not able to say whether rents were increased after 1908. Prior to 1908, the zamindar was the sole proprietor and he was at liberty to do as he liked. There was no certainty of tenure then and the vanthuvaradi system was in vogue, from the time of the late Maharaja. Only one-third of the whole estate was capable of cultivation. The rest being mostly jungle area. Up to the date of the passing of the Estates Land Act in 1908, the zamindar and the tenants were living amicably. The present rate of rents on the lands in the estate were Rs. 30 per acre on the wet and Rs. 6 to Rs. 7 on dry lands. The joint patta system should be abolished and individual pattas granted.

He added further that the ryots of Pallampalli at a meeting the other day resolved that the rates on wet lands should be reduced to Rs. 3 and on the dry lands to 8 annas an acre and that they wanted him to place that fact before the committee.

The soil in the Tuni estate was rather saline. There were no irrigation facilities. The Government and the agraharamdars had constructed a Nimmakattu. After the water had been used by the agraharamdars, it was used by the tenants of the estates. The zamindar owned a large extent. The zamindar was charging water-rate if the tenants used that water. On a dispute, the Government appointed a Deputy Collector some four years ago to enquire and that officer came to the conclusion that it was merely the over-flow water and that the zamindar was not entitled for any water-rate. Despite that finding, even to-day water-rate was being charged by the zamindar, though legally he was not entitled for the same. Recently there was some litigation between the agraharamdars and the Government with regard to the above said Nimmakattu and in that litigation, the zamindar was able to arrive at a compromise whereby he obtained for himself one day turn for water from the Nimmakattu. He was using that water solely for his own jari lands and would not allow it to be taken by the tenants, even though he was charging water-rate.

The Nimmakattu was constructed across the river Thandava. When the Bhupathi Raju estates were taken over by the Government, the Government and agraharamdars constructed that Nimmakattu. He had also got the Nimmakattu lowered by one or two feet, thereby causing great hardships to the tenants who owned the lands.

Answering the question of Mr. Narayanaswami Nayudu, the witness stated that he was about 80 years old and he could not say what the rates were before 1908. He purchased nearly 60 acres of land for Rs. 21,000 in 1909. He bought those lands within the estate because under the Act of 1908 individual proprietorship was granted to the pattadar. During his Diwanship the income of the estate had been raised by Rs. 30,000. As the zamindar was not incurring any expense for getting the water from Nimmakattu,

he was not entitled for water-rate. He was entitled for the same only when the water was supplied by him at his expense. He then explained in detail the Vanthuvaradi system

Replying further, he added that all the 60 acres of which he talked about were held by him under five pattas. The areas in the pattas were noted only approximately.

To Mr. Mahboob Ali Baig's questions, the witness stated that the holdings in the estate were being cultivated by the tenants. Under the Nimmakattu there were no wet lands proper. But the tenants took water from the over-flow water. He said that he never complained to the zamindar because it was not permitted. Though there were provisions under the Estates Land Act, yet they were not availed of by the tenants due to ignorance and fear of the zamindar. He would be satisfied if the rates in the zamindari areas were reduced to that in the Government villages and if the irrigation sources were kept in good condition. The pattadars under the Estates Land Act had proprietary rights whereas the under-tenant had not. He was not in favour of granting occupancy rights to the under-tenants, for the reason that the pattadar had invested large sums of money in purchasing those lands.

Replying to the Raja of Mirzapur, the witness stated that as the zamindars were in no way useful to the country and as the Congress Ministry was in need of funds to carry out its programme, the zamindaris should therefore be abolished. Prior to the Estates Land Act, the rents were high. He did not know whether rents were increased after 1908. When he was the Diwan. Mr. Krishna Rao said that he was not aware of any increment.

Continuing further he added that the provision that nearly three-fourth of the ayacutdars should complain to the Collector about the irrigation source did not work well and at times it was even impracticable. Mere provisions in the Act were of no use. The zamindars should be forced to carry out their functions properly. In the forests, the tenants were suffering a lot. The rates in the forests had to be abolished. The tenants should have full freedom in the forests to take wood for agricultural implements. He said that as a Diwan, he advised the late Raja to enhance the rent before the Act (of 1908) came into force.

The witness continuing further stated that when he said that the zamindaris should be abolished, he did not mean thereby ending private ownership. For the excellent work that had been done by him as Diwan he was being paid a pension of Rs. 75 a month from the estate. If the zamindari were abolished, he was sure that his pension would also go with it. He did not understand why the inamdars wanted to be excluded from the operations of the Madras Estates Land Act of 1908.

Continuing Mr. Krishna Rao added that he had lands under the Nimmakattu about 60 acres, which were bought during his Diwanship and also later on. It was not a gift. He actually purchased those lands. Even during the late Raja's time and also during his Diwanship the tanks were kept in a neglected state. His duties as Diwan consisted mainly in the collection of rent and attending to office. The late zamindar was attending to almost all things in the estate and the Diwan had only few duties to perform. He was now paying Rs. 700 as kist to the above land and he was getting about twenty jarish of paddy. He said he was not maintaining any accounts but was carrying them in his brains. The vanthuvaradi system was in vogue in the estate prior to the Act of 1908. When he spoke of the rate per acre, he said that only approximately as the estate had not been surveyed. For patta No. 16 (extent 26·34 acres), he was paying a rent of Rs. 116. As the tenants were afraid, they did not complain to the Collector regarding the rates. He did not want to complain and hence he did not do it. He was not afraid of his pension. The rents were being paid during all those years because of the oppression of the zamindar.

Mr. Krishna Rao said that he was in Government service for 21 years and resigned his post of Sub-Magistrate and then joined the estate service. He was not given a free hand in the administration of the estate. The enhancements were made by the zamindar himself. It was true that he was given a full grant of attorney by the late Maharaja when he was the Diwan. Still the zamindar was interfering in the day-to-day administration.

He wanted that section 5 of the Madras Estates Land Act of 1908 to be removed. The patta-muchilika chapter was also quite useless.

In reply to Mr. Venkatachalam Pillai's questions, the witness stated that he was not allowed to interfere with certain branches of the administration, when he was Diwan. The zamindar was interfering in the daily routine work also.

The Committee adjourned its sittings for the day.

The Committee resumed its sittings at the Museum Hall at Rajahmundry at 8-30 a.m. on 19th January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. Mahaboob Ali Baig.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. P. S. Kumaraswami Raja.
The Zamindar of Mirzapuram.
Mr. M. Pallam Raju.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. V. V. Jogayya Pantulu.
Mr T. Viswanatham (*Secretary*).

Witness No. 91 (re-called).

ప్ర—నిన్న ఏమి చెబుతున్నారు ?

జ—పెద కళ్లేపల్లిలో ఉండే మామూలు పల్లాన్ని గురించి. అది **Impartible Estate.** రాజాగారుండగానే భార్యాగార్కి **allowance** గ్రామంగా వ్రాసి అక్కడవున్న కమతం రైతులకు సంక్రమించ చేసే ఉద్దేశ్యంతో వ్రాసారు ?

ప్ర—**Impartible Estate** అయిన తర్వాతనేనా ?

జ—అవును, కమతం రశీదులిచ్చినారు. (Presents them) 1929 ఫసలీ ప్రాంతాన్ని ఈ గ్రామం భార్యాపేర వ్రాసి ఇచ్చినారు.

ప్ర—దస్తావేజు వ్రాసి రిజిస్టరు చేశారా ?

జ—ఆ సంగతి నాకు తెలియదు. ఈ రశీదులనుబట్టి ఆమెపేర ట్రాన్సుఫరు చేసారనుకుంటున్నాం. అప్పుడు వినికిడినిబట్టి కూడా విశాలాక్షమ్మగారి పేర ఇచ్చారు. ఈ సంగతి మేము మా సొసైటీ తరపునకూడా తెలుసుకొనుటకు ప్రయత్నం చేయలేదు. 1905, 1910, 1913, 1921, 1926, సంవత్సరాల రశీదులివి. ఎస్టేటు ఇప్పుడు వారి పేరే యున్నది. రాజాగారి తండ్రి అంకినీడు గారి హైములో వచ్చింది. 1923 సంవత్సరంలోనే, అంకినీడు గారి ప్రభుత్వం రావడముతోనే వారు తమపేర మార్పుచేయించు కున్నారు.

ప్ర—**Allowance** క్రింద ఇవ్వకూడదా ?

జ—**Third party interest create** చేయడం కొరకు ఇచ్చారు.

ప్ర—ఆమె ఉన్నారా ?

జ—విశాలాక్షమ్మగారు చనిపోయారు.

ప్ర—మీరు చెప్పేది మాకు అర్థం కాలేదు ?

జ—విశాలాక్షమ్మగారి పేర నమోదు చేసినటుల చేశారు. ఇచ్చిన రశీదులలో సర్వే నెంబరు ఏమీ లేదు, ఇష్టంవచ్చినటులు అనువర్తింప చేసుకొనుటకు అట్లాచేశారు. పట్టా నెంబరు ఎక్కడ ఉందో తెలియదు. వీరు పశ్చిమ గోదావరి జిల్లాలో వీరు పెదవేగి గ్రామం కొన్నారు. చెరువు ప్రక్కను పొగాకుతోటవేసి భూమి యుండేది. ఇప్పుడు దాని ప్రక్కనున్న అడవిలోకి మేము వెళ్లుటకు వీలులేదు. పూర్వం ఉన్న శిస్తు తగ్గించి తరం ప్రకారం కట్టుమని చెప్పుతూంటే వారు చేయలేదు. పశువులను మేపుటకు పుల్లరి లేకుండా చేయాలని, కంపకొట్టుటకు హక్కుండాలని ప్రతి రైతు దశరాపండుగకు గొర్రెపోతును యివ్వాలట. ఈ అలవాట్లు మాన్పించాలని రైతులు కోరుచున్నారు. వెట్టి భేరీజులని పట్టాకు 0-2-0 వసూలు చేస్తున్నారు. వెట్టి, కరణం, నాయకుడు, వగైరా **Village Servants** ను గవర్నమెంటే పోషించుచున్నారు. గవర్నమెంటు పోషించక పూర్వం వారిని పోషించుటకు సొమ్ము వసూలుచేసేవారు. శెనగలు వగైరా తీసుకొనేవారు. గవర్నమెంటు పోషిస్తోన్నా. ఇంకా యిప్పుడు కూడా ఈ వెట్టు భేరీజులు వసూలు చేస్తున్నారు. దీనికి ఒక నియమంలేదు. తాళ్ల ఇంకా వసూలు చేస్తున్నారు. కానేతాళ్లకు 100 కి Rs. 8/, పోతుతాళ్లకు 100 కి Rs. 5/వసూలు చేస్తున్నారు. **Estate Land Act** వచ్చినప్పటినుండి భూమి **produce** కు ప్రత్యేకం వసూలు చేయుచున్నప్పటికీ, ఇప్పుడు ఫలవృక్షాలకు ప్రత్యేకం కట్టడం అన్యాయం. తాళ్లకాని నెంబర్లలోకూడా సిస్తు చెల్లించవలసి వస్తోంది.

ప్ర—మీరు చెల్లించినారా ?

జ—నేను చెల్లించ లేదు.

ప్ర—చెల్లించినటుల కాగితాలున్నాయా ?

జ—తాళ్ల శిస్తులు వసూలు చేసిన రశీదులున్నాయి. ఇది దాఖలుచేసుకుంటాను. రైతులు అర్జీలు ఇచ్చుకొనుట, రైతు సంఘంవారు ఎప్పుడూ చెప్పుకొనుట జరుగుతోంది. దావాలు కూడా పడ్డది. చిన్న కళ్లేపల్లిలో ఆ శిస్తు చెల్లకూడదని తీర్పులు కూడా అయినవి. పెర్మనెంటు సెటిల్ మెంటు అయినప్పుడు రైతులకు అన్యాయం జరుగకుండా పట్టాలనిచెప్పి ఏర్పాటు చేసినారు. ఆ **condition strict** గా **enforce** చేయాలని సన్నదులు వ్రాశారు. అట్లా చేయకపోతే నష్టపరిహారానికి దావా తెచ్చుకొనుటకు హక్కు లిచ్చారు. ఇన్ని చేసినా పట్టాలు విడుదలను గురించి పేచీవస్తోంది. 1934 **ammendment** వల్ల ఇవి, ఇంకా **stingent** చేశారు. ఈ శిక్షను పట్టు చూస్తే తప్పు అంతా రైతుది అని వచ్చింది. పట్టాలు జమీందారు గార్కి పంపుటకు 0-8-0 **fees** వసూలు చేయమని **ammend** చేశారు. రైతు ఇదివరకు ఏస్థితిలో యున్నాడో ఇప్పుడు **register** చేసినా ఆస్థితిలోనే ఉంటున్నాడు.

ప్ర—తప్పు ఎవరిది?

జ—ఎస్టేటు వారిదే. భూములు విడుదలై రైతులకు రాలేదు. అందువల్ల పట్టాలు విడుదలాటివంటివి రైతులకు రక్షణ ఇచ్చునని అనుకున్నారు గాని, ఇది వారి కంఠానికి ఉరిత్రాడయినది. పట్టాలతో నిమిత్తం లేకుండా ప్రతి ఎస్టేటులో Survey and record of right క్రింద ఏర్పాటుచేసి, పట్టాలు ట్రాన్సుఫరుకు ఒక గీతగీసి, తహస్సీలు దారుగారే ఆ విషయం చూచి change చేసినప్పుడు automatic గా register చేయాలి. దేశంలో జనాభా ఎక్కువైనకొలది, ఇండ్లు ఎక్కువ కావలసియుంటుంది. నేరీలలోకూడా ఇండ్లు కట్టుకొనవలసి వస్తోంది. అటు వంటి ఇండ్లు కట్టుకొన్నప్పుడు ఆవిరియా శిస్తు ప్రత్యేకంగా రద్దుకావాలని మాకోర్కె. లంకలున్నాయి చూచారూ, అది విరిగినప్పుడు రైతుకు ఏమీ ఆదారాదు. శిస్తు ఇస్తే కాని కుడివరం హక్కు రాదు అని, లంకతేరితే మరల హక్కుండదు అని శిస్తు కట్టుచున్నారు. అట్లా కట్టడం చాలా అన్యాయం.

ప్ర—General గా చెప్పకూడదు. ప్రత్యేకం కేసులు చెప్పండి?

జ—నాకు శ్రీకాకొళంలో కూడా లంకయున్నది. శిస్తు కట్టుచున్నాను. అదితేలితే యివ్వలేరు. 10, 15 సంవత్సరాలనుంచి శిస్తు కట్టుచున్నాను. పెద్ద కండం తేలింది. శిస్తు కట్టడంవల్లకూడా ఇబ్బందిగాయున్నదని రైతులవల్ల Complaint లు వచ్చాయి. మిగతా area లెఖ్ఖలలో చూపించుచు ఉన్న భూమికి కట్టు నావుగాని, మునిగిపోయిన భూమికి కాదని పేచీపెట్టుచున్నారు. నివాస స్థలాలుకూడా విరిగిపోతున్నాయి. విరిగినపప్పుడు అవతలకు పోయి కట్టుకుంటే మాన్యాలు స్థలాలకికూడా శిస్తు వసూలు చేస్తున్నారు. మరల తేలినప్పుడు ఇండ్ల స్థలాలు వీరికి యివ్వకుండా మరల జమీందారు తీసుకుంటున్నారు.

ప్ర—మీరు ఒకసంగతి గ్రహించాలి. ఈ కమిటీ legislation వల్ల appoint కాబడినది. మీరు ఎక్కడో మాదగ్గర స్టేటుమెంటు యిచ్చినారు. Affidavit ఇచ్చారు అని మాదగ్గరకు తీసుకువస్తే ఆ కమిటీ విచారణ లోకి రాదు. మీరు enquire చేశారు కాదా? ఇక్కడ అవసరం లేదు. మేము లోకంలో ఉండే రైతుల నందరిని విచారించగలమా? పాయింటుగా చెప్పాలిగాని elaborate గా విషయసంగతులు చెబితే మేము అవన్నీ చూడగలమా? రోజులకొలది ఎక్కడో మెమొరాండం తీసుకున్నామని చెప్పితే అవికూడా డాక్యుమెంట్సా ఇక్కడ?

MR. V. V. JOGIAH PANTULU :

జ—ఈ ఎస్టేటులో పెద్ద లంకలూ చిన్నలంకలున్నాయా? సర్వే కాలేదా?

ప్ర—ఉన్నాయి, సర్వే కాలేదు.

జ—జమీందారు గార్కి సిస్తు సుమారు నాలుగువేలు ఉంటుంది. జమీందారు గార్కి ఒక స్వంత భూమి ఒక 1958 లో ఒక కత్తియున్నది. జమీందారుగారు రైతులు ఒక agreement కు వచ్చినారు. ఈ నాలుగు వేల ఎకరాలు నాలుగు భాగాలుగా యున్నవి. కొంత జమిందారుగారి సేద్యం, కొంతరెల్లు, కొంతమట్టుకు బీడు, కొంతమట్టుకు Forest Reserve గా చేశారు. వేలం పాట పెట్టి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మారుస్తూం టారు. గడ్డి, రెల్లు, అమ్ముకుంటారు. అడవులలో తెచ్చుకునే దానికి పూర్వం పన్ను లేదు. ఇప్పుడు వేస్తూ యున్నారేమో నాకు తెలియదు.

ప్ర—విరిగిపోయిన భూములు మరల తేలినప్పుడు ఆ భూములు మరల రైతుకు యిస్తారా?

జ—ఈ మధ్యకూడా శిస్తు పుచ్చుకుంటేగాని యివ్వడం లేదు.

MR. MAHBOOB ALI BAIG :

ప్ర—గవర్నమెంటు లంకలలో అట్లా సాగైతే రైతువారీ tracts లో ఎట్లా పారం అవుతాయి. లంక లున్నవే గవర్నమెంటువారు ఉపయోగించు కుంటున్నారా?

జ—గవర్నమెంటువారు వేలం పాడుకుంటున్నారు. మా చుట్టుప్రక్కల గవర్నమెంటు గ్రామముల లంకలు లేవు. ఆ details నాకు తెలియదు.

ప్ర—రైతువారీ tracts లో యున్న రేటుంటే మీకు యిష్టమేనా?

జ—గవర్నమెంటు రేట్లను మించకుండా ఉండాలి. గవర్నమెంటులో unassessed waste, forest area అవీవున్నది. కాదా? అవి గవర్నమెంటువారివే. ఇవి ధరఖాస్తుమీద ప్రజల కిస్తూయుంటారు. Hills, forests 'A' Register లోనుంచి communal lands కావని తీశేశారు. కాని అవి forests లు కావని నా ఉద్దేశ్యం. ఊరికేవున్న బంజరుకాదు. నాలాయతు బంజరు Cultivation చేయుటకు వీలులే and. లంకలు మినహా అన్ని గ్రామమందు సర్వే జరిగింది.

ప్ర—అది దప్పనిచెప్పటకు కారణామేమిటి?

జ—396 ఒక instance. నిన్న చెప్పినాను. 70 శెంట్లు మాకు తగ్గింది. మొత్తంమీద మేము లెఖ్ఖ వేయలేదు. మేమున్న భూమి సర్వే చేయించాలని కోరుకున్నాము.

ప్ర—గవర్నమెంటులో ఎట్లాపరిపాలన జరుగుతోందో ఆ conditions ఇక్కడ పెడితే ఆ పరిస్థితులు చాలునా?

జ—ఆమాత్రం చేస్తే చాలు.

The CHAIRMAN :

ప్ర—గవర్నమెంటులో disallow చేస్తే యిక్కడకూడా అట్లాచేయుట మీకు ఇష్టమేనా?

జ—Disallow చేయ కూడదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీరు రైతు association కు సెక్రెటరీయా?

జ—నేను రెండు సంవత్సరాలనుంచి సెక్రెటరీగాయున్నాను. రెండువేలమంది రైతులు మెంబర్లుగాయున్నా రు. ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం actual figure చెప్పలేను. మా 40 ఎకరాల భూమి మాత్రమే

పేర పట్టాయున్నది. మాపక్కన ఏటి అవతల కొల్లూరు గవర్నమెంటు లంకలున్నాయి. అక్కడ రేట్లు చెప్పలేను. కాలువలు మరమత్తుచేయడంలేదు. రైతుల శిస్తు జాస్తిఅయిందని మా గ్రామంలోన కలెక్టరుగారిపేర petition పెట్టలేదు. కాని మంగళాపురంలో పెట్టినారు. కాలువలు మరమ్మత్తు నిమిత్తం ఎస్టేటువారు ఎంత ఇస్తున్నారో నాకు తెలియదు.

ప్ర—మీ ఎస్టేటులో Estate Land Act వచ్చినా రేట్లు ఎప్పుడు యెక్కువచేయలేదు కామా ?

జ—చేశారు. రెండు మూడు రకాలుగా పెరిగిందని చెప్ప నేను నిన్న రామన్నపేటలో రైతు భూమికాదు కమతము ఎక్కువ కావాలనిచెప్పిదావా చేశారు. అది రైతు భూమి. Court కు jurisdiction లేదని వారి contest జడ్జిమెంటులో రైతు భూమికొని కమతంలేదని వ్రాసినా ఎక్కువ శిస్తులతో ముచ్చిలకాలు Register చేయించుకున్నారు. పట్టాలు దాఖలు చేశాము.

The Zamindar of Mirzapuram :

ప్ర—మీస్వంత గ్రామం సర్వే చేస్తున్నారా ? ఆ సర్వే ప్రకారం ఉంటే మీకు నష్టంలేదు కదా ?

జ—50 సెంట్లు కుంటమీద 53 సెంట్లు రేటు వేస్తే రైతులకు నష్టం. ఇప్పుడు మా వూరిలో మూడు రకాలు. సర్వే అమలులోవుంది. ఇప్పుడు చేసేదికూడా complete servey కాదు.

ప్ర—రైతుల భూములన్ని ఎస్టేటువారు కలుపుకున్నారనా ?

జ—కలుపుకొన్నారు. దానికి ఆధారం records చూపించలేను.

Mr. B. Narayanaswami Nayudu :

ప్ర—వారసులు లేని భూమి ఏమిచేయమన్నావు ?

జ—రైతీ land క్రింద వుండాలి.

ప్ర—మాడేరు వగైరా గ్రామంలో ఎస్టేటువార్ల భూములు కలుపుకొన్నారని చెప్పారు. ఆ భూములు ఎస్టేటువారికే అని హైకోర్టులో తీర్పు ఇచ్చారు కదా ?

జ—నాకు తెలియదు.

ప్ర—అవి తెలియకుండా ఎట్లా చెప్పగలరు ?

జ—హైకోర్టు డిక్రీలుకూడా రైతుకు నష్టదాయకంగా వుండని పద్ధతిని మార్పుచేయాలని రైతులు యీ కేసులో మద్రాసులో ప్లీడరును పెట్టి వాదించారని నాకు తెలియదు.

ప్ర—సాముదాయక భూమిని గురించి కాగితాలు file చేసినారా ?

జ—చేసినాము. జమీందారుగారు కలుపుకొన్నారు.

ప్ర—చెమ్మారి శెట్టి శివయ్యకు పోరంబోకు ఇచ్చారని చెప్పుకొన్నారు. అది ఆక్రమించుకున్నారా ?

జ—నాకు తెలియదు.

ప్ర—కలెక్టరుగారికి తెలియపరచుచున్నారా ?

జ—తెలియపరచుకుంటున్నారు. కాబట్టి తగాదా ?

ప్ర—అరణ్యంచూమని చెప్పారు. అది ఏస్తితిలోయున్నది మీకు తెలుసునా ?

జ—అరణ్యం కాదని మా contest అక్కడక్కడ పత్రలాయుంటుంది. 1918 వ సంవత్సరంనుంచి ఎస్టేటువారి స్వాధీనంలో లేదు. పుల్లరి నె 22 రు నుంచి వసూలు చేస్తున్నారు. ఆ భూమి communal registers పూర్వం ఉన్నది. ఇప్పుడు A register లో లేదు. కలెక్టరుగారికి petition పెడితే తీశేశారు. Government వారు forest కాలువలు తవ్వినప్పుడు మా సంఘం సరియైన ఆర్డరులో లేదు. అన్యాయంగా త్రవ్వుచున్నారని మాసంఘానికి petition రాలేదు.

ప్ర—భూమిమీద రోడ్డు సెస్సులు ఎవరుకట్టుచున్నారు ?

జ—జమీందారుగారుకట్టలేదని మా నమ్మకం. Assessed lands మీద కట్టాలి road సెస్సు. కలెక్టరుగారికి అర్జి పెడితే రైతులకు యేమి endorsement రాలేదు.

ప్ర—అడవి భూమి వ్యవసాయానికి పనికి వస్తుందా ?

జ—పశువుల మేతకు పనికివస్తుంది. ఇప్పుడందులో కొంత కొంత సాగుచేస్తున్నారు. 2, 3 సంవత్సరాల నుంచి పట్టా లిచ్చారు.

ప్ర—మీరు objection పెట్టలేదా ?

జ—మేము records strong గా చేసుకొని objection పెడదామని యింకా పెట్టలేదు.

ప్ర—అడవి భూములు సాగుకు రైతునివ్వాలని application పెట్టేరు కాదా ?

జ—పెడితే పెట్టివుండవచ్చును.

Mr. V. V. Jogiah Pantulu :

ప్ర—గవర్నమెంటువారు ఆ భూములు ఆ సంవత్సరం B form లో చేర్చినారా ?

జ—చేర్చినారు. తీసివేయలేదు.

ప్ర—ఇప్పట్లో జమీందారువార్కి గవర్నమెంటుకు దాఖలు జరుగుతూయున్నవా ?

జ—జరుగుచున్నవి.

ప్ర—Government villages లోకూడా పట్టా transfer లు కరణా లేక దాచేయడం. అక్కడ delay అవుతోందా ?

జ—లేదు. Delay కావడంలేదు.

The Zamindar of Mirzapuram :

జ—A Register లో నుంచి అడవి ఖండాన్ని తీశేశారని వాడుకనుబట్టి తెలుసును. 1390 సర్వే estate మీద binding లేదని గవర్నమెంటు ఆర్డరు యిచ్చారని నాకు తెలియదు. మా ఎస్టేటులో రైతులు పోరంబోకు

వగైరా ఆక్రమించే ఆచారముంటే వుండవచ్చును. పెదవేగిచల్లపల్లి రాజాగారు ఎప్పుడు కొన్నారో నేను చెప్పలేను. జరీబు శిస్తులు యిప్పుడు వేయుటలేదు. ఆ భూమిలో యిప్పుడు రూ 22 లు వసూలుచేస్తున్నారు. రూ 6 లు వసూలు చేస్తే మాకు తగాదాలే నేలేదు. లంకలు మునిగినప్పుడుకూడా నావద్ద వసూలు చేయుచున్నారు కొంత భూమికి విడుదల పెట్టినాను. అది తేలితే వారు కలుపుకొన్నారు. కరణాలమీద జమీందారుగార్కి power లేదుకాని appointment వారిదే. కరణాలు లెక్కలు సరిగా వ్రాయలేదు. కలెక్టరుగారికి report పంపుకున్నాము. నేరీ భూములలో యిండ్లు కడితే 20 రెట్లు శిస్తు తీసుకుంటున్నారు.

Witness No. 100. **Rajahmundry.** **19th January 1938.**

Oral evidence of Mr. Marina Subba Rao, son of Venkayya, aged 35, cultivation, Garlamadugu village, Challapalli or Peda Vegi estate.

The CHAIRMAN :

జరీబురేటు తీసి వరిరేటుక్రింద మార్చమని ఎస్టేటువారిని 5, 6 సంవత్సరములనుంచి కోరుచున్నాము. జరీబు పండకపోతే వరి వేస్తున్నాము మా Garlamadugu Forest కు దారిలేదు. మధ్యఒక రెండువందల ఎకరాల block అడివి. అది రైతులకు అమ్మివేసినారు. ఆదారి రైతులు మూసివేసినారు. గవర్నమెంటు దారిఉన్నది కాని మూడు మైళ్లు వెళ్లాలి. చెరుకుకూడా ఊటవేసి పొగాకు పండుటలేదు. ఈ ఊరిలో పల్లం నెంబరులేదు. జరీబులోనుండి పల్లం అయిన భూమికి 30 ఎకరాలలోవుంటుంది. మాగ్రామంలో ఏకరానికి 200 రూపాయలు ఆవేబువస్తుంది. పంటఖరీదుపోతె 50 రూపాయలు మిగులుతుంది. వరవేస్తే 8, 9 బస్తాలవుతుంది. దానిలో అన్నిఖర్చులు పోతాది. అందువల్ల ఏమిమిగలదు. ఏమిలాభం లేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

చల్లపల్లి రాజాగారు 200 ఎకరాలు అమ్మినారు. పొగతోట వేసినకాలంలో 2-0-0 రేటు ఎక్కువ అనుకోలేదు. జరీబు పండితె ఎక్కువకాదుకాని ఇప్పుడు జరీబు పండదు. ఇప్పుడు వరివేస్తున్నారు కాబట్టి, ఆరేటుఎక్కువ. నేను మొదటినుంచి పొగాకురైతు నీవడంచేత నాకుతెలుసును. ఏమీ మిగలదు. ఇది వేసనప్పుడు వర్షం వచ్చినా పొగాకు పోతుంది.

Witness No. 101. **Rajahmundry.** **19th January 1938.**

Oral evidence of Mr. Chandra Vidyasagarayya, son of Venkatanarasimham, aged 38, cultivation, Mangalapuram, Challapalli estate or Devarakotta.

The CHAIRMAN :

ప్ర—మీరుఇదివరని వ్రాతమూలకంగా memorandum పంపినారా ?

జ—లేదు. ఇప్పుడిచ్చినదే.

ప్ర—మీకు Estateలో ryot association లు వున్నాయా ?

జ—వున్నాయి. 3, 4 సంవత్సరంలనుంచి పనిచేస్తున్నాయి, నేనందులో కుంబర్నిరాను. నాకు 150 ఎకరాల భూమి వున్నది. Estate లో 70, 80 ఎకరాలుంటుంది. ఈ సంవత్సరం East Bank Canal క్రింద కొత్తగా ఆయకట్టులో చేర్చినారు. 40 ఎకరాలు సాగు చేసినాము.

ప్ర—మీ భూములకు రేట్లు ఎట్లా ?

జ—కొన్ని గ్రామాలలో 0-8-0 వున్నది. కొన్ని గ్రామాలలో 2-0-0 వున్నది. మాభూములకు ప్రత్యేకం 1-12-0 లగాయితు 3-0-0 వరకు వున్నది మెట్టకు, పల్లపుసాగుచేస్తే ఇవ్వడం నాలీలేదు. ఇదివరకు మెట్టరేటు ఇస్తూ వున్నాము. గవర్నమెంటువారు పల్లం fecilities ఇచ్చినారు. మేము ఆయకట్టున జరానా తీసివేయమని గవర్నముంటుకు అర్జిపెట్టినాము, కాంగ్రెస్ Ministry తీసివేస్తుందను కొని సాగుచేసినాము. బోదిలేటు లేకుండా ఎకరం 0-5-0 ఇస్తామని ఏర్పాటు చేసుకున్నాము మాగ్రామంలో.

ప్ర—పల్లపు సాగుబడికి గవర్నమెంటు ఎట్లావుంటుంది యీచుట్టుప్రక్కల ?

జ—4 వరకూ వుంటుంది. మారేట్లుతక్కువ. సెటిల్మెంటు చేసి గవర్నమెంటు రేట్లుమామీద తెచ్చిపెట్టి ఎక్కువ చేయకూడదని చెప్పుచున్నాము. పల్లపు సాగుచేసేపద్దతి మీదమాకు ఇదివరకు ఎస్టేటులో ఎకరానికి 1-0-0 చొప్పున నేస్తూయున్నారు. బోదెలు జమీందారువారె తీయించెపద్ధతి మీద దాలిప్రుంలో, మా గ్రామంలో ఎకరానికి 0-5-0 చొప్పున ఏర్పాటు చేసుకొన్నాము, బోదెలు రైతుతీసుకునే పద్ధతిని. మా గ్రామంలో సాముదాయక భూములు ఎట్లావుంటాయో నిర్ధారణకాలేదు. అయినప్పటికో లేఖలలో సరిగా విస్తీర్ణం ఎంత వున్నదో తెలియదు. సాముదాయక భూములు ఇప్పుడు యున్నవి, వాటికి లేఖలున్నాయి. అయినప్పటికి నేరభూమి అనటతోనే రైతు ఆక్రమణ చేస్తూయున్నాడు. భూమితగ్గిపోతూంది నేను ఆక్రమణ చేసుకోలేదు. త్రోవలు, స్మశానాలు, ఆక్రమించుకుంటున్నారు.

ప్ర—రైతులు ఆక్రమణ చేసుకోవడమేనా లేక జమీందారుగారుకూడా ఆక్రమణ చేసుకుంటున్నారా ?

జ—అపరిస్థితి నాకుతెలియదు. మాపూరిలోకూడా నిర్ధారణగా చెప్పలేను, దార్లుఇదివరకు విశాలంగా యుండేవి. చిన్నవైపోయినాయి. మాపూరిలో 3, 4 ఎకరాల స్మశాన భూమి వున్నది. అది ఆక్రమించుకుంటె చాలానష్టం కలుగుతుంది.

Mr. MAHBOOB ALI BAIG :

ప్ర—A register లో పోరంబోకు విస్తీర్ణం వ్రాసియుంటుందికదా ?

జ—వుంటుంది. అట్లావున్న encroachment చేస్తూయున్నారు.

ప్ర—కలెక్టరుగార్కి petition పెట్టినారా ?

జ—పెట్టలేదు.

ప్ర—Revision survey లో A register క్రొత్తగా తయారు చేసినారా ?

జ—ఆసంగతి నాకుతెలియదు. సాముదాయకపు భూములను గురించి రాజాగారు గవర్నమెంటుమీద దావాలు దాఖలు చేసినారు.

The CHAIRMAN :

ప్ర—మీవూరిలో సర్వేజరిగిందా ?

జ—ఇప్పుడు గవర్నమెంటు సర్వేజరుగుతోంది.

ప్ర—ఈసర్వేకు పూర్వ సర్వేజరుగిందా ?

జ—1924 ప్రాంతంలో జరిగింది. Engine క్రిందసాగు చేసే భూములకొరకు నాకు తెలిసినంతవరకు 1890 లో సర్వేజరిగింది. మాగ్రామంలో ఈ సర్వే అములులో పెట్టలేదు ఇపటివరకూ జమాబంది యుండాలని అభిప్రాయం. శిస్తుమీషన్ యివ్వాలంటాము. జమీందారి Areas లో కూడా.

ప్ర—శిస్తుఎట్లా వసూలు చెయ్యమంటారు దావాపద్ధతికాక పోతే ?

జ—గవర్నమెంటు గ్రామాదులమీద ఎట్లావసూలు చేస్తూయున్నారో అట్లాచేయమంటాము. ఏసం వత్సరము demand ఆ సంవత్సరము వసూలైతే రైతులకు ఖర్చుండదు.

ప్ర—మీ వూరిలో తాళ్లశిస్తు ఎంత ?

జ—చెట్టుకు 0-0-2, 0-0-3 వుండేది.

ప్ర—Estate Land Act వచ్చినతరువాత అమలు చేస్తున్నారా ?

జ—కొన్నితాళ్లుచచ్చి వుంటాయి. అందువల్ల చెట్లున్నాలేకపోయినా సరేశిస్తుతీసి వేయాలని మా అభిప్రాయం Forest అంతా Zamindar గారు ఆక్రమించుకోలేదు. స్వంతశేద్యం చేస్తున్నారు.

Mr. V. V. JOGIAH PANTULU :

Communal lands అయితే ఆక్రమణ అక్రమమే మాగ్రామంలో Communal చెరువులున్నాయి రెండు మూడు. అందులోతాడి చెట్లిలేవు. పొదలున్నాయి. మాఅల్లుడు జమీందారుగారి సర్వీసులో వున్నాడు. Teacher గా నేనుగత election లో రాజాగారి తరపున ఏజంటుగా పనిచేయలేదు దావాజరుగుతోంది. కొంతమంది రైతులు ఒప్పుకున్నారు. Revenue కోర్టులోను జిల్లా కోర్టులోనుకూడా నెగ్గినారు. ఇప్పుడు High Court లో Pending గా వుంది. దావాలయిన తరవాత 1-4-0 రాదాలని దావాచేశారు. తరవాత రైతులు 0-5-0 అని చెబితే ఒప్పుకున్నారు. హైకోర్టుకు ఒప్పుకోనక మునుపువెళ్ళినది. కానితరవాత ఒప్పుకున్నారు. ఇప్పుడు ఇంకా Pending లో వున్నది. రాజావారు బోదెలు తీయించే పద్ధతివారిమీద పెట్టుకోబట్టి ఎకరానికి 1-0-0 తీసికోండని రైతులు ఒప్పుకున్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

Engine పెట్టిన తర్వాత మెట్టరేటు ఎకరానికి 1-4-0 హెచ్చుయిస్తున్నాం. మెరకభూములలో సాగ తోటలు, మొక్కజొన్నలు, జొన్న మెట్టపరి వేస్తారు. మాగాణి వచ్చిన తరవాత వరివేస్తున్నారు.

ప్ర—రైతుకు అమరకపర్చడం వున్నదా ? కట్టుబడియున్నదా ?

జ—రొఖంగా ఇవ్వడం యున్నది. లోపాయికారిగా యిస్తే 10-0-0 లగాయితూ 25-0-0 వరకూ యిస్తారు. మిర్చివగైరా వేస్తే కమతం, సేరీపట్టా ఇచ్చే భూమిలో ఎక్కువయున్నది కాని మిగత వాటికి లేదు.

ప్ర—మీగ్రామంలో ధరంలెట్లా వుంటాయి ?

జ—పల్లమయితే 250 రూపాయిల వరకూయున్నది. మెరక 300 రూపాయిలవరకూ యుంటుంది.

ప్ర—ఇదివరకు సాక్ష్యం ఇచ్చిన చల్లపల్లి రైతులు రాజాగార్కి వ్యతిరేకంగా పనిచేశారుకదూ ?

జ—అవును చేసినారు. వారికి మాకూగల భేదాలుచెప్పుటకేవచ్చినాను. తక్కువగా యున్నది ఎక్కువచేయమని చెబితే అది absurd అని చెప్పుటకే వచ్చినాను.

ప్ర—మీరు మందేశ్వర శర్మగారి తరపున వచ్చినారుకాదా ?

జ—నేను ఎవరి తరపున రాలేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ఇప్పుడు తీసుకువచ్చే సాక్షులను Maideswara Sarma గారు పెట్టుచున్నారు. కాంగ్రెసులోనే జమీందారీ రైతుసంఘం యున్నదని సాక్షులను పెట్టుచున్నారు. కొంతమంది వారికి తెలియకుండా independent సాక్షులు వచ్చుచున్నారు. ఆసంగతి కమిటీకి తెలియుటకు నేనుఈసంగతి plain చేయుచున్నాను. President గారి ఇష్టంవచ్చినట్లు చేయవచ్చును. కానిక కమిటీ మెంబర్లును అడ్డుకొనుటకు ఎవరికీ హక్కులేదు.

The CHAIRMAN :

ప్ర—చెల్లపల్లి రాజాగారుగాక ఇతర ఎస్టేట్లున్నాయా ?

జ—వుయ్యూరువారి ఎస్టేటుంది.

ప్ర—వుయ్యూరువారి ఎస్టేటుకు చల్లపల్లివారి ఎస్టేటుకు భేదంమీకు తెలుసునా ?

జ—నాకుతెలియదు. మాగ్రామం సంగతి నాకుతెలుసును.

Witness No. 102. **Rajahmundry.** **19th January 1938.**

Oral evidence of Mr. Nadella Surayya, son of Bheemayya, aged 55, cultivation, Amadalalanka, hamlet of Nadakuduru village, Challapalli estate.

Presents a memorandum.

The CHAIRMAN :

ప్ర—లంకల విషయమై ప్రత్యేకం ఒకటి వ్రాసినారా ?

జ—నాకు లంకలున్నాయి. 10 ఎకరాలున్నాయి. పొగాకు, మొక్క జొన్న, జొన్న వేస్తాము. పల్లపు రేట్లు ఇక్కడ లేవు. పల్లపు సాగు పెట్టలేదు. రేట్లు రూ. 3-12-0 చొప్పున రూ. 3-8-0 చొప్పున యిస్తూయున్నాం.

ప్ర—గవర్నమెంటు రేట్లు ఎట్లా ఉన్నాయి మీ ప్రక్కను ?

జ—రూ. 6-4-0 యున్నది.

ప్ర—ఆ రూ. 6-4-0 రేటునూ మానెత్తిన వేయవద్దని చెంతారా ?

జ—అవును. ఏటు వరద వచ్చి ఇసకమేట వేసుకుపోతోంది. ఆ లంకలరేటు తగ్గించాలని కోరుతున్నాము.

ప్ర—మీకు ఎకరం ఒకటికి ఎంత పండుతుంది ?

జ—ఒక్కొక్క సంవత్సరం ఏమీ పండదు. పండిన సంవత్సరం ఎకరానికి రూ. 25-0-0 వస్తాయి. మెట్టపైర్లు పరుగు పడితే రూ. 10-0-0 వస్తాయి. ప్రక్కను నూజివీడు ఎస్టేటు యున్నది. వల్లూరు వారిదికూడా ఉన్నాయి. అక్కడ రేటు మాకు తెలియదు. అక్కడకూడా మెట్టపైర్లు వేస్తారు. పొగాకు, జొన్న, మొక్కజొన్న మా భూమిల మోస్తరుగానే పండచ్చు. అమానీలో నుండి వీసబడిగా మార్చినప్పుడు ఒక రేటు తయారుచేసినారు.

ఆ రేటు ప్రకారం పుచ్చుకొంటూన్నారు ; ఎప్పుడు మార్చినారో తెలియదు. పట్టా transfer లు ఏకారణముచేత కావడంలేదో నాకు తెలియదు. అందువల్ల మాకు చాలా నష్టంగా ఉంటుంది. జమాబంది అంటూ లేదు. పెడితే మాకుండే కష్టసుఖాలు చెప్పకోడానికి వీలుంటుంది. రెమిషన్ ఎప్పుడూ మాకు యివ్వరు సేరశిస్తులకు సేర లంకలు నది ప్రాంతము అయితే అదే ప్రకారము శిస్తు పుచ్చుకొంటున్నారు. మేము వదలు కుంటె ఊరుకుంటున్నారు. విడుదలదాఖలు చేయకుండాయుంటే నదీప్రాంతము ఐనా మాదగ్గర శిస్తు వసూలు చేయుచున్నారు. మరవ లంక ఏర్పడినప్పుడు ఆ శిస్తు కట్టిన వాడికే ఇస్తూన్నారు. మాస్వంతానికి కూడా అటువంటి కష్టాలున్నాయి. 4 సం॥ రాలనాడు నదీ ప్రాతమయింది. ఎంతమటుకు శిస్తు కట్టినామో అంతమటుకు విడగొట్టినారు. మా భూమి మాకు యివ్వమని చెప్పకుంటున్నాము. సర్వే చేయించమని కోరుచున్నాము. సేరీ ఊళ్లో జలాశ్రయాలున్న చోట మరమ్మతులు రాజాగారితో చెప్పకుంటె కొంచెంచేస్తూన్నారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—గవర్నమెంటు రేటు ప్రకారం తక్కువ ఉన్నచోట్లు హెచ్చించమని కొంత చెప్పచున్నారు ఆ ప్రకార హెచ్చిస్తే మీకు అభ్యంతరం ఉన్నదా ?

జ—మేము మాకున్న రేట్లు తగ్గించమని గోర్తున్నాము.

The CHAIRMAN :

ప్ర—లంక భూములుకానిచోట ఇదే రేటు ఉన్నది మాకు రేట్లనాటు, కారురాయి కట్టించుట అవసరంగటు విరగకూండా మాకు పశువుల శాలలు తిరిగి పోయినప్పుడు కాని, ఇంతోనివేశన స్థలంలో యిల్లుకట్టుకుంటే దాని శిస్తులేకుండా చేయించాలి. జాయింటు పట్టాలు transfer చేయించాలీ. జమాబందీ ఆఫీసరు. పోరంబోకులు ఆక్రమణలు జరిగినాయి. మొత్తం సాముదాయిక భూమి 11 ఎకరాలుంటే దానిలో రెండువంతులు ఆక్రమణ అయినది. మిగిలినది బండ్లు మనుష్యులు పోవుటకు సరిపోవుటలేదు. గవర్నమెంటువారికి రాజాగారి కూడా అర్జీలు ఇచ్చేము. దర్యాప్తు లేదు.

Witness No. 103. **Rajahmundry.** **19th January 1938.**

Oral evidence of Mr. Dasari Ammanna, son of Sangayya, aged 60, cultivation, Gokavaram village, Nelligoodi mokhasa.

To questions put by Chairman he answered as follows :—

నెల్లెపూడి ఏజన్సీ, మాగ్రామం రాజమండ్రి తాలూకా. మదుపీట్ఠ్వరం రాజుగారు మొఖాసాదారు పరిమితి తెలియదు. హద్దుల మధ్యస్థం అని 4, 5, చోట్లయున్నది. సర్వేకాలేదు. శిస్తు రూ. 82-0-0 యిస్తున్నాను. ధాన్యం కొద్దిగా పండుతుంది. దూడల్ని మేపుకుంటాము. ధాన్యం బాగా పండితే 10 పుట్లవుతుంది. చెరువు ఆధారం. చెరువులకు మరమ్మత్తులేదు. 20, 30 సంవత్సరాలనుంచి సర్వే చేయించి నిరుడు సన్ను కట్టునా.

జ—మొఖాసాదారుగారు. పూరికే కొలతలు వేయించినాడు. గవర్నమెంటులోనుంచి వచ్చి ఎకరా కొలత వేయలేదు. ఇదివర కూలి మొఖాసాకు రూ. 12-0-0 ఉంది, నిరుటినుంచు రూ. 6,000, హైచిలుకు అయినది. ఎక్కువ చేసిన తరువాతనన్ను రూ. 400 ఇవ్వమని అడిగినాడు. Notice ఇవ్వలేదు. Demand చేయలేదు. పూరికే అడిగినాది పట్టా ముచ్చిలికాలు ఎప్పుడు లేవు. ఆయన రంప ఎర్రంపాలెంలో ఉన్నాడు. ఎక్కువ శిస్తు యిచ్చుకోలేము. పంట పోయినప్పుడు రెమిషన్ యిప్పించాలి. 5, 6 చెరువులున్నాయి. పూరి చెరువు మూడు మాసాల క్రిందట ఈడ్చుకునే తరుణంలో మామీద కోపంచేత తెగగొట్టినారు. నీరు రాకుండా అసలు వినహా కాలవలోకి పోయేటట్లు చేశాడు. కలక్టరుగారికి Petition పెట్టుకుంటే పని జరగలేదు. చేలల్లోయున్న చింత వగైరా చెట్లనుంచి మేము ఫలసాయం తెచ్చుకొనుటకు వీలులేదు. వీధిప్రక్క దొడ్లలో పంట వేసుకుంటే కేసులు చేయించాడు. నాకు ఎల్లవరం కోర్టులో రూ. 4-0-0 జుల్మానా వేశారు. ఇంకా చెరువులు తెగగొడతామని భయపెట్టుచున్నారు. హెచ్చు సొమ్ము ఇవ్వనక్కరలేదని కలక్టరుగారు వుత్తరువులు ఇచ్చినారు. ఖర్చులు కూడా వారిని కట్టుకోమన్నారు. హెచ్చు శిస్తులు కట్టలేమని మనవి చేస్తున్నారు.

The Estates Land Act Committee met in the Museum Hall, Rajahmundry, on 19th January 1938 from 2 to 5-30 p.m.

All members except Mr. P. S. Kumaraswami Raja, M.L.A., were present.

Witness No. 104. **Rajahmundry.**

Oral evidence of Mr. Yenamandra Sambasiva Sastri, Advocate, Narasaraopet, Guntur.

Mr. Sastry in reply to the questions of the Chairman stated that he had already submitted a written memorandum about the Agraharams in Guntur district. He had now came to give evidence regarding the agraharams and inams. The condition of the ryots in the Estates and in the whole inams villages was quite different.

So far as the Inams Act was concerned, due to the disintegration of the whole village, either by partition or sale, the holdings of each agraharamdhar had been reduced to 20 or 30 acres. The application of the Inams Act to such holdings was a great hardship. Therefore his submission would be that the inamdars should not be treated as landholders under the Estates Land Act, as defined in the Amended Inams Act. He further wanted that the occupancy rights should not be extended in the manner of holdings. He added that at least 30 to 40 acres should be set apart as private land of the agraharamdhar. This provision could be extended to all inams whether big or small.

He argued further that if the Act aimed at taking away the kudivarams right from the agraharamdhar, it need not make any provision for agraharams, wherein suits had already been filed and decrees obtained. Section 8, clause 5 was clear on the point. If the Act was applied to anything at all, it must apply to everything was his contention. If it was the intention of the State, to confer occupancy rights to the tenant section 8, clause 5 need not be on the statute book. In the recent Privy Council decisions and in 34 Madras both were granted to the landholder. If the state wanted to get over the Privy Council decision, the witness saw no reason why the civil court decrees should be given any sanctity.

Proceeding further, Mr. Sastry said that section 21 was silent on the point of notice to the other side. Even in a later section, wherein it was stated that notice should be given to the landholder, this section was not mentioned. That was an anomaly.

Here the Chairman pointed out that it was serving no useful purpose to refer to the sections. He wanted to know further whether the witness was suggesting amendments.

Mr. Sastry said that it was not exactly so. Continuing further he pointed out that the patta should be in force for one year only. He wanted that the patta should continue to be in force till a change was obtained. He further wanted that the three months period stipulated for the application of a patta should be omitted. The collection should be entrusted to a Special Officer as in the case of the Hindu Religious Endowment Act. It was provided that a man could be ejected if he was in arrears for three years. He wanted that powers must be given to eject a man after one year if he was in arrears for that year in the private land of the inamdar. In the case of occupancy holdings, it was better if the landholder had the power to evict a tenant after a period of three years, because that would operate as a premium on a chronic defaulter.

The tanks were almost in a neglected condition. In some cases, the tank-beds were also being cultivated. He requested that by some provision, every agraharamdhar should be obliged to maintain the tanks and also an amendment to the section which required 1/4 the number of ayacutdars under a source to prefer a written complaint about the non-repairs to the irrigation source. Any man owning lands under the ayacut could be permitted to complain.

In recent decisions of the High Court, it was said that 12 times the rental value could be taken as the value of the holding. He urged that at least ten times the value should be given as compensation. He would also suggest that the compensation amount could vary from 8 to 12 times the rental value. In some villages, lands were taken over from the tenants by force and other means, just on the eve of the Inams Legislation. He pleaded that such lands should be restored to the tenants. The stamp duty fixed was as good as the one fixed for filing suits in the civil courts. He pleaded for a reduction of stamps duty. Communal lands should be preserved as such, always. Tenants should be given sites for constructing houses, etc. The Government had passed certain Acts with regard to the Periyar project requiring that every tank should be maintained. Such a provision also should be made with regard to the irrigation sources.

In answer to Mr. Mahaboob Ali Baig, the witness stated that the rent depended upon the rent on neighbouring lands, on the produce which the tenant got and could not be fixed in a hard and past manner. He admitted that as per the Act, the rent paid in 1936 was fair and equitable. He did not know whether that was competitive rent. The

పుల్లూరు విశ్వారావుగారిక్రింద వుంది. వారు ఎక్కువ చేయలేదు. కొత్త చెరువులు అడవిలో దూరంగా పోయించేరేమో తెలియదు. అనుకోడం విన్నాను. Forest కు unreserve అనేది లేదు. అంతా వారి ఇష్టానుసారం. ఇదివరకు permit లు లేవు. 3 సం॥లనుంచి నిర్బంధ పెట్టుచున్నారు. రసీదులు ఇచ్చే పద్ధతి లేదు. సిస్తులకు సరిఅయిన రసీదులు లేవు. Patta No. demarcation ఏమి వుండదు. గవర్నమెంటు సర్వే కాలేదు. పశువులకు మామూలుగా రైతునకు మేపు కందికి లేదు. కవులుకు తీసుకున్న వాళ్లికి 1-0-6, 0-8-6, 0-4-6 వసూలు చేస్తారు. గ్రామస్తులకు 0-4-6 మా గ్రామంలో జరీబు వుంది. ఆదాయం చెప్పలేదు. పొగతోట ధర 100/, 150/ వుండును. 3000/ 4000/ అమ్మిన భూములు నాకు తెలియవు.

Witness No. 112. **Rajahmundry.** **20th January 1938.**

Oral evidence of Mr. Nekkalapu Veerayya, son of Seshayya, President of the Zamin Ryots' Association, Dharmajigudem, Chintalapudi taluk, West Godavari district.

PRESENT :

The Hon'ble Mr. T. PRAKASAM (*Chairman*).
Mr. B. NARAYANASWAMI NAYUDU.
,, V. V. JOGIAH PANTULU.
,, A. RANGASWAMI AYYANGAR.
,, B. VENKATACHALAM PILLAI.
,, M. PALLAM RAJU.
The ZAMINDAR OF MIRZAPURAM.

The CHAIRMAN :

ప్ర—ఏమి చెబుతారు ఇంకా?

జ—వల్లూరు ఎస్టేటు పంగిడి గూడెంలో రయితులకు పశువు ఒకటికి 0-8-0 పుల్లరి వసూలు చేస్తున్నారు. ఒక ఆమె తన భర్తవేసిన మామిడిచెట్టు కాయలు కోసుకున్నందుకు అపరాధం పన్ను వేశారు. పంగిడిగూడెం ఎస్టేటులో రెండు వాటాలు ఒకరు ఇచ్చిన రశీదులివి వారు ఎంతవసూలుచేస్తున్నారో వీరంత వసూలు చేస్తున్నారు. తాటాకు నరికితెచ్చుకుంటే దానికికూడా పుల్లరి వసూలు చేస్తున్నారు.

ప్ర—పుల్లరి క్రొత్తగావేసినారా లేక పూర్వంనుంచి వున్నదా?

జ—వెనకలేదు Estate Land Act కి. పూర్వం పశువులు స్వేచ్ఛగా అడవిలో తిరుగుచూవుండేవి. రయితుల దొడ్లలో వుండే చింతచెట్లుకూడా వేలంవేసి ఇతరులకు ఇచ్చివేయుచున్నారు. వారి గుమస్తా లింగం మల్లయ్యగారిని మినహాయించి ఇతరులచెట్లు వేలంవేసినారు. ఆ యిండ్లు రైతులు కట్టుకొని నివసించే ఇండ్లే. ఆ ఇండ్ల దొడ్లలోని చింతచెట్లు వేలంవేసి ఆడబ్బు తీసుకుంటున్నారు నేను ఇప్పుడు చెప్పేది పొలంలోయుండే కొట్టాల దొడ్లసంగతి కాదు గ్రామంలోని ఇండ్లదొడ్లలోని. చెట్లసంగతే Files pullari receipts నారాయణపురం ఎస్టేటు వల్లూరివారిది ఆ ఎస్టేటులోని గ్రామం వసంతవాడ అక్కడవున్న రామిలేరులోనుంచి ఇసక తెచ్చుకున్నందుకు బండికి 0-2-0 మట్టి బండికి 0-0-6 వసూలు చేస్తున్నారు. చెరువులో మట్టికి పోరంబోకులు, బంజరులు ఇతరులకు అమ్ముకుంటు న్నారు పశువులు మేయకుండా.

నేను ధర్మాజీగూడెం గ్రామంలోనున్నాను. అది గవర్నమెంటు గ్రామం. మా సరిహద్దులో మొఖాసా గ్రామం వున్నది. నేను పశ్చిమగోదావరి జిల్లా జమీన్ రైతు సంఘానికి అధ్యక్షుడను. నేను ఆజిల్లాలోని గ్రామాలంతా తిరిగి వారి కష్టాలు యిబ్బందులనుగూర్చి పిటిషనులు యిచ్చినారు.

నా భూములు కలువాయలగూడెంలోను నడుపల్లెలోను వున్నవి. ఈ గ్రామాలు మొఖాసా గ్రామాలు.

మా భూములకు పట్టాలు యివ్వలేదు. ఆ గ్రామం మొత్తంమీద పట్టాలు యివ్వడం లేదు. ఎప్పుడున్న యివ్వలేదు. కాగితాలు యేమి లేవు.

పన్నులు యిస్తే రశీదులు యిచ్చేదికద్దు యివ్వకపోవడముకూడాకద్దు. ఇందుకంటి వెంకయ్యను రశీదులు యివ్వలేదు అని చెప్పినారు. నమ్మకంమీద జరిగిపోతుందండి. సొమ్ము యిస్తూవున్నారు. రశీదులు లేకపోయినా తిరిగి మొఖాసాదారు అడుగడంలేదు. నమ్మకం వున్నది. కమ్మ, వెలము, బ్రాహ్మణ మొఖాసాలు వున్నవి.

పట్టాలు యివ్వడం లేదండి. అది మొట్టమొదటి complaint. రెండవది హెచ్చుపన్నులు వేస్తున్నారు. రెమిషన్ యివ్వడం లేదు. వేలంవేసుకునిపోతారు. నాకు మెరక 30 యెకరాలు వున్నవి.

పల్లం అంతా పాలు అంపాడి పద్ధతిమీదవుండేది. శిస్తులు కొట్టవేయవలెనని Revenue Board వరకు వెళ్ళినారు. High Court వరకు వెళ్ళినారు. High Court వారు రూ 10 లు రేటు నిర్ణయించారు. Cessలు అంతా కలిపి రూ 11 లు చెల్లించిస్తున్నారు. నాది 6 ఎకరాల భూమిని వేలంవేశారు. వేలంవేసి 7 సంవత్సరములు అవుతుంది. High Court decree అయిన తరువాతకూడా రూ 10 లకు పైగా రెండు రూపాయలు ఖర్చుల క్రింద వసూలు చేస్తున్నారండి. యిది illegal. మెరక భూమికి శిస్తు రూ 1, 2 లు వున్నది. పశువులను అడవులలో మేపు కొనుటకు వెళ్ళనివ్వరు. యిది అక్రమము. దీనిని తీసివేయవలెనండి.

High Court decree ప్రకారం రూ 10 లు యివ్వవలెను. కోర్టు ఖర్చుల క్రింద వసూలుచేస్తూ రెండు రూపాయలవరకు ఎక్కువ తీసుకొంటూవున్నారు. నాకు యీ సంగతులు బాగుగా తెలియవు. రైతులు చెప్పుకొన్న సంగతులు చెప్పుచున్నాను. నేను దరియాప్తుచేసి తెలుసుకున్న సంగతులు చెప్పుచున్నాను. నాకు స్వయముగా తెలియవు. నేను రికార్డులను file చేయడానికి వచ్చినాను.

యెడవల్లె గ్రామం అగ్రహారం గ్రామం. రశీదులు తెల్లకాగితంమీద వ్రాస్తారు. ఏమి వివరములు లేవు. పట్టా నెంబరు లేదు. ఏ భూమికి ఏ ఫసలీకి అని అందులో లేదు. భూమి పేరు లేదు.

మా గ్రామానికి రెండు చెరువులు వున్నవి. మొఖాసాదారు భూములకు నీళ్లు పారే చెరువు ఒకటి. రైతుల భూములకు నీళ్ళు సప్లైచేసే చెరువు యింకొకటి. మొఖాసాదారు తన చెరువును 2 వేల రూపాయలు ఖర్చుపెట్టి

మరామత్తుచేయించినారండి. ఆ చెరువులో ఏనుగుకూడా మునిగిపోతుంది. రైతుల చెరువులో నీళ్లు 10 రోజులు కూడా నిలువవుండడము లేదు. రెంటికిన్ని వర్షాధారమే. వర్షంవల్ల వాగులువచ్చి చెరువులో పడుతవి. రైతులు చెరువును మరామత్తుచేయడం మొఖాసాదారుని డ్యూటీ. అది చేయడంలేదు. మొఖాసాదారునికి వారి చెరువు క్రింద స్వంతకమతం భూములు వున్నవి.

నాకు 50, 60 ఎకరములు భూమి వున్నది. అందులో 40 ఎకరములవరకు రైతుల అధీనములోనున్నది. మొఖాసాదారునకు వారి చెరువు క్రింద 60 ఎకరాలు వున్నవి.

మొఖాసాదారు రైతుల భూములకు నీరు వచ్చేటటువంటి చెరువును నింపుటకు తగిన పనులు చేయడం లేదు. అదికాకుండా మొఖాసాదారు చెరువును నింపుటకు ఒక కాలువను త్రవ్వించినారు. ఆ కాలువ వాగులోనుండి వచ్చుచున్నది. రెండు చెరువులకున్ను వర్షము ఎల్లనీ నీరు వాగులగుండా రావలెను. కాలువకట్టడంలో వర్షపునీరు రైతుల చెరువునకు రాకుండా కట్టినారు. 5, 6 సంవత్సరములకు ముందు త్రవ్వించినారు. అడవులలోనుండి నల్లనీరు వాగులో వచ్చును. దానిని రైతుల చెరువుకు రాకుండా చేశారు. వరపునీరు వచ్చుటకుకూడా అడ్డము వచ్చింది. పిటీషనులు మొఖాసాదారునకును కలెక్టరుగారికికూడా పిటీషనులు పంపుకున్నాము. ఏమికాలేదు.

తరువాతను Estate Land Act రాక పూర్వము చెట్లువుండేవి. ఆ చెట్లు రైతుల స్వాధీనములో వుండినవి. తరువాతకూడా వారి స్వాధీనంలో వుండేటట్లు ఆక్టులో వున్నదని అనుకొంటాను. నాకు తెలియదు. మొఖాసాదారు ఆ చెట్లు వారివి అని చెప్పుతున్నారు. వారే కొట్టుకోవడం, అమ్ముకోవడం చేస్తున్నారు. వాడుక పదం ప్రకారం రైతులుకే చెందుతవి.

మొఖాసాదారునకు వెట్టి నౌకరీ చేయవలెను. రైతులను నిర్బంధముచేసి వెట్టి చాకిలీచేయించుకొనుచున్నారు. చాకిరి చేయకపోతే పశువులను బందెల దొడ్డిలో పెట్టడము, యీలాటి బాధలు పెట్టుతారండి. బలవంతంగా చేయించుకుంటారు.

ఒకొరికొకరికి సహాయముచేసుకొనవచ్చును. మొఖాసాదారులున్ను రైతులున్ను ఒకరికొకరు సహాయము చేసుకొనడం మంచిదే. రైతుల సహాయము తీసుకొంటారు గాని వారు మాత్రం రైతులకు సహాయముచేయరు. మొఖాసాదారుడు రైతు సహాయంచేయకపోతే నీళ్లు యివ్వడం మానివేస్తారు. రైతు భూమిలో దమ్ములువేశినను మొఖాసాదారుని భూమిలో నాగళ్లు కట్టవలసినదే. రైతు భూములు ఎండిపోతూవుండినా మొఖాసాదారుని భూములకు వెళ్లి పనిచేయవలసినదే.

సాముదాయకభూముల విషయంలో పశువులను ఆ భూములలో పోనీయ్యడములేదు. ఆ భూములలో గొడ్లు వెళ్లితే బందెలో్లో పెట్టుదారు. గవర్నమెంటు భూములలో అట్లుకాదు. గ్రామ సముదాయపు భూములలో యెస్టేటువాళ్లకు అధికారము తీసివేయవలెనండి.

He filed the records in his possession —

(i) Medlam village—తోటపశువులను వేలం వేశారు. రూ 20 లకు వేలం వేశారు. పోయిన సంవత్సరానికి చెందిన బకాయిలకు మినహాయించుతూ వచ్చే సంవత్సరపు బాకీకి నిలువ మొత్తమును జమకట్టుకొని రశీదు యిచ్చినారు. యీ రశీదు Polur Lakshmikantha Rao గారు గుమాస్తాగారు రశీదును యిచ్చినారు. రైతు శమ్మిశెట్టి రాముడు. వాడు యిక్కడ లేదు గాని సంగతులు తెలుసును. నాతో చెప్పుకున్నారు. నౌకర్లచేత గొడ్లు తోలుకొనిపోయి ఎవరికో రూ 20 లకు వేలం వేశినారు. మూడు రూపాయలు ఫాజు క్రింద నిలువవుంచివేశినారు. మొత్తానికి రశీదు వ్రాశియిచ్చినారు. యిది బ్రాహ్మణ మొఖాసాలో జరిగింది. సొమ్ముయిస్తే రశీదులు యిస్తారుగాని ఏ ఫసలీకి అని వ్రాయడం లేదు. ఆ రైతు యిక్కడ లేదు.

The Committee did not allow this witness to give his hearsay evidence as the original parties were not present. He said he had come there to file some records and he filed the following records :—

For 161 number patta—1340 ఫసలీకి శిస్తు రూ 70-6-11 లు, అదే పట్టాకు 1346 ఫసలీకి రూ 98-12-8 లు.

ప్ర—భూమి విస్తీర్ణము ఎంత ?

The ZAMINDAR OF MIRZAPURAM :

జ—Details నాకు తెలియవు. Then he referred to the patta and said 1346 వ ఫసలీలో 19 ఎకరాల 67 సెంట్లు, 1340 వ ఫసలీలో 13 ఎకరాల 77 సెంట్లు భూమి పెరిగినది.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఆరు ఎకరములు ఎక్కువఅయినది. సర్వే జరిగినదా ?

జ—కర్ణంగారున్ను యింక గవర్నమెంటువారున్ను వచ్చి సర్వేచేశారు. గవర్నమెంటు survey వచ్చినారు. రైతులు ఒప్పుకోకపోయినా సర్వే చేయించినారు. 1341 వ ఫసలీలో శిస్తు చెల్లించినదానికి రశీదు యిచ్చినారు. రశీదు రూ 140-7-1 లుకి యిచ్చినారు ఎక్కువ శిస్తు కట్టుకొన్నారు రూ 70-0-2 లు అదనం వేశినారు పై 129 రు పట్టాలో 1340 వ ఫసలీకి రూ 176-1-4 లు కాగితములు నావద్దలేవు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ముందు ఫసలీలో ఎంతబాకీవున్నదో చెప్పగలరా ముందుబాకీకి జమకట్టారో ఏమో ?

జ—చెప్పలేను.

ప్ర—పల్లం కలసినదా? మీకు తెలిసివుంటే చెప్పండి.

జ—ధాన్యములు యిస్తారండి. పల్లపు రేట్లు కలవలేదు. కళ్లాలలో ధాన్యాన్ని ఖరీదు చేసి తీసుకొని వెల్లుతారు.

The CHAIRMAN:

ప్ర—మీరు స్వయముగా ఎరుగరు మీరు యీ కాగితముల వివరాల్లనుగురించి ఒక స్టేటుమింటు వ్రాసియిస్తే బాగుగానుండును. ఏమి తెలియక మీరు ఏమి చెప్పగలరు?

జ—కాగితాలను మాత్రం file చేస్తాను. నెం 129 రు పట్టా మొక్కపాటి వెంకయ్య—

ఫసలీ 1345 రూ 176-1-4 లు

ఫసలీ 1340 రూ 143-2-2 లు

శిస్తులు కుప్ప పూడ్చేటప్పుడు కాపలావుండి తీసుకొనివెల్లుతారు. యిది జరుగనియ్యకూడదు.

Raja Nagulapalle—Gongipalle Mittadar—

భూమియొక్క విలువ రూ. 40

శిస్తు రూ 9-9-11 లు

భూమియొక్క విలువ రూ. 50

శిస్తు రూ 17-8-10 లు.

(Filed rceeipts.)
Rajupathepalle—

1304 వ ఫసలీకి నెం 104 రు భూమికి.

కర్ణానికి	3-0-0
లోకల్ సెస్సు	3-0-0
నిగామాన్	3-0-0
శిపాయి	0-2-0
గ్రామ ఖర్చు	2-8-0

యీ ఖర్చులంతాకూడా శిస్తులతో వసూలు చేస్తారు. శిస్తు పట్టాకు 6 రూపాయలు వేశారు. వసూలు ఖర్చుల క్రింద.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—రసీదులో తారీఖువున్నదా?

జ—లేదు.

ప్ర—అసలు శిస్తు ఎంత?

జ—రూ. 48 పై చిల్లర.

ప్ర—నిగామాను అంటే ఏమి?

జ—నౌకరుల యజమానికి.

మొత్తం రూ. 66 పై చిల్లర పుచ్చుకొన్నారు.

ప్ర—Estate Land Act వచ్చిన తరువాత 1304 లోనుండి 1340 ఫసలీలలోగా ఎక్కువచేశారా?

జ—ఎక్కువ చేయలేదండి.

The CHAIRMAN:

ఎవరో చెప్పుకున్నారు మీకు ఏమి తెలియదు. దానిని మీరు నమ్మినారు. మేము ఏలానమ్ముతాము file చేయండి. (It was filed.)

The CHAIRMAN:

యీ ఆచారాలు మంచిదికావని చెప్పుతారో దీనివల్ల మేము inference తీసి యిదిఅంతా అక్రమము అని తెల్చుకోవలెను. సరే రైతులుకూడ చెప్పుకొనేసంగతులు అంతేనండి. పల్లపుభూమికి రేట్లు రూ 11, 12 లు వరకు వున్నవి. జరీబుకు 1-12-0 వున్నది కాగితాలు దాఖలు చేస్తున్నాను.

He filed some other pattas of the same village.

నెం 40 రు పట్టా జరీబుకు 18-5-0 మెరకానికి. గొంటిపల్లె కొల్లి వెంకయ్యగారి భూమి.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—విస్తీర్ణము ఎంత?

జ—1 ఎకరా 24 సెంట్లు.

మొత్తము శిస్తు రూ 22-11-3 లు.

మెరక రేటు రూ 3-8-0 లు వున్నది.

1340 వ ఫసలీకి నెం 82 రు పట్టా భూమికి.

శిస్తు రూ 134-7-6 లు.

1341 వ ఫసలీకి అదే భూమికి రూ 249-7-2 లు.

Muvachelaka Rayudupalam—

రశీదులో పట్టా నెంబరు లేదు. పల్లానికి రూ. 10 లేక 12 వున్నది.

Kothapalle village

లోకల్ సెస్సు 0-0-9.

గుమస్తా మామూలు 0-0-9.

1337 వ ఫసలీ తాలూకు గుమస్తా ఫీసు రూపాయకు 0-0-9 శిస్తు చెల్లించవలెనని వున్నది.

1337 వ ఫసలీకి లోకల్ cess 0-12-3. గుమాస్తా మామూలు 0-2-3 యిందులోకూడ రూపాయకు 0-0-9 చెల్లించవలెను.

రెండు పట్టాలు దాఖలు చేస్తున్నాను.

Kothapalle Talarlapalle—

మొఖాసాదారు 5 వందల రూపాయలకు భూమిని వేలంలో పుచ్చుకొన్నారు. డాకుమెంటు పల్లం భూమి అని వ్రాసివున్నది నజరానాకూడ వసూలు చేసినారు రికార్డు దాఖలు చేస్తున్నాను.

Debt Relief Bill వస్తుందని వెనకటి బాకీకి జమకట్టుకొన్నారు.

1937 వ సం॥ జనవరి 11 వ తేది రశీదు, 1938 వ సం॥ జనవరి 1 వ తారీకుగల రశీదు, 1344 మొదలు 1347 వరకు కట్టుకున్నారు.

జరీబు భూమికి రూ. 24 శిస్తు వేస్తున్నారు. భావి క్రింద రూ. 12 వేస్తున్నారు. చెరువునీరు తీసుకోక పోయినా రూ. 24 వేస్తున్నారు. పొగాకు భూమి. భూగోటు గ్రామం.

Bapirajugudem—

పట్టాలో, అడవులలో పసువులు స్వేచ్ఛగా వెళ్లవచ్చును అని వ్రాసివున్నది. ఐనప్పడికిన్ని పశువులకు, కర్రకు, కంపకు పుల్లరి వసూలు చేస్తున్నారు.

పట్టాలో షరత్తు పుల్లరి తీసుకొనబడదు అని వున్నది. మళ్లి వసూలు చేస్తున్నారు.

The RAJAH SAHEB OF MIRZAPURAM:

ప్ర—ఆగ్రామంలోని రైతుల పశువులకా యితర గ్రామంలోని పశువులకా?

జ—ఆ గ్రామంలోని పశువులు ఆ గ్రామం అడవులకు వెళ్లినప్పుడు యిచ్చిన రశీదులు. పట్టాలో ఆ గ్రామం నెంబరు రశీదు వున్నది.

For the benefit of the members of the Committee, the conditions in the last paragraph of the patta were read out.

జరీబుకు రూ. 9 వున్నది ఇదికాకుండా పుల్లరి వసూలు చేస్తారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—యీకాగితాలలో పట్టా ఒక్కరిపేర వున్నది. రశీదు యింకొకరిపేరనున్నది. దానికి ఏమంటారు?

జ—అయ్యా, నేనుచూడలేదు. గ్రామస్థులు యిచ్చినారు దాఖలు చేస్తున్నాను.

Gudigunta village—

శిస్తులను రూ. 2 నుండి రూ. 7 లకు పెంచినారు.

The CHAIRMAN:

మిగతా కాగితాలుఅంతా ఒక లిస్టువ్రాసి ఒక స్టేటుమెంటుతో దాఖలుచేయండి. మీకు సంగతులు స్వయంగా తెలియవు. రైతులు యిక్కడలేరు. మీరు దాఖలుచేయండి. పుచ్చుకొంటాము యింత time పాడుఅయినది.

Witness No. 113. Rajahmundry. 20th January 1938.

Oral evidence of Mr. Mokkapati Sriramulu, son of Venkiah, Gartipalli.

మా గ్రామంలో భూములు పల్లపు భూములు, కొంచెమువున్నవి. నాకు 40 ఎకరాలు వున్నవి. మా మొఖాసాదారు శ్రీ రాజా రాఘవరంగా రావుగారు. 8 ఎకరముల పల్లం వున్నది. తతిమ్మా మెరక బీడు వున్నవి.

పల్లానికి కుంటలు లేవు. 'ఏరులు' లేవు. వర్షమువల్లనే ఆధారం.

శేటు రూ 11 మొదలు 14 లువరకు శిస్తు వున్నది. ఎకరానికి 3-4 కట్టాల ధాన్యం పండుచున్నది. అలో లక్ష్మణా అంటూ అన్నములేక అల్లాడుచున్నాము. పండిన ధాన్యం అంతా అమ్మితే శిస్తుకు సరిపోవడం లేదు.

మా పూర్వుల కాలంలో 3 ఎకరాల 70 సెంట్లు భూమివున్నవి. దానిపైన వెంకటపతి రాజాగారు వుండినప్పుడు రూ 3 మొదలు 5 లు వరకు వసూలు చేసేవారు. అప్పుడు ఆసరా పద్ధతి వుండేది. నీళ్లు పూరికే యిచ్చేవారు. వెంకటపతి రాజు పోయినతరువాత రంగా రావుగారు. 1340 వ ఫసలీలో శిస్తలు యెక్కువ కట్టినారు. పల్లానికి రూ 12, 13 లు వుంచినారు. మెరకకు రూ 3½, 4 లు వుంచినారు. జరీబు పొగాకు భూమికి రూ 12, 14 లు వేసినారు. యిష్టమువచ్చినట్లు వసూలు చేస్తూవున్నారు. జరీబుకు రూ 18 లు కూడా వసూలు చేస్తున్నారు. పొలంలో ధాన్యం పండించినా తోట వేసినా అదే శేటు వసూలు చేస్తారు. పండిన పంట అంతా శిస్తులక్రింద దివాణానికి చేరుతుంది. యీలా 10 సంవత్సరములనుండి జరుగుతూ వున్నది. పండిన ధాన్యం అంతా తోలుకొని పోవలెను. మాకు యెన్ని పనులు వుండినా దివాణానికి ధాన్యం తోలడానికి బండ్లు తీసుకొనిపోవలెను. మేము జడిశి తోలుచున్నాము. రూ 143 లు వుండిన పట్టా భూమికి రూ 197 లు వేసినారు, 1341 వ ఫసలీలోని రశీదులు వున్నవి. ఆ విధంగా పన్ను పుచ్చుకొంటున్నారు. వెళ్లి చెప్పుకుంటే వెనుక పడుతారు. బలవంత పెట్టుతూవుంటారు. అలో లక్ష్మణా అని వూరికే వుంటున్నాము. పండిన 9 పుట్లు ధాన్యంలో 3 పుట్లకు పైగా శిస్తులకు యిస్తూన్నాము. బస్తా రూ 20 మొదలు 40 లు కాలాను సారముగా అమ్మును. నాకు అంకులమ్మ పాడులో కొంత భూమివున్నది. రూ 3, 4 లు శేటు వున్నది. గామిరెడ్డిగారు మొఖాసాదారు. 8 ఎకరాలలోను 9 పుట్లు పండును. ఇందులో మూడు పుట్లు శిస్తులక్రింద యిస్తాము. గుమాస్తాలకు, జవానులకు ప్రత్యేకంగా యివ్వవలెను. జోడీక్రింద వేరే పుచ్చుకొంటారు. అంతాపోతే మిగిలేది 3 పుట్లు మాత్రమే. వెళ్లి చెప్పుకొన్నాము. నోరు కొట్టుకొన్నాము. మూడు మాట్లు దూకి వెంబడి పడ్డారు. మెరకలో ఏమి పండదు. దానికిన్ని రూ 2-8-0, 3-8-0 లు వరకు పన్ను వేస్తారు. మేము ధాన్యాన్ని తీసుకొని వెళ్లి మా బండ్లలో తోలుకొని పోవడం కాకుండా వారి కొట్లలోకూడా మేమే పోయవలెను. లేకపోతే కోపపడుతారు.

అడవులలో కంప కట్టెలు తీసుకోనివ్వడం లేదండి. పూర్వమునుండి నరుకుకొంటూ వుండినాము. ఇప్పుడు 10, 15 సంవత్సరములనుండి నరుక నివ్వడం లేదండి. యింకా అనేక తిప్పలు పడుతున్నామండి.

బకాయిలు వుంటే వీరి తండ్రిగారు కొట్టివేశేవారు. లేదా కొద్దిగా తీసుకొనేవారు. వీరు వచ్చిన తరువాత తాకట్లుపెట్టి భూములను అమ్మిఅయినా చెల్లించవలసినదే. గత సంవత్సరం రూ 400 లకు భూమి అమ్మి డబ్బు చెల్లించినాను. ఆసరా పద్ధతి వుండినది. దానిని మార్చడానికి వీలు లేదు అన్నారు. ఏడ్చుకొంటూ యింటికి తిరిగివచ్చినాము. మా గ్రామంలో 100 మంది వుంటారు. పై గ్రామంలోనుండి జనం కూలికి వస్తారండి. చుట్టు ప్రక్కనవుండే గ్రామములు పోలేపల్లె, గుడ్డపాటి, మాసవరం, గురవయ్యగూడెం, నాగులపల్లె యీ గ్రామాలలోనుండి మనుష్యులు వచ్చి పని చేస్తారండి. మొఖాసాదారు జిలకరగూడెంలో ఒక్కమైలు దూరంలోనున్నారు. మేము, వీరభద్రయ్య యింకా కొంతమంది వెళ్లి శిస్తులు ఎక్కువగా వున్నదని చెప్పుకొన్నాము. దూకిపడి తరిమినారు. కొట్టుతారని తిరిగి వచ్చివేశామండి. శిస్తులు ఎక్కువగానే వున్నవి. చెరువులలోనుండి వారి భూములకు నీరు పారడానికి ముందు మా భూమిలో పైరు ఎండిపోతూవుండినా నీళ్లు తీసుకోకూడదు. మొఖాసాదారునకు చెరువు క్రింద స్వంత కమతంవున్నదండి. ఈ శిస్తులకుగాను మొఖాసాదారు నోట్లు మావద్ద వ్రాయించుకొన్నారు. తాకట్లు వ్రాయించుకొంటారు. క్రయం చేసుకొంటారు. సంగోరుపాలకు రైతులకు యిస్తున్నారు. 2 వందల ఎకరములు స్వంత కమతం భూమి వున్నది. నేను వ్రాసియివ్వలేదుగాని పాకలపాటి రామయ్య వ్రాసియిచ్చినారండి, 30 యెకరాలు వ్రాసియిచ్చినారు. ఆయనే యిప్పుడు పాలుకి చేస్తున్నారండి. కమతం భూమిని రైతులందరు దున్నవలెను. మా నాగళ్లు పంపవలెను. వారి భూములలో ఊడ్పులు అయితేగాని మా భూములలో ఊడ్చుకోవడానికి వీలులేదు. కూలీలు యితర గ్రామాలలోనుండి మేము తీసుకొనివచ్చినా వారి భూములకు కావలసివుంటే ముందు వారికే పంపవలెను. పాలేర్లు పెండ్లి చేసుకొంటే వారి భార్యలుకూడా అక్కడవచ్చి కూలీపని చేయవలెను. కూలీమాత్రం వారే యిచ్చేవారు. జవానులలో ఫకీరు అనువాడు ఒకడు వున్నాడండి, వాడు ఎప్పుడు వెంబడించి కొట్టవస్తాడు. కూలీలు మూడు మైళ్ల దూరంలోనుండి వస్తారు. నేను చెల్లించిన రూ 400 లకు రశీదు యిచ్చినారండి. యింటిలోనున్నది. నా చెలకను సాహుకారుకు 3 యెకరాలను రూ 80 లకు అమ్మినాను. డాక్యుమెంటును యిక్కడికి తీసుకొని రాలేదు. యింట్లో వున్నది. తర్వాత తప్పకుండా హాజరు పరుస్తానండి.

The ZAMINDAR OF MIRZAPURAM:

రూ 400 లు పంపుకొన్నాను. రశీదు వూరిలో వున్నది.

1340 వ ఫసలీకి యిచ్చిన పన్ను రూ 143 లు; 1341 వ ఫసలీకి యిచ్చిన పన్ను రూ 197 లు; 1341-42 ఫసలీకి యిచ్చిన పన్ను రూ 197 లు చొప్పున వసూలు చేసినారు. ఆ భూమి అంతా ఖాళీ. నాకు

యింకా కొన్ని చెలకలువున్నవి. 1341-42 వ ఫసలీలో భూములను సర్వే చేసారు. సర్వే చేయించుకొన్నారు. రైతులకు యిష్టం లేకుండా సర్వే చేసారు. బొటనవ్రేలి ముద్రలు వేసుకొని నాగళ్లు దున్నేవాళ్లు మాదగ్గర రైతుల దగ్గర వేయించుకొన్నారండి.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

భూమి ఎంత వున్నదో కనుక్కొనే స్థితిలో లేమండి. పల్లం, మెరక అంతా కలిపివేసినారు. దేనికీ పనికి రాని అడవిరాళ్లు అంతా కలిపివేసి భూమి యెక్కువ అయినది అన్నారు. అక్కరలేదని చెప్పినా ఒప్పుకోరు. పల్లపు రేట్లు విధించినారు. నా భూమిని సర్వేచేసి Gopalagudem లోని భూమి 15¾ సెంట్లు పెరిగిపోయినది అన్నారు. అడవి అని మనవిచేస్తే భూమిలోనున్నవి అని చెప్పినారు. వచ్చినట్లు ఇస్తూ వున్నాము. 15¼ సెంట్లు వున్నవి అన్నా 30 సెంట్లు వున్నవి అన్నా వారు చెప్పిన మాటే. మేము చెల్లించి తీరవలెను. శిస్తులు అలాగా చెల్లిస్తు వున్నాము. ఎండిపోతే కూడా రెమిషన్ లేనే లేదు. ఎప్పుడూ రెమిషన్ లేదు. పన్ను న్యాయమని చెప్తుతారు.

రూ 143 ల నుండి రూ 196 వరకు పెంచినారు అంటే సర్వే చేసామంటారు. సర్వే మనుష్యులచేత కొల్పించినారా? కర్ణము ఎవరో రావడం అరణ్యం అంతా కొలిచి మెరక పల్లంలో కలిసింది అనడం, పల్లం శిస్తు వసూలు చేస్తున్నారు.

చేను వాగు వేసి యిదివరలో ఆ చేనులో అడవి పెరిగిపోయినది. యీ అడవిని కూడా కొల్పించినారండి.

The ZAMINDAR OF MIRZAPURAM :

నేను సంతకము చేయగలను. నేను ఎప్పుడును నా భూములను సర్వే చేయవలెనని పిటిషన్ పెట్టుకోలేదు.

This witness was shown a petition and was asked if the signature in it was not his. He read it over and over again and admitted that he affixed his signature to it.

యీ సంతకము దౌర్జన్యముచేసి నాదగ్గర illegible ధము చేసినారు. వేశినానండి యీ అప్లికేషన్ శ్రీరాములు వ్రాశినారు. నాచేత నిర్బంధము చేసి వ్రాయించినారు. **The application was filed.**

Mr. B. NARAYANASWAMI NAYUDU :

పొలం పెరగలేదండి. పొలం అలాగే వున్నది. సాగుబడి యెక్కువకాలేదు. అందలి 15 సెంట్లు కలిసినది. పూర్వము వుండి భూమియే వున్నది.

The ZAMINDAR OF MIRZAPURAM :

రిజిస్టరు ముచ్చిలికాలు వ్రాసియిచ్చినామండి. బాధకు ఆగలేక వ్రాసాము. కంకులు వేసినప్పుడే వచ్చి కాపలా వుంటారండి. మాకు కంకులు కుప్పలు వేసుకొనే టయంగావుండినా వారికిమాత్రం అందరున్న నాగళ్లు తీసుకొనివెళ్లి ఒక్కసారిగా పనిచేయాలెండి.

నాకు నాగలికి కొయ్య అడవిలో తీసుకొనివచ్చినానని రూ 30 లు జుల్మానా వేసినారు. నేను చెల్లించకపోతే తప్పులుపెట్టి ఖుదరా ధాన్యంలో తీసుకొన్నారు. మా భూమిలో కాయలు తీసుకోవడానికి పండ్లు తినడానికికూడా మాకు ప్రాప్తిలేదు. మా భూమిలో మామిడి, తాటి చెట్లువున్నవి. కుంకిడి చెట్లు వున్నవి. కుంకిడి కాయలంతా దివాణంలోకే పోవలసినదే. ఇప్పుడు 16, 15 సంవత్సరములనుండి తీసుకొనిపోతూ వున్నారు. అంతకు పూర్వము మా పెద్దలే అనుభవించుతూ వుండినారు. నాకు తెలియదు. చిన్నవాడను.

To questions by Mr. B. Narayanaswami Nayudu.

మేము గ్రామంలోనుండి లేచిపోతాము అన్నాము యీ బాధల పడలేక. లేచిపోతే పొండి అన్నారు జమీందారుగారు, మా తాతలనాటినుండి వున్నాము. యింకా కొన్నాళ్లు చూచాము అంటూవున్నాము. మా జమీందారుగారికి ఏమీ అభ్యంతరము లేదుగాని మేమే వెళ్లలేకుండా వున్నాము.

Witness No. 114. Rajahmundry. 20th January 1938.

Oral evidence of Mr. Sayyid Hussain Sahib, son of Syed Pakeer Sahib, Pamidipadu, Narasaraopet taluk, Guntur district.

అయ్యా శిస్తులు రేట్లు ఎక్కువగానున్నవి. నేను వుండేది అగ్రహారం. మా అగ్రహారం గ్రామాలు పమిడిపాడు, దొండపాడు, అగ్రహారం యివి మూడు. వాటాదార్లు వున్నారు. వారిదగ్గర ఒకవంతు కొన్నాను. రైతుగాకూడా వుంటున్నాను. నాకు 30 ఎకరాల పొలం వున్నది. యింకా వాటాదార్లు ముగ్గురు వున్నారు. నాకు ఒక అణా వంతు అగ్రహారంలో నున్నది. మిగతా గ్రామంలో ముగ్గురు వున్నారు. 1907 వ సం॥లో 16 ఎకరాలమీద

శిస్తులు ఎక్కువవేశారు. మాకు మెరక భూమియేగాని పల్లం లేనేలేదు. 1907 వ సంవత్సరము రూ 2 లు శిస్తు వుండేది. 1933 వ సం॥ నూటికి 3-4-0 లేక 4-8-0 వసూలు చేస్తున్నారు. వ్రాస్తారా వ్రాయరా అని నోటీసు యిచ్చి పెంచినారు. ఇప్పుడు చెల్లించేది రూ 8 లు. 1907 లో రూ 2-8-0 లు వుండేది. 1912 లో రూ 3 లు, 1922-31 మధ్య రూ 4 లు, 1933 లో రూ 8 లు వరకు యీలా పెంచినారు. రెండు మూడు సంవత్సరాలు కరువు వచ్చింది. ఒకురాములుపడినాము. Civil Court ద్వారా వసూలు చేశారు. వసూలు చేయ నిచోట్ల భూములను వ్రాయించుకొన్నారు. Ex parte decree లు చేసి arrest warrant లు పెట్టించి వసూలు చేశారు. రైతులు కొట్టుకుంటూయున్నారు. యిది అంతా 1936 లో జరిగినది. చుట్టుప్రక్కల నాలుగు ఫర్లాంగుల దూరములో గవర్నమెంటు భూమి వున్నది. నాకుకూడా రెండు ఎకరాలు వున్నవి. యింతకంటె మంచిభూమి రైతులంతాచేరి చెరువుకూడా ఒకదానిని చిన్నదానిని వేయించినారు. గవర్నమెంటు పొలము చాలా భాగం వున్నది. అక్కడ ఎకరానికి 1-12-0 మొదలు 2-2-0 వరకు వున్నది. ఆ చెరువులోనుండి నీరుకూడా యీ గవర్నమెంటు భూమికి తీసుకొంటున్నారు. Act మారిన తరువాత రైతులమీద నమ్మకము పోయినది. ఆక్టు వస్తుందని ముందుగానే 1936 కు ముందు రేట్లు యెక్కువ చేసుకొన్నారు. 145 వ శెక్షన్ వున్నదట. అది నాకు తెలియదు. దానిప్రకారం దావాలుచేస్తే చెల్లవట. Ejection చేయడానికి వీలు లేదట. నాకు తెలియదండి. సూట్లు వేసినారు యినాందారుగారు మేము contest చేశాము. మొన్ననే జడ్జిమెంటు చెప్పినారు. Tank improvement చాలాలేవు. Thumb impressions వేసి ముచ్చిలికాలు తీసుకొన్నారు. యివి చాలా ప్రమాదకరమైనవి. పంట తరణం రాకముందే వసూలు చేయకూడదు. Act వచ్చిన తరువాత first charge గా తీసుకోవలెను. కోతలో తీసుకోవలెను. జామీన్ యిచ్చి తీసుకొని పోయినాము. సాహుకారు జామీన్ యిచ్చినారు. ఈ సం॥ శెనగ రూ 8 లు మొదలు రూ 10 లు వరకు అమ్మినది.

మా అగ్రహారానికి రెండు చెరువులువున్నవి. మరామత్తుమాత్రం లేదు. జొన్నగడ్డ కొట్టుకొనివచ్చి వాగుపడి చెరువులు తెగిపోయినవి. మరామత్తు యింకా చేయలేదు. పల్లపు 50 ఎకరాలును దైవసహాయంమీదనే పండుతూవున్నది. కోర్టులో శిరాయితీ హక్కులకుగాను ex parte decree లు పొందడానికి అగ్రహారీకులకు అధికారం వున్నది. భూమి విక్రయించుకునే హక్కులేదు. Durgaprasada Rao గారు శ్రీహరిపాడులోవున్నారు. మా మూలుపద్ధతిమీద చేసుకొంటున్నాము. 8 వ శెక్షన్ ప్రకారం భూమిమీద పన్ను పెట్టడం రైతులు నిరాశపడడం ejection చేయడానికి కోర్టులో application వేయడం యివి జరుగుతూవుంటుంది. మా అగ్రహారం పైకి యెకరాలు 33 వందలు వున్నవి. శ్రోత్రియులకు 573 ఎకరాలు, వెలమవారికి 500 ఎకరాలు వున్నవి. అంతా కలసి 23 వందల ఎకరాలు వున్నవి. 16 వందల ఎకరాలలో సర్వే చేయించినారు. రూ నెత్తిన dividend వేయించినారు. 350 ఎకరాలు శ్రోత్రియం పోరంబోకులలో కలిసివున్నవి. సర్వేచేయించివేశారు. దానికి కలిశిపోయినది. యిటువంటి అక్రమాలు చేసి చేర్పిస్తూవున్నారు. సరిగా సర్వే చేయడంలేదు.

శిస్తులను అగ్రహారాలలో గవర్నమెంటువారుగారి పంచాయతీల ద్వారాగాని వసూలు చేసేటట్లు యేర్పాట్లు చేస్తే బాగుగానుండును. 1936 లో 8 చార్జీలు పెట్టినారు. జొన్నతోటను తీయించి పారవేసినారు, నిమ్మతోటను తీయించి పారవేశినారు. ఈఅధికారులను తీసివేయవలెను. పంచాయతీలు వసూలు చేసేటట్లు చేస్తే బాగుగా నుండును. మా జిల్లాలో పంచాయతీలు బాగుగానే పనిచేయగలవు. పని చేస్తూవున్నవి.

The witness filed some documents.

నేను రైతులతరపునను అగ్రహారము తరపునను సాక్ష్యము యివ్వడానికి వచ్చినాను. 1936 Act ప్రకారం section సవరణ చేయకుండా రైతునకు occupancy right వుండవలెనని కోరుచున్నాను.

నేను మొఖాసాను 1925 లో కొన్నాను. నాది చిన్న వాటా. అగ్రహారంలో చిన్నవాటా వున్నది. 15 ఎకరాలు రైతుదగ్గర సాగుబడి చేయించుచునాను. అనాధినుండికూడా పెద్దలనుండికూడా ఆ రైతులే చేస్తూ వున్నారు. అగ్రహారంలో 70 ఎకరాలు వున్నవి. నా స్వంత సేద్యములోనున్నది. ఈ 70 ఎకరాలలో 14 ఎకరాలు రైతు ఆధీనంలోనున్నది. మిగతాది నేనే చేసుకొంటున్నాను. నేను పెద్ద కుటుంబీకుడు. నా అన్న తమ్ములు నా దాయాదులు చాలామంది నాతోకూడా వుండి చేస్తున్నారు.

అగ్రహారం 6 వంతులు. ఒక భాగము ముగ్గురుది. యింకొక భాగం 6 గురిది. అంతాచేరి తొమ్మిది పాళ్లు.

1936 లో compensation ఎక్కువచేసినారు. 1922 నుండి రైతువారీగావున్నది. రైతులంతా అనాధి రైతులే. కవుళ్లు యిచ్చినాము. రైతులు చేస్తున్నారు.

అగ్రహారంలో నాకు వాటావున్నది. యీవాటా నేను కొన్నాను. అగ్రహారంలో రూ 4-8-0 లు వున్నది. నేనుమాత్రం పెంచాలేదు. శిస్తు యెక్కువగా వేశినారు మిగతా అగ్రహారములు.

చిన్న చిన్న అగ్రహారములలో 4-5 ఎకరాలు భూమి వున్నవి. శిస్తులు వసూలుచేయడం Estates Land Act వల్ల చాలా కష్టముగానున్నది. వేలంవేయడం చాలా కష్టముగానున్నది.

మాగ్రామములో పార్టీలు లేవు. అగ్రహారం కొన్న తరువాత దావాలు యెక్కువ అయినవి. పెద్దలకాలంలో బాగావుండేది అంటున్నారు.

1936 లో రైతులు తొలగిపోవలెనని చెప్పినారు. గాని పోలేదు.

చెరువు మరామత్తు విషయంలో ఏమీ జరుగడం లేదు. కలెక్టరుగారికి పిటిషన్ పెట్టుకొనలేదు. సగము పాలుకు చేస్తున్నారు గనుక పండినదానిలో సగము యిస్తారు. చెరిసగం తీసుకొంటారు కాబట్టి పిటిషన్ పెట్టుకోలేదు. చెరువులు రిపేరుచేస్తే మాగాణిక్రింద కొంతభూమి వుపయోగపడగలదు. మా గ్రామంలో మాగాణి లేనేలేదు. అంతా మెరకధాన్యములే పండిస్తున్నాము.

Witness No. 115. **Rajahmundry.** **20th January 1938.**

Oral evidence of Mr. Atmakuri Subba Rao, son of Seetharamaswami, Mallavaram village, Pittapur estate.

నేను మెమోరాండం పంపుకొన్నాను. నేను మల్లవరం గ్రామంలో వున్నాను. పిఠాపురం ఎస్టేటుకు చేరినది. నాకు 70, 80 ఎకరాలు పొలము వున్నది. 30 ఎకరాలు మెరక, 50 ఎకరాలు పల్లం. నవర గ్రామంలో 20 ఎకరాలు వున్నవి. 5 ఎకరాలు మెరక, 10, 15 ఎకరాలు పల్లం వున్నది.

మల్లవరంలో పల్లపు రేటు రూ 5 లు మొదలు రూ 20 లు వరకు వున్నది. నా భూములకు రూ 8 లు వున్నవి. నాకు 50 ఎకరములు జిరాయితి భూమి వున్నది. ఇనాం భూములు 8 ఎకరాలుకూడా వున్నవి. ఈ భూములకు Quit-rent మాత్రము చెల్లించుచున్నాను. సుమారు రూ 160 లు వరకు జిరాయితి చెల్లించుచున్నాను. గవర్నమెంటు భూమి వున్నది. కట్టుబడి రూ 20 లు వున్నవి.

రైతును తాను దున్నుకొనే భూమికి Proprietor గా చేయవలెను. జమీందార్లకు మేలువారం హక్కు వుంటే చాలు. అడవులలో కొంతభాగం రైతుల స్వాధీనంలో వుండవలెను. ఇవి Practical suggestions. రికార్డు లేవు.

పల్లపు రేటు క్రమక్రమంగా హెచ్చుచూ వచ్చినది. 1908 వ సంవత్సరం వరకు వంతు వారాడి పద్ధతి వుండేది. అప్పుడూ హెచ్చుగానుండినది. తరువాత 20 సంవత్సరములకు enhancement రూ. 0-1-6 చొప్పున వచ్చింది. దీనివలన కోర్టు డిక్రీలు యెక్కువ అయినవి. లెఖలు దాఖలు చేసుకొంటున్నాను.

1908 వ సంవత్సరం దానికి పూర్వము శిస్తులు యేలాగు క్రమంగా హెచ్చింది అని లెఖలు చెప్పుతాను.

మల్లవరం గ్రామం.

సంవత్సరం.		రూ.	అ.	పై.
1896 లో	...	7,774	0	0
1897	...	8,179	11	0
(రాహతు మినహా లెఖ).				
1901 లో	...	10,215	8	8
1902 లో	...	10,661	12	1
1903 లో	..	10,054	8	3
1937 లో	...	12,870	4	0

పరిమితి 1906 వ సంవత్సరం ముందు హెచ్చలేదు. తరువాత 70 ఎకరాలు హెచ్చినవి. బంజరు వేలంలో కొన్నారు. శేరీలు హెచ్చినవి.

నవర గ్రామం (Navara).

సంవత్సరం.		రూ.	అ.	పై.
1899 లో	...	6,425	2	9
1937 లో	...	7,993	15	1

(సఫీలు జాబితా).

1899 వ సంవత్సరములో కుదురు Increment ఏర్పాటుచేసి సఫీలు జాబితా యేర్పాటుచేసి స్థిరపరచినారు. అది యిప్పటికి రూ 7,993-15-1 లు వరకు వచ్చినది.

శిస్తులు క్రమంగా యెక్కుతూవున్నవి. గవర్నమెంటు రేట్లలాగా universal rate ఒకటి వేసి సెటిల్ (settle) చేయవలెనని కోరుచున్నాను. ఎప్పుడున్ను రెమిషన్ లేనేలేదు. మాకు నాలుగు మైళ్లి దూరంలో కత్తిపూడి వున్నది. అక్కడ రూ 4 లు పల్లం రేట్లు. రూ. 0-11-3 మెరక రేటు వున్నవి. మాకు కత్తిపూడి సరిహద్దు గ్రామం కాకపోయినా 3, 4 మైళ్ల దూరంలోనున్నది. గవర్నమెంటు భూమి అక్కడ వున్నది. అంతా భూములు ఒక్కమోస్తరులే. అంతా చెరువు ఆధారం. పల్లానికి రూ 6 లు, మెరకకు రూ. 0-11-3 వున్నది. మా చుట్టూ యెస్టేటులే. రెండు త్రికోలంక Estate వున్నవి. అక్కడి రేట్లు నాకు తెలియవు.

రెమిషన్ పద్ధతి లేనేలేదు. సుతరాం పండకపోయినా వసూలుచేస్తూనే వున్నారు. బొత్తుగా పండకపోయినా శిస్తులు మాత్రం కట్టుకోవలసినదే.

కుప్ప వేసినప్పుడే కాపులా పెట్టి జప్తు చేసినట్లు చేస్తున్నారు. Holding వుండే పంట అంతా వదలివేయవలెను. మిగిలినది విడుదలచేసుకోవచ్చును అని యేర్పాట్లు చేయవలెను. ధాన్యమును అమ్మివేసి విడుదలచేసుకోగలదు.

కాపులా కూలీ అ 4 లు మొదలు అ 8 లు వరకు వసూలుచేస్తారు. ఈ ఖర్చు అనవసరం రైతునకు తెలియకుండనే జప్తుచేసుకొని తీసుకొనిపోతారు. కుప్పను విడుదలచేస్తేకదా కుప్పను నూర్చి అమ్మి శిస్తు కట్టుటకు వీలుండును. కాపులా కూలీకి ధాన్యం పట్టుకొని వెళ్లుతారు.

రైతు కస్టడిలో (custody) అప్పగించి రశీదు పుచ్చుకొంటే రైతు అమ్మలేదు. ఆలా అమ్మితే పీనాలు కోడ్డు ప్రకారం శిక్షించవచ్చును. రైతుల custody వుంచవలెనని కోరుచున్నాను.

S.I.S. క్రింద గ్రామోద్యోగుల ప్రోత్సాహంవలన వారు ప్రతి ఫలం పొందుటకు కేసులు పెట్టుతారు. ఊరికే భూములను వేలంలో పెట్టి Sale application నకు రూ 10 లు తీసుకొంటారు. S.I.S. అంటే Saleable Interest Sale అంటారు. అలా అమ్మివేయడంవలన రైతుకు చాలా నష్ట కలుగుతుంది. కొద్ది బాకీకి 10 ఎకరాలు పొలాన్ని జప్తుచేస్తారు. వేలం పెట్టుతారు. Revenue Divisional Office లో sanction పొందుతారు. అమ్మివేస్తారు. కొద్ది బాకీకి భూమి అంతా వేలంవేసి తీసుకొంటారు. నా భూములను యింతవరకున్న యెక్కడను అమ్మకముకాలేదు.

Rajulampudi గ్రామంలో suit patta దారులలో ఒకడు యిచ్చి యితరులు యివ్వకపోతే S.I.S. పెట్టి భూమిని వేలంలో పెట్టారు. రమణక్కపేటవారు యెస్టేటువారు పాలేరులను శిక్షించినారు. ఒక దేవడగారు S.I.S. క్రింద 40 ఎకరాలను కొన్నారు. ఈలాచేయుటకు హక్కులేకుండా చేయవలెను. పట్టులు విడదీయవలెను. రికార్డులను file చేస్తున్నాను.

జప్తు ఆస్తికి గడ్డిని కొండంగి గ్రామంలో జప్తుచేసి వేలంవేసినారు. జప్తుచేయడానికి హక్కువున్నది. గాని గడ్డిని మినహాయించవలెను. ఇంకా రెండు కేసులలో S.I.S. Notice వున్న భూమి అంతా రైతుకు యేమీ లేకుండా అమ్మివేసినారు. File చేస్తున్నాను.

దుర్గాడ (Durgada).

రెండు పట్టాలుది వర్షాధారర్ధం భూముల యితర వృత్తిచేసి పన్ను చెల్లించుకొనే స్థితిగతులు సాధారణముగా నుండును. మెరకకు అక్కడ రూ 8 లు, పల్లానికి రూ 15 లు వున్నవి. అక్కడ పశువులను అమ్మించినారు. నెయ్యిని అమ్మించినారు. పెన్నుల విషయం యేలాగున్నవో specimen దాఖలు చేస్తున్నాను.

నీటి వనరులను గవర్నమెంటువారు తమ స్వాధీనంలోకి తీసుకొనవలెను. జమీందార్ల చేతులలో నుంచి కూడ రువా (Interference) అక్కరలేదు. మల్లములో 1313 ఎకరాలు 48 సెంట్లు భూమి వున్నది. చెరువు ఆ యకట్టు 14 వందల ఎకరాలు. ముందు 7 వేల ఎకరాలు సాగుమవుతూ వుండినది. 1865 వ సంవత్సరములో చెరువు క్రింద సాగు అయిన భూమి 7 వేల యెకరాలు. యీ ఏడు వేల యెకరాలుకున్న తడుపు వుండేది. అప్పుడు 7 డు తూములు వుండేవి. తరువాతను 14 తూములు వేయించి (Extreme) ఆయకట్టును పెంచినారు. మరి ఏడు వేల యెకరాలుకు నీరు సప్లై అవుతూవున్నది. 1905 వ సంవత్సరములో 2 తూములు, 1906 లో 2 తూములు, తరువాతను మూడు తూములు కట్టినారు. యీ చెరువు క్రింద మూడు గ్రామము వున్నవి. అలమల్లె రామాపురం, రామనుక్కపేట. యీ పొలిమేరలో కొల్చారు. No. 15 ప్రకారం తూము పెట్టడానికి (Sanction) తీసికొన్నారు. కలములు తీయడానికి ఏర్పాటు చేశారు. కాలువ నీరు పారకపోతే తిరిగి తూమును తగ్గించినారు. వారికి యిదివరకు దాకా ఏలేటి పాయ గొర్రె తుది నీరు సప్లై చేశేది. యీ తూము వేశిన తరువాత యీ భూములు ఆ కాలువకు చివర భాగం (Tail end) లోకి వచ్చినవి. నీళ్లు మాత్రం రావడంలేదు. కాలువ మూత వున్నవి. 15 నెంబరు తూమువల్ల ఆ ప్రజలకు చాలా నష్టము వచ్చిందని ప్రభుత్వానికి తెలియసరచుకొన్నాము.

యెస్టేటువారికి అర్జీలు యివ్వలేదు. స్వయంగా మనివి చేసినారు. (Sanction) అయిపోయినది. (Order) ను త్రిప్పడానికి వీలు లేదు అన్నారు. నష్టము వస్తుందని చెప్పి వారును అమ్మివేశినారు. చందుర్తి వర్ష ప్రవాహము పూరి క్రింద వాగు నీరు వస్తున్నది. దుర్గాడ మీ దుగాములు మధ్య కుర్తులను ఏర్పరచి (obstruction) చేయడానికి ఏర్పాటు చేశారు. భయపడి విక్రయించి వేశినారు. చేబ్రోలులో ఒక ఆయన అమ్మి వేశినారు.

ఈ చెరువు యొక్క (water-supply) చాలా వరకు తగ్గిపోయినది. (Tank Bed) మరామత్తు తక్కువ ముందు వస్తూవుండిన నీటిలో మూడవ వంతు నీరు కూడా యిప్పుడు రావడం లేదు. ఆ చెరువునిండితే ఒక్క సంవత్సరానికి కావలసిన నీరును సప్లై చేసివచ్చే సంవత్సరానికి కూడా కొంత నిలిచివుండేది. యిప్పుడు యీ సంవత్సరానికే నీళ్లు తక్కువగా వున్నది. యీలాటి కష్టం వచ్చినది. ఇది గాక యింజవరం గ్రామములో 7 సంవత్సరముల పంట జాబితా తయారు చేశారు. చెరువు తూములు పెట్టినప్పుడు అంతకుముందు వరదాలు వచ్చి కాలువ నీరు వాగునీరువల్ల సాగు ఆయ్యే భూములకు, 14 నెంబరు తూము కట్టిన తరువాత జరపోడు గ్రామములోని భూములకు 8 వంతల యెకరాలగు 2 నుండి 4 రూపాయలకు శిరువను హెచ్చించినారు. అంతవరకు మెరక పల్లంగా వుండినది. పల్లం చేసి శిస్తును ఎక్కించినారు. యీ గ్రామమును యీ విధంగా నొక్కివేశినారు. అర్జీలు పెట్టుకొన్నారు. తరువాత ఆలోచిస్తామన్నారు. ఎన్ని అర్జీలు పెట్టుకొన్నా మాములుగా వున్నది. (He read the Memo. of the Zamindar and the report of the karnam. He produced the accounts of the estate and he sent up petitions to the Government.) గవర్నమెంటు వారికి కూడా అర్జీ పెట్టుకొన్నారు. కాపీని దాఖలు చేస్తున్నాను.

యీ చెరువులు కాళింగులలో (Surplus water) కాలవ క్రింద 11 గ్రామములు కోదారి గ్రామముల వగైరాలు వున్నవి. పంటతది గ్రామాలుయివి, యీ గ్రామాల భూములకు కూడా శిస్తులు ఎక్కించినారు. (Suits) దాఖలు చేసినారు. (Decree) లు అయినవి. యిలా శిస్తు ఎక్కువచేయడం అక్రమమైన తీర్పులు యిచ్చినారు. ఆ కాగితములను దాఖలు చేస్తున్నాను.

కాళింగులలోని నీళ్లు యివ్వడం మాములు. కాళింగుల అంటే (outlet). నీరు ఎక్కువ అయితే వదలిపెట్టుతారు. (Drain off) చేస్తారు. ఆనీరును వుపయోగించేవారికి కూడా పన్నులు ఎక్కువచేసినారు. యిది అక్రమమైన శిస్తు. (Filed documents.)

పంపానదిలో నుండి వచ్చే తొండంగి గ్రామంలో నీరు సప్లైసరిగా చేయని (Revenue Inspector) గారికి పిటిషన్ పెట్టుకొన్నారు. వారు లక్ష్యపెట్టలేదు. గ్రామస్థులు అర్జీలు పెట్టుకొన్నారు. నీళ్లు సరిగా పారలేదని టెలిఫోను ద్వారా తెలియపరచినారు. యిప్పటికి దానిని (Replete) చేయలేదు. (Revenue Divisional office) కు వ్రాసుకొన్నాను. డబ్బును (money order) ద్వారా పంపుకొన్నారు. (Revenue Inspector) గారికి మామూలు యివ్వకపోతే యీలాగు చేస్తారు. ప్రతి ఫలం ఏదో యివ్వవలెను. డబ్బు యిస్తారు. పొలంలో పండింది యిస్తారు. కాయలు, గుమ్మడి కాయలు యిస్తారు. (Claim) లేదు. గాని ప్రతివారు యిస్తారు. మాముల క్రింద యిస్తారు. తొండంగి వారి తెలియకుండా వారు చెప్పిన మీదట చేశారు. నాకు స్వయంగా తెలియదు. నేను తొండంగికి పోయినప్పుడు చెప్పినారు.

శిస్తు వసూళ్లను (September నుండి January) కి మార్చవలెను. (September) లో పొలాలలో పూడ్పులు లేవు. (December) లో కోతవస్తుంది. (February) లోగా ధాన్యము గ్రామాన్ని దాటిపోదు. యీలా చేస్తే రైతులకు సౌఖ్యముగా వుండును.

Durgada-Vizianagaram Village—Rallapati Tank.—విజయనగరం అను గ్రామం వున్నది. దుర్గాడ దాటుతోని నీరు యీ రాళ్లపాటి చెరువుకు రావలెను. దుర్గాడవారు అడ్డుకొన్నారు. రైతులకు నష్టం వచ్చింది. Suits వేశారు. రాజాగారు తప్పకున్నారు. Civil Court కు వెళ్లిన తరువాత తలుచుకొన్నారు. Judgment ను దాఖలు చేస్తున్నాను.

యెస్టేటువారు చెట్లను వేలం వేస్తూన్నారు. వాటిని గురించిన దావా రికార్డులు కూడా వున్నవి. చాలా అక్రమమని తీర్పు యిచ్చినారు. నిలువ కాటువేయకూడదు అది అక్రమమని తీర్పు యిచ్చినారు. రెండు కేసులలోను అలాగే తీర్పు చేసినారు. కమిషనర్ గారి రిపోర్టును దాఖలు చేస్తున్నాను. నీటి విషయములో యింత అక్రమ చర్యలు జరిపించుచున్నారు.

జమీన్దార్లు యీ Estates Land Act పూర్వము అమరకం చేస్తూవుండేటప్పుడు 1321 వ ఫసలీవరకు కూడా సిస్తు అంటే నీటిపన్ను అంతా కలసివుండినది. దాని తరువాత నీటి పన్ను వసూలు చేయడానికి ప్రారంభించినారు. మూడు కోర్టులలోను దావాలు పెట్టినారు. రైతులను వాంగదీయడానికి Criminal Cases లను కూడా పెట్టినారు. తూములను బద్దలు కొట్టినారని కేసులు పెట్టినారు. High Court వారు రెండు పెట్లలో Suits కూడా నీటి తీరువా యివ్వనక్కర లేదని Judgment యిచ్చినారు. Alavatti cases చెరువాధారపు భూములు. He filed these documents.

Durgada యీ గ్రామంలో వర్షాధారపు భూముల మీద నీటి తీరువా వేశారు. Suits వేశారు. యివ్వనక్కరలేదని తీర్పు యిచ్చారు. Filed documents.

యీలాటి డిక్రీలు పొందిన తరువాత కూడా నీటిలో యెస్టేటువారు విధించుచున్నారు. యీ అక్రమములను తీసి వేయవలెను.

యీ సెస్సును భూములు వర్షాధారములుగానుండి పైరు ఎండి పోయినా తీసుకొన్నారు. Filed papers.

Classification.

యీ యెస్టేటులోని భూములు పొరబాటుగా wrong గా classification చేశారు. అంటే 1857 వ సంవత్సరములో కాగితములను తయారు చేశారు. కొన్ని గయాళీ భూములను కొన్ని శుద్ధగయాళి అని కొంత మెరక యని, కొన్ని మెరక పల్లం అని, కొన్ని పల్లపు భూమియని అనేక విధములుగా classify చేశారు. వర్ణాలు చేసిన పనులు యివి. Judgment లు వున్నవి. Deputy Collector గారి వద్ద అర్జీలు పెట్టి సూట్లు వేశినారు. యా తీరువాలు అక్రమము అయినవి యని తీర్పుచేసినారు. యింకా నెం. 185 భూమికి ఆ సెస్సును తీసుకొంటున్నారు. డిక్రీలు అయినా తీసుకొంటున్నారు. యీ లెఖలు మా దగ్గర లేవు. యెస్టేటువారి water tax account పుస్తకము వున్నది. దానిలో Karnam's remarks ను చూస్తే అన్ని సంగతులు తెలియగలవు. మెరక పల్లం క్రింద remark చేయబడివున్నది.

పైడికొండ రైతులు వ్రాసి యిచ్చిన మహజరు నీటి తీరువను తీసివేయని యిచ్చిన మహజరును దాఖలు చేస్తున్నాను.

చిన్నయ్య పాలెం చెరువు మరామత్తు లేదని వ్రాశిన అర్జీ, పంట నష్టానికిగాను వ్రాశిన అర్జీని దాఖలు చేస్తున్నాను.

పాడుకొండ గ్రామంలోని రైతులు తమ యిబ్బందులను గూర్చి వ్రాసుకొన్న అర్జీని దాఖలు చేస్తున్నాను.
మల్లవరం రైతులు యిచ్చిన అర్జీని దాఖలు చేయుచున్నాను.

రావికంపాడు గ్రామంలోని భూములు వర్షాధారములు. పంట సరిగా పండదు. రెమిషన్లు యివ్వడం లేదు. వారి యిబ్బందులను తెలియపరచి యిచ్చిన అర్జీని దాఖలు చేస్తున్నాను.

దుర్గాడ గ్రామానికి వర్షాధారము మాత్రమే. యెర్రవరం మీదుగా కాలువను తీసుకొనిరావచ్చును. గవర్నమెంటువారు యీ యెర్రవరం ప్రాజెక్టును వారే take up చేయవలెనని మహజరును దాఖలు చేస్తున్నాను.

ముసలయ్యపేటలో యెస్టేటువారు అమరకంచేశారు. గ్రామం యిరుకుగావున్నదని అర్జీ పెట్టుకొన్నారు. చెరువు దగ్గర భూములు శాశ్వత పట్టా క్రింద అమరకం యిచ్చివేశినారు. పంట చెరువు ప్రక్కన భూములు యిచ్చి వేయడంవల్ల గ్రామంలోని జనులకు చాలా యిబ్బందిగానున్నది.

యెండపల్లెలో పెద్దింటమ్మ చెరువు, పోత చెరువు ఒకటి వున్నది. క్రొత్త చెరువు యిది. అచ్చయ్య చెరువు, నరసింహరాయనింగారి చెరువు, నాగచిప్పలో సూరయ్య చెరువు, సిద్ధం చెరువు యివి అన్నీ కూడా అమరకం చేస్తూవున్నారు. చెరువు గర్భమంతా అమరకం చేస్తున్నారు. చెరువు లోతుతగ్గిపోతున్నది. నీరు నిలువవుండడము లేదు. చెరువుల ఆధారము తప్ప యేమిలేదు. మన్ను పడిపోయి నీళ్లు నిలువయుండడములేదు. వేరే నీటి వసరులులేవు. ఏటి కాల్వల ద్వారా నింపినను నీళ్లు సాగు భూమిని ముంచివేస్తుందని నీళ్లను వదలివేస్తారు. మెరక యెక్కువ అయిపోయింది. ఊనేశి పోతున్నది. స్వల్పముగా సాగు అవుతున్నది.

మల్లదొడ్డి చెరువును శాశ్వత పట్టాకు యిచ్చినారు. దుర్గాడు క్రొత్త చెరువు కూడా ఆలాగే యిచ్చినారు. ఆనికట్ (anicut) కట్టిన తరువాత చెరువులకు నీరు నిలువ వుంచుకొనవచ్చును. మాకు ఆనికట్టుకు సంబంధము లేదు. మా గ్రామాలు మెరక గ్రామాలు, ఆనికట్టు దగ్గర వున్నవి. ఆనకట్టు నీరు మా గ్రామానికి రాదు. మాకు ఏలేరు ఆధారము. మాకు ఏలేటి పాయగుండా నీరువచ్చును. గాని మా గ్రామానికి అందవు. మాకు చెరువులే ఆధారము. చిన్న చిన్న చెరువులు 8 యెకరాలు 10 ఎకరాలు ఆయకట్టులో నున్నవి. వర్షపు నీరువచ్చి పడుతుంది. యీ భూములను వి. కామయ్యగారికి అమరకం చేశారు. 3 ఏండ్ల శిస్తు పుచ్చుకొన్నారు. పల్లపు రేట్లు వేశారు.

Parikampudur Taluk.

వెంకట్రాముడు చెరువు.

దిబ్బలపూడి చెరువు.

యీ చెరువులకు వర్షాధారము. వేరే నీటి వసతులు లేవు. చెరువులు వున్నవి. మెరక గ్రాములు. నీటి తీరువా పుచ్చుకొంటున్నారు.

నవకండ్రలాడ చెరువు.

నక్కలన్న చెరువు.

నీరును monopoly క్రింద (auction) వేలం వేశారు. చెరువు క్రింద భూమి వున్నది. ఎవరు ఎక్కువ పాడితే వారికి యిచ్చివేయడమే. నీరు ఎక్కువ అయిన యెడల వేలం వేస్తారు. Residue water.

గోదావరీ Section కు మాకు సంబంధము లేదు. నీరు ఎక్కువ అయితే యిచ్చివేస్తున్నారు. Tail end గ్రామాలు యివి. గ్రామస్థులు కొనుక్కొని వారి యిష్టము వచ్చినట్లు వుపయోగించుకొంటారు. అడవులలో కూపులు అమ్మినట్లు నీటిని అమ్ముకొంటారు.

Chendurthi.

పట్టాదారు భూములు తడుస్తూ వున్నవి. 18 రూపాయలు తీరువా వేస్తారు. వారు చెరువును మరామత్తు చేయడము లేదు. నీరు మాత్రము అమ్ముడు అయిపోతున్నది.

యీ కారణాల చేత గవర్నమెంటువారే యీ ప్రాజెక్టులను తీసుకోవలెను.

Poramboke.

ఖాళీ స్థలములను పోరంబోకులను అమ్మివేస్తూన్నారు. డబ్బు వస్తుందని అమ్మివేస్తారు. గ్రామఖండాలు వుండవలెను. యిది General statement క్రింద చెప్పుచున్నారు.

To questions by the Zamindar of Mirzapuram :

యెస్టేటువారు కళింగులను 65 వేల రూపాయలు ఖర్చుపెట్టి మరామత్తు చేయించినారు. Tank-bed ను మ్యానము ముట్టుకోలేదు. తూములు కళింగులను మాత్రం రిపేరు చేశినారు. రిపేరు చేసినా ఆయకట్టు ఎక్కువ కాలేదు.

యీ సంవత్సరం అర్ధ పంట పండినది. ఒక మోస్తరుగా పండినది అని చెప్పవచ్చును. దివాన్‌గారి భూములకు నీరు అంతా వెళ్లిపోయినది.

గ్రామస్తులు అర్జీ పెట్టుకొన్నారు. Aqueduct కట్టవలెనని మేనేజరు గారికి వ్రాసుకొన్నారు. అయిదు, ఆరు వేల ఎకరములు సాగుబడి యీ aqueduct కట్టితే అవుతుంది. యిప్పుడు తాటి తూర వున్నది. Aqueduct కట్టితే 5, 6 వేల యెకరాలు సాగుబడి అవుతుంది.

పాలేటి మల్ల గ్రామ ఆయకట్టు ఎక్కువ కాలేదు. చెరువుల నీరు చాల వరకు తగ్గిపోయినది.

వాలును అమ్మివేస్తున్నారు. చెరువు క్రింద చాలా గ్రామములు వున్నవి.

కమిటీవారు వస్తే నేను చూపగలను. అమ్మినట్లు రికార్డులను file చేసి వున్నాను.

తోడాడ కాలువ విషయములో High Court decree ప్రకారం యెస్టేటువారు అమలు పరచడంలేదు. అప్పుడప్పుడు యిస్తున్నారు గాని డిక్రీ ప్రకారం చేయడంలేదు. రైతులు భూములను దున్నడం లేదు.

రామాపురం కాలువ గట్టును రెండు వేల రూపాయలు ఖర్చుచేసి రిపేరు చేశినారు. గాని నీరు పారదు.

నా భూములను రైతులకు కవుళ్ళకు యిచ్చివున్నాను. యెకరానికి 8 బస్తాలు యిస్తారు. నెం. 33 పట్టాను మరామత్తు చేసి వ్యయముచేసి కూడా 8 బస్తాలు యిస్తారు. యెస్టేటువారికి రూ 114 లు చెల్లించవలెను. రూ 120 లు వరకు పన్నులంతా కలిసి యిస్తున్నాను.

దివాన్ గారికి చెరువు క్రింది భాగంలో 800 ఎకరాల భూమి వున్నది. మొదటి రెండు తూములను తీస్తే వారి భూములు తడవడం లేదు కాబట్టి ఆ మొదటి రెండు తూములను తీయనియ్యకుండా చేస్తున్నారు. పైభూములకు నీరు సరిగాముట్టడం లేదు.

మా భూములను కవుళ్లకు యిచ్చినాము. Occupancy right వున్నది. అది చాలా అభ్యంతరంగా వున్నది.

యినాందారుల విషయంలో గుళ్లిపాడులో రైతులు పాలికి చేస్తున్నారు. రెమిషన్ యివ్వడం లేదు. అది జమీన్‌దారీ యెస్టేటు భూమి. Occupancy right వుండకూడదు. I.S.A. auction చేస్తారు గనుక occupancy right వుండకూడదు అనియే నాయొక్క అభిప్రాయము.

Witness No. 116. **Rajahmundry.** **20th January 1938.**

Oral evidence of Mr. K. Ramaswami of Kolanka estate.

Q.—You say that the tanks are not kept in good repair and that therefore the Government must undertake all the repairs of these tanks and recover the cost thereof from the zamindars?

A.—Recover the cost from the zamindars along with the peshkash.

Q.—In the matter of collection you want the Government agency to undertake the work and you think that such a step would be more advantageous to the ryots?

A.—Yes, because when rents are in arrears to the zamindars they collect them with a vengeance.

Q.—Do you mean to say that Government will not allow the rents to accumulate and the zamindar allows it to do so?

A.—Yes. There is also the difficulty of collecting the rent from joint pattadars. Owing to the system of joint patta prevailing, instead of collecting the rent from the several joint patta holders, they collect the rent from one particular pattadar and it works a great hardship to him. So the system of joint patta must go.

Q.—Can you give us an idea as to the proportion of produce that will be left to the ryots after deducting the cost of cultivation both in the zamindari as well as the Government areas?

A.—In respect of Government areas, after deducting the cost of cultivation, the net produce that will be left to the ryots after paying assessment should be half. Whereas in zamindari areas, almost full rent is collected and there is nothing left to the ryots. But in cases where the rate of rent is favourable to the ryots, he may get a few rupees.

Q.—Will the zamindari ryots be satisfied if the 'half net' principle is introduced in the zamindari area?

A.—That is the system now prevailing in Government areas.

Q.—Whatever the system may be that is prevailing in Government areas, will the ryots be satisfied if we stipulate that, after deducting the cost of cultivation, half must go to the zamindar and half to the ryots?

A.—Our ancient Rajas were getting one-sixth of the net produce, after deducting the cost of cultivation.

Q.—Whatever it may be you want the rates in zamindari areas to be reduced to the level in Government areas?

A.—Yes, yes.

Q.—Has there been any instance where crops have totally failed in zamindari areas?

A.—Generally we do not have failure of crops but there are some villages in which there is failure of crops owing to failure of rains. Such years we call 'Sapthagudi' years.

Q.—In Government areas, when there is total failure of crops, they allow remission to the ryots. Is there such a thing in zamindari areas?

A.—There is no such thing in zamindari areas. They do not allow.

The Committee adjourned its sittings for the day.

The Committee resumed its sittings again at the Museum Hall at Rajahmundry at 8-30 a.m. on 21st January 1938.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. M. Pallam Raju.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 112 (N. Veerayya) was recalled. He filed receipts relating to assessment of fruit trees, fees for grazing and documents to show assignment of tank beds.

Witness No. 117. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Muppaneni Krishnamurti, son of Ramiah, aged 38, cultivation, Adavi Nekkalam village.

The CHAIRMAN :

మాది నూజివీడు తాలూకా, గన్నవరం ఎస్టేటు. ఎల్లయ్యమ్మా రావుగారు, జమీందారిణి. నాకు 50 ఎకరాల భూమి వున్నది. అడవినెక్కలంలో చెరువుక్రింద పల్లము. పల్లం 6 యెకరాలు, మెరక 40 యెకరాలు. జరీబు 3 యెకరాలు. పల్లం రూ 7 లు లగాయతు రూ 12 లు వరకూ వున్నది. మెరక రూ 2 లు మొదలు రూ 3 లు వరకూ వున్నది. జరీబుకు 15 రూపాయిలు వున్నది. నాసేరీ భూమిలో నా స్వంత సొమ్ముతో త్రవ్వించుకొన్న బావి కింద సాగుబడి అయ్యే జరీబుకు రూ 15 లు.

ప్ర—ఎప్పుడు త్రవ్వించారు బావి?

జ—మా తండ్రిగారు 50, 60 సంవత్సరాలక్రిందట త్రవ్వించారు. ఆ బావికి రూ 15 లు తరం యిచ్చుకోలేము. మా కష్టంతో పండించుకుంటున్నాము అంటే అట్లా యిచ్చుకోవాలి అని ఏర్పాటుచేసినారు. 20 పశువులకు పుల్లరి ఇదివరకు మినహాయించేవారు యెకరం ఒకటికి. ఇదికూడా ఇప్పుడు మినహాయించ లేదు. మా దగ్గర ఏమీ కాగితాలు లేవు.

ప్ర—ఎంతకాలంనుంచి ఈ పుల్లరి తీసుకుంటున్నారు?

జ—వరదరాజ అప్పా రావుగారి హైములో ఏర్పాటుచేసి సుమారు 20 సంవత్సరాల క్రితంనుంచి తీసుకుంటున్నారు. ఆ భూమిపైన అక్కడ వున్న శిస్తుగాక మేరలు, పట్టికుంచాలు, లవాజు చూనులు అని వసూలు చేస్తున్నారు. మెరకకు, పల్లానికి, జరీబుకు మేరలంటే వారి స్వంత నౌకరీచేసే కమ్మరి, చాకలి, మాదిగ పనిచేసే వారికి ఇచ్చుటకు మావద్ద శిస్తు వసూలుచేస్తారు. ఒకప్పుడు మొహర్లున్న రసీదు లిస్తారు. ఒకప్పుడు మొహర్లులేని రశీదులిస్తారు. మాకు 200 ఎకరాలు టెంపొరరీ పట్టాభూమి అనివారు వ్రాసుకొనియిచ్చినారు. అది మేము సేద్యం చేసుకుంటున్నాం. చీటిక్రింద వుందకున్నప్పుడు యెకరానికి అ 10 లు శిస్తు ఇస్తున్నాం. ఇది 100 సంవత్సరాల క్రితం నుంచి మా క్రింద యున్నది. అది వదలేయాలని రైతులందరకు నోటీసు ఇచ్చారు. మేము ఏమి జవాబు ఇవ్వలేదు. మేము ఏమీ జవాబు ఇవ్వలేదు. యిచ్చిన నోటీసుకు ఆ భూమి సేద్యంచేసుకుంటే ఈ విధంగా నజరానా ఇచ్చుకోవాలి. మా గ్రామానికి 20 మైళ్లదూరంలో గడ్డికొంటారు. ఆ గడ్డి రైతులు వెట్టిగా తోలుకు రావాలి. నేను Estate లో కమతం Supervisor గా పనిచేశాను. అట్లా వెట్టిగా తోలుకురాకపోతే ఉన్నకష్టం ముందు తమకు మనవిచేసుకుంటాను. ఆ విధంగా వట్టి చాకిరీ చేయుటలేదని 1936 సంవత్సరం అనాదినుంచి ఇంటి పశువుకు అ. 1, మంద పశువుకు అ 5 లు చొప్పున పుల్లరి యిచ్చుకుంటున్నాము. మా పొలిమేరలో ఆకిరిపల్లి దేవస్థానం యున్నది. వారి తాలూకు భూమికొనిగో భూమిక్రింద ఏర్పాటుచేసి ఇంటి పశువుకు రూ. 1, మంద పశువుకు రూ. 1 యివ్వమన్నారు. మేము అనాదినుంచి అట్లా యిచ్చుకుంటున్నాము. హెచ్చు ఇచ్చుకోలేమని చెప్పుకున్నాం. కాని మీరు ఇచ్చుకోవాలని నిర్బంధముచేశారు. మా పశువులు అరణ్యానికి వెడితేకాని జీవించుటకు వీలులేదు. తోలకరించగానే మా పశువులు అడవికి వెళ్లవలసియుండును మేతకు. కొన్ని పశువులు చచ్చిపోయినాయి. మేము జిల్లా కలెక్టరుగారికి అర్జీ యిచ్చుకున్నాము. Deputy కలెక్టరుగారిని విచారించమని పంపినారు. మా గ్రామంలో చదువుకొన్నవారు తక్కువ. అందువల్ల మాకు కోర్టు వ్యాపారం తెలియదు. మమ్మల్ని Deputy Collector గారు విచారించుతారని తెలియకపోవుటచేత మేము వెళ్లి చెప్పుకోలేకపోయినాం. వారు కలెక్టరుగారివద్ద చెప్పి Sec. 144 యిప్పించారు. వెంటనే పోలీసువారిని కాపలా పంపినారు. మమ్మల్ని నిర్బంధంచేశారు. (Filed a judgment copy.) నామీద కేసు పెట్టినారు. కోడినికోసి ఆ రక్తం Forest watcher గాయున్న ఒక సాహెబుకు చేయికోసి ఆ రకము పట్టించి కేసుపెట్టినారు. మేజిస్ట్రేటుగారు విచారించారు. ఇక్కడ మాకు న్యాయం కలగదని ఈ కేసులు జిల్లా కలెక్టరుగారికి Transfer Petition పెట్టుకున్నాం. గుడివాడకు Transfer చేశారు. మేము డబ్బు పెట్టుకోలేక తిరగలేక వారితో రాజీపడినాము. ఇంటిపశువుకు అ 3 లుచొప్పున, మందపశువుకు అ 8 లుచొప్పున ఏర్పాటు చేసుకొని రాజీపడ్డాము. (He filed the evidence of the Village Karnam, V.M. and forest watcher) దీనికి దరిమిలా నేను స్వంత బీడులో మేకలను మేపుకొంటూయుంటే జమీందారుగారు తుపాకులు ఈటెలతో వచ్చి దొడ్డిపెట్టినారు. నేను వారిమీద కేసుపెట్టినాను. నూజివీడు మేజిస్ట్రేటుగారు నేనుపెట్టిన కేసులో 80 రూపాయిలు Compensation యిప్పించినారు. జమీందారుగారికి, జిల్లా కలెక్టరుగారివద్ద అపీలులో ఆ తీర్పు తిప్పివేసినారు.

అటువంటి అవస్థలు పెడుతున్నారు మమ్మల్ని. రాజీపడి ఆ ప్రకారం దస్తావేజు వ్రాయించి రిజష్టరు చేయించుకున్నారు. మాకు 4 వేల రూపాయలు ఖర్చయినది. మేము కేసు ఎత్తివేసుకున్నాం. ఇంకోచోట మాకు రుణం పుట్టక రాజీపడినాము. వారితరపున వున్న ప్లీడరుగార్కి చోరగుడిలో 10 ఎకరాల భూమి ఇచ్చారు. పట్టా ట్రాన్సుఫరులు లేవు. మేము పరముగ్గురం వ్రాస్తే గ్రామమందరిని వ్రాసి యివ్వమని నిర్బంధంచేశారు. మా గ్రామానికి మంద బయళ్లు లేవు. వారి తాలూకు స్వంత కమతంయున్నది. దానివల్ల మాకు చాల యిబ్బందులు కలుగుచున్నవి. రెండు మూడు వందల ఎకరాలు వారి స్వంత కమతం. మా తాలూకు పశువులు ఆ కమతంలోకి వెడితే దొడ్లో పెడతారు. వారి పశువులు మాళ్లల్లో పడితే మేము అదమాయించకూడదు. పూర్వం ఈ గ్రామం మొఖాసా గ్రామం. ఎస్టేటుకు చెందిన గ్రామంకాదు మొఖాసాదారు బకాయి ఇచ్చుకోలేని స్థితిలో బకాయి తీర్మానం చేసుకుంటాము తరువాత ఈ గ్రామం నీకు ఇచ్చివేస్తామని చెప్పి, 400, 500 శిస్తు ఉండే గ్రామాన్ని పుచ్చుకొని ఇప్పుడు నాలుగు వేలవరకు వసూలు చేస్తున్నారు. ఈ స్వంత కమతం నిర్మించుకోడానికి గొల్లగూడెం వారిని వెళ్లగొట్టి వారి స్వంత కమతంక్రింద ఏర్పాటుచేసుకొన్నారు. ఇప్పటికి మంగలపోల్లని, గమల్లచెలకలని వ్రాసియున్నది. రెండు చెరువులున్నవి. బుచ్చెక్కగారి చెరువు, పూరచెరువు, మరమ్మతులేదు. ఇవి తెగటం గ్రామంమీద పడడం సంభవిస్తోంది. ఈ సంవత్సరం కళింగ కట్టారు. దానిమీద నీరు పారదు. ఈ దఫాచెరువు తెగితే మేము కొట్టుకుపోతామయ్యా. ఆయకట్టు 214 ఎకరాలవరకూ ఉంటుంది. నీరు చాలదు. శిస్తులు చెల్లించలేకుండా యున్నాము. రెమిషన్ లేదు. ఇకముందు రెమిషన్ యిప్పించ కోరుచున్నాము.

ప్ర—మీ పూరిలో అడవిమృగాలున్నాయా?

జ—దుప్పులు, లేళ్లు వున్నాయి. అవి మా పొలాల్లోపంట తినేస్తాయి. వాటిని మేము బెదరించకూడదు. మేము పండుం అవుతాయి అనుకున్న చేనుకు ఈ మృగాల బాధవల్ల బస్తాగింజలవుతాయి. వారితో ఈ సంగతి చెబితే జీవాల్ని బెదరించకూడదని చెబుతారు. ఈ చెరువులు గవర్నమెంటువారే మరమ్మతుచేయాలని కోరుతున్నాం. మాకు ఉచితంగా Forest లో పశువులను మేపుకొనుటకు, వెరకలప తెచ్చుకొనుటకు హక్కు ఇవ్వాలని కోరుతున్నాము. మేము అడవిని నమ్ముకొనియున్నాము. ఆ హక్కులు లేకపోతే బ్రతకలేము. మాకు పంచాయితీ system గా ఈ అడవి ఏర్పాటుచేయాలని ప్రార్థిస్తున్నాం. శిస్తులుకూడా గవర్నమెంటు ద్వారా వసూలుచేయమని మా కోర్కె. మా గ్రామం పొలిమేరలోయున్న ఆకిరిపిల్లి, నున్న గ్రామాల్లో రైతులు ఈ forest హక్కులు ఉచితంగా అనుభవిస్తున్నారు. కాని మాకు ఈ ఖర్మ తప్పలేదు.

ప్ర—చుట్టుప్రక్కల ఎస్టేటు గ్రామాలుకాని, గవర్నమెంటు భూములుకాని వున్నాయా?

జ—మాకు 15, 20 మైళ్లదూరంలో గవర్నమెంటు గ్రామాలున్నాయి. ఎస్టేట్లు చాలా వున్నవికాని నాకు తెలియదు.

Mr. V. V. Jogiah Pantulu:

ప్ర—మందబయళ్లు లేవన్నారు. పశువులను ఎట్లా మేపుతున్నారు?

జ—మాకు అరణ్యంయున్నది. అందులో మేపుకుంటే పన్ను ఇవ్వాలి.

ప్ర—మొహర్లులేని రశీదులైతేనేమి? మొహర్లున్న రశీదులైతేనేమి?

జ—మొహర్లున్న రశీదులైతే చిట్టానిజమకడతారు. లేకపోతే కడతారని నమ్మకంలేదు.

ప్ర—జంతువులను బెదరించితే తకరారు చేస్తారని చెప్పారు. ఎందువల్ల?

జ—వారు తుపాకులు పెట్టి కొట్టుకొని అనుభవించుటకు అవసరమైన జంతువులు కనుక అవి బలిసియుండాలి. మేము నలిగిపోవాల.

To questions put by Mr. A. Rangaswami Ayyangar in English, the witness answered:

అడవిలో కలపతెచ్చుటకొనుట మా స్వంతనాడకమునకే. కంపబళ్లు తొడుగులకు తెచ్చుకుంటాము. వాటికి అ. 1, పై. 6 పన్ను అని వ్రాసుకుంటారు లెక్కలలో. కాని మాదగ్గర పుచ్చుకోరు. కలపకొట్టి అమ్ముకున్నట్లయితే రూ 50 లు జరిమానా చెల్లించుటకు మాచేత వ్రాయించుకున్నారు. ఎప్పుడు చెట్లు కొడితే అప్పుడే ఈ జరిమానా వేస్తారు. గవర్నమెంటువారు ఈడివి management తీసుకుంటే, గ్రామపంచాయతీలు ఏర్పాటుచేసి Forest హక్కులిస్తే సుఖిద్దామనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాము. సంవత్సరంలో ఎప్పుడుకూడా, Pongal వగైరా పండుగులకుకూడా అడవిలో జంతువులను కొట్టుటకు మాకు హక్కులేదు. అది మాకు కష్టంకాదా? ఇతరులు వచ్చి మాకు తెలియకుండా మా పొలంలో మాట్లకట్టి జంతువులను కొడితే, తిరిగి మామీద జబరదస్తీ వేసి మా పశువులను పొలంలోకి వెళ్లనివ్వరు. గోభూమి నాకు తెలియక పూర్వంనుంచియుంది. 100 ఎకరాల స్వంతసాగు 4, 5 సంవత్సరములనుంచి ప్రారంభించారు. మిగిలిన 100 యెకరాలు మాలమాదిగలకు సేద్యానికిచ్చారు. ఇది గ్రామానికంతకు చెందవలసిన భూమి. ఈ పొలంలో మామిడితోట వేసుకున్నారు జమీందారుగారు.

The Zamindar of Mirzapuram:

ప్ర—గోభూమిక్రింద వున్నట్లు రికార్డు వున్నదా?

జ—మాదగ్గర ఏమీలేవు. ఎస్టేటువారివద్ద వున్నవి. మా పశువులు మేయుటకు ఏర్పాటుచేసి పుల్లరికట్టిన భూమి అది. పోతవరప్పాడు భూమి. ఆకిరిపల్లి దేవస్థానం భూమి. మాక్రింద కొన్నారు. జమీందారుగారు పుల్లరి నిర్ణయించుటకు కొన్నామని చెప్పినారు. ఆ దేవస్థానం జమీందార్లుదే.

ప్ర—1936 వ సం॥ వరకూ ఎస్టేటు సర్వీసులోనేయున్నారా?

జ—నేను కమతంమీదనే యుండేవాడిని. Forest కూడా చూడమంటే చూసేవాణ్ణి. నన్ను Service లో నుంచి 36 వ సం॥ మేనెలలో తగ్గించారు.

ప్ర—పమ్ముల్ని తగ్గించకపూర్వమే ఈతగాదాలు ప్రారంభమయినవా?

జ—లేదు యెప్పుడు వున్నాయి.

ప్ర—మీరు ఎస్టేటు డబ్బు హరించారని కేసుపెట్టారుకూడా మీమీద?

జ—నేను బాకీపెట్టినాను. నాబాకీ ఇవ్వకపోగా నామీద 10 వందల రూపాయలుహరించినావని దావా తీసుకువచ్చారు. ఆ దావాలో 400 రూపాయలు ఇచ్చుటకు రాజీచేసుకున్నాము.

ప్ర—జరీబు భూమిలో బావులు మీరే త్రవ్వుకున్నట్లు మీకు ఆధారం వుందా?

జ—మాకు ప్రభువులకు మాటే ఆధారం. ఇతర ఆధారాలు లేవు.

ప్ర—పచ్చగడ్డికికూడా పుల్లరి తీసుకుంటున్నారా?

జ—సేద్యంకూడా చేసుకుంటున్నాము. ఉలవ, వేరుసెనగ, జొన్నకూడా వేసుకొంటాము.

ప్ర—ఆ గ్రామంలో జరీబు 15 యెకరాలుకాదా ఉంది?

జ—100 ఎకరాలుంది. కొంతమెట్ట రేటు రూ. 2-4-0 లు, 3 లు ఉన్నది.

ప్ర—చెల్లూరి ఎస్టేటువారు 1918 వ సంవత్సరంలో 2 వేలు ఖర్చుపెట్టినట్లు లెఖలలో కనబడుతోంది. అది వాస్తవమేనా?

జ—చెరువులో గళ్లుపోశారు. బచ్చెన్న చెరువుకు కళింగ కట్టినారు. కాని వాగుమీదగా నీరు వెళ్లదు. ఈ forest బాధ 100 తేళ్లు ఒక్కసారి కుడితే ఎంతబాధో అంతబాధ బాబయ్యా. మేము ఈ బాధలలో నలిగి నాశనం అయినాము.

Witness No. 118. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Gadiraju Ramaraju, son of Ramaraju, aged 55, cultivation, Kesanakurru village, Kesanakurru estate, Kapileswarapuram zamindari.

To the questions put by the Chairman, he answered:

కేశనకుర్రుమురా అని వాడతారు. నేను అక్కడ రైతుని. నాకు 30 ఎకరాలభూమి ఉంది. అంతా పల్లమే. మెరక 5, 6 ఎకరాల సుమారుంటుంది. పల్లం భూమికి ఎకరానికి రూ 14 ఉన్నది ప్రస్తుతంలో. 18, 20 ఎకరాలలోపు ఉన్న పల్లం భూమికి, 32 సంవత్సరంలో కట్టిన అ. 1 హెచ్చుతో కలుపుకొని కొంత భూమికి యెకరానికి రూ. 12 ఉన్నది. అంతా గోదావరి డెల్టా. ఆ భూములకు పన్నులు అధికంగా ఉన్నాయి. అవి చెల్లించలేకపోతే జమీందార్లు ఆ భూమి వేలంవేస్తున్నారు. మా భూమి సరిహద్దులో గవర్నమెంటు భూమి ఉంది. దానికి రూ. 2, 3 శిస్తుంది. కొత్తపల్లి రూ. 1-8-0 ఉంది, అయిలెండు పోలవరానికి రూ. 2 ఉంటుంది. మాకుకూడా 50 సంవత్సరములకు పూర్వం యెకరానికి రూ. 5 ఉండేది. ముచ్చెలకాలు దాఖలుచేస్తాను. 25 సంవత్సరాల క్రితం హెచ్చుచేశారు. Estate Land Act వచ్చినప్పటికి ఎకరానికి రూ. 10 ఉంటుంది. ఇప్పుడు రూ. 14 వరకూ యుంటుంది. 45 వ ఫసలీలో రూపాయికి అ. 1 చొప్పున జాస్తీచేశారు. అది అంతాకలసి రూ. 14 అయింది. మాకు గవర్నమెంటు రేటుప్రకారం ఉంటే న్యాయం. మా భూమి ఎకరానికి 6 బస్తాల లగాయతు 10 బస్తాలవరకూ పండుతుంది. దామాషాని 8 బస్తాలు వస్తాయి. రూ 25 వస్తాయి ఖర్చులు. ఎకరానికి రూ. 10, 13 వరకు పోవుతాయి. నేను స్వంత సాగుబడిచేస్తాను. బాగా పండితే మిగులుతుంది కాని లేకపోతే ఏమీమిగలదు. నా సరిహద్దులోయున్న భూములకు రూ. 18 పన్ను ఉన్నది; 6, 8 బస్తాలు పండుతుంది. దానికి ఏమీమిగలదు. వ్యవసాయం చేసుకొనే సామాన్యమైన భూములకుకూడా 10, 12 రూపాయిలు శిస్తువుంది. వాటి ముచ్చిలికాలున్నాయి. అవి దాఖలు చేసుకుంటాను. (Filed Memorandum.) మొట్టమొదట్లో రూ. 5 ఉండేది. తరువాత రూ 6 వరకు అయింది. తరవాత రూ. 10 అయింది. తరువాత రూ. 12 అయింది. ఇప్పుడు రూ. 14 వరకు యుంటుంది మా స్వంత భూమికి.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—ఎస్టేటువారికి సెరీ యెంత వుంది?

జ—సుమారు 500 ఎకరాలుంటుంది.

ప్ర—అది ఈ మధ్య హెచ్చిందా? పూర్వంనుంచావున్నే యుందా?

జ—క్రమంగా హెచ్చుతోంది.

ప్ర—సేరీలవల్ల రైతులకు ఇబ్బంది ఏమిటి?

జ—రైతులకు అంతా ఇబ్బందే. క్రమంగా మా భూమి పోతోంది. పన్నుల్నిగురించి వేలంచేసుకుంటున్నారు. వారే కొనుక్కుంటున్నారు. జలాశ్రయాలు Seed beds తరుపుటుకొరకు కొద్దిగా అక్కడక్కడ ఉన్నాయి. కాని వాటికి మేమే మరమ్మతు చేయించుకుంటాము.

ప్ర—పట్టాలకు చెరువులు ఇవ్వడం వున్నదా?

జ—అటువంటివి కూడా కొన్నిచోట్ల ఉన్నాయి. చాకలివాళ్ల చెరువు అని ఒకటి యున్నది. అది మరలలాక్కున్నారు. ఒక రైతుకి 2 ఎకరాల భూమి 20 ఏండ్లక్రితం పట్టా ఇచ్చారు. ఇళకుర్రు గ్రామంలో ఆ చెరువులు ఆక్రమించుకుంటున్నారని కలక్టరుగారు అర్జి ఇచ్చుకొనుటకు జమీందారుగారిని చూస్తే భయం. మేము ఇచ్చుకొనే శిస్తు Water rate కాక రూ. 14.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—1345 ఫసలీలో Act క్రింద దావాచేసి రూపాయికి అ. 1 యెక్కువచేసినారు కాదా?
జ—చిత్తం.

ప్ర—1935 సంవత్సరంలో దావాలుపడి కోర్టులో రాజీపడి యెక్కువ చేశారుకాదా?
జ—రాజీపడినతరువాత యెక్కువచేశారు. రూపాయికి అణా కట్టినారు.

ప్ర—జమీందారుగారు ఎస్టేటుకోసం యీనాంభూములు కొన్నారుకాదా?
జ—కొన్నారు.

ప్ర—జమీందారుగారు స్వంత సేరీక్రింద కొనకూడదనా? వేలంలో ఎవరు కొనాలని?
జ—రేటు జాస్తీవల్ల భూములు వేలం అగుచున్నవి. వారు సేరీపెట్టుకుంటే రైతాంగానికి భూమిలేకుండా పోతుంది.

ప్ర—మంచి నీటిచెరువు District Board repair చేయించుతామంటే జమీందారుగారువల్ల కాదన్నారని చెప్పారు. జమీందారుగారు కొన్ని చెరువులు (అప్పన్న చెరువు) Local fund కు ఇచ్చారుకాదా?
జ—నాకు తెలియదు. ఏదో అభ్యంతరం కలగచేశారు.

ప్ర—ప్రస్తుతం ఈ రెండు చెరువులు వారి స్వాధీనంలో ఉన్నాయికాదా?
జ—అభ్యంతరం కలగజేశారు. తరువాత ఏమిచేశారో నాకు తెలియదు. పావంచాలు కట్టుటకుకూడా అభ్యంతరంగా యుంది.

ప్ర—వేలంలో కొన్న భూములు సాధారణంగా రైతులకు ఇచ్చివేస్తున్నారు కాదా?
జ—కొంతకాలం ఇచ్చారు. ఇప్పుడంతా జమీందారుగారే ఉంచుకుంటున్నారు. వాయిదావరకు ఇచ్చారు. తరువాత ఇవ్వడం మానివేశారు.

ప్ర—మీ భూమి మీరు స్వయంగా సాగుచేస్తున్నారా?
జ—కొంత అమరకంయున్నది, 3, 4 ఎకరాలు సుమారు. ఎకరానికి 6 బస్తాలవరకు ఇస్తారు. కొంత 8 బస్తాలుకూడా ఇస్తారు. మరమ్మతుచేసి, మట్టిపోసినదానికి 8 బస్తాలు యిస్తారు.

ప్ర—మీ గ్రామంలో పల్లం భూముల ధర ఎంత?
జ—ఎకరానికి 100 రూపాయలు లగాయతు 150 వరకూ ఉంటుంది. 8 బస్తాలు వచ్చే భూమి రూ. 250 ఉంటుంది రూ. 350 కన్న జిరాయితీ భూమి జాస్తీయుండదు.

ప్ర—మీరు ఏమైనా భూమి కొన్నారా?
జ—అప్పుచేసికొన్నాము. ఎకరం రూ. 300 చేసి 8 ఎకరాలు కొన్నాను, జీడిగుంట భూమి. దానిమీద శిస్తు ఎకరానికి రూ. 7-8-0, 8-0-0 వరకూ యుంటుంది. ఆ భూమి అమ్మకొన్నానుగాని దానికిచేసిన అప్పు మాత్రం మిగిలింది.

Mr. M. PALLAMRAJU :

స్వంత సేరీ. పూర్వం ఏమిలేదు. 5, 6 వందల ఎకరాలు తరువాత కొన్నదే. 1914 వ సంవత్సరము ప్రాంతంలో Estate Land Act వచ్చిన తరువాత కొబ్బరి తోట వేసుకుంటాము, విడుదల పెట్టమని కోరినారు. మేము పరతు వదలుకొన్నాం. దానిమీద వారు తోట వేసినారు. తతిమ్మా భూములు వేలంవల్ల వచ్చినవే.

The ZAMINDAR OF MIRZAPURAM :

కొబ్బరితోటలకు కట్టుబడికడితే లాభంవస్తుంది. కొబ్బరి తోట భూమి యీనాం అయితే ప్రస్తుతం రూ 600 వున్నది. ఎకరానికి 8, 6, 10, 12 కూడా వుంటాయి. మా గ్రామంలో వెయ్యి యెకరాల కొబ్బరి తోట వున్నది. కొత్త లంక గ్రామంలో రేటు ఎట్లావుంటుందో నాకు బాగా తెలియదు.

Witness No. 119. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Thota Ramaswami, son of Subbarao, aged 35, Veeravaram village, Kolanka zamindari, Peddapur taluk.

The CHAIRMAN :

కోలంక అంటే లక్ష్మీ నరసాపురం ఎస్టేటు అంటారు. నేను అక్కడ రైతుని. మాకు సుమారు 300 ఎకరాల భూమి వున్నది. పల్లం 400 ఎకరాలుంటుంది. మిగిలినది మెరక. పల్లపు రేటు జమీందారీ జిరాయితీ ఎకరం 1కి 31-0-0 వుంటుంది. గవర్నమెంటు జిరాయితి 7-8-0 వుంటుంది.

ప్ర—ఎస్టేటులో చేరిన భూమి మెరకకి బండ పల్లం యెంత?
జ—160 ఎకరాలు పల్లం వుంటుంది. దానికి రేటు 34-0-0 చెల్లించుచున్నాము. ఎకరానికి 22-0-0 అవుతుంది. ముంపిడి భూమికి ఎకరానికి 10-0-0 వుంటుంది. యిది 50 ఎకరాలుంటుంది. ప్రతి సం॥ వరదవచ్చి మునిగిపోతుంది అందువల్ల తక్కువ పంటపండుతుంది. జగ్గంపేట ఎస్టేటులో మాకుమెరక 60 ఎకరాలున్నవి

మెరక రేటు 60 ఎకరాలకు 170-0-0 వుంది. పశువులు మేపుకొనే బీడు ఇది. ఏలేరు క్రింద తడిసే భూమి గవర్నమెంటు జిరాయితీ. కోలంకా ఎస్టేటులో వున్న భూమి రెండు కూడా. గవర్నమెంటు భూమి మంచిది. ఎందువల్లనంటే ముంపిడి లేదు. 14 జాములవంతు వున్నవి. ఎకరానికి 7-0-0 శిస్తుంది. 0-3-0 రెమిషన్ ఇప్పుడిచ్చారు కాంగ్రెసు గవర్నమెంటు వారు. అదిగాక 7-0-0 వుంది గవర్నమెంటు మెరకకు ఎకరానికి 0-12-0 వుంటుంది జాస్తీలేదు.

ప్ర—మీకు పల్లం భూమిలో రేటు ఎంతకాలంనుంచి అదేరేటుగా యుంది?

జ—Estates Land Act వచ్చినప్పటినుంచి అదేరేటుగా యుంది. ఎస్టేటు Land Act ఇక్కడ పాసై గవర్నరు గారు assent ఇచ్చి, గవర్నరు జనరలుగారు assent ఇచ్చేలోపల లక్ష ఒకవెయ్యి ఉంటే, 8 వేలు జాభాకట్టి, 1 లక్ష 9 వేలు వేసారు. మేముకూడ హెచ్చు శిస్తు 20 ఏళ్లవరకూ యిస్తూవచ్చాము. మిగిలిన రైతులు కూడా యిస్తూవచ్చారు. ముచ్చిలికా వ్రాసుకొన్నా చెల్లదని ప్లీడర్లు చెబితే 1930 అయిన తరువాత మేము ఆ శిస్తు చెల్లించుట మానివేసాము. ఎస్టేటువారు మామీద ఇంకా 4 గురు రైతుల మీద వ్యాజ్యం వేసారు. Deputy Collector గారి కోర్టులో, అపీలులో కూడా కొట్టేశారు. హైకోర్టు వారుకూడా ముగ్గురు రైతులు దావాలు కొట్టేశారు. మాది ఒకటి ఇంకా pending లో వుంది. హెచ్చు శిస్తు వేయుట అన్యాయంకాదన్నారు. మిగిలిన రైతులంతా బూహెచ్చు శిస్తు యిస్తున్నారు. వ్యాజ్యాలు వెయ్యని రైతులంతా హైకోర్టు judgment లు లేవు. క్రింద కోర్టు judgment లు వున్నాయి. (files the Judgment.) కోలంక ఎస్టేటులో మెరకకు 100 కి ఇంతని హెచ్చు చేసారు; మా గ్రామానికి 100కి 4-8-0 హెచ్చు చేసారు. కాని మాకు పల్లం మాత్రమే యుంది.

ప్ర—ఇప్పుడేమంటారు?

జ—మాకు శిస్తు జాస్తిగా యుంది. ప్రక్కనుండే గవర్నమెంటు రేటు ప్రకారం కడితే న్యాయంగాయుంటుంది. మాప్రక్కని కిర్లంపూడి, జగ్గంపేట ఎస్టేట్లు వున్నవి. అవి ఇంకా జాస్తీ గా వున్నాయి. కిర్లంపూడి ఎస్టేటులో మాకుకూడా భూమి వుంది. పల్లం ఎకరానికి 23-0-0 వుంటుంది. వరివేస్తాము. చెరుకు పండదు. మేము 1925, 26 లోనే కొన్నాం ఎకరం 276-0-0 రూపాయలకు. నేను స్వంత వ్యవసాయం చేస్తాను. ఆ భూమికి 1881 సం॥ లో 516-0-0 శిస్తు వుండేది. ఇప్పుడు 810-0-0 శిస్తు వుండేది. 1908 లగాయతు శిస్తు మారలేదు. 1844 సం॥లో పెద్దాపురం ఎస్టేటు గవర్నమెంటు వారు స్వాధీనం చేసికొని Veeravaram, Kulampadi వగైరా గ్రామాలు వేలంవేశారు. ఆవేలం కొంతమంది జమీందార్లు కొనుక్కొన్నారు. పేష్కషు బాకీ క్రింద వేలంవేశారు. కొన్ని వేలం మానేశి రైతువారీ సెటిల్మెంటు చేసారు. దివిలి, కాండ్రకోట, పులిమేరు; జగపతి నగరం వగైరా గ్రామాదులు రైతు వారీ సెటిల్మెంటు చేసారు. జమీందారీలోనుంచి గవర్నమెంటుది అయిపోయినది. వారు స్వంతంగా settlement చేసి రేటు ఏర్పర్చారు. అవి ఏరువల్ల తడిసేది. 8-0-0 లగాయతు 12-0-0 వుంది. 7-0-0 లగాయతు 3-0-0 వరకు యుంది. మా ఎస్టేటులో 10-0-0 రేటున్న భూమి చాలాతక్కువ. 20 లగాయతు 40, 50, 70 కూడా యుంది. కోలంక, కిర్లంపూడి ఎస్టేటులో 10, 70 రూపాయలు కొన్ని వుంటాయి ఇవన్నీకూడా ఒకే రకం భూములు. కాని ఒకటే జమీందారి అగుటవల్ల, మిగిలినది గవర్నమెంటు అగుటవల్ల, అంత తేడా వున్నది. ఇది చాలా అన్యాయము. అందువల్ల గవర్నమెంటు రేటు ప్రకారం చేయాలని కోరుతున్నాము. 1853 సం॥ రంలో పిఠాపురం అమీను కంచి రామన్న గారు ఒక డైరీ వ్రాసినారు. మా ఏలేరును గురించి. అది మాకు చాలా నమ్మకమైనది.. నీటి తీరువ వేస్తే దాని ప్రకారం తీర్చుకుంటాము. వీరవరం శిస్తు 2 రెట్లు పెరిగినది. అప్పుడు 8,147-0-0 వుంటే ఇప్పుడు 19,029-15-2 వేశారు. 1925 సం॥ రంలో అట్లా యుండేది. దరమారలేదు. అప్పుడు మా జమీందారుగార్కి పేష్కషు పోను 1853 సం॥ రంలో 18 వేల రూపాయలు ఆదాయం వుండేది ఈడైరీ ప్రకారం. ఇప్పుడు పేష్కషు పోను ఆదాయం 83 వేలుంది. అంటే ఆదాయం 4 రెట్లు పెరిగింది. 1874 సం॥ రంలో మా ఎస్టేటు వారు registry కౌల్లు వ్రాయించుకొన్నారు. అప్పుడు చింతలచేను, గోనెళవాని పంపు అనే జిరాయతీ భూమికి 1874 సం॥ రంలో 804-0-0 శిస్తు వుండేది. 35 ఎకరాలు పరిమితం. ఇప్పుడు 1,202-4-6 వుంది సెస్సులుకాక. (Files registered lease కౌలు.) ఆ సంవత్సరంలోనే అనదొడ్డి, పొట్టి చేను, కాముడు చేను అనే జిరాయితీకి 360-0-0 శిస్తు వుండేది ఇప్పుడు 789-12-0 వుంది. ఇట్లా వంతున రాళ్లు వేసి శిస్తు పెంచినారు కాని భూమి ఎక్కువ కాలేదు. 1799 వ ఫసలీ బూబందులను పట్టి చూస్తే ధ్యానం పండే భూమిని తెలుస్తుంది. అప్పుడు కూడా భూమి సాగులో వుందికాని, సాగులేని భూమిలేదు. వారు ఏదో భూమి బాగు చేసామని చెబుతారు. అది కాదని చెప్పుటకు ఈవిషయం మనవి చేస్తూ యున్నాను.

ప్ర—ఇప్పుడు ఆగ్రామ కంఠాలున్నాయా?

జ—వున్నాయి. జమీందారీ భూములో శిస్తు చాలా హెచ్చుగాయున్నది. Veeravaram Estate 12 గ్రామాలకు 3,440 ఎకరాలు 97 సెంట్లు భూమి వుంది. దానిమీద జమీందారు గార్కి 1 లక్ష పై చిల్లర చెల్లుతోంది. మాకు వరి; చెరుకు పండుతుంది. చెరుకు ధర పడిపోతాంది. kirlampoodi factory వారు స్తోత్ర ధరలు తగ్గిపోతున్నాయి. ఆ factory December 1 తేది పారంభమయింది. 1934 లో ఆ

Factory ప్రారంభమయినది. మొదట రెండు సం॥రాలు 11-0-0, నిరుడు 7-0-0, ఈ ఏడు 6-8-0 లగాయతు 7-0-0 వరకు యిస్తున్నారు. ఇది వరకు బెల్లం ధర బాగాయుండేది. 32 వ సం॥ రం నుంచి పడిపోయింది. ధాన్యంధర కూడ 1930 సం॥ రం నుంచి పడి పోయింది. ఇదివరకు 8-0-0 కొనే బస్తా ఇప్పుడు 4-0-0 వుంది. ధాన్యంధర, బెల్లం ధరకూడా పడిపోవడం చేత యివ్వలేకుండాయున్నాము. ప్రక్కనున్న గవర్నమెంటు గ్రామాల్లో January లో వసూలు చేస్తారు. September, October నెలల్లో శిస్తుల వసూలుమానేసి గవర్నమెంటు భూముల మాదిరిగా పెట్టమనికోరుతున్నాము. జమీందారీలలో జాయింటు పట్టాలవల్ల ఒకరి శిస్తు ఒకరిమీద వసూలు చేస్తున్నారు. వెంట వెంటనే పనులు జరుగుచున్నాయి. శిస్తు జమీదార్లవల్ల లేకుండ గవర్నమెంటు వుద్యోగస్తుల ద్వారాకాని, పంచాయతీలద్వారాకాని వసూలు చేస్తే రైతుకు బాగావుంటుంది. మాకు కొండ కాలువ వుంది. అది మట్టేనుకు పోతుంది. అది సకాలంలో బాగుచేస్తేగాని నీరు పారదు. కాల్వ మొగలకు రాకట్టులేదు. గట్లు సకాలంలో repair చేయకపోతే, 18 రోజులకు ఒకసారి వంతు వస్తుంది. అందువల్ల ఒక వంతు పోయిందంటే నీరు రాదు. పంట పాడయిపోతుంది. ఏలేరు ఎక్కడ పుట్టినదో నాకు తెలియదు. కొన్ని చెరువులున్నాయి. Estates Land Act Pass అయిన తర్వాత, జమీదార్లు మరమ్మతు చేయించుట మాని వేశారు. ఇంతకు పూర్వం మరమ్మతు చేస్తే వారికి లాభంగా వుండేది. అందువల్ల repair చేసేవారు. తరవాతచేసినా చేయకపోయినా వారికి డబ్బు వస్తుంది కాబట్టి చేయడం మానేసారు. చెరువులకు తలుపులు పోతే చేయించుటలేదు. జలాధారాలు సరిగా వుంటే పూచీ జమీందార్లవల్ల తొలగించి గవర్నమెంటు తీసుకోవాలి. ఏలేరు వల్ల సాగు అయ్యే కిర్లంపూడి, జగ్గంపేట వీరవరం, పిఠాపురం గ్రామాలున్నాయి, గవర్నమెంటు గ్రామాలుకూడాయున్నాయి. వుమ్మిడివల్ల ఎవరికి శ్రద్ధ లేకుండాయుంది. అందవల్ల గవర్నమెంటు వారు తీసుకుంటే రైతులకు లాభం కలుగుతుంది. తలుపులుండి రాకట్టు వుంటే రైతులకు నష్టం రాదు. జమీందార్లు ఆపనిచేయరు. గవర్నమెంటు వారైతే చేస్తారు. మేము కోరేది శిస్తు బాధలు తగ్గించాలని, జాయింటు పట్టాలు విడదీయాలని. నేను స్వంత వ్యవసాయమేకాని అమరకంచేయుటలేదు. ఇంత వరకు వడ్డీ వ్యాపారము వుండేది గాని ఇప్పుడు లేదు. భూమంతా మాతండ్రిగారు సంపాదించినదే.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీరు మీభూమికాకుండా ఇతరులవద్ద నుండి భూమి తీసుకొని sub-tenant గా సాగు చేస్తున్నారు కదా?

జ—చేస్తున్నాము కాని దానివల్ల డబ్బు సంపాదించలేదు.

ప్ర—ఇతర రైతుల భూమి సాగుచేయుటకు అవసరం ఏమి వుంది?

జ—వారు మాకు స్నేహితులు. కొన్ని obligation లు వున్నాయి. ఇతరులకు యిస్తే occupancy rights వారికి పోతాయని మమ్మలని చేయమని చెప్పినారు.

ప్ర—సకుమళ్ల తిమ్మాపురంలో చెలికాని సూర్య రావు గారి భూమి సాగు చేస్తున్నారు కాదా?

జ—మేము nominal గా ముచ్చిలక వ్రాసి యిచ్చాము కాని మేముచేయుటలేదు.

ప్ర—36 వ సంవత్సరములో వ్రాసిన agreement లో 4 వేల రూపాయిలు చిల్లర చెల్లించినట్లు వున్నది నిజమేనా?

జ—నాకు తెలియదు. మా తండ్రిగారు ఇప్పుడున్నారు. ఆ భూమి కలవారు మాకు సన్నిహితులు. వారికి ఋణమున్నది. వారికి ఇతరులకు యిచ్చుట యిష్టం లేదు. రైతులు occupancy rights ఉన్నవని తగాదా పెడితే మాకు వ్రాసియిచ్చారు. మామీద నమ్మకం ఉండుటచేత దానిమీద సంతకం మాతండ్రిగారిదే.

ప్ర—ఎస్టేటువారి లెఖల ప్రకారం 15 వందల రూపాయిలు. 36 వ సంవత్సరంలో లాభం వచ్చినట్లు కనిపిస్తుంది నిజమేనా?

జ—అవును.

ప్ర—ఇంకా కౌలుకు భూములు చేస్తూయున్నారా?

జ—ఇజారా భూమి చేస్తుయున్నాము. ఎకరానికి రూ 19 లు శిస్తు యిస్తున్నాము. జగపతినగరం యినాందారు చల్లా రాఘవయ్య భూమిలో చెఱకు వేస్తాము.

Then the witness gave replies in English to questions put by Mr. A. Rangaswami Ayyangar in English.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—నీవుగాని మీ తండ్రిగారుగాని 52 వేల రూపాయలు చెల్లే భూమికి ముచ్చిలికా వ్రాసినారా?

జ—లేదు.

ప్ర—వీరవరంలో భూముల ధరలు ఎట్లా యుంటాయి?

జ—ఇప్పుడు ఎవరూ కొనేవారులేరు. నాకు తెలిసినంతవరకు 8 వందల రూపాయిలుపెట్టి ఇప్పుడు భూమి ఎవరూ కొనరు.

ప్ర—మీకు ధరలు తెలియవన్నమాట ?

జ—ఇంతకు పూర్వంకూడా 500 కన్న జాస్తీలేదు.

1926 వ సంవత్సరములో ఇప్పుడు ధరలు తెలియవు. మా యెస్టేటు సర్వే కాలేదు. ఎకరానికి యింత అని చెప్పినది. మేము ప్రైవేటుగా కొల్చుకున్నాం దానినిబట్టి. వీరవరంలోయున్న పెద్దచెఱువు 10 సంవత్సరాల క్రితం త్రవ్వినదో, ఎప్పుడు త్రవ్వినదో. Kirlampoodi ఎస్టేటు సర్వే కాలేదు.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—మీ భూములు చెఱుకు లాయకైన భూములా ?

జ—మాకున్న గవర్నమెంటు భూమి చెఱుకు లాయకీ ఐన భూమి.

ప్ర—చెఱుకునుంచి ఎకరానికి యెంత ఆదాయవస్తుంది ?

జ—ఎకరానికి ఖర్చులు తీసివేయకుండా, నికరాదాయం రూ 140 లు వస్తుంది. ఖర్చు రూ 120 లు అవుతుంది. రూ 20 లు మిగిలితే, చేతిది రూ 20 లు నష్టంవస్తుంది. అందువల్లే యిప్పుడు వరి వ్యవసాయం లాభం.

ప్ర—భూమి కట్టుబడి యెంత వస్తుంది ?

జ—6, 8 బస్తాలు యిస్తారు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—చెఱుకు తోటలు, అరటి తోటలు వేస్తారుకాదూ ?

జ—చుట్టుప్రక్కల రైతులు వేస్తారు. వేసంకాలంలోకూడా యేలేరు నీరు వుపయోగించుతారు. అరటి తోటలకు చెఱువు నీరుకూడా వుపయోగించుతారు. అదికూడా యేలేరు నీరే. భూమి పన్ను, నీటి పన్నుకూడా కలిపి వసూలుచేస్తారు. నీట తీరువా వేరేలేదు. చెఱువు పడక (గర్భం) వ్యవసాయంలోనికి తీసుకువచ్చుటకు సహాయంచేసిన పెత్తందారుకు మెహనతుగా 25 ముజరా యిచ్చారు. సింహాద్రిపురం చెఱువు అది. చెఱువు గర్భం సుమారు 40 ఎకరాలుంటుంది. (Letter written by Zamindar filed.) గ్రామస్థులు అడ్డుపెట్టితే, ఈ రైతు జమీందారుగారికి మద్దతుచేశాడు. అందుకిచ్చి వారు అప్పటినుంచి చెఱువు పడక తగ్గిపోయింది. Kirlampoodi Estate లో శిస్తు వివరం తెలియజేసే కాగితం file చేస్తున్నాను. కిర్లంపూడి రైతులువారి భూములు కౌళ్లకు ఎట్లా యిస్తారో నాకు తెలియదు.

ప్ర—Sub-tenants కు జిరాయితీ హక్కు యిచ్చుట మంచిదనా మీ అభిప్రాయం ?

జ—ఎవడు భూమి వ్యవసాయంచేస్తాడో వాడికే హక్కు వుండుట మంచిది. వాడు పొలం బాగుచేస్తాడు. భూమి అమ్ముకొనే హక్కుకూడా వాడికే వుండవచ్చును.

General Statement by the Hon'ble Mr. T. Prakasam.

మేమంతా కనిపెట్టుకొనియున్నాం, మాపేరు listలో వ్రాసి పిలవలేదు అనే వారొకరు. రెండవవారు చాలామందివచ్చి యున్నాము. వందలకొలది వచ్చిన మాకష్టాలు నివేదించుటకు యింతవఱకూ సావకాశం కల్గలేదన్నారు. మేముచాలా విచారిస్తున్నాం. ఈ కమిటీవారు ఊరికేకూర్చోవడంలేదు. మనుష్యులకు యెంత సాధ్యమవుతుందో అంత పనిచేస్తున్నాం. వచ్చినవారందఱిని విచారించుతామని, అందరినీ విచారించే duty పెట్టుకొన్నారు. కమిటీవారిని అనుకొంటే దేశంలో వందలువేలకొలది ప్రజలున్నారు. అందఱిని విచారించి కమిటీ రిపోర్టు తయారుకావాలంటే 10, 20 ఏళ్లయినా చివఱకు అవుతుందో కాదో కూడా తెలియదు. ఇందులో కొంతమంది కాంగ్రెసు కమిటీలో మెంబర్లమని, P.C.C. member లమని వ్రాస్తున్నారు. వారికికూడా జవాబుదారీ తెలియుటలేదు. విచారించుట చాలా మంచి పనే. కాని మేము కనిపెట్టుకొనియున్నామంటే, కమిటీ member లకు తీరిక వున్నదో లేదో మీకే తెలుసును. సాధ్యమయినంతవఱకు విచారించుతాము. రాత్రికూడా 2 గంటలు కూర్చొని విచారించుతాము. ఎంతవఱకూ చేయాలో అంతవఱకు చేస్తాము. మాకు సహాయంచేస్తే ఆలోచనలోయుండాలికాని మా మీద కష్టంపెట్టుకొనే ఉద్దేశ్యంలో యుండకూడదు. ఒకరిని విచారించుతాము. ఆదేశ్రకారం యితరులు చూచుకొని ఆ సంగతులు గ్రహించవలసియుంటుంది. మీలో మీరు ఆలోచించుకొని చెప్పండి. D. Venkataratnam అనే యినాందారిని విచారించుతాము.

Witness No. 120. **Rajahmundry.** **21st January 1938.**

Oral evidence of Mr. Dukkipati Venkataratnam, son of Subbayya, aged 46, cultivation, Peyyeru, Gudivada taluk, Kistna district.

The CHAIRMAN:

ప్ర—మీరు యీనాం రైతుల తరపున మాట్లాడెదరా?

జ—చిత్తం.

ప్ర—మీది యే యినాం గ్రామం?

జ—మాధవరం, పాకెర్ల, కృష్ణా జిల్లా. యీ రెండు గ్రామల యీనాం రైతులను గురించి మాట్లాడెదను.

ప్ర—యీ రెండు గ్రామములలో మీకు భూములున్నవా?

జ—అవును. ఉన్నవి.

ప్ర—మీరేమి చెప్పెదరు?

The witness submits a printed memorandum.

ప్ర—మీరు చెప్పదలచుకొన్న దానిలో మొదటిది ఏమిటి?

జ—Inam Act వచ్చినతరువాత రైతులను తొలగించుటకు చేసినప్రయత్నములు చెప్పుచున్నాను. ఈ Act కు విరుద్ధముగా నడిచిన విషయములు చెప్పుచున్నాను.

ప్ర—యీనా రైతులకు 36 వ సంవత్సరం Act ప్రకారం occupancy హక్కు స్థిరపర్చవలెనని మొదటి ఉద్దేశమా?

జ—31 వ సంవత్సరం November నాటికి దానిలో వున్న రైతులను ముచ్చిలికాలు మొదలగునవి లేనందు వలన వాళ్లు అక్రమముగా ప్రవేశించుచున్నారని చెప్పి special tribunal court లు లేకపోవుటవలన యిబ్బందులు కలుగుచున్నవి. విడుగురిపైన తరువాత 100 మందిపైన తరువాత గ్రామం అంతపైనకూడ కేసులు పెట్టినారు. తరువాత రైతులు pauper suits వేసినారు. 36 సంవత్సరం Act pass అయినతరువాత 33 సంవత్సరం November నాటికి వాళ్ల possession లో నున్నట్లు Cowls కత్తులులేవు. అనాదిగా సాగుచేయుచున్న రైతులను కాగితాల ఆధారములు లేకపోవుటవలన, మరియొకరిచేత surrender దస్తావేజులు వ్రాయించుకొన్నారు. వాళ్లు అక్రమంగా భూమిలో ప్రవేశించినారని దావాలు చేసినారు. దానికి వీళ్లు pauper suits వేసినారు. వీళ్లు సంఘంగా వున్నారు. Pauper లుకాదని అగ్రహారీకులు వాదిస్తే Pauper Suits కొట్టివేసినారు. గనుక tribunal court పెట్టవలెనని కోరుచున్నాను. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా కలవపూడి అగ్రహారం (files documents).

ప్ర—ఇదియే గ్రామంలో?

జ—కలవపూడిలో, కలవపూడి, పొద్దువాక, ముత్తుపల్లి, రాచపల్లి, మంచాళ్ల వగైరా గ్రామాలు యీ స్థితిలోనున్నవి. రికార్డులున్నవి దాఖలు చేయుచున్నాను. రెండవది. శిస్తులు మాములుగా లోగడకు ఇప్పటికి ఎంత పెంచినది, వ్యత్యాసం ఉన్నది అగ్రహారం శిస్తులు మనవిచేయుచున్నాను.

ప్ర—మీరు చెప్పిన 2 అగ్రహారములున్న Inamdar గ్రామానికి అంతకు అధికారులేనా? అవి whole inam విలేజిలేనా?

జ—అవును, whole inam villages ఏను. శిస్తు రేట్లను గురించి మనవిచేయుచున్నాను. నూజవీడు, తోటపల్లి. 1901 లో acre కి శిస్తు రూ 1-9-0 లు ఉన్నది. ఆ భూమికే 1907 వ సంవత్సరంలో యకరాకి రూ. 20-14-0 లు చేసినారు. దానికి కారణం మనవి చేయుచున్నాను. ఈ భూమిలో రైతు స్వంత ఖర్చుమీద 'నుయ్యి' (well) త్రవ్వించినాడు. 'పొగాకు' 8 అగునని త్రవ్వించినాడు. నుయ్యి త్రవ్వించుకొన్నందువల్ల పంట ఎక్కువగా లేదు. రూ. 20-14-0 లు మాత్రం తగ్గలేదు. 'జరీబు' పైరు, పొగాకు, నీరుల్లి మొదలగునవి. అవి మార్పిడివేసికొంటే ఆమోదించెదము. తక్కిన భూములలో వేసిన ఎక్కువ పన్నులు చెల్లించవలెనని cowl షరతులు (files the cowl)ను శిస్తు రేటును గురించి. గుంటూరు జిల్లా అయ్యవార్లంగారి తక్కెళ్లపాడు అగ్రహారం. 1909 లో 14 acres 9 రూపాయల చిల్లర. 1919 లో 108 రూపాయలు, మెట్ట భూమే. పట్టా improvement లేదు.

పురిటిపాడు అగ్రహారం Kistna District, 1921 వరకు acre కు రూ. 1-14-0 శిస్తు. 1922 లగాయితు రూ. 18-14-0. 600 యకరాలు అంతా. 1921 లో యావత్తు గ్రామంమీద 'డౌలు' 1200 రూపాయలు. ఇప్పుడు రూ. 11,200 వచ్చుచున్నది అగ్రహారందారుకి. 1921 వరకు 1200. అదే భూమి ఎక్కువ కాలేదు.

రెంటపల్లి అగ్రహారం Guntur District. 1269 ఫసలీలో గ్రామ 'డౌలు' రూ. 350 లు ఇప్పుడు రూ. 1,700 లు చెల్లుచున్నది (files records).

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—అప్పుడెంత యకరాకి, ఇప్పుడెంత యకరాకి. అందులో కనపడునా?

జ—భూమి పెరిగినట్లు కనపడదు. Inam Statement నుబట్టి generalగా మనవి చేయుచున్నాను (files Inam Statement).

West Godavari District కుగ్గుర్ల అగ్రహారం 1904 లో యకరాకి రూ. 7-8-0 లు శిస్తు ప్రస్తుతం 40 రూపాయలు యకరాకు ఉన్నది ఆ భూమికే. 1910 లో రూ. 10-0-0. 1937 లో యకరాకి 9 బస్తాల ధాన్యం. 36 రూపాయలు ఖరీదు.

భూములలో చెరిసగం పాలు సంగతి మనవి చేయుదును.

వీరేశ్వరపురం, గడ్డి, పచ్చగడ్డి, జనులు, కూరగాయలు 1/2 పాలు. ఇది చాలా ప్రమాదము. ఈ పాలు పద్ధతి కోతకోయునప్పుడు, నూర్చునప్పుడు, ధాన్యం కొల్చునప్పుడు, విదేశములోనున్నా యినాందారు రావలెను. అదో మూలాన ఉభయులకు సంఘర్షణ. పాలుపద్ధతి పనికిరాదు, శిస్తు గవర్నమెంటు రేటు ప్రకారం నిర్ధారణచేస్తే తగాదాలు లేకుండా ఉండును. పండినా పండకపోయినా శిస్తు నిర్ధారణకావలెను పండని సంవత్సరం remission ఇచ్చే పద్ధతి ఉండవలెను.

Mr. M. Pallam Raju:

ప్ర—విర్వాటు కావలెనుకదా ?

జ—అవును.

The witness continued as follows:—

West Godavari, గోపవరం అగ్రహారం. ఇది చెరిసగం పాలుపద్ధతి. పండినా, పండకపోయినా, కాయ, పాల్లులేక ప్రశస్తమైనధాన్యం ఎండు ముదుగులతో నిమిత్తం లేకుండా, భూకంపమువచ్చినా నేను చెల్లించగలవాడను.

Mr. B. Narayanaswami Nayudu:

ప్ర—భూకంపము అని దానిలో నున్నదా? చూపించండి ?

జ—దానిలో లేదు. పద్ధతులు చెప్పుచున్నాను.

[Here the chairman admonished the witness for reading what is not contained in the document.]

The witness continued his Statement:

33 సంవత్సరములో పూర్వము Civil Court లలో ఏ అగ్రహారం అయినా Civil Court ద్వారాగాని order ద్వారాగాని రైతుకు జిరాయితీ హక్కు లభిస్తే 12 సంవత్సరములవరకు అగ్రహారం రయితు ఇష్టములోనున్నది. 1908 వ సంవత్సరమునకు పూర్వంగాని 12 సంవత్సరములు స్వంత వ్యవసాయం చేస్తేనే అని ఉన్నది. 1908 కి పూర్వంఅని ఉన్నది. 1933 వ సంవత్సరం పూర్వం 12 సంవత్సరములు Inamdar వ్యవసాయం చేసికొనిఉంటే ఆయన స్వంతవ్యవసాయం అని అంగీకరింపబడును. ఆ రీతిగా జిరాయితీ హక్కు లభిస్తే మేము ఒప్పుకుంటాము. ఎప్పుడూ వ్యవసాయం చేయక. గ్రామాన్ని నమ్ముకొని Civil Court decree పొంది ఉన్నవారికి నజరానా తీసికొని రైతుకు పట్టా ఇయ్యవలెనని మా ప్రార్థన. ఇదివరకు Civil Court decree లు ఉన్నవి. దుంపగడప అగ్రహారం ఆ గ్రామంలోవున్న గడ్డి పేరళ్లలోను, దొడ్లలోను మాకు (తమకు) హక్కు లేదని ఇచ్చిన కాగితము లున్నవి. Bhimavaram Munsif's Court లో దావాలున్నవి. 33 సంవత్సరం November కు పూర్వం దావాలు చేసినాము అని రైతులను తొలగించుటకు ప్రయత్నముచేయు గ్రామాలున్నవి. పంటపైన ప్రథమ చార్జి ఉండకూడదని మా ప్రార్థన. భూమిపైన ప్రథమ charge ఉండగా పంటపైన ప్రథమ చార్జి ఉంటే రైతుకు చాలా నష్టం. ఒక 'ఖండిక' గాని 'శివారు' గాని ప్రత్యేకంగా కర్ణం, మునసబు ఉండేదానికి, ప్రత్యేకించి మునసబుకరణం ఉన్నప్పుడు ప్రత్యేకించి పూరుగనే నిర్వచనం కావలెనని మా ప్రార్థన.

ప్ర—మీ వాఙ్మూలంలో యిచ్చినది విస్తరించి చెప్పవద్దు. మా time కూడాపోవును ?

జ—చిత్తం. Minor Inam లగురించి శాశ్వత జిరాయితీ హక్కు. గవర్నమెంటు villages లో minor inam ల పాలు పద్ధతివలన కలుగు నష్టములు వివరించినాము.

Mr. B. Narayanaswami Nayudu:

ప్ర—మీది ఏ అగ్రహారం? ఎన్ని యకరాలు ?

జ—అగ్రహారం 200 యకరాలు రాచెర్లలో. యినాందారు 1, రైతులు 50 మంది. ఈనాందారు క్షాపురం రెండు మైళ్ల దూరంలో ఉన్నాడు. కుడివరం హక్కు రైతులదే.

మాధవరం అగ్రహారం యింకొకటి. రైతులకు ఉమరకాసికి యిచ్చినారు. సుమారు 30 మంది రైతులున్నారు. అది 114 యకరాలు. యినాందారు గుంటూరు జిల్లా ఆయినకు ఇంకా కొన్నిచోట్ల అగ్రహారాలున్నవి.

Mr. Mahboob Ali Baig:

ప్ర—యినాం భూములలో ప్రవేశింపకుండా ఉండమని order యిచ్చినారన్నారు. యినాందార్లే సేద్యంచేసి యున్నారా ?

జ—లేదు. అది 500 యకరాలు. Order ఇచ్చిన తర్వాత receiverని పెట్టి యినాందార్లు చేయుచున్నారు. అది receiver ద్వారా జరుగుచున్నది. అది తగవులోనున్నది. యినాందార్లు వచ్చిన ధాన్యం తీసుకొంటారు. గుడివాడలో వున్నారు, కొందరు వుద్యోగములలోనున్నారు.

ప్ర—యినాం రైతులు 1931 వ సంవత్సరంలో లేదు అని మా వాదన.

జ—ఈ గ్రామాదులలో రైతులు లేరు. యినాందార్లే చేయుచున్నారని వాదన. ఇది కలవపూడి వారివద్ద నుండి surrender చేసికొన్నాము అని చెప్పినారు. చేయుచున్న రైతులను మానిచేయని రైతులవలన surrender చేసినట్లు దస్తావేజులు వ్రాయించుకున్నారు.

ప్ర—కౌలు. కత్తు ఏమైన వున్నదా?

జ—లేదు. Encroachmentలు గట్టు అట వేస్తే గట్లమీద పైర్లు ఇతరులకు ఇచ్చినాము అని వ్రాసినారు. భూగాణికి మాత్రం మీకు ఇచ్చినాము అని వ్రాసినారు.

ప్ర—కలవపూడివారు గుడివాడలో ఉన్నారన్నారు, ఎంతదూరము?

జ—7-8 మైళ్లు.

ప్ర—వాళ్ల వ్యవసాయం చేసినారా ఎప్పుడయినా?

జ—ఎప్పుడు యినాందార్లు చేయలేదు. 144 (section) వేయించి ఆసలు రైతులను భూమిలోనుండి వెళ్లగొట్టినారు. తగాదా జరుగుచునే ఉన్నది. ఈ రైతులుకాదు ఇంకొక రైతులు వ్యవసాయం చేయుచున్నట్లు చెప్పినారు. వారిచేత surrender దస్తావేజు వ్రాయించుకొన్నారు.

Mr. A. RANGASWAMI AYYANGAR :

Question portion of English translated into Telugu.

ప్ర—భూమికి సంవత్స రాదాయంమీద ఎంత ఇచ్చిన అది స్వాధీనం చేసుకొనవచ్చును అంటారు. ఎంత నజరానాయిస్తే బాగుండును?

జ—ఒక్క సంవత్సరం పంటయిచ్చి, నజరానాయిచ్చి తీసికోమనండి.

Mr. MAHBOOB ALI BAIG, M.L.A. :

ప్ర—ఒక్క సంవత్సరం rental ఇస్తామన్నారు. 1933 వ సంవత్సరములో ఉన్న rents ఇచ్చుటకు సమ్మతిస్తారా? Rents తగ్గించమని చెప్పుచున్నారు. కుడివరం హక్కుకు ఎన్ని వంతులు ఇస్తారు?

జ—న్యాయమని తోచినవిధముగా ఒప్పుకుంటాము.

ప్ర—10 రెట్లు ఇస్తారా!?

జ—పాలు పద్ధతి తీసివేస్తేసరి.

ప్ర—కోర్టువారు యినాందారుకు కుడివరం హక్కు ఉన్నదన్నారు. దానిలో ఎంతఇస్తారు?

జ—సంవత్సరం నజరానా యిమ్మని ఉన్నదికదా?

ప్ర—రైతుకు కుడివరం ఉన్నదంటారా? రైతు అమ్ముకుంటే యెన్నిరెట్లకు కొంటారు?

జ—వ్యవసాయం చేసుకోనేహక్కు అమ్ముకొన్న, దానికి లాభమువిమి ఉండును. వ్యవసాయం చేసికొంటేకదా. అదికూడా కుడివరంహక్కు అమ్ముకొన్న 1-2 రెట్లు ఇవ్వమన్నారు. నాకుఉన్న కుడివరంహక్కు అమ్ముకుంటే Inamdar కు శిస్తు ఇచ్చుకుంటాము. 2 రెట్లకు అమ్ముదుమండీ మేము.

[Twice the annual rental of the land]

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—కుడివరంహక్కు 2 సంవత్సరముల rental కు అమ్ముదురా? కుడివరం యినాందారుకు ఉన్న, ఈ భూములు ఎందుకు కుడివరందారు ఆ హక్కును Inamdar కు అమ్మివేయించి pass చేస్తే Inamdar కు ఎన్ని రెట్లు ఇమ్మని అంటారు?

జ—మేము అమ్మము. అవసరం అయితే 2 రెట్లకు అమ్మెదము. యినాందారు శిస్తు కట్టుకోవాలి.

Mr. A. RANGASWAMI AYYANGAR :

ప్ర—యినాందారుకు ఒక్క సంవత్సరం rental ఇస్తాము అంటారు కదా?

జ—అవును.

ప్ర—మీరు వ్యవసాయం చేసారా? స్వంతంగా చేస్తారా?

జ—మేము చేస్తాము.

[These questions were put in English and translated into Telugu.]

Mr. MAHBOOB ALI BAIG :

ప్ర—కొరటిపాడులో రైతులు 20-30 సంవత్సరముల క్రింద ఉన్న రైతులే ఇప్పుడున్నారా? అప్పుడప్పుడు మారుచున్నారా?

జ—కొందరు మారెదరు. కొందరు అట్నే ఉంటారు. హెచ్చు తీసికొన్నప్పుడు మారెదరు. విధిలేక కొందరు వెళ్లుదురు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—పంట 1st charge ఉండకూడదు అంటారా? భూమే 1st chargeగా ఉండవలెనా? అగ్రహారందారు కోర్టుకి వెళ్లవలెనంటారా? ఇది ఇద్దరికి తగాదా కదా?

జ—Decemberలో జప్తుచేస్తే చెల్లించలేదు. యినాందారుకు కాళ్లుపట్టుకొనవలెను. డబ్బు దొరకదు. పైరు జప్తుచేయుటకు హక్కువుంటే చాలా చిక్కు.

Mr. M. PALLAM RAJU :

ప్ర—ఎంత ఇవ్వవలెనో అంత జప్తుచేస్తే విమి?

జ—10 రూపాయలు బాకీ ఉంటే 100 రూపాయలది జప్తుచేయుదురు. ఒక్క భాగం జప్తుచేయుటకు వీలుండదు. పైరు జప్తు చాలా కష్టం! దానికంటె విలువగలది భూమి వున్నది. కాకపోతే కొంచెము అవకాశముండును.

ప్ర—గవర్నమెంటు వసూలు చేయుచున్నట్లే అగ్రహారందారుకి కూడా powers ఇస్తే బాగుండునంటారా?
జ—గ్రామ పంచాయతులే వసూలు చేయవలెను.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—పార్టీలేని గ్రామం ఒక్కటి అయినా చెప్పగలరా?
జ—గ్రామ పంచాయతులు వస్తేతప్ప గ్రామములు బాగుపడవు.

ప్ర—ప్రస్తుతం అనుభవంలో ప్రతి పంచాయతీలోను ఘర్షనా ఉన్నదా?
జ—పంచాయతీ విధానములో నేలోయి ఉన్నది. తగాదాలు లేనిచోట్ల సత్రములుగా జరుగుచున్నది.

ప్ర—Government వసూలు చేయుచున్నచోట్లగూడ పంచాయతీల ద్వారా వసూలు చేయవలెనంటారా?
జ—ఔను.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—మీ యినాం గ్రామంలో యకరా ఎంత ఖరీదు ఉండును?
జ—యకరా 200 to 250 ఉండును. మంచి భూములు శేరి lands 300 ఖరీదు వున్నది.

ప్ర—యినాందార్లు అమ్మిన భూములు లేదా?
జ—యినాములు బాగుచేయకుండా వున్నవాటికి ఖరీదు వుండదు. ఎవరూ అమ్మరు.

Mr. MAHBOOB ALI BAIG:

ప్ర—మాధవరం, రావెర్లలో మీకు భూమి ఉన్నదా? అవి whole Inam villages ఆ?
జ—అవును.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—లోపాయికారీ రైతుకు హక్కు ఉండవలెను అనేనా?
జ—అవును. భూమి దున్నేవానికి హక్కుండవలెను.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—గోపవరం యకరాకు 5 రూపాయల శేటు ఉన్నదా?
జ—లేదు.

The CHAIRMAN:

ప్ర—ఈ భూములు మొదలు గవర్నమెంటువారు ఇచ్చిన యినాములా, జమీందారు యిచ్చిన యినాములా మీకుతెలియునా?
జ—నాకు తెలియదు.

Witness No. 121. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Devineni Manikyam, son of Viyyanna, aged 50, agriculture, Musunoor, Nuzvid taluk, Kistna district.

The CHAIRMAN:

ప్ర—మీది జమీందారీ గ్రామమా?
జ—చిత్తం.

ప్ర—మీ జమీందారీ గ్రామం ఎవరిది?
జ—తేలప్రోలు రాజాగారి భార్యగారిది.

ప్ర—మీకు ఎంత భూమివున్నది అక్కడ?
జ—30 యకరాలలోపు వున్నది. 10 యకరాలు పల్లం, 15 యకరాలు మెరక, 5 యకరాలు జరీబు ముసునూరులో. మాకు పల్లపుశేటు రూ 7-0-0—11-5-0, 4-0-0 లుకూడా వున్నది.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఎన్ని యకరాలు యీ శేటులోనున్నది?
జ—2 యకరాలు 4 and odd లో వున్నది. 7 రూపాయల శేటు 7 యకరాలున్నది. రూ 11-5-0 లు శేటులో 1 యకరావున్నది.

The CHAIRMAN :

ప్ర—మీ భూములకు రేటు ఎంత ?
జ—రూ 1-4-0 లు.

ప్ర—జరీబుకు ?
జ—రూ 31-1-0, 5-10-0, 6-0-0 ఒక రేటు.

ప్ర—5 యకరాల జరీబుకు యిన్ని రేట్లు చెల్లించుచున్నారా ?
జ—ఔను.

The ZAMINDAR OF MIRZAPURAM :

31-1-0 రేటున 5 యకరాలు 25-4-0 రేటున 2·50 యకరములు, జరీబు సాగుకు రూ 5-10-0 రేటు వున్నది. యకరములు 1·70 రూ 6-0-0 లు రేటువున్నది 41 cents కు.

The CHAIRMAN :

ప్ర—పల్లపు భూమికి నీళ్లు ఎట్లావచ్చును ?
జ—చెరువు వర్షాధారం.

ప్ర—మీరు చెప్పిన రేట్లు యెల్లప్పుడు ఒకేమోస్తరుగా వున్నవా ?
జ—పూర్వం తక్కువవున్నవి. జరీబు రేట్లు తక్కువగా వున్నవి. 16 ఫసలీలో వ్రాయించుకొన్న ముచ్చిలికానుబట్టి జరీబు రేటు తక్కువవున్నట్లు కనబడును. రూ 7-8-6 లు రేటువున్నది. అది రూ 11-5-0 లు చేసినారు. రూ 18-12-0 లు వున్నదానిని రూ 22-4-0 లు చేసినారు. రూ 20 లు చిల్లర వున్నదానిని రూ 31-4-0 లు చేసినారు. 31 ఫసలీలో చేసినారు యెక్కువ.

The CHAIRMAN :

ప్ర—గ్రామమొత్తంమీద యెంత శిస్తు ఇప్పుడు ?
జ—రూ 13,558-8-9 లు.

ప్ర—25 సంవత్సరంలో యెంత శిస్తు ?
జ—రూ 11,600 లు Permanent Settlement time లో రూ 2,222-9-9 లు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—అప్పటికి భూమి యెంతవున్నదో చెప్పగలరా ?
జ—(No answer.)

The CHAIRMAN :

ప్ర—మీ చెరువులు బాగావున్నవా ?
జ—లేదు. 10 సంవత్సరములనుంచి అన్నింటికి మరమ్మతులేదు. 20 సంవత్సరములనుండి ఒక్కదానికిలేదు. జరీబు చెర్వు, పల్లం చెరువు పెద్ద చెరువులోనుండి 3 చెరువులకు supply అగును. ప్రత్యేకంగా ఒక కుంటవున్నది పల్లమునకు జరీబుకు separate గా చెరువువున్నది. దానికి 20 సంవత్సరములనుంచి మరమ్మతు లేదు.

ప్ర—ఈ చెరువులు అన్నింటికి మరమ్మతులేదా ?
జ—పల్లం చెరువుక్రింద మరమ్మతులేదు.

ప్ర—మిగిలిన చెరువుకు ?
జ—పెద్దచెరువు 1 టి, దానినుండి supply అయ్యే చెరువులు 3, దానికి అప్పుడప్పుడు కొద్దిగా మరమ్మతు చేయుచున్నారు.

ప్ర—మీ యెస్టేటులో remission లు వున్నవా ?
జ—పట్టాలో షరతులున్నవిగాని జరుగుటలేదు. 45 ఫసలీలో కుంటపోయినదిగాని remission ఈయలేదు. కొందరిపైన దావాలుచేసినారు. remission యిప్పించమని అర్జీలు పెట్టినాము. కొన్ని దావాలు చేసినారు. ఉద్యోగస్థులు పండినట్లు వ్రాయుటవలన remission ఇయ్యలేదు. 16 ఫసలీ లగాయతు 20 ఫసలీ వరకు వ్రాయించిన registered ముచ్చిలికా files శిస్తు జాస్తీ అయినట్లు వానివలన కనపడును. (Files records.)

ప్ర—గ్రామ సమూదాయపు భూములున్నవా ?
జ—ఉన్నవి. అరణ్యప్రదేశములు, బీళ్లువున్నవి, డొంకలున్నవి.

ప్ర—అవి ఏమిఅయినవి ?
జ—అవి సాగులో కల్సిపోయినవి. కొన్ని జమీందారుగారు ఇండ్లకు అద్దెకుయిచ్చినారు. దానిలో ఇండ్లు కట్టుకొన్నారు, అవి రైతు స్వాధీనములో కొన్ని వున్నవి.

ప్ర—అరణ్యం సంగతి యేమైన చెప్పెదరా ?
జ—రామచంద్రఅప్పారావుగారి time లో పూర్వము అరణ్యంలోనికి పశువురాకుండావున్నట్లు యేమీ లేదు. వారు కొన్ని చార్జీలుపెట్టినారు, వారికి జయముకలుగలేదు. 1908 లో చనిపోయినారు.

ప్ర—వాటినిగురించి Judgment లో వ్రాసినారా? పుల్లరి వసూలుచేసినట్లు దానిలో బుజావుకాలేదా?

జ—Civil nature క్రింద కొట్టివేసినారు. 1909 లో వారి కుమారులు నారయాప్పారావుగారు రైతులను పిలిపించి Reserve లో కొంత భూమిని విడగొట్టునట్లు యేర్పాటుచేసి పశువులమేతకు యేర్పాటుచేసి unreserved లో కలప తెచ్చుకొనేటట్లు యేర్పాటుచేసినారు. వారి తమ్ముడు రద్దుచేయుటకు దావావేసినారు. 1919 లో దావావేస్తే అది రద్దుఅయినది. మాకు హక్కులేనట్లు స్థిరపడినది. Appeal చేసినాము. తేల్రపోలు రాజాగారు కొన్నారు. అప్పీలువదలుకున్నాము. లేనిపరతులు పెట్టించి ముచ్చిలికాలు మాచేత వ్రాయించుకొన్నారు. వ్రాసి యివ్వకపోతే నిర్బంధపెట్టి వ్రాయించుకొన్నారు. (Files copy of charges, etc.)

Mr. MAHABOOB ALI BAIG:

ప్ర—ఇప్పుడు చెట్లు కొట్టుకొంటున్నారా అడిగి?

జ—చెట్లు అడిగితే ఇవ్వడం కలదు. ఇవ్వకపోవడం కలదు. Unreserved forest reserve చేసినారు అన్నారు. Unreserved లో సుమారు 150 యకరాలున్నది. reserve లో రెండువేల యకరాలున్నవి.

ప్ర—ఈ 150 యకరాలు పశువులువెళ్లుటకు కట్టె, కంపకు చాలునుకదా?

జ—చాలదు.

ప్ర—మీ యూరు అరణ్యం యెంత? 200 యకరాలు అరణ్యం చాలదంటారా?

జ—చాలదు. రెండు వేలు జనాభా గ్రామానికి వ్యవసాయానిబట్టిగాని జనాభానుబట్టికాదు అరణ్యం కావలసినది.

ప్ర—సాగుచేసే భూమి యెంత?

జ—రెండు వేల యకరాలు.

ప్ర—అటువంటి గ్రామానికి యెన్ని వందల యకరాల అరణ్యం వుండాలి?

జ—రెండు వేల యకరాలయినా చాలదు. (Files documents.) Survey చేయించినారు. మాచేత ఒక అర్జి వ్రాయించుకొన్నారు. దాని నకలు దాఖలుచేయుచున్నాను. (Files copy.) 31 ఫసలీకి యిచ్చిన పట్టాలకు 36 లో యిచ్చిన పట్టాలకు షరతులు తేడా వున్నవి. నల్లచెరువు, ముసునూరిచెరువు, చింతలపల్లి పొలిమేర. ఆ భూములు చింతలపల్లి రైతులు సేద్యంచేసినారు. మేము అర్జీ యిచ్చుకొన్నాము. తేల్రప్రోలు రాజాగారికి; వారు action తీసికొనలేదు. ముసునూరిలో మేక, గొర్రె మందలున్నవి. మూడు వందల రూపాయల "వెట్టి పెంట" కట్టాలి. మేపుకొనుటకు అరణ్యంలో మేపుకొనుటకు యివ్వాలి. సంవత్సరానికి 6 యేటపోతులు, వాళ్ల జీవాలు తీసికొనివెళ్లి 300 రూపాయల ఖరీదుగల వెట్టిపెంట కట్టాలి. పందుం ధాన్యం మాత్రమే రాజాగారిస్తారు. ఇవి అరణ్యంలో మేసినందుకు "పుల్లరి" తీసికోరు.

తాళ్లవిల్లిపాడు అగ్రహారం దానిలో మేపుకొందురు. పుల్లరి యిస్తాము. పుల్లరి తీసివేయవలెనని గొల్లలు అర్జీయిచ్చుకొన్నారు. అది దాఖలుచేసినాను.

The ZAMINDAR OF MIRZAPURAM:

చెరువు భూమి కట్టక్రిందవున్న భూమి రెండు యకరాలు రూ 1,200 లు నజరానాపుచ్చుకొని బంజరు భూమి పట్టాకుయిచ్చినారు. మరమ్మతులు కావలసినప్పుడు చేయరు. రైతుకు యిబ్బందిగానుండి నివేశనస్థలంలో యిల్లు కట్టుకుంటే తీసివేయవలెనని Notice ఇచ్చినారు. రూ 200—300 లు అతను పన్ను చెల్లించును. Permission లేకుండా కట్టుకున్నాడు. ఒకప్పుడు కట్టుకోమంటారు, ఒకప్పుడు వద్దు అంటారు.

The CHAIRMAN:

ప్ర—ఏమి ఇల్లు కట్టుకున్నాడు?

జ—తాటియాకు ఇల్లు కట్టుకున్నాడు, క్రైస్తవుడు. నేను కమ్మను (Files records) చెరువులో ఒడ్డు భూములు సాగుకు యిచ్చుటకు వీలులేదనివ్రాసికొన్నాము. అవి నీటిపడక భూములు. రెండు చెరువులలో అట్లు యిచ్చినారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఇచ్చినట్లు కాగితములు ఏమైనా వున్నావా? Record ఏమైనా వున్నదా?

జ—అవి చెరువులో పట్టాలు, దానిలో చెరువు "లోతట్టు భూమి" అని కనబడును. నల్లచెరువులోతట్టు పడకభూమి లోతట్టు అంతా చెరువు గర్భభూమి. 1920 లో Survey చేయించినారు నారయప్పారావుగారు. ఆ దరిమిలా 45 ఫసలీలో తేల్రప్రోలు రాజాగారు Survey చేయించినారు. రూ 1-4-0 లు వున్న భూములు రూ 11-5-0, 11-5-0 వున్నవి రూ 25-4-0 లు యెక్కువచేసినారు. రైతు పట్టా పుచ్చుకొనకపోతే పట్టా tender చేసినారు. B Form క్రింద పెట్టినారు.

ప్ర—అది యెప్పుడు B Form లో చేర్చినది?

జ—45 ఫసలీలో దాసరి వెంకటసుబ్బయ్య భూమి.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—శిస్తు యెక్కువ అయినదా?

జ—రూ 1-4-0 11-5-0 లు అయినది. 11-5-0 25-4-0 చేసినారు. జమీందారుగా కోకదావాలో ప్రతివాదిని arrest చేసి సొమ్ము వసూలుచేసినారు.

ప్ర—5.33 ఎకరాలు కల్లం భూమి రూ 240 లకు వేలమువేసి Estate వారు స్వాధీనంచేసికొన్నారు. పట్టా transfer చేయించమంటే చేయలేదు. (Files documents.)

ప్ర—47 ఫసలీకి 67 cent లకు ఆ రేటు యిప్పుడు 1 యకరాకి యెక్కువ వున్నదికదా?
జ—నాకు తెలియదు. పూర్వం యేమివున్నదో నాకు తెలియదు.
ప్ర—ఇదివరకువున్న రేటు 67 cent లకుకదా?
జ—నాకు తెలియదు.
ప్ర—45 ఫసలీకి ఖర్తుచేసిన రేటు యకరాకు మీరు ఆక్షేపణచేసినారా?
జ—లేదు. రైతువారీ అని ఆక్షేపణచేసినామో నాకు తెలియదు.
ప్ర—మీ గ్రామంలో యకరా ధర యెట్లున్నది?
జ—యకరా రూ 400 లు జరీబు పల్లం, రూ 400 లు మెరక 50—40
ప్ర—మీరు Estate వారు చెరువుక్రింద 2 యకరాలు 1,200 కు అమ్మినారన్నారు, ఏ సంవత్సరం అమ్మినారు?
జ—నాకు తెలియదు. సుమారు 36, 37 ఫసలీలలో.
ప్ర—యకరా రూ 600 లకు అమ్మినారా?
జ—అవును.
ప్ర—అది దేనికి ఉపయోగం?
జ—పల్లం.
ప్ర—అది Estate వారి భూమికాదా?
జ—అది రైతు భూమి కాదు.
ప్ర—చెరువుగర్భం ఆక్రమించుకున్నారని ముసునూరు గ్రామం చెరువు పడక అని వున్నదా?
జ—చెరువు పూడిపోవడంవలన అది అయినది. అది Estate వారి records లో వున్నది. మా పెద్దల వలన నాకు తెలిసినది. నాకు స్వయంగా తెలియదు. నేను యెరిగినప్పటికి చెరువు పూడిపోయినది. నాకు తెలియనప్పటికి చెరువు పూడిపోయినది. చెరువు క్రమేణా పూడినది.

THE ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—ఇప్పుడు చెరువుక్రిందవున్నదా?
జ—600 యకరాలు వ్యవసాయం యయినది.
ప్ర—పడక గర్భం యెంత?
జ—నాకు తెలియదు.

MR. M. PALLAM RAJU:

ప్ర—పూర్వం 500 యకరాలుండేదా?
జ—అవును.

MR. V. V. JOGIAH PANTULU:

ప్ర—600 రూపాయలు వున్నప్పుడు ధాన్యం ధర యెట్లున్నది?
జ—100 రూపాయల ధర వున్నది, 10 బస్తాల పుట్టి రూ 100 లు వున్నది.

MR. A. RANGASWAMI AYYANGAR:

ప్ర—చెరువు పడక భూమి మీ గ్రామస్థులే అమరకానికి పుచ్చుకున్నారా? ఇతర గ్రామంవారు పుచ్చుకున్నారా?
జ—మా గ్రామస్థులకు కొంత యిచ్చినారు.
ప్ర—మీ గ్రామస్థులు దానికి అభ్యంతరంపెట్టినారా?
జ—మేము అభ్యంతరపెట్టినాముగాని వారు వినలేదు. రాజాగారు యిచ్చినారు. మేము వేస్తాము అన్నారు.

MR. M. PALLAM RAJU:

ప్ర—మీరె జమీందారుగారికి దాని విషయంలో petition పెట్టినారా?
జ—పెట్టినాము.

THE ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—కలెక్టరుగారికి petition పెట్టినారా?
జ—లేదు.
ప్ర—కలెక్టరుగారికి యెందుకు యివ్వలేదు?
జ—జమీందారుగారికి భయపడి యివ్వలేదు.

MR. A. RANGASWAMI AYYANGAR:

ప్ర—అమరకంచేయుటకు మీ అభ్యంతరమేమి?
జ—పైరు మునిగిపోవునని చెరువు Tank Bed తెగ గొట్టివేయుదురు. అది upland గ్రామం గవర్నమెంటు గ్రామాల రేటు ప్రకారం వుండవలెనని మా ప్రార్థన. చెరువుల మరమ్మతులుకూడ గవర్నమెంటువారే చేస్తే బాగుండును.

Witness No. 122. **Rajahmundry.** **21st January 1938.**

Oral evidence of Mr. D. Narayanaraju, son of Chella Singh, aged 30, Congress Propagandist, Nuzvid.

Questioned by the Chairman, he narrated as follows :

నేను తుని Taluk ముఖాసా గ్రామాలు తిరిగినాను. Tuni taluk ముఖాసా villages District Congress తరపున visit చేయుచున్నాను. కొండపర్వ ముఖాసా, సుమారు 10 గ్రామాల తరపున ముఖాసా గ్రామాల తరపున సాక్ష్యం ఇచ్చుటకు వచ్చినాను. Tuni తాలూకాలో 10 ముఖాసా గ్రామాల తరపున సాక్ష్యం యిచ్చుటకు వచ్చినాను. మాది Nuzvid. నేను information gather చేసినాను. District Congress వారు నన్ను నియమించినారు. రైతులు ప్రభుత్వాధికారులనుగాని ఉద్యోగస్తులనుగాని చూడనందువలన వారికి చెప్పుటకు శక్తిలేదు. గనుక వారిని కనుగొనివచ్చినాను. 2, 3 రోజులుండి వాళ్ల సంగతులు కనుక్కొన్నాను. వారి statement లే తీసికొనివచ్చినది. నావద్ద 10 గ్రామాల statement లు వున్నవి. తుమ్మగూడెం, జనార్ధనవరం, మర్లపాలెం, పోలవరం, పోతనపల్లి అనే గంటిపాడు, బూరుగగూడెం, కొత్తగూడెం చాట్రాయి.

Questioned by the Zamindar of Mirzapuram, he stated :

Statement లు గ్రామస్తులు చెప్పుకుంటే మేము వ్రాసికొన్నవి. గ్రామస్తులు authority quote చేసి వారు చెప్పుచూ ఉంటే నేను వ్రాసికొన్నాను. వారిని represent చేయమని నన్ను కోరినారు.

Mr. Mahaboob Ali Baig :

ప్ర—ఈ statement ల మీద వారెందుకు సంతకములు పెట్టలేదు ?

జ—దానికి ఒప్పుదలయి ఉంటే నేను వ్రాసికొన్నాను. Letter of authority ఇచ్చినారు. కొండపర్వలో రైతులమీద "సమ్మెరి" దావాలు వేసినారు.

The Chairman :

ప్ర—మీరు పోయి విచారించి statement వ్రాసినాము అన్నారు ?

జ—నా వ్రాతతో వ్రాసినాను. వారికి చదువు రాదు. ఆ వూళ్లో చదువుకొన్నవాళ్లు లేరు. మునసబు, కరణం, ముఖాసాదార్లకు అనుకూలంగా వున్నారు. అంతా వ్రాసి తరువాత వాళ్లసంతకం చేయించలేదు. వేరే letter of authority వేరే కాగితం వ్రాసికొన్నాను. ఈ విధంగా సరిపోవును అని నేను అనుకొన్నాను. Evidence సంగతి ఎవరిని అయినా కనుక్కోవలెను. వెళ్లినాము చూసినాము కదా అని కాగితములు వ్రాసికొని వచ్చినాను. (The chairman remarked " This is not a correct procedure. We take your papers for what they are worth." Please give all the papers.) The witness continued : కొండపర్వలో ప్రస్తుతం జరుగుచున్న విధానం 39 మందిమీద, వారి భూమికి పట్టాలు లేవు. రశీదులు లేవు. భూమి మాది అని చెప్పుకొనుటకు వీలులేదు. భూమికి పట్టాలు సక్రమమైన రశీదులు ఇవ్వాలి అని కోరితే నిరాకరించి వెంటనే 39 మందిమీద దావా దాఖలుచేసినారు. వెంటనే పంటను మార్చుకొనకుండా Injunction notice చేయించినారు. పంట యావత్తు Injunction చేయించినారు. ఈ సాక్ష్యం సరిపోవునని అనుకున్నాను. ఆ గ్రామం పాలుపద్ధతిమీద అసలు భూములులేవని 1910 లో గ్రామ కరణంగారి ద్వారా account వ్రాయించి సంతకం చేయించి వారు జిల్లా Collector గారివద్ద దాఖలుచేసిన record ఇది పాలు పద్ధతులమీద ఇప్పుడు చెప్పుచున్నారు. ఎల్లప్పుడు division of produce రావలెనని Injunction చేయించినారు.

The chairman said : మీకు time ఇస్తాను. ఆ గ్రామంవారు ఎవరయినా వచ్చేటట్టు చేయవలెను. మీకు time ఇస్తాను. Time పాడు తప్ప ఇంక ఏమి లాభంలేదని చెప్పుచున్నాను.

The witness continued.—Road cess account of 1310 ఫసలీ చాట్రాతి వెంకటసుబ్బారావుగారు వ్రాసినది. గ్రామములో పుల్లరి ఉన్నదని, కట్టె కంపతెచ్చుకొనుటకు fees ఉన్నవని Tahsildar గారివద్ద petition దాఖలుచేసినారు. పుల్లరి లేదు. కట్టె కంప ఊరకే తెచ్చుకొనుచున్నారని గ్రామ కరణంచేత వ్రాయించినాము. (The chairman said "కమిటీవారికి సంగతులు తెలియవలెనంటే యీ సంగతులు వ్రాసినవారిని ఎవరిచేతనయినా సాక్ష్యం ఇప్పించవలెను.") The witness continued : వెట్టి చాకిరీలు. వెట్టి వెంట కట్టించుకొనుట. జుల్మానాలువేయుట అన్ని విచారించినాను. Bezwada Sub-Collector గారు స్వయంగావచ్చి విచారించినారు. ఇదే petition నేను స్వయంగా చూచిన సంగతులు ఇవి. తిరువూరు తాలూకా ముఖాసా villages 10. Sub-Collector గారు రైతుల statements తీసికొన్నారు. విచారణ పూర్తి అగునది. Sub-Collector గారు statement తీసికొన్నారు. District Collector గారు విచారించలేదు.

Mr. Mahaboob Ali Baig :

ప్ర—District Collector గారు వచ్చి విచారణ చేశారా?

జ—లేదు. Sub-Collector గారు అందరివద్ద Statements తీసికొన్నారు. విచారించినారు. నేను petition 3 నెలలై దాఖలుచేసినాను. September 1937 లో Bezwada Sub-Collector గారివద్ద petition దాఖలు చేసినాను.

ప్ర—మీరు పోయి **statements** తీసికొనక పూర్వం **petition** ఇచ్చి ఉన్నారా వారు?

జ—వారి **petition** కాకుండా నేనుకూడా **petition** దాఖలు చేసినాను. రైతులు జిల్లా Congress సంఘంవారికి యిచ్చిన petition మీద నేను వెళ్లి విచారణచేసి statements తీసికొని Collector వద్ద ఆ petition లు పెట్టినాను. Collector గారువచ్చి విచారించినారు. అది ఏమి అయినదో నాకు తెలియదు. విచారణ చేసినప్పుడు నేను వున్నాను. చాత్రాయిలో, కొండపర్వలో విచారించినప్పుడు నేనున్నాను. "వెట్టి వెంట" కట్టించుకొనుచున్నారా అని విచారణ చేసినారు. ముఖాసాదారు భూమి వెట్టిగా పశువులె నాగళ్లుపెట్టి పనిచేయుట (2) గొర్రె పోతు నాగలికి పుచ్చుకొనుచున్నారా అని అడిగినారు. ఈ భూమిమీది అనిచెప్పుటకు ఆధారం వున్నదా అని అడిగినారు. "మాకు పోడుయిస్తే సేద్యం చేసుకొంటాము" అని చెప్పినారు. లోగడ శిస్తులు రేట్లు తక్కువగా నున్నవి. తరువాత హెచ్చుచేసి వసూలుచేయుచున్నారు. "మా గ్రామం Survey కాలేదు. యకరాకి 10 యకరాలని చెప్పి శిస్తు తీసికొంటారు" అని చెప్పినాము. శిస్తు యిస్తే మళ్ల వసూలుచేయుట వున్నదని చెప్పినారు. పశువులకు దివాణానికి తీసికొని పోవుట వున్నదని చెప్పినారు. ఈ సంగతు లన్ని record చేసినారు. Records Sub-Collector వారివద్ద నున్నవి.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—Deputy Tahsildar గారివద్ద case లు వున్నవా?

జ—కొండపర్వ విషయంలో కేసులున్నవి.

ప్ర—ఎవరాయన?

జ—కొండపర్వ ముఖాసాదారు "గొట్టిపూండ్ల బాపయ్య".

ప్ర—ఎవరు Deputy Tahsildar గారివద్ద కేసుపెట్టినారు?

జ—ముఖాసాదారే Cattle trespass case పెట్టినారు. అది pending లో వున్నది. 29 మంది రైతులు మీద పెట్టినారు. నెల రోజులుపైన అయినది.

ప్ర—రైతులు ముఖాసాదారుని boycott చేసినారా? చాకలివాళ్ల చాకలిపని చేయకుండాను, విపనిచేయువారు ఆ పని చేయకుండాకూడా?

జ—అబద్ధం.

ప్ర—శిస్తులు యివ్వవద్దు అని ప్రచారం చేయడం లేదా?

జ—లేదు. రశీదులు యిస్తే శిస్తులు ఇమ్మని చెప్పినాము. శిస్తులు ఒక్కసారి యిస్తే మళ్ల తీసికొనుచున్నారని రైతులు ఫిర్యాదు చేయుచున్నారు. Division of the produce అని ముఖాసాదారుగారు అనుచున్నారు. మేము డబ్బురూపకంగా యిస్తామని వారు చెప్పుచున్నారు.

ప్ర—ముఖాసాదారు ఒక్కరేగా?

జ—ఔను.

ప్ర—ముఖాసాదారు భయపడి లేచిపోలేదా?

జ—4, 5 సంవత్సరాల పూర్వం రైతును కొట్టితే ఆ యూరునుంచి ఆ రైతే వెళ్లిపోయినాడు.

ప్ర—మీ రెంత కాలము నుండి ప్రచారం చేయుచున్నారు.

జ—4, 5 మాసములనుండి.

ప్ర—ఏ నెలనుంచి.

జ—September అంతా Congress సభ్యులను చేర్పించమని అన్నారు. Question వచ్చినదానికి మునుపే రెండు నెలలు మునుపునుండి ప్రచారం చేయుచున్నాను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఏమైనా వున్నదా చెప్పేది?

జ—కొండపర్వ విషయంలో వారు చేయుచున్న సంగతులు దాఖలుచేసినాను. సంగతులన్ని Collector గారిదగ్గర చెప్పినాము.

THE CHAIRMAN :

ప్ర—Collector గారు స్వయంగా చూసినారా?

జ—Deputy Tasildar గారివద్దకు Sub-Collector గారు పంపినారు విచారించమని. Deputy Tahsildar గారు విచారించి Sub-Collector గారికి పంపినారు. Tiruvur Tahsildar విచారణ చేసినప్పుడు "రైతులు ఎవ్వరు పెద్ద రైతులుకారు. మీరు వ్యవసాయపు కూలీలు. రాజుగారికి వెట్టి వెంట కట్టాలి. తన్నినా పూరకొనవలెను" అని చెప్పినారు. రైతులు భయపడి జిల్లా కలెక్టరుకు Revenue మంత్రికి Telegram యిచ్చినారు. Tiruvur Tahsildar గారు ముఖాసాదారు influence కు లోనైనారని telegram ఇచ్చినామని చెప్పినారు. ఆ కోపం చొప్పున వారు case లో బలములేక పోయినా శిక్షచేయుదురని transfer చేసినారు. Bezwada Sub-Magistrate గారు విచారణ చేయుదురు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—మీకు భూమి వున్నదా?

జ—లేదు.

ప్ర—మీ వృత్తి ఏమి?

జ—లోగడ cycles, gramophones, watches తెప్పించి అమ్మే dealer ను. నేను active గా పని చేయుచున్నానుగాను shops జరుగుటలేదు. ఆ shop పెట్టి అమ్ముచున్నాను.

ప్ర—ముఖాసాలకు పోయి విచారణ ఎవరి తరఫున చేసినారు?

జ—Agrarian Committee లో నన్ను ఒక్కడనుగా ఏర్పాటు చేసినారు. Tiruvur Tq. Agrarian Committee లో పెట్టినారు. November 20th న resolution pass చేసినారు. ముఖాసా villages లో రైతులను నిర్బంధపెట్టుచున్నారు గనుక వెంటనే విచారణచేసి తగుమైన సంజాయిషీ కలెక్టరుకు ఇయ్యవలెనని నన్ను నూకల వీరరాఘవయ్యగారిని వేసినారు. నేను దాఖలుచేసిన అర్జీలు ముఖాసాలో స్వయంగా తీసికొన్నాను. తిరువూరు taluk కు నేను ఒక్కడనే వెళ్లినాను. నేను ఆ గ్రామాలకు వెళ్లి చేయు ప్రచారము జమీందారుగారికి ముఖాసాదారుగారికి గిట్టలేదు. సక్రమమైన రశీదు యిస్తేనే శిస్తు ఇమ్మని ప్రచారము చేసినాను.

ప్ర—కొండపర్వలో ముఖాసాదారు ఇంటికి చాకలివాడు, పాలేరు, ఇంటి నౌకరు రాకుండా boycott చేసినారా? ఈ విషయం ముఖాసాదారు district officer లకు petition పెట్టుకున్నారు కదా?

జ—నాకు యే district officer కూడా కొండపర్వ వెళ్లకూడదని Prohibitory Order యివ్వలేదు. Oral గా చెప్పలేదు.

ప్ర—అందరు ముఖాసాదారుని boycott చేసినారని తెలియునా?

జ—వారు తక్కువ కూలి అనగా రూ. 0-0-9 కూలి యిచ్చుచున్నారు. ఎక్కువ ఇవ్వనన్నారు. విస్సన్నపేటకు వెళ్లి జీవనం చేయుచున్నారు. వేరుశనగ, తంగేడుచెక్క కొట్టి రూ. 0-6-0 సంపాదించుచున్నారు. ఆ కూలి ఇస్తే ముఖాసాదారుగారివద్ద పనిచేయుటకు సిద్ధంగా వున్నామని చెప్పుచున్నారు.

ప్ర—కొండపర్వ ముఖాసాదారు యేలూరునుండి 14 మందిని తెచ్చి పెట్టుకున్నారుకదా?

జ—యేలూరునుండి Rowdy లను తెచ్చిపెట్టుకున్నారు. Rowdy ఒకడు కోమటిని పట్టుకుని కోడిగుడ్డు వున్నదా అంటే, కోమటివాడు కోడిగుడ్లు ఎట్లుంచునంటే "రక్తం వచ్చునట్లు కొట్టినాడు." అది కలెక్టరుగారితో చెప్పినాము. Circle Inspector గారు warning ఇచ్చినారు. నాయెదురుగుండా Circle Inspector గారు ముఖాసాదారుకి warning ఇచ్చినారు. ఈ సంవత్సరం అయినా పొగాకు వేసినారు. పొగతోటలు వేసినారు ముఖాసాదారుగారు. 7, 8 జరీబు తోటలు నూతులలో నీరులేక 2 మాత్రం తోటలు వేయలేదు. Boycott చేయలేదు.

ప్ర—ఆ గ్రామంలో boycott చేయలేదా?

జ—లేదు.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—ఎప్పటినుండి ఎక్కువ కూలి అడుగుచున్నారు?

జ—లోగడ 2, 3 సంవత్సరములనుండి అడిగినారట. వారు ఇంకొక చోటికివెళ్లి పనిచేసికొంటే వారి "పాదిరీ" గారిని పిలిపించి వారిచేత భయపెట్టించి పనిచేయించుకొనుచున్నారు. ఇది 2nd time, 3rd time. ఇది third time boycott. "మమ్ములను ఇండ్లు పీకుకొని వెళ్లి పొమ్మ"నుచున్నారంటే ఇతర గ్రామములలో వున్న ట్లే [కూలి] అడగవలెను అని చెప్పినాము. 3 సంవత్సరముల క్రితం ఏమో "strike" లు కలెక్టరువద్ద petition.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—మీరేమైనా చెప్పినారా?

జ—తక్కిన గ్రామములలో యిచ్చినట్లే ఇస్తే మీరు ఇక్కడనే పనిచేసుకొనవలెనని చెప్పినాము.

ప్ర—వారు ఇస్తాను అంటున్నారు కదా మీరు ఏమన్నారు?

జ—తక్కువ కూలికి వెళ్లమని చెప్పలేదు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—కూలి జాస్తి ఇస్తేగాని వెళ్లవద్దు అని చెప్పలేదా?

జ—మీకు ఇష్టమైతే వెళ్లవలెను లేకపోతే వద్దు అని చెప్పినాను. జాస్తీ ఇస్తేగాని వెళ్లవద్దు అని నేను చెప్పలేదు.

Mr. B. NARAYANASWAMI NAYUDU :

ప్ర—వాళ్ళు కూలికి వెళ్లుట ఇష్టమా కష్టమా?

జ—సరియైన కూలియిస్తే వాళ్లు వెళ్లుట నాకు ఇష్టమే.

ప్ర—మీకు ఆస్తి ఎంత వున్నది?

జ—వ్యాపారంవలన రోజుకు రూ 3, 4 లు వచ్చును.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—Tahsildar గారు వెట్టిచాకిరీ చేయవలెనన్నప్పుడు మీరున్నారా?

జ—నేనున్న మేకల రాములు అట్లు చెప్పుచున్నప్పుడు దగ్గరనే వున్నాము. వానికి వుయ్యూరు estate లో భూమి ఉన్నది.

ప్ర—భూమి మొత్తంమీద వున్నదా? వానికా?
జ—ఉన్నదనే చెప్పినాడు. సేద్యం చేయుటలేదు. బీడుగా వుంచుకొనుచున్నానని చెప్పినాడు.

ప్ర—మీరు సాధారణంగా ఎన్ని రోజులు ప్రచారంమీద తిరిగెదరు?
జ—20 days in the month.

ప్ర—Shop లో ఎవరయినా వున్నారా?
జ—మా uncle, నేనున్ను వ్యాపారం చేయుదుము. Joint family గా వున్నాము.

ప్ర—మీరు చెప్పిన సంగతులు అన్ని స్వయంగా కనుక్కొనివచ్చి చెప్పినవేనా?
జ—రైతులు రాలేని స్థితిలో నున్నారు. నేను కనుక్కొని చెప్పినాను.

ప్ర—కొండపర్వ రైతులు Bezwada వచ్చినారు. వారిని మీరు వెంటపెట్టుకుని Bezwada-Nuzvid వచ్చినారా? ఒక్కరినయినా తీసికొనిరాలేక పోయినారా ఇక్కడికి?
జ—ఒక్కసారి బందరు వెళ్లినాము. Nuzvid నడిచివచ్చినారు.

ప్ర—Sub-Collector గారివద్ద విచారణలో నున్నదా?
జ—విచారణలోనున్నది.

Mr. B. NARAYANASWAMI NAYUDU:

ప్ర—రైతులకు యీ 10 ముఖాసాలలో "పేచి" అన్న మాట?
జ—రైతులకు కష్టంగా వున్నది. యీ 10 ముఖాసాలలోనే కాదు. ఇంకా చాలా చోట్ల వున్నది.

ప్ర—శిస్తును ఇవ్వవద్దు అని మీరు చెప్పలేదా?
జ—నేను చెప్పలేదు. వారు వ్యాజ్యం వేసినారు. కోర్టులో దావా జరుగుచున్నది. Division of produce అని వారు చెప్పుచున్నారు. ఇంతరేటు అని వీరు చెప్పుచున్నారు. "ఇచ్చారా లేదా" అని నేను కనుక్కొనలేదు. నిన్నటి రోజునకూడా వాయిదా జరిగివుండును.

ప్ర—ఇప్పుడుకూడా కొండపర్వ వెళ్లుచున్నారా ప్రభో దానికి?
జ—లేదు.

ప్ర—మానివేసినారన్న మాట?
జ—తక్కిన గ్రామాలకు వెళ్లుచున్నాను.

ప్ర—మీకు ఎప్పుడూకూడ Government officer ల మీద Tahsildar మీద Police Sub-Inspector మీద Collector కు D.S.P. కి మామూలుగా అర్జీలు పెట్టుటయే మీకు పనికదా?
జ—నేను ఎప్పుడూ చేయలేదు. దానికి "Anti-Corruption Committee" అని Nuzvid లో వున్నది. వారు చేయుచున్నారు.

Mr. M. PALLAM RAJU:

ప్ర—మీరు September నుండి కూడా Congress ప్రచారం చేయుచున్నప్పుడు తెల్సికొన్నారా? మీరు కాంగ్రెసు పని చేయుచున్నారా?
జ—నేను కాంగ్రెసులో చేరి చురుకుగా పనిచేయుచున్నాను.

ప్ర—ఈ వ్యవహారం చూస్తూ యీ statements తీసికొన్నారా?
జ—ఔను. ఉద్యోగస్థులు ఏమయినా చేసినారంటే Anti-Corruption Committee కి తెలియజేయుదును.

ప్ర—మీరు Agrarian Committee లో పనిచేయుచున్నారా?
జ—ఔను.

The CHAIRMAN:

ప్ర—శిస్తుకు దావా వేసినారా?
జ—ముఖాసాదారుగారు 2 నెలల్క్రింద division of produce కు వ్యాజ్యం వేసినారు.

ప్ర—Produce కూడ శిస్తే అని పండిన పంటలో భాగము రావలెనని వ్యాజ్యం వేసినారన్నారా?
జ—39 మందిమీద వేసినారు.

ప్ర—వాళ్లేమన్నారు;
జ—List 4-5 కట్టుచున్నామని Revenue Inspector గారితో చెప్పినారు. Sub-Collector గారివద్ద దాఖలు చేసినాము కాగితాలు.

ప్ర—మీ Congress Committee వారు పన్నులు ఇవ్వవద్దని resolution pass చేసినారా?
జ—లేదు. Resolution Congress వారు pass చేయలేదు. Provincial Congress Committee గాని ఎవ్వరు అయినాగాని శిస్తులు యివ్వవద్దని ప్రబోధించుటకు అధికారం యివ్వలేదు.

ప్ర—అట్టి ప్రచారముపైనుండి అధికారంలేకుండా చేయరుకదా?
జ—ఔను.

ప్ర—రశీదులు యిస్తేగాని పన్ను యివ్వకూడదని చెప్పుచు కాంగ్రెసు తీర్మానం ప్రకారం చెప్పినారా ?

జ—నా సలహా ఇమ్మంటే 3-4 సార్లు శిస్తులు తీసికొనుచున్నారంటే, నన్ను సలహా అడిగితే నేను రశీదులు యిస్తేగాని పన్నులు యివ్వవద్దు అని చెప్పలేదు. వారు అడిగినదానిమీద నేను చెప్పినాను.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—కొండపర్వ ముఖాసాదారు దావాలో మీరు రైతుల తరఫున పనిచేయుచున్నారా ?

జ—నేను.

ప్ర—మీరు Nuzvid గ్రామంలో కొండపర్వ రైతులకు సహాయం చేయుటకు మీటింగుకు నోటీసు వేసినారా?

జ—నేను వేయలేదు. కాంగ్రెసు కమిటీవారు వేయలేదు. గ్రామస్తులే వేసినారు నోటీసు. వారు రైతులకు సహాయం చేయుచున్నారు.

ప్ర—Provincial Committee శిస్తులు యివ్వకూడదని ప్రచారము చేయుచున్నారా ?

జ—ఎప్పుడూ యివ్వవద్దని చెప్పలేదు.

ప్ర—మీరు ప్రతి గ్రామంలో శిస్తులు యివ్వవద్దని ప్రచారం చేసినారా ?

జ—నేను శిస్తు యివ్వమని ప్రచారం చేసినాను. నేను దగ్గరవుండి శిస్తు కట్టించినాను.

Witness No. 123. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Kanchibhatla Sithamma, aged 80, Tenali.

Stated అగ్రహారం భూమి 3/4 యకరా వున్నది. అది మనోవృత్తిక్రింద యిచ్చినారు. నేను కౌలుకు యిచ్చుచున్నాను. కౌలుకు ప్రతి మూడు, నాల్గు ఏండ్లకు కౌలుకు యిచ్చుచున్నాను. మాకు రైతుడబ్బు యిచ్చుటలేదు. మూడు ఏండ్లనుండి శిస్తు యిచ్చుట లేదు. 3/4 యకరాకు శిస్తు 10 బస్తాల ధాన్యం. వాళ్ళు ఇవ్వక పోవుట వలన తిండికొరకు తంటాలు పడుచున్నాను. ఇక్కడ విచారణ జరుగుచున్నదని, చెప్పితే విని చెప్పుకొనుటకు వచ్చినాను తెనాలినుండి. మా పిల్లవాడు వానివద్దనే వున్నాను. నా వయస్సు 80 ఏండ్లు. ఆరైతు 4, 5 ఏండ్లనుండి చేయుచున్నాడు. ఇదివరకు మంచాళ్లవాళ్లు చేసేవారు. ఇప్పుడు ఇంకొకడు చేయుచున్నాడు. ఏదో వచ్చినది, ఇవ్వను అన్నాడు. Bill వచ్చినదని ?

Witness No. 124. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Pulagam Venkataramayya, son of Viranna, aged 40, cultivation, Thachayyampudi, Yernagudem.

Questioned by the Chairman, he stated :

నాభూమి కొంత మెరకక్రింద సాగుఅగును. 2 యకరాలు పల్లపు సాగు అగుచున్నది. తక్కినది ఇది వరకెన్నడు సాగు కాలేదు. ముందెప్పుడు సాగుకాదు. పల్లపు శిస్తు మొత్తం 197 రూపాయలు వసూలు చేయుచున్నారు. 37 యకరాల మీద మెరక రేటు వీరంపాలెం. పల్లమునకు గవర్నమెంటు రేటుప్రకారం కట్టమని రూ 1-6-0 లగాయతు 0-5-0 వరకు వున్నది మెరకకు.

The ZAMINDAR OF MIRZAPURAM :

ప్ర—ఈ భూమికి ఎంత ఇచ్చుచున్నారు?

జ—37 యకరాలకు 197 రూపాయలు.

The CHAIRMAN :

ప్ర—2 యకరాల పల్లము దానికి ఆధారం ఏమి ?

జ—ఏరు కాల్వ క్రింద సాగు అది.

ప్ర—గవర్నమెంటు భూమికి పల్లానికి ఎంత శిస్తు ?

జ—2 నుంచి 5 వరకు వున్నది. ఏరుకాల్వక్రింద వీరంపాలెంలో 4 రూపాయలు పల్లానికి వున్నది. ఈ భూమితప్ప ఇంక ఏమి ఏరు కాల్వక్రిందలేదు నాది.

ప్ర—అక్కడ పల్లం రేటు ఎంత ?

జ—2 నుంచి 4 వరకు వున్నది.

ప్ర—ఇంక ఏమైన వున్నదా చెప్పుకోను ?

జ—Remission పండనప్పుడు కూడ ఇచ్చుట లేదు.

ప్ర—Remission కావలె నంటారా ?

జ—పోయిన సంవత్సరం Remission కావలెను.

ప్ర—పల్లములో మెరకపంట వేయుదుమని Collector కి petition పెట్టినారా ?

జ—లేదు.

ప్ర—మీకు నష్టమా? నష్టంవస్తే భూమి వదలి వెళ్లలేక పోయారా ?

జ—నష్టంకాదా. భూమి వదలిపెట్టలేదు. ఆప్రకారం పన్ను యిచ్చుచున్నాము. Estate వుద్యోగులతో చెప్పితే అది మార్చుటకు చాలారోజులు అయినదన్నారు. దానిలో చెట్టు యీతచెట్లు. తాటిచెట్లు తమవే అన్నారు. పూర్వం చెట్లు ఏమీలేవు. వారెన్నడు గీత. అదిచేయలేదు.

ప్ర—చెట్లు అన్నీ మీ క్రిందికి వచ్చిన తరువాత బయలుదేరినవి అంటారా? Estate Land Act పూర్వం చెట్లు కావంటారా?

జ—ఔను?

ప్ర—ఇంక ఏమైన కాగితాలున్నవా ?

జ—లేవు?

Witness No. 125. **Rajahmundry.** **21st January 1938.**

Oral evidence of Mr. Alapati Venkatasubbayya, son of Krishnayya, aged 48, cultivation, Chodavaram, Gundapalli estate, West Godavari district.

The CHAIRMAN :

మా estate లో లోగడ జమీందారు క్రొత్తేను కొనవారుండే వారు. వారు Act అమలులోనికి వచ్చునని 5 వేలకు రెట్టింపు చేసినారు. గ్రామం అంతటి మీద. ఆ శిస్తులా ఇవ్వలేక 1907 లో పేచీపెట్టినారు. సూట్లు వేసినారు. ఆ సూటులో ఎక్కువ అని రైతులపక్షం చేసినారు. బందరులో Appeal చేసినారు. ఎక్కువ సిస్తులు ఇచ్చుకొనవలెనని వారు తీర్పు చెప్పినారు. దానిమీద Appeal చేసినారు రైతులు High Court కు. Estate వేలం అయినది. Estate వప్పగింత అయే టప్పటికి మోతే వారికి అనుకూలంగా తీర్పులు వచ్చినవి. రెట్టికి రెట్టి పెంచినారు. ఇబ్బందులు చాలా ఉన్నవి. "రాజుగారిని అడిగితే" (Perhaps Mothey Raju) నాది ఒక్కడిది కాదు. మీకు హెచ్చు శిస్తులు అని నాకు తెలుసును అని అన్నారు. నేను ఏమిచేయ్యను అంటున్నారు. నాకు యిది సాధ్యంకాదు అన్నారు. మరమ్మతులు సరిగా జరుగుటలేదు. రెట్టింపు 1907 లో కట్టినారు. Act అమలులోనికి రాకముందు కట్టినారు. తరువాత ఏమీ కట్టలేదు. Cess మట్టుకు వేయుచున్నారు. భూములు ఎర్రకాలువ వలన మేలుచేసినవి. ఎర్రకాల్వకు మరమ్మతులేదు. ఎవరుకూడ మరమ్మతు చేయలేదు. రైతు భూములు చెడిపోయినవి. 2 గజములు మేలు లేకినవి. రూ. 3—5 రేటు ఉన్నది. ఒక క్రరకూడా మొలవదు. మాకు ఆదాయం మీద ఖర్చులు పోను 1/6 వంతు వేయమని కోరుచున్నాను. అనంతపల్లి Government భూమి ప్రక్కను ఉన్నది. మెరక రూ. 9 to 12 లున్నది, పల్లం 10 to 12 ఉన్నది. ఆరేటు ప్రకారం చేయవలెను. Joint Patta విషయంలో కష్టముగానున్నది. జమీందారు గారికి Joint Patta లు విడదీయుట ఇష్టంలేదు. బంజర్లు మాకు హక్కుగా నుండవలెను. కష్టంవచ్చిన రోజున మా భూమిలోకి మీరు రావద్దంటారు.

ప్ర—బంజరు అంటే ఏమిటి—గ్రామ సాముదాయకపు భూములా ?

జ—బంజరు ప్రజలందరు ఉపయోగించుచున్నారు. కష్టము వస్తే దానిలోనికి వెళ్లనీయరు. అటువంటి ఆటంకాలు లేకుండా గ్రామస్తులందరికి ఉపయోగంగా నుండవలెను. కాలువ మరమ్మతు విషయంలో గవర్నమెంటువారు చేసే పద్ధతి కావలెను.

ప్ర—శిసులు కూడ గవర్నమెంటువారే తగ్గించి వసూలు చేయవలెనా?

జ—ఔను. గవర్నమెంటు పద్ధతి తెచ్చిపెట్టి, వసూలు చేయవలెను. హెచ్చు శిస్తులు మీద కొద్దిగా కట్టుచున్నాము. అవి తక్కువ సౌకర్యం కలుగవలెను.

Witness No. 126. **Rajahmundry.** **21st January 1938.**

Oral evidence of Mr. Chandrupatla Hanumantha Rao, son of Jagapathi Rao, aged 35, Indukurupeta, Chodavaram agency.

Questioned by the Chairman, he stated :—

మెట్ట రైతులకు agency లో చాలా ఇబ్బంది లున్నవి. వారికి occupancy rights కావలెను. Agency లో నుండే పొలాలు సాధారణంగా గవర్నమెంటు పొలము లుండవు. కలెక్టరుగారు agent గా పనిచేయుదురు. అవి plaint లో పడిన తర్వాత ముందుగానే occupancy rights కావలెనంటారు. ఒక్క రైతు అడివి clear చేసి వ్యవసాయంచేయగనే ముఠాదార్లు ఇంకొకనికి అమర్చుచున్నాడు.

ప్ర—భూములు అమ్మకూడదని చట్టం లేదా? Estate లో ఉన్న రైతులకు ఉన్నది. ముఠాలకు అదిలేదు. వాళ్లకు ముందు occupancy right యియ్యవలెను ముఖాసాలలో. నెల్లిపూడి ముఖాసాలలో occupancy right లేదని బుజువు అయిన వాళ్లకు occupancy right లేదని అనేకవిధముల యిబ్బందులు కలుగజేయుచున్నారు గనుక Estate Land Act వర్తించినా వర్తించకున్నా occupancy హక్కు ఇప్పించవలెను. చిన్నారిగండి యినాం మొత్తంగా వారి స్వాధీనంలో ఉన్నది. అది (దానికి) యీనాము ఆక్టు వర్తించును. వాళ్లకు రైతులకు occupancy right లు లేవు. Estate ఆవిషయంలో ఒక్కటి చెప్పదలచుకొన్నాను. భూమి శిస్తులు భారంగానున్నవి. 4 Estate లు ఉన్నవి. ఒక్క దానికి ఒక్క పట్టా దాఖలుచేయుచున్నాను. పేట Estate లో acre కి 18 రూపాయలున్నవి. పేట Estate మెరక ఎను 1·50 లు, రూ 20-5-0 లు శిస్తు.

ఇందుకూరుపేట Pittapuram estate 5.45 ఎకరములు, రూ 45-15-0 లు, రూ 8 ల రేటు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ఇది Survey అయినదా? మీకు రేటు ఎట్లు తెలియును?

జ—సర్వే కాలేదు. ఉజ్జాయింపుగా చెప్పుచున్నాను. గవర్నమెంటు చుట్టుప్రక్కల రేట్లు రూ. 3 to 8 ఉన్నది. ఉండే రేట్లు చాలా హెచ్చు. అమలులోనున్న శిస్తు ప్రకారం లెక్కవేస్తే చాలా హెచ్చుగానున్నవి. Government చెరువులు 1st class చెరువుల అయకట్టు సరిగా ఉండును. (Exhibited Photos of tanks) Peta Estate లో భూమి ఏ విధంగా ఉందో ఎంత హెచ్చు పన్ను కట్టవలెనో. ఇంత కట్టినందుకు ఒక నిదర్శనం చూపించెదను. 25 cents భూమి 4 రూపాయల శిస్తుకు అమర్చినారు- 100 రూపాయలకు ఒక ఆయన కొన్నాడు. దానికి 30 రూపాయిల పన్ను కట్టినారు. దావా వేసినారు. High Court వరకు వెళ్లినది. అది రైతుపక్షం అయినది. ఆయన ధనికుడు కనుక High Court వరకు వెళ్లినాడు. తక్కినవాళ్లు వెళ్లలేక బాధపడుచున్నారు. Potugunta estate లో మెరక భూమి అని మెరక పైరు వేసినను పల్లం రేటువేసి వసూలు చేయుచున్నారు. అది పండుట లేదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—పల్లం వ్యవసాయం చేయుచున్నారా లేదా?

జ—పల్లం వ్యవసాయం చేయుచున్నారుగాని పండుట లేదు.

ప్ర—ఏ యే Estate లు.

జ—పేట, పిఠాపురం estate, రావిలంక మొదలగు వాటిని గురించి memorandum యిచ్చినాను. ముఠా రైతుల ఇబ్బందులు ఒక్క అతను దాఖలు చేసినాడు. మీకు యిచ్చుచున్నాను.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకు భూమి ఉన్నదా?

జ—కొంచెం ఉన్నది! Peta లో 4 యకరాలు సమీపమున 11 యకరాలు ఉన్నది. estate గ్రామాలలోనే.

ప్ర—పేటలో మెరకా, పల్లమా?

జ—మెరక.

ప్ర—పల్లం?

జ—9 యకరాలకు 4 రూపాయల పన్ను ఉన్నది.

ప్ర—మీరు స్వంతంగా సాగుచేయుచున్నారా? కౌలుకు యిచ్చుచున్నారా?

జ—సాగుకు యిచ్చుచున్నాను పల్లం.

ప్ర—Peta estate కు permanent settlement జమీయా!

జ—ఔను.

Mr. B. NARAYANASWAMI NAYUDU:

ప్ర—ముఠా అంటే ఏమి?

జ—ముఠా రైతులంటే దంప పితూరీ కాలమున ఉండే రాజువద్ద స్వాధీనం చేసికొని తమకు సహాయంచేసిన వారికి reward క్రింద కొంతభూమి పంచిపెట్టినారు. వారు ముఠాదార్లు 25 to 30 ముఠాలున్నవి చోడవరం agency లో.

ప్ర—కొండ లున్నవా?

జ—కొండలున్నవి. నదీ ప్రాంతములున్నవి. Project లు కట్టవచ్చును. శాస్త్రి గడ్డ Project తో ఇది కట్టిపెట్టదలచినారు. రెడ్డి నాయుడుగారు promise చేసినారు శీతపల్లి project. 20 వేల యకరాలు సాగుబడి అగును. 40 సంవత్సరాల క్రింద యిచ్చినారు. అవి అంతకుముందు ఉండే "రంప" రాజుక్రింద ఉండేవారు. జీరా

యితే హక్కు లేదు. కట్టా ముచ్చిలికా లేదు. అడవి కొట్టుకొనుట. మెరక వ్యవసాయం చేసికొనుట. ముఠాదారు లేచి పొమ్మంటే వెళ్లిపోవుట. ఇంకోచోట చేసికొనుట. Develops చేసికొనుటకు చాలా అవకాశము లున్నవి. Poverty వాళ్లలో ఎక్కువ ఉన్నది. వాళ్లలో ఉండే అజ్ఞానం poverty పోవుటకు అవకాశం ఉన్నది. ఇవి develop చేస్తే.

ప్ర—ముఠాలో ఎందరు రైతులుంటారు?

జ—అందరూ రైతులే. అందరూ కష్టపడి వ్యవసాయం చేయుదురు. గ్రామానికి 200 to 300 ఉంటారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—పోడులు చేయుచున్నారా?

జ—చేయుచున్నారు. Develop చేసి వర్షాధారంవలన వ్యవసాయంచేయుదురు. వాళ్లలో వ్యాపారం చేయువారుకూడ ఉన్నారు. Collection work అంతా కూడా వారే చేయగలరు.

ప్ర—Estate Land Act apply కాదా?

జ—కాదు. ఇవి estates క్రిందికి రావు.

ప్ర—Collection work అంతా పంచాయతీలకు hand over చేయవలెనా?

జ—ఔను.

Witness No. 127. Rajahmundry. 21st January 1938.

Oral evidence of Mr. Chintalacheruvu Venkat Rao, son of Venkatramayya, aged 44, Cherla, Nugur taluk.

Questioned by the Chairman, he stated:

ప్ర—చెర్ల ఇక్కడికి 150 మైళ్ళున్నది. 1909 లో Central provinces నుండి Madras Presidency కి transfer అయినది. 1905 లో Settlement and Survey అయినవి. Central Provinces Government లో Madras కి ఇచ్చినప్పుడు Central Provinces Law వర్తించవలెనని ఉత్తరువుచేసినారు. 1922 లో Settlement కావలసినది కాలేదు. ఆ ఆక్టు ప్రకారం పనిజేయుటలేదు. విచారణంచేతనో ఆ ఆక్టు త్రోసివేయలేదు. మాకుకూడ Estates Land Act అమలులో పెట్టవలెనని కోరుచున్నాను. Agenyc లో తీసివేసి దీనిలో కలపవలెనని కోరుచున్నాము. చెరువులు మరమ్మతులుచేయుట Estate వారు చేయగలందులకు కొంత Peshkash లో మినహాయించినారు. చెర్ల-అల్బాకా-నూగూరు వెలమవారు Owner-Hyderabad లో వుంటారు. వారు చెరువుల మరమ్మతులు చేయరు. శిస్తులు గవర్నమెంటువారి సలహాపుచ్చుకొని కట్టవలెను. Government పట్వారీల సహాయంతో కట్టవలెను. వారి యిష్టంప్రకారం కట్టుచున్నారు. గవర్నమెంటుకంటె హెచ్చు శిస్తులు కట్టుచున్నారు. అవి ప్రజలు భరింపలేకుండావున్నారు నా కక్కడ భూమివున్నది. Estate శిస్తు రూ 200 లు కట్టుచున్నాను. మెరక 1 నుండి 9 వరకు, పల్లం 2 నుండి 4 వరకు శిస్తు వున్నది. గవర్నమెంటు పల్లమునకు రూ 2-8-0 లు వరకు వున్నది. మెరకకు అ 8 లు వున్నది. అట్లు చేయవలెనంటాము. ఆ ఆక్టు రద్దుకావలెను. ఇక్కడవుండే ఆక్టు అయినా మాకు కావలెను. అది వెల్లడిలోనికి రావలెను.

Witness No. 128. Rajahmundry. 21st January 1938

Oral evidence of Mr. Medikonda Balaramiah, son of Ramiah, aged 40, cultivation, Mulakallanka, Pithapuram estate.

Mr. B. Narayanaswami Nayudu was absent for the afternoon proceedings.

Questioned by the Chairman, he said:

నేను లంక రైతును ములకల్లంక పిఠాపురం వారిది. నాకు లంకలో 16 యకరాలు ఉన్నది. అది యినాం భూమి. Lanka రైతుల కష్టములు, జమీందారుపెట్టే బాధలు మనవి చేయుటకు వచ్చినాను. శిస్తులు ఎక్కువగా నున్నవి. ఇవి నదీగర్భములోనున్న భూములు. శిస్తులు చాలా హెచ్చుగా నున్నవి. లంక భూముల శిస్తులు చాలా హెచ్చుగానున్నవి. 45 నెంబరు పట్టా ములకల్లంక 6 acres 10 cents, రూ 232 లు శిస్తు. పోలిన వెంకట్రావు దాసిలో జొన్న పండించెదరు. పొగాకు అవదు. మెరకలంక. ఆ రేటు ఎక్కువ. పూర్వం ఆ తరగతి భూములకే 6 యకరాలకి రూ 4-10-0 లు ఉండేది. 1308 వ ఫసలీలో అంత ఎక్కువ శిస్తు పెంచివేసినారు. పంటలు ఎక్కువై ఖరీదు ఎక్కువ వస్తూంటే ఎక్కువ వీమని అడుగలేదు. ప్రతి సంవత్సరం శిస్తులు పెంచుట అలవాటు విడదీయుట వేలం పాటపెట్టుట అలవాటు వారి యిష్టంవచ్చినట్లు Estate వారు పెత్తందారుచేత కట్టించుట జరుగు

చున్నది. వంతులవారికి ఇంత పెంచవలెనని నాకు జ్ఞానంరాక పూర్వం చేయుచుండేవారు. వేలంపాట దరిమిలా వచ్చినది. దానిలో 8 సంవత్సరం Act వచ్చునని శిస్తులు పెంచినారు. పూర్వపు పట్టాలు కొన్ని ఉన్నవి. 2.41 acres అప్పుడు రూ 6-10-0 లు పన్ను, ఇది పూర్వపు శిస్తు—

ACRES.	CENTS.	RS.	A.	P.
5	60	10	14	0
1	70	1	12	0

ఇవి పూర్వపు రేట్లు.

పిఠాపురం estateలో మందపల్లిలంకలోకూడా హెచ్చు రేట్లున్నవి. యకరాకు రూ 40 లు rate ఉన్నది. జొన్న పండును. రూ 33 ల రేటు రూ 63 లు రేటుకూడా ఉన్నవి. రూ 36 ల శిస్తుకూడా ఉన్నది. ప్రక్కిలంక estate వారు దావాచేసి Government వారికి దావాపడి ఉభయులు రాజీనామా పడినారు. Ellore Sub-Courtలో పొగతోట రూ 5 లు, జొన్న రూ.1, బీడుఅయితే పావలా అని రాజీపడినారు. (Files document.) ఆ రాజీనామా ప్రకారం వ్రాసికొన్న శిస్తులు అన్యాయమైన శిస్తులు. విజయనగరం estateలో కోటిపల్లి acre కి రూ 25, 10 లు ఉన్నది. అంతకంటె అత్యధికమైనది రూ 70 లు కూడా ఉంటే రైతులు విడుదల పెట్టినారు. రైతు హక్కు లేకుండా చేయుటకు అంత హెచ్చు శిస్తు కట్టితే రైతులు రాజీనామాయిస్తే తక్కువ శిస్తుకి ఇచ్చినారు. ఇజారాలకు యిచ్చుటవలన జిరాయితీ హక్కు లేకుండా చేయుచున్నారు. రైతుకు ఇజారాలకుయిచ్చి జిరాయితీ హక్కు లేకుండాచేయుచున్నారు. కొప్పరం Estate వారు యిచ్చినదికూడా జిరాయితీక్రింద అంగీకరించినారు. విజయనగరం estate వారి భూమి ఇజారాకు యిచ్చినారు. అది ఇంకొకరికి అమరకం చేసినారు. Estate వారు అది అంగీకరించి patta ఇచ్చినారు. రైతు సాగుచేయుచున్న భూమికికూడా జిరాయితీ హక్కు ఇప్పించవలెను. (ఇజారాలో సంవత్సరం రైతుకు యిచ్చినాకూడా దాఖలుచేసినారు.) జమీందార్లు రైతు విడుదలపెట్టిన భూములు వారి బంధువుల పేర వారి గుమాస్తాల పేర వ్రాయించినారు. విడుదలపెట్టిన తర్వాత జిరాయితీ హక్కు లేకుండా చేయుటకు నామకః బంధువులకు యిచ్చుచున్నారు. వారి పేరుపెట్టి స్వంతకమతంక్రింద మార్చుచున్నారు. Estate జిరాయితీ భూములకు పట్టాలు యిచ్చుటలో ఏకు సాలుకు అని వ్రాయుచూ జిరాయితీ హక్కులు పుట్టించుకొంటున్నారు. (ములికల్లంక ప్రక్కనున్న ప్రక్కిలంక estate వారి లెక్క గ్రామములలో జిరాయితీలకు హెచ్చు శిస్తు తెలియజేయు పట్టాలు దాఖలుచేయుచున్నాను.) ఇనుగంటివారు ఒక సంవత్సరం పైండావారు ముత్తంగివారు ఒక సంవత్సరం అనుభవించుచున్నారు. కోటిపల్లిలంకలో హెచ్చు శిస్తు ఇదివరకే మనవిచేసినాను. Government వారి rate acre కి రూ 8-4-0 లకు యకరానికి రూ 4 లు శిస్తు ఉన్నది. రూ 25 లు zamindar రేటు ఉన్నది. అయినవిల్లిలంక గవర్నమెంటుది రూ 8-4-0 లు, రూ 10-14-0 లు, రూ 5-15-0 లు, రూ 3-8-0 లు ఈ రీతిగానున్నది. అంతకు మించలేదు. అది మెరక లంక. అదో మోస్తరు భూమి. అదో మోస్తరు పండును. కడియపులంక రూ 7-13-0 లు రేటున్నది. వేమగిరి Government village అనగా రూ 5-10-0 లు ఉన్నది. అది ప్రక్క గ్రామం. పిఠాపురం estateలో తాటిచెట్లు జిరాయితీ భూమిలో ఉంటే చెట్లకు "తాటివాలా" పన్ను వసూలు చేయుదురు. చెట్లు ఉండుటవలన నష్టము రైతు భరించుచున్నాడు. జమీందారు లాభం అనుభవించుచున్నాడు. చెట్లువలన చేనుకు నష్టంవచ్చుచున్నది. జమీందారు లాభం అనుభవించుచున్నాడు. జమీందారు అటువంటి పన్ను అనుభవించకూడదు. Act పూర్వపు చెట్లు అయినా సరే తరువాత చెట్లు అయినా సరే యే విధంగా ఉన్నా పన్ను ఉండకూడదు. నదీపాతం ఉన్నది. జమీందారీ గ్రామాదులలో శిస్తులు October మొదలు మెరక శిస్తులున్నవి. గవర్నమెంటు మోస్తరుగా వుండవు. గవర్నమెంటు గ్రామాదులలోవలె గాక జమీందారీపన్ను యిస్తేనేగాని వ్యవసాయం పనులుచేసికొనుట కుప్ప కోయించనీయరు జమీందార్లు మిరపతోట పన్ను యివ్వకపోతే జమీందార్లు మిరపకాయ కోయనీయరు. వర్షం వచ్చుచున్నాగాని అయివజు కొట్టుకొని వెళ్లనీయి. గవర్నమెంటు గ్రామాలలో అట్లు లేదు. గవర్నమెంటు గ్రామాదులలోవలె వుండవలెను. First charge భూమిగా నుండవలెను. జమీందార్లు పన్నులు వసూలుచేయు విషయంలో joint pattaలు వారి election కారణములచేత తమను వ్యతిరేకించిన మనిషిని కక్ష సాధించుచున్నారు. Joint పట్టాలో రైతుల అనుభవం ఎట్లున్నదో అట్లు విడదీయవలెను. ఏ రైతు భుక్తం ఆ రైతుకు తెలియజేయుచు joint pattaలు విడదీయవలెను. Government survey కాలేదు. ములకల్లంకలో 1,000 యకరాలు జమీందారీ జిరాయితీ వున్నది. 700 యకరాలపై చిలుకు విడుదలపెట్టినారు. యకరాకు 15—40 వుండేది. ఇప్పుడు అది వృద్ధి అగుటవలన 300 పై చిల్లర యకరాలు వ్యవసాయం చేయుచున్నారు. విడుదలపెట్టితే జిరాయితీ హక్కుకూడా పోవును. అని అట్లు బాధపడుచున్నారు. ప్రక్కిలంకకు రెండు వేల యకరాలుంటే వెయ్యి యకరాలు విడుదలపెడితే వారు వేలం వేసికొనుచున్నారు. తక్కువ రేటుకు వేలం వేసికొనుచున్నారు. శీతానగరం estate యీ ప్రక్కనే వున్నది. అది వాడ్రేవువారిది. అక్కడకూడ లంకలున్నవి. విజయనగరం estateలో రూ 7,700 ల పట్టా ఉండేది. వారు ఇస్తు ఇవ్వలేకపోతే రూ 2,600 లు కట్టి పట్టా ఇచ్చినారు. రూ 2,600 లకు అమరకం చేసినారు. జిరాయితీ హక్కు ఇవ్వలేదు. ముద్రగడ తాతయ్యగారి పేర రూ 7,600 లకు పాడబడినది. వారి మనుమనికి రూ 2,600 లకు యిచ్చినారు. ఇప్పుడు ఇచ్చినవారికి జిరాయితీ హక్కు లేకుండా చేసినారు. శిస్తు దుర్భరముగా నున్నదని చెప్పుచున్నాను. దానినిబట్టి ఇదివరకు ఉండే శిస్తు చాలా హెచ్చుగానున్నదని చెప్పుచున్నాను.

Mr. MAHABOOB ALI BAIG :

ప్ర—ఇదివరకు జిరాయితీ హక్కున్నదా ?

జ—ఔను. వంగలపూడి estateలో రూ 1,100 లకు పట్టా ఉండేది. ఇప్పుడు రూ 300 లకు అమర్చినారు. దానినిబట్టి జమీందారీ జిరాయితీ భూములమీద ఎంత దుర్భరమైన శిస్తు ఉన్నదీ జమీందార్లు తక్కువ శిస్తులకు అమరకం చేయుటయే ఋజువు అగుచున్నది. ప్రతి జమీందారీలోగూడా జరాయితీ హక్కు తీసివేసి స్వంత శేరీగా చేయుటకు చేయుచున్నారు. ఇతర జమీందారీలలోగూడ ఇట్లు జరుగుచున్నది. గోపాలపురం, పిఠాపురం, కపిలేశ్వరపురం, ఇనుగంటివారిపేట జమీందారీలలో అట్లే జరుగుచున్నది.

ప్ర—జిరాయితీ హక్కు లేకుండాకూడా కొన్ని లంకలున్నవా ?

జ—ఉన్నవి. లంకలలో జిరాయితి భూములు నది కోసివేయును. విరిగిపోవును. విరిగిపోయినా పట్టా మొత్తం పన్ను అంతాకూడా వసూలు చేయుచున్నారు. విరిగిన దానికి పన్ను ఇవ్వకపోతే ఎప్పుడైనా మళ్లీలంక వేస్తే అది ఇవ్వరు. పెరిగిన లంక ఆ రైతుకే ఇయ్యవలెను. నదీ గర్భంలోనుండి జిరాయితీ భూమిమీద ఇసుకపడి పాడైపోవును. బీడు అయితే ఆముదము గింజలయినా వేసికొనవచ్చును. శిస్తు remission ఇయ్యవలెను. సాముదాయకపు భూముల వ్యవసాయముగురించి చెప్పెదను.

సాముదాయిక భూములు రైతుల క్రింద వుండేవి. లంకలు అన్ని Estate లకు వున్నాయి గాని ఈ Act వచ్చిన తరువాత రిసర్వులు అన్ని మావి అన్నారు. అవుకు అ 3 లు గేదెకు అ 6 లు ప్రతిరోజు వసూలు చేస్తున్నారు. రైతులు ఆ విధముగా పశువులను మేపుకూలికి వీలులేకుండా చేయుచున్నారు. ప్రొద్దున్న, సాయంకాలము కూడా ఇవ్వవలయును. అంత భూమిమీద అంటారు. ములకల లంకలో అడవిలేదు. దుబ్బులు మాత్రం వున్నాయి. బాగతోటల భూమికి acre నకు రూ 100 లు అగును. రెవిషను ఇవ్వవలయును. ఖర్చులుపోను 4 వ వంతు జమీందారుకు ఇవ్వగలము.

Answering the Zamindar of Mirzapuram.

మిగలుగా ఉంటేనే పన్ను జమీందారు తీసుకొనవలయును. లంకపొగాకు అంటే మెట్టది. నేను వ్యవసాయం చేస్తాను. ఎకరానికి నాకు రూ 4 లు కంటె కిట్టదు. స్వంతం అయితే ఖర్చులు అగును. అంతే. మంద వగైరాలకు రూ 40 లు. ఆలాగు చూసినా రూ 10 లు తగులును. 20 సారులు దున్నదానికి రూ 20 లు అగును. మూడు మాసాలు దున్నాలి. కూలివానిని పెట్టినా వానికి ఇవ్వవలయును. భూమి గొప్పు తవ్వాలి. కలుపు తీయాలి. దీని అంతకు 10 మంది కావలయును.

(1) సిస్తు వసూళ్లు గవర్నమెంటువారే చేయవలయును. జమీందారుల చేతులలో యడదుంటే వీలులేదు. గవర్నమెంటు విధముగా ఉండాలి. ఎస్టేటు Officer లకు సమయము లేకుండా చేయవలయును. మునసబులు వసూళ్లు చేయవలెను. నదిగర్భంలో లంకలు వేస్తాము. అవి గ్రామ పంచాయితీలకు ఇవ్వవలయును. బీదలకు ఇవ్వవచ్చును.

Questioned by Mr. A. Rangaswami Ayyangar :

బంధువులపేర పట్టాఇచ్చి ఇతరుల పేర పట్టా వ్రాస్తారు. అదే బినామి ఎసైన్‌మెంటు (Binami Assignment) నామకా పట్టా. సిస్తు వీరే చెల్లించాలి. భార్యలపేర, కూతుళ్ల పేరకూడా పట్టాలు ఉన్నాయి. జమీందారుగారి Accounts మాకు తెలియవు. అందుచేత వివరములు చెప్పలేను. ఈ పద్ధతి విరివిగావుంది.

ప్ర—ఈ పద్ధతివల్ల ఎందుకు రైతుకు నష్టము ?

జ—జిరాయితీ లాక్కొపోతుంది కాబట్టి నష్టము. అపరిమితమైన నష్టంవుంది. వచ్చే సంవత్సరమునకు భూమి వుంటుంది అని తెలియదు.

ప్ర—భూమి ఇతరులకు అమరకం చేయకపోతే నష్టం ఏమి ?

జ—ఇతరులకు కూడా భూమి వుండవలెనుకదండి. జిరాయితీగా వున్నది తిరిగి జిరాయితీగా ఉండవలెను. జిరాయితీ భూములు సిస్తు కట్టలేదని పోతున్నాయి.

Answering Mr. Mahaboob Ali Baig :

వేలములో రైతు న్యాయమైన శిస్తు వున్నప్పుడు పోనియ్యడు. శిస్తులు ఎక్కువ అయితే ఎవరుకొనరు.

లంకలలో Joint Patta లు ఉన్నాయి. లంకలు అన్ని జిరాయితీగా ఇవ్వవలయును. సాగుబడిలోవున్న భూమిఅంతా కూడా ఇవ్వాలి.

ప్ర—బంధువులకు ఇవ్వకుండా ఏమి చేయవలయును.

[Referring to the Binami transaction.]

జ—స్వయంగా కష్టపడి వ్యవసాయం చేయడానికే భూమి ఇవ్వవలయును. ఆ గ్రామస్తులకు ఎక్కువ అయితే ఇతర గ్రామస్థులకు ఇవ్వవచ్చును.

ప్ర—ఇతర గ్రామస్తులు బినామిదారులు అయితే ఏమిచేస్తారు ?

జ—భూమి వ్యవసాయం చేసేదానికే ఇస్తే ఈ బినామిదారులు అన్నమాటేరాదు. వ్యవసాయం చేసే వారికే హక్కు వుండవలయును.

Answering Mr. V. V. Jogiah Pantulu :

లంకలలో అయే ఖర్చులో యివ్వడం ఖర్చుకూడా కలిపి రూ 100 లు లేనప్పుడు కూడా రూ 100 లు అగును.

Replying Mr. M. Pallam Raju :

లంకలలో అయితేను పంటలేక నష్టం ఎప్పుడైనా వస్తుంది. మిరపకాయల పంట పూర్తి కాకముందు శిస్తులు పుచ్చుకుంటే చాలానష్టం వస్తుంది. అనుభవించిన రైతులు చాలామంది వున్నారు.

In reply to Question put by the Zamindar of Mirzapuram.

ములకల లంకలో భూమి నాకుంది. Estate లంకలలో జిరాయితిలేదు. ఇప్పుడు చెప్పినది అంతా నా అనుభవంవల్ల చెప్పేను. నాకు Estate లో భూమిలేదు. జిరాయితీ వుంది. నేను జమీందారీ రైతు సంఘ కార్యదర్శిని. జమీందారి భూమి ఏమిలేదు. జమీందారీ గ్రామంలో వున్నాను. అక్కడ పుట్టి పెరిగేను. అప్పుడప్పుడు జమీందారి భూములు వేలము పాడుచున్నాను. ఇనాం భూములు నాకు వున్నాయి. Inam తప్ప ఏమి లేదు. మూడు సంవత్సరముల నుంచి జమీందారి రైతు Association మెంబరును. 1933 వ సం॥రం నుంచి వుంది ఈ సంఘం. ములకల లంకలో 16 ఎకరాల Inam వుంది. పాటల లంకలో అప్పుడప్పుడు చేస్తువుంటాను. 5, 6 సంవత్సరములనుంచి నష్టంవచ్చింది. తెంపుగడ్డలంక Pithapur Estateలో 1 సంవత్సరము చేసేను. Estate వారికి కొత్తలంక ఏర్పడినప్పుడు నేను కావలెను అని కోరలేదు. నాది అని ఆక్రమించుకున్నారు. 200 మందిని తెచ్చేరు. నదిగర్భం అని కావలెను అని గవర్నమెంటువారికి Petition పెట్టేను. Boundary ఏర్పాటు చేసేరు. తరువాతకూడా ఆక్రమించు కున్నారు. మరి నేను Petition పెట్టలేదు. ఇది జరిగింది 1933 వ సం॥రంలో. దీని గురించి Paper లో కూడా పడ్డది. ½ ఎకరం గురించి లంక నాదికాదు Estate వారిది అని ఆర్డరు ఇవ్వలేదు. నాపక్క రైతుకు ఇప్పుడు ఇచ్చేరు. సాగలేక దావా చేయలేదు. మండపల్లి లంక 15 మైళ్లు వుంది. స్వానుభవం వుంది అందువలన చెప్పగలను. నేను చెప్పిన పట్టుల విషయం తెలుసును. అన్ని విషయములు తెలిసినవే. మండపల్లిలో శిస్తులు 1890 వ సంవత్సరమునుంచి ఒకటే మాదిరిగా లేవు. పెరిగినవట. అందుకు రికార్డు నాదగ్గర లేదు. కొందరు రైతులు విడుదల ఇచ్చేరు.

To questions by Mr. V. V. Jogiah Pantulu :

ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెసు ఎసోషియేషన్‌వారు వచ్చి enquiry చేసేరు. Raja గారికి apply చేసేరు. 1933 వ సంవత్సరములో ఇది జరిగింది. కలెక్టరుకు రిపోర్టు చేయలేదు. Zamindar గారికి Post లో Register చేసి పంపేను. గ్రామంలో పార్టీలు అప్పుడే వచ్చాయి. మురుగు పోక పోవడంవల్ల నష్టంగా వుండును. జిరాయితీలు పోవలెను అని దుబ్బు వేస్తుంటారు. Collector గారికి 3, 4 మాసముల క్రిందట పెట్టినాము దరకాస్తు. మా పశువులు అక్కడకు వెళ్లకపోయినా తోలుకు పోతారు. ఈ ఎకరం కలుపుకోడం Association పెట్టకపూర్వం. లంకలు గవర్నమెంటువారు కూడా వేలము వేస్తురు. కొంచెము ఉంటవి. అక్కడకూడా occupancy right లేదు. పాట లంకలకు 20 సంవత్సరములను 10, 5 సంవత్సరములకు పరతు ఉంటుంది. దీని లాగవుండదు. 2, 3 ఏళ్లకు వేలము వుండదు. తరచుగా విరిగే దానికి వేలము వేయరు.

Answering Mr. Mahaboob Ali Baig ;

గవర్నమెంటులో లంకల గురించి వున్న విషయములు మాకు సమ్మతమే. గవర్నమెంటు గ్రామంలలో వున్న conditions వుంటే చాలును.

రెమిషనులు ఇవ్వవలయును. ఇసుకమెట్ట వేసినా రెమిషను ఇవ్వరు. విరిగిన లంకకు విడుదల పెడితే రెమిషను ఇస్తారు. అప్పుడు జిరాయితీ హక్కు పోతుంది. కొందరు రూ 2 లుకూడా ఇస్తారు.

Answering Mr. V. V. Jogiah Pantulu :

పశువులు డబ్బులేకుండా మేపుకావడం Act కు పూర్వం.

Replying the Zamindar of Mirzapuram :

నేను ఎరిగినంత మట్టుకు రెమిషను ఇవ్వలేదు. విరిగిన వాటికికూడా 7, 8 ఎకరాలు విరిగింది. అడిగితే విడుదల పెట్టమంటారు. దరఖాస్తు పెట్టలేదు. ఆ ఆచారము లేదు అని మనవి చేస్తున్నారు.

The Committee adjourned to meet again on 6th February.

The Committee resumed its sittings at 8-30 a.m. on 22nd January 1938 at the Museum Hall at Rajahmundry.

The following Members were present :—

The Hon'ble Mr. T. Prakasam (*Chairman*).
Mr. Mahaboob Ali Baig.
Mr M. Pallam Raju.
Mr. A. Rangaswami Ayyangar.
Mr. V. V. Jogayya Pantulu.
Mr. B. Narayanaswami Nayudu.
Mr. B. Venkatachalam Pillai.
Mr. P. S. Kumaraswami Raja.
The Zamindar of Mirzapuram.
Mr. T. Viswanatham (*Secretary*).

Witness No. 129. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Jandhyala Venkateswarlu, son of Suryanarayana Sastry, aged 25, Burugupudi, Jaggampeta estate, Peddapuram taluk.

నేను రైతను. నాకును నా తల్లిగారికి కలిసి 100 ఎకరాల మెరక, 50 పల్లం వుంది. ఏలేటి క్రింద కొంత, చెరువుక్రింద కొంత. మా estate లో అనేక విధములవున్నవి. 17, 18, 19 శిస్తులు వున్నవి చెరువు క్రింద. వరషాధారము భూములు 10 తక్కువ ఎక్కడ లేదు. ఏలేటి క్రిందివి తక్కువ 20 ఎక్కువ రేటు 30, 40 వుంది. మా భూములకు 25, 30 ఉన్నాయి. మెరకకు 1 నుంచి 4 వరకు ఉంది. ఈ rates పూర్వంనుండి లేక పోయినా కొన్ని విషయములు Estate Land Act pass అయ్యే పూర్వం జాస్తి అయినవి. 30 సంవత్సరముల కాలములో పెరిగినట్లు కనబడుచున్నవి.

Filed statement for Rajapudi :

30 సంవత్సరముల కాలములో భూమి ఒకటి అయియుండ దానిమీద estate వారికి చెల్లిన పన్ను 3, 4 రెట్లు పెరిగింది. అ 2 లు పన్ను 1/5 ఎక్కువ అయింది. 1,200 మొదట యిప్పుడు 6,000 సుమారు వుంది. 5 రెట్లు పెరిగింది. ఈ విధముగా అనేక గ్రామాలలో వుంది. Burugupudi 8,000 నుంచి 15,000 అయింది. అదివరకు 40 వేలు అయితే Revenue 1,25,000 వరకు వచ్చింది. ఇది ఇంత పెరగ డానికి estate వారు స్వంత ధనము వినియోగము చేసేము అని చెబుతున్నారు కాని అది నిజముకాదు. Act కు పూర్వం Manager గారు సేరీలక్రింద మినహాయించేరు. మల్లిసాల గ్రామంలో రైతు భూమి Diwan గారు ముచ్చలకా వ్రాయించుకున్నారు. దానికి register పట్టా వుంది. 1908 వ సంవత్సరములో యిది estate వారు స్వంతంగా సాగు చేస్తున్నారు.

రామసాగరం చెరువు కట్టినప్పుడు రైతులుకూడా పని చేసేరు.

మా estate లో ముజరాదారులు పెద్ద రైతులు 10 నుంచి 100 వరకు యిస్తురు. కుదురు సమయములో శిస్తులు పెంచేరు. 1906 వ సం॥లో 3 సంవత్సరాల కవులు వున్నప్పటికి 1908 వ సం॥ Act వస్తుందని 3,000 కట్టేరు.

Filed documents.

(1) గోవిందపురంలో 16—దస్తావేజు.
మల్లిసాలు 18.

(2) గోవిందపురం 1917 లో దస్తావేజు 2 ఎకరాలు 500 ఖరీదు. 16-8-0 పన్ను వుండేది. 100 బాకీ వున్నందువలన భూమి అమ్మించేరు.

(3) బూరుగుపూడి 36 ఫసలీ శిస్తు.

450 ఎకరములు మెరక, 440 పల్లం, శిస్తు 11,760. చెరువు గర్భం మినహాయింపు 300 ఎకరాలకు. 207 సివారుపాలెం 100 ఎకరం పల్లం, 11 మెరక 2,444 శిస్తు దామాషాను బూరుగుపూడి 33 పాలెంలో 22 అయింది.

ఇదిగాక బూరుగుపూడిలో 30, 40 ఇవ్వకంచేత estate కు వదలి వేసేరు. తరువాత 30 శిస్తు కట్టే వారికి అమరికముకు యిచ్చేరు. దానికి పట్టాగాని ముచ్చలకు గాని యివ్వలేదు. ఒక సంవత్సరం తరువాత దానిని 380 పాటుపాడి పట్టా దాఖలు చేయించేరు.

Filed.

విడుదల రసీదు 30 భరించలేక వదలినట్లు తెలుస్తుంది. 2 ఎకరములు 82 సెంట్లు poramboke లు అన్ని తీసుకొని కొంతకాలము పోయిన తరువాత వారు సదరు పట్టాలు రైతులకు కవుల్లు యిచ్చేరు. అలాగ భూమి ఎక్కువచేసినారు. అసలు మినహాగావున్న లెక్క దానికి సంభంధించిన estate orders (filed).

2. Rajapudi గ్రామం భూబంది లెఖ్ఖలు మామిడి తోటలు, చెరువులు, అడవులు, కుంటలు మినహాయించే రు. శిస్తులు మార్కు చేసి రైతులకు పన్నులకు యిచ్చినట్లు estate orders (filed).

Rajapudi నె 94 రు పట్టా గండెమ్మ చెరువు 2.50 cents కూనిసెట్టి సూకయ్యకు రూ 8-12-0 లు.

నె 95 రు పట్టా 2.50 అడ్డూరు మూలయ్యకు రూ 8-12-0 లు శిస్తుకు ఈవిధముగ కలుపుకొం టున్నారు. ప్రక్కనవున్న రైతులుకూడా కలుపుకుంటున్నారు. మాకు గ్రామకంఠం 300 ఎకరాలు ఉన్నట్లు వుంది. అది చిట్టడవి జమీందారుగారు కలుపుకున్నారు. చెట్లు కొట్టించి ప్రస్తుత Diwan గారు 4, 5 కు యిప్పించేరు. Rajapudi లో చెరువు క్రింద 75 cents శిస్తు రూ 7-8-0 లు కూనిసెట్టి సూకయ్య. నె 92 రు, 25 సెంట్లు కన్నయ్య, గోకయ్య, కొండలరాయుడు రూ 2-8-0 లు. నె 93 రు local cess లు 16 filed order. Burugupudi దుసరాం చెరువు 300 ఎకరాలు పట్టాలక్రింద ఉంది. కొంత పల్లం, మెరక రేవడి ఉండెను. ఈ గర్భం మినహాయించుకొన్నారు. ఈ చెరువు విషయములో 4 గ్రామాలపైనుండి నీరు వస్తుంది. మా గ్రామంనుంచి వెళ్లవలయును. కాత్రావులపల్లి శేరీలకు నీరు తీసుకుపోతున్నారు. అక్కడ స్వంతసాగు చేస్తు న్నారు. పూర్వం ఏలేటిక్రింద ఉండేది. దానిమీద ఆదాయము 10,000. రామవరం, జగ్గంపేట తరువాయి 3 యిస్తున్నారు. 2 వ రకంగా వుండదు. ఎకరానికి 11 మళ్ళి చెల్లం యివ్వవలయును. ఇప్పుడు 9, 10 ధరలో వుంది.

చెరువు పొర్లు 75 yards ఉంది. 15 రోజులవరకు ఉండును. ఖండికాలువలో పోవాలి. వారి నేరికి దానిద్వారా వెళ్లాలి 5 కరువుళ్లు కట్టవచ్చును అని ఉంది. నీరు వెళ్లించుచున్నారు. కాలువ 1/2 అడుగు లోతులేదు. నీరు నూచేలమీదనుంచి పోతూ 400, 1,000 వరకు నష్టం వస్తుంది. ఏలేటి వరదలు వస్తవి. ఖండి కాలువ మరామత్తుచేయవలయును. ఈ మధ్య మరామ్మత్తు చేయించేరు. కాని యేమి లాభములేదు. తరువాత మళ్లచేసేరు కాని యీ సంవత్సరం ఏమి నీరు లాగలేదు. వారికి స్వయంగా మనవి చేసినాను.

చెరుకుతోట తడికి రూ 5 లు రసీదు.

2nd తడికి రూ 2-8-0 లు 20 రోజులు తరువాత.

3 వ తడికి నీరు యివ్వను అన్నారు.

Debt Relief Bill publish అయిన తరువాతకూడా పన్నులు వసూలు చేస్తున్నారు. Filed Rent Suit బకాయి క్రింద జమకట్టేరు. ఆలాగ మేము వ్రాయలేదు. వారి యిష్టమువచ్చినట్లు జమకట్టుకొనడము. సాలుకు కట్టాలి అని కోరినాము. కాగితముమీద లేదు. 4 బాకి ఉంది అన్నారు. నోటితో చెప్పేను. మా గ్రామానికి కోరలేదు. రైతులు కోరేరు. నేను దగ్గరఉన్నాను.

Answering Questions put by the Zamindar of Mirzapuram : నాకు Estate లో భూమిఉంది స్వయంగా చేస్తాను. కవులుకు యిస్తాను. 80 ఎకరములు పల్లము 40 ఎకరాలు మెరక. మొత్తానికి శిస్తు ఉండునుగాని ఎకరానికి ఇంత అని వుండదు. నై 32 రు పట్టాకు పన్ను 65+30 నాకుయిస్తాడు. 9 విడుములు ధాన్యం మెరకకు పన్ను నేను కడతాను. ఎకరానికి 3, 4 యిస్తున్నాడు. పన్ను రూ 1-8-0 లునుంచి 4 వరకు ఉంది. Estate Survey కాలేదు. చెరుకు మాభూమిలో వేస్తాము. చాలామంది నష్టపడ్డారు. ఈసారి నేను చెరుకు వేసేను. కొత్త plant 2 ఎకరాలు, పాతది 1/2 ఎకరం. అరటి తోట 2 ఎకరాలు వేసేను. ఇజారుకు యిచ్చినవి లేవు. భూమి ఎవరు సాగుచేస్తే వారికి సాగు హక్కు ఉండవలయును. తొలివిషయము ఆలోచించి యిది చేయవలయును. భూమి actual గా చేసేవాడికి యిస్తే పన్నులు ఎవరు కట్టవలయును అనేది నిర్ణయించడము ఎప్పటికైనా అవసరము ధర్మము. నేను స్వయముగా నాగలిపట్టి వ్యవసాయము చేయను.

ప్ర—రైతుకూడా చేయడు. పాలివాడికికూడా occupancy right యివ్వవలయును అన్నమాట ?

జ—పనిచేసేవాడికి పంటలు భాగను ఉండవలయును. కాయకష్టం చేసేవాడికి పంటలో కొంతభాగము ఉండవలయును. ఏ రోజుకు ఆరోజు కూలి చేసినవాడికి ఉండదు. కూలికి దున్నేవార్లకు బాధ్యతలేదు. పాలికాపులకు ఆ బాధ్యత ఉండును.

ప్ర—కూలితీసి పాతపద్ధతి పెడితే బాగుండునా ?

జ—అది బాగా తాపిమీద ఆలోచించాలి. కాలస్థితినిబట్టి మారుతుంది. పెట్టుబడికి కొంత భాగము నేను తీసుకుంటాను.

Witness No. 130. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Manthripragada Achyutha Ramiah, son of Achutha Ramiah, aged 40, Lakshmidevipeta, Tuni estate.

నేను రైతును రూ 325 లు శిస్తు చెల్లించుతాను. మెట్ట 10, 12 ఎకరాలు. పల్లం 8 ఎకరాలు.

పట్టా నెంబరు	భూమియొక్క వివరం.	విస్తీర్ణం.	శిస్తు.		
		ఎ.	రూ.	అ.	పై.
4	మెరక.	1·08	12	1	4
5	డిటో.	1·08	29	13	3
6	పల్లం.	1·41	30	2	11
5	డిటో.	1·25	67	13	6

మా గ్రామానికి 1296 వ ఫసలీకి రూ 2,072 లు చెల్లింది. 1317 వ ఫసలీకి రూ 2,837-7-8 లు చెల్లింది. 1346 వ ఫసలీకి రూ 3,351-6-0 లు గ్రామ మొత్తం కట్టుబడి. తాలూకా మొత్తం ఆలాగే వుంది. నీటి వసతులు బాగులేవు.

పల్లానికి రూ 3 లు, మెరకకు రూ. 1. ఊట బాగుండును. చుట్టుపక్కల మొఖాసాదారుల భూములు వున్నవి. Vizag. District భూములు దగ్గిరవున్నవి. జగ్గంపేట మొఖాసా. పల్లానికి రూ 3 లు, మెరకకు రూ. 1 వుంది. మిరాసి ఇనాములు వున్నవి. అనగా Service Inams.

నీటి వసతులు.—చెరువుల మరామ్మత్తులు లేవు. కాలువల మరామ్మతులు లేవు. 25, 30 వ సంవత్సరముల చెరువులు. 10, 12 సంవత్సరములనుండి సరిగాలేదు. అల్లిపూడి కాలువ, యెండదనది మాకు వున్నవి.

Filed అమరకం లెఖ్ఖలు. ఈ లెఖ్ఖలు నాచే విచారణగురించి తయారుచేసినవి. నకళ్లను వ్రాసేను.

నె 22 రు పట్టా లక్ష్మీదేవిపేట 17 వ ఫసలీ రూ 74-6-0 లు. నేను లక్ష్మీదేవపేట కరణం పని 20 సంవత్సరములు చేసేను. గుమస్తాగా చేసేను. Filed అమరికం లెఖ్ఖలు.

కొట్టాం సివారు.—నేను వెనుకటి లెఖ్ఖలబట్టి తయారుచేసేను. పూర్వపు శిస్తులు యిప్పటి శిస్తులు కనపరిచేను. దానినిబట్టి శిస్తులు యెక్కువయినది తెలుస్తుంది. జగన్నాధపురం భూములకుకూడా register తయారుచేసినాను. 17 వ ఫసలీ నె 20 రు పట్టాకు రూ 99-7-4 లు. ఇప్పుడు రూ 103-15-11 లు కొట్టాం గ్రామం. అదే నెంబరు విస్తీర్ణం పెరగలేదు. సర్వే యేమిలేదు. ఆ భూములకు అన్నింటికి లెఖ్ఖలు కనపరచేను. అల్లిపూడి file అదే మోస్తరు. (Filed it.)

Filed. శాకరపల్లి రైతులుయిచ్చిన అర్జీ. పన్నులు తగ్గించమని.

(2) అల్లిపూడి రైతుల అర్జీ.

(3) Valluru.

(4) సూరవరం.

(5) తేటగుంట.

(6) వెలమకొత్తూరు with plan.

(7) మన్యం మొఖాసాదారు అర్జీ.

(8) Pettion of వంగలపూడి ధర్మయ్య.

అడవుల రేట్లు.—ఉండకూడదు. చాలాకాలంనుంచి వసూలుచేస్తున్నారు. పూర్వం లేవు అని చెప్పేవారు. ఎప్పటినుంచో నేను చెప్పలేను. నాకు తెలిసినంతమట్టుకు డబ్బు లేకుండా లేదు.

Filed Mokhasa receipts బండికి ఆ 4 లు, ఇక్కడ రూ 3 లు ఆఖరు రేటు. పెండెలుకట్టే రువ్వలకు.

సొమ్ము 47 వ ఫసలీకి చెల్లిస్తే రూ 41 లకు జమకట్టుకున్నారు. Bill Pass కాకపోతే వాళ్ల యిష్టము వచ్చినట్లు కట్టుకోవచ్చును. అడవి జంతువులను బెదరించడానికి రైతుకు అధికారంలేదు. పొలంలోకి వచ్చినా సరే పొలములలో వున్న చెట్ల ఫలసాయంకు పన్ను రైతు హక్కు అయి వుండవలయును. సర్వేకాలేదు. వెంటనే చేయించవలయును. దానికి rate వేసి Permanent Settlement చేయించవలయును.

మల్లెపూడి నె 5 రు పట్టా రేవడి. Taluk Board వారు తీసుకున్నారు. సొమ్ము దివాణంవారు తీసుకున్నారు. శిస్తు కొట్టివెయ్యలేదు. 10 అర్జీలు యిచ్చేము. Filed order of Dewan దానికి యింకా శిస్తులు వసూలు చేస్తున్నారు. Compensation estate వారు తీసుకున్నారు. ఆ రైతు చింతకాయల గోపన్న యిక్కడ వున్నాడు.

Witness No. 131. Rajahmundry 22nd January 1938.

Oral evidence of Mr. Manthripragada Achyutha Ramiah, son of Achutha Ramiah, aged 40, Lakshmi Devi Peta, Tuni estate.

At this stage Gopanna was called in and he said :

బోర్డువారు భూమి తీసుకున్నారు. డబ్బు Dewan గారు తీసుకున్నారు. అంత శిస్తు తగ్గించమని చెప్పెను.

Achyutha Ramiah again :

Joint Patta విడతీయాలి. Poramboke లకు కొండ అంగళ్ల పశువులు మేపకుండా అమరకం చేస్తున్నారు. అలాగ చేయకూడదు.

At this stage Mr. Kambampati Satyanarayana who was prompting the witness from behind was called in by the Chairman (this being printed out by the Zamindar of Mirzapur) and he said :—

Estate లో Hill paths అనగా కొండ దారులు వున్నవి. రైతులు వెళ్లితే Estate అధికారులు Obstruct చేస్తున్నారు. చాలామంది రైతులు complaint చేస్తున్నారు నాకు తెలియదు. నేను రైతుకాదు. భూమిలేదు. నేను socialist ను ఇప్పుడు వున్న దివానుగారి కొడుకును. అక్కడ నాతండ్రిగారికి భూములు వున్నట్లు నాకు తోచదు. Coconada Royol లో వున్నవి. నేను కాంగ్రెసువాడను, Socialist party లోను వున్నాను. వెలమకొత్తూరులో అడవి దాఖలు Obstruct చేసి మరొకదారి వేసేరు దూరంగా పెట్టేరు. దాని గురించి దావాలు దావాలు చేసేరు. రైతులు నిన్న రాత్రి వెళ్లిపోయినారు. నేను Provincial Congress Committee Member ను Tuni Taluk Ryot Association లో వున్నాను. రైతు ఉద్యమానికి సానుభూతి గలవారు అందరు వుండవచ్చును. Socialist రైతు Association అని ordinary రైతు Association అని లేదు. ఒకటే Association. Socialist రైతు సంఘం ప్రత్యేకముగాలేదు.

Answering Mr. B. Narayanaswami Nayudu :

మా జిల్లా Association 1 సంవత్సరంలోపుగా వుంది. 1936 April లో యేర్పడింది. Tuni Branch 1936 September కు యేర్పడింది. రైతులకోసము పాటుపడేది జిల్లా Association. జమీందారీ రైతుల Association కూడా వుంది ఆది చాలాకాలంనుంచి వుంది. 1937 వ సంవత్సరంనుంచి వుంది. Tuni Estate రైతుల Association కు Challapalli Jagannadha Das Secretary. ఆయన కాంగ్రెసులో పని చేస్తున్నారు. District Ryot Association President Satti Ramanna కాంగ్రెసు ఉద్యమములో పని చేస్తున్నారు. Tuni Ryot Association ప్రెసిడెంటు నిన్నను సాకల్యం యిచ్చేరు. వారందరు కాంగ్రెసు ఉద్యమంలో పని చేస్తున్నారు.

Answering Mr. M. Pallamraju :

మా రైతు సంఘంలో వ్యవసాయంచేసే Zamindars కూడా వుండవచ్చును. రైతు ఉద్యమమునందు సానాభూతికలవారందరు వుండవచ్చును. The Chairman remarks "That is alright we are Digressing: and so Mr. K. Satyanarayana was given up and Achyutha Ramiah was again Called in. Achyutharamiah again :

నీటి వసతులు గవర్నమెంటువారి అధికారములో వుండవలయును. నీటి వాగులు గ్రామ పంచాయితీకి యివ్వవలయును అని కోరుచున్నాను. Inam లలలో జిరాయితీ వుంది. 1925 వ సంవత్సరములో Quit-rent Inam ల సర్వే అయింది. దావా . చేసేరు. ఇలాగ మీకు చేస్తాం అని తెల్ల కాగితములమీద సంతకం పెట్టించేరు. ఒక మారు Petition కూడా పెట్టేము. స్టాంపు కాగితములమీద సంతకం పెట్టించుకున్నారు. Decree లు అయినవి. ఆ ప్రకారము యివికూడా జరుగవలయును. Inam దారుల పక్షము Decree లు అయినవి. Inam దారులమీద జమీందారు దావాచేసినారు. దావాలో చేరని వాళ్లందరకు అయ్యచెయ్యాలి. రూ 200 లు, రూ 300 లు చేసేరు.

Answering the Zamindar of Mirzapuram :

తుని తాలూకా రైతు సంఘం వుంది. President ఎవరో తెలియదు. అది చెప్పుకోనడమే. నేను మెంబరు కాను. నేను జిరాయితీ రైతును. నేను రైతుగానే సాక్ష్యం యిస్తున్నాను. కరణం కాబట్టి బాగా చెప్పగలను అని సాక్ష్యం యిస్తున్నాను. నేను యిప్పుడు కరణం కాను. మా అన్నయ్యగారు పోయి చేస్తున్నాడు. నేను 20 సంవత్సరములు చేసేను. నా సాక్ష్యం స్వయంగా తెలిసినది. విచారించి చెబుతున్నాను. ప్రతి గ్రామం చూసేను.

ప్ర—ఎందుకు?

జ—ప్రతి గ్రామ రైతులు చెప్పడముచేత రైతులువచ్చి తీసుకు వెళ్లేరు.

Estate Inam లు 1929/30 వ సంవత్సరములోను Survey అయినవి. అందరి భూములు సర్వే కాలేదు. ఇనాములు సర్వే అయినపుడు పట్టాలో 4 ఎకరాలు వుండేదానిని సర్వే చేస్తే 4.20 ఎకరాలు అయినది. 6 నుండి 70 అయిన Case లు నాకు తెలియవు.

Questioned by Mr. Pallamraju :

ఇవి అన్ని బంజరులు కుంటలు కలిసిన పట్టాలు.

Answering the Zamindar of Mirzapuram :

Inam పట్టాలు హద్దుల ప్రకారము సర్వే చేసినవి. హద్దుల మధ్యస్థము అన్నదే కొలిచేరు. కోరలువారు ఇనాందార్లకు Decree యిచ్చేరు. దావాలు జరిగినవి. అనుభవ ప్రకారంగా Survey ప్రకారంగా యిచ్చేరు. Judgment Copy లేదు. నెల్లకిందట చెప్పేరు. శిస్తులు జాస్తి అని.

ప్ర—Inam లలో జాస్తి కొలతవచ్చింది అలాగు Estate లో వుండకూడదా?

జ—అంచనానుబట్టి యిచ్చేరు.

Answering Mr. Pallam Raju :

Estate లో Inam లు అధికారులకు, గుమస్తాలకు యివ్వడము అలవాటు.

Answering by Mr. Mahaboob Ali Baig :

గవర్నమెంటు రేట్లు యెక్కువవున్నవి అంతకన్న తగ్గవలయును. తరంవారి చూస్తే చాలును. నిమ్మకట్టుక్రింద వున్నాయి. అల్లిపూరి జిరాయితి. 60, 70 ఎకరాలు వుంది. అక్కడ రూ 10 లు, రూ 6 లు, రూ 8 లు వుంది. అదే యెక్కువ రూ 3 లు కంటె యెక్కువ వుండకూడదు.

Replying the Zamindar of Mirzapuram :

గవర్నమెంటు పన్ను జమీందారుల పన్నుకంటె యెక్కువ వుంది. అదికూడా తక్కువచేయించవలయును. అది నా వుద్దేశము.

నె 19 రు పట్టాలో మా సోదరులు కాపురము చేయలేదు. మేము పంచుకోలేదు. రూ 152 లు యివ్వలేదు. రూ 300 లు ఇస్తున్నాము. నేను కరణం పని చేసేను. **Joint Patta** లు పంచుకున్నట్లు చేయించి **Demarcation** చేయించి పన్నులు కట్టవలయును. గవర్నమెంటువారు చేయవలయును. గవర్నమెంటు వుత్తరవు వుంటే కరణంకు సంబంధం వుండదు. గవర్నమెంటు ఆర్డరు వుంటే కరణంలు యెందుకుచేస్తారు. జమీందారునుంచి యెప్పుడు రాలేదు. Order వస్తే వెంటనే చేస్తాము. 10 సెంట్లు వున్నా యివ్వకపోతే యేలాగు అనుభవము అగును. ఆఖరుకు 1 సెంటుకుకూడా పట్టా యివ్వవలయును.

ప్ర—శిస్తులు తగ్గించవలెను అని చెప్పేరు. 1908 వ సంవత్సరం తరువాత జమీందారులు యెస్టేట్లు కొన్నారు. గ్రామాల రాబడినిబట్టి రూ 20 లు, రూ 30 లు రేట్లు పెట్టుకొన్నారు. Estate Land Act వచ్చింది. శిస్తులు తగ్గిస్తే ఆ జమీందారు యేమికావలయును?

జ—కష్టంలేదు. మా గ్రామానికి రూ 1,000 లు అయితే రూ 30,000 లకు కొన్నారు. రూ 500 లు రేటు అయితే ధర తగ్గుతుంది. ఆ నష్టం యెవరు యివ్వవలయును. పన్నులు తగ్గించకపోతే యేమిచేస్తాము. రైతులు మాడిపోతున్నారు.

Answering Mr. Pallam Raju:

ఆర్థికపరిస్థితులనుబట్టి రైతు నష్టపడినట్లు జమీందారుకూడా నష్టపడవలెను అంటాను.

ప్ర—Irrigation Works గ్రామ Panchayats కు యివ్వాలి అని చెప్పేరు. మీ Complaint యేమిటి?

జ—జమీందార్లు సరిగాచూడరు. ఇష్టమువచ్చిన రైతులకు నుంచి ఇష్టములేనివారికి యివ్వనేయివ్వరు.

Questioned by Zamindar of Mirzapuram:

ప్ర—మరి గ్రామంలో Panchayat వస్తే elections లో పార్టీలు రావా?

జ—పల్లెటూళ్లకు వుండవు. డబ్బులేదు. మా గ్రామానికి Panchayat Board లేదు Panchayat అనుభవము నాకు వుంది. పల్లెటూళ్లలో Party లు లేవు అని చెప్పగలను. ఎక్కడాలేవు. జమీందార్లు వున్న ఊళ్లలో Party లుగాని పల్లెటూళ్లలో వుండవు. 100, 200 మంది వుంటాము. పెద్దలు చెప్పినట్లు వాళ్లు నడచుకుంటారు. జమీందార్ల గ్రామంలో పార్టీలు వుంటాయి. జమీందారి గ్రామాలలో పంచాయితీ వున్నా Party లు వుంటాయి. Irrigation Works తీసుకుంటే అన్యాయం వుండును. మేము అయితే అలాగ చెయ్యము.

Answering Mr. M. Pallam Raju;

జమీందార్లకు రైతును విడటీయవలసిన అవసరము వుంది. గవర్నమెంటు వస్తే ఆ అవసరము వుండదు. గవర్నమెంటు గ్రామాలలో రైతులు పంచుకుంటున్నారు. గవర్నమెంటు గ్రామాలలో పార్టీలు లేవు.

Answering Mr. Mahaboob Ali Baig:

నీటికోసము Rioting లు జరగడం నాకు తెలియదు.

Replying the Zamindar of Mirzapuram:

కరణాలమీద జమీందారుకు యిప్పుడు ఆక్టు ప్రకారము హక్కు యేమిలేదు. జుల్మానా వేయవచ్చును. Suspend చేయవచ్చును. డబ్బు వసూళ్లు ఒప్పుకుంటే అలాగా వుండును. వారి order వుంటే గవర్నమెంటు వస్తు వసూలు చేస్తున్నారు కదా. అలాగ కాదు. Panchayat వుంటే మంచిది. వసూలుచేసేది. మునసబుగాని కరణం కాదు.

Witness No. 132. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Meka Satyanarayana, son of Bulliah, aged 32, cultivation, Vegayampeta, Vegayampeta estate, Ramachandrapuram taluk.

నేను వేగవంపేట రైతును. నాకు 11 యెకరాలు ఒకపట్టాలో భూములు వున్నవి. ఇతరభూములు 3 యెకరాలు వున్నవి. అంతా పల్లం భూమి. ఈ 11 యెకరాలకు రూ 238-7-11 లు చెల్లిస్తున్నాను. ఎకరానికి రూ 21 లు ప్రకారం చెల్లిస్తున్నాను. గోదావరీ కాలువనీరు పారుతుంది. మెరక పల్లం వున్నది. మెరక లేనేలేదు. 11 యెకరాలున్న రెండు ఎకరాలు వున్నవి. మా యెస్టేటులో శిస్తులు యెక్కువగానున్నవి. తగ్గించవలెను. ఆ చుట్టుపట్ల వుండే గవర్నమెంటు భూములకు ఏలాగువేస్తారో అంతవేస్తే బాగుగానుండును. మాచుట్టు గవర్నమెంటు భూములు శివాల వెంకట్రాయపాళెం, ద్రాక్షారామ యీ గ్రామాలు వున్నవి, అక్కడ గవర్నమెంటు 8 మొదలు 10 దాక వున్నది. మా గ్రామంలో హెచ్చుగానున్నవి.

1296 ఫసలీలో నె 1 రు పట్టాకు రూ 39 లు వుంటే యిప్పుడు రూ 5 లు యెక్కువవేసి రూ 44 లు వుచ్చుకొంటున్నారు.

నె 9 ర. పట్టా 9 యెకరముల 60 సెంట్లు రూ 115 లు వుండినది. ఇప్పుడు రూ 10 లు ఎక్కువచేసి రూ 125 లు చేశారు.

1305 ఫసలీ తాలూకు అమరకం రూ 15 లు రేటు వున్నది. గ్రామ మొత్తానికి రూ 5,514-4-0 లు వుండినది.

1914 వ సం॥లో రూ 8,536-13-0 లు వుండినది.

1338 వ ఫసలీలో రూ 8,787-8-0 లు వున్నది. గుమ్మలూరు తాలూకు లెక్కలు యీ క్రిందివిధముగా నున్నవి.

			రూ.	అ.	పై.
1895 వ సం॥లో అమరకం	...	...	6,401	13	9
1300 వ ఫసలీకి ...	...	...	2,215	6	0
1294 ,, ...	...	...	1,501	0	0
1305 ,, ...	...	...	2,497	15	0
1310 ,, ...	...	...	2,969	1	6
1311 ,,	...	...	3,195	10	5

పుట్టుమల్లె రైతులు మెమోరాండం యిచ్చివున్నారు. గ్రామ మొత్తంమీద 90 పుట్ల ధాన్యము మక్తా. 90 పుట్లు, 18 తూములు, 37 మానికలు. 4 వందల పైచిల్లర వసూలుచేస్తారు.

గుమ్మలూరు ఆయకట్టు 180 యకరములు 49 సెంట్లు రూ 469 లు వేశారు. నెల్తూరు గ్రామానికి సె 49 రు పట్టాకు రూ 189 లు పైచిల్లర వేశారు.

వేగవంపేట గ్రామంలో 1916 లో గవర్నమెంటు నీటిసెస్సును తీసివేశారు. మెరక పల్లంమీద 1926 లో జమీన్‌దార్ల చేతిలో వచ్చింది. ముచ్చిలికాలు వ్రాయించుకొన్నారు. నీటి తీరువా వేసినారు. దానిప్రకారం రూ 1,223 లు హెచ్చింది గ్రామ మొత్తంమీద 1883 వ సం॥ మొదలు మెరక, పల్లం అని వుండినది. Documents ను ఫైలుచేస్తున్నాను.

నెల్తూరు గ్రామంలో సాముదాయక భూములను పట్టాకు యిచ్చివేస్తున్నారు. బంజరు చెరువుక్రింద నున్నది స్మశానమునుకూడా అమ్ముతారు. కనువుకుగాను సాలుకు యింత అని యిచ్చివేశారు. జిరాయితి భూములు.

గుమ్మలూరులో చెరువుగర్భంకూడా జిరాయితీకి యిచ్చివేశారు.

The Zamindar of Mirzapuram :

మాది రామచంద్రపురం తాలూకా. రైతుసంఘము వున్నది. నేను అక్కడజరిగిన సభకు (Conference) కు Reception Committee మెంబరుగా చేరినాను. ఒక ఆశా యిచ్చి మెంబరుగా రైతుసంఘంలో చేరినాను. రైతు సంఘానికి ప్రెసిడెంటు, సెక్రటరీ యెవరో తెలియదు. తాలూకా రైతుసంఘానికి మెంబరుగా చేరాను. రైతులు నాతోవచ్చి చెప్పినారు. నేను ప్రచారంనిమిత్తం తిరుగడంలేదు. రైతుసంఘంలో Resolutions కొన్ని ప్యాసు చేశారు. వేగవంపల్లె రైతులంతా పంపుకొన్నాను.

మా గ్రామంలో తమలపాకులు, అరటితోటలు, చెరుకుతోటలు ఎక్కువగా లేవు. జిరాయితీ భూములు ఎక్కడ లేదు. ఇనాం భూములు యెస్టేటువారి స్వాధీనంలో వున్నవి. నాకు యినాంభూములు లేవు.

Mr. M. Pallam Raju :

మా గ్రామంలో 2 యెకరాలుమాత్రమే తమలపాకుతోట వున్నది. 10 మంది వాటాలువేసుకొని చేస్తారు. శివాయి గ్రామంలో వేసుకొన్నారు.

జమీన్‌దారుగారు 1343 ఫసలీలో రూ 300 లు రెమిషన్ యిచ్చినారు. జమీన్‌దారుగారు ఒక Middle School ను మా గ్రామంలో పెట్టారు. 15 వందల రూపాయలు ఖర్చుచేసి ఒక స్కూలును కట్టినారు. జాయింటు పట్టాలు కొన్ని విడదీసినారు. మా గ్రామం సర్వేఅయినది. యెస్టేటు భూములు 4 వందలు మొదలు 6 వందల వరకు ఖరీదుచేసును. యింకా కొన్ని భూములు రూ 150 లగాయతు 350 లు వరకు వున్నది. అంతా పల్లంభూములు.

గుడిగుళ్లలో భూములు వంద రూపాయలు ధరవున్నది. గవర్నమెంటులో తమలపాకులు, అరటితోట వేస్తే నీటి తీరువా యిచ్చుకోవలెను.

జిరాయితీరేటు నాకు తెలియదు. రూ 20 లుడాక వున్నది.

చెరుకువేశేభూములున్ను తమలపాకులువేశే భూములు యిజారాకు యిస్తారు. జిరాయతిభూములు ఎన్నడున్ను తమలపాకులతోటకు యివ్వడం యెప్పుడులేదు. రైతులకు లోపాయకారిగా యిచ్చుకొన్నారు. గాని పబ్లికుగా లేదు.

తమలపాకుల ఆయకట్టు 3 యెకరాలు వుండును. పాటిదిబ్బ నీరువస్తుంది.

పెరుమాళ్లసత్రంలో తమలపాకులు వేసుకోవడానికి యిచ్చినారు. ఎంతకు యిచ్చినారో నాకు తెలియదు. అమరకం యెకరానికి 7 లేక 10 కావళ్లవరకు వున్నది.

తమలపాకులతోటకు యెంతయిస్తారో నాకు తెలియదండి.

Witness No. 133. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Vennakanti Ramachandra Rao, Advocate, Darasi Agraharam, Narasaraopet, Guntur district.

Replying to the questions of the chairman, Mr. Rao stated that he had not submitted any written memorandum. He said that he had come to say regarding the minor inamdars in the agraharam villages. Agraharams were those, where the whole village was an inam.

Continuing, he said that the Darasi agraharam in the Narasaraopet taluk of the Guntur district was granted about 1600 A.D. by the then Hindu rajas and it was confirmed subsequently by the British Government. The whole agraharam was owned for several years by only one family head. Without any division it was handed over from father to son for a long time. Out of 1,800 acres, about 200 acres were given to some Brahman families living in that village for a lower rate of rent permanently by the agraharamdar.

One such Brahman mortgaged the land to a Vaisya. On the property being sold in court auction, it was purchased by X. Mr. Rao's grandfather purchased it from X. Since then the lands were in their possession. Yearly they employed about 10 tenants for the cultivation. Since 1932, the witness was in possession of the land, cultivating them by hired labour. The extent of the land was only 50 acres and out of that, only 30 acres were cultivable.

Proceeding further, the witness stated that he was paying a kist of Rs. 6 to the agraharamdar for those lands. The income from that land, when it was leased out ranged from Rs. 40 to Rs. 200. He was at present getting Rs. 700, because he himself was cultivating the lands. He was also practising as a lawyer at Bapatla. In the year 1933, the Inams Bill was promulgated.

(Here the witness was admonished by the chairman, asking him to remember that he was giving evidence before a committee and not addressing a public meeting.)

Continuing the witness added that due to the mischief of some tenants the villagers were told that the new Inams Act would apply to that land. So they tried to take away the harvest and when his mother protested, she was assaulted. He then narrated how his efforts to seek protection were of no avail, as the Police from the Sub-Inspector to the Inspector-General of Police said that it was a civil dispute and that the Police would not take action. He then narrated how he sent petitions to the Home Member and others.

When he preferred complaints against the villagers in the Deputy Magistrate's Court and Sub-Magistrate's, the tenants moved the High Court and Justice being opined that the Inams Act would not apply to his lands.

Later on he entered into a compromise with the above tenants writing off their dues to the tune of Rs. 300. They also executed deeds in his favour relinquishing the supposed or implied rights of theirs. He then narrated how he was compelled to carry the produce himself as the villagers organized a boycott against him. He was informed by his mother, the witness added, that the Kisan Association was preaching to those tenants that the lands actually belonged to them and not to the inamdars.

Proceeding, the witness again pointed out how there was no security to life and property in that village. The Brahmans were in a minority there and the house of the agraharamdar was broken open into and all the silver vessels and gold were stolen away. He then pointed out that there were only three or four Brahman families and about 600 of the other communities. The villagers had also collected about Rs. 100 for meeting the cost of the litigation. There was a sort of social boycott in that village, he added.

Again the chairman pointed out to the witness that he was giving evidence before a committee and as such he did not want him to indulge in adjectives or get excited.

The witness burst out into a tirade against the Congress for not affording enough protection to the minority community of Brahmans.

Again the witness was reprimanded and asked to state the facts and not to burst into invectives against others.

Mr. Rao continuing added that the Inamdars' Association was started by him and a conference was convened at Bapatla under the presidency of Mr. T. R. Venkatrama Sastriyar. A memorandum was submitted to His Majesty's Government.

Replying Mr. A. Rangaswami Ayyangar, the witness added that all he had had narrated was his personal grievance. Mr. Ayyangar advised him to go to the Police.

Replying to the questions of the Raja of Mirzapur, the witness wanted that the Inams Act should be repealed. He said that the tenants and the inamdars were getting on well with one another. All the trouble arose only after the advent of the Kisan Associations.

At this stage, Mr. M. Srinivasachari, an advocate of Narasapur, interfered and said that the Andhra Provincial Inamdars' Association was dissolved last year itself. There was no such association. The witness was not representing any association.

Replying further to the questions of the Raja of Mirzapur, the witness added that he was getting Rs. 700 from his lands. He was paying only Rs. 6 to the agraharamdar. He stated that when he wanted an interview, it was denied to him. To-day there had been an attempt to separate the tenants and the zamindars. That was bound to result in the disintegration of the nation. In Japan, national unity was obtained by the zamindars and tenants coming to an agreement amongst themselves. He wanted the same method to be adopted.

Replying to Mr. Pallam Raju, the witness stated that cultivation expenses amounted to Rs. 150.

Answering Mr. Venkatachallam Pillai, the witness said that he did not know whether he was a tenant, an inamdar or anything else. They could call him by any name they liked.

The chairman had to reprimand the witness again for not answering to the questions put by a member of the committee in the proper manner.

The witness then read a document in Telugu whereby his grandfather had become the purchaser of that property.

Replying to the further questions of the chairman, the witness said that he was claiming both kudivaram and melvaram rights. The real melvaramdar was the agraharamdar. He did not want that that the Madras Estates Land Act and the Inams Act should be applied to minor inams.

Again the witness burst out, referring to the Queen's proclamation 'Rise of Christian Power' by Basu, 'Economic History of India' by Dutt.

The chairman had to draw the attention of the witness again to the subject-matter under consideration. He then dealt at length and explained to the witness the position before and after the passing of the 'Government of India Act'.

Replying to the questions of Mr. Venkatachallam Pillai, the witness stated that his grandfather purchased the land in court-auction. From 1933 onwards he was cultivating the lands. He did not remember when the Inams Bill was proposed to be enacted. Except his private account book where the payments made to coolies were noted, there was no other document with him to show that he was cultivating the lands. He said that he had also with him a document after 1933, which was a lease-deed.

Witness No. 134. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. Kondapati Subbanna, Kalavalapalle, Kovvur taluk, West Godavari district.

To Questions by the Zamindar of Mirzapuram :

మా గ్రామం కానుమూర్తి కృష్ణరావు జమీందారుగారిది. వేసవికాలంలో పంటలు పండవు. బంజరు భూమి. పశువులు మేస్తే Pound లో పెట్టుతారు. చెరువులు వున్నవి. ముసలయ్యగుంటలో నీళ్లు తీసుకోనివ్వరు. త్రాగుటకుకూడా నీళ్లు తీసుకోనివ్వడం లేదు. దానిని పాడుచేస్తారు. మేము త్రాగకుండా వుండడానికి మాకు పన్నులు హెచ్చుగానున్నవి. నాకు 8½ ఎకరాల భూమి వున్నది. పల్లం లేనేలేదు. అంతా మెరకే. గరుకునేల 4 రూపాయల రేట్లువున్నవి. ఇప్పుడు 5 రూపాయలకు పెంచినారు. గరుకు భూమి వర్షము తక్కువ. అన్నములేక మాడిపోతూవున్నాము. ఈలాటి గరుకునేలకు చిక్కలవరవలో 6 అణాలు లేక 10 అణాలవరకు రేటు వుంటున్నది. పగడశాలలో రెండు రూపాయలరేటు వున్నది. అదిఅయినా మాకు నష్టము. ఎస్టేటు రేటుకైనా తగ్గించితే బాగుగా నుండును. గవర్నమెంటువారి రేటు సవ్యముగానున్నది.

పట్టాలో Joint పట్టాలను విడదీయవలెనండి. ఒకరైతు యిచ్చినవాడిమీదనే జాయింటు పట్టా వుంటే యింక యెవరు యివ్వకపోయినా ఆభూమిని వేలం వేయిస్తానండి. మోటుపల్లెలో ఆలాగు జరిగినది. స్వంత కమతం పోవలెను. పార్లవాడలో కమతంక్రింద భూమిని వుంచుకొన్నారు. కమతం యివ్వకపోతే వారిమీదనే దావా చేశారు. Estates Land Act ప్రకారం యిప్పటికి 20 సంవత్సరములుగా రైతు హక్కులు ధ్రువపడినను అనంతరామయ్యగారు వెల్లడించినారండి. పంట ఎండిపోయినా 6 వందల రూపాయలు యివ్వవలెనని Suit వేశారు. డబ్బు తీసుకొని కొట్టివేశారు. అన్యాయంగా చంపివేశారండి. భూములను వేలంవేసి చంపినారండి. అన్నములేక నోరులేక చచ్చిపోతున్నాము. బంజరులో పశువులను రానివ్వరు. జమీందారుగారు నాకు గత్యంతరము లేదు. తిండి లేదు. కలెక్టరుగారికిగాని యితరులకుగాని చెప్పలేదు.

మా గ్రామంలో రైతు సంఘము లేవండి. కొవ్వూరులో వున్నది అంటారు. యింతవరకు మావూరిలో లేదండి. బంజరునకుకూడా పత్రాలు పుచ్చుకోవలెనని జమీందారుగారు పైకి వ్రాశి బంజరులోనికి రాకుండా చంపివేశారు. మాడ్చివేస్తున్నారు. గత్యంతరము మాకు దేవుడే.

రైతులు శిస్తులను ఎగగొట్టలేదండి. శిస్తులను యిచ్చివేస్తున్నాము. యిచ్చినది మళ్లీ పుచ్చుకొంటారు. మాకు తెరపేలేదు. మా యెస్టేటులో అన్ని గ్రామాలలో జప్తులు వున్నదో లేవో తెలియదుగాని మావూరులోమాత్రం జప్తులు బాగుగా వేయించినారు. డబ్బు వుండేవాళ్లు జమీందార్లవద్ద యిజారాకు తీసుకొంటారండి.

మా గ్రామంలో పార్టీలు లేవండి. జమీందార్లు రైతులకేగాని మాలో పార్టీలు లేవండి.

చెరువుక్రింద 8-10 ఎకరాలు వున్నది. రాశిచెరువు, జగ్గయ్యగుంట యీ రెండు చెరువులక్రింద 16 ఎకరాల భూమి వున్నది. అంతా పోయినది. చెరువులు తెగిపోయి భూమి అంతా కొట్టుకొనిపోయినది. చెరువు మరామత్తు చేయలేదు. కలెక్టరుగారికి అర్జీ పెట్టుకొన్నాము. విచారించి రిపేరు సరిగా వున్నది అని మా పిటీషను కొట్టివేశినారు. Order నాకు తెలియదు. నోటీసులు అందరికి వచ్చిందని మనవిచేస్తున్నాను. మీరే రక్షించవలనండి. రక్షించకపోతే మేము విడుసూ పోవలసినదే.

6 చేరలు జమీందారుక్రింద నున్నవి. గ్రామంలోనుండే భూమి అంతా వారిక్రిందనే వున్నది.

అన్నములేకుండా చచ్చిపోతున్నాము. రక్షించవలెను.

Witness No. 135. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Bobba Ranga Rao, son of Venkatramayya, Kowthavaram, Kistna district.

మా గ్రామం గవర్నమెంటు గ్రామం. కవుతవరంలో మైనర్ యినాములు వున్నవి. యినాం రైతులు అక్కడ చాలా చిక్కులుపడుతూవున్నాము. అంబారంపద్ధతివున్నది. ప్రతి సంవత్సరంకూడా దావాలు వేస్తున్నారు. బాగా పండిన సంవత్సరంలో పంట కిమ్మత్తు వేయించి ముందు ఫసలీలకుగాని దావాలు వేస్తారు. రైతులకు చాలా యిబ్బందిగా నున్నది.

నాకు మైనరు యినాం వున్నది. కవుతవరంలో గవర్నమెంటు గ్రామం అది నాకు 9 ఎకరాల 10 సెంట్లు వున్నవి. జిరాయితీ భూమి.

169/27 లో గుడివాడ మునసబ్ కోర్టులో సూటు వేశారు. యినాం భూములు మైలవరం లక్ష్మీనరశింహశాస్త్రులుగారు ఒకరు, సూరపనేని వెంకటరత్నంగారు మఱియొకరు. నేను రైతును. శాస్త్రులగారిక్రింద రైతును. యినాందార్లకు కుడివారం హక్కు వున్నదని Suit ను వేశారు. Inamdar లు Suit లు వేస్తే High Court లో Suit No. 61/1919 లో తీర్పు అయినది. మాతండ్రిగారికి వెంకట్రామయ్యగారు యినాం కొన్నారు. పూర్వం మేల్వారం నాకు వున్నది. స్వాధీనం తప్పించి possession కు గాను సూటువేశారు. Rights settle చేశారండి.

ఈ మధ్య 1927 లో ఆసరుపద్ధతి ప్రకారం సూటువేశాను. ఓ.ఎస్. నె 169/27 రు ఆసరాపద్ధతి ప్రకారం పంటలో సగానికి వేశాను. నాకు Decree యిచ్చినారు. దావావేశి కిమ్మతు వేయించినాను. మూడు Sets of సూట్సు వేశాము.

మునసబ్ కోర్టు.	సబ్ కోర్టు.	హై కోర్టు.
169/27	47/29	ఎస్.ఎ. 57/31
100/31	44/34	ఎస్.ఎ. 342/36
407/34	195/35	ఎస్.ఎ. 42/36

Mesne profits కు గాని సూట్లు వేశాము. 11 వందలకు, 24 వందలకు, 18 వందలకు మూడు సెట్లుగా సూటు వేశారు. ఎస్టేటులో 7 పుట్లు రెండు పుట్లును Include చేశి గవర్నమెంటు భూములమీద రేటు ప్రకారం పుచ్చుకొమ్మని సగమువారు రేటు యిచ్చినారు. తీర్పులు వున్నవండి.

Estate Land Act apply కాదు.

ఎస్టేటులో చిక్కులను మనవిచేస్తానండి. యెస్టేటులో Fixed money లో వేశారు. మైనరు యినాం అయినప్పటికిన్ని వేశారు.

Estate Land Act క్రింద చావలెనని కోరుచున్నాను.

ఈ యినాం 1927-38 మధ్య యినాందార్లనుండి Registered notice లు రావు. పంటలో సగము ఆవి కంట సరిగా పండకపోతే పూరికేవుంటారు. పంట బాగుగా పండినప్పుడు ఆ దామాషాప్రకారం ముందు సంవత్సరములకు కూడా లెఖవేశి దావా వేస్తున్నారు. Documents లను దాఖలు చేస్తున్నాను.

Witness No. 136. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. K. Subramaniam, Yellamanchili village, Narsapur taluk.

మాకు గోదావరి కాల్వ ఆధారం. మా గ్రామం Proprietary గ్రామం. యిప్పుడు 7, 8 గురు ప్రొప్రయిటర్లు వున్నారు. లక్ష్మణస్వామిగారు ఒకరు వులవర్తివారు. అల్లూరు సూర్యనారాయణ రాజుగారు, నీడా నాగేశ్వరం అంతా Split up అయిపోయినది.

అనకట్ట రాక పూర్వముకూడా 1864 వ సంవత్సరమునకు పూర్వము మా గ్రామంలో wet cultivation వుండేది అప్పుడుకూడా నిలువలు వుండేవి. Anicut వచ్చిన తరువాత నీరు Free గా సప్లై చేయడానికి ఒప్పుకొన్నారు. దీని విషయంలో ఒక G.O. కూడా ప్యాస్ చేసినారు. మామూలుగా wet భూములను రైతులకే యిచ్చినారు. రైతులకే Benefit చేయవలెనని అలా చేశారు. 1870 లో నుండి enquiry చేస్తూవున్నారు. జమీందారు రైతులమీద నీటిపన్ను వేస్తూవున్నారు. పట్టా ముచ్చిలికాలు execute అయినది. B water rate రూ 5-12-0 లు చొప్పునకూడా యిచ్చివేస్తున్నారు.

To questions by the Zamindar of Mirzapuram:

యింతవరకు కట్టడం లేదు. మా గ్రామంలో Dry, wet గాని wet లేదు. మెరక, పల్లం భూములు. ఇప్పుడు రూ 5-12-0లు పుచ్చుకొంటున్నారు. మామూలు wet క్రిందికి తీసికొనివచ్చినారు. Localisation question మీరు పరిష్కారం చేయవలెను. Statistics తీసుకొన్నారు. ఒక Deputy Collector గారిని 1875 వ సంవత్సరంలో ప్రత్యేకంగా విచారణ చేయడానికి నియమించినారు. వారు లిస్టు తయారుచేసి wet dry, dry wet అని లిస్టును వివరములతో తయారుచేశారు. వాటర్ రేటు వేయకూడదని రిపోర్టు వ్రాసినారు. తరువాత గవర్నమెంటువారు selection ను అనగా ఏవి భూములను dry లో నుండి wet లోనికి మార్చ వీలుంటుందో చూడడానికి వ్రాశారు. Localisation చేయక పూర్వము water రేటు జమీందారులు వేయడంలేదు. దీనినే Localisation by Identification and Selection పద్ధతి అంటారు. యీ అధికారాన్ని జమీందార్లకు యిచ్చినారు. వారు Selection చేసి water rate వేయడం ప్రారంభించినారు. ఇది అక్రమమని Court లకు వెళ్లినారు. High Court లో Decree యిచ్చినారు. ఆ decree లో జమీందార్లు నీరు తీరువా వేయడానికి అధికారం లేదు అన్నారు. Right of water రైతులకు Interest అనిన్నీ జమీందార్లకు హక్కులేదనిన్నీ డిక్రీ యిచ్చినారు. యినాం, భూములలోకూడా గవర్నమెంటువారు ఆదేవిధంగా water rate పుచ్చుకోకూడదు అన్నారు. మామూలు wet భూములలో మాత్రం పుచ్చుకోవచ్చును. యెస్టేటువారికి Localisation by Identification or Selection అధికారం జమీందార్లకు తీసివేయవలెనని నా వాదన. దానికిగాను డాక్యుమెంట్లును హాజరు పరచుచున్నాను. రైతులు యీ water right అధికారమును చాలా కాలంనుండి కూడా అనుభవించుచున్నారండి. Specific గా నున్నవి. ఆ ముచ్చిలికాలను దాఖలు చేస్తున్నాను. నీటిపన్ను యివ్వనక్కరలేదని వున్నది.

Settle చేసినాము అని seperate గా water rate వసూలు చేస్తూవున్నారు.

మామూలు wet అను సిద్ధాంతంమీద వసూలు చేయవచ్చును.

ఒక గ్రామంలో 4, 5 వందల ఎకరములను మినహాయించినారు. యీ (5) వందల ఎకరాలమీదనే water rate తీసుకోవడానికి జమీందార్లకు అధికారం యిచ్చినారు.

జమీందారీకి యీ హక్కు లేదు. గవర్నమెంటువారు experience వల్ల సర్దివేశి చేశేవారుగాని ఆ అధికారం జమీందార్లకు లేదు. గవర్నమెంటువారికి proprietary అధికారం వున్నదని 1906 లో తీర్పు వున్నది. Final గా 1913 లో యిది 39 Madras లో వున్నది.

1875 లో Localisation విషయమై రిపోర్టు హాజరుపరచుచున్నాను. పండిత నాగేశ్వర రావుగారు తర్వాత ఒక రిపోర్టు వ్రాశినారు. మొట్టమొదట report వ్రాశినది 1875 లో Subba Rao గారు. దీనినే High Court వారు uphold చేశారు. 39 Madras చూడవచ్చును.

మామూలు పల్లం భూములు అని చెప్పుటకు గ్రామస్థులకే అధికారం యిచ్చినారు. High Court decree in S. A. నె 1352/1923 రుజూలో దాఖలు చేస్తున్నాను. యింకొక జడ్జిమెంటుకూడా దాఖలు చేస్తున్నాను.

యీ సెలెక్షన్‌వల్ల ఒక్కొక్క గ్రామానికి రూ 1,500 లు లేక రూ 2,000 లు వరకు పన్ను హెచ్చినది.

గొంది గ్రామములో జమీందార్లు 226 ఎకరాలను కొన్నాను. మిగిలిన 180 యెకరాలను రూ 1,450 లకు కొన్నారు.

Nempalle : రెండువేల రూపాయలు పెరిగినవి. కలగుడిపాడులో రూ 1,500 ల కున్ను, చించినాడలో 18 వందలకుపైగా పెరిగినది. ముందు రూ 1,598లు యిప్పుడు రూ 3,534 లు, రాయిపాడులో 2 వేలు పెరుగుదల 1929 లోనుండి యీ తేది వరకు యీ పెరుగుదల.

చించినాడకు Permanent rights యిచ్చినారు. Consolidated rent వేశినారు. అందులో అన్ని రేట్లు కలిపివేసినారు. 1835 లో ముచ్చిలికాలు వ్రాశినారు. అదే వసూలు చేయవలెనుగాని ఎక్కువగా water rate వసూలు చేయడానికి అధికారం లేదన్నారు. 1888 లో సర్వేచేసినాము. పరిమితి యెక్కువ అయినది.

పన్ను హెచ్చు చేయవలెను అన్నారు. Suit లో file చేశారు. ఎక్కువ పన్నును defer చేయవలెనని 1858 లో తీర్పు యిచ్చినారు. 1929-33 లోపల మూడు బాచెలు క్రింద High Court వరకు వెళ్లినారు. Consolidated rent మాత్రము పుచ్చుకోవలెను. హెంపుచేయుటకు వీలులేదని తీర్పు యిచ్చినారు. 1888 లో Rent suits 60 వేశారు. పన్ను ఎక్కువ చేసినారు. High Court లో యిదివరకే తీర్పు యిచ్చారు. దానికి వ్యతిరేకముగా తీసుకోకూడదు అన్నాడు.

Settlement చేయించుకుండానున్నారు. సెటిల్‌మెంటు చేసి పన్నులను Raise చేయవలెనని జమీందార్లు ప్రయత్నం చేస్తారు. Survey and Record of Rights ప్రకారం Settlement ఆఫీసర్ చేయడానికి వీలులేదు. సెటిల్‌మెంటు ఆఫీసర్ హెచ్చుచేయడానికి వీలులేదని petition, ఆక్షేపణలు, order అంతా file చేస్తున్నాను. వెనకటికంటె 3 వంతులు రేట్లు పెరిగినవి. సెటిల్‌మెంటు చేయడంలోకూడా Section 168లో complete అయి Revenue Board confirm పూర్తిగాలేదు. Revenue Boardలో అప్పీలుచేయక చేశారు గనుక అన్నారు. Revenue Boardకు అప్పీలు చేసుకొంటాము.

Settlement చేయడంలో well established Rights principals మీద చేయవలెను. రేట్లు మార్పు వుండుటకు వీలులేదు. సెటిల్‌మెంటు విషయంలో గవర్నమెంటువారు చేసివుండు రూల్సు మాడిఫై (modify) కావలెను.

Fair and equitable rent అంటే యిప్పుడువుండే పన్నును hold చేయడానికి వీలులేదు, యీ అంశాన్ని మరచిపోయి పూర్వపు పన్నును తీసుకుని యింకా యితర విషయాలను తీసుకొని నిర్ణయము చేయవలెను.

ప్రైవేటు వేలం తీసివేయవలెను. Suits వేశి వేలంవేయవచ్చునని సవరణ చేయవలెను. మూడు సంవత్సరాలకు ఒక్కసారిగా సూట్లు file చేయకూడదు. ఒక్క సంవత్సరం limitation పెట్టవలెను.

Fair and equitable rent అంటే గవర్నమెంటులో విలాగువున్నదో రేట్లు అలాగు వుండవలెను, గవర్నమెంటువారు వసూలుచేసే పద్ధతినే అనుసరించవలెను. Generalisation వుండరాదు.

Settlement అంతా గవర్నమెంటువారివల్లనే చేయించవలెను. యిప్పుడు వారు చిత్తంవచ్చినట్లు చేస్తారు. గవర్నమెంటు భూముల విషయంలోనుండి అవలంబించవలెను.

He then read a torn document, dated 24th June 1833, granted by the East India Company to the proprietors of Ellamanchili, a petition, giving them permission to collect rents from the ryots and not imposing any extra rent. This petition shows that the Zamindar is only an Izaradar and that he is no proprietor of the soil.

Village Tenure యిలాగుయున్నవి. The contents of the petition as far as it was legible as follows ;—

‘ కంపెనీ సర్కారునుండి దిగుమారుగుమాస్తాలు రామచంద్రగారికి చించినాడ రామరాజుగార్కి వ్రాయించి యిచ్చిన పట్టా. యీరోజు లగాయతు సంవత్సరమునకు 4 వందల రూపాయలచొప్పున సంవత్సరములు 5 యింటికి 2 వేల రూపాయలు * * * * * సర్కారువారిచే ఏర్పాటుచేసి బంజరు * * మినహాపల్లము దుంబాలు, యినాములు, పెట్టుబడి యినాములు పోగా తతిమాజిరాయతీభూములకు పల్లములకు * * ఆమోస్తరుగా మామూలుప్రకారం * * * * గ్రామములు చక్కగా అంబారంచేయించి సాగుబడిచేయించి రైతుకు వివిధమగు బాధలుకలుగకుండా జరిపించవలసినది. * * * * ”

రైతు proprietor of the soil అని High Court decisions.

26 Madras
20 Madras 299
21 Madras

శాశ్వతపట్టాలు వున్నవి. మళ్లీయిచ్చినప్పుడు పన్ను ఎక్కువచేసినారు. Filed a document సెటిల్‌మెంటులో పన్నులు ఎక్కువనివ్వలేదని కేసువేస్తే ఎక్కువశిస్తులను కొట్టివేశినారు. He filed a document.

Village sitesలకు Favourable rent తీసుకొనవలెను, convert చేయకుండా వుండవలెను, జిరాయతీ పన్ను కట్టితే చాలునని తీర్మానించవలెను.

నీటి తీరువా వేయకూడదు అని తీర్మానించిన కాగితములు. Filed.

Witness No. 137. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Vommi Seetamma, Vangalapudi, Rajahmundry taluk.

మా జమీందారు గారు వ్యాడేవు పారు వంగలపూడి గ్రామంమీది. నాకు 9 ఎకరాలు భూమి వున్నది. మా మనమడు అంకయ్య పేర 3 ఎకరాలున్ను నా కొమారుని పేర 6 ఎకరాలున్ను వుండినవి. నా మనమడు మైనరు. మా భూములను మూడు మాసములకు ముందు జమీందారుగారు మా స్వాధీనంలో లేకుండా వశపరచుకొన్నారు. శిస్తులు కట్టివేశినాము రూ 60 లు శిస్తు చెల్లించేవారము. 20 రూ మైనరు పాలాలకు యిచ్చేవారము 40 రూ. కుమారుని భూమికి యిచ్చువారము. బకాయి కొంతవున్నది. అందరు బకాయినుండే మాస్తరుగా మేముకూడా కొద్ది బకాయిలో నున్నాను. యీ భూములు 40 సంవత్సరాలనుండి మా స్వాధీనములోనే వుంటూ వున్నది. మేము యీ భూమిని పాలుకు యిచ్చివుంచినాము. రైతులు సాగుచేస్తూ వున్నారు. మా భూములను రూ 30 లకు పాలుకు చేస్తున్నారు. ఎందుకు తీసుకొన్నారో నాకుతెలియదు. మాకు నోటీసు పంపలేదు మాకు ఏమితెలియకుండనే మూడు మాసములకు ముందు స్వాధీనపరచుకొన్నారు. మా పాలువాడు Rangoon కు పోయినాడు. వాడువెళ్లి 2 సంవత్సరములు అయినవి. మునసబ్ గారు మా భూములను వేలం వేశినారు అన్నారు. మాకు ఏమితెలియదు. మాకువేరే ఆధారం లేదు. మేము రూ 12 మాత్రమే బకాయిపడి వున్నా యీ 12 లకు యివ్వడానికి సిద్ధముగా వుండినాము. కర్ణముగారు డబ్బు పుచ్చుకోవడానికి వీలులేదు. మీ భూములను వేలంవేశినారు అన్నారు. నా మనమడు మైనరు. చిన్నవాడు. నా కోమారుడు జబ్బుగానున్నాడు. మంచంపట్టినాడు. అందువల్ల నేనువచ్చినాను. మేముతిండిలేక బస్తువున్నాము. మాకు ఎవరు దిక్కులేదు. మా ప్రక్కన వుండే రైతుకు యిచ్చివేశినారు. వానికుప్పలు మాచేనిలోవేశినారు. అప్పుడే నాకుతెలిసి నేనుఅడిగినాను.

మీరే రక్షించవలెను.

Witness No. 138. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Gangamma, Jaggannapeta, Gopalapuram estate, East Godavari district.

మాది మొఖాసాగ్రామం. నాకు 68 యెకరాలు వున్నవి. పల్లంలేదు. అంతా మెరకభూమి. శిస్తు రూ. 0-8-0, 0-10-0 వుండినది. యిప్పుడు రెండు రూపాయలు వేశారు. యెకరానికి రెండురూపాయలు పెట్టించినారు. నాకు పశువులు వున్నవి. పశువులను జంజరులో రానియ్యడంలేదు. మంచినీళ్లు త్రాగడానికికూడా రానియ్యడంలేదు. యీ మొఖాసాదారు మమ్ములను అన్నివిధాలుగా ఏడిపిస్తూ వున్నారు. మామీద కోపము. మమ్ములను భూములను వదలివేయమన్నారు. అన్ని భూములను వదలవలెనన్నారు. మేము ఎలా వదలుతాము. మాకు వేరేభూములు లేవు అన్నాము. నిరుడువదలండి అన్నారు. నిరుడు మేము సగము సాగుచేశాము. సగము తొలగించినారు. దొర పేర్లు రామస్వామిగారు, వెంకయ్యగారు, లక్ష్మయ్యగార్లు. ముగ్గురికిన్ని చెందినది.

మా పశువులను పొలాలలో రానియ్యరు. మంచినీటిచెరువుకు రానివ్వరు. పొరుగూరికి వెళ్ళతామండి అన్నాము. వెళ్లిపొమ్మన్నారు. ఎక్కడికిపోవడం తెలియడంలేదు. అన్నివిధాలుగా బాధపెట్టుచున్నారు. నాకు 26 పశువులును 4 వందల మేకలువున్నవి. చాలాభాగము చచ్చిపోయినవి. మేపడానికి తావులేదు. దిక్కులేదు, మాకు మనుష్యులులేరు. దిక్కు ఎవరులేదు, యీలా ఏడిపిస్తూవున్నారు.

Witness No. 139. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Mirza Ali Naki Sahib, son of Aga Jan Sahib, aged 65, cultivation, Dasaripadu, hamlet of Venkatayapalem village, Vegayammapeta estate, Ramachandrapuram taluk.

The CHAIRMAN :

ప్ర—ఏమి చెబుతారు మీరు?

జ—నాకు యెస్టేటులో పల్లం 3 యెకరాల 33 సెంట్లు భూమి వుంది. 91-0-0 శిస్తు. గవర్నమెంటు పన్ను లుగాక.

ప్ర—యెంతకాలంనుంచి యిస్తున్నారు?

జ—10, 12 సంవత్సరాలబట్టి యిస్తున్నాం. కాపులదగ్గర మేము కొన్నాం. ఏమి పండడంలేదు. పండితే 7, 8 కావిళ్లు పండుతుంది యెకరానికి. అందులో 4 కుంచాలు మెరక, యేమి పనిచేయదు. బాగా పండితే రెండు పుట్లు పండుతుంది. ఈ రోజులలో 50 రూపాయలు చేస్తుంది. ఇంతకుపూర్వం అంతకన్న తక్కువగా వుండేది. శిస్తు దండుగ యిచ్చుకుంటున్నాము.

ప్ర—శిస్తు తగ్గించాలంటారా, యెంత తగ్గించాలి?

జ—గవర్నమెంటు శిస్తుల ప్రకారం తగ్గించాలని మాకు దూరంలో గవర్నమెంటు జిరాయితీ యున్నది. దానికి రూ 9-0-0 లకు యెక్కువయుండదు. ఆ భూమి మా భూమికన్న మంచిది. దీనికన్న యెక్కువ పండుతుంది. మేము స్వంతంగానే చేస్తాము వ్యవసాయం. మేము 7, 8 పుట్ల భూమి చేస్తున్నాం మొత్తముమీద. అందువల్ల వైనంచెప్పలేను. (Presents a petition) బకాయిపడ్డారని దావాలుచేసి భూమి వేలంవేస్తూంటే 100 రూపాయలుయిచ్చి రశీదుతీసుకొన్నాను. 45, 46 ఫసలీల శిస్తు చెల్లించుకున్నాం. రశీదు లిచ్చారు. (files reccipts) అదికాక 46 ఫసలీలో వేలంవేస్తామంటే 100 రూపాయలు కట్టాను. మరల 47 ఫసలీ. శిస్తుకు వేలంవేసి తానే కొనుక్కున్నాడు. మేము డబ్బిచ్చి వేలం రద్దుచేయమని అడిగినాము. వేలంరద్దుకాలేదు ఫలసాయం తాలూకు రూ 19 లు నిలవయున్నది. దివాణంలో నిలవయున్న రూ 19 లు బాకీక్రింద కట్టుకోమంటే ఆర్డర్లు రాలేదన్నారు. ఆర్డర్లు వచ్చిన తరువాత వెళ్లినాను. 20 రూపాయలు యింకా అదనంగా యివ్వాలని చెప్పినారు. మేము కట్టుకోలేమని చెప్పినాను.

ప్ర—భూమి మీదగ్గరేయున్నదా, తీసుకున్నారా?

జ—మా స్వాధీనంలోనేయున్నది.

Answering questions put by the Zamindar of Mirzapuram, the witness said: మాకు పల్లం 3 యెకరాల 30 సెంట్లు భూమి వుంది. నేను స్వయంగా సాగుచేస్తాను. రైతుకు కౌలుకు యివ్వను. కొంత మామూలు పల్లం, కొంత మెరక పల్లం.

Mr. MAHABOOB ALI BAIG:

ప్ర—వేలం యెందుకు రద్దుచేయలేదని అడగలేదా?

జ—రద్దుచేయమంటే 20 రూపాయలు అడిగినారు.

ప్ర—Deputy Collector వద్ద petition పెట్టుకోలేదా?

జ—పెట్టలేదు.

Mr. M. PALLAM RAJU:

ప్ర—District Collector వద్ద petition పెట్టాలి అనే సంగతి మీకు తెలియదా? తెలిసివెళ్లలేదు.

జ—మాకు యేమి తెలుసును బాబూ! మేము అటువంటి వ్యాపారం చేశామా, చెందేమా.

The CHAIRMAN:

జమీందారుగారికి యిప్పుడైనా వ్రాసుకోండి, ఈ సంగతులన్నీ.

Witness No. 140. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. Sunkavalli Chinna Venkanna, son of Subbayya, aged 45, cultivation, Gapavaram Agraharam village, Kovvur taluk.

The CHAIRMAN:

ప్ర—ఎవరిది యీ అగ్రహారం?

జ—వైష్ణవులది. అప్పలాచార్యులు, చిరంజీవిగార్లది. నాకు 12 యెకరాల మెరక భూమి వుంది. యెకరానికి రూ 20, 22 కూడా వుంది. మెరకలో జొన్న, కంది, బుడమ వేస్తాము. సాగతోట అవ్వదు. శిస్తులు యెక్కువైనవి కనక తక్కువ శిస్తులమీద పట్టా యిప్పించవలసినదని కోరుతాను.

ప్ర—తక్కువంటే యెంతని నీ అభిప్రాయం?

జ—జిరాయితీ రేటు కట్టించమని. మా ప్రక్కన నిడదవోలు జిరాయితీ యున్నది. మా గ్రామం దరిని నిడదవోలు భూములు, గవర్నమెంటువి వున్నాయి. ఎకరానికి రూ 4, 5 లు వుంది అక్కడ రేటు. మాకుకూడా యెకరానికి రూ 4 వుంటే బాగుంటుంది. ఎకరానికి బాగా పండితే పందుం జొన్నలు, పదుం కందులు అవుతుంది. అమ్ముకుంటే రూ 20 వచ్చేరావడం. ఏమీమిగలదు. మీరు యెక్కువ శిస్తు కట్టుకోండి. లేకపోతే భూమి వదలిపెట్టవలసియుంటుంది అని చెబుతున్నారు. అట్లా వదలిపెట్టకుండా చేస్తున్నాం.

Mr. V. V. JOGIAH PANTULU:

ప్ర—మీప్రక్కన వాడపల్లి వున్నదికాదూ?

జ—ఉంది. అక్కడ గవర్నమెంటు రేట్లు యెట్లా వున్నాయో నాకుతెలియదు.

The ZAMINDAR OF MIRZAPURAM:

మీ గ్రామం సర్వే అయిందా?

జ—కాలేదు. వారు చెప్పినట్లు మేము యివ్వడంకాని సర్వేకాలేదు. 20 సంవత్సరాలనుండి ఈ భూమి చేస్తున్నాను. ఈ శిస్తు 6 సంవత్సరాలనుంచి యిస్తున్నాను. ఇంతకుముందు 18-0-0 శిస్తు యిచ్చేవాడిని. యింతకుముందు యీ భూమి నాక్రిందలేదు.

Witness No. 141. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. Gada Ammanna, son of Veerayya, aged 40, cultivation, Chinnayagudem village, Errampeta estate, Kovvur taluk.

The CHAIRMAN :

ప్ర—ఆ యెస్టేటు యెవరిది ?

జ—తాడేపల్లి చిరంజీవరావుగారిది. వారు యాదవోలులో వుంటారు. నావంతు 100 యెకరాలుంది. మెరకలో చోడె, గంటె వేస్తాము. ఎకరానికి 1 రూపాయిపై చిలుకు వున్నది. మా పట్టాకు అంతకు 184 రూపాయలపై చిలుకువున్నది. అంతక్రితం మా తండ్రివాసిన కౌలు యెస్వుకంటే 1889 లో, ఆ చెలకలకే 104 యెకరాల పట్టా సర్వేకానప్పుడు దరిమిలా సర్వేచేసిన తరువాత 197 యెకరాలు 39 సెంట్లు అయింది.

ప్ర—ఎవరు సర్వేచేయించారు !

జ—ఆ యెస్టేటులో నల్లచెరువు సత్రానికి ఒక వాటాయున్నది. వీరు, వారు అంతా కలిసిచేయించారు. అప్పుడు Collector గారి management దరిమిలాకూడా చెట్ల పన్ను వగైరా కడుతున్నారు. మా పట్టాకి కౌల్లున్నాయి. చుట్టు హద్దులువ్రాసినారు. (He files them) పట్టాలు యిప్పుడు లేనేలేవు.

Answering questions put by the Zamindar of Mirzapuram, he said :

శిస్తులు రెట్టింపు హెచ్చుఅయినది. మాచుట్టుప్రక్కల దేవరపల్లి వగైరా గ్రామాలున్నాయి. వాటికి 0-4-0 లగాయతు 0-8-0 వరకూయున్నది. అల్లాచేస్తే మా గ్రామానికికూడా బాగాయుంటుంది. మాగ్రామానికి పొలిమేర దేవరపల్లి యెకరానికి 0-7-6. ఈ నెంబరులోనే ఒక పంటచెరువున్నది. అది మేము స్వంతంగా పోయించుకుంటే మాదన్నారు. మా తండ్రి త్రవ్వించినాడు ఆ చెరువు స్వంతఖర్చుతో సర్వేలేదు. విడదీసి మాదే అంటున్నారు, మరమ్మతుచేయించదు. మామూలు శిస్తు పుచ్చుకుంటున్నారు. జమీందారుగారికి 4 registered noticeలు యిచ్చాము. కాని యేమీ సమాధానం చెప్పరు. ఈ సంవత్సరం చేను యెండిపోయింది. ఆ చెరువులో చోది వచ్చిపోయింది. గట్టు శిఖస్తు అయినాయి. మాతండ్రి మరమ్మతుచేయించి 40, 50 సంవత్సరాలయింది. దరిమిలా మరమ్మతులేదు. మాకు బకాయిలేదు.

ప్ర—మీ భూములు నారింజతోటలు వేస్తారా ?

జ—దేవరపల్లిలోకూడా తోటలువేస్తున్నారు. మాభూమికన్న దేవరపల్లి భూమి మంచిది. మేము స్వయంగా సాగుచేస్తున్నాము. పశువుమేతకైనా గడ్డి సరిగా పట్టదు.

ప్ర—మీరు పొగతోటవేస్తున్నారుకాదా ?

జ—చెడ్డభూమైనా పెంటకట్టుకుంటె పొగతోట అవుతుంది. నూతులు చాలాఖర్చుపెట్టి త్రవ్వితేకాని తోటలు పండవు. మూడు మావ్వలు పెంటతోలితేగాని యేమీ అవదు. నూతులు చాలా లోతు త్రవ్వితేకాని నీరు పడదు. మా జమీందార్లు త్రవ్వించితే 3 వేల రూపాయలుపై చిల్లరఅయింది బోరింగుకు మేము 6 గురు అన్నదమ్ములము Engine తో నీరుతోడపెడుతున్నాము. మా గ్రామంలో రైతుల సంఘాలులేవు. మా గ్రామంలో 7 నిలువులకు తక్కువలోపడదు నీరు. మంచినీళ్లేపడతాయి. నుయ్యి త్రవ్వి మరల 100 అడుగులు boring వేస్తేకాని నీరు పడదు. అన్నీ స్వయంగా రైతులు చేసుకొన్నవే. (Files a petition regarding Kannayagudem.)

Witness No. 147. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. M. Sreenivasachari, son of Varathachari, Advocate, Narasapur.

The witness first submitted that he had already submitted a memorandum containing statistics relating to the inam villages.

The CHAIRMAN : *Q.*—You have got many inam villages in Narsapur taluk. Wherefrom you got statistics for all villages?

A.—I got statistics in some cases from karnams and in some cases from the inamdars. I am the owner of 8 acres 5 cents of inam land in one village and 24 acres in another village. I am also the Secretary of the Taluk Inamdars' Association.

Q.—What is the rent you are paying to the inamdar?

A.—I am an inamdar myself. Except that I pay quit-rent and water-tax to the Government, I am not paying rent or tax to anybody else. I own 8 acres of land in one village and 24 acres in another village. That is all my interest as an inamdar.

Q.—What is the relationship between yourself and the inamdar of the village?

A.—So far as my land in Venkataramapur is concerned, I am a *bona fide* purchaser there.

Q.—In the village in which you have got 8 acres, has there not been a proprietor for that village or is that a Government village where you are paying only quit-rent?

A.—It is an inam village.

Q.—I was simply trying to understand what is the relationship between you and the original inamdar.

A.—It is a whole inam village belonging to one person granted in the year 1751. The name of the grantee was Tatachar Dikshitulu. His descendants now own only 40 acres out of the 140 acres of land granted to him. His descendants and some others who purchased the remaining 100 acres of land in that village own the whole village. I do not know whether the original inamdar was enjoying the income of the land by cultivating it himself or he was enjoying the rent by collecting it. I do not know how the inamdar was getting money from his land. In 1907 my father purchased by a sale-deed some lands from another who purchased those lands in court auction. I have got the registered sale-deed. Subsequently in 1922 I purchased 1 acre 59 cents for Rs. 1,570 and then in 1923 I purchased 1 acre 15 cents for Rs. 1,500. I do not know what those people who sold their lands were doing in 1907. When I purchased the land in 1922–23, there were some ryots on the land. When the lands were given possession to me, I gave them to other tenants for a higher rent. Whatever might have been the nature of the transaction when the whole inam village was got by one gentleman and whatever might have happened before I purchased, when I purchased I became co-owner or part owner of the inam village.

(One Member of the Committee asked whether he was a sharer. The witness replied no.)

Then the witness continuing said:

"I have got absolute right over my land and I am leasing it out. I have got both melvaram and kudivaram rights. I am getting rents under lease-deeds executed by the tenants.

"Now in the second village which I referred to above I have got 24 acres. Recently in 1922 we filed suits and it was decided in A.S. Nos. 68 to 84 of 1929 that we had both the warams and that the ryots had no right. Now I have got both the warams. That decision became final. It was not reversed. Out of 24 acres, only 10 acres are involved in litigation. I have spent more than Rs. 4,000 for these 10 acres of mine. In two courts I contested the suit, i.e., in Munsif's Court and Sub-Court. For about 80 acres of land which are involved in litigation, we have spent a very large sum of money not only in civil litigation but also in criminal. In addition to this, we have had failure of crops in the last one or two years. Under the amended Act only such lands as are involved in litigation are exempted." [Here the witness read section 8 (5) of the Act.]

Then the witness said:

> "The first point I want to submit is that the inam villages should not be reduced to the position of zamindari villages. The inam villages are very small in extent. I have shown the extent of inam villages in statement No. 1. (Here the witness gave figures showing what the total acreages were that were previously granted in some of the villages as inams and how disintegration had set in among them and how small the present acreage which the inamdars possessed, viz., in some cases even below 5 acres each.)
>
> "The second point I want to submit is that most of the villages have been sold for large amounts. This is shown in table No. II. I have given the value of the land per acre in Tanuku as Rs. 2,500 and in Bhimavaram as from Rs. 800 to Rs. 2,500 and in Johampudi Rs. 1,600 per acre.
>
> "The third point is this. Since these lands were granted, we have been enjoying both the warams. In the case of Atlapadu wet lands, bangers were granted. I want to file three or four sanads which were granted to me."

Then the witness was asked by the Chairman to read the operative portion of the document relating to the original inam grant which was in Telugu and he read it. Then continuing his evidence he said as follows:—

> "In all the decrees that have been obtained by us against the tenants, the right to both warams has been granted to us. The holdings have now become very fragmentary and they do not justify further fragmentation."

Then coming to the Act itself the witness said:

> "I say the amount of compensation that is provided for the inamdar under the present Act is very low. It should be fixed as one-third or two-thirds of the market value of the land prevailing at the time. The present rate of compensation, viz., one year's rent or so works great hardship and injustice to the inamdar. So a

formula may conveniently be fixed, say, of giving one-third or two-thirds of the market value of the land to the inamdar as compensation for the loss of his kudivaram right. I think roughly it may be fixed as Rs. 400.

"Then the special rules of procedure and evidence should be abrogated, because all documentary evidence has been shut out; however much you may provide for compensation, it would be impossible to prove to what extent and what amount of relief the inamdar is entitled to under the special rules of procedure that has been prescribed in the present Act. The clause relating to private land as understood in the zamindaris does not and should not apply to inamdars. There is no private land in the inam villages as there is in the zamindari villages. In the case of inams everything belongs to the inamdar. The right of self-cultivation is not at all reserved in the case of inamdars."

Then the witness filed copies of sale-deeds.

The ZAMINDAR OF MIRZAPURAM : *Q.*—What taluks do you represent?

A.—Narasapur and Tanuku.

Q.—Can you tell me the price per acre of land in the canal tracts?

A.—In the canal tract, it is generally from Rs. 800 to Rs. 2,500 now. That is the current price. It was selling at not below Rs. 2,500 until 1932.

Q.—May I know what do you get per acre?

A.—I have got 9 acres and 82 cents and I get 116 bags of paddy for them.

Q.—These are Government ryotwari lands?

A.—They are in the inam ryotwari villages.

Mr. MAHBOOB ALI BAIG : *Q.*—Would you admit that if the original guarantee had no right for both warams, but only the melvaram right on the land, you will also be entitled only to the melvaram right? Is that a correct position?

A.—Even though the kudivaram right might not have existed before the land was purchased, it might have grown afterwards.

Q.—Are there cases in which the agraharam villages have been declared as estates even without the inams legislation?

A.—Not to my knowledge.

Q.—In both the cases, viz., where suits were filed even under the Act of 1908 and those which are filed under the new Act, the provisions are similar as far as landholders are concerned?

A.—No, no.

Q.—Do you know whether, at the time of the passing of the Act of 1908, there were any contracts entered into after 1898 in which there were stipulations of enhancement of rent and if so, could it be evidence as against the tenants?

A.—No.

Q.—With regard to private lands, there are provisions in the Inams Act giving rights to the inamdars to have private lands of his own?

A.—Yes, but they are not useful.

Q.—You mean they are not sufficient?

A.—No, they are not at all useful.

Q.—You were just telling us that as soon as you purchased the land, you gave it to some other tenant because he agreed to pay better rent? Is it or is it not a basis to consider that what the tenant pays to you is rent—rent in the case of zamindar and land revenue to Government in the case of ryotwari lands?

A.—What the tenant pays to us is the lease amount and it is not rent.

Q.—It is higher than land revenue that is paid to the Government in the case of ryotwari lands?

A.—It is higher in some cases. If improvements had been made in the land and if we had spent money for such improvements we enhance the rent only in such cases. In other cases we impose only ordinary rent. So the relation between the inamdar and the tenant is very amicable.

Q.—Are you aware that in several cases, after the Act of 1908 was passed, several suits were filed because the tenants were in arrears of rent and the inamdars tried to eject the tenants from the lands?

A.—In 1922, the tenants refused to pay their rents. This year they have paid only a very small amount. But we have not filed suits.

Q.—Do you know there were lots of cases between the tenants and the inamdars because of arrears of rent and the latter tried to eject the tenants from their lands?

A.—In the Narasapur taluk there are five inam villages and there are no suits. In very rare cases only we file suits.

The ZAMINDAR OF MIRZAPURAM: *Q.*—How much do you get for the lands that you lease out?

A.—I cultivate some lands myself. The rest I lease out.

Q.—You were saying that you were owning 10 acres of wet land. Do you lease them out for wet cultivation or you yourself cultivate them?

A.—Six bags per acre in one village and eight bags in another village.

Mr. A. RANGASWAMI AYYANGAR: *Q.*—You said there is no such thing as private land in the inam villages. Do you mean to say that no provision in the Act is necessary for providing for any private land? If the provision relating to inamdars is abolished, it does not matter. As it is, do you want a separate provision in respect of the inamdar or not?

A.—Some lands must be reserved for the inamdar and for others over which the kudivaram right is taken away, compensation should be adequately given to them.

Q.—You want to be differently treated from the zamindars so far as private lands are concerned?

A.—We have no private lands.

Q.—Now that the provision relating to the inamdars in the Estates Land Act has undergone a change, you would like to be treated differently from the zamindars in the matter of private lands?

A.—Yes, yes.

Q.—Different in what respect?

A.—Whether before the Act or after the Act, we have purchased the lands for valuable consideration and we want that our lands should be treated as private lands and not as ryoti land.

Witness No. 143. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. Guduri Ayyanna, son of Lakshmayya, aged 40, cultivation, Lakkavaram village, Lakkavaram estate, Kovvur taluk.

The CHAIRMAN:

మా ప్రొప్రైటరు మంత్రిప్రగడ భుజంగరావు. మాకు అమ్మపాలెంలో భూమి వున్నది. పల్లం రేటు రూ. 6 మెరక రూ. 1 వుంది. మిగిలిన రైతులకు మెరక రూ. 1 నుంచి రూ. 3 వరకూయుంది. పల్లానికి రూ. 4 లగాయతు రూ. 10 వరకున్నది. అది తగ్గించాలి. పల్లానికి రూ. 4 చేస్తే బాగుంటుంది. మెరకకు సర్వత్రా రూ. 1 చేస్తే బాగాయుంటుందని నా అభిప్రాయం.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—మీకు రూ. 10 రేటులో పల్లం ఎంతయుంది?

జ—400 ఎకరాలలో 10 ఎకరాలకు మాత్రం రూ. 10 రేటున్నది. 3 వేల ఎకరాలలో 5, 6 వందల ఎకరాలకు రూ. 3 వుంటుంది. లక్కవరం గ్రామంలో రైతులంతా మీటింగుచేసి నన్ను పంపితే గ్రామం తరఫున వచ్చాను. దానికి ఆధారం ఎర్రకాలవ, అందులో నీరు ఎప్పుడూ యుంటుంది. కాలవగట్లు తెగి చేలమీద పడిపోతోంది. 20 సంవత్సరాలక్రితం బాగుచేయించారు.

Witness No. 144. Rajahmundry. 22nd January 1938.

Oral evidence of Mr. Kruttivanti Venkateswararao, son of Venkata Krishnayya, aged 25, cultivation, Pedda Gollapalem village (Kruttivennu estate belonging to K. Nageswararao Pantulu).

The CHAIRMAN:

బంజరులు సముద్రపువార వుండేవి. ఇప్పుడు ఎకరానికి నజరానాకట్టి పొరుగూరువారికి ఇచ్చారు. స్వంతంగా కొన్ని సర్వీ తోటలు వేశారు. మిగిలిన బంజర్లన్నీ పర్రలే. మామూలుగా ఇసకనేల. వర్షం కురిసినప్పుడు

గడ్డి పడుతుంది. Communal poramboke అని లేదు. నిడమ్రులో 75 యెకరాల చెరువుంది. ఆ చెరువు క్రింద 200 యెకరాలు సాగవుతోంది. 1925 లో ఉప్పెనవచ్చి అది పాడుఅయింది, తరువాత బాగుచేయడం లేదు. పూర్వం జమీందారుగారైనా మరమ్మతులో నాలుగోవంతు యిచ్చేవారు. వీరు వచ్చిన తరువాత ఇవ్వలేదు 25 యెకరాలు వారి స్వంత సాగుకొరకు విడగొట్టించుకున్నారు. కాని యింతవరకు యేమీచేయలేదు. ఈ సంవత్సరం పండలేదు. వర్షాధారం remission కొరకు పెట్టుకున్నారు కాని remission యివ్వలేదు. Debt Relief Act వస్తోందని శిస్తు పాత బకాయీలక్రింద వసూలుచేస్తున్నారు బలవంతంగా. అది చేయకూడదు. (Files the correspondence between the Zamindar and ryots) సముద్రంలోనుంచి ఉప్పెన వచ్చినప్పుడు ఒక పాయపడింది. అందులో పల్లెవాళ్లు చేపలుపట్టుకుంటే మా బంజరులో పడింది. కనుక అందులో మాకుభాగంకావాలని జమీందారుగారు కోరినారు. రైతులు వారికి హక్కులేదన్నారు. అప్పుడు 144 శిక్షకారిపెట్టి రిజర్వుతీసుకువచ్చి కొట్టించితీసుకున్నారు. అప్పుడు నాగేశ్వరరావు పంతులుగారు జైలులో యున్నారు. ఆయన వచ్చిన తరువాత మాకక్కరలేదని వదలేసుకున్నారు. ఇప్పుడు మరల manager గారు యివ్వాలని నిర్బంధం చేస్తున్నారు. యీ సంగతి యింకా నాగేశ్వరరావుగారికి చెప్పలేదు.

Witness No. 145. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Bandaru Brahmaraju, son of Subbaraju, aged 35, cultivation, Penuguduru village, Pithapuram estate.

The CHAIRMAN:

నాకు గొల్లప్రోలు, తాటిపల్లి, పిఠాపురం యెస్టేటులో నాకు భూములున్నాయి. నేను పిఠాపురం యెస్టేటులో 12-0-0 యెకరానికి యిస్తున్నాను. పంట, మెరక పల్లంకూడాయున్నది నాకు. 10, 9 యిస్తున్నాను. గరువు కూడావుంది అందులో. ఆ రేట్లు చాలా యెక్కువ. పర్రలు salt పండుతుంది. నా భూమిలో సగం భూమి Salt పండుతుంది. గవర్నమెంటు salt factory కూడావుంది. పల్లం యెకరానికి 4-0-0 వున్నాగాని గిట్టదు. నాకు పెనుగుదురులో salt భూమివున్నది. 33 నెంబరు పట్టా పెనుగుదురులో 1879 లో 54-0-0 చెల్లింది. ఇప్పుడు 102 రూపాయలవరకువుంది. (Files concerning papers) 1913 లో సర్వే అయింది. సర్వే అయిన తరువాత యెక్కువయింది. పెనుగుదురు సరిహద్దులోది నడకుదురు గ్రామం. 1913 లో record of rights అయింది. మామూలు పల్లానికి నీటి తీరువ అక్కరలేదని గవర్నమెంటువారు యేర్పాటుచేశారు. 1913 లో, 1923 సంవత్సరం లగాయతు ఆ తీరువ మాకు యివ్వవలసిందని పుచ్చుకొంటున్నారు జమీందారుగారు. జమీందారుగారు యీ తీరువ తీసుకోకూడదు. మామూలు పల్లానికి గవర్నమెంటుఅయినా ఒకటే, జమీందారైనా ఒకటే. (Files paper) యీ గ్రామంలో సాముదాయక భూములు కొన్ని, చెరువులు, పుంతలు కొన్ని, గయాళు పర్రభూమికూడా యిచ్చారు. పశువుల మేతకు పనికివచ్చేది. అది దివానుగారు సాగుచేస్తున్నారు. 23 యెకరాల చిల్లర ఒకటి, 3 యెకరాల చిల్లర ఒకటి యెకరం ఒకటికి 1-0-0 వుంటుంది Record of rights చేసినప్పటికి. ఏ తరగతిలో భూములున్నవీ, సాముదాయక భూములు యెట్లాయున్నవి యీ record లో కనిపిస్తుంది. సాముదాయక భూమి అని వున్నది కాని communal Poramboke అని లేదు. నడకుదురు గ్రామంలో సాముదాయక భూములు జమీందారు అమరకంచేయకూడదని 1841 ఫసలీలో ఆర్డర్లు యిచ్చినారు. దరిమిలా ఆ భూములన్నీ అమరకం అయినవి. 1863 నాటికి ఆ గ్రామానికివచ్చే జమీందారి tax 2,100-13-7 వెరశి 1,784-0-0 చెల్లుతోంది. 1885 సం॥ నాటికి ఆదేభూమికి 2,600 చెల్లుతోంది. కట్టుబడి 2,400-5-4 చెల్లుతోంది. 1913 సంవత్సరంనాటికి ఆ శిస్తు 3,294-0-0 అయింది. నీటిపన్ను 900 రూపాయల చిల్లర యెక్కువ కట్టినారు.

The ZAMINDAR OF MIRZAPURAM:

సర్వేఅయిన తరవాత యెక్కువ కట్టినారు. ఆ పన్ను సాముదాయక భూములు ఆక్రమణవిషయంలో భూపతిచెరువు పశువు మేతకు పనికివస్తాది. పెనుగుదురులో 1922 సంవత్సరం ప్రాంతంలో 700 రూపాయలు క్రియానికిచ్చి 52 నెంబరు పట్టాగా యిచ్చారు. కుడివరం హక్కు అమ్మినారు 78 సెంట్లుంటుంది. Auctiou చేసి యిచ్చారు. అమ్మినట్లు కలక్టరుగారికి petition పెట్టినారో లేదో నాకు తెలియదు. నేను అప్పుడు చిన్నవాడను. చదువుకొంటున్నాను. తోటపల్లి యెస్టేటులో ఆరుపాక, కోడూరు గ్రామంలో మాకు భూములున్నాయి. ఇది కిర్లంపూడి జమీందారుగారిది. 1927 సంవత్సరంలో శిస్తు జాస్తీగా కట్టవలసింది లేకపోతే భూములు ఖాళీ చేయవలసింది అని బెదరించారు. గత్యంతరంలేక రైతులు ఒప్పుకున్నారు. ప్లీడర్లు ఆ పన్ను మీరు కట్టనక్కరలేదని సలహా యిచ్చినారు. వారు పెద్దాపురం District Munsif కోర్టులో దావా దాఖలుచేశారు. Sub-Court లో దావాలు విచారణఅయినవి. రైతులపక్షాన్ని తీర్పు యిచ్చారు. హైకోర్టులో అపీలుచేశారు. అక్కడకూడా రైతుల తరపున అయింది. ప్రీవీ Council కు అపీలుచేశారు. బకాయీలకు కాలదోషంరాకుండా Deputy Collector గారి కోర్టులో వ్యాజ్యం వేశారు. రైతులు ఒప్పుకున్నారు. జాస్తీ కట్టుకోలేదు. గత బాకీ కొని వాయిదాలక్రింద యిచ్చుకొనునటుల settle చేస్తే బాగుంటుందని చెప్పినారు. రైతులు ఒప్పుకొని రాజీనామా దాఖలుచేశారు. Forest హక్కులు లేవని వారు చెప్పారు. మాకు అటవీ హక్కు లేకపోతే కష్టమని నేను forest పన్ను నిరాకరించినాను. బొబ్బిలివారు మెరక మురా రైతులవద్దనుంచి ప్రతిమఫండు వసూలుచేయమని కోరినారు. 1912 లో Estate Land Act దరిమిలా యీ ప్రకారం వసూలుచేయమని రాణీదారుగారికి వుత్తరువులు యిచ్చారు. నామగిరి, జనార్ధనపట్టణం, తోటపల్లి యెస్టేటు గ్రామాలకు కట్టుకుంటారా ఖాళీచేస్తారా అని బెదరించి 1-0-0 కి 1-0-0, 1-0-0 కి 1-2-0 కట్టి వ్రాయమన్నారు. (Files papers) పిఠాపురం యెస్టేటు హంసవరంగుండా పంపానది క్రిష్ణాపురానికి పారవలెను. హంసవరంలో మామూలు పల్లం తడిసినతర్వాత క్రిష్ణాపురానికి యివ్వాలని హైకోర్టు తీర్పులున్నాయి. అట్లా చేయవలసిన బాధ్యత యెస్టేటువారియందున్నది. కాని వారట్లు చేయుటలేదు. అల్లంవారిమల్లవరం గ్రామంలో కట్టుకోకపోతే ఖాళీచేయాలని బెదరించుచున్నారు. జమీందారుగారే కాలవవద్ద మనిషినివేసి సప్లయిచేయాలి. ఈ పని గ్రామస్థులు చేసుకోలేరు. ఎందుచేతనంటే జమీందారుగారి చేతుల్లో నీటి హక్కున్నది కనక రమణక్కపేట శివారు ముమ్మిడివరప్పాడులో దివానుగారు ఒక పోడులో సర్వేతోట వేశారు. వుద్యోగస్థులను పురమాయించి assess పెట్టించారు. ఆ సందర్భంలో తెలియకుండా 2, 3 item ల క్రింద వేలంవేయించారు. దివానుగారిని రక్షించవలెనని చెప్పినారు కాని దివానుగారు నేను కొద్దో గొప్పో యిచ్చుకుంటాను. అంతకన్న యేమిచేయుటకు వీలులేదని చెప్పారు. 40 నెంబరు పట్టాదారు నాకు స్వంతంగా మేనమామలు. ఆ భూమిప్రక్కన్న నాకు భూమి యున్నది. గట్టిగా కేకవేస్తే యిల్లుకూడా వేలంవేశారు. దాని record file చేస్తున్నాను. 50 కొంపలున్నాయి ఆ గ్రామంలో యింటిపన్నులు యిచ్చుకోలేక నిరాకరించారు. గ్రామంలో పశువులను జప్తిచేశారు. దివానుగారు ఆక్రమించిన రికార్డంతా దాఖలుచేస్తున్నాను.

The ZAMINDAR OF MIRZAPURAM:

ప్ర—26 యెకరాలు భూమి salt పర పోరంబోకు అని యున్నది అన్నారు. గ్రామ సాముదాయక భూమి అని యెక్కడైనాయుందా?

జ—గ్రామ అపరకం register లు తెప్పించితే తెలుస్తుంది నాకు తెలియదు.

ప్ర—పెనుగుదురు గ్రామంలో చెరువుక్రింద పల్లపు ఆయకట్టుందా?

జ—వుంది. ఆ భూమి అంతా కాలవక్రిందయున్నది.

ప్ర—మీ గ్రామంలో రైతు సంఘంయున్నదా? మీరందులో మెంబరా?

జ—లేదు. నేను యిందులో మెంబర్ని కాను.

ప్ర—విచారించి కనుక్కున్నారా ఈ సంగతులు?

జ—ఆ గ్రామాలలో నాకు భూములున్నాయి చేరువ గ్రామాలు కొన్ని. వారు వచ్చి కష్టసుఖాలు చెప్పుకుంటారు నాతో రాజీపడిన రైతులలో మేముకూడా యున్నాము.

ప్ర—మీరు రైతుల తరపున యేజంటుగాయుండి పనిచేసినారుకాదా?

జ—నేనుకూడా యున్నాను. మాకు రమణక్కపేటలో 60 యెకరాలుంది, 70 రూపాయలు శిస్తు యిస్తున్నాను. అది యేమీ పండదు. సర్వేముక్కలు వేశాను, కొంతపోయింది, కొంతభాగం వుంది, పెనుగుదురులో 25-0-0, 20 కూడాయుంటుంది. 100, 500 చేసేదికూడాయుంది.

Witness No. 146. **Rajahmundry.** **22nd January 1938.**

Oral evidence of Mr. Veedhi Ramiah, son of Subbarayudu, cultivation, Veedhivan Lanka village, Kapileswarapuram estate.

ఎకరం 400 లగాయతు చేసుకొని 500, 600 శిస్తులోగా భూములు సాగుబడిచేశాము. జాస్తి రెండు సంవత్సరాలు పెరిగె దావా వేసినారు. వాటికి భూములు తనఖాలు క్రియాలు వ్రాయించుకొన్నారు. వాటికి తొందరగా ఆ సొమ్ము యివ్వమని తొందరచేస్తున్నారు. (Papers filed) మెరక ఖల్లంలో వున్నాయి. రూ. 10 శిస్తు పూర్వం దుబ్బగడ్డి యిచ్చేవారు. ఇప్పుడు పశువులను రానిచ్చుటలేదు. జుల్మానా వేస్తున్నారు. శిస్తు తగ్గించమని కోరుతున్నాం. నాకు 10 యెకరాల జిరాయితీయుంది. రూ. 10 శిస్తు వుంది. గవర్నమెంటు భూమికి రూ. 4 వున్నది కనుక ఆ ప్రకారం చేయమని కోరుతున్నాం.

Witness No. 147. **Rajahmundry.** **22nd January 1938.**

Mr. Y. Atchayya, Pittapur, did not give any oral evidence but filed some records.

The Committee adjourned its sittings to meet again at 11 a.m. on 6th February 1938 at Trichinopoly.

END OF PART I

AGENTS FOR THE SALE OF MADRAS GOVERNMENT PUBLICATIONS

IN INDIA

NEW BOOK CO., Booksellers, 'Kitab Mahal,' 188–90, Hornby Road, Bombay.

D. B. TARAPOREVALA SONS & CO., Bombay.

THACKER & CO. (LTD.), Bombay.

N. S. WAGLE, Circulating Agent and Bookseller, No. 6, Tribhuvan Road, Girgaon, Bombay.

THE BOOK COMPANY, Calcutta.

BUTTERWORTH & CO. (LTD.), 6, Hastings Street, Calcutta.

R. CAMBRAY & CO., Calcutta.

THACKER, SPINK & CO., 3, Esplanade East, Calcutta.

B. S. MATHUR & CO., Chatur Vilas, Pasta Civil Lines, Jodhpur (Rajaputana).

The Proprietor, THE PUNJAB SANSKRIT BOOK DEPOT, Saidmitha Street, Lahore (Punjab).

THE CHRISTIAN LITERATURE SOCIETY FOR INDIA, Post Box No. 501, Park Town, Madras.

CITY BOOK COMPANY, Post Box No. 283, Madras.

C. COOMARASWAMY NAYUDU & SONS, 27 and 35, Chinnathambi Street, Madras.

HIGGINBOTHAMS (LTD.), Mount Road, Madras.

THE LAW PRINTING HOUSE, 11, Mount Road, Madras.

G. A. NATESAN & CO., Madras.

P. R. RAMA IYER & CO., No. 368, Esplanade Row, Madras.

P. VARADACHARI & CO., Booksellers, 8, Linga Chetti Street, Madras.

Agent, THE SOUTH INDIA SAIVA SIDDHANTHA WORKS PUBLISHING SOCIETY, LTD., 6, Coral Merchant Street, Madras.

D. SREE KRISHNAMURTHI, Editor of "Grama Paripalana," Ongole (Madras).

R. M. GOPALAKRISHNA KONE, Pudumantapam, Madura (Madras).

M. SESHACHALAM & CO., Proprietors, The Hindu Press, Masulipatam (Madras).

THE HINDUSTAN PUBLISHING CO., LTD., Rajahmundry (Madras).

THE MODERN STORES, Salem (Madras).

The Proprietor, THE HOUSE OF KNOWLEDGE, Booksellers and Publishers, Palliagraharam P.O., Tanjore (Madras).

S. KRISHNASWAMI & CO., Teppakulam Post, Trichinopoly Fort (Madras).

L. VAIDYANATHA AYYAR, Law Bookseller, Teppakulam P.O., Trichinopoly (Madras).

A. VENKATASUBBAN, Law Bookseller, Vellore (Madras).

P. N. SWAMINATHASIVAN & CO., Commission Agents, Booksellers, etc., Pudukkottai State.

MOHANLAL DOSSABHAI SHAH, Books Agent, etc., Rajkot.

K. KRISHNA AYYAR BROTHERS, Booksellers, Publishers, etc., The Round, Trichur (Cochin State).

THE BOOKLOVERS' RESORT, Booksellers and News Agents, Taikad, Trivandrum.

NOTICE

Official publications may be obtained in the United Kingdom either direct from the office of the High Commissioner for India, India House, Aldwych, London, W.C. 2, or through any bookseller.